శ్రీ

విన్నపము

మహారాష్ట్రసీమకేకాక యఖిల భారతదేశంబునకెల్లఁ దిలకప్రాయుఁడై యెసంగిన శ్రీశివాజిమహారాజుయొక్క చరిత్రమునకీరోషనారా శివాజినాటకరూపము నొసంగిన యాంధ్రనాటక పితామహుఁడు కడుంగడుఁ బ్రశంసాపాత్రుఁడు. దేశచరిత్రములు పుస్తకరూపమున నుండుట యటుండ నాటకరూపమునఁ గూడ వెలసి ప్రదర్శింపఁబడియె నేని తద్దేశీయులకుఁ దమ పూర్వ వీరులయందు గౌరవాదరముల నతిశయిల్లంజేసి తత్కాలమున దేశభక్తి మొదలగు సుగుణములఁ బెంపొందించి దేశాభ్యుదయమునకుఁ బ్రథమ సోపానముగఁ బరిణమింపఁ గలవని ఘంటాఘోషగ నుడువవచ్చును.

ఈ రోషనారాశివాజినాటకము 1896-వ సంవత్సరమున రచింపఁబడి యున్నది. ఆనాఁటికే కృష్ణమాచార్యులవారు దేశోద్ధారక సాధనంబులలోఁ జరిత్రనాటకము కూడ నొక్కటి యని గ్రహించి దీని రచించినారని పొడకట్టుచున్నది. ఇది యించుమించుగ ముప్పది సంవత్సరముల క్రిందట రచింపఁబడుటంజేసి దీనఁగల చరిత్రాంశములకును నేఁటి చరిత్రాంశములకును నేకీభావము కుదురక పోవునేమో యను శంక పాఠకులకుఁ దట్టకపోదు. అట్లు శంకించుట కెడమ్ము గల్గుట యొక వింతయుఁ గాదు. అది యొకలోపముగఁ బరిగణించుట ధర్మమును గాదు.

ఏటి కనఁ గాలముమాఱుచున్నది. అది తనతోఁ గూడ సమస్త మును మార్చుచున్నది. ఇట్టిమాఱుపాటునకు దేశచరిత్రములు మాత్ర ము వెలితియా? ఏమో యేదేశచరిత్ర మెటులున్నను మన దేశచరిత్ర మున కింకను నొక నిశ్చితాకార మేర్పడలే దని నుడువుట సత్యమున కెంతమాత్రమును దూరము కాఁజాలదు. నిన్నటి సిద్ధాంతములు నేఁటి కబద్ధములు-నేఁటి సిద్ధాంతములు ఱేపటికిఁ గల్లలు. నిన్న శివాజి నొక "కొండయెలుక" యని నిరసించిన చరిత్ర మదే నోటితో నేఁ డతని వీర పూజాపీఠమున కెక్కించి ముక్త కంఠమున "శివాజిమహారాజ్ కిజై" యని యుద్ఘోషించుచున్నది. కావున మనదేశచరిత్ర మింకను దాటి యాకులలోఁ, బ్రాఁతజాబుల కట్టలలో, భావికాలమున లభింపఁగల నాణెములలో, నిప్పటి కింకను నదృశ్యము లగు శాసనములలో, నిత్యా దులలో డాఁగియున్నది. కనుక ముప్పది సంవత్సరముల నాఁటి చరి త్రాంశములకును నీనాఁటి చరిత్రాంశములకును వ్యత్యాస ముండు టొక యాశ్చర్యము కాదు. ఉండినఁ దప్పుగ నెంచఁ దగదు.

ఇది యంతయు నిట్లుండ నీనాటకమున నితరచరిత్రాంశముల నట్లుండనిచ్చి రోషనారా విషయమైనమాత్ర మొకింత యూఁది చెప్ప వలసిన యంశము లున్నవి. ఈనాటకము తొలిసారికిఁ బ్రదర్శింపఁబడి నప్పుడు కరపత్రములలో నాచార్యులవారే యీక్రింది విషయముఁ బ్రకటించి తమరోషనారా చరిత్రము నించుక యెఱిఁగించియున్నారు.

"ఈరోషనారయొక్క కథవిశేషభాగము చరిత్రరూపముగానున్నది. వారణాసిపురియం దున్న రామచంద్రజియను మహారాష్ట్ర వంశస్థు నకు జానకీబాయియను భార్య లోకోత్తర సౌందర్యముకలిగియుండె. వారికి అహల్యయను కూఁతురుకలిగియుండె. జానకీబాయి సౌందర్యా తిశయమును వి[illegible] ఔరంగజేబు [illegible]కవగ యామెను [illegible]మభంగిఁ

షగ సంధున ట్లొనర్చియున్నారు. లోకుల యభిప్రాయములు క్రమ క్రమముగఁ దమ యభిప్రాయమును బలపఱచుట నెఱిఁగి యజామిళ చరిత్రమును సంపూర్ణముగ గద్యముగానే రచించి యున్నారు. ఈ నాటకము బళ్ళారి యందును చెన్నపురియందున మిక్కిలి జనరంజక ముగఁ బ్రదర్శింపఁబడి యుండుట పలువుర జ్ఞప్తియం దుండవచ్చును. పద్యములు పాటలు లే వనుట దిదృక్షులకు స్ఫురింపనీయనంతటి చాతుర్యమున నీనాటకము రచింపఁబడి, నాటకములో సంగీతమున కంత ప్రాముఖ్య మీయ నావశ్యకత లే దని నిరూపించు చున్నది. అన్నాటకమింతలోనె ముద్రితమై యాంధ్రదేశ నలంకరించుఁ గాకయని యఖిల షింతును. ఇట్లాంధ్రలోకమునకు వచననాటకముల వ్రాయు ఫక్కిలోఁ గృష్ణమాచార్యులవారు మార్గదర్శకులును దామె కైకొని మహోపకార మొనర్చి యున్నారు

ఇది యంతయుఁ బర్యాలోచించి చూడఁ బురాణనాటకములును, చరిత్ర నాటకములును, సాంఘిక నాటకములును, ప్రహసనములును మున్నగు నానావిధముల రచించి యాచార్యులవారు తమ యాంధ్రనాటక పితామహ బిరుదమును సర్వతోముఖముగ సార్థకము గావించుకొని యున్నారనుట యతిశయోక్తి కాదనియొత్తిచెప్పి విరమించుచున్నాను.

బళ్ళారి
24-2-23

ఇట్లు విన్నవించుకొను
భాషాభిమాని.

In Memory of Late ... Rao
Pleader ...

ఈ నాటకము నందలి ముఖ్యపాత్రలు,

తత్ప్రవేశ స్థలములు.

పురుషులు.

శివాజి (లేక శంకర్జీ)—(కథానాయకుఁడు) అం I రం 2-3. అం II రం 2, 3 అం III రం 1-3-4-5 అం IV రం 2-3-4-5-6 అం V రం 2-3-5.

శేఖర్జీ ఫాలకర్—(సేనానాయకుఁడు) అం I రం 1-3 అం II రం 1-2-3 అం III రం 5

రఘునాథ్ నారాయణహవంత్యే—అం I రం 1 అం III రం 1-3-4 అం V రం 5

బాజిరావ్ ఫసల్కర్—అం I రం 1 అం III రం 3-4 అం V రం 5

హరిరావ్ ఘట్గె—అం I రం 1 అం III రం 3-4 అం V రం 5

విఠల్ బల్ దేవ్ గరూడకర్—అం I రం 1 అం III రం 1-4 అం V రం 5

మోరోత్రియమల్ పింగళే—అం III రం 1-3-4 అం V రం 5

ప్రతాపరావు గుజ్జర్—అం III రం 1-4 అం V రం 5

తానాజిమాల్సురే—అం III రం 1

పంతోజి గోపినాథ్—అం III రం 1-3-4 అం V రం 5

గాగాభట్—అం IV రం 6 అం V రం 3-5

హాసనల్లీఖాన్ లేక త్రియంబకజీభోన్స్లే—అం V రం 1-2-3-5

అఫ్జల్ ఖాన్—అం II రం 1 అం III రం 4

మొహబత్ ఖాన్—అం II రం 1 అం III రం 4-5

ఖాజహాన్ బహదూర్—అం II రం 1 అం III రం 4-5 అం IV రం 2 అం V రం 1-4

ఔరంగజేబు—అం II రం 4-5 అం IV రం 1-2 అం V రం 1

ఐదల్లాఖాన్ }
రసూలుఖాన్ } అం II రం 4

మిర్జారాజ జయసింగ్—అం III రం 5 అం IV రం 2 అం V రం 1

షాయిస్తాఖాన్—అం IV రం 2

అబ్దుల్ ఫత్తేఖాన్—అం II రం 4 అం IV రం 2 అం V రం 1

దిలేర్ఖాన్—అం IV రం 2 అం V రం 1

ఇబ్రాహీం—(పేషీ) అం IV రం 3-4

సుల్తాన్ మాజం—అం IV రం 2 అం V రం

మీర్ జూమ్లా—అం IV రం 4 అం V రం 1-4

కారారక్షకులు } అం IV రం 4
కొత్వాల్ }

బోయలు—అం I రం 1

సైనికులు—అం I రం 1 అం III రం 5 అం V రం 5

సేవకుడు—అం II రం 4

చారుడు—అం II రం 5 అం V రం 4

స్త్రీలు.

రోషనారా లేక హల్యబాయి—(కథానాయిక) అం I రం 1-2-3 అం II రం 2-3-5 అం III రం 2 అం IV రం 1-5-6 అం V రం 3-5

సక్వాబాయి, }
సోయరాబాయి } (శివాజి భార్యలు) అం IV రం 6 అం V రం 3-5
పుతళాబాయి }

హలీం—(దాసి) అం I రం 1-2-3

చాంద్బీబి—(మంత్రసాని) అం III రం 2

దాసి—అం I రం 2

Act. 1

SCENE 1 Sekharji and other Lieutinants of Sivaji arrest Roshanara, Aurangazeb's daughter, on her way and take her to Sivaji

శేఖర్జియును యింకకొందరు సేనానులు గలసి ఔరంగజేబు చక్రవర్తి కూతురగు రోషనారాయను నామెను దారిలో బట్టుకొని శివాజీ యొద్దకు గొనిపోదురు.

SCENE 2. Sivaji appears before Roshanara incognito and suggests to her, marriage with Sivaji.

శివాజీ ప్రచ్ఛన్న వేషమున రోషనారాయొద్దకువచ్చి ఆమెకు శివాజీని పెండ్లియాడ బోధించుట.

SCENE 3 Sivaji's Lieutinant Sekharji attempts to violate Roshanara, but is put down by Sivaji.

శివాజీ సేనానియగు శేఖర్జియనువాడు రోషనారాను చెరుపను యత్నింప శివాజీ భంగపరచుట.

Act. 2

SCENE 1. Sekharji plays into the hands of Afzulkhan.

శేఖర్జి ద్రోహచింత.

SCENE 2 The loves of Sivaji and Roshanara and the entrance of Sekharji the Smiling Villain

రోషనారా శివాజీల ప్రేమసంభాషణము శేఖర్జియను గోముఖవ్యాఘ్రము వచ్చుట

SCENE 3 Sivaji surprised by his Enemies Sekharji meets with his deserters &c Sivaji's fight

శేఖర్జి మోసమున్ల శివాజీ శత్రువులు తనకు తెలియకుండ కోటనాక్రమించుట. శేఖర్జితో మోసమునకు ఫలము ననుభవించుట. శివాజీపరాక్రమము.

SCENE 4 Roshanara restored to her father, her eulogies of Sivaji and confession of her love

రోషనారా తన తండ్రియొద్దకు చేరుట. ఆమె శివాజీని పొగడుచు తనకు తానతని బరిణయమాడినది తెలుపుట.

Act. 3

Scene 1 Sivaji bemoans the loss of Roshanara. The capture of his fortress.
రోషనారా బోయినందున శివాజీ దుఃఖించుట. శివాజీ తన కోటను సాధించుట.

Scene 2 Roshanara's confinement and grief.
రోషనారా ప్రసవించిన కొడుకు బోవుట. ఆయమ దుఃఖము.

Scene 3 Sivaji's council Proposals for peace.
శివాజీయొక్క మంత్రాలోచన సభ. ఔరంగజేబుతో సంధి ప్రయత్నము.

Scene 4 Sivaji meets Afzulkhan
శివాజీఅఫ్జల్ ఖానుల సమాగమము

Scene 5 Sekharji's death Sivaji captured.
శేఖర్జీయొక్క అంత్యము శివాజీ పట్టుబడుట.

Act. 4

Scene 1 Roshanara pleads to her father for Sivaji.
రోషనారా ఔరంగజేబుతో శివాజీప్రాణదానము కొఱకు వేడుకొనుట

Scene 2. Sivaji brought before Aurangazeb as prisoner.
ఔరంగజేబు ఆస్థానమునకు శివాజీ తేబడుట.

Scene 3 Sivaji in prison
చెఱలో నునపబడిన శివాజీ.

Scene 4 The escape.
శివాజీ చెరనుండి తప్పించుకొని పోవుట.

Scene 5 The Lovers
రోషనారా శివాజీ సమావేశము.

Scene 6 Sivaji's wives Roshanara introduced to them by Sivaji
శివాజీభార్యలు—రోషనారాను శివాజీ తనభార్యలకెఱింగించుట.

Act. 5

Scene. 1 Hassanalli Khan, the youthful warrior

హాసనల్లిఖానుడను బాలయోధుడు.

Scene. 2 . Sivaji disarms Hassanalli Khan

శివాజి హాసనల్లిఖానుని నిరాయుధునుజేసి వానినెత్తుకొని పోవుట.

Scene. 3 Hassanalli recognized.

హాసనల్లిఖాను గురుతింపబడుట.

Scene 4. Triambakji Bhonsle's letter to Aurangazeb

ఔరంగజేబునకు త్రియంబక్జిభోన్స్లేవ్రాసినజాబు.

Scene, 5. Sivaji's coronotion.

శివాజీ పట్టాభిషేకము.

మంగళము



రోషనారా శివాజి నాటకము

ప్రథమాంకము. ప్రథమరంగము.

అడవి.

[ప్ర. శేఖర్జీ రఘునాథ్ నారాయణ్ హనవంత్యే-బాజిరావ్ ఫసల్కరు హరిరాల్ ఘుటిగె-విఠల్ దేవీగరూడ్కర్]

శేఖ—రఘునాథ్! ఇంకను వారు రాలేరి. మనము వినినదే యబద్ధముగానుండునా?

రఘు—శేఖర్జీ! ఇట్టియసత్యపుతోదంతము బాజిరావ్ ఫసల్కర్ యెన్నఁడైనఁ దెచ్చునా?

హరి—ఈయౌరంగజేబుకొమార్తెను మనశివాజియేల చేఁబట్ట నెంచినాఁడు?

విఠ—నాకుఁజూడ రోషనారాసౌందర్యప్రశంస విని మోహాతిశయముకలిమి నీకార్య మొనర్చినాఁడని తోఁచుచున్నది

శేఖ—నాకట్లుతోఁచదు ఈతెన్నియాలమున నౌరంగజేబువలన స్థిరరాజ్యమార్జింప నెంచి నట్లున్నది.

రఘు—అదేమాట? ఈకన్నెంబట్టిన రాజ్యమెట్లులభించు?

శేఖ—ఈ యాదుచక్రవర్తియగు నౌరంగజేబునకుఁ దనకూఁతురు రోషనారాపై ఘన మోహమని మనము వినలేదా? మనశివాజిని నిర్జించు తలంపున మధురానగరమున దండు విడిసియున్నవాఁడు ఢిల్లీపురమునుండి తనబిడ్డం బిలిపింపనలయునన్న, నెంత వ్యామోహము చెవియఁగఁ జేయుచున్నది! అట్టిబిడ్డం జెఱవట్టిన నాబిడ్డకై యేమియ్యఁజాలఁడు?

హరి—ఆ సందడి సాగుడు వినుఁడు. వినుఁడు.

శేఖ—ఆహా! పల్లకిబోయీలధ్వనియే. సమీపమునకె వచ్చిరి మనమాప్రైపునఁ గాచి యుందము (ప్రక్కకు తప్పుకొందురు)

[ప్ర. బోయీలతోఁ మోయఁబడినపల్లకిలో రోషనారా-హలీంబీ వెనుక సైన్యము]

అనుబంధము I

[శేఖర్ జి మొదలగువారు పల్లకి నడ్డగింతురు]

శేఖ—మీప్రాణములపై నాశయున్న ముందడుగు వెట్టకుఁడు.

బోయీ—రాజాధిరాజుకూఁతును మేముమోసికొనిపోవుచున్నాము. మాకడ్డమువచ్చుటకు మీకంతకావరమా?

శేఖ—అయ్యో! మీకంతశ్రమయేందుకు? ఆమెను మేమె మోసికొనిపోవుదుము.

బోయీ—వెనుకసైన్యము వచ్చుచున్నది. వారియుత్తరువులేక మేమీభారము దింపఁగలమా?

శేఖ—అట్లనా! సైన్యము నుత్తరువు కావలయునా? చెలికాండ్రారా! మీయుత్తరువు కానిండు.

(అందఱు తుపాకులనెత్తుదురు)

బోయీలు—అయ్యో! అయ్యో! (పల్లకిదించిపరువెత్తెదరు. శేఖర్ జీ మొదలగువారు పల్లకినెత్తుకొనిపోయెదరు)

యవనికపడును.

ప్రథమాంకము-ద్వితీయరంగము.

శివాజినగరు

[ప్ర: రోషనారా, హాలింబీ.]

హాలీ—రోషనారా! నీవుచెప్పినయూహ సరిపడదయ్యె. మనమిందుఁ జిక్కి పదునైదు దినములాయె.

రోష—నిశ్చయము. నన్నుఁజెఱవట్టియుండుట ధనాశచేనని నే నెంచియుంటి. మాతండ్రి యొద్దకెవ్వరైనఁబోయివచ్చుటకుఁ బదిదినములకంటె నెక్కువ పట్టదు. ఇప్పుడుపదునైదు దినములైనందున నాకు భయము కలుగుచున్నది.

హాలీ—రోషనారా! ఇట్టిదుష్ప్రాప్తియెందైనఁ గలిగెనే.

రోష—హాలీం! నీవన్నమాటసత్యము. మమ్ముఁజెఱవట్టియుండుట యెవ్వరో, యేమి కారణమో, యించుకైనఁ దెలియకున్నదిగదా?

[ప్ర: దాసి (భోజనపాత్రములతో)]

రోష—ఏమివచ్చితివి?

దాసి—భోజనవేళకాలేదా? పదార్థములఁ దెచ్చియున్నాను.

రోష—దాసీ! కూర్చుండుము నేవచ్చి పదునైదుదినములైయున్నది. ఎక్కడనున్నానో, యెవరివశమునున్నానో, కొంచమైనను దెలుపకయున్నారు. ఇది వాడిగదా?

దాసి—అమ్మా! భోజనమువిషయమై మేమడిగిన నడుగుము. వలయుపదార్థముల నేకరించి యిచ్చెదము.

రోష—దాసీ! నీవు పరోపకారిణివి. నీఋణము నాకధికమై యున్నది. నేనేమి ప్రత్యుపకారము చేయఁగలను?

దాసి—నీవు కడుపునిండ భుజించి సంతసించుటయే ప్రత్యుపకారము.

రోష—అయ్యో! భోజనమునకేమి? అభీష్టపదార్థములిచ్చి మీప్రభువు నను మన్నించుచున్నాఁడు. నాయింటికంటె నిక్కడనె రుచ్యముగ భుజించుచున్నాను. ఏమియుఁ గొఱఁత లేదు. దాసీ! ఇదిచూడుము మహామూల్యమగు చంద్రహారము. లక్షరూపాయలు వెలకావచ్చును. దీని నీవు గైకొనుము. నాకుమాత్ర మీయింటినుండి వెలికిఁ బోవు మార్గముఁ జూపుమా?

ఉ॥ రాజముఖులలోన ననురాయిడి వెట్టఁగఁ బాడియౌనె యీ |
భోజనమింతయుఁ గోమవ పోఁపునె యింతముఁ దొ్రిమియింపనే |
లోజయొటుంగ నన్ను బరిమోహపకృతిఁ వెడలించి తం[illegible]
రాజిలఁ జేస్తి కానవె తిరంబగు పుణ్యము నీకుఁ గల్గెడుఁ |

దాసి—(నవ్వి) అమ్మా! ఇది భోజనమువిషయముకాదే యన్నేలయడిగెదవు?

రోష—తల్లీ! నీకంటె ననుఁ గాపాడువారెవరు? ఏలయిట్లు మాటిమాటికి యడిగెదవు? మాతండ్రియొద్దమాత్రము ననుఁ జేర్చి ప్రాణదానమిచ్చితివా, నాకుఁ గల వైభవము [illegible] నీకుఁ గలుగునట్లు చేయింతును. నీ చరణముల నంటి వేఁడెద నాకభయదానమిమ్మా!

అనుబంధము 2

దాసి—అమ్మా! రోషనారాదేవీ! నీకొక్క చేమాట నేఁ జెప్పెదను. భ్రాంతి పడకుము నీధనము నీవైభవము లేని [illegible] నాకు [illegible] ఎంతయాశ చూపినను బ్రయోజనము లేదని నమ్ముము.

రోష—దాసీ! నీకింతటి [illegible] నాకు జెప్పుము [illegible] యెవరు? నన్నెవ్వరి చెఱలో నుంచినారు? ఏమి కారణము? [illegible] కావుగదా? నేఁడు [illegible] నాకుఁ దెలియఁ గలవు.

దాసి—భోజనము విషయము చెప్ప, [illegible] విషయములకు నేఁ [illegible].

రోష—హా! దైవమా! నాకేమి [illegible] దాసీ! [illegible] [illegible] నీ ప్రేమ [illegible] [illegible]

దాసి—అమ్మా! [illegible]

రోష—[illegible]

[illegible]

పొమ్మిక్కడినుండి వెడలి. చెప్పుము నిన్నేలువానితో, నాయింటనిట్టిపదార్థములు కుక్కలకు వేయుదుమని. వానిసత్కారములు నాకేవియు వలదనుము. పొమ్ము.

(కొట్టవచ్చును)

దాసి—అట్లయిన నీయిష్టము కసువుగాలిన నీవేమరల భుజింపఁగలవు. (నిష్క్ర)

హాలీ—అమ్మా! ఈపదార్థములన్నియు నిట్లేలపారవైచితివి? నాకుమిక్కిలి యాఁకలిగా నుండె.

రోష—నీకేమాఁకలియే? ఇట్టియస్వాతంత్ర్యపుగూడుతినఁగోరెదవు.

హాలీ—(స్వగతము) నాకెక్కడనైన నీస్వాతంత్ర్యపుఁగూడే నే నేరాజుబిడ్డను? (ప్రకాశము) అమ్మా! అయిన నీయిష్టము.

రోష—నీయిష్టమనియెదవేమి? నవీకూడు మరలఁ దిననిచ్ఛయించెదవా?

హాలీ—ఏమో చూతము లెమ్మిప్పుడేల?

[ప్రవేశము శివాజి]

శివా—(జనాంతికముగ) ఏమైన శోకకారణమున శారంగజేబును లోఁబఱచుకొనవలెనంచి, యతనికి మిక్కిలి యనురాగపాత్రమైన, రోషనారాను జెఱఁబట్టించితి. ఆసతీమణిని జూచినంతనే, నాకెక్కడను లేనిమోహముద్భవిల్లుచున్నది. అకటా! ఇదియెన్నటికైనఁ దగునా? ప్రాజ్యమగునావంశమెచట! మహమ్మదీయవనితయెక్కడ! ఎంత చదివినమాత్రమున వెట్టిగను దీఱరాకున్నది సంతతభవానీపూజచేయుచుండిన నాకు నిట్టి [illegible] జనించునా? అపాత్రమయినచోట నిట్టివ్యామోహము గలుగునా? నాకుఁ జూడనేమియుఁ దోఁపకున్నది. అయ్యో! ఈరోషనారా నొక [illegible] గా నుండఁగూడదా? భవానియెట్లు చేయనున్నదో చూతము. [illegible] చెప్పరాని మోహముత్పత్తిల్లుచున్న నాకు నేఁడు సమక్షసం [illegible] కలిగియున్నది మార్గము (చేతులు జోడించుకొని ప్రకాశముగా) [illegible]! [illegible] మీరాజగృహములంగున్నతె రుచ్యములగు పదార్థములు దొరకఁగలవా? ఎట్లున్నను మదిమది సత్కారములు స్వీకరింపఁదగుఁగాక [illegible]?

[illegible]—(స్వ) ఎవఁడీపురుషవరుఁడు? ఎంతవినీతుఁడుగానున్నాఁడు! (ప) అయ్యా! పదార్థము [illegible] లేదు మాయింట నింతకంటెనెక్కువ పదార్థములు [illegible] నేనెవరికి [illegible] యుండవలయు [illegible] నీపదార్థము [illegible] గాక, వేఱొండువలనఁ గాదు. నాకింతపఱుపఁ దెలియరాని యర్థము నీవైన, నాసతిచ్చెదవా?

శివా—నీయిచ్ఛవచ్చిన తెఱఁగున నడుగుము. విన్నవించెద.

రోష—ఈయనపేక్షితాతిథిసత్కారము నా కెవరు కలిగించియున్నారు? ఎవరికి నేను మనసునకు రానివందనము లిందుఁ గాచరింపవలయు?

శివా—దేవీ! ఇవిబలవంతముగా నొనర్చినవి కాని, యెట్టివి కాని, సత్క్రియలని నీ వెంచిన మాత్రముననే, నిన్నీయించుక నిర్బంధమున నుండునట్లాచరించిన శివాజి క్షమాపణము చెప్పుకొనుచు సంతోషమున నినుఁ గొనియాడఁగలఁడు.

రోష—అట్లనా! శివాజియా నన్నింత సత్కరించువాఁడు? అతఁడు దోపదోపుడు పనులయందు దక్షుఁడని వినియున్నాను.

శివా—పరరాజ్యములనాక్రమించి దోసఁగులు ఘటించువారి కారాజ్యముననే యుండి దానినిలుపుకొనఁ బ్రయత్నించు వారందఱు దోపదోపుడువారనియే తోఁపఁగలదు. అది శివాజితప్పితము కాదు.

రోష—పోనీ! ఏకార్యము నభిలషించి శివాజి నన్నిట్లొనర్చియున్నాఁడు?

శివా—దేవీ! అదెని నీవులాఁతిగా నెంచకుము. మీ తండ్రిరాజ్యము [illegible] నాక్రమించి నిరంకుశాధికారము వహించి బీదలనెల్ల నేలపాలు చున్నను గౌరవములేక [illegible] కొలువుఁ బాటువడుచు సాధనసంపత్తి [illegible] నట్టియెదుట నిలిచి యుద్ధమాడు శక్తిచాలమిచే గుప్తసంగ్రామ మొనరించుచుఁ గొన్నియయిన స్వరాజ్యముల స్థాపింపఁ బూనినందున కాక్షేపకర్తలగువారి నుక్కడఁచుచు వచ్చినందున, దొంగ యను పేరు మన్నింపఁబడె మీతండ్రియు, [illegible] వారును, [illegible] కాదు.

రోష—[illegible] నన్నిట్లు [illegible] చియున్నాఁడు?

శివా—[illegible] పాదించి [illegible] కలిగింప [illegible]

రోష—నామూలమున నెట్లు?

శివా—నీవు [illegible] కరుణ [illegible] నాసహాయ [illegible] సఖ్యమేర్పడదా?

రోష—[illegible]? ఎట్టి [illegible]!

తే. గీ. పరమహితమహారాష్ట్ర [illegible]
[illegible] బ్రాంచితమహామ్ల [illegible] నాయ [illegible]
దానఁటు వరించునటు [illegible]
పరఁగనీదురాశ తగునె శివాజి కెంచు?

ప్రథమాఙ్కము-ద్వితీయరంగము.

అంతబలవంతమునకు వచ్చినపుడు ప్రాణములనైనఁ బరిహరింతుఁగాక, యిట్టి కోడంబడుదునా?

శివా — దేవీ! నీప్రాణమునకు వచ్చునంతపని యేమి? ఆశివాజి నిను మనసారవరించి నీవనుగ్రహింపఁగృతకృత్యుఁడు కాఁగోరి నిన్నిటకు రప్పించె. వానిదస్యుఁడని నీవెంత తెగనాడినను, వాఁడు కనలువాఁడు కాఁడు. నిర్బంధమున నినుఁ జెఱవట్టినట్టు బలవంతమున నినుఁబరిగ్రహించినను, ఇందు వానికడ్డము లేకుండుట నీవెఱుఁగుదువు? అయిన నట్టి దుర్మతమునకు వాఁడొడిగొనఁడు. మనఃపూర్వకముగ నీపై యభయమిచ్చి యాపాదించువఱకు నిన్నభిలషింపఁడు.

సీ. కరుణాత్ముఁడని యశస్స్ఫురణఁ జెందెనుగాని
పశుతుల్యుఁడని యెంచువాఁడు కాఁడు।
అతిథులభక్తిమై నాదరించునుగాని
వంచనం బొనరించువాఁడు కాఁడు।
రాజిల్లఁ దలమోఁచి పూజించుఁగానిపూఁ
బోఁడుల నొప్పించువాఁడు కాఁడు।
నెమ్మి మోహముమీఱ సమ్మతించినఁగాని
బలవంత మొనరించువాఁడు కాఁడు।

తే. మీ కులమువారు మీర్ఖండ్రి మేఱలేక।
క్రూరుఁడంచు సస్పృహుఁడంచుఁ జోరుఁడంచు।
మిగులదూషింప వించు నమ్మితివిగాని।
యెఱుఁగవు శివాజీ నింతైన సింధువదన॥

కొన్నిమాటలు నీసేవకుఁడై నీయంగీకారమునకై నినుఁగొలుచువాఁడు. తుదకును నవంగీకరింపవేని నీతండ్రియొద్దకు నిన్నుఁ బంపువాఁడుగాక, దుష్కార్యమునకుద్యమించువాఁడు కాఁడు. అప్పుడైన నాతప్పురుని ధీరమానసము నీవెఱుఁగ నేరకుందువా?

రోష — అయ్యా! నీవా శివాజి నింతప్రశంసించెదవు. లోకమున లేనట్టివాఁడని నుతింపసాగితివి. ఆతఁడిప్పుడెందున్నాఁడు?

శివా — దేవీ! అనాథస్త్రీయ వైరివీరులనహమఁ జిక్కిననన్ను నించుకైన జంకెఱుఁగనివాఁడు; ఆపాఱుఁద్దుతప్ప నితరు నేలికగా భావింపనివాఁడు, ఏకార్యము సేయఁ బ్రయత్నించినను నందుసిద్ధించురాయముండుట యెఱుఁగనివాఁడు, ఎట్టికోరిక కోరినను దానిఫలసాధన

మున నింతయైన సంశయ మెఱుఁగనివాఁడు; ఇప్పుడు నినుఁ దలఁచినంతనే యొక్కఁడు నెఱుఁగనిజంకును, నీవు తనకేలికగాఁ గోరుమతియు, అననుభూతమగు సంచలనమును అపరిచితాంతరాయశంకయు, అవిదితనిజాశాఫలభీతియుఁ గలిగి నీచరణదాసుఁడు కాఁగోరినాఁడు. తప్పరాధముఁడని నీవుమాటినను మహాప్రసాదమని తలంచు వాఁడుగా శివాజి. తరుణీ! యోచింపుము. ఆతురతవలదు. నీవుతన్నేలిన విహితమేవీల నున్న నాప్రాప్తియనితలంచుఁగాక, నీయెడ నపరాధబుద్ధి కలుగదని నీతోఁవచియింపుమనినాఁడు. అయినఁ గొనమాట నీవలన వినువఱకు నీసేవమానఁడు. కావలసియున్న శిక్షింగొనివచ్చెద—గ్రామమునలేఁడు.

రోష—అయ్యా! ఇంతమాటలాడెదవె. నీవెవరు?

శివా—దేవీ! నే నెవరైనదియు నేటికి? నే నాశివాజి కడుగారవింపఁ బ్రోఁగడొందిన వాఁడ. శంకరనాముఁడ. ఇప్పుడు పోయివత్తును. (నిష్క్ర.)

రోష—హాలీ! చూచితివా యీసంరంభము?

హాలీ—చూచితిని. ఆశివాజిసేవకుఁడే యింతవినయసంపద గలవాఁడైన నింక శివాజి యెట్టివాఁడో తెలియదు. ఇంతకంటెఁ గడు సుందరుఁడై, ధీరుఁడై, యుండవలయునని తోఁచుచున్నది. నాకుఁజూడ నాశివాజికంటెఁ దిగినకుతి నీకుఁ గలుగఁడని తోఁచుచున్నది.

రోష—మంచిమాటచెప్పె. ఎక్కడపూజ్యమహమ్మదీయాన్వవాయము! ఎక్కడ మహారాష్ట్రవంశము!

హాలీ—అమ్మా! ఇక్లేల! ఇట్టి వినయవైఖరిగలవారు మనవారిలో నున్నారా?

రోష—అయిన నీవిప్పుడే శివాజిభార్య కాఁబోవునట్లున్నదె?

హాలీ—నీకోఱకుఁ జెప్పితిం గాని నాకోఱకుఁ గాదు.

రోష—ఎవ్వరికోఱకును వలదు. ఆఁకలి మెండుగనున్నది ఆమూఁగదాసిఁ బిలిచికొని రమ్ము.

హాలీ—భాగ్యము. (నిష్క్ర.)

రోష—హృదయమా! కొంటము నిమ్మళింపుము. వంశతారతమ్యము విచారింపుము

ప్రథమాంకము-తృతీయరంగము.

(అ ది యే న గ రు)



[ప్రవేశము: హా లీ ం].

హాలీ—తొలుఁదొల్త శివాజియన్న నెంతయో యొగ్గరిపడుచుండిన సతి యిప్పుడు వాని జూడకున్నను వానికంటె ధీరుఁడు గలుగఁ జాలఁడని వాదించుచున్నది. ఈశంకర్‌జీ తోడనె యిప్పుడు పలువిధముల నిర్భీతిగా మాటలాడుచున్నది. నాకుఁజూడ నీ శంకర్జీ మొదనే యీరోషనారాకు మోహముత్పన్నమై యున్నట్లు తోఁచుచున్నది. ఆశివాజి యేలరాకున్నాఁడో తెలియదయ్యె. లేక శివాజియే కావలయునని తనపేరు డాఁచి శంకర్జీనామమునఁ గనిపించుకొనియుండువా? అట్లెంచుటకును, నాస్పదము లేదు. పేరుమఱఁగించుకొనుటకు వానికేమక్కఱ? ఏమిభయము? ఇదిచిత్రమోహముగానున్నది. శివాజీ చెట్టపట్టుట కీరోషనారాను శంకర్జీ వేఁడుకొనువాఁడఁట. రోషనారాయో వీనినె, మోహింపనున్నదఁట. ఇదియెట్టిసందర్భము? ఈశంకర్జీపైన నీతరుణీమణికిఁగల వ్యామోహమింతయని లెక్కింప శక్యము కాకున్నది. వీనితో నిప్పుడుమాటలాడు సౌరే వేఱు! "మాతండ్రి యొద్దకుఁ బోవలయునని" పలుకుచున్న చెలి యిప్పుడు తండ్రినిమఱచినట్లున్నది. ఒకనాఁడు వీఁడు తనయొద్దకు రాకున్న దీనితహతహ వర్ణింప శక్యము గాదు. ఇంతయున్నదిగదా? ఒక్కమాటయైన మిగిలి రానీయకుండ ఖటిరిచుచున్నది. వీఁడొక్కమాటడిగినఁ బరమామోదమున నంగీకరించు చందము తెలియవచ్చుచున్నది. కాని వీఁడపేక్షింపకున్నాఁడు. సంకోచముననో, ఇతర స్వీకారశంకచేతనో, కాక శివాజియపేక్షించియున్నందునఁ గలిగిన యనభిలాషవలననో, తెలియదు. వీరు మాటలాడు కాలమున నాయభ్యంతర మేటికని నేను వెలి కేగుదును. మొదటఁ బోవలదనుచుండెను. పోయినను రెండు నిమిషములలోఁ బిలుచుచుండె ఇప్పుడన్న దినమంతయు నేరాకున్నను, రమ్మనుట కానము. ఇప్పుడీ శంకర్జీ గ్రామాంతరమునకుఁ బోయి రెండుదినము లైనది. నేఁడు వచ్చునఁట. వచ్చినాఁడాయని నన్నప్పుడే యేడెనిమిది మాఱులడిగినది. నాకెక్కడవచ్చె నీయవస్థ? నేనెవరి చెలిమితోఁ బ్రొద్దు పోఁజేయుదు? రోషనారా కొక శంకర్జీ కలిగె. నాకే కిల్లకర్జీ కలఁడు?

ప్ర: శేఖర్జీఫాల్‌కార్.

శేఖ—(స్వ) షేక నేఁదాళఁజాల. పోయి నావృత్తాంత మంతయు నామాటల కుంతలకు విన్నవింతుఁగాక (ప్ర) తరుణీ! రోషనారా యెచటనున్నది?

హాలీ—లోననేయున్నది. ఎందుకు?

శేఖ—ఆమెను దర్శించుకొనవలయు.

హాలీ—(స్వ) ఓహో! శంకర్జీ యామెతో చెప్పనంపినట్లున్నది. (ప్ర) ఇటు రమ్మిక్కడనే యున్నది.

(వెనుకయవనిక నెత్తగా రోషనారా కనుపించును)

రోష—ఎవరు?

శేఖ—తరుణీ! నేను శేఖర్జీయను వాఁడ నీదాసుఁడ.

హాలీ— (ప్రక్కకుఁ బోవును)

రోష—ఆహా! నీవా శేఖర్జీ ఫాన్ కూరను కూతుఁడవు? నీప్రశంస నాకు శంకర్జీ చెప్పుచుండెను. నీవా శివాజి ముఖ్యభృత్యుఁడవనియు, శూరసత్తముఁడవనియు, కుంజరబలుఁడవనియు.—

శేఖ—అట్టికడిమి యంతయు నీయెడ నీరసమయ్యె.

రోష—(భయమున) ఏల? ఏమి? శివాజికిఁగాని శంకర్జీకిఁగాని యేమైన నాపద గలిగెనా?

శేఖ—నాయాపదకుఁ బారమెఱుఁగనివాఁడ వారియాపద నేమి విచారింపఁగలను?

రోష—నీయాపదయైన నేమి.

శేఖ—అభయమొసంగిన వచియించెద.

రోష—ఏల సంకోచము? నిర్భయముగా వచింపుము.

శేఖ—అట్లైన నే ధన్యుఁడ. వాఁడుపల్లకిలో వచ్చుచున్ననిన్ను మీవాకిటనుండి నిర్బంధించిన వాఁడను నేనె. నిన్నుకోటపై నెక్కించుకాలమున జగమున కంతయుఁ బూర్ణచంద్రునిబోలెఁ దెలివి నించు నీముద్దుమోము వీక్షించితి. అప్పటి యానందముం దలఁచుకొన్న నిప్పటికిని శరీరము రోమాంచకుతెఁగయుచున్నవి. అప్పుడే నీచరణములపైఁబడి నన్నేలుమని విన్నవింప నుత్సహించితి. అయిన నీమానసము నిర్బంధకారణమునఁ గల్లోలితమై యుండ నట్టిసంరంభమునుచితమ్మని యూరకుంటి. విధిలేక మదనతాపము పడ చితి. మీఱుఁగాక యిన్నిదినములు బిగఁబట్టితి. నీతలపు గలిగెనది మొదలాహారనిద్ర లెఱుఁగక చిక్కిసగమైతి. ఇంకేమని విన్నవించువాఁడను?

చ. తుదమొదలేఁచర్గాని వగతోఁ బరితాపము బొందువాఁడ నై!
మ్మదిఁ నను రాగమన్న వినుమా మితిమీఱి నను గ్రహించినన్!
వలదని పేర్మి నీపదసపర్య మొనర్చెద పీడనాడినన్!
బ్రదుకఁగఁ జాలఁజాల నిదినమ్ముము బాలకురంగలోచనా!

రోష—అయ్యో! నీవిట్లాడుట పాడియా? ఇది దుర్మతమునుమా!

శేఖ—నీవేమన్నను విహితమే. నీవు పదతాడనమొనర్చినను భాగ్యమని యనుభవింతు. (ఇంకను సమీపించును).

రోష—ఛీ! ద్రోహీ! ఊరకపొమ్ము. చెడకుము. ఔరంగజేబు కూఁతురిట్టి దుష్కృతికి మనసార నియ్యకొనఁగలదని నమ్మితివా?

శేఖ—తన్వీ! నీవు రోషనారాయను నీముద్దుపేరు చెప్పుకొనియున్న నమస్కరించుచుంటిఁగాని యౌరంగజేబు కూఁతురన్న నాకు నవ్వువచ్చుచున్నది. నీకిది తప్పనిపని. (పట్టఁబోవును)

రోష—(దూరముపోయి) మానవహంతకా! ఎట్టి మాటలాడెదవు? మొనర్చెదవు?

శేఖ—తరుణీ! నీపాదములాన నినువిడువను. (కౌఁగిలింపఁబోవును)

రోష—(త్రోసి) హాలీం! హాలీం!

[పునః ప్ర: హాలీంబీ]

హాలీ—(శేఖని చెయిపట్టియీడ్చి) అయ్యో! ద్రోహీ! ఇట్టి దుశ్చింత నీకుఁదగునా?

శేఖ—హాలీం! నాగుణము నీ వెఱుఁగవు. నాతెలివునకు రాకుము. పట్టినపట్టు విడుచుట నాజన్మమున నేనెఱుఁగను.

హాలీ—నీచాత్మా! చండాలా! దుష్కర్మా! పాపీ! నీవొకమగవాఁడవా? అసహాయయైయున్న యాఁడుదాని నిర్బంధించు పందవు.

శేఖ—కం. ఎడగల్గఁ బొమ్ము పాపిని!
తడసిన నీప్రాణ సమితి దక్కనె యొక్క!
మ్మడిఁదీసెదఁబడఁ ద్రోసెద!
నడరుచు రాఁగలఁడె యొక్కఁడడ్డమునాకున్. ||

(హాలీంను ద్రోయును)

హాలీ—అయ్యో! చంపెనే-చంపెనే. పాపాత్ముఁడు!

శేఖ—(బాకుఁ జేతఁబట్టి) ఇంకొక్క కూఁతయిడిన నిట్లే పొడిచి చంపెదను.

హాలీ—అయ్యో! అయ్యో! చంపె. చంపె.

శేఖ—నోరు మూసెదవా? కావలయునా? (బాకుపెదకానించును)

(హాలీం, మాటలాడక మూలుఁగుచుండును).

శేఖ—రోషనారా! ఇంక దడవు చేసిన నాచేతఁ గాదు. నేనాటవికుఁడ నగుటచే నాగరక మోహావృత్తాంతముల నెఱుఁగను. అల్లశయ్యా గృహమునకుఁ బోవుదము. రమ్ము. (చేయిపట్టును).

రోష—(సమ్మతింపక పెనగులాడుచు).

అనుబంధము 2

(శేఖర్జీ రోషనారానీడ్చును)

రోష—ఓ పుణ్యాత్ములారా! వీరశ్రేష్ఠులారా! దయాళులారా! శరణాగత వత్సలులారా! ద్రోహభంజనులారా! శంకర్జీ! నే నమ్మియున్న శంకర్జీ! ఈవీటి కేలిక యగు శివాజీ! నాపాలిటికెవ్వరురారే?

[ప్ర: (శీఘ్రగమనమున) శివాజీ].

శివా—ఏమిది? ఏమిది? శేఖరా! ఏమీ కార్యము?

రోష—శంకర్జీ! ఈదురాత్ముఁ డొనర్చిన దుష్కృతి యెంతని వచింతును. మీరేలిక యగు శివాజీవీట నీమూఁడుమాసములు నిష్కళంకముగా మనియుంట నీద్రోహియీనా డొనర్ప నెంచిన దుడుకు చెయిదమెట్టిదో?

శేఖ—శివా—శంకర్జీ! నీకార్యమునకు నే నడ్డమురాను. నాకార్యమునకు నీవు రాకుము.

శివా—వెంట్ల మెదట నీవీ తరుణీమణిని విడువుము విడువకున్న—

శేఖ—(విడిచి ముందటికి వచ్చి) విడువకున్న నేమిచేసెదవు?

శివా—ఇదియేమి కార్యము తొల్లిఁ జెప్పుము.

శేఖ—నీవు చూచిన దే కార్యము. నేఁ జేసినదే కార్యము.

శివా—రోషనారా! నీవు చెప్పు మిదియెట్లు ప్రారంభింపఁ బడియె

రోష—మానవ శ్రేష్ఠా!—

హాలీ—(లేచిముందటికివచ్చి) అయ్యా! నేఁ జెప్పెదను. ఈరండాసుతుఁడు నిష్కారణముగ నీతన్విని బలిభవింప, నుద్యోగింప నే నేతెంచి "అన్నా! ఈకార్యము వలదని" యెంత చెప్పినను మానక నను మెడవట్టిత్రోసి బాకుచేకొని పొడువవచ్చె అయ్యో! చంపుచుండె నే—చచ్చుచుండె నే. వీని చేతుల కగ్గివెట్ట—(ఏడ్చును)

శివా—శేఖరా! సత్యమా యీవృత్తాంతము?

శేఖ—సత్యమైయున్న?

శివా—నినుబోలిన పాపాత్ముఁడు, నినుమించిన క్రూరాత్ముఁడు పుడమిపై లేఁడు.

శేఖ—నన్నేల నీవు విరోధిఁగాఁ జేసికొనియెదవు? నీకుఁగల్గఁగల ఫలము

నీవెఱుఁగవా? ఈతరుణీమణిని నేమోహించియున్నాను. అదివలదన్నను, నీవు వలదన్నను, అనిటలాక్షుఁడే వలదన్నను విడువను.

శివా— శిఖరిణీ వృత్తము.

అయారే దౌరాత్మ్యం బధికతరకష్టాత్ముఁడవుగా।
దయాలేశంబైనన్ గన కతిథియాతన్విదురిత।
క్రియారూఢిన్ శూరుల్వినని గురుదుర్ణీతిదగులన్।
భయాక్రాంతంజేయ న్దగునె యధమా పాపివగుచున్॥

దురాత్మా! శూరకులము నిట్లుచెఱుప జనియించిన కటిక పందవు. నిన్నెంత శిక్షించిన సరియగుకే? నీకుఁ బాదతాడనమే యర్హము. అయినను నాదండ నివసించి యుండుటచే నట్టి నీచగతినీకుఁ గలిగింపను. ఇదె కొమ్మిమ్మచంద్రహాసము. ఈదేవి కట్టెదుటనే మనయాయోధన మిందలి న్యాయాన్యాయములఁ దీర్పఁగలదు.

శేఖ—(నవ్వి) నీకేమిభ్రాంతియా యున్మాదమా? నాబలము నీవు నేఁడెఱుఁగవా? నీవట్టివారు పదుగురైన నాకీడగుదురా? ఏల సాహసించెదవు?

శివా—దురాత్మా! ప్రేలకుము. నీకుఁగావరము గలిగియుండుట నే నెఱుఁగుదు. అయిన ధర్మము నాయెడఁగలదు. చక్కఁగ నిలుము.

శేఖ—ఓరీ! నాబాహుబలము కలిమి నిను నీయంతవానిఁజేసితి. నీవెంత ప్రేలినను, నీసాహసమునకు సంతసింతుఁగాక, నాచేతులార నినుఖండింప సమకట్టను. ఒక తురక అంటులాడికై యింత ప్రాణాపాయము—

శివా—మానవాధమా! మూయుము. ఈసాధ్వీమణిని దుర్భాషణము లాడిన నోటఁ బుగువులు వడును. అనికినీవు పూనకున్న నే పూనెదను. ఇట్టి పతీతిలకము నిట్టి దురుక్తులాడిన నీనోటి కిదియేశిక్ష. (పాదరక్షతోఁ గొట్టును)

శేఖ—దురాత్మా! ఇంతకువచ్చెవా? నీకుఁ గాలమాసన్నమైయుండ నెట్లుతప్పును.

(ఇద్దఱు యుద్ధముచేయుదురు. శివాజి క్రిందపడును).

శేఖ—(పైనఁగూర్చుండి) నీచమానవా! ఎంతగతి తెచ్చుకొంటివి! ఇప్పు నినుఖండింతునా? అయిన నూరక యిచ్చోటు వదలి మాశుభయుల యానందవిలాసమున కడ్డమున్నాపుండెదవేని, వదలిపెట్టెద. చెప్పు మేమందువు శివాజీ?

రోష—(స్వ) శివాజీ! ఆహా! ఈమహాపురుషుఁడా శివాజి? శంకర్జీయన్న నమ్మియుంటినే? అయ్యో! ఇతని యాపదఁ దొలఁగించి యీనీచాత్ముని భంగపెట్టువారింకెవ్వరు?

శివా—(సాహసమున విడలించుకొనిలేచి శేఖర్జీని గ్రిందఁబడవైచి) పాపాత్మా! ఇప్పుడే మందువు? నిన్నింతింతగా ఖండించినను బాపమగునా? నీకుఁదగినశిక్ష యోచించి నాను. (అనిత్రాళ్ళచే .వానికాలు చేతులుఁగట్టి) నీయట్టి కృతఘ్నునిఁ జరుపాత మొనరింప వలయు. అట్లనే చేయించెదను. తరుణీ! రోషనారా! శూరులయిం డ్లకడ నున్న నీకిట్టి పరిభవ మీదురాత్ముని వలనఁగలిగెఁగా?

ఇంద్రవజ్రా వృత్తము.

నిన్నీగతిం జేసెను నీచకర్ముం|
డన్నన్నమానేరము లంకేమిటాన్ |
మన్నింపవే యందఱు మాన్యులున్ సం|
పన్నుల్గదా కల్గరు పాపులింకన్ ||

ఇంకిట్టివాఁడు మావీట వెదకిచూచినను గలుఁగడు. భీతిల్లకుము. మన్నింపుము. పోయివత్తును

రోష—మహాత్మా! (చరణములకు నమస్కరించి) నీయుపకారమునకు—

శివా—తరుణీ! నాకేమియుఁ బ్రశంస వలదు. (నిష్క్రమి)

రోష—(స్వ) ఆహా! ఏమీమహోదారతిలకుని యవ్యాజకరుణ! నేను సంశయించినటే యితఁడే శివాజియఁట. ఔరా! నాభాగ్యము!

(యవనికపడును)



శ్రీ

రోషనారా శివాజి నాటకము

ద్వితీయాంకము-ప్రథమరంగము

(అఫ్జల్ ఖాన్ విడిది)

[ప్ర: అఫ్జల్‌ఖానుఁడు, మొహాబత్ ఖానుఁడు, ఖాన్ జహాన్ బహాదూర్, మొదలగువారు- శేఖర్జీ

అఫ్జ—శేఖర్జీ షాల్‌కార్! నీవు శివాజి స్నేహితుఁడవే. ఈద్రోహచింతన యెట్లుకలిగె?

శేఖ—ఈగాయములఁ జూచినఁ దెలియుఁగదా? నాలుగు మాసములు బాధపడితినే. నాకెంత దుఃఖము గలిగి యుండవలయు?

అఫ్జ—ఇవియెవరి వలన నొనర్పఁబడియె?

శేఖ—ఆశివాజియను దురాత్ముని వలననే.

అఫ్జ—ఆశివాజి నిన్నిట్లేల చేసెను?

శేఖ—ఆవృత్తాంతమేలడిగెదరు? ఇప్పుడుఁ జెప్పరాకున్నది. స్వల్ప విషయము.

అఫ్జ—అటు చెప్పరాని స్వల్ప విషయమునకే శివాజిని జెఱుపఁ గలవనియు, నీ శత్రువులమగు మాకు సాహాయ్య మొనర్పఁగలవనియు నేమి నమ్మకము?

శేఖ—మీరు శత్రువులగుట నిక్కమే? వాఁడు మీకంటె నాకుఁ బరమశత్రువుఁడు. కోటపైనుండి నన్నుఁ గ్రిందికిఁ ద్రోయించి యున్నాఁడు. వానికిఁ గీడు కాల మగుటచే నాలుగు మాసములు బాధపడినను నే బ్రదికితి. మీతోడ వానికిఁ దగిన శిక్ష చేయించెదను. పగదీర్చుకొనియెదను తరువాత నేను మీకు మిత్రుఁడఁగాను.

అఫ్జ—ఇప్పుడు శివాజిని మాస్వాధీనము చేయుటలో నీకుఁ గల్గు నెంచిన ప్రతిఫలమేమి?

శేఖ—నా పగదీఱినదియే ఫలము?

అఫ్జ—నీ వెంత ధనము నపేక్షింతువు?

శేఖ—నామనస్తృప్తియే నాకు ధనము. నేను లంచముకొఱకీపని చేయఁ దలఁచినవాఁడఁగాను.

అఫ్జ—ఆర్యా! నీవు మాకుఁ బరమాప్తుఁడవైతివి. అయిన నీకార్యము నీవెట్లొనర్పఁగలవు?

శేఖ—నాతమ్ముఁడగు నరసింగ్ జీ మూలమున నీకార్యము నెఱవేర్పఁగలను.


అఫ్జ—మీశివాజి కోటదుర్గమమే. పదుగురి కంటె నెక్కువ జనులొక్కసారి పోవఁ గలమార్గములే యందుఁగలుగవే. నీకార్యమెట్లు సాధింతువు?

శేఖ—మీరు గొప్ప సైన్యముతో రాత్రుల యందే పయన మొనర్చుచు రండు. ఆపురికిఁ గతిపయ దూరమున విడియుండుఁడు. నేమరల శివాజిం బోయిచేరికొందు. అందుండి సమయ మొదవినప్పుడు రాత్రివేళ సద్దుగాకుండ మిమ్ముఁ గోటలోనికిఁ బిలిచి కొనియెద. తరువాత మీకార్యముఁ జూచికొనుఁడు.

అఫ్జ—నీయట్టి యాప్తుఁడు మాకులభించునే. (ఆలింగనము చేయును)

శేఖ—నన్నుసుతింపకుఁడు. నాపగకై మీకిక్కాలమున మాత్ర మాప్తుఁడ నైతిఁగాక, నేనిక్కాలంపు చెలితనముం గోరివచ్చిన వాఁడఁగాను. ఇంక నాయితము చేయింపుఁడు.

(నిష్క్రా—)



ద్వితీయాంకము-ద్వితీయరంగము.



(శి వా జి న గ రు)

[ప్ర: శివాజి, రోషనారా (మంచముపైన)]

రోష—నాథా! మహాక్రాంతి మహారాష్ట్రము వదలుము. నాతండ్రి మహాత్మకీయుల యెడ నింతు మరభిమానము గలవాఁడు. నాపైనెంత ప్రేమయున్నను, నీవతనికన్నులంబడితి వేని జాపకమానఁడు. నీవు మహారాష్ట్రము మహాస్మకీయము దవపుడు వేని—

శివా—దేవీ! నీకొఱకు మహారాష్ట్రమును దగలఁగాను. ఏమి కష్టమైన నగుటకు సిద్ధముగా నున్నాఁడను. అయిన మా దేశీయులు నాపై నెంతో భారము మోపెట్టి యున్నారు.

రోష—వలదు. నేనె మాతండ్రి యొద్దకుఁ బోయి కార్య సాధనమునకై ప్రయత్న మొనర్చెద.

శివా—ప్రయాణమున కాయత్తము చేయింతునా?

రోష—మరల మీరాలోచించినపుడు పోవుట యుక్తమని తోఁచును. నాఁడేపోయి యుండిన బాగుగనుండె. ఇప్పు డీగర్భభారముతోఁ నేఁ బోయినఁ గార్యము సఫలము చెందు నేని మేలగుఁగాక, కానున్నయెడల నన్నెంతయు బాధింపఁగలదు.

శివా—అయ్యో! నాఁడె పోయియుండిన నెంతయు యుక్తముగా నుండె.

రోష—ప్రాణేశా! ఇక్కడము చెప్పుదునా? ఏమి జరుగక నొక్క నిమిషమైన నే భరింప జాలను.

అనుబోధము 4

శివా—దేవీ! నీవు నా భాగ్యదేవతవు. (యుక్తి) ఆలోచన కాలోచింపకుము. నీకొఱకై మీతండ్రితోఁ నేఁ జెలిమి చేసి వాంఛితమిత్తుఁగాక నన్యాయ్య మేమి చేయఁగలవాఁడు! నీవు నాకొఱకు [illegible]

[ప్ర: (గోప్రమునకు [illegible]) శేఖర్జి (ప్రక్కనే నిలిచి)]

శేఖ—(స్వ) నేనేమి విన్నట్లు చేయుదునా? ఒక్కరీతిఁ జూచిన మిక్కిలి ద్రోహ కార్యము. సహ భావముతోఁ గలిసి మెలసియున్న హిందూ కపటారము సాధించి వారి సంహారింప సిద్ధము. ఇంతకంటె ద్రోహకార్యము గలదా? మతిమోహరీతిఁ జూచితివా తీర్పు [illegible]. ఈశివాజి దురాత్ముఁడు, కొంచెమైనను దాక్షిణ్య భావము చూపింపక యొక తురకకులాంగనకై నన్నువచింపరాని భంగి బోధపెట్టి

పై

చరుపాత మొనరింపఁ జేసెఁగా? దీనికెట్లు భరింపవలయు. భరింపను సాధ్యము కానిది కానఁ, నేనప్పుడే యప్జల్‌ఖానుని యొద్దకుఁ బోయి వానిసైన్యము నంతయు నొకరాత్రి గూఢభంగిఁ గోటలోనికి రాఁదీయుటకు మాట యిచ్చి వచ్చితి. ఇప్పుడు తిరుగుట పాడియా? ఏమైనఁగాని యింక వెనుదీయఁజాలఁ (ముందటికివచ్చి) (ప్ర) శివాజీప్రభువా! రావచ్చునా?

శివా—ఎవరవు నీవు?

శేఖ—శరణాగతుఁడనై వచ్చియున్న వాఁడ.

శివా—శివాజి యొడకు శరణాగతుఁడై వచ్చియున్న "రావచ్చునా"? యని యడుగు సంప్రదాయము లేదని యెఱుఁగవా? రమ్ము. నీవెవ్వఁడవు?

శేఖ—(ముందటికివచ్చి శివాజి కాళ్లపైఁబడి)

శా. అన్నా నీకటు చెప్పరాని బహుద్రోహంబేను గావించితిన్ ।
గన్నాఁడన్ ఫలమిప్పుడే వనభువిన్ దావాంబుధిన్ గ్రాఁగి యా ।
పన్నత్వంబునఁ దప్పుచేసితిని కాపాడంగ దేయంచు నే
విన్నంబోవుచు వేఁడువాఁడఁ గరుణన్ స్వీకించి పాలింపుమా ॥

శివా—(ఆశ్చర్యమున) శేఖరా! ఇన్నిదినములనుండి బ్రదికియున్నావా? ఎట్లు బ్రదికితి వెందుంటివి!

శేఖ—అయ్యా! ఆచరుపాతశక్తు యొదవిన నట్టే చచ్చు పుణ్యము లభింపదయ్యె. ఈచేతఁ జేసిన దీచేతననుభవింప నంత నట్టిసుకృతి మేల లభించునో ఇచటనే నిండఁ గలిగిన గాయముల కిన్నాళ్లు తపించి మగల నీయనుగ్రహముం గోరి వచ్చితిని.

శివా—శేఖర్జీ! తలఁగోయు పరిపంథి యయ్యును శరణాగతుఁడైన నేఁగాపాడక మాన నను టనీ వెఱుఁగుదువు. అయినను నీవొనర్చిన ద్రోహచింత శూరకులమునకే యపకీర్తి తెచ్చినది.

వసంతతిలక వృత్తము.

శూరుల్గలంగి మదిశోకముఁ జెంద నయ్యో!
ఘోరాఘభంగి నొడఁగూర్చితి పాపబుద్ధిన్ ।
నేరంబదీతనఁగఁ నేర్తునె యిట్టిచోటన్ ।
బోరామిసేయుటది పోలదు పోవుమింకన్ ॥

అట్టి నిన్నుపరల శూరులలోఁ గలిపితి కేని, యాతెగకే యపరాధ మొనర్చినవాఁడ నగుదు. ఇది కానిపని. నీ యిచ్చవచ్చిన చోటునకుం బొమ్ము. ఇక్కడ వలదు.

శేఖ—పొమ్మన్న నెందుఁ బోవఁగలవాఁడ. నీవు తప్ప నను రక్షించువా రెవ్వరు? నే విడువను. (కాళ్ళుపట్టుకొనును)

శివా—(వదిలించుకొని) నీ వెంత వేఁడినను బ్రయోజనము లేదు. కలుగదు. కలుగదు నాకుఁ గరుణ గల్గదు.

అనుబంధము 5

శోభ—నే క్షమించెద. నీ కేల వైరము? ఇప్పటి వీని చందము చూచిన నీవు తిరస్కరించినఁ బ్రాణములు పాయునని తోఁచెడు.

శేఖ—నిక్కము. నిక్కము.

శోభ—నాకొకకొక ప్రాణి హానిచెందుట చూడఁజాల. నాపైఁ బ్రేమగలదేని, నావిన్నప మొనరింపుము.

శివా—శేఖరా! రమ్ము. ఇఁక దుశ్చింత వదలుము. క్షమించితి.

శేఖ—మహాప్రసాదము. (మరల నమస్కరింపఁ బోవ)

శివా—(నిలిపి) ఈసాధ్వికై నిను మన్నించితి. నాకేల నమస్కారము? ఆమెకు వందన మొనర్పుము.

శేఖ—(స్వ) హా దైవమా! (శోభ నారాధు నమస్కరింప)

శోభ—అయ్యో! వలదు. వలదు. చాలును.

(నిష్క్రమింతురు)

యవనిక పడును.

ద్వితీయాంకము-తృతీయరంగము

(అదియే నగరు-పడకటిల్లు)

[ప్ర: శివాజి (పండి) రోషనారా (ప్రక్కన వీణెతో)]

రోష—(పాటపాడి) నాథా! (అని పిలిచి) నిద్రించియున్నాడు. నేను శయనించెదం.

(లోపల కల్లోల కల్లోలము)

శివా—(దిగ్గునలేచి) నా ఖడ్గము శరాసనముం దెమ్ము.

రోష—(తెచ్చియిచ్చును).

[ప్ర: చారుడు. (శీఘ్రగమనమున)]

చార—మహాప్రభువా! ఔరంగజేబు సైన్యమంతయు మనకోటలో రహస్యముగ ప్రవేశించి మన సైన్యము నరుకుదము చేయుచున్నది. ఇంకను వచ్చుచున్నది.

శివా—ఏవైపునుండి? ఏవైపునుండి?

చార—దక్షిణపుగోటవాకిలి నుండి యెక్కివచ్చుచున్నది.

శివా—అందు నేడు కావలియెవరు?

చార—నరసింగ్‌జీ

శివా—పొమ్ము. మన సైన్యమును సాధ్యమైనంత త్వరలో నాయితము గమ్మనుము.

చార— (నిష్క్రి)

శివా—తరుణీ! మోసము వచ్చె. ఈ నరసింగ్జీ యనువాడు శేఖర్జీ మనుమడు. స్వామిద్రోహిం గరుణించితిమి. వాడే శత్రువుల కోటనిచ్చియున్నాడు.

రోష—అయ్యో! నాకతమున నిట్టిహాని—

శివా—మించినందులకు వగవనేల? నేనిప్పుడేపోయి సేనానులను గార్యము నెట్టి యున్నదో చూచి వచ్చెద. (నిష్క్రి)

రోష—అయ్యో! ఎంత ఘాతుక కృత్యమాయె! సంగ్రామ సంతోషము నాకు లభించినట్లు పరమానందమున నుంటి నే! దైవమా! నన్నెట్లు పరిచెదవు!

అనుబంధము

[ప్ర: శేఖర్జీ (ఆతురతతో)]

శేఖ—రోషనారా! రోషనారా! చెడితిమి. మీ తండ్రి సైన్యమంతయు కోటలో ప్రక్కమున ప్రవేశించినది. నిన్నింక మిక్కిలి బాధింతురు. వారు గానకుండ నిన్ను దాచెద. రమ్ము.

రోష—(స్వగతము) ఈతని మాటలయందు మోసముకలదేమో చూచెద. (ప్ర:) శేఖర్జీ! తాళుము. శివాజి యిప్పుడే పోయియున్నాడు. వచ్చును.

శేఖ—తాళుట కవకాశములేదు. శివాజీ శత్రులపైఁ బోవుచు నీకార్య మొనరింప నన్నతఁడే నియమించినాఁడు. లెమ్ము. పోదము.

రోష—దురాత్మా! నీయట్టి పాపాత్ముఁ డెందైన వినఁబడెనే? మున్నఁగదా గత్యంతరము గానక నాపాదములపైఁబడ నానాథుఁడు వలదన్నను వేఁడుకొని నిన్ను గాపాడు నట్లొనర్చితినే. ఇంతలో నింత ద్రోహచింత పూని శత్రువులకు లోఁబడి మాప్రాణములకు గుత్తారమెత్తితివే?

శేఖ—తరుణీ! నీవు భ్రమచెందితివి. నేను శత్రువులకు లోఁబడు వాఁడనైన శివాజీ నన్నిట్టి పనికిఁ బెట్టునా?

రోష—క్రూరకర్మా! ప్రేలకుము. ఇట్టి యసత్యములాడి నీ వెన్నాళ్ళు జీవింపఁగలవు? ఇట్టి స్వామిద్రోహ మొనర్చినందుకు నీహృదయము పుఱుగులువడి కుళ్ళదే!

సీ. కలుషాత్మ నాతోడ నిలిచిమాటాడంగ
నెగ్గుగాదే నీకు సిగ్గులేదె।
వలదని ప్రాణేశుఁడలయింపఁ బ్రార్థించి
నిన్నాదరించితి విన్నఁగాదె।
మేలెంచకకట స్వామిద్రోహమొనరించి
చేటుగుదెచ్చిన కృతఘ్నుఁడవుగావె।
స్త్రీద్రోహమొకటిగాక నాదండకు శివాజీ
నిన్నుఁ బంపెనె యిది నిక్కమౌనె।

గీ. బొంకులాడిన నాలుక పుచ్చిపోదె
పెల్లుదుశ్చింత హృదయంబు కుళ్ళదు౯।
యెన్నిదినములు మననెంచి యున్నవాఁడ।
వోపాతక నిన్నుఁ గనఁబాపమొందుఁగాదె॥

నీతఘ్నుఁడు నరసింగ్ జీ కావలియున్న వాకిటినుండి కదా శత్రువుల గానిచ్చితివి? ఇది శివాజీ యెఱిఁగినచో నేమి చెప్పిపోయెదవే. అట్టివాఁడు నిన్నీపనికిఁ బెట్టునా?

శేఖ—అట్లైన వలదు విడువుము. నాకేమి కావలయు? (స్వ) ఆహా! అప్పుడే తెలిసి యున్నదే.

[పునః ప్ర: శివాజి]

శివా—దేవీ!—(శేఖర్జీని చూచి) ఆహా! వెదకఁ బోయిన లిబ్బి చిక్కినట్లాయెను. ద్రోహకర్మా! ఇక్కడనే చిక్కితివా? (వెంట్రుకలుపట్టి పడవైచి) దురాత్మా! (అని పాదరక్షతోఁ గొట్టి) నేనీపురము వెడలి పోవుటకుముందు నీవు నాకన్నులకుఁ గానరావేయని దైవముం గోరితి. నాపుణ్యమే మునవలయు. అదియిప్పుడు లభించె. (బాకుచేతఁ బట్టి) నేనిను జంపను. చంపుట నీకుపకారమగు. ఇదె నీకన్నులఁ బొడిచెద. ఇదె నీచెవులఁ గోసెద. నీకాలిగ్రేళ్ళఁ గోసెద. (అట్లేచేసి) ఇంక బ్రతుకుపొమ్ము. బ్రతికి నన్నాళ్ళు మిత్రద్రోహమునకు ఫలమిదియని జనములకు నీ స్వీయ రూపమున చాటుచుండుము. (శేఖర్జీ యఱచుచుండఁగా నావలఁద్రోసి) దేవీ! నాకవకాశములేదు. విశేష శత్రుసైన్య మూరుచేరి నాశనము చేయుచున్నది. నేఁ జిక్కరాదు. నీకేమియు భయములేదు. అచిరకాలముననే నీదర్శనము లభించుటకు దైవముం బ్రార్థించెద. (కౌఁగిలించి ముద్దాడును)

(యవనిక పడును).

ద్వితీయాంకము—తురీయరంగము.



(ఔరంగజేబు నాస్థానము)

[ప్ర: ఔరంగజేబు, ఇఖాదల్లాఖాన్ మహమ్మద్ రసూలుఖాన్, అబ్దుల్ ఫత్తేఖాన్.]

ఇఖా—పాదుషా! మీరేమియు యోచింపవలదు. అదెట్లు యెట్లు తప్పించుకొనఁ గలఁడు? నేఁడుగాకున్న రేపైనఁ జిక్కఁ గలవాఁడే.

ఔర—అదికాదు. వాఁడును జిక్కియుండిన మనరాజ్యము నిష్కంటకమగుచుండె ననియే కాని, వాఁడేమిచేయఁ గలఁడు? రోషనారా మాకులభింపఁ గలదే అంతియే చాలు.

మహ—దేవా! తమయాజ్ఞ యన్నఁ బంచభూతములును శిరసావహించు నన్నఁ దమసంకల్పము సిద్ధింపకుండునా? మీరోషనారాదేవి మీకేల లభింపక యుండఁ గలదు?

ఔర—నాముద్దుకూఁతురు నాకెప్పుడు లభింపఁ గలదెప్పుడు చూడఁగలనని, యువ్విళ్ళూరుచున్నాఁడ. సేవకుఁడు మొన్న రాత్రియే వచ్చెనే. నిన్నవే నాకూఁతురు కానఁబడియుండెనే. నేఁడునాలుగు గడియలయ్యె. ఇంకను నేల రాకయున్నది

మీర్—అంటినఁ బాబుగారు లేఁగందురు. దీర్ఘ ప్రయాణముల కోర్వఁగలరా? నెమ్మదిగ వచ్చుచుండవలయును.

ఔరం—నాబిడ్డపై నాకున్న ఘనమోహముచే మరల దారిలో నింకే మయ్యెనో యని భీతివొడముచున్నది.

అనుబంధము 7

మీర్—రాజరాజా! ఇటులగునా? ఈభూమండలమున మీయాజ్ఞకెందును నెదురు లేదన మీభీతికవకాశము కలదా? మధ్యాహ్నము లోననే వత్తురు.

[ప్ర: సేవకుఁడు.]

సేవ—రాజచంద్రా! రోషనారాదేవిపల్లకి వచ్చుచున్నది. అంతఃపురమువైపునకుఁ బోవుచున్నది.

ఔరం—భాగ్యమబ్బెఁ. సచివులారా! సెలవిచ్చితి.

(నిష్క్రమి)

ద్వితీయాంకము-పంచమరంగము.

ఔరంగజేబు నంతఃపురము.

[ప్ర: రోషనారాను కౌఁగిలించుకొని యౌరంగజేబు]

ఔరం—అమ్మా! ఎంతసౌఖ్యయుగ నుండిన చందము తెలియఁ జేయుచున్నావు?

సీ. నినుఁ బాసినది మొదలింక మొక్కయుగముగాఁ
గడుఁగష్టాది వెడలింపఁ గంటినమ్మ!
నీకై తనయకన్నునీరు పెల్లుగఁగార
నుడుకుమైనడలోర్చి యుంటినమ్మ!
చెలువాగ పుత్రి నిన్నిలకించుటకునదే
కోనయాడమె నాకనుకొంటినమ్మ!
నీవుచిక్కదవన్న దైవజ్ఞులను దూఱి
యనృతంబులాడెద రంటినమ్మ!

తే. గీ. తుంటవైరి పాపంబుల వింటినమ్మ!
క్రూరలతవ్రధించునని యెంచుకొంటినమ్మ!
కన్నులారఁగ నినుఁ బొడఁగంటినమ్మ!
ప్రాణవతియింకఁ బుడమిపై మంటినమ్మ!!

ఎంతాళోస్యము గలిగియున్నావు! నాకు దైవమింత సంతోసము నింపనే. తల్లీ! పరమ దురాత్ములగు మహారాష్ట్ర తస్కరులచేఁ జిక్కియుంటివే. ఇన్నాళ్లున్నయన్నాళ్లం బరమ భీతిపై యుంటివేమో కదా?

రోష—అన్నాళ్లు మిక్కిలి భయపడియుంటిని.

ఔర—తరువాత నభ్యాస వశమునఁ భీతిపడఁగాఁ గాఁబోలు. నీకుఁగడుపునిండ భోజన మిచ్చుచుండెనా?

రోష—భోజనమున కేమియుఁ గొదువలేదు. సర్వసౌఖ్యము లమరి యుండెను.

ఔర—అమ్మా! నాకుఁగడు నచ్చెరువు జనించె. శివాజీ దురాత్ముఁడు నీకు సత్కరించుచుండెనన్న?

రోష—అయ్యా! వానివృత్తాంతము మనమెఱుఁగని వారము గుట్టుచే నిల్పించెదవు. అదిపొఱపాటు. ఆశివాజి పరమ కరుణా విలాసుఁడు. ధీరశేఖరుఁడు.

ఔర—మఱియు నాశ్చర్యము. అమ్మాయీ! నిన్నేలయ్యా శివాజి చెఱవట్టినది? నీకుఁ దెలిసినా?

రోష—నామూలమున నీతోఁ జెలితనము వడయుటకై పట్టినాఁడఁట?

ఔర—నీమూలమునఁ జెలితనమెట్లు?

రోష—నామది వడసి నాపాణి నభిలషించి నేనందు కియ్యకొన్న—

ఔర—హాహాహా వాహావాహా! ఏమివింత! ఏమివింత! అమ్మా! నీకిది యెవరు చెప్పిరి? ఆతస్కరాధముఁడు—

రోష—అయ్యా! ఆతని గుణగణములు దెలియక తెగడకు. ఆతఁడు నీ చెలితనమునకుఁ దగినవాఁడు—

ఔర—మహారాష్ట్రపశువుతో నాకుఁ జెలితనమా!

రోష—

కం. కరుణాత్ముఁడు నగధీరుఁడు।
శరణాగతభరణుఁ డార్యసన్నుతుఁ డురుసం।
గ్గరరంగుఁడు సముదార్యుఁ డహా।
నారిదంతవిశాలకీర్తి యాతఁడు తండ్రీ॥

ఔర—పోనిమ్మా ఇప్పుడు వాని చింతయేల? ఊరుపేరు తెలియఁగఁబడకుండఁబోయి యున్నాఁడుగదా? అమ్మా! నిన్నువాఁడు నిర్బంధమున నుంచియుండెఁగదా బలాత్కారమున దుష్కృతి యేదియుఁ జేయఁబ్రయత్నింపఁడుగదా?

రోష—బలవంతమున దుష్కృతి యొనర్చుట వాని జాతకమున వ్రాయని వృత్తాంతము.

ఔర—మిక్కిలి సంతసించితిని.

అనుబంధము 8

కుమారీ ! నీవు వానినింతగాఁ బ్రశంసించెదవే. వాని గుణము నీకెట్లు తెలిసెను ?

రోషి.—పరిచయము వలనను, ననుభవము వలనను నెఱిఁగితి.

సౌర—వాని పరిచయము ననుభవము నీకెట్లులభించెను ?

రోష.—(తల వంచును).

సౌర—(భయమున) అమ్మా ! ఏమిప్రత్యుత్తరము ...

రోష—అయ్యా ! ఇంక దాఁప నేటికి ? నేమనఃపూర్వకముగ • దైవముసాక్షిగ నతని నుద్వాహ మాడితి.

సౌర—సుభానల్లా ! (మూర్ఛిల్లిలేచి) అయ్యో ! నాకెట్టి పగదాయవై జనియించితివే. మహోన్నతఖ్యాతిఁగన్న నాపూర్వ భామ వంశమను తెలిచీరకట్టి మసి పూసితివే. నాతనయ వంచెంచితివే. ఎంత మోసపోయితి. నీవెంతో పాపమునకు జన్మించి యుండవలయు. విధిలేకుండఁ జేసి యాదురాత్ముఁడు నినుపరిభవించెనని చెప్పియున్న సంతసము ననుభవించుచుంటి. మనఃపూర్వకముగ నుద్వాహమాడితి ననుటకు నీకు నోరెట్లాడె. మహామ్మదీయ చక్రవర్తికూఁతురవు తస్కరాధముని బెండ్లియాడుటయా? అమ్మా ! క్షమింపుము. మతిభ్రమమైన నిన్ను దూషించితి. నాకూఁతురవై యుండి నీవు మనసార నీదుష్కృత్యమున కియ్యకొందువా ? ఆదుష్కర్ముఁడు నీకేమో మందు పెట్టియుండవలయు చింతింపకుము. వైద్యులఁ బిలిపించి యాదుష్టౌషధము కడఁ జేసెదను ఈవృత్తాంత మెక్కడను జెప్పకుము శీఘ్రకాలముననె నీమెచ్చువచ్చిన రాజపుత్త్రునితో నీవివాహముఁ గావించెద

రోష.—అయ్యా ! నీకేమిభ్రాంతి ! ఇట్టిమహాత్ములు లోకమునఁ గలుగుదురని నీవు నమ్మెదవా? ఎట్టికోటీశ్వరుఁ, డెట్టి మదనసుందరుఁడైనను నీవు నన్నివ్వ నెంచినను నాప్రాణేశునకు విరుద్ధమైన యుపాయమున నొక్క కళయైన వెలిపుచ్చుటకు నాకు సాధ్యమా ? ఎవ్వని సుగుణము గన్నఁగాని తెలియదో, ఎవ్వని ధీరత వానినెఱిఁగిన వారికెల్ల నాసుంజీసెనో, యిట్టినా జీవితేశు శివాజింగాక నెఱవారి నేవరియింతునా ? అయ్యా ! నీమొదల నానుమిక్కిలి వినయమునఁ జేసి దాఁపక పలికితిని. నేనిప్పుడె నాప్రాణనాథునకు నాలుగు మాసములు గర్భవతినై యున్నాను.

సౌర.—ఖుదా ! హా ! హా ! (ముఖముకొట్టుకొని)

అనుబంధము 9

పోయెం బోయె నాయశము. మునింగె మునింగె నావంశము. అయ్యో! కులటా! నిను మరలఁజూడఁ గోరితి నే. నీ క్షేమమునకై యిన్నాళ్ళు పరితపించితి నే. మల్లెతీఁగెలకుఁ బ్రాఁకియున్న మదన్వవాయు వృక్షమిప్పుడు పాపరతీఁగ యావరించె నే. ఆసింఘుర కోట లోననే, నీవేల చావ వైతివి? మహాపయశము మోసికొని వచ్చితివే, తొలఁగుము. తొలఁగుము. నాయెదుట నిలువకుము.

రోష—అయ్యో!

శౌర—కూఁతవెడలినఁ గంఠము తెగిపడును. ఎవరునీయయ్య? నీవేచండాలుని బిడ్డవు? నీపాపపు మోము చూపకుము.

రోష—(ఏడ్చుచు నిష్క్రమించును)

శౌర—దైవమా! ఏమిచేయుదును? మానవయత్న మెందును నిష్ఫలముగదా? నాకన్నబిడ్డల కంటె నెక్కువగా నేనెంచియున్న యీతరుణీమణి యిట్లు చేయునే. నాకిట్టి యపకీర్తికలిగె? ఇప్పుడీ కాంత నిట్లే చంపితినా, లోకులందఱుఁ గారణము లూహింపఁ జొత్తురు. వెలివడును. అయ్యయో! అపకీర్తి తప్పదు. (యోచించి) ఇదియే కార్యము. ఇంతకంటెలేదు. వైద్యునిచేఁ గావలయుఁ గాకున్న నాచేతులార పిడపఁ గావలయు—సేవకా!

[ప్రవే: సేవకుఁడు.]

నీవీక్షణమున హకీం అబ్దుల్‌రహీంఖానును రమ్మనుము

(నిష్క్రమింతురు)

—శ్రీః ద్వితీయాంకము సమాప్తము శ్రీః

శ్రీ

రోషనారా శివాజి నాటకము

తృతీయాంకము-ప్రథమరంగము.

(సింహాఘుర్ ప్రాంతభూమి)

[ప్ర: శివాజి]

శివా—ఇదియొకటిచాలును. ఇదిమాత్రము సాధించితినా, మఱియొక శేఖరుని బోలిన మానవాధముఁడు కృతఘ్నుఁడు గలిగినఁగాక, యౌరంగజేబువంటివారు నూర్గురు వచ్చినను సాధింపఁజాలరు. ఎట్లైన నాసతీమణి పోకడ లరయుదు. అయ్యో! నాకొఱకై యాతరుణీమణి యెంతొ బాధపడియెనో, యేమాయెనో, మహాగ్రహమున దాని జనకుఁడను పాపాత్ముఁడు చంపెనో, ఎన్నిమార్గములనో యావిడ పొలకువ యరయ బ్రయత్నించితి. అంతఃపురమున నే లేదని తెలియవచ్చె. ఇంకెందున్నదో!

అనుబంధము 10

మృతిఁ జెందియుండిన వృత్తాంతము వెల్లడికాకుండదు. కనుక సజీవయై యున్నదని ధైర్యము వహింప వలసియున్నది. ఉన్నది, యున్నది. బ్రదికియున్నది. నాకింత మనోధ్దార్ఢ్యము న్నప్పుడొందగునా? అచిరకాలముననే, ముద్దుకొడుకు తోడనో, బిడ్డతోడనో, నాయొద్దఁ జేరఁగలదు!

[ప్ర. సైనికులు, రఘునాథనారాయణ్ హవంతే మొదలగువారు

రఘునాథనారాయణ్ హంత్వే! మోరోత్రియమల్ పింగళే! పంతోజీగోపీనాథ్! ప్రతాప రావ్ గుజార్! విరల్ బలదేవ్ గరుడ్ కర్! తానాజిమాలుస్రే! మీరందఱు వచ్చి యున్నారా?

అందఱు—మహాప్రసాదము.

శివా—ఇదె చీకటిపడి పదిగడియలయ్యె. మెల్లఁగఁ బోదమురండు. ఈత్రాడు నెట్లైన నావృక్షమునకు వైచెద. మనమొకరొకరెక్కి పైనఁ జేరితిమా, యక్కడ కావలివారు లేరు. మనఖడ్గప్రయోగము విచ్చలవిడి జరిపిన రెండుగడియలలో మన కోట సాధింపవచ్చును. (నాలుగైదు మాఱులు త్రాడువేసిన నది తగులుకొనును కొంతదూర మెక్కిన జారి క్రిందఁ బడును. మరలవేసి పైకి నెక్కవచ్చును) సచివులారా! ఇంక సాధించితిమి. మీరొక్కరొక్క రెక్కిరండు. (ఎక్కును)

తా, మా—(ఎక్కి కొంత దూరముపోయి కాళ్ళువడఁకి క్రిందఁబడును)

శివా—(క్రిందికి వచ్చి) ఏమిరారైతిరి?

తా, మా—అయ్యా! ఇది మాకుసాధ్యమగునా? అంతరాళమున నూఱడుగులు నేయాధారములేక వ్రేలాడుచున్నదే. ఎట్లెక్కవచ్చును? సగముపోవు వఱకుఁ గాళ్ళు వడఁకివచ్చితి.

శివా—ఇదియా శూరగుణము ఇప్పుడెక్కుము. చూచెద.

తా, మా—నాచేతఁగాదు? నాచేతఁగాదు.

శివా—నేను నీవెంటవచ్చెదరమ్ము.

తా, మా—నీవేమన్నను నాకు శక్యముగాదు.

శివా—మోరా! నీవెక్కుము.

మోరో—అయ్యా! యీతానాజి చెప్పిన మాటకు బెగడు గలిగెను. ఎట్లైనఁ జేసి యితని నెక్కించితివేని, నేము వెంటనే వచ్చెదము.

శివా—తానాజీ! నీకుఁ దప్పులిపని. ఇన్నిప్రయత్నములుచేసి యిటు వ్యర్థము చేయుదురా? ఎక్కుము

తా, మా—కాదు కాదు నాచేతఁ గాదు

[illegible]

శివా—నామాట వినకున్న నేమాఱు చెప్పెద బలముగాఁ
గోపంబు గలుగుసుమ్ము!
తా, మా—గడగడ నాకాళ్ళు వడఁకఁజొచ్చె నయారె
త్రాటిపై నెక్కఁగఁ గాటియయ్యె!
శివా—నిక్క మాడెదసుమ్ము నినుసంహరించెద
నీకార్యమొనరింప రాకయున్న!

తా, మా—అయ్యయో! యెటులో ర్తునయ్య యీపనిచేయ
నేనొక్కరుండనే పూనిచంప।

శివా—ముమ్మాటువినుము నిక్కమ్ము నిక్కమ్ము నిక్కమ్మను
చంపుటగడంగి లెమ్ము।

తా, మా—ఇతఁడెంతపొడవువాఁడతఁడెంతలావువాఁ
డిందఱుండఁగ నేనెయేటికయ్య।

శివా—అయిన నీప్రాప్తియిదె తప్పునానెపంద।

(కత్తితోఁ బైకిపోవును)

తా, మా—చంపవలదయ్య నన్ను మన్నింపవయ్య!

(పరువెత్తి యందఱి మఱుఁగుఁజొచ్చును)

శివా—యెందుదూరిన నీబ్రదుకింక లేదు।

(కత్తితోఁ గొట్టును)

తా, మా—చచ్చితిన్ని జచ్చితిని జంపెఁజంపె జంపె॥

(పడిచచ్చును)

శివా—(ఖడ్గముచే వానితల నఱికి) మోరో! నీవేమందువు?

మోరో—ఇదెవచ్చెద. (ఎక్కును)

శివా—(ఎక్కిపోయి డిగివచ్చి) గోపీనాథ్!

గోపీ—ఆహా! (ఇరువురు నెక్కెదరు శివాజీసైనికులందఱు నెక్కెదరు. కల్లోల కల్లోలము చేయుదురు).

[ని ప: శివాజి (మొదలగువారు జయజయ ధ్వానములతో)]

అనుబంధము 11

—యవనిక పడును—

తృతీయాంకము-ద్వితీయరంగము.

(రోషనారానగరు)

ప్ర రోషనారా (ఖాలెంతరాలై)

మంత్రసాని చాందీబూ

రోష—(మంత్రసాని కాళ్ళపైఁబడి) చాందీబూ! నీచరణము లంటివేఁడెదను. నాముద్దుకుమారుఁ డేమాయెఁ జెప్పుమా?

అనుబంధము 12.

చాంది—(ఏడ్చుచు) అమ్మా! యింతకంటె నిక్కపు వృత్తాంతమేమి. నేచెప్పిన దంతయు సత్యము.

రోష—పాపినీ! ఎంత వేఁడినను నింత నిష్కరుణయా నీకు? నిన్నిప్పుడ ప్రాణము తీసెద చెప్పు మెందున్నాఁడా పాపఁడు? (కుత్తుక బిగియఁబట్టి పడవేయును)

చాంది—అయ్యో! అయ్యో! చచ్చితి. చచ్చితి. విడువుము.

రోష—చెప్పుము. చెప్పుము. నిక్కము చెప్పుము.

చాంది—చెప్పెద విడువుము. చెప్పెదవిడువుము.

రోష—(విడుచును)

చాంది—అమ్మా! కూర్చుండుము. నా కవసానకాలము సమీపించినది. ఇంక దాఁచ యేమి ప్రయోజనము? మీతండ్రి నీకు గర్భస్రావమగుటకుఁ జేసిన చికిత్స లన్నియు నెఱిఁగితివికదా? ఎట్లును నీగర్భ మవియకున్న నీకై భూమి నిసౌధము నిర్మింపఁ జేసి కారాగృహము నందువలె నిన్నుంచి ప్రసవించిన వెంటనే తన కుదంతము పంపు మని నను గట్టడవెట్టి యూరికిఁ బోయె. నీవు ప్రసవించితివి. నేఁజెప్పనంపితి మూఁడవనాఁడే యియ్యెడకు వచ్చె. నీవు నిద్రించు సమయమున నీ వెఱుఁగకుండ నీపాపని జనకుఁ దెచ్చియిమ్మనియె. నీప్రసవమైన పదిదినముల వఱకు నిరీక్షించినను, నీ వేమి కారణముననో లోక మీవృత్తాంత మించుక యూహించియో పగలుగాని రాత్రిగాని కన్ను మూయవైతివి. ఈచరిత్ర మతనికి నివేదించితిని. ఏదో యొక యౌషధము నీటియందుఁ గలిపి నీకుఁ ద్రావ నిమ్మనియె. నిన్న నీకిచ్చితి. నీవట్టె యొడలెఱుఁగక నిద్రించితివి. నీపాపని గొనిపోయి యతని కిచ్చితి. వాని నెగ్గొని నన్ను పొమ్మనియె. నేను నేమిచేయుదునో యెఱుఁగున పేషుచేతఁ బొంచుండి. వినుచుంటి.

కొంతసేపు నీకుమారుని జూచి రోదనము చేసె. కొంతసేపు ముద్దాడె-కొంతసేపు "అయ్యో! కుమారా! ఇట్టిసుందరుని జంప నాకుఁ జేతులు రావె" యని తనలోఁ దానె మాటలాడె. తరువాతఁ గొంతసేపటికి "నాయన్వయఖ్యాతి యంటఁ గలయు. విధిలే"దని వచించి వాఁకిట కేతెంచె. నేను దూరమునఁ బరువెత్తితి. మరల వాఁకిటియొద్ద కేతెంచితి. మూయఁబడియుండె విను చుంటి. కత్తితోఁ గొట్టిన శబ్దము వినుపించె. బాలుఁడఱచిన శబ్దము వినిపించె. కొంతవడి కఱపు నిలిచె—

శోభ—హా! హా! హా! దైవమా! (మూర్ఛిల్లును)

చాంది—లెమ్మ. లెమ్మ. అడుగఁ దగిన వృత్తాంతమడుగుము.

శోభ—అయ్యో! ఇంకేమడుగఁగలను? పోయెనే నాముద్దుబాలుఁడు. వానిమాతామహుఁడె వానిపాలి యముఁడయ్యెనే. కుమారా! పదిదినములు ముద్దాడ మాత్రమే నీకు నాఋణమా? అపకీర్తి యపకీర్తి యనివాపోయి, యీపాపాత్ముఁడెంతచేసె? త్ర్యంబకా! నానాథుని ఋణము లేకున్నను నిన్ను జూచి కాలము గడపనెంచితినే. అదియు లేదయ్యెనే. నీరొమ్మునున్న సింహాకృతి గల మచ్చ దినదినమును ముద్దాడు చుంటినే. ఇఁకెవ్వరి ముద్దుగొందు కుమారా! కుమారా! (మూర్ఛిల్లి లేచి)

అనుబన్ధము 13

చాంది—(పరుండి) అమ్మా! చచ్చుచున్నాను. లేవఁజాలకున్నాను. నాకింత నీరైనఁ దెచ్చియిమ్మా.

శోభ—అమ్మా! నీ వేటికిఁ జచ్చెదవు? నాకుమారుని పాలిటి మారివై మ్రింగితివి.

చాంది—అమ్మా! అటుకాదు. పాపాత్ముఁడగు నీతండ్రి నీగర్భ వృత్తాంతము నిగూఢము నరింపఁ గోరి కాంబోలు నేఁడుదయమున నాకొక హల్వా తిననిచ్చె. భుజించితి. అప్పటినుండి కాళ్ళుగయవయ్యె. కడుపునఁ జెప్పరానిసంకట ముప్పతిల్లె. విష ప్రయోగము గావించి యున్నాఁడని యిప్పుడు తెలిసె. అయ్యో! అయ్యో! (పొరలాడును)

శోభ—అయ్యో! ఈవృత్తాంతము నెఱిఁగినదాన నౌటచే నిన్నుఁ నంతము చేయ నిట్లు గావించినాఁడు కాఁబోలు. ఎట్టిపాపాత్ముఁడు! అమ్మా! ఇంతచెప్పితివే? చంపిన పిదప నాకుమారుని జూచితివా?

చాంది—నేఁ జూడలేదు. ఆయభిలాషయే నాకుండె. నావంజేసి పానిబండఁ జెట్టియున్నచోటికిఁ బోయి చూచితి. అందెందును రక్తము బొట్టైనఁ గానరాలేదు

శోభ—అయ్యో! ఖండింపలేదు కాఁబోలు. నాకుమారుఁడింకను బ్రదికి యున్నాఁడు కాఁబోలు.

చాంది—బ్రదికియుండిన సాయంతనము వఱకు నయ్యెడకుఁ బోవుచు వచ్చుచుంటినే. ఒక్కసారి యయిన బాలాక్రందనము వినరాకుండునా?

రోష.—మాతండ్రి యెక్కడికైన నెత్తుకొని పోయెనేమో ?

చాంది.—రాత్రినాలుగు గడియల వఱకు నింతకొక యాఱుగంటల క్రిందటి వఱకు మీతండ్రి యాయింటనే యుండె. నేఁబోవుచు వచ్చుచుఁ జూచుచునే యుంటి.

రోష.—అయిన నాబాలు నెట్లుచేసి యున్నాఁడని యెంచెదవు ?

చాంది.—నాకుఁ జూడఁ గుత్తుక పిసికిచంపి తానే యెక్కడనైన నఖగనము చేసి యుండవలయు ననితోఁచు.

రోష.—మఱియొక్కరి కాబాలు నేల స్వాధీనము గావించి యుండరాదు ?

చాంది.—అయ్యో ! ఈవృత్తాంతము తెలిసినందున నాకే విషమునిచ్చి యున్నవాఁడు మఱియొక్కరి కీసంగతి యెఱిఁగించునా ? అమ్మా ! ప్రాణము పోవుచున్నది. నీరిమ్ము.

రోష.—ఇదె తెచ్చెద. పోయి యాదురాత్ముని నావోటి కనిపెటుఁ ద్రిష్టేద. నన్నేమి చేయునో చూతము. (నిష్క్రమించును)



తృతీయాంకము-తృతీయరంగము.

(సింహఘుర్ కోట)

[ప్రః శివాజి, బాజిరావ్-హరిరావ్, బలదేవ్, మోరో తిరుమల్, గోపీనాథ్. మొదలగువారు]

శివా—రఘునాథుఁ డింకను నేలరాఁడయ్యె. ఈసంధానమున కష్ఘల్ ఖానుఁ డొప్పు కొనెనో, లేదో.

మోరో—వచ్చును. ఇంతలోనన వచ్చును.

శివా—మిత్రులారా! ఈకార్యము హీనకార్యమని నేనెఱుఁగుదును. అయినను యత్నము లేమున్నది? ఈపదునొకండు మాసముల నుండి యీయష్ఘల్ ఖానుఁడు మనకోటను ముట్టడించి యుండుటచే మనకు భోజనాది పదార్థములు తెచ్చుట కవకాశము లేక సైన్యమంతయు క్షీణీభూతమయ్యె. నాకొఱకంత గోరాచింపఁగాక, నాయందలి యనుగ్రహమున నన్ననవరతము పరిపాలింపు చుండు మీకొఱకై దుఃఖించెద. కావున సంధి కార్యము కంటె వేఱుపాయము లేదు.

సీ. తప్పనిభంగిమంత్రములాడినాకెందు
జయముగూర్చిన భవ్యసచివులార!
మీబోధలెంచక మేల్మినేవెళిన
న్నరసిపాలించు దయ్యాళులార!
కష్టంబులైన నాపనిచేసి నాకు నీ
ధరణిదెచ్చిన మహోపకారులార!
ప్రాణంబుపై నాస పాటింపకయె నాకు
ధృతి నింపఁ జాలిన ధీరులార!
తే. గీ. వీరులార మహోన్నత శూరులార!
దుఃఖములు నాకతన మీకుఁ దగ్గదరెనెందు!
నోరిది మీకష్టములనింకఁ జూడనోడి!
మిడికిసంధికిక్కి బూనెద మిత్రులార॥

అయినను మీకును నాకును గడుహీనతదెచ్చుసంధి కొప్పను.

[ప్ర: రఘునాథ్ నారాయణ హావంత్యే.]

శివా—రఘునాథ్ ! వచ్చితివా? ఉదంతమేమి?

రఘు—నీయాజ్ఞ యంతయు నించుకైనఁ దప్పకుండ నిర్వహించితి. ఈవిషయమున నీతో మంతనము మాటలాడుటకొఱ కాకోటలోని మండపమునకు వచ్చెదనని చెప్పినాఁడు.

శివా—నేఁజెప్పిన నియమముల కనుమోదించినాఁడా?

రఘు—అట్లనే నిరాయుధుఁడై యేకభటమాత్ర సహాయుఁడై వచ్చుటకును సమ్మతించినాఁడు.

శివా—అయిన నే నీసాయంతనముననే పోయెదను. నీవు మాత్రము నావెంట రమ్ము.


మోరో— దేవా! ఆ యవన సేనాని యింతమాటకే మీరన్న యన్నిటికి ననుమోదింప వలయునన్న నాకేమో సంశయముగా నున్నది. వాఁడు గూఢముగా శస్త్రాయుధములు గొనివచ్చి నీకేమైన నపాయ మొనర్చునోయని—

శివా—శూరుఁడగు వాఁడట్టిపని కుద్యమించునా?

మోరో—యవనుల నమ్మరాదు. మనము సిద్ధులమై యుండుటమేలు.

శివా—కానిమ్ము. అట్లైన నేనును సాయుధుఁడనై వచ్చెద. మీరెల్ల సైన్యముతో దవ్వుల నుండుఁడు. అంతయుఁ జక్కఁగ జరిగెనా మంచిదయ్యె. ఒండైన సేనొక యీలవేసెదను. వెంటనే ప్రాణముల కాసగొనక యవనసైన్యముఁ జక్కాడుఁడు.

(నిష్క్రమింతురు)



తృతీయాంకము-తురీయరంగము.

(సింహాఘర్ వెలుపలితోటలోని మండపము)



శివాజియందుండును. పిదపనఫ్జల్‌ఖాన్ ప్రవేశించును.

శివా—ఔరంగజేబు చక్రవర్తి దక్షిణహస్తప్రాయుఁడని నుతికెక్కిన యఫ్జల్‌ఖాను మహాత్మా దర్శనమా నాకులభించుట?

అఫ్జ—ఇంత వినయ సంపత్తియు నింత తేజమును గలవాఁడు శివాజి విభుఁడుగానే యుండవలయుఁగదా?

శివా—సల్లామ్‌లు. సల్లాములు.

అఫ్జ—సల్లాములు. సల్లాములు

(ఇరువురు నాలింగనము చేసికూరుచుందురు)

అఫ్జ—నీవు తీర్మానము కావించిన విషయము మిక్కిలి యుక్తము. ఎన్నిదినములైనను మా చక్రవర్తిపగ నీకుఁ బ్రాణాపాయము కలిగింపక మానదు. మాచక్రవర్తికి నీపై నెంతకరుణ రావలయునో యంతచేయుటకు నేనున్నాఁడ.

శివా—ఉమ్రా! నీవన్నమాట సత్యము. ఎన్నిదినములని యూరక పోరాడుచుండ వలయును. నే విధేయుఁడ నగుట నాకును, మీచక్రవర్తికిని మేలుగదా?

అఫ్జ—నిక్కమగును. అయిన నీసంధికై నీవేమి సమయముల నపేక్షింతువు?

శివా—

మ॥ ఘనదుర్గంబుల నేఁబదింగొనియె నే కాంక్షించి యిమ్మంచుఁ గో।
రను నాకిచ్చినఁ దృప్తిఁ జెందెద సతారా రాజ్యమున్వీడియుఁ।
బునహా రాజ్యము నింక మోహగతి సొంపుల్మీఱఁగా నన్నుఁబ్రో।
దినపుత్రీదయనిచ్చిన న్మనుపరాదే రోషనారాసతిన్॥

నాకుఁ గనేఁబదికోటల నేనాశింపను. నాకుఁ బునహారాజ్యమునకు సతారా ప్రదేశమునకు స్వామ్యమిచ్చి కాపాడుట కిష్టముగలదేని, నే విధేయుఁడనై-నీవెంటనే వచ్చెద. ఇదిపరమ రహస్యమాటచే సంకేత స్థితి నపేక్షించితి.

అఫ్జ—తోబాతోబా! మంచికోరికలాయె. నీకోటలన్నియు నేము సాధించిరయే యున్నామే. నీవిచ్చుట యెక్కడిది?

శివా—మీత్నవ్యర్థము సాధించిన యేఁపుమీరల నే హానిగాలువఁ జాలనా!

అఫ్జ—విడఁబుమిది కానిపని. నీవు మారాజునకు దాసుఁడవై వచ్చిన, నిన్నొక ప్రదేశమునఁ నుంచి జీవనము నడపించుటకును, శిరచ్ఛేదనము గాని, కారాగృహవాసము గాని కలుగకుండఁ జేయుటకును, ప్రయత్నింపఁగలను గాక. సామాన్యునకై నీకు రాజ్యమిప్ప మని చెప్పవారు నోరాడునా? మాస్వామికి మతిపోయినా?

శివా—అట్లైన నీకును నాకును బహుదూరము. క్షమింపుము (లేచును)

అఫ్జ—ఓరీ! నీకింత కావరమా? చావనయ్యె దినములు మూఁడవు.

శివా—ఊరక ప్రేలకుము. వచ్చినపని యాయెను. పోయెదను.

అఫ్జ—(స్వగతము) చేజిక్కినవానిని విడుచుట తగదనియు, సంధి కుదిరినను, గుట్టు బయలైనను వీని వధించి జేసికొనవలయుననియు దండపోసి నిర్బాధముగా నాయుధములు దెచ్చినది యేలాయె (ప్ర) నీవు మాచేఁ జిక్కిన పరిపంథివి. నిన్ను వదలుదునా?

శివా—నా తెరవునకు రాకుము. నే కోట చేరికొన్న పిదప నా సైనికులతో వచ్చి సమరము చేసెదను.

అఫ్జ—సమరము! ప్రాణముతో దక్కుదువా? నాఁడనే

శివా—గురుకుములు ప్రేలకుము నీప్రాణములకై పాశమున్న? [పోవును]

అఫ్జ—తస్కరాధమా! అట్లైనఁ జచ్చితివి (ఖడ్గము కవచమునుండి తీసి తలపైఁ గొట్టును)

శివా—(నడిమికట్టులోనున్న కటారితీసి పొడుచును)

[ఇరువురును [illegible] అఫ్జలుఖానుఁడు పడును]

శివా—[ఈలవేయును]

[మహారాష్ట్రసైన్యము [illegible]]

[illegible]

తృతీయాంకము-పంచమరంగము.

(బయలుస్థలము.)

శేఖజీ మూలుగుచుఁ బడియుండును

శేఖ—దైవమా! నాకెట్టిసంకటములఁ దెచ్చితివి! ఈనాల్గేండ్లు నాచెలియలింటఁ బొట్టకూటికై వెలిఁదలక పడియుంటి. ఎంతచావవలెనన్నను, మృతి గలుగదయ్యె. నేనెంత భారముగానున్నను, నామఱఁది తనభార్యకై నాకింతకూడు వేయుచుండె. ఆచెలియలు మృతిఁ జెంది నెలదినములైనఁ గాలేదు. అనదనైయున్న నన్నుఁ బాపమనక, నామఱఁది యిలువెడలఁ గొట్టె. ఎవరును నాహేయ రూపముం జూచి రోకిరించుకొనువారుకాక, పాపమనువారులేరు. ఈనాల్గుదినముల నుండియు నా తారాడుచేతుల కబ్బిన కాయకసరులుగాక, యాహారము గానక, చావనైయున్నాను. మృతికంటె సంతోషకరమగు సుఖము నాకులేదు. ఎంత సంతోషమున్నను నొక్క కొదవ మాత్రము తీఱకున్నది. అనుభవించితి నాదుష్టకృత్యముల కెల్లఫలము. కాని యశ్రుతదృష్టగోచరమగు నిట్టి దుష్ప్రాప్తి నాకుఁ గలిగించిన పాపాత్మునిపైఁ బగదీర్పలేని దుష్ప్రాప్తికై వంత పొడముచున్నది. ఆశివాజియను మానవాధముని సింహఘుర్‌కోట సాధించుటకు సులభోపాయము పలుమాఱు లాలోచించి గుఱుతించితి. అదియెవ్వరికిం జెప్పుటకు లేకున్నది.

[ప్ర: ఒక్కయాశ్వికుఁడు.]

ఆశ్వి—(శేఖజీని జూచి) ఇదేమి రూపము! ఏమియాకారము! ముక్కు చెవులు కన్నులు లేవు కాలిప్రేళ్ళు చేతిప్రేళ్ళు పోయినవి చచ్చువానివలెనున్నాఁడు. (సమీపించి) అయ్యా! నీవెవ్వఁడవు? ఈప్రాప్తి యెట్లు గలిగె?

శేఖ—సమీపమునకు రమ్ము (ఆశ్వికుని చెవిలోఁ జెప్పును)

ఆశ్వి—ఆహా! హా! హా! నీచరిత్రమద్భుతము. శేఖజీ! శివాజీ యింతటి చండాలుఁడా? వానికిఁ గాలము సమీపించినది లెమ్ము. మేమాపనికై పోవుచున్నాము.

శేఖ—అయ్యా! మీరెవ్వరు

ఆశ్వి—విని సంతసింపుము. నే నౌరంగజేబు చక్రవర్తి సైన్యములోని యాశ్వికుఁడ. అతని ధీరసేనానాయకుఁడగు నఫ్జల్ ఖానుఁడు సింహఘుర్ కోటఁ బదునొక్క నెలలు ముట్టడించి

యుండ నాశివాజికి సుందరామిస్త్రై సంధి కోఱకని యతని నొక్కడకు నిరాయుధు నిగారమ్మని, తాను పరమ దురాత్ముఁడై యాతని బొడిచి చంపె. ఈవృత్తాంతము చక్రవర్తి యెఱింగి మిర్జా రాజ జయసింగను మహావీరుని నిప్పుడు పంపియున్నాఁడు. అదె రానున్నాఁడు.

శేఖ—అయ్యో! పోవుచున్న ప్రాణములకుఁ బాలుపోసితివి. ఒక్కవిన్నపము. ఈక్షణ మునఁ బోయి జయసింహ ప్రభుని నాయొద్దకుఁ దోడ్కొని రమ్ము. చచ్చుటకు ముందే నేనెఱిఁగిన రహస్యమాతనికిఁ దెలిపెదను. పామ్మాలస్య మొనర్పకుము.

ఆశ్వి— (నిష్క్రమించును)

శేఖ—ఇట్లుండవలదా సమయము? ఇంక నేమ్మదిగఁ జావఁగలను.

[ప్ర: మిర్జారాజ జయసింహుఁడు. ఆశ్వికుఁడు]

ఆశ్వి—శేఖర్జీ! జయసింగురాజు వచ్చియున్నారు.

శేఖ—రమ్ము. కూర్చుండుము (ఆయాసముతో) మాటలాడ—అవకాశము—సింఘర్ కోట—దుస్సాధ్యము—రెండేండ్లుపట్టును— వాయువ్యమూల— ఎత్తుబురుజు— మందువేసినయిల్లు—గాలిపటములు—నూనెబట్ట—నిప్పు—పైకివిడిచి— సరిగామం దింటిపైన—అయ్యో! అయ్యో! (చచ్చును)

మిర్జా—అయ్యో! వీఁడు మృతిఁజెందె. ఇతఁడు చెప్పిన వృత్తాంతము తెలిసె. మిక్కిలి మంచి యుపాయము. ఆశ్వికా! నీవీక్షణమునఁ బోయి మనసైనికుల గాలిపటములఁ గట్టఁ బంపుము. దానికొన నొక్కతైలసిక్త వస్త్రముఁగట్టి తుంటవెట్టి కోటవెలుపల నుండి మందుటింటిపైన వైచినఁ గోట ధ్వంసితమగును. వీనిఁ గొనిపోయి యావైపున నుంచుదము.

(ఇరువురు శేఖర్జి శవము నెత్తికొనిపోదురు తెరుకయవనిక నెత్తఁగ గోటకనిపించును)

(రాజాజయసింగు సైన్యములు గాలిపటములతో నగ్నిలోఁ బ్రవేశింతురు గొప్ప శబ్ద మగును. మంటపుట్టును)

[ప్ర: శివాజి]

శివా—శూరవర్యా ఇదే కీర్తిగాంచినవాఁడ. ఎవ్వరికిఁ దెలియని యుక్తిచే నీకోట సాధించితివి నాసైన్యమంతయుఁగూలె. సేనానులు పలాయితులైరి ఇంక నా ప్రాణము లేటికి.

మిర్జా—శివాజీ! నీవుశూరశ్రేష్ఠుఁడవు అయినను, ఔరంగజేబుతోఁ బ్రతిఘటించి ఫలమేమి. నాశక్తికొలఁది యాతనికిఁ జెప్పి నిను గర్హణింపఁజేయుదు రమ్ము

(శివాజిని బద్ధునిగావించి (జయధ్వనులతో)

తిరుబంధము 14

(నిష్క్రమింతురు)

శ్రీ

రోషనారా శివాజి నాటకము

తురీయాంకము-ప్రథమరంగము.

ఔరంగజేబునగరు

[ప్ర: ఔరంగజేబు, రోషనారా (అతనికాళ్ళపైఁబడి)]

ఔర—పుత్రీ! లెమ్ము. ఏల యిట్లూరక వృత్తాంతము చెప్పక ప్రార్థించెదు. నీయభీష్టమైనదేమి?

రోష—అయ్యా! నాకభయమిచ్చిన వచించెదను.

ఔర—అమ్మా! నాప్రాణపదకమవే. నీ కీఁదగని పదార్థమున్నదా నాకు? నిర్భయముగా వచింపుము.

రోష—అయిన నాగోడంతయుఁ గొనసాగి వినుము. శేఁజోరులచే నెత్తుకొని పోఁబడిన పిదప నాలుగు నెలలయాపన్న సత్వనై నీయెడ కేగుదెంచితి. దైవికముగా నామానసము నీకు వైరి యైనను శివాజి యధీనమైనదని పలుమాఱు విన్నవించితి. కనికరింపవైతివి. నేఁ గన్నకొడుకు నాకు లేకుండఁ జేసితివి. కొంచెమైన నక్కటికము చూపక నాకు లేకున్నను, వానితండ్రి యెడకైనఁ బంపక నిరపరాధు, నెత్తురుగందు, ముద్దుపాపని నీచేతులార ఖండించితివి. మగనిబాపి పుత్రు లేకుండ నేకాకినిఁ జేసితివి. అయినను మానె. నాప్రాప్తియనుకొందు. ఇంతవిన్నపము మాత్ర మాదరింపుము.

సీ॥ ప్రాణంబుప్రాణమై పాలించుచున్న నా
జీవితేశ్వరునిఁ బాసితినిగాదె!
కలుషంబనక నాదు గర్భభారముఁదీర్చ
స్రావణక్రియలఁ జేసరితిఁగాదె!
యక్కటికము లేక యక్కటా నాముద్దు
సుతుఁజంప వనిఁటఁ గుందితినిగాదె!
పెల్లుశోకమున నిన్నాళ్ళుఁ ద్రభ్రాంత్తమటంచు
మతిఁదక్కి యూఁటిడిల్లితినిగాదె!

తే గీ॥ యెక్కటి శివాజి నీచేతఁజిక్కినాఁడు।
ధీరుఁడాతఁడు వేఱొంటు నేరమెఱుఁగఁ।
డెలమి మన్నించి పరికించి యోఘుకరుణ।
తోడ నాతండ్రి యతని గాపాడరాదె॥

ఇప్పుడు శివాజి నీచేఁ జిక్కియున్నాఁడుకదా? వాని రక్షింపరాదా?

అనుబంధము 15

ఔర—పుత్రీ! ఏల యీదుర్మతము నీకు? మహోన్నతాన్వయము నేటఁ గలిపి శాఫర తస్కరాధముఁ గాంక్షించితివి. చిఱుత వయసున నంధమోహమని కొన్నాళ్ళు రకపోలిచ్చితివి. ఇప్పటికిమానవే. వాఁడుమరియున్న నేమి, చచ్చిన నేమి. ఈమాట వలదని యానపెట్టితి నే?

అనుబంధము 16

రోష—అయ్యా! ప్రకృతి బాధయెట్లు వదలనగును? నీయాజ్ఞయనుల్లంఘ్య మగుటచే నతఁడున్నయెడకుఁ బోవుట మానుకొంటిఁగాక, మఱచుట సాధ్యమా?

ఔర—ఒప్పితి. నీవువానియొద్దకుఁ బోవనంటివి. ఇంకవాని మనుగడపై నేమిచింత?

రోష—నీవెంత వానిశత్రువునిఁగా భావించినను నాప్రాణనాథునిఁగా నే భావించుదానఁ గదా? అట్టివాఁడు కొఱతవడుట, నామానసమున నెఱిఁగలి పుట్టదా?

తే గీ॥ ఉసుకులకు నెల్లఁ దాల్మి మైనోర్తునయ్య।
మర్మమెఱిఁగిన జనము లీమాయలాడి।
రమణి తనమామయాజ్ఞ శూలమునఁబడిన।
ఘనునియాలన్న నోళ్ళఁగఁగిలనెతండ్రి॥

ముందెప్పుడైన నే నతనికి సతినౌట బయల్పడిన కొఱతవడిన వానియాలన్న నా కట్టి యపకీర్తి.

ఔర—కానిమ్ము నీయిచ్చపొప్పున నే, నాశివాజిని బ్రదుక నిచ్చెద నాకువచ్చవచ్చిన యుమ్రాను పెండ్లియాడుదువే?

రోష—అయ్యా! ఇన్నిమాటలాడుట యుమ్రాను పెండ్లియాడుటకా? అంతదార్శ్యము నాకున్న శివాజి విషయమై యింతేల వేఁడుకొంటిని?

అనుబంధము 17

ఔర—పుత్రీ! కడమాట చెప్పెదను. నేనాశివాజిని నీయిచ్చపొప్పున బ్రదుక నిచ్చెద. ఒక్కమాసములోపల నీవు నాయిచ్చవచ్చిన యుమ్రాను వివాహమాడవలయును. బలవంతముననైన నేనీకార్యమొనర్పుటకు శక్తుఁడనగుటయెఱుఁగుదువుకదా? నీపై బ్రీతి విశేషమున నే నీకవకాశ మిచ్చుట. నీవొడంబడిన సంతోషము. లేకున్న నేఁడే శివాజిం జంపించి రేఁపే నీవివాహముం గావించెద.

తే. గీ॥ ఉవిద నీచేష్టలిన్ని నాళ్ళోర్చినాఁడ
నింకనోర్వనుమీఁ గడువిచ్చినాఁడ।
వెలఁది నామాట యొక్కింతవినకయున్నఁ
బిదపనేమౌనో నీవె చూచెదవు సుమ్ము॥

రోష—(కోపమున) అయ్యా! నీకు నిష్కారణరోషమే యభీష్టమైన, కానిమ్ము. కన్నబిడ్డ ప్రార్థించినను గరుణ గలుగదా? ధీరుఁడైన రాజమాత్రుఁడవశ్యము చేయఁదగిన కార్యమునకు లంచమడిగెదవా? అలంచకుఁడు ప్రియపుత్రి ప్రాణము పోయినను జేయని కార్యము చేయవలయు నంటివి. నీవు మాటిచేసెదు కార్యము శివాజిం జంపుటకదా?

ఉ॥ క్రూరతమీఱఁగా ననుఁగు కూఁతు నపాకరుణింపఁజాలవే।
వారనికిన్క నెవల శివాజివధించిననాఁడె రాత్రి నీ।
కూరిమిపుత్రి నెందుఁ గనుఁగొంకువొ దుర్యశమంచునీవ్రుబల్ ।
వేరముతోడ వాక్రొననివ్యాత్తమెఱుంగని వారలెవ్వరో॥

అవశ్యము చంపుము. బుద్ధినేరక నేఁ జేసిన ప్రార్థనమువలన మన్నింపుము. శివాజి మడిసిన రెండవనాఁడె నీపుత్రి యుంకుండ గలదో నీచెవులా [illegible] వింతెసెంతువఁట లెమ్ము. శిశుహత్యమైన న్రొనర్చి నీవు గోప్యము చేయనెంచిన వృత్తాంతము లోకమున వినని వారెవ్వరుండఁ గలరో విందువఁట లెమ్ము. నీపుత్రి శవమును నీయిచ్చకు వచ్చిన వానికిచ్చి పెండ్లి చేయుదువఁట లెమ్ము. (కోపమున నిష్క్రమించును)

ఔరం—రోషనారా! రోషనారా! నాకెట్టి పుత్రికకలిగెను. ఆవిష్కారకులటా సుతునిస్తే దీనికెందు కింత మోహము నేనేమి చేయుదు ఇది కడు మహాపాతకంబు చెప్పినంత పట్టు చేయఁగలదు అప్పుడు పుత్రిని బోవఁ గొట్టుకొందు. ఇప్పుడు గుజగుజలతో నున్న రహస్య వృత్తాంతము వెలువడి యపకీర్తికలుగు. విన్నవాండెల్ల నన్ను క్రూరకర్ముఁడని నిందింతురు. ఇంతకంటె నుపాయము లేదు. [illegible] నాయధీనుఁ జేసికొని, మహాత్ముని [illegible] నాపుత్రినిచ్చి వివాహము గావించెద. అన్నియుఁ జక్క [illegible] నాయిన్ని దుఃఖములు వాయు—మాచెదఁగాక. ([illegible]మించును).

తురీయాంకము-ద్వితీయరంగము.

ఔరంగజేబు నాస్థానము.



[ప్ర: ఔరంగజేబు. ఖాన్ జహాన్ బహాదూర్. మయిస్త్రాఖాన్. అబ్దుల్ ఫత్తేఖాన్. ధిలేరిఖాన్. సుల్తాన్ మహాజం. శివాజి మిర్జా మొదలగువారు]

మిర్జా—(శివాజితో) దూరమునుండియే సలాములు చేయుచుండుము.

శివా—నే నొప్పను. (ఔరంగజేబు నెదుట నూరకనిల్చును

అందఱు—(శివాజినిజూచి సలామని సైగచేయుదురు)

శివా—(లేదని సైగగాఁదల ద్రిప్పును)

ఔర—ఎవఁడవు నీవు?

శివా—నే నెవఁడ నైనదియు నెఱుంగవా?

ఔర—చక్రవర్తి సభకు వచ్చినప్పు డిదియా-నీమర్యాద? నీవాటవికుని బోలె నున్న తస్కరాధముఁడ వగుటచే నెఱుక లేని తనమున, రాజ్యమర్యాదలకు లోప మొనర్చి నందునకు నిన్ను మన్నింప వలయు నొక్కసారి. కాకున్న నీయంతపరాధమునకే యింకొకఁ డైనఁ దల వేఱుగుచుండె నిచివులా గా! ఈ [illegible] మర్యాదలఁ గఱపుఁడు

[illegible]—(శివా[illegible] [illegible])

శివా—ము ల్లా[illegible]! ఈ [illegible] మర్యాదల [illegible] [illegible] లదా? నే[illegible] కోడం బగుగునా? నీవు నన్నేమి చేయ గల్గు[illegible] [illegible]వో నీచేతఁ గాదుగదా? తెలగొట్టఁ బంపుము [illegible] [illegible] నా స్వాతం త్ర్యము వారించు నా? ఇదియొకరికిఁ జిక్క గలదా? నన్ను [illegible]ఁడంటివి. దేశము నాయది నాపూర్వులది నీవును నీపూర్వికులును [illegible]ము- సంగ్రహించితిరి. నీవా తస్కరుఁడవు-నేనా? నీకు వందనము లొనర్ప వలయునా? నీవొక మానవ మాత్రుఁడవు. తన్ను సృజించిన దేవుని కొక్కనికిఁ దప్ప యీశివాజి యెట్టివానికైనను, నెంతప్రాణముపై వచ్చినను దలవంచుననీ నమ్మితివా?

ఔర—ఓరీ! నీవాటవికుఁడవు. నీమాటలకు నవ్వొదఁగాక, కోపమురాదు. రాజునకు దేవాంశ కలదని యింత నీవెఱుఁగవా?

శివా—నీవు రాజవా? ప్రజారంజకుఁడగు వాఁడుగదా రాజు?

సీ॥ ధనికుండనిన వానిఁ దవిలిదండుగ వట్టి
బెట్టురీతిగఁగాసి వెట్టలేదె।
యభిమానమేచి మహామ్మదీయుల నెల్ల
బలుగొప్ప పదవుల నిలుపలేదె।
కఠిన మానసమునఁ గడఁగి దేశమువారిఁ
దీవ్ర దండనల బాధింపలేదె।
చెలుహార నబలలౌ కులసతీమణులను
జెఱవట్టి పశురీతిఁ జెఱుపలేదె।

తే, గీ. సాధులగు బ్రాహ్మణుల బల్మి బాధపఱచి।
క్రూరవిధమున నీఖడ్గధారఁజూపి।
వేయుభంగులఁ దురకలఁ జేయలేదె।
రక్కసుండవు నీకేల రాజపదము॥

దేశమునకుఁ బ్రభువై నీకంటెనెక్కుడుగా దేశపలము ననుభవింప బాధ్యులైయున్న మముబోంట్లఁ దస్కరులంటివి. మతాభిమానమదంబునఁ జెప్పరాని యకృత్యములఁ జేసితివి. ఇట్టి యధర్మము, నిట్టి నిష్కారణయు, నిట్టిపక్షపాతిమును, నిట్టిమోసమును, గలవానికి దేవాంశయా? వాఁడురాజా?

ఔర—తస్కరాధముఁడు ధర్మశాస్త్రోపన్యాసకుఁడా? నీయాక్రోశ దురాలాపములు వినినవ్వు కుతూహలముననే నిన్నింతసేపు మాటలాడ నిచ్చినది. ఏల యీ వృథానృతాలాపములు? నేరాజును. మీరుదాసులు. మర్యాదలఁ గొఱంత చేయువాని నెట్టివాని, నే మన్నించు వాఁడఁగాను.

అంద—సలాము మొనర్పుము. సలాము మొనర్పుము. ఇంకేల?

శివా—అయ్యా! నీవురాజవని నేనెప్పటికి నమస్కరింపను. ఆమూలమున నీవు వందనీయుఁడవు కాఁజాలవు. మఱియొక్క మార్గమున నీవు పూజనీయుఁడవు.

అంబురుహా వృత్తము.

ప్రాణపదంబుగ నొక్కరినొక్కరు పాయనేరనిరీతిగా।
భూనుతమోహ విలాసముగల్గి యపూర్వవైభవభాగ్యసం।
ధానకలాసంగఁగఁ బెంపెసలారిన దంపతులప్పించుటన్।
మానుపుభంగినొనర్చితి వేని నమస్కృతుల్గొటయించెదన్॥

అదియాచరించుటకు నీచేనున్నది. అదియొందును మానవమాత్రుఁ డెవఁడాచరింప వలయునది. నీమనసున నే యోచించుకొనుము. ఎనలేని ప్రేమానుబంధమున నున్న మోహాం పుటాలు నగలఁ బాపితివి. అదుష్కృత్యముల కెల్లఁ బ్రాయశ్చిత్తముగా నీపై మనఃపూర్వ కముగా నీరోషనారా—

ఔర—దురాత్మా! నోరు మూయుము. (లేచి) ఈకావరపు మాటలకు నిన్ను—చంపి—(కత్తియెత్తి, శివాజీపైకిఁ బోవును)

ఔర—మయిస్టాఖాన్! వలదు. ఈపందిని నరికి యేమి ప్రయోజనము. ఈదుశ్చరితు నిక్కడి నుండికొని పోయి కారాగృహమున నుంచుఁడు. పిదప వీనికి శిక్షవిధింతును. మీకందఱికి సెలవిచ్చి యున్నాను.

(అందఱు నిష్క్రమింతురు)



తురీయాంకము-తృతీయరంగము.

కారాగృహము

[ప్ర: శివాజి.]

శివా—అహా! నాకెట్టి ప్రాప్తి వచ్చెను! ఈ నిర్బంధమున నెన్ని దినము లుండవలయు? కారాగృహ రక్షకుఁ డొకఁడు, రొట్టెలమ్మ పేడియొకఁడు తప్ప, మానవులను జూచుటకు సాధ్యములేని యీదుష్ప్రాప్తి యెన్ని దినములో! యావజ్జీవమును, నను గారాగృహమున నుంచుట కౌరంగజేబు నిర్ధారణ మొనర్చి యున్నాఁడనియు, నన్నింతలోన నే నగరాంతరమునకుఁ బంపనున్నాఁడనియు నీపేడిచెప్పె. ఆరోగ్య నాప్రాణమునకంత్యకాల మాకయున్నది.

అనుబంధము 17

నామనోహారిణి నాచెంత లేక నాలు గేండ్లయ్యె. సౌఖ్యమున నున్నదని యింత యింతమాత్రము తెలిసెఁగాని, వేఱొక వృత్తాంతము తెలియదయ్యె. ఒకసారి చూచుటకైన లేకున్నది. దినమును రాత్రి రోషనారాతో మాటలాడి నట్లు లీపను నైదు దినముల నుండి స్వప్నము గలుగుచున్నది. రోషనారా! దుష్కర్ముఁడగు నన్ను జెట్టవట్టి నీ వెన్నిసంకటములకుఁ బాలైతివి.

(లోపల ధ్వని)

అహా! ఇబ్రాహీం పేడి వచ్చుచున్నాఁడు కాఁబోలు.

[ప్ర: ఇబ్రాహీం (రొట్టెల పండ్లగంపతో)]

అనుబంధము 18

ఇబ్రా—రొట్టెలు పండ్లు కావలయునా?

శివా—కావలయును రమ్ము. ఇబ్రాహీం! నన్నెక్కడికో పంపు చున్నారంటివే. ఏమైన నెక్కువ వృత్తాంతము తెలిసెనా?

ఇబ్రా—ఏమియుఁ దెలియలేదు.

శివా—(రొట్టెను దీసుకొనుచు)

ఇబ్రా—అదివలదు. దీని భుజించి చూడుము మిక్కిలి బాగుగ నున్నది.

శివా—నాకిదియే యుండనిమ్ము.

ఇబ్రా—అట్లుగాదు. దీని దీసికొనుము నామాట వినుము.

శివా—వలదిదియే యుండనిమ్ము. నాకిష్టమైనదే నాకుమంచిది.

ఇబ్రా—నాకిష్టమైనది నీకుమంచిది కావచ్చును. నీయిచ్చ చొప్పున దానిదీసికొన్నను దీని మార్గస్థమున నిచ్చెదను. పూర్ణముగ భుజింపుము. (ఇచ్చి నిష్క్రమి)

శివా—ఇంక తేఁపటి వఱకు మానవ దర్శనములేదు. ఈపేడి యీరొట్టె నేల నాకిచ్చెను? ఆహా! నాకుఁ దోఁచుచున్నది, దీనియందేమో విషమిడి ననుజంపుట కౌరంగజేబు చేయించి పంపి యుండవలయు. దీని నిట్లే తుక్కులకు వైచెద. అక్కటా! నేనెంత మంద బుద్ధిని. ప్రాణములు పోవుటకు మార్గములు వగచు చున్నవాఁడ. విషము లభించిన వలదను చున్నాఁడ. అయ్యో! రోషనారా నొక సారి చూడనైనఁ జూడక, ప్రాణము లెట్లు వాయుదు? విధిలేదు. ప్రాప్తిలేదు. ఏమిచేయ వచ్చును. దైవమా! నాప్రాప్తి యింతయే చేసితివి. మారోషనారాకైన సర్వసౌఖ్య మొసఁగుము. ఇంక దీనిభుజించి ప్రాణములు విడిచెద. (దైవధ్యానము చేసి) ఆహా! భుజింపఁజాల. ప్రాణములు తీపని వినమే. ఇదియే కాఁబోలు. కారాగృహమున గత్యంతరము గానక యీజన్మము నుండ వలయునే యని మృతికి వాఁచియుండియు నామృతికిఁగాతరుఁడనయ్యెద. ఇట్టిభీరుత్వమా? (కొంచెముతిని) ఏమియు భేదములేదె. నాకెంత మందబుద్ధియా? ఔరంగజేబు నన్ను జంపనెంచినఁ బట్టణ మధ్యమున నురితీయఁ జాలఁడా. ఇంత హీనవిధియేల. ఇది విషయుక్తముగా నుండునా? నేబుద్ధిహీనుఁడ. (పాఱవైచి) కాదు కాదు. ఇదివిషయుక్తమే? అప్పుడే కడుపున నెట్లో యగుచున్నదె: నాబిడ్డను నేఁ జెట్టవట్టి యుండుటచే నన్ను బహిరంగముగఁ జంపిన, నామెకు మిక్కిలి సంతాపము గలుగఁ గలదని యాదురాత్ముఁ డిట్లు విషయోగమునఁ జంపనెంచినాఁడు. ఇదిపూర్ణముగాఁ దినిన జత్తుఁ గాఁబోలు. అందుకే యీపేడి పూర్ణముగా భుజింపుమనియె. తినియెద. నాకింకేల యోజన? కాని (యోచించి) ఓ భరతఖండమా!

సీ॥ సత్యభాషాఖ్యాతి జగతి నీ వెఱుఁగవి
యింద్రకల్పుఁడు హరిశ్చంద్రుఁడేలె
తనపేరు సురగంగఁ దనరఁ జేసిన భగీ
రథధీరదారుణీ రమణుఁడేలెఁ।
చక్రావతార నిర్వక్రుఁడై చిరకీర్తి
వెలసిన యలకార్తవీర్యుఁడేలెఁ
జల్లని ప్రభులలో నెల్ల మున్నెన్నఁగాఁ
గ్రాలిన దశరథరాముఁడేలె।

తే, గీ. ఇపుడు కడుక్రూరమతులు నిష్కృపులు పుణ్య।
హీనగోహింసకులు నిన్ను నేలువారె।
కుందివగఁ జెందు టెల్ల నీకొఱకుఁగాని।
భరతఖండమ నాకయి వగవసుమ్ము॥

అహా! తినను తినను. ఆదురాత్ముఁడు ననుఁజావఁ గోరియున్నాఁడు. కావున, నేఁజావను (అని కోపమున రొట్టెను దుత్తునియు లోనర్చ నందుండియొక యుంగరము క్రిందఁబడును) ఏమీయుంగరము దీనినుండి పడియె. (చూచి) అహా! (అని కన్నులకొత్తుకొని కన్నీరు నించి) ఎన్నిదినముల కీయుంగరముం జూడఁగంటి. రోషనారా! ఇంకను నాపైఁ బ్రీతిగలదా? ఈయుంగరము నాకుఁ బంపి నీ కుశలప్రశ్న యొనరించితివి. ఇంత మాత్రము నీకూర్మి గలిగియున్న, నీ కారాగృహమునందైన, మనియుండఁ గలను. ప్రాణేశ్వరీ! నీవివాహమున్నాఁడు నీకు నే నిచ్చియున్న యుంగరము మరల నాకేపంపితివి. ఇక్కడికి మన ఋణము తీరెనని యొఱిఁగించుటకా? లేకయింకను నీమోహమింతైనఁ దగ్గలేదని సూచించుటకా? మొదటి విధమెన్నటికైన, నగునా? అట్లు యోచించుట నీకంతయు సెగ్గుగావించుటయే. కావున్న, నన్ని సౌఖ్యము లమరియుండి యితరుల వివాహమగుట కేల యొప్పుకొందువు? (మరల నుంగరము కన్నుల కొత్తుకొని కన్నీరు నించి) ఓయుంగరమా! నీవు నాకెన్ని తలఁపులఁ గలిగించితివి. నిన్ను జూచుట, నా మోహనాంగిని జూచుటయే యాయెఁగదా? నీవు నాయెడకు వచ్చుట, నామనోహారిణి నాదండకు రాఁగలుగుట సూచింపు చున్నదికదా? నాపాణి పట్టిన రోషనారాకు నీకంటెఁ బ్రియమైన పదార్థముండదు. అట్టినిన్ను, నాయొద్దకుఁ బంపుటచే, నిప్పటికిని నాకీఁ దగని పదార్థము లేదనుట సూచింపు చున్నది గదా? నిన్ను నా వ్రేలియందు ధరించుట, యారోషనారా యింకను నాపాణి పట్టియుండుట తెలియఁజేయు. వేఱొకరు చూడరాని నిన్నుఁబంపుట, మీఱరాని యంతఃపుర నిర్బంధము దెలియఁజేయు. నీవు నాస్వత్వమై యుండి నాయొద్దఁ జేరుట యారోషనారా తానింకను నాస్వత్వముగాని, యితరమే కాదనుట స్ఫురింపఁ జేయు. అంగుళీయకమా! నీవొక స్వల్ప పదార్థమయ్యు, నెంత యర్థము నుద్బోధించుచున్నావు. ఒక్క యణుమూలమున బ్రహ్మతత్వమెఱిఁగిన ట్లాయెఁగదా?

(లోపలధ్వని శివాజియని)

కారారక్షకుఁడు పిలుచుచున్నాఁడు. ఆఁ! వచ్చితి.

(నిష్క్రమించును)

తురీయాంకము-తురీయరంగము.

(అదియే కారాగృహము)

[ప్రః (ముందఱివైపున) ఇబ్రాహీం.

అనుబంధము 19

ఇబ్రా—ఇరువది వేల రూపాయలు! భళిరే! ఇంకయోచనయేల? ఈపనికి నన్నెవ్వరు నియమించినదియుఁ దెలియకున్నదే. ఎవ్వరు నియమించిన నేమి? ఇరువది వేల రూపాయలు చిక్కు. నాప్రసంగ మెందుకు. మోసము వెలువడుటకు మార్గమేలేదు. ఇరువదివేల రూపాయలు

[ప్రవేశము: (వెనుక) శివాజి]

శివా—ఇబ్రాహీం! ఈనాఁడేల చీఁకటిపడువఱకు రాకుంటివి?

ఇబ్రా—నాకిరువదివేల రూపాయలు చిక్కును ఎగురులాడు వఱకు సూర్యుఁడస్తమింపఁగఁజొచ్చె.

శివా—ఇరువదివేల రూపాయలెట్లు చిక్కు?

ఇబ్రా—స్వల్పకార్యమునకే.

శివా—ఏమికార్యము?

ఇబ్రా—బట్టలు విప్పి బత్తలగావలయు. నా దిగంబరత్వము రాజు మెద్దల్కొని యీదఱు మాడవలె నని నిర్ణయించిరి [illegible]

శివా—నీమాటలేమియు న్యాయముకావు [illegible]

ఇబ్రా—అట్లయినను [illegible]

శివా—భళిరే! భళిరే! ఇట్టి [illegible] మాహాత్మ్యము.

ఉ॥ ఎంతటిధీవిశాలమిది యెంతటియుక్తి మహోన్నతంబుగా!
నింతటి సత్యప్రాపరత కోట్లగల యర్థముఁ గన్గొతి దుఃఖమిం
కంతము జెందె దైవమున కించితమూదయఁగల్గె నిశ్చలా!
నంతసుఖంబుఁగల్గఁగఁ గృతార్థుఁడనయ్యెద మిత్రసత్తమా॥

ఇబ్రాహీం! ఎవరునాపై నింతకృతికము కలిగి పోషించుచున్నారు!

ఇబ్రా—మాయబ్బతోడు నేనెఱుఁగను. ఎవరోవచ్చి చెప్పుచున్నారు. ఎవరో నాకు దక్షిణిచ్చుచున్నారు. ఆలస్యము చేయకుము

శివా—అయిన ననుగ్రహింపుము.

ఇబ్రా—(తనయొడుపు లన్నియును దీసియిచ్చును)

శివా—(అవిలోపలికిఁ గొనిపోయి ధరించి ఇబ్రాహీం యొక్క పండ్లగంపను మోసికొని)

ఇబ్రాహీం! నీయుపకార మెన్ని దినములకు నేఁ దీర్పఁగలను?

ఇబ్రా—ఉపచారములు చెప్పుచుండినఁ గపాలమోక్షమగును.

శివా—అయినఁ బోయెదను.

మాలినీ వృత్తము.

మతి చెడి చెఱసాలన్ మ్రందఁగానున్న నాకున్ ।
బ్రతుకుకలుగఁగా నిర్వ్యాజమౌ కూర్మినింతే ।
సతతఋణముదీర్పన్ సాధ్యమే మాయరే నీ ।
వితతకరుణచేతన్వీటికిం బోవఁగంటిన్ ॥

నాకార్య మనుకూలించి రాజ్యము సాధించితినా, నీయుపకారమునకొక్క జహాగీరిత్తును. (నిష్క్ర-9)

ఇబ్రా—నే నింతటి యమూల్యపదార్థమని యెఱుఁగ. దిగంబరుఁడనై పడియుండి రాజు మొదలగువారు నే ప్రేదయమున నన్ను జూచి సంతోషించి నందునకు వెల యిరవది వేలరూపాయలు, నాప్రాంత బట్టలవెల యొకజహాగీరు. ఇంక నావెల యెంతో? నిద్రవచ్చుచున్నది. (పండుకొనును)

[ప్ర: కారారక్షకుఁడు]

కారా—రాత్రి పదునైదు గడియలు కావచ్చె. ఇంకొకసారి శివాజిని మాటలాడించి పోయెద. (వచ్చిచూచి) అయ్యో! కొంప మునిఁగె. మెడకుఁ ద్రాడుఁవచ్చె. (పరుగెత్తును)

ఇబ్రా—నీమెడకేమి? ఔరంగజేబు మెడకే త్రాడువచ్చె.

[పునః ప్ర: కారారక్షకుఁడు ఖాన్ జహాన్ బహద్దూర్, మియ్యార్ జుమ్లా కొత్వాల్ మొదలగువారితో.]

అందఱు—(ఇబ్రాహీంను జూచి) రసూలిల్లా.

మియ్య—ఇబ్రాహీం! ఇబ్రాహీం! (అని పిలిచి యిబ్రాహీం లేవకున్నఁ గాలచేత దన్నును)

ఇబ్రా—(మూలిఁగి) ఎవఁడా గాడిద (అనితట్టి కన్నులు తుడిచికొని తన్ను జూచుకొని వారిఁ జూచి ముందు మూసికొని) సలామ లేకుం. సలామ లేకుం. (మూలకుఁ బోవును)

మిజా—(కత్తిజళిపించి అందున్న శివాజి వస్త్రము వానిపైవైచి) దురాత్మా! నీవెంత కార్యముచేసితివి. శివాజినెట్లు తప్పించితివి. కంఠము నురిత్రాటికి గురిచేసి కొంటివి.

ఇబ్రా—ఆరేఅల్లా! ఆరేఅల్లా! శివాజీ! శివాజిలేఁడా?

మిజా—పాపాత్మా! నీకుఁ దెలియక వాఁడుపోయినాఁడా?

ఇబ్రా—అయ్యో! అయ్యో! నేనేమెఱుఁగుదును. ఎప్పటికిని ఫలాదులిచ్చినట్టు నిన్న రాత్రి వాని కిచ్చితి. ఒకషర్బత్ తనయొద్ద నుంచుకొనియుండి నాకుఁద్రావ నిచ్చినాఁడు. త్రాగితి. అట్లనే నిద్రవచ్చినట్లాయెను. ఇప్పుడు లేచితి. అయ్యో! నాకు మందుపెట్టి, నాయుడుపులు గుంజుకొని, నావేషము వేసికొని పరుగెత్తిపోయినాఁడే. నాపండ్లగంపయేదీ? సరి. అదియుఁ బోయె. అయ్యో! ఆనీచుఁడు నన్నట్లే గొంతుకోసియుండినఁ బ్రాణము పోవుచుండెనే. పోవుచుండెనే. (ఏడ్చును)

మిజా—కులటాసుతుఁడా! నీప్రాణము పోయియున్న నేమాయె? మాయంతటి ప్రాణము పోవునట్లు చేసితివి. (నిష్క్రి)

ఇబ్రా—అయ్యో! వాఁడునఱికి యుండిన, నాప్రాణముపోవుచుండెనే. (ఏడ్చుచు నిష్క్రి)



తురీయాంకము-పంచమరంగము.

పర్వతగృహము.

[ప్ర: శివాజి. రోషనారా. (ఆలింగనము చేసికొని)]

అనుబంధము 20

శివా—రోషనారా! ఇంక నిరభ్యంతరము. ఆయాశ్వికుల నెల్లఁ జంపితి. తెల్లవాఱుచు వచ్చె. ఈపగలంతయు, నీగుహయందే యుండి రాత్రులఁ బ్రయాణములు చేయుచు నింబాల్ గ్రామముఁ జేరితిమేని, నీయనుగ్రహమున నాఱుమాసములలోఁ బోయినకోట లన్నియు సాధింపఁగలను.

రోష—నాథా! అక్కడకు బోయిన నీభార్యలుందురే. వారు నను దిరస్కరింపరా?

శివా—దేవీ! నాభార్యల గుణము నీవెఱుఁగవు. వారి పరిచయము గలిగిన వెంటనే, నీవే వారి నుతింపఁ గలవు లెమ్ము. కామినీ! నీకుమారుని వృత్తాంత మంతయుఁ జెప్పితివిగదా? ఇంకేమయినఁ జెప్పఁదగిన కథయున్నదా? ఒక్కమాట. నీవీనాలుగు వత్సరములును నీతండ్రియింట భుజింపవైతి నంటివే. ఇదెట్లు సాధ్యపడియె.

అనుబంధము 21

రోష—నాథా! అన్న మెవరికిఁ గావలసియుండె. వినుము నిను జెట్టవట్టిన పిదప జనకుఁడైనను మహమ్మదీయు నింట భుజింప నామనసొప్పదాయె. కావునఁ జేసేత నే నేవండుకొని భుజింపుచుంటి. ఆప్రసవమైన నెలదినములు విధిలేక నాకేమిచ్చిరో నే నెఱుంగను. అయ్యో! నాకథంతయేమని చెప్పఁగలను. ఈ నాల్గేఁడులనుండి యొకటే రోదన చరిత్రము. (ఏడ్చును)

శివా—(ముద్దాడి) మనోహారిణీ! ఏడువకుము. నేటితో మనకడగండ్లెల్ల నంత్యమయ్యె. ఇంతయేకాక, నీవు చెప్పిన కథవలన మన ముద్దుకుమారుఁడు బ్రదికియున్నాఁడనియు, మనకు లభింపఁగలఁడనియుఁ దోఁచుచున్నది

రోష—ప్రాణేశా! ప్రకృతి బాధచే లేని సంతోషము గల్పించుకొనియెదవు కాని, యట్లెన్నటికైన లభించునా?

శివా—(కౌఁగిలించి) జీవితేశ్వరీ! నాకలలో భవానియు నిన్నన్నట్లే చెప్పె. నాజాతకము చూచిన దైవజ్ఞు లందఱును నాకుఁ గలుగు కొడుకులెల్ల దీర్ఘాయుష్మంతులని చెప్పుచు వచ్చిరి. ఇదియుండనీ. నీవాఁకలికొనియున్నావు. ఏమైన ఫలములు దెచ్చెద. (నిష్క్రమి)

(యవనిక పడును)

రోషనారా శివాజి నాటకము.

తురీయాంకము-షష్ఠరంగము.

నింబాల్ లో రాజగృహము.

[ప్ర: సహ్యాబాయి పుత్తళాబాయి, సుహీరాబాయి, గాగాభట్
(భవానీపూజ సేయుచు)

గాగా—కానిండు ప్రార్థన ముగియనిండు

అనుబంధము 22

సహ్యా—భవానీ! నాయభీష్టము తెలియంగున నాసాధుని నాకొసంగితివా? లక్షద్రవ్యము సెలవుచేసి నీకొక్క యాలయము గట్టింతు

సుహీ—నేనీ పేరట నొక నగరము గట్టించి యగ్రహారముల నాయాలయ పూజల కొసంగుదు.

పుత్త—దేవీ! నేను మూఁడు వత్సరము లేకభుక్తవ్రతము జరుపుచు, నైదువలఁ బూజింపుచు—

[ప్ర: శివాజి]

శివా—సహ్యా! సుహీరా! పుత్తళా! (అని మూర్ఛిల్లును)

ముగ్గురు—నాథా! నాథా! (అని లేపి కౌఁగిలింతురు) భవానీ! భవానీ! మాయమ్మ ఎంత వేగిరముగ నభీష్టసిద్ధి గలిగించితివి.

సహ్యా—నాథా! మాభాగ్యమేమన వలయు.

అనుబంధము 23

పుత్త—భవానీ! మాపైనెంత యనుగ్రహము. గాగాభట్టా! నమస్కారము.

గాగా—శివాజీ! నేనిన్నెఱుఁగ నున్నను, నాస్వతంత్రతను మన్నింపుము నేను కాశికాపురిలో నుండఁగా, భవానీపూజ సాంగముగాఁ గావింప నీపతివ్రతామణులు నన్ను బిలిపించిరి నేవచ్చి సంపత్తిల్లఁ జేసితి

శివా—అయ్యా! (నమస్కరించి) గాగాభట్టను నీపేరు దిక్ప్రసిద్ధిగా నుండ నీవింకఁ జెప్పికొన వలయునా? నాభాగ్యమునఁ గదా నీయట్టివాఁడు పురోహితుఁడుగా లభించె.

గాగా—శివాజీ! నీచరిత్రమేమి? ఢిల్లీ నగరమున నున్న కారాగృహమునుండి యెట్లు ముక్తుఁడ వైతివి? ఎట్లు వైరులచేఁ జిక్కక వచ్చితివి. వచ్చువాఁడవు నీవృత్తాంత మేల చెప్పనంపక పోయితివి?

శివా—బ్రాహ్మణోత్తమా! తరుణులారా! వినుఁడు. ఒకానొక వనిత నాపై నవ్యాజకరుణఁబూని నను కెఱవలనఁ దప్పించె.

గాగా—మా భవానియె

శివా—అది భవాని యవతారమే కాని యితరము కాదు. ఆసతి నన్ను గాపాడినది పోవ నింతవఱకు నాశ్రమ తనశ్రమగా నెంచుకొని పాదచారిణియై యేతెంచి యున్నది.

సవ్యా—అయ్యో! యెవ్వరావనిత? మాభాగ్య దేవతయై నిన్ను గాపాడినది.

పుత్త—ఆయమ పాదసేవ సేయుచునే ననవరతము నుండెద.

శివా—అయిన మీకు మాత్సర్యము గలుఁగదు గదా యామెయెడ.

ముగ్గురు—మాత్సర్యమా! అయ్యో! ఇట్టియుపకార మొనర్చి నందులకు వందన మొనరింతుమే.

శివా—ఆతరుణి నేఁ జెట్టపట్టి యున్నవాఁడ.

ముగ్గురు—అంతభాగ్యమా! అట్లైన మాతోఁ బుట్టువు.

శివా—ఆసతి మహమ్మదీయ వనిత సుఁడీ.

ముగ్గురు—చండాల వనితకాని మేమేమి కొదవ. నిన్నుఁ బ్రాణాపాయము వలనఁ దప్పించినది మాప్రాణముల నిచ్చినది మాయిలువేల్పుగదా? ఏవనితయైన నేమి?

శివా—మాహాభాగ్యము రోషనారా!

[ప్రవేశము: రోషనారా]

రోష—అమ్మలారా! నానమస్కృతులఁ గైకొండు. నేనన్య మతస్థురాలను. మీతో సాటిగాఁ జాలను. మీరనుగ్రహించిన మీదాసిగా నొక్కెడఁ బడియుండుదు.

ముగ్గు—అమ్మా! అట్లేలి? నీవుమాతల్లివి. నీవు కలిగించిన వాఁడుగదామాపతి. నీచరణము లొత్తికొనుచు మేమే నీకుదాసులమై యుండెదము.

అనుబంధము 24

శివా—దేవులారా! ఈబిడ్డ యౌరంగజేబుబిడ్డ రోషనారా.

ముగ్గురు—అమ్మా! నీకింకను వందన మొనర్పవలసిన వారము.

శివా—రోషనారా! వీరు మాకులమున కెల్ల గురువులు. గాగాభట్టను వారు. వారికి నమస్కరింపుము.

రోష — (నమస్కరించును)

గాగా — (పరికించి చూచి) అమ్మా! రోషనారా! నీముఖమున నీకు బొట్టుపెట్టినట్లు తెల్లగ నున్నదే. ఇదియెట్లువచ్చె?

రోష — అయ్యా! నేనెఱుఁగను.

గాగా — అమ్మా! నాకేమో జ్ఞప్తి కలుగుచున్నది. ఒక్కమాట. నీవౌరంగజేబు కూఁతురవంటివే. మీతల్లియెవరు.

రోష — అయ్యా! నాతల్లిని నేనెఱుఁగను. నేఁబుట్టిన రెండవనాఁడే యామె మృతిఁజెందెనఁట.

గాగా — పోనీ! ఆయమ పేరైన వినియుండవా?

రోష — అయ్యా! మాతండ్రి కాయమయం దనురాగము మెండైనందున, నాపేరు చెప్పినంతనే, యెక్కుడ లేని దుఃఖము గలుగుచున్నందున నాయెదు పేరే యెత్తఁడనఁడు. నేను పలుమాఱు లాతని నడుగుచు వచ్చితి. కాని వచింపఁడయ్యె.

గాగా — పోవనిమ్ము. ఔరంగజేబు నింటనున్న యితరు లెవ్వరు నాయమ పేరు చెప్పరా?

రోష — వారెఱుఁగరఁట. మాయయ్య వారాణాసి దేశమునకుఁ బోయియుండి మాతల్లిం జూచి మోహించి "నికా" వివాహమున గలసెనఁట. అందేయుండెనఁట. నేను పుట్టిన వెంటనే, మాతల్లి గతించెనఁట. నన్ను మాజనకుఁడు నాఁటినుండి మోహమునఁ బెంచుచువచ్చె.

గాగా — రావమ్మా! తల్లీ! అహల్యాబాయీ! ఎన్నాళ్ళకు లభించితివి. (ఆలింగనము చేసికొనును)

అందఱు — అయ్యా! ఏమిది? అహల్యాబాయి యెవరు?

గాగా — అమ్మలారా! ఈకుమారి చరిత్రము విచిత్రము. ఈయమ నామిత్రుఁడగు రామచంద్రర్జీయను మహారాష్ట్రుని కూఁతురు. దురాత్ముఁడగు ఔరంగజేబు లోకాతీత మయిన యీయమ తల్లిని జానకీబాయిని ద్రోహియై, బలవంతముగఁ జెఱపట్టె. ఆమె సహింపక, నాల్గు నెలల బాల నీమెను విడిచి పూత చరిత్రయై వెంటనే గంగా పతన మొనర్చెను. ఆమె పెనిమిటియు నాశోకముననే, మృతిఁజెందె. ఎనిమిది నెలల యీడుగల యీబాల నాపాల్బడియె. ఈయమకొక విచిత్రమైన వ్యాధి కల్గినందున వైద్యునితో నీయమ నొసట రక్షచేయించితిని. ఆకారణమున నీగుఱుతు నిలిచె. నాయొద్దఁ జేరిన రెండు మాసములకే యున్నట్టుండి యీయమ నెవరో యెత్తుకొని పోయిరి. ఎంత విచారించినను బొలఁకువ చిక్కదయ్యె. ఆదురాత్ముఁడగు నౌరంగజేబు కొనిపోయినది నేను గలనైన నెఱుఁగను. కొనిపోయి "నికా" యని యొకపేరుంచెను, నీవెపుట్టిన రెండవనాఁడే తల్లిమృతిఁ జెందెనని

రొంక బొంకును గల్పించి యున్నాఁడు. ఈయన ధ్వనియుఁ దల్లిధ్వనియును నొక్క విధముగా నుండుటచే, సంశయించి చూతుఁగదా యీయన నొసటి చిహ్నము గనఁబడెను. ఇంకేమి కావలయును? ఇది దైవచిత్రముగదా!

శివా—అట్లయినఁ బ్రాయశ్చిత్త విధానమున నీతును పునీతఁగాఁ జేయవచ్చునా?

గాగా—పునర్జనన ప్రాయశ్చిత్తము గావించెద. దానికేమి? మన కందఱికింత ప్రమోదము గలిగించిన భవానిని నుతియొనర్తము.

అనుబంధము ౨౫

(చతుర్థాంకము సమాప్తము)

రోషనారా శివాజి నాటకము

పశ్చిమరాజ్యము-ప్రథమరంగము

ఔరంగజేబు నాస్థాన మంటపము

[మీర్ జుమ్లా. దిలేరీఖాన్ (కూర్చుండి యుందురు)]

దిలేరి—మీర్ జుమ్లా హాసనల్లీఖాన్ రేఁపు వచ్చుచున్నాఁడని కదా వింటిమి. నేఁడే వచ్చి యున్నాఁడఁటనే.

మీర్—తాను మాత్రము వేఱే గుఱ్ఱముపై ముమ్ముందు వచ్చియున్నాఁడఁట. చిఱుత వాఁడయ్యు వానికి వచ్చిన ఖ్యాతి యపరిమితము.

దిలే—వాని తలిదండ్రుల పుణ్యము.

మీర్—తల్లి దండ్రుల నిశ్చయ వృత్తాంత మేమైనఁ దెలిసెనా ?

దిలే—దేవఘర్ గ్రామముననే, యెక్కడనో పుట్టియుండవలె.

మీర్—ఇట్టి పరాక్రమవంతుఁడు మనరాజునకు లభించినది భాగ్యముసుమా? ఈపదునాఱేండ్లకే యెన్ని కోటల సాధించి యెంత రాజ్యము వృద్ధి చేసినాఁడు

మ॥ పటుబాహాబల ధీప్రతాప సమరప్రావీణ్యతల్ మెచ్చ మొ।
న్నటివాఁడయ్యు సమీక నిత్యజయమున్గల్గించి మా రాజుపా।
లిటికిం బెట్టని కోటగాఁగ హాసనల్లీఖానుఁడయ్యారె యెం।
తటికీర్తిన్ గడియించె నిట్టిది కృతార్థత్వంబు శూరాళికిన్॥

వాఁడు మన చక్రవర్తికిఁ బదివత్సరములనాఁడు చిక్కి యిక్కడికి వచ్చిన నాఁడే వాని ముఖభావము చూచి సామాన్యుఁడు కాఁడని యెంచితి.

దిలే—ఈ నాఁడు మమ్మందఱఁ జక్రవర్తియేల రమ్మనెనాఁడు ?

మీర్—ఇంతమాత్రము దెలిసికొనలేవా? అజమీరున యుద్ధమాడుచున్న హాసనలీ ఖాను పిలిపించియుండు కార్యము శివాజి విషయము నందేకదా

దిలే—ఆహా! అవును. నేను బోయియుంటినేని గదా? కొంచెములోఁ దప్పెఁగాని కాకున్న, శివాజి నియ్యెడకుఁ బట్టి తెచ్చుచుంటి. ఇంతలో నన్ను రాజు మరలించె.
మీర్—ఈ పదియేండ్ల నుండి యా శివాజియొక్క దౌష్ట్య మింతనరాదు.

సీ॥ అతిపాపుఁడై రాజసుత నెత్తుకొని పోయి
కువలయేశ్వరుని సత్కులము చెఱిచె।
బలుమోసమున మేటిపడవాళ్ళ వంచించి
కరినుఁడై పెక్కుదుర్గముల గెలిచె।
క్రూరత్వమునకోర్చి సౌరాష్ట్రపురిదోచి
యెనలేనిధనరాశి యెసఁగఁబడసె।
ధనమిచ్చి ఋణమిచ్చి చనవిచ్చి తుద లేని
భీకరఘనసేన సేకరించె।

తే, గీ. నింక నీగతివిడిచిన నెన్నఁడైనఁ।
గడఁగి మాపురిపై దండు వెడలగలఁడొ।
యంచుభీతిల్లు చందంబు మించితిరిగె।
భూజనుల కేమనంగ శివాజిదాడి॥

నూటికెక్కువ దుర్గములు సాధించె పునహా మొదలగు ప్రదేశములన్నియు నాక్రమించె. సౌరాష్ట్రపురి నూడ్చి లెక్కింపరాని ధనసంచయ మార్జించె. నూఱువేలకంటె నెక్కువ సైన్యము సమకూర్చె. ఇట్లే విడిచిన నింతలో మనఢిల్లియు నాక్రమించునని తోఁచుచున్నది.
దిలే—వాఁడొకయంశ పురుషుఁడు. విద్యాగంధ మెఱుఁగని వాఁడింత రాజ్యము సాధించుటయేకాక, తద్రాదాయవ్యయముల నీమన్మాత్రము చెదరిపోకుండ లెక్కలు పెట్టించి యింతచేయవలయు నన్న—

[ప్ర: అబ్దుల్ ఫత్తెఖాన్. మిర్జారాజజయసింగు. సులాన్ మవ్వాజం. ఖాన్ జిషాన్ బహదుర్

అందఱు—(ఒకరినొకరు సల్లాము లొనర్తురు)

[వెంటనే ప్ర: ఔరంగజేబు. హాసనల్లీఖాన్.]

ఔరం—ఉమ్రాలారా! ఆతస్కరాధముఁడగు శివాజిని మనము నేలకుఁదెచ్చినఁ గాని కీర్తిరాదు. మీయట్టి సేనానాయకు లిర్వురిప్పు డా దురాత్ముని వలన మోసగింపఁబడి నిహతులైరని చెప్పుటకు నాకు సిగ్గగుచున్నది. ఈవిషయమై యాలోచన సలుపనే మిమ్ము రావించితి. మీ రేమి చెప్పెదరు.

మీర్—ఈకార్యమునకు మీసైన్యమున నున్నవారి దేరధికుఁడు వెనుదీయువాఁడు? అయినను విన్నవించెద.

క౦॥ నానాసేనాముఖ సం।
ధానుఁడు సమరాధికావధానుఁడు తేజో।
ఖానుఁడు తగుహాసనల్లీ।
ఖానుఁడె రాజేంద్ర యింత కార్యంబునకున్ ॥

నీసేవకుఁడు హాసనల్లీఖానుఁడు సర్వవిధముల [illegible] జాలినవాఁడు. మేమునుదోడుగాఁ

అందఱు—మంచిమాట. సత్యవచనము. యుక్తిపద్ధతి.

ఔరం—రథికులారా! మీకందఱికి నింతయభీష్టమేని, నీహాసనల్లీఖానుఁ డిందుకుఁ గొంకఁడని నమ్ముచున్నాను. అయినను నీరెండు వత్సరముల నుండి యింటి పట్టెఱుఁగక, నిరవకాశ సంగ్రామ రంగమునే యున్నవాఁడు. మరల మహాకర్కశుఁడగు నామాయావితోఁ బనిసేయఁ దలపడిన డయ్యానేమో.

హాస—ప్రభువతంసమా! దేవరకార్యమున నాకుఁ దప్పియు. నాయాసము గలుగునా? చిన్నప్పటినుండి హెచ్చైన చనువునఁ బ్రియపుత్త్రునికంటె నెక్కుడుగా నన్ను గాపాడి వృద్ధికిఁ దెచ్చి యింతచేసియున్న నీఋణము నేనెట్లుఁ దీర్పఁగలనని యనవరతము యోచించుచుందు. ఏమి యొనర్చినను, ఋణమోచనమునకు మార్గములేదు. అయినను, గొంతకుఁ గొంత చెల్లించుట కార్యమని యెంచి యున్నాఁడ. ఇంతకంటె సమయ మెప్పుడు? ఈ యోలగమున నున్న రథికు లొక్కొక్కఁ డొక్కొక్క రాజ్యము నైన సాధింపఁ గలవారు. మహాశూరులు, వారితోఁ జెలుత వాఁడనైన నే నేమిటఁ బోలువాఁడ. నన్ను వీరింత ప్రశంసించుట నాయెడఁగల ప్రేమాతిశయముం జూపెడు. ఈ ప్రేమ యపాత్రస్థాపితము కాకుండఁజేసి వారికిఁ గీర్తి తెచ్చెద. నా కాజ్ఞ యిడుము.

శౌర—ధీరులారా! వింటిరా యీకుమారు సంరంభము! మెచ్చవలదే. ఈధీరవృత్తి
మునకు నేనేమి ప్రత్యుపకారము గావింపఁ గలను? కుమారా! ఆతస్కరాధము
కృత్యము మనకతి భయమై యున్నది. శూరకులమునకే యపకీర్తిగా నున్నది.
నీవు మాత్రము వానిసాధించితివా, నీకువాని రాజ్యమున సగమిచ్చి యధీశుఁ జేసెద.

షేర్—(పుష్పహారము చేఁబట్టి)

ఉ॥ భూవరుఁడెంచియున్న తలఁపుల్ ఘటియింపఁగఁజాలుదంచుయు
ద్ధావని నాశివాజిదురహంకృతి మానుపఁ జాలుదంచు బ్రా
జ్యావని నెమ్మి నేలఁ గలవంచు వచించుట కానవాలుగాఁ
దావకకంఠసీమ సుమదామము వైచెద ధీరశేఖరా॥

ధీరకుమారా! నీవీకార్యము సాధింపఁ గలవనియు, నీసార్వభౌముఁడు తానన్నమాట జరుపువాఁడనియు, నమ్మి నాసహకారుల యనుమతిచే మా మనఃపూర్వకముగ నీ యధీశపట్టమునకు సూచనగా నీవిజయహార మొసంగెద. (మెడలో వేయును).

అందఱు—(కరతాళధ్వనులు చేసెదరు)

శౌరం—బాగుబాగు. కుమారా! చూచితివా? మేమందఱము నీపై కార్యభారము మోపెట్టియున్నాము!

అనుబంధము 25

హస—షాబాస్ షా! రథికవర్యులారా! మీయంతే వాసినైయున్న నన్నింత పెద్ద చేయవలయునా? మీ యాశీర్వాదము నాకుఁ బరమోత్సాహము గలిగించె. ఇదే పోయెద. ఆశివాజి తస్కరుఁడు నాచేఁజిక్కెనా, బ్రదికిపోలేడు నాయుద్యమమునకు రెండేఫలములు. సప్రాణ శివాజినిగాని, విగతప్రాణ శివాజి శవముంగాని నిచ్చోటకుఁ గొనివచ్చుట యొకటి. ఒండేని జిత్రసంగ్రామ మొనరించి వాని ఖడ్గమున నేనిలఁ బడవలయు నొకటి. ఇంకెవ్వరుగా వచింపఁజాల ఆపితామహుఁ డడ్డము వచ్చినను, నీ ప్రభువతంసుఁడే మరలఁ గరుణించినను, నిది తప్పదు. నాకు సెలవిండు.

(యవనికాపతనము)

పఞ్చమాఙ్కము-ద్వితీయరంగము.

(అడవి)

[ప్ర: హాసనల్లీఖాన్ (హాయారూఢుఁడై)]

హాస—ఈమూఁడుమాసములలో శివాజీ బలము నంతయు భిన్నాభిన్నమొనర్చి నేలకూఁ దెచ్చి, వాని కోటలన్నియు సాధించితి. ఇఁకఁ బదియేండ్లైనను వాఁడు మరల శివాజీ కాఁజాలఁడు కాని, యాశివాజీ మాత్రము నాయెదుటఁ బడఁడయ్యె. వాని విడుచుట కర్జము గాదు. వాఁడీప్రదేశమున నెందో వచ్చియున్నాఁడని విని నాసైన్యము నంతయు దూరము నిలిపి వెదకుచు నిట్లువచ్చితి.

[ప్ర: శివాజీ (ధనుర్ధరుఁడై)]

శివా—ఇదియొక కాలము. సైన్యము సంఖ్య యెక్కువైన నేమిచేయఁ జెప్పను. కానీ! రెండు మాసము లవకాశము కలుగనీ.

హాస—అయ్యా! నీవెవ్వరవు? మహారాష్ట్రియుఁడవుగా నున్నావు. నీవేమైన శివాజీసైనికుఁడవా?

శివా—శివాజీసైనికుఁడైన—

హాస—నాకొక్కయుపకారము చేయవలయు.

శివా—ఏమి?

హాస—నేనాశివాజిని సాధించుటకై యవన చక్రవర్తివలనఁ బంపఁబడిన యతని నమ్మిన బంటునగు హాసనల్లీఖాననువాఁడ. శివాజీ కడుశూరుఁడని విందు. వానిపరాక్రమముతో నాపరాక్రమము కొలఁతివేయ నభిలాషముగలదు. అతఁడీ ప్రదేశముననే యున్నాఁడని వినికి. నీకుఁ దెలిసినయున్న నాకిప్పుడే చెప్పుము. నేననహాయుఁడనై, యొక్కటి పోరొనర్తునని యీఖడ్గముపై బాసచేసెదను.

శివా—(స్వగతము) ఔరా! వీఁడు గర్వాంధుఁడుగా నున్నాఁడు. నాకు సంతసమును నద్భుతమును జనించెడు (ప్రకాశము) నీ వాశివాజి నెఱుఁగమి నిట్లాడెదవు

సీ॥ అంటినంతనె కందు నకట నీ లేమేను
తరవారిధారకుఁ దాళఁగలదె!

తెలిచియుఁ దెలవని తెల్లఁగౌరు నీ కన్ను
గజవేఢమూపులఁ గాంచఁ గలదె!

ముద్దుపల్కులపల్కి ముదమిచ్చు నీమోము
హుంకార గరిమంబునొందఁ గలదె!

తోడిబాలురతోడ నాడుపాపఁడవీవు
నిష్ఠుర రణభూమి నిలువఁగలవె!

తే. గీ. చిన్ని బాలుఁడవయ్యు నోయన్న నీవు!
ప్రధన కర్కశుఁడైన శివాజితోడ,
ననికి నిల్చెద ననుచుఁ బల్కితివి గాక!
చెలఁగి నీధైర్యమునకు మెచ్చితిఁ గుమార!

నీయట్టివారు పదుగురైన వానియెదుట నిలువఁగలరా? ఏల యీదురభిమానము ?

హాస—ఓరీ! ఈప్రల్లదములకు నినుఖండింపఁ దగియున్నది. అయిన నేఁగోరిన కోరిక జరుపుదువేని నీకుఁ బ్రాణము నొసంగెద. (గుఱ్ఱముడిగి మెడపైఁ గత్తిమోపి) ఏమందువు?

శివా—(నవ్వి) నీదుడుకుతనమునకు నగవువచ్చుచున్నది. నీవు శివాజితో నంత సంగ్రామము గోరుదువేని, యిదె నీయెదుటనే యున్నాఁడు.

హాస—ఆహా! వెదుకఁబోయిన తీఁగ కాలఁదవిలె. వినఁ జక్కఁగ నిలుము. ఇదియే మన ప్రతిజ్ఞ. నేనోడిన, నీకుదాసుఁడనయ్యెద. నీవోడిన మా చక్రవర్తికి దాసుఁడవై యూడిగము వాయకుండవలయు.

శివా—కుమారా! నీవు ధీరశేఖరుఁడవగుదువు. నీముద్దు రూపమును, నీధీరవాక్యములును నన్ను, నీసాహసమునకుఁ బరితపింపఁ జేయుచున్నవి. మీచక్రవర్తికి నీయట్టి ధీరశేఖరు సాహాయ్యము దప్పవచ్చునా? అతనికి మేలుగోరుదేని యీకార్యము ముజ్జగింపుము.

హాస—ఆహా! ఇట్టి కుపక్షచార మొనర్చి నాచేఁ దప్పిపోవ నెంచితివా? నా రూపమునుఁ జూచితివి కాక, నీప్రాణ వాయువులను హరించు కాలాహివోలు నీకౌక్షేయకము చూడవైతివి. నీవని కొప్పుకున్నను నొప్పికొనకున్నను, నిను జంపి చెండాడక మానను. (కత్తినెత్తి కొట్టఁబోవ)

శివా—(డాలువట్టి తప్పించుకొని ఖడ్గమెత్తి వేయును. ఇరువురు యుద్ధమాడెదరు శివాజి ప్రేటు భుజమునకుఁ దగిలి నెత్తురు కాఱి హాసనల్లిఖానుఁడు మూర్ఛిల్లును)

శివా—ఆహా! వలదన్నను వినక యీకుమారుఁడెంత సాహస మ్మొనర్చెను. (కవచాదుల విప్పి నెత్తురు తుడిచి) ఆహా! ఏమిది ఈవీరునియెద నీలాంఛనమున్నది ఎత్తుకొని పోయి యుపచారమొనర్చి మా యవ్వకుఁజూపెద. (ఎత్తుకొని నిష్క్రమి),



పఞ్చమాఙ్కము-తృతీయరంగము.

(శివాజీ మేడ)

[ప్రవ: హాసనల్లీ పందుకొని ప్రక్కన శివాజీ-అహల్య

అహ—నాథా! ఈయెనిమిది దినముల నుండియు నన్నడుగ నీయకుండఁ జేసితివి.

శివా—అహల్యా! ఈకుమారునికి విశేషరక్తస్రావమున విశేషదౌర్బల్యము కలిగియున్నందున నేఁడేని వృత్తాంతము తెలుపఁడిన నాయాసమున కోర్వఁ జాలఁడని యింత తడవోర్చితి. అదె మేలుకను నట్లున్నది. నే నిందే ప్రక్కన నుండెద. నేఁడు విచారింపుము. నిర్భయము.

హాస—(మేలుకొనును) శివాజీ (ప్రక్కకుఁ బోవును)

అహ—అయ్యా! మేలుకంటివా? పాయసము చేసియున్నాను లేచి భుజింపుము.

హాస—అమ్మా! అహల్యా బాయి! ననుశాత్రవుఁడని తెలిసి యుండియుఁ బరమకరుణచేఁ బాలించితిరి. మీరిరువురు నాతలిదండ్రులవలె నరసి ప్రాణదాన మొసంగితిరి. ఈఋణ మతిభారము దినదినము నేఁబోవలయు నన్నను వదలక శక్తిచాలదని నిలిపితిరి. ఇంక నే నిలువఁజాలను. మీప్రాణదానోపకారమునకై నేమిప్రత్యుపకారము చేయఁగలను. నాయెడ సముచిత విశ్వాసముగల యవరంగజేబుచక్రవర్తితో నెల్లయుఁ జెప్పి యీశివాజి ననుగ్రహించు భంగిఁ జేసెద. నాకింక మాజ్ఞాడక సెలవిండు.

అహ—అయ్యా! పోవుదువుగాని తెమ్ము. కూరుఁడు కూరుని కవశ్య మొసఁగఁగల యాతిథ్యము నా నాథుఁడిచ్చి యున్నాఁడు గాక యిదియొక యుపకారమా? ఇందుకుఁ బ్రత్యుపకారము వలయునా? ఇన్నిదినములు నవు కడుదుర్బలుండవై యున్నందునఁ దొందరయేల యని యడుగనైతి

ద్రుతవిలంబితము.

ఘనవిచార వికారవిదూరు నిన్
గనఁగఁగాంచిన ధన్యు లెవ్వరో!
యనఘ మాకును నద్భుతమయ్యెడిన్!
వినఁగఁ జెప్పుమునీ తలిదండ్రులన్॥

నీయట్టి ధీరోదాత్తునిగన్న భాగ్యముగన్న తలిదండ్రు లెవరు?

హాస—అమ్మా! దేవఘర్ గ్రామమున నున్న దౌలత్ ఖాన్ అనువాఁడు నాతండ్రి. అతనిభార్య గులాబ్జీ తల్లి.

అహ—నీవవరంగజేబు నొద్దకు వచ్చి యెన్నాళ్ళైనది?
హాస—నాయాఱు వత్సరముల యీడునకే యాతఁడనుగ్రహించె.
అహ—ఇప్పుడు తలిదండ్రులున్నారా?
హాస—లేరు.
అహ—వారు కాలధర్మము నొంది యెన్నాళ్లాయె?
హాస—మాతండ్రిపోయి పదియేండ్లాయె. తల్లిపోయి రెండేండ్లాయె.
అహ—మృతిఁ జెందు వఱకాయమ నీయొద్దనె యుండెనా?
హాస—ఆయమ రాకయుండె. సార్వభౌమునికి నాయందుఁ గలప్రీతిచే నను బోవ నివ్వకుండె. అయినను నప్పుడప్పుడు స్వల్ప కాలముపోవుచుంటిని.
అహ—నీపై సార్వభౌమునికిఁ గడుప్రీతియా?
హాస—ఆప్రీతి యపారము. నాపన్నెండు వత్సరముల వఱకు నను ముద్దాడుచు నైతముండె. దైవకృప.
అహ—నీజననీ జనకుల కింకేమయిన సంతానము కలదా?
హాస—లేదు.
అహ—నీజనన ప్రశంస వారెప్పుడైన ముచ్చటించుటకలదా?
హాస—అమ్మా! ఏలయిట్లడిగెదవు? నాజనన రహస్యము నీ వేమయిన నెఱుఁగుదువా?
అహ—నీజననమున రహస్యము కలదా? దాఁపక తెలింపుము.
హాస—అయిన వినుము. దేవఘుర్ గ్రామమునఁ నాతోడి బాలు రాటల నాతోఁ బోడి కోపమువచ్చి నప్పుడు, నేను నాతలిదండ్రులు కన్నకొడుకనుగా ననురీతిగా మాటలాడుచు వచ్చితి. మాతల్లి నన్నొక సేవుతవడున కెందో కొనియెనని కొందఱును, ఎక్కడనో, విధవయో, కన్యయో, తింకుతనమునఁ గన్నవాఁడని కొందఱును బలుకసాగిరి. మాయమ్మ యిదియంతయు నబద్ధమనియె. ఆరేండ్ల యీడునకుఁ జక్రవర్తియొద్దఁ జేరితి. అందును, నన్నీనూయ పడువారు తెలుపైరి మాతల్లి మృతిఁ జెందుటకు రెండువత్సరముల క్రిందట నామెను గను నెక్కచ్చియున్నతి. అప్పుడామె తానన్ను గనలేదనియు. బిడ్డపాపలులేక దైవము బ్రార్థించు మండ, నాకేవ్వఁడో మనుష్యరూపమున వచ్చినట్టొక మహాపురుషుఁడు కానరాకుండ ముసుఁగు వేసికొని యొకనాఁడు రాత్రి పదియు లేక పన్నెండు దినముల యీడుగల నను దెచ్చియిచ్చినఁ బాలించెననియు వచించె. ఆపురుషుని మోము మాత్ర మాకస్మికముగాఁ గనిపించెననియు తోఁచెందు నట్టివానిఁ జూడలేదనియుఁ దానెఱుఁగననియుఁ జెప్పె. ఆయమ మృతిఁ జెందుటకు నాలుగు మాసముల క్రిందట నాకొఱకు ఢిల్లీకిఁ వచ్చియుండె. ఎనిమిది దినములకుఁ జచ్చుననఁగా నే నామెయొద్దకుఁ బోయియుంటి. అప్పుడును నాకే నన్ను దెచ్చిచ్చిన మహాపురుషుఁడిట్టివాఁడని చెప్పెఁగాని యది నే నమ్మలేదు. భ్రష్టు యని రొంచితి.

అహ—(ఆతురతతో) ఎవరని చెప్పె.

హస—ప్రయోజనములేదు. సర్వాబద్ధము.

అహ—చెప్పు మెవరని చెప్పె?

హస—ఔరంగజేబు చక్రవర్తియఁట—

అహ—(కౌఁగిలించి) నాకుమార రార—

[ప్ర: (శీఘ్రముగ) శివాజి]

అనుబంధము 27

శివా—నాత్ర్యంబక రార. (ఆలింగనము చేసికొని)

అహ—ఈవఱకు నాకుఁ దక్కకున్న పుత్రరార. వధింపఁ బడినట్లెంచియున్న నా తనూజ రారా.

శివా—నాతండ్రిరార. నాకుఁగీర్తి తెచ్చిన ధీరరార.

[ప్ర: సహ్యాబాయి, సుహీరాబాయి, పుత్థళాబాయి, గాగాభట్టు]

అందఱు—ఏమి? ఏమి?

హస—ఏమి? ఏమి? నేనెవఁడను.

శివా—గాగాభట్టా! ఇప్పుడెహ్యాబ్రైమె, యప్పుడు సింహఘుర్ సాలమున, రోషనారా యైయుండి నాల్గుమాసముల గర్భముతో నౌరంగజేబు నొద్దఁ జేరిన యాతరుమణీమణి కన్నకుమారుఁడు వీఁడే. ఔరంగజేబునకు ఒదిగినముల యోగమునఁ దల్లిని బాపిదేవఘుర్ గ్రామమున, దౌలత్ ఖాను వాశివశము చేసియుండి తానేగారాబమునఁ బెంచుచువచ్చినాఁడు. వీఁడే నా త్ర్యంబకుఁడు

హస—అమ్మా! నేనిది వఱకుఁ జూడకున్న మాతల్లివి నీవా? (ఆలింగనము చేసికొనును)

అందఱు—(ఆనంద బాష్పముల నూర్తురు)

శివా—గాగాభట్టా! యవనవనితను బ్రాయశ్చిత్తవిధానముల నహల్యయను మహారాష్ట్ర వనితం జేసినసీకీ హసనల్లీఖానునిఁ ద్ర్యంబకునిఁగాఁ జేయుట వింతయా?

గాగా—ఆహా! అవశ్యము ప్రాయశ్చిత్త విధానమున కుపక్రమింతము.

అనుబంధము 28

—(యవనికా పతనము)—

పఞ్చమాఙ్కము-తురీయరంగము.

(యవనసేన విడిది)

[ప్ర: మియ్యర్‌జుమ్లా-ఖాన్‌జహాన్‌బహదూరు]

మీర్—ఖాన్‌జహాన్! ఏల తనసైన్యము నంతయు హాసనల్లీఖానుఁ డీకోటలోనికిఁ బిలిపించి కొనియున్నాఁడు?

ఖాన్‌జ.—మనకేట్లు తెలియవలయు.

[ప్ర: చారుఁడు (జాబుతో)]

చార—ఉమ్రావులారా! హాసనల్లీఖాన్ బహదూరుఁడు మిమ్ము మరల ఢిల్లీకిఁ బొమ్మని నాఁడు. చక్రవర్తిగారి కీజాబు వ్రాసియున్నాఁడు. ఈజాబు మీరును జూచుకొన వచ్చునను నుద్దేశమునదీనినంటింపక యేయిచ్చియున్నాఁడు నేఁబోయివత్తును (నిష్క్రా-)

మీర్—(జాబును విచ్చి చదువును)

ఢిల్లీసంస్థానాధిపతులును యవన చక్రవర్తులును నగు ఔరంగజేబు పాదుషాగారి సముఖమునకు

హాసనల్లీఖానని యిదివఱకు జనులచేఁబిలువఁబడు శ్రీత్ర్యంబక్ ఖోన్లే వినయపూర్వకముగ వ్రాసినపత్రిక.—

"నాకు బుద్ధివచ్చినప్పటినుండి నా జననీజనకుల విషయమునఁ గలిగియున్న సంశయము లన్నియు, నేఁటితోఁ దీఱెను. నాభాగ్యవశమున నేను శివాజీప్రభువు ఖడ్గము వ్రేటునకుం జిక్కితి. ఆ మహామహుఁడు తన యింటికి నన్నుఁ గొనిపోయె. అతఁడును, నతని భార్యయైన యహల్యాదేవి యను నభిదానము నిప్పుడు వహించిన రోషనారాబేగమును నన్ను మిక్కిలి యనురాగమునఁ బాలించుచువచ్చిరి. వారితోఁ సంభాషించుట వలన నాయథార్థవృత్తాంత మంతయుఁ దెలిసె. మాతల్లియెడ నీవొనర్చియున్న యపరాధమునకు మేరయే లేదు. నీవు పదునాలేఁడుల క్రిందట సింహఘరుకోట సాధించిన శివప్రభు నన్నునాలుగు మాసముల గర్భముతోనున్న మాతల్లి నీకడకు వచ్చి చేరెఁగదా? ఆగర్భ మవియుట కెన్నియో యౌషధముల నిప్పించి యామెకుఁ జెప్పరాని హింసఁ గలిగించితివి. ఎవ్వరుం గానకుండ దేవఘర్ సమీపమున నొకశైలసీమ నామెను గార్హస్థ్యహాని నందుఁ

బోలె నుంచితివి. కటికవాఁడైన నిట్లొనర్చునా? తరువాత నామె ప్రసవించిన పిదపఁ బదిదినముల యీడుగల నన్ను మాతల్లిం బాయఁజేసితివి. మాతల్లికి ఘోర పాపుఁడవై నిద్రతెచ్చు మత్తుమందు నొసంగి యామె నిద్రించు కాలమునఁ జండాలుఁడవై మంత్రసానితో నను దెప్పించుకొంటివి. చంపవలసిన వాఁడవే కాని, యేమిటికో విడిచితివి. నీవొనర్చిన పాపకృత్యముల కెల్ల నిను శిక్షింపు తలంపున దైవమే నను రక్షింపఁజేసిన వాఁడుకాక, నీవు దయగలిగి, ననుమానితివని నే నమ్మను. పిదప నీవే నీ చేతులతో ననుమోసికొనిపోయి కానరాకుండ ముసుఁగు వేసుకొని నన్ను దౌలత్ ఖానున కొప్పగించితివి. ఆలోననే, మంత్రసానికి విషప్రయోగముం గావించి పని దీర్చితివి. కఠిన హృదయుఁడవై తల్లి కొడుకుల నెడఁ బాపితివి. పరమ నిర్దయాత్ముఁడవై నాజననము డాఁగఁజేసి నాకొఱకై పరితపించు నాజననికి నేనున్నాఁడననియైనఁ జెప్పక పోయితివి. పాపమున కంతయు నన్నె పెట్టినట్లు మాజనకుని జంపుటకు నన్నె పూన్చితివి. దైవము నీవెంచినట్లెల్లఁ జేయునా? చూడు మిదియన్నియు వెలిఁజేయు మార్గ మెట్లు కలిగించి యున్నాఁడు. నీవు చెప్పరాని పాప మొనర్చిన వాఁడ వయ్యు నన్నెట్లో వృద్ధికిఁ దెచ్చినవాఁడ వగుటచే నే నెట్లు నడుచుకొన వలయునో యుఁ దోఁపక యూరక యాలోచించితి [illegible]గు ఘాత్ముఁడనై మాతల్లిదండ్రుల నసాధ్య కష్టముల పాలుచేసి నైనయు చేతనే నాకుఁ బరిపూర్ణస్వాతంత్ర్యముగా నివ్వఁబడిన నాతలిదండ్రుల యాశీర్వచనము నడయు స్వాతంత్ర్యము నిన్నాళ్ళు నాకు లేకుండఁజేసి కష్టచిత్తునిఁ దిరస్కరించుట దుష్కార్యమునకు నవశ్యాచరణీయమైన ప్రతిక్రియ యగుఁగాని కృతఘ్నతగాదని నిర్దేశించితిని కాఁబట్టి నీవు సాహాయ్యము గావించి యుండిన నలువది వేల మావళీ సైన్యముతో నేను మాతండ్రిం జేరికొంటిని. ఇఁక మూఁడు మాసములకుఁగాని గల యాశ్వయుజశుద్ధ దశమి నాఁడు రాయఁగడ కోటయందు మాశివాజీ భోంస్లే ప్రభువునకు మహారాష్ట్ర రాజ్య పట్టాభిషేకము నేనే చేయుచున్నాఁడ. ఈకార్యమునకు విఘాత మొనర్చుటకు శక్తియున్న నాసైన్యము నీసైన్యముం బంపి నాతో యుద్ధము చేయింపుము. నేను శివాజిం స్థాపించిన నవీనరాజ్యములో నర్ధభాగము నాకొసంగెదనని యంటివి. నీదానము నాకేమియు వలదు. నీపాపము నకుఁ బశ్చాత్తాప ప్రాయశ్చిత్తమైనఁ గలిగిననసి భారము నుభయము వేయి మువ్వురమును నిమ్నత్వము నీపఁ గలవు. లేకున్న నీ కోషఁగల గలశక్తి ముందున్నది. ఇట్లు,

త్ర్యంబక్ జీ. భోంస్లే.

ఆహా! ఏమీయాశ్చర్యము. ఏమిద్రోహము. మన మిప్పుడే వీనిపై యుద్ధమునకు వెడలుదమా?

ఖాజా—నీకేమిభ్రాంతి. వారియపురితో మనము పోరాడఁగలమా. ఊరక యీ వృత్తాంతము జక్రవర్తికిఁ దెలిగింతము రమ్ము. (నిష్క్రమి)

షష్ఠమాఙ్కము-పంచమరంగము.

రాజఘుర్ కోటలోఁ బట్టాభిషేకగృహము

[ప్ర: శివాజి. అహల్యాబాయి, సహ్యాబాయి, సుహీరాబాయి, పుత్థళాబాయి, త్ర్యంబక్‌జీ, గాగాభట్టు రఘునాథ్. నారాయణ్ హవంత్యే, బాజిరావ్ పసల్‌కర్, హారిరావ్ ఘుటిగె, విఠలబలదేవ్ గరుడ్‌కర్, మోరోతిరుమల్ పింగళె, ప్రతాపరావ్ జూర్, బ్రాహ్మణులు మొదలగువారు]

శివాజికి మహోత్సవముతోఁ బట్టాభిషేకము చేయించి మహారాజుగాఁ జేయుదురు.

[మంగళం



అనుబంధములు.

1. జోయలు—రాగము—బ్యాగు ఏకతాళము.

చను-డో హాహా హాహా-హాం-డో హాహాహహో
ఘన-భావముల్ త్తిమీఅ వెల్తిపోకుండక॥ ॥ప॥
మీం-దేహంబుల్-కదలాడంగా-నీక-మోహారించి
మోసి తెండి-యోహహో హాహా ॥అను॥
ఇది-యేదారి-యిదియే దారి-కదు-మోద మంద-
నెక్కి నవారుమీ దారి॥
అటుపోదము-కదు-వాదము వల-దాదినుండీ-
కాలు నెట్టుదో హాహా హాహా ॥౧॥

2. రోష—రాగము—తోడి ఆదితాళము

కరుణారా గౌరవా-భామిని ॥ప॥
యరుదారంగా-నిను వేడుకొండు ॥అను॥
వేసూలును-ప్రేమనంగ-కై మోహ్చి-స్వేదంగను
నీమానస-మీమాదిరి-గామానవె-భామా ॥౧॥
ఇన్నివగ-లెన్నంగను-మిన్నకమె-యున్నావిది
చెన్నారెడు-విన్నాణము-యున్నతియొ-చన్నె ॥

3. రోషి—రాగము—కానడ-రూపకతాళము.

స్వర్గాగబుద్ధియానినీ-కరాళకృత్యము
తర్గంబుగాదు ధీరశ్రే! ఖరాతల్లంప వే.
విరాగబుద్ధులేటికి-స్మరాజ్ఞిగూడ వే
విరాసంగాంగిలింప శ్రీ-శతీల్ల దగామినీ.

రోహి— ఇదేమిదుష్టకార్యము-మదిందలంపుమా
విదారణంబుసేయుదు! క్రమంబుగాద్రొక్కో

శైఖ— సుందరియీవిచారము-లెందుకుఁజేసెదే
యిందీవరాశుగంబుల-గందర్పుఁడేసెను.

4. రోహి—రాగము—అమీర్‌కల్యాణి ఆదితాళము.

ప్రాణేశ్వరయటు-చనఁగలనే! నేనినుఁబాసిన-మనగలనే ॥ప॥
అనుమపోవఁగా-ళ్లాడవుగాదె! బ్రమసిమానసముబెగ్గిలి
పోదె-నిమిషమయుగమై-తోఁచునుగాదే! సుమశరుబారికి
దాళుదునే! ॥౧॥
కాంతునిఁబాసినరాజ్యమదేలా! సంతసమెుఱుఁగనిసౌఖ్య
మదేలా
చింతలమాననిసీమలవేళా! వింతయెుజనకుని-మాటేలా ॥౨॥

5. రాగము—కానడ ఆదితాళం

శైఖ— ఘన-కరుణలేదె యింతైన.
నే మరలఁజాలనీయాన. ॥ప॥

శివా— ఘన-మురితనీచనరుడైన
గని-కరముసేయమెల్లైనా ॥ప॥

రోహి— శరణనినవానియెడ నింత
వడిఁగనేలఁబాడియేకాంత ॥ప॥

శైఖ— తల్లిరోనాకై-వల్లభుకేడవె
సల్లలితంబుగఁ జానా ॥ఘన॥

శివా— త్రోయిమ్యలియెంతటి-ద్రోహముచేసెన
నెయ్యముఁజూవగనేనా

రోహి— కాపుముత్తప్పని-కాళ్ళఁబడంగను
బ్రోవవెయెంతటివింత ॥శరణ॥

6. శోప—రాగము మాండవి రూపకతాళము.

అందమునించు-సుందరుఁబాసి-ముందుగఁబోఁగలనే ॥ప॥
నా-చందమునకే-మందునుగడుఁ-గొందలమంది
ముందుగఁ బోఁగలనే ॥అను॥
డెందములోననా-నందము-నిండుగా-జెందితినే
పొందుగసౌఖ్యము-నొందితినంచు-నెంచితినే
నా-చందురుఁబాసెదనె॥ నే-నందులకేగెదనె। యానందము
నీగెదనె యీ-కందువమానెదనె ॥అంద॥ ॥౧॥
అను-రాగముతోడ-నాజీవనాధు-గూడితినే నా-కీగతి
చేకూరెనె॥ యే-లాగుమనఁగలనే-దుర్యోగము ప్రాప్తి
నే-వి-యోగమునాకాయెనె ॥అంద॥

7. ఔరంగ—రాగము—కమాజు-రూపకతాళము.

భీతి-గలిగెఁగదా-బిడ్డపాటు చూడగా ॥ప॥
ఎన్నిదినములాయెనయో-సన్నుతాంగిచూడక
ఇట్టులాయెనింకనైన-బట్టఁ జూపగల్గునే
మారో— చాలా-చింతిలఁగా-నేబభూమిపాలకా
ఇంతలోనె తనయునికు-సంతాబుసింపదే

8. ఔరంగ—రాగము అసావేరి రూపకతాళము.

సంతసంబుగలిగెఁదనయా-చింతబాసెను
ఇంతమంచిమాటవినగ-నెంతభాగ్యమో
నా-కెంతభాగ్యమో
దిక్కు-లేకవైరియింట్-జిక్కి-యుండియు
పెక్కు-మాటతేలయక్షము-దక్కఁజేసితే ॥త్ర్లీ॥

9. జౌరంగ—రాగము—అసావేరి రూపకతాళము.

మునిగెగులం-బడగెయశం-బేమిచేయువాడను
తనయయంచునమ్మి చెడితి-నెట్లు తాళువాడను ॥
మంతు కెక్కి-యున్న నాకు-నెంతలాయె దైవమా
పంతమార-జంపలేక-యింత సేయన్యాయమా ॥

10. శివా—రాగము—హంసధ్వని-ఏకతాళము.

శరి-తపించెదనుగద-కామినీ-తరుణిమణినీ
సరసగా జెలగగా ॥ప॥
కాంతనీదుతండ్రినీకు నెంత బాధ పెట్టెనో
యింతినన్ను జెట్టవట్ట -వంత లెన్ని పుట్టెనో
ఎంతతలంతుగా-వంతగలగక-చింత లెసగగా-పంతమరడగా
ఈసారికిమతి-యీసాలంబును-నేసంధానము-భాసిల్లె
దుగతి-నేసాధించిన-నోసీమంతిని-నీసన్నిధినా-కౌసంతో
షము-శ్రీసంపూర్ణము-వాసింజెందెను-మాసెగాచింతలు
చేసెన్నడును-ల్లాసముమీాఱెను-నాసంరంభము-మీాఱగా ॥
అదభ్రగతిదు-ర్మదంబుడరగా-మదించివడినాపాదముల్ వెల
యగా-ముదంబడచుబ-ప్రమిదగా విప్రయోగదండధరుకా-
మదేవ్రుబాణము-లచూడికోర్వక-మదేభగామిని-సదానిన్ను
నా-మదిందలంచుచు-ముదంబనగనిం-కదెన్నటికినా-కుదా
ర్కానునోయెంచగా నిదతమెం-చెదగా గాలమచ-మదం
బునగా గడ-మిగులవన-రెదగా జూడగో-రెదగగదాసతి-
సిమ్మదమ్మ న్నెమ్మనమ్ము గ్రమ్మగా-గలికిమిన్న-చెలగి
నిన్ను-గలసియున్న జాలధ్మే వలపుచేర-జెలువుగార-షాలుపు
మీాఱ-జాలనే॥

6. శోభ—రాగము మాండవి రూపకతాళము.

అందమునించు-సుందరుఁబాసి-ముందుగఁబోఁగలనే ॥ప॥
నా-చందమునకే-మందునుగడఁ-గొందలమంది
ముందుగఁ బోఁగలనే ॥అను॥
డెందములోననా-నందము-నిండుగా-జెందితినే
పొందుగసౌఖ్యము-నొందితినంచు-నెంచితినే
నా-చందురుఁబాసెదనె॥ నే-నందులకేగెదనె। యానందము
నీగెదనె యీ-కందువమానెదనె ॥అంద॥ ॥౧॥
అను-రాగముతోడ-నాజీవనాథు-గూడితినే నా-కీగతి
చేకూరెనె॥ యే-లాగుమనఁగలనే-దుర్యోగము ప్రాప్తి
నే-వి-యోగమునాకాయెనె ॥అంద॥

7. ఔరంగ—రాగము—కమాజు-రూపకతాళము.

భీతి-గలిగెఁగదా-బిడ్డపాటు చూడగా ॥ప॥
ఎన్ని దినములాయెనయో-సన్నుతాంగిచూడక
ఇట్టులాయెనింకనైన-బట్టిఁ జూపగల్గునే
మీర్— చాలా-చింతిలఁగా-నేలభూమిపాలకా
ఇంతలోనె తనయుఁడు-సంప్రాప్తిబుసింపదే

8. ఔరంగ—రాగము అసావేరి రూపకతాళము.

సంతసంబుగలిగెఁదనయ-చింతబాసెను
ఇంతమంచిమాటవినగ-నెంతభాగ్యమో
నా-కెంతభాగ్యమో
దిక్కు-లేకవైరియింట-జిక్కి-యుండియు
పెక్కు-మాటతేలయక్షత్త-దక్కఁజేసితే ॥తల్లి॥

అనుబంధములు.

9. ఔరంగ—రాగము—అసావేరి రూపకతాళము.

మునిఁగెఁగులం-బడఁగెయశం-బేమిచేయువాడను
తనయయంచునమ్మి చెడితి-నెట్లు తాళువాడను ॥
మంతుకెక్కి-యున్న నాకు-నెంతలాయె దైవమా
పంతమార-జంపలేక-యింత సేయన్యాయమా ॥

10. శివా—రాగము—హంసధ్వని-ఏకతాళము.

ఖరి-తపించెదనుగద-కామినీ-తరుణిమణినీ
సరసన్ జెలఁగన్ ॥ప॥
కాంతనీదుతండ్రినీకు నెంత బాధ పెట్టెనో
యింతినన్ను జెట్టవట్ట -వంతలెన్ని పుట్టెనో
ఎంతతలంతున్-వంతగలఁపక్-చింతలెసగన్-పంతమరద్న్
ఈసారికిమఱి-యీసాలంబును-నేసంధానము-భాసిల్లె
దుగతి-నేసాధించిన-నోసీమంతిని-నీసన్నిధినా-కొసంతో
షము-శ్రీసంపూర్ణము-వాసింజెందెను-మానెన్ చింతలు
చేసెన్గదును-ల్లాసముమీఱెను-నాసంరంభము-మీఱఁగా ॥
అదభ్రగతిదు-ర్మదంబడరఁగా-మదించివడినాపాదముల్ వెల
యగా-ముదంబడచుబ-ల్రమదన్ విప్రయోగదండధరుకా-
మదేవుబాణము-లదాడికోర్వక-మదేభగామిని-సదానిన్ను
నా-మదిందలంచుచు-ముదంబునగనిం-కదెన్నటికినా-కుదా
ర్కొ-నునోయెంచగన్ నిదశమెం-చెదన్ గాలమద-మదం
బునన్గడ-మిగులవన-రెదన్ జూడఁగా-రెదన్గదాసతి-
నెమ్మదమ్ము నెమ్మనమ్ము గ్రమ్మఁగా-గలికిమిన్న-చెలఁగి
నిన్ను-గలసియున్నఁజాలదే వలపుచేర-జెలువుగార-పొలుపు
మీఱి-జాలనే॥

11. మహారాష్ట్రసైనికులు—రాగం—ఇంగ్లీషునోటు ఏకతాళము.

జయమాయెలేలెండి-ముదమాయె రారండి ॥ప॥
కోయనియార్చి-సంతసమాఱ-కాయమొల్ల-బొంగుచుండ-
దాయలకెల్లఁగుండెల్ నీఱుగా-పలుమాఱు జెలఁగుచు
పాయనిసంరంభంబుమీఱఁగాబల్-రాయిడితోడఁ వైరుల్
పాఱఁగన్నా-దాయలకెల్లఁగుండెల్ నీఱుగా ॥౧॥
పరిపాటిచూడంగా-బలుధాటిగూడంగా-పోటునమించి-
ధీరతనంబు-పాటి లేదనంగ-బొంగికోటలనెల్లఁ బిండిపిండిగా
నురుగతి బగలిచి పాటిగానినాఁడే సాధించితిమి-బల్
కూటువగట్టిమఱి బాధించితిమి-పరిపాటిగనీనాఁ
డేసాధించితిమి ॥జయ॥

12. రాగం—బ్యాగ్ రూపకతాళము.

కోస— నందనుఁజూపవే-సరసిజముఖి ॥ప॥
సుందరి-నీకిదే-వందన మొనరింతు-కుందఁజేయక
నిజముగ చరతముపలుకుము ॥అను॥
చాం— నిక్కమునమ్మమా-నీరజముఖి ॥ప॥
ఎక్కువమాటలఁ-[illegible]-యక్కా-[illegible]
ఘనతర-మురగము-గఱచెను
కోస— నీ-మాట-నేను-నమ్మ-ఁజాలను ॥౧॥
చాం— ఓ-షకలా-లోకమహా-శోకముతో-నికరణిం
జేకొని వెయుడుకున-జీడగతి-బడలెదు ॥నిక్క॥ ॥౨॥
కోస— పాపిని-నీబిడ్డ పాపలులేరెమె । చూపెదెక్కాభంగి
జూపవేమెనాత్మనయుని-సైపఁగలనని తలఁచితె
పాపమనుమడిపోడమదే-యీపగిదిఁగటికినసు ॥౩॥

చాం— వినివిని నుతియిటులన్ । ననునడుగుటతగునే-యనృతము
వలుకుచునీ । తనయు-నిపుడు-గొనిన-నాకు నెనయు-
ఫలము । దేమనుచు-నెంచితివో । తెలియన్నగద ॥౪॥

శో— క్షటా । యింతదయఁగనలేవే । పట్టినొసఁగగఁజాలవే
యెట్టికులట వెకామినీ । యిట్టూ । ననుచున్నదల్లఁపనుగదె వె
వనితరో యెపుడును నినుగా । దనుచున్న తనయుఁడుచననే
యరాళకచ-కరాళగతి-విరోధమిటు-సలుపఁదగునె॥

13. శో— రాగము—ఝంఝాటి రూపకతాళము

కన్నతల్లిం-జూడఁగా-రావ్రా కో
వన్నెకాఁడ-నాకుమారా- లేవా కో॥
తాఁళజాల-జాలమేలరాఁగదే
బాలనాకు-నొక్క-ముద్దు-నీఁగదే ॥౩॥
నిన్నుఁజూచి-చింతఁబాసి-యుంటిరా
యిన్నినాళ్ళు-ముద్దులాడఁ-గంటిరా॥ ॥౨॥
పుట్టితెనా-పాడుగర్భమందున
పుట్టవైతె-బీదలిండ్ల-నెందున ॥౪॥

14. రాగము—ఇంగ్లీషునోట్సు ఏకతాళము.

యవనసైనికులు— చెల్ చెల్ శీ-వెలో-నామద్దాఁకా
హాంకుహై-హర్దం-మద్దత్-సుబహాఁక్షా
వహాఁలాటోంకు-మ్హారాచీనె-ఘూటాబావె
హాఁన్హై-రుస్తుం-దొరాఁకా । కాటెంగె

ఝోక్-చీరంగా-సక్-తోడింగే పైల్వాన్కా
హమార పైనాంబాఁకా
పకడో-మారో-ఛోడో-నహీ-జాణ్ వ్రామరాటాంకా ॥

15. కాపి—రాగము—నాటకురంజి ఆదితాళము.

ధీరమౌళి-కంపనెలా-నాతండ్రి
వీరుఁడైనవాఁడు-శూరశేఖరుఁడు ॥ప॥
విన్నఁబోయిరెంతో-నిన్ను వేడుదాన
కన్నకూతురైన-నన్నుఁగావరాదె ॥౧॥
పోలవిన్నపంబు-నాలకించకతని
గూల్చఁజేసి తేని-దాళఁజాలఁదండ్రి ॥

16. జౌర—రాగము—శ్రీరాగం రూపకతాళము

ఏలకొరెదే-పుత్రి-ఏలకొరెదే-ఇదేల
బాలమదిని-దూలియిటుల ॥నేల॥
వాఁడుదొంగ-చూడనీకు-నీడుగల్లునే
ప్రోడనీకు-తగనివాఁడే। ఇదేల ॥
తలిరుబోఁడి-వినినవారు చెలఁగినవ్వఁగా
నలిననయన-వలపుదగునే ॥యిదేల॥

17. కాపి—రాగము—కాంభోజి ఆదితాళము.

కోరఁగఁజాలుదునే-కన్నతండ్రీ
సారెకుమోహము-చేరఁగఁగలదే ॥ప॥
మంచిదియొచెడ్డయో-ఎంచితిమోహము

మెంచితిరుగఁగా-వంచనకాదే ॥౧॥
విఱిగినకుంభమె-తెఱఁగునఁగలయును
కఱిగినవస్తువుల్ -మఱియువెడలునే ॥ ౨॥

18. శివా—రాగం—హిందూస్తాని ఆదితాళము

ఇంతైనసోపఁజాల-చింతించినైపఁజాల
వింతైనచందమెల-స్వాంతంబులోమిగుల
జెఱలో-ఁబడితాపమా-పగిదిణా-భరమాయెఁగా
చెలి-కరుగుతెఱఁగు తెలియదే। పురి-తెరవుగనఁగ
వెలదే। తరముమీఱదే ॥౧॥
ఏవాఁడుగాని లేడే-మాటాడనిందురాఁడే । నావారి
జూడఁబోఁడే-నన్నింతదయఁగనఁడే । కనఁడే-
దయచూపరా-గలడేభయమింతయుణా। వడి-దీర్చి
నామాసమేర్చు నాబాధపోకార్చి-నన్నింతయూ
రార్చరాఁడే। కఁగా-పరికింపఁగా-నా-
వ్రట్టుపోయెఁగా ॥ఇంతైన॥

19. రాళము—తాళము

ఇబ్రా— రోటిమెహైమునియాఃభల। రోటీమెహైమునియా ॥వ॥

20. ఇబ్రా—రాగం—హింమూస్తాంజంజూటి ఏకతాళము

వింతాయెనాకీ-సంతోషమాయె
అంతయుదరిద్ర-చింతలుపోయె ॥ప॥
ధాంగనిరువది-వేలరూపాయలు
ఈలీలచిక్కెను-మేలాయె.
బంగారుమేడలు-శృంగారవనములు
రంగారుధ్వడియము-బంగారాయె ॥

21. రాగం—కేదారగౌళ రూపకతాళము

శివా— జాలికేటుల-(దాళియుంటివా? బాలయున్న నాళ్లు
తాలిమియెల్ల-దూలఁగనెమ్మది-వ్రీలఁగఁగాయము-
సోలఁగఁగట్టా॥

శోభ— ఎంత చెప్పుదు-గాంతనావగ? వింతచందమాయె
చెంతనెతండ్రి-అంతులు నేయఁగ-జింతఁగుదిలి-వంతఁగందితి

శివా— చెన్నగనీనెఱ? చిన్నెలమెచ్చితి? గన్నులఁజూచితి_మన్న చే
వన్నెలాడి-యెన్నఁగనేటికి-నున్న విచారము-లన్నియు-
దీఱెను॥

శోభ— ఉల్లమునందలి-తల్లడబాసెను? పెల్లగు తాపము-చెల్లెనుగా
యెల్లకాలము-చల్లఁగగోరిన-వల్లభ నిన్నురం-జిల్లఁగఁ
జూచుట॥

22. రాగము—తోడి ఆదితాళము

శోభ— ఏమిచెప్పుదు-నామహావిచార
మామహాపథంబా-స్వామికేలీలు ॥ప॥
కడియుఁగూడుపోదు-కంటనిద్రరాదు
ఎడపకెందువంత-పడుటయేటికి ॥ఏమి॥ ॥౧॥
నాదుప్రాణనాథ-నాలుగేండ్లనుండి
మీరుకేళులగ [illegible] ॥౨॥

23. రాగం—భైరవి ఆదితాళము

సహ్య సుహి వృత్త — వేద-సారాంచితాభఙ్గా-దయ-రాదాయెనేమృదాని
అను-మోదము-కాదా-ప్రసాదము-రాదా ॥ప॥

భావింపవేఱోక్య-త్రోవయెటులుంగము
వేవెగ-దేవిమా-సేవగై-కోవె ॥౧॥
ఎంచివిన్నప-మా-లించి వెగమొకరు
ణించి-మ-న్నించిపా-లించి-పెంచవె ॥౨॥

24. రాగం—అఠాణ అటతాళము

సహ్య— ఆనందమునిండెనింత-ప్రాణేశ్వర
జానారఁగ-మానెమ్మది-దీనగతి-పోనార్చితి॥ ॥పల్లవి॥
సల్లలితరీతినిను-జల్లఁగను జూచితిమి
వల్లభా-ప్రాణ-వల్లభా-ధీర-తల్లజా
యుల్లాసము-చెల్లెమది-పెల్లువగ-చాల్లారెను ॥౧॥
ఎందునిరుజూడకని-యందాఁకను వేసారితి
సు దరా-ధీరసుందరా-భోగ-మందిరా
డెందమున-విందాయెని-న్నిందుఁగన-కందారెను ॥౨॥

25. ° రాగం—ఖమాజు ఆదితాళము.

సహ్య— నిన్నుఁగొనియాడనే-వన్నెలాడి
విన్నాణమున-నన్నుఁగరుణ-మన్నించితి ॥ప॥
సంతోషమునమము నెంతగఁ బ్రోచితివి
చింతదీర్చితి-వింతగతిని-కాంతామణి ॥
[illegible]ందాయెనూగతి-[illegible]గ జేసితివి
సుందరునినా-నందమలర-మందయాన ॥౨॥
అంచితగతికరుణించి కాపాడితి
మించెనీదయ-నెంచదగునే-చంచలాంగి

26. రాగం—సావేరి రూపకతాళము

అను— వారక ప్రోవవే-హిమగిరిసుత-వారిరుహాభవముఖనుత ॥ప॥
అరసిమా తాపముడ(బనీ-కరుణచే। (గూరిమిమించితి
వారిరుహదళనయనా ॥అను॥

పూర్తి— మా-తా-మా-పై-నెం-తో-ప్రే-మం-బింపార ॥౧॥

సుహి— సమ్మో-సమ్మి-పార-దల్లీ। నెమ్మి-మాకు-నాపు
జూపి। ఘనకరుణను-దినదినిబిలిచి-నిమబొగడ(గ-మాతరమె

సహ్యా— శంకరీ-నీప్రియ-కింకరిణ-రక్షించి। పంకముంబోకార్చి
బలుకరుణను బాటించి-పతి(గనుగతిగావించి-బహువిధముల
బాలించి-యనవరతము-నిను(గొలువ(గ(గోంకెడల-
జేయవే ॥3॥

శివా— అమ్మమ్మా-పొగడ(దరమె-యమ్మా నీ-దయ వెలయ(గ
సమ్మోద-మమర(గనను-నిమ్మాడ్కి-నెమ్మి। బ్రతుక
జేసితివి-శ్రితకనావళుల-నతులరీతిగను-వితమిది-గదభవ-
కామిని

హల్య— నీ-పదయుగలమ్ముడాణికొలుతు-హి-రోపమాంగజల
జ-నయన। చెల(గ-కరుణ-వెలయ-మనుప-వలనె-విలస
దమర-జనని। భవాఘ-నివారి-శివారి-దవెణి భవాని-
కానవే॥

27. రాకము తాళము.

ధీర— ధీరతనమును-గొనియాడవలదే
ఘోరవర్గ(డవునిన్ను-కోరికిం పెనను
ధారుణిని నిన్ను బోలు-పిసులుగల ద
మార— : చాల-సంతసము-మానువెచ్చువాడవు
- పొలగగాంచిలిభ్యామి-పాలుమన్ననలు
బాలవీరకీర్తి దెచ్చి-మేలుగమనుమా॥

ఔర— ఆజినినీవుశి-వాజిని గెలువనీ
తేజమద్భుతంబుగాదే-ధీరకుమారకా ॥

మీర్— ఇందుకుదగునీ-చందముగాంచిన
సందేహముమాకుగల్ల-దెందుకుమారా ॥

28. రాగం—జోగిసావేరి ఆటతాళము

శివా— నన్నుబ్రోచికరుణించి-చనవిచ్చుతనయా
యనురాగమునమన్నించినాగాదేయనఘా
గరుధీరత్వముచూపి-తరుణోనీగుణము
ఘనగసన్నుతియింప-ధరజాలఘనము ॥౧॥

29. రాగం—జంజూటి రూపకతాళము

అందఱు— సంతసే-మాయెను। సదమలగతి ॥ వంతలు-పోకారె-
వితాయె-స్వాంతమునను ॥

పుత్రి— ఆ-నం-దం-బా-హో-నిం-డారె ॥౧॥

పాన— జననీ-నిన్నుగం-టిని నే-డనఘా-జనకా-బ్రదికితి ॥౨॥

సుహీ— అలరంగనె-డిలఘుముదం-బలవడెజెం-తలువెడలెగా-
వెలయుగబెల్లుకదల్లుల-నల్లి-తముగ-గనవె-
తనయా-యిపుడె ॥3॥

హ్యా— నా-తనయనినుగనగను-జే-తమునముదమొదవెను
బ్రీ-తిగనుబెడగనగదె-జనని-యనుచు-ఘనత-వెలయు।
మనసిజసముడవుచెలువున-ఘనముగ-వెలయుము-ధరణిని ॥౪॥

అహ— నా-తపమునఫలించెను। నీతనువువాడగానగ। నో-
తనయకడుగుందితి। తాతనిను బోలియగజే। నేను
నిజమం-చునునిరతం-బునుదలతుకా-మదిమునునే
ననఘుయిపుడె-నినుబడసితి-కనులలరగ-మనసిజనిభ ॥౫॥

శివా— మాయన్న-నిను గనవగు-నేయంచు-నెల్లెడలను-
వేయాలు-ప్రార్థనములగా-జేయింతు-దేవతలకు
విలోసజ్జన-కులాంగజుని-విలాధిపతి-కళాధరు-విపు
లాధికభు-జలాఘువసు-బిలాంచితుని-గనుగొంటిని ॥౬॥

అనుబంధములు.

మంగళము

౩౧. రాగము—బిలహరి ఆదితాళము

అందలు— మం-గళముసదా-లలితరమా

కులతరుణీ-కలితహారీ-జయ (శుభ) ॥ప॥

ధీరధరా-భరణసునా-సీరముఖా-మరతరణా

వనరుహలో-చనవిలస-న్మునిజనతా-వనచతురా

వినతా-సుతవా-హనపా-పహరా

మునిమా-నసచర-ఘనకరుణా ॥


సా-రా-చా-రా-సరసిజభవశం-కరముఖసురనుత ॥౧॥

సామజపా-లనకరుణా-ధామమహాం-బుధిశయనా

భవజలజోద్భవసురపుం-గవనుతమా-ధవశ్రితబాం

ధవరా-మకృష్ణ-కవిపూజితా-నవమో-ఘవిదిత-స్వవిగ్రహా

రా-మా-సం-దా-రతిపతిజనకా-రమ్యపాదా ॥జయ॥



 బళ్ళారి రఘావిలాస ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

శ్రీ

బృహన్నల నాటకము.

లేక

(ఉత్తర గోగ్రహణము.)



(ఇది భారతములోని పాండవులు యజ్ఞాతవత్సరము గడిపినకథ)

5 అంకములు ఆంధ్ర నాటకము.

ఇది

బళ్లారిలోనుండిన డిస్ట్రిక్టు కోర్టువకీలు

"ఆంధ్రనాటక పితామహ" యను బిఱుదువహించిన

ధర్మవరము - రామకృష్ణమాచార్యులచేత

రచియింపఁబడి

డి. కె. కృష్ణమాచార్లు, వారిసహోదరులు వల్ల ప్రకటింపబడియె.

మొదటి కూర్పు.

చెన్నపురి.

యఫ్. మూర్తి అన్డ్ కంపెనీవారి

కపాలి ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

1915

[క్రయము రూ. 1-0-0.]



Bellary-D KRISHNAMA CHARLU,
ANDHRA NATAKA PITHAMAHA,
Born 185[illegible]—Died 1912

శ్రీ

ఈ నాటకమునందలి ముఖ్యపాత్రలు.

తత్ప్రవేశస్థలములు.

పురుషులు.

ఇంద్రుఁడు—అం I రం 1, 2,

అగ్ని—వరుణులు (దిక్పాలవరులు) అం I రం 1.

చిత్రసేనుఁడు—(గంధర్వుఁడు) అం I రం 1.

అర్జునుఁడు—(కథానాయకుఁడు) అం I రం 1, 2, అం II రం 2 అం V రం 2, 3, 4. (శాపమువలన గలిగినపేరు, బృహన్నల-అం II రం 3, అం III రం 2, 3, 4. అం IV రం 4, 6. అం V రం 1.

ధర్మరాజు—అం II రం 2, (వేషాంతరమున) కంకభట్టు 3, అం IV రం 4, 5. అం V రం 3, 4.

భీముఁడు—అం II రం 2 (వేషాంతరమున) వలలుఁడు 3, అం III రం 4 అం IV రం 4, 5 అం V రం 3, 4.

నకులుఁడు—
సహదేవుఁడు— } అం II రం 2, (వేషాంతరమున) దామగ్రంథి తంత్రిపాలుకు అం IV రం 4, 5 అం V 3, 4.

దుర్యోధనుఁడు—అం II రం 1, 4. అం IV రం 1 అం V రం 1.

కర్ణుఁడు—అం II రం 1, 4. అం IV రం 1. అం V రం 1.

శకుని—అం II రం 1, 4 అం IV రం 1, అం V రం 1,

దుశ్శాసనుఁడు—అం II రం 1.

హలాయుధాసురుఁడు—(బకాసురుని తమ్ముఁడు) అం II రం 1, 2, 4. అం IV రం 1.

విరాటుఁడు—(మత్స్యపురిరాజు) అం II రం 3, అం V రం 4.

ఉత్తరుఁడు—(మత్స్యపురియువరాజు) అం IV రం 3, 6. అం V రం 1, 2, 4.

కీచకుఁడు—(విరాటుని బావమరిది) అం III రం 2, 3, 4.

కృష్ణుడు—అం IV రం 2.

అభిమన్యుఁడు—(అర్జునపుత్త్రుఁడు) అం IV రం 2, 3, 5 అం V రం 1, 2, 3, 4.

భీష్మ—
ద్రోణ—
కృప—
అశ్వత్థామ—
} అం V రం 1.

సునందుఁడు—(గంధర్వుఁడు) అం III రం 1, 3, 4

స్త్రీలు

ఊర్వశి—(అప్సరస) అం I రం 1, 2, అం III రం 1, 3, 4

ద్రౌపది—అం III రం 4

ఉత్తర—(విరాటునిపుత్త్రి) అం IV రం 3, 6. అం V రం 2, 4

నీలా—(ఉత్తరసఖి) అం IV రం 3, 6.

శ్రీ

హయగ్రీవాయనమః

బృహన్నలా నాటకము

ప్రస్తావన.

శా॥ శ్రీవిఖ్యాతుఁడు పాండవేయుల మహార్తింబాపియెవ్వాఁడుమో।
దావిర్భూతి బృహన్నలాదులను గష్టాజ్ఞాత సంవత్సరం।
బేవిభ్రాంతియు లేకయుండఁదగ మాయించెఁ గృపాపూర్ణుఁడా।
దేవుండీప్సితభక్తసంతతులకున్ దీర్ఘాయురారోగ్యముల్ ॥

ప్రథమాఙ్కము-ప్రథమరంగము.

[ప్రవేశము-ఇంద్రుఁడు-అర్జునుఁడు (ఏకాసనముపైన)
అగ్ని-వరుణుఁడు-చిత్రసేనుఁడు-ఊర్వశి]

ఊర్వశి—(ఊర్వశినాట్యగానమైన పిదప)

(అనుబంధము 1.)

ఇంద్ర—ఊర్వశీ! నాట్యముచాలింపుము-విశ్రమింపుము-తనయా! అర్జునా! కాలకేయని వాతకవచుల వధించిన యాయాసమైనను దీరదు-మఱునాఁడు పోయెదు గాని లెమ్ము.

అర్జు—జనకా! నాకేమియు నాయాసము లేదు, నేనేమొనర్చినాఁడను?

ఇంద్ర—నీయిష్టము-నీవాయసురుల నధించిన కాలమందు నీకొసంగిన యీకిరీటము నీకేయిచ్చెదను. ఇది నీవు ధరించుకొన సంగరమున నజేయుఁడవగుదువు-(అని ధరింపఁజేయును.)

చిత్ర—దేవేంద్రా! నామిత్రుఁడీ కిరీటమున నెంతో వెలుఁగొందుచున్నాఁడు. ఇందు లమణీ సంతానముల సహస్రఫణాసమేవధారి తాయుతమణీ విరాజచ్ఛేషాహివలె నున్నాఁడు.

ఇంద్ర—చిత్రసేనా! నిక్కమాడితివి

అగ్ని—పురుహూతా! కవ్వడికీ కిరీటమొసంగుట నితని, నీసనపరితము రక్షించుట సూచింపుచున్నది. దీనియందలి తేజోమయములగు మణులు భవదాయత సహస్రాక్ష సూచకములై యిందు భవదవతారము బోలెనలరారు.

ఇంద్ర—అగ్నీ! నీవన్నమాట మఱియు మేలు.

వరుణ—దేవనాథా! ఈకిరీటమునందలి మణిదీప్తులు దీనినంతయు నావరించి యుండుట కిరీటనామమహామండలి మణి ప్రభాప్రతాపలక్ష్మిచే నీమహనీయుఁడా వరింపఁ బోవుట సూచించు.

ఇంద్ర—వరుణా! నీయుక్తియింకను లెస్స.

ఊర్వశి—(స్వగతము) మదన సామ్రాజ్య పట్టాభిషేకము గన్న య్యాయతిలోక సుందరుని భద్రకిరీటమని నే నెంతును

అర్జు—మహామహులారా! నన్నింతయేల శ్లాఘచేసెదరు మీ మహితోపకారఫలము శిరసావహించి యిట్లనుభవించి కృతకృత్యుఁడనై మీకు మ్రొక్కులిడుచుఁ దమముఁ గిదా ధరించెదను.

క॥ మీయుపకారము నీగతిఁ।
బాయకశిరసావహించు భంగిఁజెలంగన్ .
ధీయుతులారా ధరించెద
నీయుత్తమ మకుటరాజ మింపుదలిర్పన్ ॥

ఇంద్ర—అర్జునా! ఈశంఖమును నీకొసఁగెద-యిదే దేవదత్తనామంబునఁ బరఁగుఁగాఁత (ఇచ్చును)

అర్జు—మహాభాగ్యము.

చిత్ర—సూర్యునికింద్రుడు తోడైనట్లాయెను.

కం॥ అమరేశకిరీటమునకు ।
నమరఁగ శంఖంబునిచ్చు బటార సిచూడన్ ।
కుముదారికిందు దోడుగఁ ।
గమలారి నొసంగు భంగిక మనీయమగున్ ॥

ఇంద్ర.—ఇంక చీకటైనది అర్జునా! అయినరేపు పోయివత్తువా? నిగృహంబునకు వచ్చినిను మరలఁజూతును.

కం॥ తనయా ముల్లోకములను ।
ఘనుఁడనగా నెందునీడు గల్గఁడనంగా ।
దినకర తేజము మెఱయఁగ ।
మనుమా యనుమానమింక మానుము మదిలోన్ ॥

చిరాయుష్మంతుఁడవై కీర్తివంతుఁడవై మనుము.

(నిష్క్రమింతురు.)

శ్రీ

బృహన్నలా నాటకము.

ప్రథమాఙ్కము-ద్వితీయరంగము.

[అర్జుని నిల్లు-ప్రవేశము-అర్జునుఁడు]

అర్జు—ఆహా! ఈసురపురిని విడిచిపోవ నాకుమనసేపుట్టదు. చిత్రసేనుఁడు నాకు సంతతసఖుఁడై ప్రియమాచరించు చుండును. మా జనకుఁడు దేవేంద్రుఁడు ప్రేముడియెంతోఁజేసెడు. ఆప్రేమవలననే అయినను అగ్రజాదులఁదలఁచుకొన్న నిక్కడ కాలు నిలువదు. వారరణ్యవాసఖిన్నులై యూరటకానకుందురు.

[ప్ర॥ ఊర్వశి.]

అర్జు—అమ్మా! విచ్చేయుముఁ (నమస్కరించును)

ఊర్వ—అయ్యో! అయ్యో! ఇటుతగునా! నేను దేవవేశ్యను వేశ్యలకు నమస్కరించు వారుందురా?

అర్జు—అమ్మా! నీతల్లినాపియెందుపోవును

ఊర్వ—ఆమాటనకుము. నీకు భార్యనై యుముగాఁగ

అర్జు—ఏమమ్మా! వచ్చియుంటివి

ఊర్వ—ఊరకమ్మా యనకుము నేనొకపనికై దర్శము నపేక్షించి యిచ్చటికేతెంచితిని కూర్చుండుము.

అర్జు—ఎట్టికార్యముకాని చేయఁదగినదేని-చేయఁజాలుదునేని చేయుదును. (మంచమును పైకూర్చుండును)

ఊర్వ—వచనమిచ్చినఁజెప్పుదును

అర్జు—అమ్మా! అట్లుఁబలుకఁజెల్లదు. నేనప్పుడే చెప్పితిగా-నేను చేయఁదగినదైన—

ఊర్వ—చేయఁదగినది-మిగులఁదగినది

ఊర్వ—అందునకు సందేహములేదు.

అర్జు—అయిన నవశ్యము చేయుదు. సానతిమ్ము.

ఊర్వ—రాజకుమారా! ఊరక చుట్టుమాటలేల. నేను దేవవేశ్యను. అర్హులైనా చే మెచ్చుపడినవారి యాలను. నేనెవరికి భీతిల్లవలయు. నీ వీదేవపురికివచ్చినది మొదలు నీపై నాకు మోహము. నీ చింత నామనసునఁ బాయదయ్యె ఎన్నిదినములకు ముందో నేఁడపేక్షించు భంగినీ యాశ్లేష సుఖము నపేక్షింపవలసియుండెను. నా సురూపప్రభావమును నమ్మి మూఢవిశ్వాసమున మోసపడితిని—"నేను కడురూప వతినే- అర్జునుఁడొక మానవమాత్రుఁడే ఆస్పదమిచ్చి ప్రీతిచూపినఁ గైకొన కుండఁడు, నన్ను తానే యర్థింపకుండఁడు" అని నమ్మియుంటిని సూక్ష్మ భంగి నామరులు నీకెంతప్రకటించినను నీవు దాని గ్రహింపకుంటివి. నేనేవేఁడుకొనినఁ గడుపలుచఁదనమునకు మూలమగునను శంకచే నీవలకు మీఁలరాకుంటిని. ఇంక నెన్నినాళ్లో కలదుగదా, యరణ్యావాసకాలమంతయు నిండ యుండఁగలవు కదా యాతురమేల యనిదావాగ్నిబోలె నామనసుఁ గరఁగించుచుండు నీపైబాళినంతయుఁ గుప్తరూపంబున నక్లేశమింగుచువచ్చితిని. తేఁపు మీవారలయొడకు నీవుపోయెద వని విన్నంతనె తెలిసితిని. పెన్నిధిగోలుపోవనున్న బీదవలె సొలసితిని. మారని శాతసాయకంబుల నెంతయు నలసితిని. నినుఁ గలసితిననుటకుఁ లేక పొలసితినను టక్కునన్నీ చేతనున్నది. నన్నోటువడఁజేసితివి. నీ మోహావాగు రన్నను వేసితివి. కడకి య్యెడకు నన్ను రాఁడీసితివి. మనోరమణా! వేమాటలేల? నీయనంగ సౌఖ్యము నఖిల షించినే నన్నాదరించి, దయారసమ్మగురిపించి, యింపుసొంపు వెలయించి, నను జయించిన భంగి నీక్రూరమారుని ఖోడించి రక్షించవలయునని విన్నవించుదానను, మోహము వెంచుదానను. అత్యర్థము ప్రార్థించుదానను

(అనుబంధము 2.)

అర్జు—అమ్మా! ఎంతమాటాడితివి! ఈట్టపాటున నెట్టబెట్టిదంపు గట్టడిపలుకులు పలికితివి! నిన్నింతదూరము మాటలాడనిచ్చునది నాతిచ్చ పాటు గానినుచ్చ పాటు గాదు. ఇట్లు నీవువాకొనదగునా? ఇట్టి దుర్మోహము మెకొనదగునా? ఇట్టి దుర్మతము నూకొనదగునా? ఇట్టిదుష్కార్యము మైకొన దగునా? ఇట్టిమాట లాడుటకై నీవింతదూరము వచ్చినది

(అనుబంధము 3.)

ఊర్వ—ప్రాణవల్లభా! తొలుత నెట్టికార్యమునైనఁ జేసెదనని వచనమిచ్చి యింత లోఁదిరుగుట సత్యవ్రతుండనుధర్మవిదుండను నగు నీకర్హమగునా?

అర్జు—నేను ధర్మవిధుండను కనుకనే యీకార్యము దుష్టమనియు ననంగీకర్తవ్యమనియుఁ బలికెద. సత్యవ్రతుండను గనుకనే నేఁజేయఁదగినదియుఁ జేయఁజాలినదియుఁగాని యీదుష్కార్యము తగదని నుడివెద.

ఊర్వ—మనోహరా! ఈకార్యమేల చేయఁదగనిది.

అర్జు—నీవు తల్లివికావా?

ఊర్వ—నేనెట్లు తల్లిని?

అర్జు—జనకుఁడగు నింద్రుఁడే చెప్పట్టవా?

ఊర్వ—అయ్యో! ఇట్టివైదిక భ్రాంతి నీకుఁ దగునా? వేశ్యలకు మాకక్కడి వావి?

ఆ॥వె॥ వావియెరుగరాని వనజాక్షులకు దేవ।
వేశ్యలకు గణించి పృథివిలేని।
వావివరుస లెంచు వైదికభ్రాంతినీ।
కేలగలిగెనెంత గోలవైతి॥

నేనొక్కటియడుగుదును. యజ్ఞము చేయువారికిని యుద్ధమరణము నొందినవారికిని, రంభాదులగు మాతోడి సంభోగము లభించుననిని నీవెఱుఁగవా?

అర్జు—ఎఱుఁగుదును—అయిన?

ఊర్వ—నీవు యజ్ఞము చేసిన నాభోగము నీకుఁ గలుగదో?

అర్జు—అదేల? నీవొకతెవో యుండునది.

ఊర్వ—రాజకుమారా! ఎంతెనులభముగఁ గొట్టుపడితివి! నేనొకతెయె కాదుండునది రంభాదులెందఱో యున్నారు; వారినిగూడుదుగువుగదా? వారుమాత్రమింద్రభోగము విడయనివారా? వారును తల్లివావికలవారుకారా యట్లైన?

అర్జు—అదియుండనిమ్ము ఈదేహమున నా కింద్రుఁడు తండ్రి. చచ్చునపుడపు నీదేహముండదుగదా? శరీరాంతరమున నే మొనర్చినను దూషణీయముకాదు

ఊర్వ—అనభిమతకార్యములు పెక్షింపుటకుఁ గారణములెన్నియో కల్పింపఁగూడుట నేనెఱుఁగనిదానఁగాను. అకటా! జన్మజన్మాంతర తపఃఫలంబునకైనను లభింపని యప్సరస్సతిత్వానై సశరీరసౌఖ్య మివ్వఁదలపడి వేడుచున్నను, ఎవిజనుగోల పేళ్ళుమున్నెన్నఁడైన వినఁబడెనా!

మ॥ అకటాధర్మము లెన్నితోసలిపితిదివ్యారూఢిఁ గన్నట్టివా
రికినైనం బరికింపరాని సురనారీరత్నమాసక్తిఁ గణిం।

'పక తానే సశరీరభోగము ఘటింపఁగోరిరా? ద్రోయులే।
వాకాభామామణిపైఁబడంగఁదగునుద్యోగంబు సద్యోగమే ॥

కటాక్ష ప్రసరణమాత్రమున ముజ్జగంబులఁగల తరుణవయః పురుషసంతానమును గెలువఁజాలునా మహిమ నేఁడిట్లుపొల్లుపోవునే? పాండుకుమారా! పురూరవశ్చక్రవర్తిని నీవెఱుఁగవో? జితేంద్రియత్వమున నాకుఁ దులయెవ్వరని చిట్లుయుఱ్ఱూడుచుండెను. వానికిఁగల గర్వాంధకారము, నామందస్మితచంద్రిక యెట్లు మాయించెను.

అర్జు—మరియు మేలయ్యె. ఆ పురూరవసుఁడెవ్వఁడింత యెఱుఁగుదువా? అతఁడు మా కులఁపుతాతలతాత. నీమునిముని మనుమని నీవు కాంక్షింతువో? నాకూరకవంత యిడకుము.

ఊర్వ—సమక్షము ననంతయేలపలయు?

(అనుబంధము 4.)

అర్జు—అమ్మా యింకఁజాలింపుము, పొమ్ము నాకు నిదుర వచ్చుచున్నది.

ఊర్వ—అయ్యో! నాకురాకున్నదే! నీనిద్రను సగమునిచ్చి నను నీయర్ధాంగినిఁగాఁ జేయరాదా?

అర్జు—ఇదియేటి చమత్కారము.

ఊర్వ—ఛాచమత్కారము కాదే నన్నీస్థితికిఁ దెచ్చినది. నన్నొక దానినోల్లనో లేక వామనన్యాసమే నీకుఁ గలిగియున్నదో నీవె మేకపత్నీవ్రతుఁడవా? ద్రౌపదిమాట యటుండనిమ్ము. సుభద్రకై కైతవసన్యాసివికావో? నాయెడనా నీవు నిక్కంపు సన్యాసివైయైనది. ఉలూచిని జూచినమాత్రముననే కౌగలింపవో? చిత్రాంగదకు చిత్రాంగదాన మొనర్పవో నీసౌందర్యామృత పానమున మత్తత జెందియుండిన నాకు నీవు వెలిబోయెదవన్నఁ బ్రమత్తతగగిరె సమ్మతిగానున్న నసమ్మతినైన నీ విలాసంబుధి నోలలాడుదుగాక

(మంచముపై కూర్చుండును.)

అర్జు—(దిగి) ఊర్వశీదేవి! "సాహసంపదుణంచైవ" అనుమాట ఏకతమున నేఁడు నెగడెనె నీకిదీ బుద్ధికాదా? పల యూరకపొమ్ము

ఊర్వ—(దిగి) మనోహరా! నీకఠినభాషణంమారుతము నాయెదనున్న మదనాగ్నిని మరింత ప్రజ్వరిల్లఁజేసెదు. ఏలయోచింతువు రమ్ము. (చేయిపట్టబోవును.)

అర్జు—(దూరముపోయి.)

ఉ॥ ఈకలుషోక్తులాడనను నెవ్వనిఁగాఁగ దలంచితమ్మనిం ।
ఛాకరకృత్యమమ్మ నిరయంబున కుంబధమమ్మ మానిసు।
శ్లోకపుగాఁగదమ్మ జనలోకవిగర్హిత తుచ్ఛవృత్తము ।
న్మేకొనఁబోకుదమ్మ బహుమానము వీడుఁగదమ్మ కోమలీ ॥

ఇట్టి హీనంతకారితనము నీయందుండునని యొకనాఁడుతలంపను. ఎంతి దేవవేశ్యవైనను ఇట్టి దుర్బుద్ధినీకుఁ దగునే? నీదుశ్చరితమునంతయు మాయయ్యతో విన్నవింతును.

ఊర్వ—ఔరా! ఎంతభయపెట్టెదవు? మీయయ్య నాకొక పదిలోఁ బదునొకండవ వాఁడేకదా? మీయయ్య నొప్పించి నినుఁగూడుదు సమ్మతింతువా?

అర్జు—ఇట్టి సాహసిని నెవరాపుదురు? నీకు నమస్కరింతు నావలఁబొమ్ము.

ఊర్వ—ఇట్టినమస్కృతి నాకుపలదు.—(నాకుచసీమపై సాష్టాంగ నమస్కార మొనర్చినఁగదా నాకుఁదనివి. దానినెల్లైన భరింతును.)

అర్జు—నీవల్లభుఁడగు వానితో నిట్టిసరసములాడఁబొమ్ము.

ఊర్వ—నీకంటె నాకెవఁడుగలఁడు మాటలాడుకొలఁది కొలఁది మీఱిన మోహాతిశయము నన్నేమేమో చేయఁ బ్రేరేపించుఁగదా?

అర్జు—అట్లయిన నీదారిని బొమ్ము.
ఊర్వ—నాదారిని బోనిచ్చిన నింతె సంవాగమేల ఇదియేనాదారి (ఆలింగనము)
అర్జు—(త్రోసి) దుర్మతివి॥

ఊర్వ—మదనరూపవైభవా! ఉదారమహాగుణభూ[illegible]ఁడ వ[illegible]కేకటికి రామదియేల గలిగె, నీవు త్రోసినందున నావిపున దెబ్బదగిలి నాకు చసీచునొప్పిగొని యున్నది గదా నీకోమలకరీకరణమున నీకతినపుగాసి తీర్పరాదా

అర్జు—హరి హరి! (చెవులు మూసికొనును.)

(అనుబంధము 5.)

ఊర్వ—అయ్యో! ఇట్టి నపుంసకుఁడవగుదువని యెఱుఁగుదునా! నినుమోహించుట రాబొమ్మను మోహించుట యాయెనే అంతకంటె నికృష్టము రాబొమ్మఁయైననూర కాలింగనము నిచ్చును. ఇది శూలకంటకదృషత్ప్రతిమ. నన్నింతపరిభవింతువే. ఇంత నొప్పింతువే, స్త్రీజన్మము నింద్యమగుఁగాక అయ్యో! దయలేదే

(అనుబంధము 6.)

(అంటఁబోవును.)

అర్జు—దేవీ! నీకు నాయానగలదు, నాయింటికేతెంచియిటునన్నారడి చేయుదువే. నీవు పెద్ద పెనంగిన నీవబలవగుదువుగాకనిన్ను నాయిల్లువెడలింతును.

ఊర్వ—పెద్దపెనంగిననిల్లు వెడలింతువా? నీవించుక పెనంగిన నేనిపుడే వెడలిపోయెద. ఇంక నీవు మారాడిన నాపోరామి మంతయుఁ దీటి నీకు రారామియగు ఘోరశాప మొసఁగుదు.

అర్జు—(నవ్వి) ఔరా! నను బెదరింపఁజూచెదవో?

మ॥ భళిరేనన్నపియింతటినంచు బెదరింపం జూచెదే శాపము।
ల్దలపోయన్ననుఁగాని కావ్యమునకు త్సాహంబుపుట్టింపఁగాఁ।
గలవంచున్నదిఁదప్పనెంచితివి నీకార్పణ్యమిందొక్కటె।
నిలుచుఁగా శాపములెన్నియైన ధరణిం ధీరున్దలంకించునే॥

సరసోక్తులఁగాని శనిశాపోక్తులనగునె వలసిన శాపమొసఁగుము ఈపాపగూప మునఁబడకుండ బాపిఁనఁజాలు.—

ఊర్వ—ఔనా! నిక్కువమా! ధరింతుహా కటాక్షవీక్షణమాత్రమున వేనవేల భంగులఁ బొంగింపజాలురమణీమణితానే యర్థింపసిరికి మోకాలొడ్డిన భంగి చలదని బేలు పుచ్చిడీలు పడఁజేసి తేనిగాథలఁ ద్రవ్విసలపని వావులఁగల్పించి తుదకుశాపహతి గ్రుంకిరెంటికిం జెడినరేవణభంగి విలపించువిధి నీకుఁగలిగియుండనీవేమిచేయుదువు? కామము క్రిందుపడినఁ గ్రోధముతత్స్థానము నధిష్ఠించుభంగి నీవెరుగవో? నామాట నొనరింపవా? యొనరింపవా? నా క్రోధాగ్ని నీ దయాసారమున నార్పవా?

అర్జు—తల్లీ! నీ కామమునకు నానమస్కారము - నీ క్రోధమునకు నా తిరస్కారము. నీ క్రోధాగ్ని నార్ప నాదయా సారమేలకావలయు? విపశ్చాత్తాప పూరమె చాలదా. నీ ప్రతాపమిఁకఁజాలును ఇవి పాపాలాపములు-నేనిఁక నీకు మారు మాట పల్కను

ఊర్వ—అక్కటా! నాకుమాఱుపల్కకుండిన గోపమేలవచ్చును జగిబిగిగలమగు వల్కదెగడు మగతనము పాటింపు మిగపంచి నెందైనఁగంటిమే? సమంచితరూప వయోవిలాసస్థై, దేవనగరీనివాసస్థై, శాపానుగ్రహాచణ విచక్షణమనో వికాస స్థైననీయప్సరోగంధఫలీనాసతితస్కృతస్థై యూరకపోవునా? నీయట్టిపుంస్త్వ హీనుఁడుండిననేమి యుండకున్ననేమి? నపుంసకక్రియా విచారమునకానె నీవుసమంచి తాభిలాషమున్నట్టున్నది. ఏలకాదనవలె? నాకుఁగాని నీపురుషభావము వెరొక్క నాసవతియనుభవించునె? నీవు నపుంసకుఁడవయ్యెదుఁగాక

రగడ॥ నిండారు మోహామునసుమ।
కాండుఁడుమననీఁడు కరుణఁగై కొనుమనుదే।
వాండజగామిని నొల్లవె।
షండుఁడవై మనుము పురుషసత్త్వవిహీనా॥

ఇంక సంతసించితిని. సుఖముననుండు పొమ్ము. (నిష్క్ర)

(అనుబంధము 7.)

అర్జు—హా! దుఃఖము-దుఃఖము-ఏ నేమిచేయుదును. నాపరిభవమునకే మందును. ఈని యమయింతటి రాగయువునే-అకటా! ఇంతటి ఘోరశాపము పాలుచేయునే. అయ్యయో! నపుంసకభావమునే నెట్లోర్వగలను. ఏంతటి ధీరుఁడైననేమి? ఎంతటి బాహుసత్వుండైన నేమి? ఖాండవము దహించిన నేమి? ఇంద్రునితోఁబోరిన నేమి? శివుని మెప్పించిననేమి? చింతామణీ భద్రాసనార్హముననున్న నేమి? కాల కేయనివాత కవచాదులఁజంపిననేమి? దివ్యకిరీటము, దివ్యశంఖము, భవ్యాస్త్ర సమితియు, చండగాండీవమును, ఇవియెన్నియుండిననేమి? అర్జునుఁడు నపుంసకుఁ డందురుగదా? విజయుఁడగుదుఁగాక-భీభత్సుడన్నగుదుగాక-సవ్యసాచినగుదు గాక, యేమయిననేమి? నపుంసకుఁడనగుదుగా? కారణములేని కారణమున పదియు రెండేఁ డులరణ్యవాసమునకుఁ బంపిరిగా? ఇంతె గుఃఖింపనైతి. పదియును రెండు నెఁ కజ్ఞాతవిధిని నిర్వహింపవలయుఁగా-ఇంతైన యోచింపను-అకటా! ఈజగద్గర్హిత క్లీబభావమునకు నేనెట్లోర్చు కొందును? హా! శ్రీహరీ. (మూర్ఛిల్లును)

[ప్ర॥ ఇంద్రుఁడు.]

ఇంద్ర—అర్జునా! ఏల యీవిచారము ఊర్వశిశాపము నీయుదంతమునంతయు వింటిని నీమేలుకొఱకే యీశాపముఁ గలిగినది. భూమికోట్రితేజోంచితుండవగు నీ వెట్టిమాఱు వేషము వేసికొన్నను గుర్తింపబడకుండుటరిది కావున నీకజ్ఞాతవిధికి మిక్కిలి యనుకూలము - ఆవత్సరమునసే నీకీశాపముండగలదని సవరించుచున్నాను- యోచింపకుము.

(అనుబంధము 8.)

మ॥ తనయుణ్ణా భానుని తేజమింపెసఁగసాంద్రఖ్యాతిరంజిల్లునీ।
వనరుంబున్వేలు గోత్రంధగష్టతరమా యజ్ఞాతవాసంబునన్।
జను లెవ్వారును గానకుండుట్టదిముక్సాధ్యంబియొ యాబ్దవత్సరం।
బుననీశాపఫలంబు గల్గునటుల్మోదంబునన్దీత్సేదన॥

అర్జు—జనకా! నీయాదరణమగణ్యము ఇదినాపుణ్యము.

శ॥ “ నీయాదరణమగణ్యము ।
పాయదు నాయందు పుత్రవత్సలతకృపా।
తోయధి వైరక్షించితి ।
పోయెద సెలవిమ్ము విబుధపుంగవజనకా ” ॥

ఇంద్ర—నీ వెమియుఁ స్తుతిసేయవలదు. తొలిజామునకు నీప్రయాణమునకు విమానమాయిత మై యుండఁగలదు. నేనును వచ్చెదను.

(నిష్క్రమింతురు)

—: ప్రథమాంకము సమాప్తము :—

శ్రీ

బృహన్నల నాటకము

ద్వితీయాంకము.

ప్రథమరంగము-హస్తినాపురి

[ప్ర॥ దుర్యోధన-దుశ్శాసన-కర్ణ-శకునులు].

దుర్యో—దుశ్శాసనా! నేను చెప్పినగూఢచారులను బంపియున్నావా?

దుశ్శా—అగ్రజా! అప్పుడేపంపియున్నాను, వారు సుభటులు-ధీరవిచారులు

దుర్యో—మాతులా! ఇంత ప్రయత్నము చేసినను మనచారులు పాండవులను గుఱుతింపకున్న నెట్లు?

దుశ్శా—అన్నా! మనచారులు యుక్తిపరులు-పాండవులు సముద్రమునదాఁగియున్నను వెదకి తేఁగలవారు

శకుని—సుయోధనా! ఏవుచింతించకుము భీముడు బకాసురునిఁజంపిన యూస్థలమునకు సహాయుడై వచ్చియున్న యతని తమ్ముఁడగు బలాయుధాసురుఁడుండెడి లేదా వానితోనిప్పుడే మాటలాడియున్నాను మనవారలవలనఁగాని మాయాబలమున వాఁడు సాధింపఁగలఁడు అప్పుడింకను బదమూఁడు సంవత్సరములు ఏకచ్ఛత్రాధిపత్యముగలుగఁగలదు.

(అనుబంధము ౧.)

బలాయుధుఁడు వచ్చుటకును వేళ్ళైనది.

దుర్యో—మాతులా! నిన్నుమీఱినయుక్తిశాలియు ధీశాలియు దేవఁడుగలఁడు. నేను ధన్యుఁడనైతిని నిన్ను నుతింపఁజాలను

ఉ॥ ధీరవిచారనీధగు సుధీసముదగ్రత బాపిఖ్యెందున్న।
న్నారసిదేవనాథునిబృహస్పతి వైఖరిఁగౌరవాళికిన్.।

బేరును బెంపు నిచ్చితివి పెట్టనికోటవృధీ విచారతః ।
కారణికాగ్రగణ్యారిపుకాలుఁడవీవు తలంపమాతులా ॥

కర్ణ—రాజేంద్రా! నీవాపాండవులకై చింతింప నేల ఈయజ్ఞాతవత్సరము కడచనకమును పేవారసువులఁబాయకుందురా ? నీతెజోలక్ష్మియే వారి స్వత్వహీనులఁజేసియున్నది

ఉ॥ అర్థవిహీనులైరి పుజయప్రదశీలవిదూరులైనయా ।
పార్థులకై ధరారమణబల్మలు చింతిలనేలనీవిభా ।
సార్థకతేజసంతతికయారెయలందురి నాఁడునాఁటికిఁ ।
వ్యర్థులుగారెనీయెదుట నాహవభూమిని నిల్వనేర్తురె ॥

[ప్ర॥ హలాయుధుఁడు.]

హలా—సుయోధనరాజేంద్రా! నమస్కారములు.

దుర్యో— హలాయుధా! మామామ నీతోడనన్నియుఁ జెప్పియున్నాఁడఁటనే? నీవెట్లై నను మాయాబలమునఁ బాండవుల గుఱితించి వచ్చితివా ? నీపగయు మాయందఱి పగయుఁదీఱును.

హలా—రాజేంద్రా! ఈక్షణమున నీకార్యము నిర్వహింతును.

శకు- -హలాయుధా! నేనింకను సంగతులన్నియు సవిస్తారముగాఁజెప్పెద నిట్లురమ్ము.

(నిష్క్రమింతురు)

శ్రీ

బృహన్నల నాటకము

ద్వితీయాఙ్కము.

ద్వితీయరంగము-దుర్గాలయము.

[ప్ర॥ ధర్మ-భీమ-అర్జున-నకుల-సహదేవవ్రులు.]

[దూరమున-హలాయుధుఁడు.]

ధర్మ—అనుజులారా! కర్తవ్యములన్నియు నిర్ధారితములాయెఁగా. మఱియొక సంకేతము-కంకవలల బృహన్నలాదామ గ్రంధితంత్రీ పాలమాలినులనిమనకు పేరులుగదా? అయిన మనలో మనకు క్రమముగా జయజయంత విజయజయత్సేనజయద్బలాభిధానంబులుండవలయు. ఇక్కడికి నేనవనాఁడు మనము విరాటనగరిఁజేరఁ బోవలయు. దినము నొకరుగా విరాటుని సందర్శింపవలయు. ఈభవాని. హైమవతినమ్ముఁదొసఁగులవలనఁదప్పించి రక్షించుటకే దేవిని నుతింతము. ఇంతలో ద్రౌపదియు సిద్ధముగానుండఁగలదు.

(అనుబంధము 7.)

(నిష్క్రమింతురు)

హలా—(స్థానమునకువచ్చి) భళిరె-ఈ ధర్మజుఁడు ఎంక సన్యాసి కాఁబోవునో? భీముఁడు వలలు డగునో, అర్జునుఁడు అదియుఁగాక యిదియుఁగాక పోవునో, నకులుఁడు గాడిదెలఁగాచునో? సహదేవుఁడు గోమయపిండములు చేయునో? ద్రౌపదిబహిరంధ్రియగునో! భలా భలా? ఇపుడుఁగదా నాపంతము గెల్చె ఇపుడుఁగదా నాపగనైజె, ఇప్పుడేపోయి సుయోధనరాజున కంతయు నెఱిగింతును

దేవి—మూర్ఖదైత్యాధమా! నన్నునమ్మిన యీపాండవపతివ్రాజుల భంగపాటునకు నీవు కారణమయ్యెదవా? నీకుఁదగినశాస్తియిదె. (పాశమునఁగొట్టును)

హలా—(మూర్ఛిల్లును.)

(యవనికదిగజారును.)

శ్రీ

బృహన్నల నాటకము.

ద్వితీయాఙ్కము.

తృతీయరంగము-మత్స్యపురి.

[ప్ర॥ విరాట-కంక-వలల-సేవక.]

విరాట—కంకభట్టా ! వలలా ! అయిన నాపాండవులెందు బోయినదియుఁ దెలియదో?

కంక—రాజేంద్రా ! మాకుఁజెప్పుదురా! ఏమిచెప్పుదుము అటుమొన్నఁగదా వారియజ్ఞాతవాసప్రారంభము-ఉదయమునఁ దొలిజామున లేచితిమి-మేముమాత్రము నిలిచితిమి.

సేవక—రాజేంద్రా ! వక పేడివచ్చి కాఁచియున్నాఁడు.

విరా—రానిమ్ము-అహా ! రూపముమాత్రము పేడియగుఁగాక మహోన్నతతేజముఁజూడ నింద్రునినవ్వు లాడుచున్నాఁడు

[ప్ర॥ బృహన్నల]

(అనుబంధము 8.)

బృహ—విరాటమహీపాలకా ! అభివాదనము-నేనుబృహన్నలయను పేడిని. పుట్టినదమొదలు ధర్మరాజును సేవించుచుంటిని. అతఁడు ననుదనతోడఁబుట్టువులలోనివానిఁగానన్నాదరించుచుండెను అనవరతమునన్నుఁబాయఁడు కుంతీకుమారుల్లో నన్నొకయెక్కుడువానిఁగా భావించుచుండెను అతని దేవియొద్దనునన్ను సంశయింపకుండును. వలసినభంగిఁదిరుగ్గాడుచుంటిని. ఆమహారాజునకజ్ఞాతి విధిప్రాప్తించినందున న్నాకునట్టి విధికలిగియున్నది. ఆరాజాసమయము నెఱపివచ్చిన వెంటనే యతనితోఁజేరికొనుచున్నాను. ఈకష్టసమయంబుననాకింత యోలమిచ్చి రక్షింపఁబ్రార్థించెద.

శా॥ శ్రీరాజన్యకులావతంస విమలోద్యోగుండుధర్మాత్మజుం ।
డారాజన్యునకుంఘటించెవిధి నేఁడజ్ఞాతదుఃఖంబుమా ।
ప్రారబ్ధంబుగదా విచారవిధిప్రాప్తంబయ్యెనారాజుస ।
త్యారూఢుంగడచేరుదాఁకనన్ను గోత్రాధీశపాలింపవే ॥

బృహన్నల నాటకము.

వేషమునకుఁదగిన కొలఁది సంగీతనాట్యాభినయముల యందును బరిచయము వడసినవాఁడ.

విరా—కంకభట్టా! నీవీపేడినెఱుఁగుదువా?

కంక—ఈపేడి చెప్పినదంతయు సత్యము. మాకంటే నీపేడియెక్కుడుగా నుండెను. రాజవిద్యాపరిచయమున నితనికంటె నెక్కుడగు వాడుండుటరిది. దానివలన నింద్రునైనను, శివునైనను, మెప్పింపఁగలవాఁడు. ఏందరిఁగాని యవలీలజయించును.

విరా—అంతశాస్త్రపరిచయము కలవాఁడా! బృహన్నలా! నీవుమాపురముననే వసియించుచు, మాకుమారికలకు విద్యాభ్యాసము చేయింపుము. సేవకా! ధర్మరాజు నొద్దవారెవ్వరు వచ్చినను మావీటనుండ నియమించినానని సాటింపుము.

కంక—అతని యశ్వగోశిక్షకులు పూజనీయులు వారును రాఁగలరు.

వలల—వారును మావలెనే-తమ్ములేకానోపుదురు.

విరా—అశ్వగోపాలురకు సయితము చనవిచ్చునా?

బృహ—రాజేంద్రా! అతని నెంతనికొనియాడవలయు

(అనుబంధము 9)

సేవక—రాజేంద్రా! ధర్మరాజు దేవియొద్దనుండిన మాలినియను పేరుగల పరిచారిణి యోర్తుమన యంతఃపురమున దేవిగారిచే నేలకొల్పఁబడినదనియు, దేవిగారు మీతోడమాటలాడఁ గోరుచున్నారనియు, నంతఃపురసేవకుఁడువిన్నవించుచున్నాఁడు.

విరా—ఇప్పుడేవచ్చెదను. కంకాచార్య! వేళయనది

(నిష్క్రమింతురు)

శ్రీ

బృహన్నల నాటకము.

ద్వితీయాంకము.

తురీయరంగము-కౌరవసభ.

[ప్ర॥ దుర్యోధన-కర్ణ-శకుని-దుశ్శాసనులు.]

చారుఁడు—దేవా! మాయాలస్యమును క్షమింపవలయు. ఆహారనిద్రలెఱుఁగక పాండవులు పోయిన పోకలన్నియు నరసితిమి. ఊరూర వెదకితిమి. అరణ్యముల నన్వేషించితిమి. బ్రాహ్మణరూపమున వారిసౌగధులమోసపుచ్చి యెంతెంతో చేసితిమి. ఎందునువారిపొలుకువ కానరాలేదు. మరలివచ్చువో మార్గమున నొకదుర్గాలయము నికటమున దేవరమిత్రుఁడగు హాలాయుధానుజుఁడు పిచ్చిపట్టినట్లు మూకత్వముననుండ నతనినిక్కడ దోడ్తెచ్చియున్నాను

దుర్యో—ఏఁడీ.

[ప్ర॥ హాలాయుధుఁడు.]

హాలాయుధా! పాండవులచందము నీవేమైనఁ దెలిసితివా?

హాలా—(ఔనని సైగచేయును)

కర్ణ—ఇదియేలయిట్లుత్తలయూఁచెదవు? ఎందుకు మాటలాడవు

హాలా—(మాటలురావని సైగ)

కర్ణ—ఏమిగ్రహచారము? నిన్నెవ్వరిట్లుచేసిరి

హాలా—(దేవుడని సైగచేయును)

దుర్యో—దేవుఁడా? ఏదేవుఁడు నిన్నిట్లు చేసెను

హాలా—(స్తనములు చూపించును)

శకుని—ఓహో తెలిసెను దుర్గాలయముదాపున్న విశ్రాంతుఁడున్నట్లుగా తెలిసెను

ఆదేవియిట్లుచేసినది ఈబాధిర్యములేని మూకత్వము కడువింత? హాలాయుధా! దుర్గాదేవియిట్లు చేసెనా?

హాలా—(అవునని సైగ)

శకుని—ఏలచేసెను ?

హాలా—(పాండవులందుండినట్లు, తానుచూచినట్లు వారు వెడలిపోయినట్లును దేవితిన్నినట్లు, మేలుకొనినవెంటనే మూకత్వము కలిగినట్లు, సైగ)

శకుని—దైవముతో డొక్కటియైనను తెలియదు. ఏమిటిదిది

హాలా—(ముఖముకొట్టుకొనును)

శకుని—నీవుపాండవులఁజూచినావా ?

హాలా—(చూచితిని—సైగ)

శకుని—వారుదుర్గాలయమునసుండిరా ?

హాలా—(ఉండిరి-సైగ)

శకుని—అజ్ఞాతవిధికివెడలిరా ?

హాలా—(వెడలిరి-సైగ)

శకుని—వారుమాటలాడుకొన్న దేమఁయినను వింటివె ?

హాలా—(వింటిని-సైగ)

శకుని—వారెక్కడికిపోయిరి ?

హాలా—(దూరము-సైగ)

శకుని—ఇంద్రలోకమునకా ?

హాలా—(కాదు-సైగ)

శకుని—గుహలలో దాఁగియుందుమని మాటలాడిరా ?

హాలా—(లేదు-సైగ)

శకుని—[illegible]పా తిగముల సేనయైనను గ్రహించి[illegible]

హాలా—(ఔనని-సైగ)

శకుని—ఏమి[illegible] [illegible]లల్లె కొం[illegible]నిరి ?

హాలా—(కన్యాపె-వంటలవాఁడు-పేఁడి-గోపాలుఁడు-సత్రపువాఁడు-అని సైగ)

శకుని—(నవ్వి) గ్రహచారము-గ్రహచారము కర్ణా! గురోత్తమా! మీకేమైనఁ దెలిసెనా ?

కర్ణ—ఒక్కమాట

గురో—దైవముతోడు

దుశ్శా—నీయాసగలదు

శకుని—ఒక్కరొక్కరి నడిగెదను. ధర్మరాజు డే వేషముధరించె ?

హాలా—(క్షౌరము-సైగ)

శకుని—మంగలివాఁడగునా ?

హాలా—(కోపమునఁజేయివిసురును)

శకుని—మరెవమనవలయు ? విధవవేషముధరించెనా ?

హాలా—(వెనుకదిరుగును.)

శకుని—కోపగింపకుము-భీముఁడే మాయెఁజెప్పుము

హాలా—(ప్రోయిని, కట్టెపెట్టియూదిన-సైగ)

శకుని—కొమ్ముమ్మాదుమాలవాఁడా ?

హాలా—(కాదనిసైగచేసి, గెరిటె త్రిప్పినసైగ చేయును.)

శకుని—బెస్తవాఁడాయెనా ?

హాలా—(తలత్రిప్పి, తపెలయునన్నుముడికిన భంగియఁజూపును.)

శకుని—మాగగుండ్లాటవాఁడా ?

హాలా—(వెనుక దిరుగును.)

శకుని — కోపమేలపోనీ ? అర్జునుఁడేమగును ?

హాలా—(చీరయు-స్తనములుచూపును)

శకుని—(స్వ) ద్రౌపది సంగతియేమో చెప్పుచున్నాఁడు (ప్ర॥ గో ఎదకాదర్జునుఁడు.

హాలా—(ముఖముకొట్టుకొని మీసములు గొఱుగు-సైగ)

శకుని—(ఆత్మ) మంగలివాఁడగుసెమో (అనియడపము సైగచూపును)

హాలా(ఔనని-సైగ)

శకుని—అబ్బా ! ఇక్కడికొక్కటి తెలిసెను. అర్జునుఁడు మంగలియైనాఁడు-మంగలియైయొక్కడనున్నాఁడు

హాలా—(వెనుకఁదిరుగును)

శకుని—కాదా ? ఇదేటి గ్రహచారము ? పోని నకులు డేమయినాఁడు

హాలా—(కొరడాచూపికొట్టును)

శకుని—చదువులయ్యవారా ?

హాలా—(తలత్రిప్పిగుఱ్ఱము సైగచూపికొట్టును)

శకుని—అశ్వము నెక్కి యుద్ధమాడఁబోయినాఁడా

హాలా—(వెనుకఁదిరుగును)

దుర్యో—మామా ! ఇదియిట్లు సరిపడకున్నను పాయుష్మాన నాశము వెంటించ-వలయు

శకుని—నాశనమాయె ! ఇంక నుపాయమేమి ? (యోచించి) హాలాయుధా !

హాలా—(తిరుగఁడు)

శకుని—కోపమువల్లనిదేయొకమాట చెప్పుము కాకితములేఖనియు నిచ్చినవ్రాయగలవా?

హాలా—(తిరిగియాతురమునఁ దెవ

(కాగితము లేఖనియునిత్తురు.)

హాలా—(వ్రాయును) "నీయాజ్ఞగైకొని మాయారూపమున ధర్మరాజాదుల వెంబడిం చితిని వారొకరొక వేషము ధరియించినని" (వణికించును.)

శకుని—అయ్యో! (తీసుకొని) ముందైనను వ్రాయుము

హాలా—"విపురికిఁబోయి ధర్మరాజు భు"—గాను

శకుని—మిక్కిలి వణఁకుచోట్లు విడిచిమిగిలినదంతయు వ్రాయుము.

—"భీముఁడు పే-గాను, అర్జునుఁడు న-గాను. నకులుఁడు తు-గాను, సహదేవుఁడు గ-గాను, ద్రౌపది స-గాను, ఉండునట్లు నిర్దేశించుకొనియున్నారు. నన్ను దుర్గాదేవిశాసించెను. మూర్ఛిల్లితిని. లేచినవెంటనే మూకత్వము గలిగినది.

కర్ణ—(చేతతీసుకొనిపూర్తిగా చదివి) "భుగానుపగానుసగాను తుగానుగగాను సగాను" ఆహా! ఎంతతెలిసెను? మొదటమునకుఁదెలిసినంతకంటే నేమియుఁ ఒక్క పకాకుండతెలిసిపోయెను శకునీ! ఇంకఁజాలింపుము ఈభుగానుసగాను నీవెక్కడవెదకుదువు? రాజేంద్రా! ఆపాండవులకై యింతమనః క్లేశమేల? వారజ్ఞాతవిధిని సౌఖ్యముగ నిర్వహింపనీ. పిదపవారు గలరు నాకోదండముగలదు

(అనుబంధము 10.)

శకుని—కర్ణా! నీమతమెంత ధీరమతమయినను, అవివేకమతము. కోటలు వెతికిననే దుర్గమము లేక నిరపాయముగ మనఁగల కాలసర్పములఁబోలువారి నెంచి వారికోటలతో సాముచేసెదనంగు వెఱ్ఱివానివలన నెంతయునకుఁదెలిసెను నారండుకు నొక్కొక్క యూరనున్నారని తెలియులేదా? ఇదకాదా? లేకున్న నొక్కొక్కరొక్కొక్క కన్నైపున [illegible] చెప్పఁగదా

(అనుబంధము 11)

బాలాయుధా! వారుపోయిన-పురినెవ్వుచూపింపఁగలవా! చూపింపఁగలవా!

హాలా—(లేదనిసైగ)

శకుని—సుయోధనా! చింతింపనేల? ఒక్కొక్కరే యొక్కొక్క సమయమున నొక తరుణియు నేవురు పురుషులును ప్రచ్ఛన్నముగనొచ్చి యుండఁగలయూరు నరయఁబంపుము. ఒక్కక్షణమునఁ జిక్కగలరు.

(అనుబంధము 12.)

దుర్యో—చారులారా! సంగతులన్నియుఁదెలిసెఁగా? మీరీక్షణమున వెడలి కార్యసాధనము గావింపవలయు.

చారులు—భాగ్యము! మేమవశ్యము నెరవేర్చి బహుమతి పడయుదుము.

(అనుబంధము 13.)

శకు—ఈహాలాయుధునింకను విచారింపఁదగియున్నది. ఏవరైన నొక్కరచ్చులు మొదలుక కాకికీలన్నియు వర్ణసరణి నుగ్గడించుచు రావలయు-ఇతఁడొప్పక్కొను వర్ణముల వ్రాసిన నావాక్యమున మనకన్నియుఁ దెలియును చారులారా! మీకింకను బాండవులగుఱుతించు చందము చెప్పెదరండు.

(యవనిక దిగజారును.)

(ద్వితీయాఙ్కము సంపూర్ణము)

•

బృహన్నల నాటకము.

ప్రథమరంగము-విరాటపుర ప్రాంతాకాశభాగము.

[ప్ర॥ సునందుఁడు-ఊర్వశి (ఆకాశమార్గము)].

సున—అయిననితఁడే యర్జునుఁడా! ఎంతరూపము మాఱినను దేజముతో నలరుచున్నదిగా!

ఊర్వ—నామాట విననందునఁ బొడమిన దుఃఖమిది. ఇంతైనను వానిపై నాకు మదిఁబాయకున్నది.

సున—అప్సరస్త్రీరమణివగు నీవొక్క మానవుని చేఁదిరస్కృతి నయ్యునిట్లాడెదవా?

ఊర్వ—అవ్వాఁ డియ్యశల్యము నిదివఱకుఁ బరిహరింపఁజాలకున్నాను. ఏమిది [illegible] యిట్లు దుఃఖించుచు వచ్చుచున్నది

సున—(ఆలకించి) ఆహా! కీచకు నింటఁగల్లుసేతు విరాట [illegible] ననుఁబొమ్మనెననియు తనపై మోహాతిశయమున్నదని [illegible] బోవవాఁడే మొనర్చునో యనిభయపడుచున్నది—

ఊర్వ—సూర్యభగవానుని బ్రార్థించుచున్నదిగదా

సున—ఇదెపోవుచున్నది ఏమి కాఁగలదో!

ఊర్వ—(కొంచమూరకుండి) అహో! యీదురాత్ముఁ డేమెనెంత బరిభవించుచున్నాఁడు.

సున—అకటా! బలిమిమై చెట్టవట్టెఁగా! నేనిపుడే పోయివానిఖండించి యాపతివ్రతామణిని దప్పింతును

ఊర్వ—ఇదిగో యిదిగో! నీకంతయేల?- సూర్యదూత పోవుచున్నాఁడు చూడుము.

సున—ఆహా! ఇతని ప్రభావము నిమేషార్ధమున వానిఁబడఁద్రోసె.

ఊర్వ—అయ్యో! ఈపవిత్రయొంటి తాతురమునఁ బరుగెత్తుచున్నది.

సున—ఈ నీచుఁడును వెనుదగిలి పోవుచున్నాఁడు.

ఊర్వ—రాజసభకు వచ్చిరి. అకటా! ఆపాపి యీయబలనెట్లు పడఁదన్నెను!

సున—వంటలవానివలెనున్న మహోగ్రాకారుఁడొకఁడు ఎట్టిభయంకరపు మాపుచూచుచున్నాఁడు.

ఊర్వ—ఆహా! తెలిసెను. అతఁడే భీముఁడు-సన్యాసివోలె గొలువునలంకరించి యుండి ఫలభూజమును వంటచెఱకులకై నఱుకనేలయని నెపంబిడి వానియఱుకవారించువాఁడే యుధిష్ఠిరుఁడు

సున—ఔరా! ఎట్టిధర్మాత్మునకెట్టిపాటు?

శా॥ క్రోధం బేఁచిన నొక్కొక్కఁడు రణక్షోణిం దలంకేదియా।
వేద్ధోండంబుల నెల్లనుద్ధవిడి నిర్వీణ్ణంబుగాఁ వైరులన్।
సాధింపంగల సోదరుల్గపన తేజఃఖ్యాతులన్ గల్గియున్।
ఆ ధర్మాత్మజుఁడెట్టిపాటువడె నాహా దైవకృత్యంబిలన్॥

ఊర్వ—కీచకుఁడు పోయెను. ఈ ద్రౌపది యెంతసకరుణముగాఁదనభంగపాటు విరాటునితో విన్నవించెడు

సున—ఏమిది? నాట్యమాడనేలయని ద్రౌపదిని ధర్మజుఁడు వారించుచున్నాఁడు.
ఊర్వ—భళిర! ద్రౌపది యెట్టిప్రత్యుత్తరమిచ్చెను. తనమగలలో నొకఁడు నట్టువఁడట.
సున—మీవాఁడేకదా?
ఊర్వ—వాఁడే—అన్నివిధముల నాపేడిరో
సున—ఈ మెపతులింకేమి చేయఁగలరో,

ఊర్వ—నా నపుంసకుఁడు వాఁడేమి చేయునో యిందే యుండి యెఱయుదుము. ఈరమణీమణికీ భంగపాటు వాటిల్లిటఁకింకేమియుఁగారణములేదు.

ఉ॥ ఈరమణీలలామకిటు వేఁచిననెవ్వగలుప్పతిల్లఁగా।
గారణమున్నదంతవిధి కార్యమటుండఁగ నీనపుంసకుం।
డీరసదూరుఁడియ్యబలుఁడీయవివేకిమగండుగాఁగఁదా।
జోర్వనఁగోరుటే కదనపుంసకునాలికిమేలుగల్గునె॥

ఆగంధశూన్యనామందబుద్ధినాపుంస్త్వహీనునిఁబెండ్లియాడు ట్రొక్కటియె

(అనుబంధము 14.)

పోయిచూతము. (నిష్క్రమింతురు)

శ్రీ

బృహన్నల నాటకము.

తృతీయాఙ్కము.

ద్వితీయరంగము-కీచకునిల్లు.

[ప్ర ॥ కీచకుఁడు.]

కీచక—అకటా! ఏనేమి సేయుదును యెన్నఁడుఁగాని నాకు పుట్టని ప్రేమము నేఁడిట్టిఁ బుట్టెఁజెల్లునే? ఇంతఁజేల తినఁబు నాకుఁజెల్లునే? నేనువలచి చెపట్టిన వలదని స్త్రీయొకకాంత, మున్నెన్నఁడైనఁబినబడెనే? ఇంతఁదిరస్కృతుఁడనై యేలఁదానిఁ గాంక్షించుచున్నాను? ఏలఁబోయిదానిఁబట్టి, పోవిడువలకున్నాను దానిపతులే వురు గంధర్వులుఁ గలరని యదఁజెప్పిన మాటని ... గామంచి ... పు-వారిట్లు దీనినవరలముని మాఱుకఁగాచు చుండురుగావచ్చు నోళు నాకు. ఏమిబలాఢ్యుంగ టయ్యుఁ నిక్కముఁగా నీపు కాకున్ననే నా సతినిఁజేపట్టినప్పుడు నిల్వలకున్నానే తెంచి, నన్నొకగంధర్వుఁడు చంపఁజూయుడునే అట్టిదానికై నే నేఁబొమ్మని మాలఁబలియు ... నాయొడకి ఫఁజేసిన్లనుకా ... ! ... నీను సచకుఁడింగ గర్భలుఁడని నన్నెఱు నన్వగా ...? ఈభీరుత్వమునన్నైన నేపయేఁడ? ఎవ్వఁడు నన్నుఁజెనకి బ్రతుకఁగలవాఁడు?

(అనుబంధము 15)

గంధర్వుఁడగుఁగాక-కిన్నరుఁడగుఁగాక-రాక్షసుఁడగుఁగాక-పంతమునూను నన దతనమురాదగునే. ఇప్పుడపోయి దానింబట్టిపెనఁగుదును నాకెవ్వరేఁడు రాఁగ లరు? అదియుఁగాక దానిపై నాకున్న మోహాబ్ధియతివేలమై యున్నది. నన్నును, నా లోకమును ముంచుచున్నది. దీనిమీఱఁగలనా? విశ్వమంతయు సైరంధ్రీప్రతిరూప మైయున్నది. ఏమాటవిన్నను దానిమాటవలెనే యున్నదిగదా ఈదేహమంత యుఁదన్మయత్వము నావరించియున్నది గదా? నాయెడల నెందు చూచినను దశ లక్షకోటి సైరంధ్రుల రూపప్రతిబింబములు కనుపించుచున్నవి. నేనెట్లుఁదానిఁబా

యఁగలను ? తీయ్యనిపండ్లన్నియు, సైరంధ్రీఅధరామృతము కంటెఁజప్పిడిగాయని తోఁచునిమ్మపండ్లఁగన్న సైరంధ్రి బటువుగుబ్బలఁపై బాళితీరదు. (చేయిచూచుకొని) సైరంధ్రీ! నన్నేల యింతబాధించుచున్నావు? (మఱియొక చెయిచూచి) నీవొక సైరంధ్రివా ! అయ్యో ఇందఱు సైరంధ్రులుండియు నాపాలికొక్క సైరంధ్రిలేకున్నదే! (కాలుచూచి ఇందేలవచ్చితివి బంగరు బొమ్మా ! నాకాళ్ళేటికిఁ బట్టెదవు. నీచరణములంటి వేఁడుచున్నాఁడనే (తనతొడఁగఱచుకొని) ఇప్పుడుగదా చిక్కితివి ! హా ! నీయాశ్లేష సౌఖ్యమెట్టిది ? మరలఁదప్పించుకొని పోయెదవా ? నిన్నువిడుతునా ? (బయలుకౌఁగలించి) మానను-మానను-నీవేమన్నను.మానను. (రెండువైపులముద్దిడి) ఈముద్దుకాయింత యెగడు పడితిని. పోయెదవా ? పోయెదవా ? హాసైరంధ్రీ ! హా ! సైరంధ్రీ ! (మూర్ఛిల్లును)

శ్రీ

బృహన్నల నాటకము.

తృతీయాఙ్కము.

తృతీయరంగము-అర్జునునృత్తశాల (ముందరి బయలు.)

[ప్ర॥ ఊర్వశి-సునందుఁడు. (ఆకాశమున)]

సున—నిన్నరాత్రి వాయుసూనునితో ద్రౌపది విన్నవించిన కరుణారస విశేషము లందలి కొన్ని నిష్ఫటికని నామానంగన గుణములు [illegible] మున్నది [illegible] సమూహాద్వినంపేయు నాపోశనముగాఁ గొనగి [illegible] న ప్రతీకలు తీవ్రముగఁ గియుండియు నిటులనె.

ఊర్వ—ఏఁమాలోచింతువు [illegible] నాకని [illegible]

సున—[illegible]

ఊర్వ—[illegible] లు

సున—[illegible]

ఊర్వ—[illegible]

సున—[illegible]

[illegible] ([illegible])

([illegible] సత్తగాఁ సింహబలుఁ [illegible] బృహన్నలకాళ్ళపైఁ బడి [illegible])

బృహ—[illegible] రాజేంద్రా! ఇది యేమి [illegible]

కీచక—ఓ స్త్రీరత్నమా! నిన్ను స్త్రీరత్నమనియనో-పురుషరత్న మనవలయునో లేక నపుంసకరత్న మనవలయునో-[illegible] యార్యరత్నమా! నీవట్టి కఠిన దుర్గసీమ [illegible] ఘోరతపమునన్ని [illegible] యింత గొప్పమా.

బృహ—ఏల?

కీచక—పూర్వజన్మమున నతులపుణ్యములు నీవే మొనర్చితివి.

బృహ—అదేల యిట్లుడిగెదవు.

కీచక—అహ్హో! సైరంధ్రి-మాసైరంధ్రి-నన్నుఁగాదను సైరంధ్రి-నన్నుఁగాదనఁజేయు సైరంధ్రి-నీసరసవసించు భాగ్యముగంటివె దాని మృదుపదములు పరించుటకు, ఈ ధరణి-యీధరణి-యీధరణి-యెంతనోఁచినదో. (ముద్దడికంఠ కౌఁగిలికొని నమస్కరించును.) అకటా! నేను నీవైననుగాన యితిసె?

కం॥ ఆమానినినగు మోహమా.।
భామామణికులుకునడలుపలుకుల హాయలా ।
కామిని గబ్బిచనుంగవ ।
కౌమారత యెందుగలుగు కాంతలలోనక్ ॥

దాని చిలుకపలుకులు వాతెరజంటితేనెన్మిగిలి వెలివచ్చుటచే యేలితియని పలుకులు-ఆస్యకమలములనుండి వెడలుటచే వలపుఁగులుకు పలుకులు ప్రకంపముల యండలు గలుగుటచే ముద్దులఁగులుకుపలుకులు ముద్దునాలుక తిన్నని సుదపున వెలిఁజేరుటచే జిలిబిలిపలుకులు. వలపుసాలవుపాలుపు నిలిపి పిసాళించు కలికిపలుకులు విను భాగ్యముగంటివే?

(అనుబంధము 16.)

బృహ—కీచకరాజా! నీకుఁబ్రొద్దుపోవదో! ఇక్కడ్ల కలుపరించెగు

కీచక—తప్పుఁబలికితివి సుమా. కలువరములేక యేకదా యింతగతికి నన్నాముద్దులాడి తెచ్చెను. నిద్రనైన నాయిందుముఖిసురత సౌఖ్యంబింత పొందుదమన్న నా నిద్రలే కుండఁ జేసియున్నది బృహన్నలా! ఈచంద్రహారము గైకొనుము.

బృహ—ఇదేల?

కీచక—కైకొనుము నీకేల-ఈకడాణి బన్నసమూఁ గైకొనుము. నా ప్రాణమే కైకొనుము.

బృహ—ఏమి యిట్లాడెదవు?

కీచక—నీకును మా సైరంధ్రికిని గడుపరిచయమున్నట్లున్నది. ఏ—యంతఃపురము నను నీప్రవేశమునకు నిరాటంకము-ఏచెలువయుఁ నీకు సైఁదోడు. కరుణించి మాసైరంధ్రినిఁ నాకు గూర్పుమా

బృహ—హా! హా! హరిహరి (అని చెవులు మూసికొనును.)

ఊర్వ—(ముందరికివచ్చి) జగన్మోహన మనోహరాప్సరస్సరణీమణి తానైసంచిపైఁబడి వదలదని త్రోసివేచ్చిన నపుంసకుఁ డిట్టిపనికైనఁదగడా?

కీచక—బృహన్నలా! ఏమిట్లు హరి-హరి యంటివి-హాహా! తెలిసెను. నీకును మా సైరంధ్రిపై మోహముగలదో? పురుషునకుంసతికిందప్పనపురిసనకే యామోహాంగిపైఁ దమివొడమెఁగా? అట్లతెలకేవల సతులేదానిం మోహింతురుగాదె?

బృహన్నలా! ఒక ప్రాణికిఁ బ్రాణాపాయమువలనఁ దప్పించిన యీయుపకారము నీకు గలుగఁగలదు. నీచరణము లంటివేఁడెదను (అని కాళ్లపైఁబడును.)

బృహ—(ఏడ్చును.)

కీచక—బృహన్నలా! నాకంటె నెక్కువగా నేడవసాగితివి. ఆహా! తెలిసెను. నన్ను మోహించి యున్నావేమోకదా? నీవు కామించిన నేనింకొక్కసతినిఁ గోరినందువ జనించిన యీర్ష్యచేఁ జేయునదిలేక దుఃఖింతువో? రమణీ! నాపనిమాత్రముఁజేయుము. దాని ముద్దుఁగొన్న వెంటనే పూర్ణానురాగపాత్రమైన నాచిత్తము నే తెంచి నిన్ననంగక్రీడఁ దేలింతును.

బృహ—క్రూరకర్మా తొలఁగిపొమ్ము. పలుమాటలు పలుమాటలాడిన, ముచ్చాపమున-మచ్చాపమున నిను భస్మీభూతు ౦

కీచక—చాపమున-శాపమున, ఆహా-ఆహా-సైరంధ్రీ! యిక్కడికేవచ్చితివా? చిక్కితివి, తప్పించుకొనలేవు-విడువను. విడువను. (అని అర్జునినిఁ గౌగలించును.)

బృహ—ఛీ! పాపాత్మా. (అని త్రోయును.)

కీచక—గంధర్వుఁడు. గంధర్వుఁడు (అని దూరమున నెగిరిపడి మూర్ఛిల్లును)

ఊర్వ—ఈపాపికీచకుడు, నోచినపుణ్యము నేను నోచుకొనదా ఏకాంతమునకైన నాలింగినముఁబడసె. వీడో నేనోచినపుణ్యము నోచినాడు. తెగదుండి క్రీడించినాడెను.

మున—ఊర్వశీ! మనమింకపోవుదము ఏమి జరుగఁగలదో చూచెదము

(నిష్క్రమింతురు)

బృహ—ఆహా! యీపాపిదైవమునకేమన్నను గాయు నాదుఃఖమును కెవ్వరు నాపాటునకు దుఃఖింతునా? ద్రౌపదియీ నీచపని నేమనుపాట్లకు దుఃఖింతునా? ధరణిలో నెవ్వరికైననిట్టి బెట్టిదంపు కిట్టుపాటుగలిగెనా? అకటా! నాజన్మమిఁక నేటికి? రూపమువలననేకాక కార్యమునందును పౌరుషహీనుఁడ ప్రాపించెఁగా? ఈ దుఃఖము నేనెట్లు తాలుదును ఆహా ధర్మతనయా! మనకిట్టి భంగపాటు వాటిల్లె. రాజసభలో నీయాలినొక నీచదురాత్ముఁడు కాలదన్న సర్వహీనునివలె నూరకుండు భంగిప్రాప్తించెనె? అంతటి మానముద్రకలిగెనే? అయ్యో! నాయన్నదమ్ములవలెఁ గాక నాకిట్టి భంగపాటువాటిల్లునే. వారూరక ద్రౌపది పరిభవమునకు నోర్చుకొనిరిగాక నావలె వంతబడిరె. అకటా! ఈదురాత్ముఁడు నాతో దనిట్టి ప్రల్లదంబులు పలుకునే. నాసతీమణిందనకు సమకూర్పనన్నిటడుగునె? హా దుఃఖమ్ము. హా దుఃఖము నేనెవరితోడఁ జెప్పికొందును. నావగనెవ్వరు తీర్పువారు, నా హృదయశల్యము నెవరు వెలిపుచ్చువారు. ఈకలుషాత్ముడు వన్నెయిట్లు పరిభవించెగదా? యిక ద్రౌపదినెట్లు చేసియుండడు? ఆయబలయెంతదుఃఖపడెనో! ఆసంతాపభరితము నెట్లు తాలుకొనెనో? అనువుల భరించియెట్లుండెనో! హా! ఊర్వశీదేవి! యిట్టిపాప

ఘోరశాపము నాకిత్తువె? నను నిట్లుపరిభవింతువె-నాజితేంద్రియత్వమునకా యీబహుమానము. అందఱివలెనేనున్న నాకీ కుందులేకుండేగా? అటుగాక యీ హేయరూపముగలిగినందున గదా? యీ నీచునితో నిట్లనవినిపించుకొంటిని. అకటా! ద్రౌపది వచ్చినన్ను యీకీచకుండే మనెన, నేనేమని వచింతును. ఎట్లు దానికి ముఖము చూపుదును.

సీ॥ కన్నులారఁగనింత కష్టకృత్యముఁజూచి
యదుకుమైనెటులూర కుండువాఁడ।
ఉండెదఁగాక యీయువిధ పాటులకెల్ల
డీలువారఁగనెట్లు తాళువాఁడ।
తాళుదుగాక యింతనె చేరనేతెంచు
ద్రౌపదికెట్లు మోము చూపువాఁడ।
చూపుదుగాక యీసుదతికీచకుఁడేమి
చెప్పెనన్న మఱేమి చెప్పువాఁడ।

తే॥గీ॥ కటకటా నైరులకు నైనఁగలుగవ।
లవ దీతిరస్కార దుఃఖమజ్ఞాతవాస।
మునకు బహుకాల వనవాసమునకు నైన।
దాళితింగాని యిదితాళఁజాలఁజాలా॥

హా! దైవమా! నన్ను నీవెంతచేసితివి? రాజ్యభారవహనముబాపి యరణ్యసామ్రాజ్యమునకుఁ బట్టముగట్టితివి. చూడ్కికిఁ మిరుమిట్లుగొలుపు స్వభానుతేజముబాపి యూరుపే లెఱుఁగకుండునట్లు చేసితివి. శరణాగతాభయదానశౌండములును ధనుర్జ్యాకిణాంకములును శరచాపాధిక్షేపణములునగుకరములకుఁ దాళము లిచ్చితివి. పరాభేద్యాంచితవర్మసముదారంబగు యేనపయ్యెదఁగలిగించితివి. వైరిరాజన్యనారాచ ప్రహారవజ్రాది ప్రతిపంబగునురమునకుఁ గంచుకము దొడిగించితివి. మహేంద్రదత్తప్రసాదప్రభవానంతమణీరారాజత్కిరీటమునకు మాఱు శిరోజాత కిరీటము నిచ్చితివి. రాజరాజాంగవిద్యాప్రవీణతనలరారు మంత్రసంవాదములఁ బ్రబోధింపనోటస-రి-గ-మ-ప-ద-ల నిల్పితివి. వినియుక్త బాణధనుర్గుణ యుక్తకర్ణాంగుళీసమాలంకృతంబులగు శ్రవణంబుల బ్రవాళకీరపత్రముల నలంకరించితివి. ధీరరణకంకణాంచితములగు మణిబంధములకు గాజులఁబెట్టితివి ఇంతయ్యునీ పగదీరదో. ఏలనన్నిట్లేచుచున్నావు-హా! నిర్భరము-నిర్భరము కీచకా! కీచకా! సర్వాలయముల నుండు దైవతములారా! ఓషధీసిద్ధులారా! మారణమంత్రౌషధములనిచ్చి నాకష్టమున కంతము చేయరాదా? హా! ద్రౌపది! ద్రౌపది!

యవనిక దిగజారును.

బృహన్నల నాటకము.

తృతీయాఙ్కము.

తురీయరంగము-విరాటనర్తనశాల.

[ప్ర ॥ సునందుఁడు-ఊర్వశి.]

ఊర్వ—ఇక్కడనే యొకచోట నుందము.

సున—అవును. నేఁడుకడువినోదము జరుగఁగలదు. భీముఁడును, నీకీచకుఁడును మహా బలయుక్తులు వారిరువురియుద్ధము కన్నులకుఁ బండువుగావింపఁ గలగు

ఊర్వ—అదిగో నప్పుడు అనుపించుచున్నది భీముఁడును ద్రౌపదియు వచ్చుచున్నారు కాఁబోలు (ప్రక్కకు పోవుదురు.)

[ప్ర ॥ భీమసేనుఁడు-ద్రౌపదీ.]

భీమ—ప్రియా! ఇద్యోడనే నాకోపాగ్నికి గా నున్నది. ఇచటనే యిక్కడ మొత్తవేసి యున్నాన్నది

ద్రౌప—కీచకుని సేనాపతుఁడు నాకొఱకు వేచియున్నట్లున్నది

భీమ— అయిన మేలాయె వాఁడింకు వచ్చినపుడుకు పగదీర్చుకొనుతేదు

ద్రౌప—సందేహ మేమియు లేదు

భీమ—ఆహా! ఇట్టి దుష్కార్యుఁడు మునుపెన్నఁడైనవినఁబడెనె? వానిజూచినే సహింపగలనా? సప్తలోకములకెల గుండు బెట్టఁజాలు అంకెకులకట్టిపైచి గరుడుఁడు పన్నగముల నొడిసిపట్టినట్టు లాక్రమించి మెదపి యొకముద్దచేసి విరటునిపట్టిన్నీ ధ్వన్న క్రోధాలవైచి వచ్చెద అందునకేమైన విరటుఁడడ్డమాడ వచ్చినవానిం బొరిపుచ్చెద

ద్రౌప—భీమసేనా! అట్లయిన నీసాహాయ్యమ్ము వలదు. నాగతిశోలద వాయిదను.

భీమ—దేవీ! అదియేమి.

ద్రౌప—మనగుట్టు వెలివడుఁగదా! అప్పుడు మనము మరల ౧౨ సంవత్సరములడవి కేగవలయునే. ఆ యపకీర్తియంతయు నాతలపై నిల్చుఁగదా? నాకిదివలదు

భీమ—కామినీ! నీవేలభీతిల్లెదవు? రోషావేశమున నిట్లంటినేగాక సమయభంగమొనర్చి మరల నాధర్మాత్మజునికి సంతాపము గలిగింపనే వెఱ్ఱివాఁడనా?

ద్రౌప—అట్లయిన నొప్పుకొంటిని నాథా! మనకెట్టి సంతాపముగలిగె. శక్తియుండియు శక్తివెల్లడిచేయుకార్యము నొనరింపక యుండవలసెఁగా? అయ్యో! ఆదురాత్ముఁడేతెంచి నీయెదుట ననుపలుమాటలాడనున్నాఁడుగదా? దాని నవు విన వలసె-నీవు వినుట నేఁజూడవలసె.

భీమ—అతివా! ఇందుకు సంతాపమేల? నే వాడువచ్చినవెంటనే పొంగోనను ఏమి మాటలాడ నున్నాఁడో చూచెదను. కొంతిసేపు వినోదముల జరిపి నీకు ముద ము గలిగించెదను.

ద్రౌప—అయ్యో! అది యేమియు వలదు ఆ చండాలుని దుర్మార్గోక్తుల నీవేల విననలయు?

భీమ—అటుకాదు. నాకేమో కుతూహలము గలిగెను నామాటమీఁ మారాడకుము. ఈశయ్యనే శయనించి యుండెద నీవట్లు దూరమున నుండుము

ద్రౌప—అయిన నీయిష్టము

భీమ—దేవి! ఒకవేళ నేను, నాకీచకుఁడును బోరాడుటలో వాఁడేననుజయించిన నెట్లు?

ద్రౌప—భీమసేనా! నేఁడేమిచిత్రము. ఇట్టిమాటల నెన్నోటవింటిని?

(అనుబంధము 17.)

భ్రుకుటిమాత్రమున ముజ్జగంబులఁ గలఁచఁజాలు? నీయట్టి వాఁడిట్టులాడునె నాకుఁ జూడ నూరక నా మనసునుఁ గోరి వేసుకకడఁ లని తోఁచెఁగాక, మననారి నీవిట్టి భీరుభంగి నుగ్గడించితివని నేనమ్మను ఒక కిమ్మీరహిడింబులలో నీతుచ్ఛ షాపుఁ డెక్కడి కెక్కను అదిగాక దేవతిసాక్షాత్కరించి జనియించి నట్లు త్రిజగంబుల నజాతశత్రుండని పేరొందిన ధర్మరాజుని పోష్యమునను మనకుఁ జేటెన్నటికైనఁగలుగఁగలదా! అంతేకాక పాడగునెపై అయినను వెడు కగా నీవడిగితివిగానఁ బ్రత్యుత్తరమిచ్చితిను ఇది చూడుమా కటార్రి. ఇది యొకరి ప్రాణము తీయుటకు నిస్సందేహముగఁ జాలియున్నది యీయాయుధ మున వానిప్రాణమొండెనా ప్రాణమొండె కడజేయఁజాలుదు

భీము—(ద్రౌపదిని కౌగిలించి) ఇప్పుడు నామదికెక్కె ఇప్పుడుగదా నీవు వీరపత్ని వౌటకు సార్థకము. ఊరక యట్లంటిగాఁక యాదురాత్ముఁడు నాకెంత. ఒక్కనిమి

షమున వానినుక్కడించఁజాలనా ? అదె సవ్వడివినవచ్చె. నీవు దూరముననుండుము. కాదు. దాపుననే యుండుము. (ద్రౌపది మరుగున నుండును.)

[ప్ర॥ కీచకుఁడు (భక్ష్యములతో).]

కీచక—(స్వగతము) సైరంధ్రి వచ్చియుండునా ? ఏలవచ్చియుండదు. అదియేమి మానవస్త్రీకాదా ? నాసురూపమునకు మరులుగొని యుండదా ? నేఁగొంతయలౌకిక మొనర్చితి. మీఱరాని మోహావేశమున సమయము గుఱుతెఱుఁగక యట్టెపైఁబడనుద్యమించితి. ఎంతసురూప సంపత్తిగలవాఁడనైయుండిననుదానికి నన్నుఁజూచి నంతనేయెంత బాళిపై బొడమినను. అంతహూటాహుటి క్రియకు సమ్మతించునా ? వివేకినై కొంతవకాశమిచ్చియుండిన నాకోరిక ఫలించుచుండెను. ఇంత రంతునుదవుచుండెను. అయినదయినది ఇప్పుడేలయోచనలోనికిఁ బోయెదను (పోయితిరిగివచ్చి) ఆహా ! ఎంతచీకఁటిగానున్నదీయెడ. ఇట్టి సంకేతమునకిన్ని నియమముతో నన్నేలయాతిన్వంగిరమ్మనియె. చీకటింటనేల యభిలషించె ఆహా! తెలిసెను. ఈతరుణీమణి యెందెందును వేఱొక్కర్కిలభించినట్టులేదు. నాభాగ్యవశమున నన్ను మాత్రము మోహించియున్నది కాని, యీక్రియదానికి చిరపరచితముకాదు ఇప్పుడెపోయి దాని గాఢాలింగనము వడయుదునా ? (మరలదిరిగి) ఏమిది యీయింట దూరిపలయుచున్నఁజంకుకలుగుచున్నది ? దీనియందేమైన మోసముండునా ! దానిపతులు గంధర్వులిందేమైనఁజేరి యుందురా ? ఆహా ! నేనెట్టిభ్రాంతుఁడను ! గంధర్వులేయుండి, వారు బలిష్ఠులేయైయుండిన నీచోటికేల రావలయు. నాయింటనే నన్ను నిర్జింపలెక్రైరా ? ఈసైరంధ్రి నన్నేల మోహించిన మాటలాడవలయు ' ఇదియంతియు నూరక. పనికిరానిసరిశయము ఊరికబెగడొందుచున్నాను. ఎన్నడునిట్టి గోరతఁ సౌఖ్యమెఱుఁగనివాడనగుట పేతిల్లుచున్నాను పోయెదను (పోయి) (మెల్లగా) సైరంధ్రీ సైరంధ్రీ ఏమి పలుకకున్నది (కొంచము గట్టిగా) సైరంధ్రీ ! సైరంధ్రీయని పిలుచును

భీమ—(మెల్లఁగా) "ఊ" (యనును.)

కీచక—వచ్చియున్నావా ! ఎంతసుదినము ! నేఁడు నాకేయుండుదువు ? అయ్యో! నాకొఱకెంతసేపు కాచియుంటివో క్షమింపుము.

భీమ—నీకొఱకే కాచియున్నాను

కీచక—దేవీ ! నాభాగ్యమునకు సమానములేదు. ఇదే నీకుఁ బనివిడి భంగిరమ్యమైయమగు ఫలాహారములఁదెచ్చియున్నాను. స్వీకరింపుము. ఇప్పుడైన స్వీకరింపుము —పిదపనైన గానిమ్ము.

భీమ—పిదప స్వీకరించిన నీవేమిచూడఁగలవాఁడ ఇప్పుడె తెమ్ము.

కీచక—కోమ్మా! ఈచీకటింట నకేమికోరిక, యేమానందము? కొంచెము వెలుతురు తెత్తునా? వెలుతురున్నసైన నీమనోహరాంగ సౌందర్యమింకను రమణీయముగనుండు నే?

భీమ—అయ్యోవలదు. నాయంగసౌందర్యము నీవు వెలుతురునఁజూచిన భీతి జనించెడు.

కీచక—నీకా! భీతియా! అయ్యో నీదాసుఁడనై చెప్పినకార్యము శిరసావహించి చేయుచువామరణము నినుబాయకుండువాడనే. అటుబాయ చేయువానిగురించి నీకేలభీతి?

భీమ—అయిన, నామరణము నను బాయవా?

కీచక—సంశయించెదవా? కావలయునన్న నామనస్సైనఁజూడుము. నే నంగీకరింప వని నీవుమాత్రమనుము. నీయెదుటనే మృతిఁజెందెదను.

భీమ—మృతికోఱకంతయేల? మృతియోరానలయు నన్ను నే నంగీకరించిన మృతిఁగలుగదా?

కీచక—తరుణీజనవతంసమా! నీమాట నాక భేద్యముగా నున్నది. సిగ్గరిసైయేమేమో మాటలాడుచున్నావని తోఁచుచున్నది సిగ్గునదలుము. నిక్కముసే నీవాడఁగా కన్యలకుఁ జిక్కను. నీవు నాదండనున్నఁజాలు. స్వర్గమున నుర్వశీసంభోగమునైన సరకుకోనను.

భీమ—స్వర్గముననున్న నుర్వశిని చూడవలయునని ఏకంతిఖిలాషమా?

కీచక—తరుణీ! ఆయుర్వశి నీ కాలిగోరిస్యైన యగునా?

భీమ—ఏల! నీకాయుర్వశియే సిద్ధించుఁతాని లెమ్ము. పిలుతునా యూర్వశిని.

కీచక—అయ్యో! దేవీ! నికంతకోపమా? లోకమున నందఱు నుర్వశికడు ముద్దులాడియని పలుకుచుండఁ బ్రస్తావవశమున దానిపేరెత్తినంతయే యంతయనూయయా? కైకోనుము ఫలాహారములు-విని రుచిచూచియునఁజూడుము

భీమ—(తినఁదొడుఁగును)

కీచక—తరుణీ! నన్ను నేనప్రశంసించు కొననేరను. నన్నెఱిగించిన తరుణులందఱు నాయట్టి పురుషుఁడు లేడని యగ్గింతురు అట్టివాఁడనీకు దాసుఁడనైతి నీభాగ్యమెట్టిదోకద్దా!

భీమ—ఇంక నన్ను నేనప్రశంసించు కొనవలయునా? ఈభూమండలమున నాయట్టి సతిని నీవకాకింకెవ్వరునుఁజూచి యుండరు. అట్టి నాసరసకేతెంచితుద గాంచఁగంటివి. నీప్రాప్తమెట్టిదోకదా?

కీచక—భళిభళి! నీవట్టిదానవే యగుదువు. ప్రియా! నీవే భుజింపవలయునా యీ ఫలాహారముల? నీముద్దుచేతుల నాకింతయొసంగరాదా?

భీమ—కొమ్మ (అని కన్నుపొడుచును.)

కీచక—(కన్నుల నులుముకొనుచు) అయ్యో! కాంతామణీ! నాకన్నెంతగాఁ బొడిచితివి?

భీమ—చీఁకటి నీకింత సమీపమునకు వచ్చియుండుట నీవైనయెఱుఁగుదువా? అయ్యో! వచ్చిరాకయే కన్నుపోయిన ముండెట్లు?

కీచక—నీ వేమియు భీతిల్లకుము. ఏమో కొంచము తగిలెఁగాని, బాధయేమియు లేదు.

భీమ—ఊఁ—

కీచక—ఆయెనా ఫలాహారము?

భీమ—కొంచెము—(తినును)

కీచక—దేవీ! ఇంతమారము నీకొఱకై వచ్చి యింతసేపు నీచేరువ వసించియున్నను నాలింగన మియ్యకున్నావేల?

భీమ—ఫలహారములు ముగియవలెనా వలదా?

కీచక—తరుణీ! నీచందము వింతగానున్నది. కోయిల నాకర్షించు పలుకులుగల నీకు నిట్టి కటుభాషణంబులేల కలిగె. ఫలాహారముపైఁ జింతయెంతయు నున్నట్లు తోఁచెఁగాని నిన్నేనమ్మి నీ చరణదాసుఁడనై యున్నవాని మఱచినట్లున్నది.

భీమ—ఇంక కొంచెము ఫలాహార శేషమున్నది. నిలువుము. నీపనితీర్చెదను, నోట భక్ష్యములున్నప్పుడు కటుభాషణంబులు నీకొఱకై కాకుల నాకర్షించుమాటలు కాక, కోయిలల నాకర్షించు పలుకులు గలుగునా?

కీచక—నాకాలింగనమిచ్చి నీఫలాహారముఁ జేయఁగాదో? ఆహా! తెలిసెను. నీకు లజ్జ విశేషముగా నున్నందున నీవైమున్నాఁడి యాక్షేపించి సాహసింపవు కాఁబోలు అయిన నాకు సెలవా?

భీమ—ఇప్పుడె నీకు సెలవిచ్చెదను. (లేచిపట్టును)

కీచక—గంధర్వుఁడు! (పట్టుకొనును.)

(ఇరువురు మల్లయుద్ధ మొనర్చెదరు కీచకుఁడు క్రిందపడి చచ్చును.)

భీమ—కాంతామణీ ఇటురమ్ము. చూడుము. నీకుఁ గీడాచరించిన పాపాత్ముని.

(వెలుతురు తెచ్చి చూచెదరు.)

ద్రౌప—(కీచకుని గాలదన్ని)

(అనుబంధము 18)

భీమ—నాకేమియు స్తుతింపలదు ఇదె తెల్లవారవచ్చె. స్నానమునకుఁ బోవలయు. నీవు నిశ్చింతముగాఁ బొమ్ము

(ఆశ్లేషించికొని నిష్క్రమ.)

[ప్ర॥ ఊర్వశి.]

ఊర్వ—అమ్మా! ద్రౌపదీ!

ద్రౌప—ఎవరది? ఎవరది? నాథా!

ఊర్వ—అమ్మా! నీవు భీతిల్లకుము,. నేనే యూర్వశియను దేవవేశ్యను. (చెవిలోచెప్పి) ఈ కారణమున నీ యెడనుంటిని. నీయట్టి పతివ్రత చరిత్రను దర్శించుకొనకపోవుట యుచితముకాదని నీకుఁ గనిపించుకొంటి. నీయద్భుత పాతివ్రత్యముగాదె నిన్ని దోసగులవలన దప్పించెను. నీకెప్పటికిని నిర్భయము నేఁబోయివత్తునానతిమ్ము

ద్రౌప—ఊర్వశీదేవి నాయెడ నప్రేమ నిర్వ్యాజముకదా

(అనుబంధము 19.)

(నిష్క్రమింతురు)

—తృతీయాంకము సమాప్తము.—

బృహన్నల నాటకము.

తురీయాంకము.

ప్రథమరంగము-కౌరవసభ.

[ప్ర॥ దుర్యోధన-కర్ణ-శకుని-చారుడు.]

దుర్యో—చారులారా! వారినెక్కడపెట్టియున్నారు.

చార—భోజనమునకుఁ బోయియున్నారు. రాఁగలరు

దుర్యో—వారె పాండవులని యెట్లెఱుఁగుదురా?

చారు—వారు కాకున్న నిఁకొక్కరుండరు ఎందుకన్న విరాటపురి-కుంతలపురి యీ రెండు పట్టణములఁదప్ప భూలోకమున మఱియొక్కచోట నాల్గురు జనులు నవీనాగతులై యొకసారివచ్చిన వారలేరు మేముతెచ్చిన వారు కుంతలపురమున నుండినవారు విరాటపురినన్న నేవురుపురుషులు నొక స్త్రీయుకాక నలువురు పురుషులును నిరువురుస్త్రీలును వచ్చియుండినారు కావున వారిని మానవలసివచ్చెను.

[ప్ర॥ ఏవురుపురుషులు-విధవ.]

(అనుబంధము 20)

1 పురు—అయ్యో! అయ్యో! ఏమన్యాయము! ఇట్టి పేరుపెట్టిన దురాత్ముని జగంబునఁగన్నె విడువఁజన్నె-నేను ధర్మరాజునఁట! ధర్మరాజునకిట్లే కుష్ఠుజాడ్యము కలిగియుండెనా? రాజేంద్రా చూడుము.

2 పురుష—నేను భీముఁడఁట! నాకొక ద్రౌపదినిఁ దెచ్చియివ్వక పోయిరే?

3 పురుష—నేనర్జునుఁడఁట! ఇదిగో నాగాండీవమునుఁ జూడుమీ. (మెడలో నున్న రుద్రాక్షహారము నిచ్చును.)

1 పురుష—నేను నకులుఁడు నకులమనఁగా ముంగిస-ఇదిగో నాయనుజు తమ్ముని సహదేవునిఁ జూడుము. (ఒక పెద్దవానిఁ జూపి నవ్వును)

2 పురు—నేను సహదేవుఁడను. ఈమెమాత్రము మా ద్రౌపది కాఁబోలు? పాండు ... ము గ్రహించిన వెంటనే త్రాళ్ళఁ దెంచుకొని పాఱుతెంచిన మగఁడులేని ముత్తైదువ యీ బిడయే సుమా?

విప్ర—నేను విప్రుఁడను నన్ను మాని దేశమునకుఁ బోయియున్న పుత్రు నన్వేషింపను గుంతలపురికి వచ్చి యశక్తుఁడనై పడితిని. వీరు ధర్మగుణముచే నాకింత పరిచర్య సేయుచుండిరి రాజా! విచారులు నాకెవ్వరు పతులుఁ గల్పించిరి. నేను ద్రౌపదినఁట! అయ్యో! ఆమెకెంత యవస్థవచ్చెను ఎవడ లేక కొడుకును-బోనగొట్టుకొని విలపించుచున్న బ్రాహ్మణ విధవయాయెనుఁగా?

దుర్యో—ఇది కడుచిత్రముగా నున్నది

చార—దేవా! వీరె పాండవులు వారు తమసమయము భంగము కాకుండుటకై యెట్టి బంధనమును పైవేసికొనఁగలరు

అందఱు—కాదయ్యా! కాదయ్యా!

దుర్యో—కాకున్న నేమినష్టము. వెలరెండు నెలలు మిమ్ము నిర్బంధమున నుంచెదను. పాండవులు వచ్చిన వెనుక విడిపించెదను రాకుండిరా! మిమ్మునే మఱల నరణ్యము నకుఁబంపెదను

అందఱు—అయ్యో! అయ్యో!

...—సుయోధనా! నాకొకటి తోఁచుచున్నది ఇదివఱకు విఖ్యాతుఁడైయుండి అల్లాయుధాసురుఁడు నేఁడు కనఁబడకయున్నాఁడేని ... వానిఁ జంపినవాఁడు చెప్పఁగలఁడు

దుర్యో—నేనకా అలాయుధాసురుని దోస్త్రమ్ము మాతులా! వీరే పాండవులుగ నుండనోపుదురని తోఁచెడు విరాట-కుంతి పుర ... నింకెక్కడను వారుండఁజాలరుగదా? విరాటపురి నిర్భర స్త్రీలుండుట నంజని వారు లేరు అదియుఁగాక యీపురంబున గీచకుఁడను పటుబలాఢ్యుడు విరాటుని మఱదియున్నాఁడు అట్టియెడ వారు పోవరు

చార—దేవా! ఒకవిన్నపము దవర కీచకుఁడిన్నళ్లకుఁ జెప్పఁగలిగె. వాఁడొక సైరంధ్రిపై దుర్మోహముఁగలిగి తత్పతులగు గంధర్వులచే నొక నిశీథమునఁ దన మాటయోపుర నముజులతో వధింపబడెనని మేము విరాటపురి విడిచిన పిదపఁ దెలిసెను.

దుర్యో—ఏమీ! ఏమీ! కీచకుఁడు-భీమసేనుఁడు-శల్యుఁడు-బలరాముఁడు - వీరు సమబలులు.

[ప్ర॥ అలాయుధ

అలాయుధా! పాండవులిట్టివేగుమ

అలా—(కాదని సైగ)

దుర్యో—వారు విరాటపురికేమైనఁ బోం

అలా—(ఆశ్చర్యమున ఔనని సైగ)

దుర్యో—అలాయుధా! పామ్ము-జనులారా! మీరును యథేచ్ఛముగఁ బొండు. మాతులా! ఇంక యోచన యేటికి-ఆ సైరంధ్రియే ద్రౌపది. గంధర్వులే పాండవులు వారిని మనమందఱ మైశ్యము గురుతింపవచ్చును.

ఉ॥ నిండుముదంబు మానక జనించు విరాటుని ప్రోలువారలే।
పాండవులా విరాటుఁడున్ను వైరియగు న్మనకింకవానిగో।
మండలిఁబట్టి వారలభిమానమదంబునఁ బోరవత్తురా!
ఖండనసీమవారిఁగని పట్టివనంబున కంపనింపగుక్ ॥

(అనుబంధము 21)

విరాటుని గోధనము మిక్కిలి బలిసియున్నట్టు వినిక అతఁడు మనశత్రువుఁడు ఇదే సమయము సుశర్మను దక్షిణమున నున్న గోవులఁ బట్టఁబంపుదము వారితో విరాటుఁడు యుద్ధమునకు వచ్చును మఱునాఁడు మనమందఱము ఉత్తరమునఁ బట్టుము అపుడు పాండవులే వచ్చెదరు. అట్లుగు రాకుండిరా మానము యుట్టడ్డింపిన పుడొక్కింత సైన్యము నూరిపయికిఁ బంపుదము వారు చిక్కకమానరు కర్ణా నీవాయితముగనుండుము

కర్ణ—నాతోడఁ జెప్పవలయునా! పాండవులంతటుండఁడని. అర్జునుఁడు మాత్రము వారితో వచ్చెనా యపుడుగదా నాపందువు.—

నాపార్థుఁడొకడువచ్చిన ।
నాపండువుగాదెమనుజ నాయకచంద్రా ॥

శకుని—ఇంక మనమాచార్యాదులనెల్లఁ బురికొల్పుదము.

మ॥ మనసారంగను నింతసంతసము సంపాదింపఁగాఁగల్గునే!
ఘనదుఃఖంబులు దీఱెనంచుమదిలోఁగర్వించియున్నారుగా ।
వనభూమింబడగూఢభంగిమఱియుం బ్రండెందునొండేండ్లుపం ।
చినఁగాదే చిరరాజ్యమబ్బునృపతుల్సేవింప దుర్యోధనా॥

(అనుబంధము 22.)

(నిష్క్రమింతురు)

బృహన్నల నాటకము.

తురీయాఙ్కము.

ద్వితీయరంగము-ద్వారక.

[ప్ర॥ కృష్ణుఁడు-అభిమన్యుఁడు:]

అభి—మాతులా! నీకనుగ్రహములేకున్న నేనేమిచేయుదును? నా యుత్సాహభంగము చేసినందున నేమిఫలము

కృష్ణ—అభిమన్యూ! ఊరడిల్లుము, ఇంకొక నెలదినములలో నీ తండ్రులు రాగలరు గదా యిఁకేల యాతురము

అభి—అజ్ఞాతవిధి వెడలినదినముననే యావదభిప్రాయములు నిండా మాతండ్రి నీకుక్షే పించుకొను నవకాశముగదా నాకు నీ శోకగర్భుఁడవై నెఱుఁగని రహస్యమే మున్నది నీవు చెప్పుచున్న నాగరికులతో నెయ్యమైన వెడలెదను

కృష్ణ—(ఆత్మగతము) ఈ కుమారుఁడు పనిమిగుల బాధించుచున్నాఁడు వీనికి చెప్పిన మాత్రమున సందేహము. యుపాయము (ప్రకాశము) కుమారా! నేనెంతచెప్పినను మానక మొఱపెట్టుచున్నావు బలాత్కరించెదనన్నచో నీవు రహస్యము మాత్రము వెలిపుచ్చితివా, మహాపాయము సుమా!

కం॥ పాపఁడవై మాణవక।
వ్యాపారము వెలతు నిట్టులడిగెదు గాదే।
యాపాటు వెలికిఁ దెలియమ।
హాపాయము గల్గునింత యారయవేలా॥

అభి—మాతులా! ఆక్లిన్నడైన నగునా? తిమ్మఁ జంపుబిషము తొాసై కొని తెచ్చిన చందమగుఁగదా?

కృష్ణ—అట్లైన క్షేమము. నేనింతమాత్రముఁ జెప్పఁగలను. నీవారందరు, నీరాటపురమున, ప్రచ్ఛన్నత్వమున నున్నారు ఇక నీయిష్టము

అభి. కం॥ సంతోషమాయెమాతులఁ
యెంతయు ధన్యుండనైతి నీయుపకారం
బెంతుఁగద నేనునిరతము;
చింతింపక నాకుఁబోవ సెలవీవలయున్ ॥

నేనుధన్యుఁడనైతిని. అందుపోయి వారినరసెద

కృష్ణ—రథము నాయితముఁ జేయించెద. పోదము రమ్ము

(నిష్క్రమింతురు)

శ్రీ

బృహన్నల నాటకము.

తురీయాఙ్కము.

తృతీయరంగము - విరాటోద్యానము.

(మండపము - భావి.)

[ప్ర॥ అభిమన్యుఁడు. (బ్రాహ్మణరూపమున.)]

అభి — మా మేనమామయగు కృష్ణునితో పాండవులు విరటుపురి నున్నారని బలవంత పెట్టి యెఱిఁగి యిందువచ్చితి అహా! రథమువిడిచి యొక క్రోశమయినను నడిచి రాలేదె - ఎంతాయాసమగుచున్నది. నాతండ్రులిం కెంతవస్థ నొందుచున్నారో. ఈ ఉద్యానము మనోహరముగానున్నది రాజూరలేక - వభోజనమునకుఁబోయి యున్నట్టు తెలిసె ఆ మండపమున నీరాత్రియంతయు నుండి. రేపు రాజదర్శనమునకుఁబోయెదను ఆయాసమున నిద్రవచ్చుచున్నది (పండుకొన్నను)

[ప్ర॥ ఉత్తర - నీలా]

ఉత్తర — నీలా! సాయంకాలమగుచు వచ్చెను. ఇంక, ఎండబలిసియున్నది

నీలా — చూచితివా - యీ సరోవరమెంత రమణీయముగానున్నది ఇందింత స్నానము సేయుదుమా ?

ఉత్తర — మిగుల మేలు. అయిన మాఱు చీరలైనను లేవే. నీలా! పోయి తెత్తువా నీ

నీలా — మీవారున్న చోటికి దూరము నీవొంటిగా నెట్లుండెదవు

ఉత్తర — నాకేమి భయము. నీవు శీఘ్రముగఁ గొనిరమ్ము

(నీల - నిష్క్రమించును.)

ఉత్తర — నీల వచ్చువఱకు నందున్న మండపమున విశ్రమింతును

(పోయి, బ్రాహ్మణరూపముననున్న యభిమన్యునిజూచి.)

ఆహా ! ఏమహాత్ముం డీపురుషుఁడు అనవరతాకాశగమ నాయాసమున ధరణీతలమునకు దిగివచ్చి సుఖశయనమునొందిన చంద్రభానుఁడో ? ప్రణయరోగంబున రతీసతీ తిరస్కారముగాంచి తదావేశనా శాబద్ధుఁడై కోపమువగలునఁ బండియుండు మీనకేతనుఁడో ? స్వకాలసంజనిత సంభ్రమంబునఁ దనవరిణతియంతయుఁ దిలకించి మహానందమున మేనుమఱచియున్న వసంతుఁడో ? భూసతీసమాగమ కాంక్షచే నేతెంచి రతాంత తాంతుఁడైన మాధవుఁడో ? యగుఁగదా. కాకున్న నీతేజంపుఁబెంపు, ఈ రూపవైభవము, ఈ విలాస మనోహరత్వ, యీ భోగ విభ్రమ ము సెందైననుండు నె

ఉ॥ ఈనిడువాలుచూపు వగయీనిటలార్ధహి మాంశువిభ్రమం ।
బీనగు మోము సోయగము నీ వెడదైనయురంబుపొంకమీ ।
మానిత బాహుదీర్ఘతయుమాయు రెయీనవ మోహనాకృతుల్ ।
గానఁగదా తలంపనవ కాముడో లేకయితండు సోముఁడో ॥

(అనుబంధము 23.)

అకటా ! రాజకిశోరవుడగు విజయకుమారుఁడై నాకు వినుకలిచే నుత్పన్నమయిన మోహనది యంతకంతకు నింకిపోవుచు వచ్చెఁగా ?

(ఒక పాము త్తరవెనుకనుండి రభసముగా వచ్చును. ఉత్తర తిరిగిచూచి హా ! యనియరచి మూర్ఛిల్లును. అభిమన్యుఁడు లేచిచూచి పామునుఁ చంపును)

అభి—అకటా ! ఈకాల సర్పమీయబలకు నామణిఁ జంపుచుండెఁగదా ! ఈసతీమణి యెవ్వతియో చంద్రగునరియుచు ధరాతలమునకుఁ దిగిన రోహిణియో? వసిష్ఠుని వెదకుచునచ్చిన యరుంధతియో ? నాకౌతుకాఙ్కురంచు జనుసీరూపమువూనిన వనలక్ష్మి యోయగుఁగదా ?

సీ॥ ఖండరూపములేక పిండురూపమె
ఘొల్లకడలఁ చందురుఁ సమఁ గలిగెనేని ।
తాకితాకక మున్నె దాడి మీబీజముల్
విచ్చిపోవకకూడి వెలసెనేని ।
కార్శ్యమ్మును జెరి కామనీయతఁగూడ
కనకకుంభములకుఁ గలిగెనేని ।

చలియించిపారని నిలుకడ గలకాంతి
చనుఘనాఘనముల కొనరె నేని ॥

అ॥ వె॥ యప్పుడించు కైన నగు నే మొయవి సాటి।
కానియప్పు డెట్లు కలుగ నేర్చుఁ।
సుదతివదనమునకు రదనములకునీయు।
రోజములకు నీశిరోజములకు ॥

నేనువచ్చినపని యేమి యిదియేమి పోరొద (పోయివచ్చి) అక్కటా! ఈ తరుణీమణి రూపమునయశః కాంతశలాకకు నా మనము సూచీప్రాయమై పాయ నేరకున్నది. దీని మందహాసదర్శనమే నాకనంతపదసౌఖ్యము దీనికటాక్ష ప్రసరణమే నాకమరలోకభోగము దీని యాశ్లేషసౌఖ్యమే నాకు సర్వలోకాధిపత్యము ఇట్లుండ నీసతీమణిని బాసిపోవ నేర్తునా? ఈ ఘోరవ్యాళముఁ జూచినంత నే యీమృగశాబనయన బెడగొంది మూర్ఛిల్లెను. దీనినుద్బోధింపక పోవుట పాడి కాదు (ఉత్తరయొద్దకువచ్చి) జలజాక్షీ! లెమ్ము భయపడకుము.

ఉత్తర—(లేచి భయమునభినయించి) ఆపాము మేమాయెను?

అభి—సుదతీ! ఎవేణీభరమునందలి యీర్ష్యచేనది నిన్నుఁ జెనకరాగదానికి నాఎలనఁ జావుఁగలిగె

ఉత్తర—సాధురక్షణప్రతిజ్ఞకపర భూసురగ్రామణీ నేకలోకమున నున్నావా?

అభి—అతివా! ఏవున క్లియుడగెదవా- నే నేలోకమున నుండుటయు నేనే యెరుగను

ఉత్తర—(పామునైపునఁజూపి) ఆలోకమొకటి దక్క నేలోకము నెరుగను

అభి- తరుణీ! [illegible] లోకముకట్టఁగలుగ నాకన్నిలోకములు గలుగును

[illegible] - ([illegible]) [illegible] అ రూప్యా! నే నెటకట్లును [illegible] నాకక్క డేన్యా! ([illegible]) భూసురగ్రామణీ!

అభి—ఏమి [illegible]

ఉత్తర- - ఏమియు లేదు

అభి—ఏమియులేకూరకె [illegible] నికెక్కయముగా నాకెచి [illegible] చల్యమే గలిగియున్నది నవు నాయడ [illegible] ననగు మోము చంద్రు నిక సక్క మొము చున్నదనియు నింతెఱుఁగుదుగాక వేఱొక్కటి యెఱుఁగను

ఉత్తర—భూమీనుకేశ! నే నేమి చేయఁగుదును.

అభి—సంశయించక నిమదినినున్న యాశయము విశదపఱుపుము.

ఉత్తర—(ఊరకుండును)

అభి—నీవు నన్నుమాటలాడించియు మాటలాడకునికికిఁగారణము సంశయమో—భీతియో—లజ్జయో—నిరాదరణమో యుండుఁగదా?

నిరాదరణమెన్నఁటికిని గాదు.

యినలజ్జాభీతి సంశయములా కారణములు. జలజాక్షీ! నీకవియేల, నాయెడ ంచకుము.

భూసురతిలకా! నేనేమియు చెప్పఁజాలను. నాకుమహా దుఃఖముఁగలిగి న్నది. ఆ దుఃఖము నింతయుఁ దాళను.

(అనుబంధము 24.)

అభి—తరుణీ! నింకింకెవ్వరి పైనైనను మనసుగలదో?
ఉత్తర—(తలవంచుకొని) కాదనును

అభి—ఆమోహనాంగుఁ డెవ్వడు నాకింతఁ జెప్పుమా? సర్వాశలు మానెదను!

ఉత్తర—భూదేవగ్రామణీ! ఏలయోచింపవలయు నాప్రాప్తియిట్లున్నది వినుకలివలన నాకభిమన్యునిపై మనసుఁగలిగి యుండెను. నిన్నుఁజూచిన నామది వాసె, మనసికల్పమూలమున నాపాతివ్రత్యమునకు, భంగము గలుగునట్లున్నది. నేనేమిసేయుదును. (దుఃఖించును.)

అభి—అబలా! నీవు దుఃఖింపకుము నీవభిమన్యునే పెండ్లియాడునట్లును, నాకోరికలు ఫలించునట్లును, నీపాతివ్రత్యమునకు హానిగలుగనట్లును, నేనొడఁగూర్పఁజాలుదు.

ఉత్తర—విప్రోత్తమా! నీమాటయభేద్యార్థముగనున్నది
అభి—నెలదినములలో దీనియర్థము తేటపడగలదు నీవువిరాటుని పుత్రివిఁగావా?
ఉత్తర—ఉత్తరయనుదానను. నీవెందుండగవు.
అభి—నీపిట సేవసింపువాఁడ.

[ప్రవేశము-ఉత్తరుఁడు]

ఉత్తరుడు—ఉత్తరా! ఇందేలయున్నావు? పొమ్మింటికి. ఆహా భూసురా! నీవేకరా కొంఁదకుమారిఘోష? అసంబద్ధప్రలాపములా?

ఉత్తర—అన్నా! ఉత్తరకుమారా! ఈబ్రాహ్మణుఁడు నన్నుఁజావువలనఁదప్పించెను
ఉత్తరుడు—తప్పించెను, తెప్పించెను. నీవవివేకినివి పొమ్మక్కడనుండి

ఉత్తర—అన్నా—

ఉత్తరుడు—అన్నా మన్నా-పోయెదవా లేదా ?

ఉత్తర— (నిష్క్రమించును.)

ఉత్తరుడు—బ్రాహ్మణా! నీవేడబము లెక్కడ నేర్చితివి. రాజపుత్రికిని వెడఁగుబాపనికిని స్వర్గమునకు నరకమునకున్నంత దూరము. నీవు బ్రాహ్మణుఁడవు కాకుండిన, నీవిపు చీలుచుండెదను.

అభి—అయ్యా మన్నింపుము

ఉత్తరుడు—మన్నింపవలయునా ? నిన్నుఁదన్నింపవలయు. వెడలిపొమ్ము.

అభి—రాజకుమారా ! నేనువిరాటుని కొలువునందుండ వేడివచ్చియున్నాను.

ఉత్తరుడు—విరాటుని రాష్ట్రమున నిన్నుండనివ్వను. పోకున్న నీచెవులు కోయింతును.

అభి—అయ్యా—

ఉత్తరుడు—అయ్యా-కొయ్యా-నీకర్ధచంద్ర ప్రయోగమగును.

అభి—భూమీశా—

ఉత్తరుడు—భూమిశా-రోమీశా - తొలగుము. (అనిచెయిపట్టి యీడ్వనభిమన్యుఁడు కదలఁడు) ఆహా ! నీకింతకావరమా ? ఇప్పుడు చూతువుతెమ్ము (మెడబట్టి త్రోయ అభిమన్యుడు కదలఁడు)

అభి—(ఉత్తరుని త్రోయును కిందపడిలేచి నమస్కరించి చేతులు జోడించి) స్వామీ ! నీవు బ్రాహ్మణుఁడవు కావు మహాపురుషుఁడవు

(అనుబంధము 25.)

నాకు గాంగుళీమున లోకమునంతయుఁ గదలింపజాలు శక్తి యుంటుఁడను నా శక్తి నెఱుఁగరు నెవ్వారును నా నెత్తేఁగినంతలో యుద్ధుఁడు-కృష్ణుఁడు విజయించు శక్తి కలవారు వారిశక్తినా యెఱుగుటకుఁ బనికిరాదు. జరాసంధుఁడు నగునేనిమిగి మాత్రము కృష్ణుని జయించెను అట్టివాఁడును మా మేనమామకీచకుఁడును సమబలులు కీచకుఁడు నాకంటె మిక్కిలితక్కువ (రంగాస్యయున) ఆ కీచకుఁ జంపినవాఁడ నేనె. యుద్ధుఁడం దమా ? యర్జునుఁడే వానిజయించెను అర్జునుఁడు నస్నేమనుట నాకును ఆ బరమాత్మునికే యెఱుక. ఏ వెవ్వరితో యెఱుంగరు

అభి—నేనుబడగుబాపడఁగాని వేఱుకాను నీమాటవలన నద్భుతము జనించె అర్జునుఁడు నిన్నే మనును.

ఉత్తరుడు—అతఁడు కాలకేయని వాతకవచులఁ జంపినపుడు సారథియెవ్వఁడుండెను దువా ?

అభి— ఔను. [illegible] వాతకవచులను గూడ చంపినాఁడు.

ఉత్తరుడు—(నవ్వి) “లోగుట్టు పెరుమాళ్ళకెఱుక” రాక్షసులఁజూచి మాతలిపరుగెత్తిపోవ నన్నుఁబ్రార్థించి యర్జునుఁడు సారథిగాఁజేసికొని జయము నడచె పేరునకు మాత్రము సారథిగాని నేనేమిగులయుద్ధమాడినది అప్పుడర్జునుఁడు తన కంటె నెక్కుడవయని సఖ్యముఁ జేసినాఁడు.

అభి—(స్వగతము) వీఁడసాధ్యుఁడుగానున్నాఁడు. ఎదురులేకున్నది ఇంకెంతసేపటికి వచ్చునో చూతము (ప్రకాశము) ఇపుడు గదా యర్జునభంగి తెలిసె కీచకుని నీవే చంపితివంటివే యెట్లు?

ఉత్తరుడు—మాయూరిలో నొక సైరంధ్రియున్నది దానికి నాకుఁబరిచయము. పరిచయమన్న దెలిసికొనఁగలవుగదా? దానివాఁడు మోహించి నేను వలచున్నను విననందున రాత్రి సైరంధ్రివేషము వేసికొని నేనే వానిఁజంపితిని వానితమ్ముల నశ్శైచేసితిని. నీపుణ్యమగు నివెనరి తోడను నవకుము నాప్రాణమునకు వచ్చును. “ఓడు కృష్ణునికడ్డము పుట్టినాఁడు మేనమామను జంపెను” అనియందురు. చూచితివా నీతోమాటలాడుచుండఁ జీకటియాయెను మాతండ్రి నిన్నుఁగొలువున నిలుపుకొనునట్లు చేసెదను. అతడిందే యున్నాఁడు పోదమురమ్ము.

అభి—నేను రేఁపు రాజుగారి కొలువునకు వచ్చెదను

ఉత్తరుడు—కొలువేలకావలయు? ఇపుడేరమ్ము.

అభి—క్షమింపుము ఇపుడు వలదు

ఉత్తరుడు—నే నలసియున్నాను. కొంచమట్లు పోయి మా సేవకుల వెలుతురుదెమ్మనుము

అభి—నాకాయాసముగా నున్నది క్షమింపుము

ఉత్తరుడు—ఇంతిమాటవినని వాఁడవు నీవేమి కొలువుండెదవు నీవు రాకున్న నిలుచునా-(పోయిచచ్చియున్న పామును ద్రొక్కి) అయ్యో! ఆయ్యో! చచ్చితి-చచ్చితి-(అని క్రిందఁబడును)

(అనుబంధము 26.)

అభి—(వచ్చి) ఏమయినది? ఏమయినది?

ఉత్తరుడు—చచ్చితినయ్యా! మాతలిదండ్రులతోఁజెప్పుము.

అభి—నీకేమి ప్రాప్తించినది

ఉత్తరుడు—ఎంత పెద్దపామయ్యా! ఇరువది బారలుండవచ్చును. మృత్యుదేవతవలె కఱచి వెడలి పోయెను

అభి—అదియా? భయపడకుము. అదిచచ్చినది. నీవూరక త్రొక్కినావు ఇదియేకదా? (చూపును)

ఉత్తరు—నీపుణ్యమయ్యా ! దగ్గరకుఁదేకుము.
అభి—ఇది చచ్చినదయ్యా
ఉత్తరుడు—నాకుఁదెలియునయ్యా ! నన్నుఁగఱచినపుడకొల్లెత్రొక్కి చంపితిని
అభి—అటుకాదయ్యా ! అదిచచ్చి నాల్గుగడియలైనది.
ఉత్తరు—అవునయ్యా ?
అభి—అయిన అదెని న్నెట్లుకఱచును.

ఉత్తరుడు—అయ్యో ! చచ్చినపాము కఱువదని యెవరు చెప్పిరయ్యా ! శరీరము త్రొక్కినఁజాలదా ?

[ప్రవేశము : సేవకుఁడు - (దివ్వటీతో.)

సేవ—మాయుత్తరరాజుధ్వని విన్నట్లాయెను.
ఉత్తరుడు—అయ్యో ! నేనేయప్పా ! పాముగఱచి చచ్చియున్నాను
సేవక—(స్వ) చచ్చినవాఁడు మాటలాడుచున్నాఁడె.

(సేవకుఁడు—అభిమన్యులిరువురు ఉత్తరుని పిలుచుకొని పోవుదురు.—పోవుచు ఉత్తరుఁడు పామునుగొట్టును.)

(సేవక—ఉత్తరుఁడు నిష్క్ర.)

అభి—ఆహా ! వీఁడెట్టిభీరుఁడు-ఉత్తరాసతి ! ఇట్టినిర్భాగ్యునికిపి వెట్లు చెల్లెలైతివి. వీనితో అక్కై నీయందలి మోహామెత్తగునా ? రుక్మిఁడును-రుక్మిణియుం నొకరికె జనింపరా ?

(అనుబంధము 27.)

(నిష్క్రమించును.)

శ్రీ

బృహన్నల నాటకము.



తురీయాఙ్కము.

చతుర్థరంగము - విరాటునిల్లు.

[ప్ర॥ కంక - వలల - బృహన్నల]



బృహ—అయిననిదియే నిర్ధారణమా ?

కంక—విజయా ! ఇల్లు చేయుకున్న విధిలేదు. నీకొడుకునూరడించుటకై నీకెంతో యభిలాషముండును. అయినను సమయముకాదు. ఎంతమనవాఁడైనను, తానెంత గుఱుతించినను దగదు

బృహ—ఆహా! అగ్రజా ! నేఁడెట్టిమాటవింటిని ఇంతటి దుష్కాల మెవ్వరికైన వచ్చెనే? అయ్యో! తానైనను గుఱుతించుకోరిక చేనచ్చు, నాకలేదని కిఙ్జ్ఞాతవిధిఁగలుగఁ జేసికొన్న ముద్దుకొడుకును జూచుచుండియు ముద్దాడఁగౌఁగిలింపఁదుదకు మాటాడనై నను లేకున్నదే ?

(అనుబంధము 28.)

కంక—నేలదినములలోనున్నదిగదా ? ఇంతకేలయాచింపవలె ? విజయా ! నిరుమాత్ర మూ ధీశేఖరుఁడగు సుతునిమాటాడింపఁగూడని దుస్థితిఁగలుగుట. దానివల్ల చుకొన్న నామానసమెట్లుగలదినుంటయు జెప్పఁజాలను.

వలల—ఒకవేళ నక్షీమన్యుఁడు ఏకాంతమున వచ్చెదనఁబిలిచిన నేమనవలెను.

కంక—ఇంకేమనవలయు ? (దుఃఖమున) చెవెనియు మొగిపంచును

వలల—అహో ! తండ్రి బిడ్డలకొంగివుచేసియున్నదిగదా ? ఈ కష్టవిధి

కంక—ఏమీనేయుద్యము. ఏవరో మాటలాడుచున్న ధ్వనివినవయ్యె ద్రౌపదికిని— గిపలకు-నీసరి కేతము చెప్పఁడు.

(నిష్క్రమింతురు).

బృహన్నలనాటకము

తురీయాఙ్కము.

పఞ్చమరంగము - విరాటునిల్లు.

[ప్ర॥ అభిమన్యుఁడు]

అభి—నేనెవరికొఱకు ముఖ్యముగా వచ్చితినో! యతఁడే చిక్కడయ్యె. కంకభట్టుఁడే ధర్మతనూజుఁడు వలలుఁడే భీమసేనుఁడు. దామగ్రంధి తంత్రిపాలురే కవలు సైరంధ్రియే ద్రౌపది. నేను విచారించినవారు వీరితోడ బృహన్నలయును, వచ్చెనని చెప్పిరి. ఆ బృహన్నల యర్జునుఁడగునా? ఇది వచ్చినవేషముకాక, వేసికొన్న వేషముకాదు. ఇదేట్లు నమ్మను. అతఁడు ధనంజయుఁడు కాఁజాలఁడు కానేరఁడు. కాఁడు. మా పెద్ద తండ్రుల నడిగి తెలిసికొందును.

[ప్ర॥ కంకుఁడు]

అభి—పితృవ్యా! నమస్కారములు (నమస్కరించును)

కంక—(మొగము చిన్నది చేసికొని) పితృవ్యుఁడా? [illegible] యున్న [illegible] (అనిపోవును—ఆహా! [illegible])

[ప్ర॥ వలలు]

అభి—పితృవ్యా నమస్కారములు (నమస్కరించును).

వల—[illegible] (సోపహాసముగా)

అభి—(స్వ) [illegible] నయినా? నాకు మిక్కిలి [illegible] తినిఁజేసి వచ్చెను. [illegible] మా పెద్దతండ్రియొకరింత [illegible] నా [illegible]లును

[illegible]—(గుసగుసలాడుచు) [illegible] వచ్చితినో [illegible]

(“హా! [illegible] నిష్క్రమించును)

అభి—వీరేమి చేయుదురు వీర విధి తమకొడుకునగు నన్నుఁగని చెప్పఁబోవకుండఁ జేసినదిగా?

(అనుబంధము 29.)

(నిష్క్రా,)

వెల్లాల ... కవిరాజము
... ము.

బృహన్నల నాటకము.

తురీయాఙ్కము

షష్ఠమరంగము-ఉత్తరునిల్లు.

[ప్రవేశము-ఉత్తరుడు-ఉత్తర-నీల.]

ఉత్తరుడు—మా తండ్రికేమి వచ్చి ఒక సుశర్మతో యుద్ధమునకుం బోవుటకు నాల్గురు తమ్ములు తాను చాలక, పంచాంగము వాడు—వంటలవాడు—గుఱ్ఱాలవాడుం గావు వారు వెంటబో కావలయునా? నన్నొకనిం బంపి యుండరాదా?

ఉత్తర—అన్నా! పంచాంగము వాడేమి వంటలవాడేమి

ఉత్తరుడు—ఉండలేదా మనకంకభట్టయు వలలుడు వీరి పేరులు పురుషులైనారంటే?

ఉత్తర—అన్నా! వలలుడు సామాన్యుడు కాడు పలుకుతో సెంగిలితో —

ఉత్తరు—నాకేమియు లక్ష్యములేదు. వానితో యుద్ధము చేయవలయునని నాకెంతో యభిలాషము అయిన వంటలవాని మాటచే —

(ప్రవేశము-సేవకుడు)

సేవ—రాజేంద్రా! విజయోస్తు ఉత్తరదిక్కునందున్న మన గోపాలురు మహారోదనము చేయుచు వచ్చిరి. కౌరవరాజు బల్లగములును ద్రోణ భీష్మ కృపాశ్వత్థామ ముఖ్యులు మన గోధనము నిగ్రహించి తరమికొని పోవుచున్నారట.

ఉత్తరుడు—(కోపమున) ఛీ! ఏమంటివి? మన గోపాలురు వానిని జయించలేక పోయిరా? వారి నిత్తణమున గోలువునుండి తప్పించి యున్నానని చెప్పుము రణభేరి వేయింపుము

సేవ—భాగ్యము. (నిష్క్రమించును)

ఉత్తరుడు—నీలా! ఉత్తరా! నా ప్రతాపము చూచుటకు సమయము దొరికె

నీల—రాజేంద్రా! నీవొక్కఁడవే.— అసహాయుఁడవే.— వారుపెక్కండ్రే-అతిరథమహారథులే.

ఉత్తరుడు—(నవ్వి) ఈతుచ్ఛకౌరవుల కిద్దఱు కావలయునా? మిడుతలగ్నినుఱుకు చందమున వారుసాహసించిరిగదా? నాప్రతాపమార్తాండునకు వారిని మంచు కొండలఁజేసి బాణావళిమున నీరుగావించెద

(అనుబంధము 30.)

శరీరమునందంతటను రోమాంచము గలిగించి కాలునిలువనీక నాకోపాగ్ని నన్ను వణఁకించుచున్నది చూచితిరా? సేవకా రథమునిప్పుడే యాయితము సేయింపుము. ఆహా! మఱచితి సారథియెవరు?

నీల—నీకున్న సారథి యేమాయెను?

ఉత్తరుడు—నాకుసారథి యెక్కడవచ్చెను? నేను యుద్ధమాడువేళకలుగనేలేదు. రాజుని మూలబలము పోలే నన్ను మావాళ్ళొక్కత్తుగా నన్ను వెలికి రానీకున్నారు. అయ్యో! సారథిమాత్రము దొరికెనా.—

ఉత్తర—అన్నా! మనబృహన్నలకు సారథ్యమునందు, పాండిత్యము గలదనియు, నర్జునతోఁ జేరి ఖాండవదహనమున గెలుపుఁగలుగఁ జేసెననియు, సైరంధ్రి నాతోఁ జెప్పుచుండెను.

ఉత్తరుడు—వైళమపోయి బృహన్నలం దోడికొనిరమ్ము.

[ఉత్తర-నిష్క్రమించును]

ఉత్తరుడు—నీలా! నీకు యుద్ధము చూచు నభిలాషయు కలదా?

నీల—ఉండిన—

ఉత్తరుడు—పిలుచుకొని పోయెదను.

నీల—అయ్యో! యుద్ధమే. ఏబాణముతగిలినను ప్రాణాపాయమే

ఉత్తరుడు—అందుకేమిమ్ము నబలాజనమనునది. ఏకొకబాణముదాఁక నిచ్చిననే నొక రక్షకుఁడనా? కావలయునన్న నీతోనె యుద్ధమాడించి కురురాజ నరకాసురునికి నిను సత్యభామఁగాఁ జేయుదురమ్మ.

(ప్రవేశము-బృహన్నల-ఉత్తర.)

బృహన్నలా! రమ్మ-నీవునాకు సారథ్య మొనరింపఁదగియున్నది. కౌరవబిడాలములు యుద్ధమునకు వచ్చినవఁట. ఖాండవదహనమున నీవర్జునునకు సారథ్యమొనరిం

చితివఁట నాకును నయర్జునునకును గల తారతమ్యము నీవేయెఱుఁగుదువు. మధ్యాహ్నా గ్నిచే నేసీకౌరవఖాండవము దహించి విజయత్వము పొందఁదగియున్నది

బృహ—యువరాజా! నేనంతకుఁజాలుదునా!

పృథ్వీవృత్తము॥ మహాబలగరిష్ఠుల్గామ గలుకౌరవవ్యూహమున్,
సహాయబల గర్వితుల్పరకు సైనికేంద్రులన్।
అహీనగతి వారినేఁడని వధింపనీవేగగా।
సహాయతెలిసి యెట్టులేనగుదు సారథిన్ భూవరా॥

మహా బలిష్ఠులగు కౌరవుల యుద్ధమున నేనుసారథిఁగాఁదగుదునా?

ఉత్తరుఁడు—నీవు భయపడకుము. ఉత్తరరాజకేసరికిశోర్య ప్రవీణతకౌరవ కరియూథ ములపై వెలయించునపుడుఁగదా, నీవెఱుఁగఁ గలవు? కవచము వేసికొనుము.

బృహ—(వేసికొనలేదు)

ఉత్తరుఁడు—(నవ్వి) మంచి సారథివి (కవచము వేసి) నీవు రాజు పేరునకు మాత్రముండు ము నే రక్షింతు, సారథివయ్యెద

ఉత్తర—అన్నా! నీవు కౌరవవీరుల జయింతువుగదా? నాబొమ్మ పొత్తికలకుఁగొన్ని యంబరములఁ దెత్తువా?

(అనుబంధము 31.)

ఉత్తరుఁడు—చెలియా! కావలసినన్ని తెత్తును నీవునదోడు వచ్చిన రమ్ము

ఉత్తర—నేను రాఁజాలను

ఉత్తరుఁడు—నీకుభాగ్యము లేదు ఎటికీ స్త్రీలు యుద్ధమన్న నిట్టు భయపడెదరు.

ఉత్తర—బృహన్నలా! నీవు మాయన్నకు జ్ఞాపకము చేయుదువా?

బృహ—కుమారీ! ఏలయోచింతువు అవశ్యము చేయుదును.

ఉత్తరుఁడు—బృహన్నలా! ఈయాఁడువాండ్ర మాటలు వినుచున్న మనపని యెట్లు జరుగ వలయును? అయినను నేననికివత్తునని వార్త తెలిసిన వెంటనే కౌరవులు పలాయితులై పోవుదురు-పోవుదము రమ్ము.

(నిష్క్రమింతురు.)

తురీయాఙ్కము సమాప్తము.

శ్రీ

బృహన్నల నాటకము.

పఞ్చమాఙ్కము-ప్రథమరంగ

[ప్రవేశము అభిమన్యు

(అనుబంధము. 32.)

అభి—ఆహా! ఏమి చోద్యము - బృహన్నల సారథ్యమున నుత్తరుఁడు కౌరవుల పైపై డెలెడునఁట. నాకోరిక ఫలించునట్లున్నది ఇదివఱకే బృహన్నలను, నేను చూచిన ప్పుడంతయు నతఁడునామామ దేరిజూడనిశ్చయింప కుండుటవలన, నాకు సం దేహముకలిగె నేఁటియూహము నిజమాయెనా! బృహన్నలయే మాతండ్రి యగు నేమొ గుగున నుండియరయుచుందును

(మఱుగున నిల్చు)

[ప్ర॥ రథముపై నుత్తరుఁడు-అర్జునుఁడు]

ఉత్తరు—బృహన్నలా! రథమింపనిలుపుము మనపురము విడిచియెంత దూరమువచ్చి యున్నాము?

బృహ—ఏడుపాదక్రోశమయినను రాలేదే. ఇదియే యూరు

ఉత్తరు—అక్కడకనుపించు తోటలలోఁబోయియుండుమా

బృహ—ఉండి?

ఉత్తరు—తేఁపుయుద్ధమాడుదము

బృహ—గోధనము తనకుఁజిక్కునా?

ఉత్తరు—చిక్కకున్న నూరు చేరుదము.

బృహ—ఇక్కడికి వచ్చిన పనియేమి?

ఉత్తరు—నీకీయధికప్రసంగమెందుకు?

బృహ—నీకేమిభీతిగలిగెనా?

ఉత్తరు—భీతి! ఈతుచ్ఛకౌరవులకు భీతికావలయునా! వారిలోమొగవాఁడెవ్వఁడు చెప్పుము.

బృహ—శూరుఁడవన్న నీవుగదా?

ఉత్తరు—అందుకుఁగాదు నాకేమోయపశకునములవుచున్నవి

బృహ—అపశకునము లెక్కడివి. ఇంతటి సచ్ఛకునము లెన్నఁడైన నాయెనే

ఉత్తరు—నావామనేత్ర మదిరినది. చూచితివా? నావామ భుజముచలించినది చూచితివా?

బృహ—భయము గలిగిన నవి చలించును.

ఉత్తరు—ఇంకొక్కసారి భయమన్న నీయొడలు నిలుకావు. పోనిమ్ము విథము.

బృహ—భాగ్యము.

ఉత్తరు—(కొంతదూరము పోయి) బృహన్నలా! దాహమగుచున్నది. దాటివచ్చిన బావికిపోదము

బృహ—రాజేంద్రా! ఎంతయుద్ధమాడఁదగియున్నది! ఇప్పుడే యిట్లునోరెండిన నెట్లు-ఊరకపోదము.

ఉత్తరు—(కొంతదూరము పోయి) బృహన్నలా!

బృహ—రాజకుమారా! ఏమి

ఉత్తరు—(యోచించి) అదియేమిటిది

బృహ—మఱ్ఱిచెట్టుగదా?

ఉత్తరు—మఱ్ఱిచెట్టా—యట్లున్నది చూడు.

బృహ—ఊరక మాటలాడిన జాగగును పోవుదము.

ఉత్తరు—(కొంతదూరముపోయి) బృహన్నలా!

బృహ—ఏమి? (అని కసరును.)

ఉత్తరు—అక్కజలధలించెదవు? అది యేమి?

బృహ—ఆమీ—అవిసెకూర

ఉత్తరు—(స్వగతము) నాకీ పిశాచదాపురమాయెను? బృహన్నలా!

బృహ—ఏమి? (కసరును)

ఉత్తరు—అయ్యో! నిన్నుఁబిలిచితినా?

బృహ—పిలువకున్నఁ బోనిమ్ము

ఉత్తరు—(కొంతదూరముపోయి) బృహన్నలా! బృహన్నలా! బృహన్నలా! బృహన్నలా! బృహన్నలా! బృహన్నలా! (వింటికొప్పునబొడిచి) బృహన్నలా! అదియేమి. నేల యీనినరీతిగా మనుష్యులుపుట్టపగిలియున్నదే?

బృహ—ధరణీశకుమారా! అదియే కౌరవసైన్యము.

ఉత్తరు—కౌరవసైన్యమా! ఏమి రథములు. ఏమిధ్వజములు ఏమిగుఱ్ఱములు. ఏమి పతాకములు. ఏమి ధనువులు. ఏమిరథికులు. నాచేతఁగాదు. మనమూరకపోదము.

బృహ—రాజకుమారా! బాణప్రయోగములు తదుపసంహారణములు ధనుష్టంకృతులు ఏవిఁయువినకనే భీతిల్లెదవా?

(లోపల సైనికుల కలకలము.)

ఉత్తరు—అయ్యో అయ్యో! నేఁజాలను జాలను—ఊరకూరు చేర్పుము.

బృహ—ఉత్తరకుమారా! యువతీజనమునకుండి కౌరవులనుక్కడంచి గోవులఁదెత్తు నంటివి. చెలియలికి బొమ్మ పొత్తికలిత్తునంటివి.

ఉత్తరు—కౌరవులు సౌఖ్యమున నూరుచేరని. గోవులుపోయినఁ ద్రోవపోని. చెలి యలేఁటబడనీ. బొమ్మపొత్తికలుమండనీ. ఒల్లనొల్లను. అయ్యో! బృహన్నలా మాటలాడుచుండగనే రథము నడుపుచున్నావే.

(అనుబంధము 33.)

బృహా—రాజపుత్రా! వెనుకకుఁబోవ నాచేతఁగాదు. నన్నుసారథఁగ నేల కొంటివి?

ఉత్తరు—బుద్ధినేరకచేసితినప్పా-తప్పునడిప్పా-నన్నుఁ విరిని విడిచి యుద్ధము వచ్చినం తయుద్ధమాడుము.

బృహా—కుమారా! ఇది క్ష[illegible]ధర్మమా? [illegible].

చ॥ శరనిచయంబులన్ దిక్కుల స్ఫారము బొప వుయుంపకిల్బిసం
గరమున కోహటించి వెనుకన్ బడపాఱదె ఫీ ఫఘగిపు,
స్తరమిటు లాచరించి ననుక్షత్రియధర్మము కీర్తిదక్కునే,
మరణమునొంద నేమివినుమానమనూ రెపి నాకభోగముల్॥

ఉత్తరు—వచ్చిననూ! అక్షలంగవు-నాప్రాణములు నాకేమి గౌరవములా బృహ న్నలా! ఏమిల్లుం పోనిచ్చెదవు అయ్యో! అయ్యో! (అని రథము వెనుకనుండి నుమికి ముందటికివచ్చి)

(అనుబంధము 34.)

బృహా—(వెనుక దిరిగిచూచి వెంటపరుగెత్తును) (మూడుమారులు రంగమున యిరు వురుఁ బరుగెత్తుదురు.)

[ప్ర॥ బృహన్నల-ఉత్తరునిఁ బట్టుకొనును.]

ఉత్తరు—అమ్మో! బృహన్నలా! నమస్కరింతును. నీకుఁబది గ్రామములు వెయ్యావులు, ఏనూరుగుఱ్ఱములు, నూఱేనుగులు బహుమతి యిప్పింతును. ప్రాణముల మోసికొని వచ్చినఁ గౌఁగిలించి యాదరింపనున్న, మాతలిదండ్రులకు నాభార్యకు నాశాభంగము చేయకుమా?

(అనుబంధము 35.)

మృత్యువును శేరంటముపిలిచినట్లు నిన్నేలపిలచితి. నాకు జీవదానమిమ్మా? ఇంట్లైనఁ బ్రాణములు విడిచెదఁగాక, యుద్ధమున విడువఁజాలను.

బృహ—రాజకుమారా!

సీ॥ కాలానుచరరీతి వేలార్చుభటులబల్
క్రోలాహలములకు డీలుపడక।
శంకార హితవీర హుంకారబహుధను
ష్టంకారముమను వంకజంకుగనక।
కదనాఖితబలసంపద నారఁగాంచిన
మదనారసమితికి గడలఁబడక।
భుజసార నిహతసామజ సామ్యమునఁబొంగి
విజసాయకములే యునియతివిడక॥

తే॥ గీ॥ భూరిసంగ్రామ సీమ్నేదుర్వార వైరి।
వీరవిదళన మొనర్చింప నేరకున్నఁ।
గీర్తిగల్గునె యేలభూయాకీర్తినీకు।
నేను నీదండనుండనీకేమి భయము॥

నేనుండగా నీకేమిభయము-క్షణమునఁ గౌరవసైన్య నుఱుమాడుదుగమ్ము

ఉత్తర—ఏమ్ము-నేను పలడినను

(అనుబంధము. 36.

కొంచెము విడువ్నైము రహస్యమునకుఁ బోవలయు

బృహ—నాకు సారథి కావలదా?

ఉత్తర—నీవే సారథి—నీవే రథివి నీవే భూతమవు-నీవే దయ్యమవు అన్నియు నీవేయై యమునింటికి బోవరాదా? తోడులేక చావననుచున్నావే?

బృహ—కుమారా! నీవేమన్నను విడువను.

ఉత్తర—గ్రహచారమా! నేనేపాపిముఖముఁ జూచితిని. భూదేవీ! పర్వత సముద్రాదుల మోసికొనియున్న నీకు నేనొక్కడను భారమా! జనకా! విరాట! తల్లీ సుధేష్ణాదేవీ! నేను మిమ్మెట్లుచూతును.

(అనుబంధము 37.)

బృహ—ఏమీపనిచేత వైరాటీ!

ఉత్తర—అయ్యో! నీసారథ్యము వారధిపాలుగానీ! నీశూరత్వము మండిపోవనీ-ఏ విధమకు నీవుకొడుకవై జన్మించితివో? అయ్యా! అమ్మా! (ఏడ్చును)

బృహ—ఉత్తరా!

ఉత్తర—అయ్యో! రాజేంద్రా యంటివి. రాజకుమారా యంటివి. యువరాజా యంటివి-వైరాటీయంటివి, ఇవుడుత్తరకుమారాయంటివి ఏమైనననుము విరాట పుత్రాధమా యనుము నోటికి వచ్చినట్లు తిట్టుము. ఇష్టము వచ్చినంత కొట్టుము, నన్ను మాత్రము విడిచిపెట్టవా?

బృహ—ఎంతోనింక మంచిమాటలు పనికిరావు?

కం॥ విడనిన్ను నెక్కుమరదము।
తడసిననింక నీడ్చువాఁడ దాక్షిణ్యములే।
పొడలోపమి నీడిగి - -
బడుకొవ్విన హయముమంచి మాటలవినునె॥

(ఈడ్చుకొనిపోయి నొగలపైఁ బెట్టును) అశమీ వృక్షమున్న యెడకు రథము తోలును.

ఉత్తర—(ఏడ్చుచుఁదోలును.)

(నిష్క్రమింతురు)

[పునః ప్రవేశము. ఉత్తరుఁడు-బృహన్నల.]

ఉత్తర—అయ్యో! ఈపీనుగునెట్లు తాకుదును?

బృహ—జనములు ముట్టకుండుటకై శవాకారముగాఁగట్టిన శస్త్రాస్త్ర సందోహము కాని, యితరముకాదు. శవమైన నిన్నీపనికిఁ బెట్టుదునా?

ఉత్తర—(వృక్షము నెక్కి) సారథీ! ఘోరసర్పములే, పెను మంటలే, ఒకక్షణమున నీకత్తితోఁ జేయుపని కింతదూరము పిలుచుకొని రావలయునా?

బృహ—కుమారా! భయపడకుము. శ్లో॥ "అర్జునః ఫల్గునః పార్థః కిరీటీ శ్వేతవాహనః, భీభత్సుర్విజయః కృష్ణః సవ్యసాచీ ధనంజయః" అను మంత్రము మూడుమార్లు పఠించి అక్కడనున్న ధనువుం దీసికొనిరమ్ము.

ఉత్తర—(తెచ్చి) నీచరిత్రము చోద్యముగానున్నది. అర్జును పేరు చెప్పినంతనే, యివి సౌమ్యాకారము ధరింప కారణమేమి? యివి యెవరివి?

బృహ—కుమారా! ఇదియర్జును గాండీవము నల్లనిదియై బంగారు బొద్దులు చెక్కిన చాపము యుధిష్ఠిరునది తాటిచెట్టువలె నున్నతమై, బంగారు శాఖలు చెక్కిన బాణాసనము భీమునిది. రక్తవర్ణము కలిగి బంగారు చేపలు చెక్కిన కార్ముకము నకులునిది. నిగనిగ మెఱయుచు-బంగారు సెమళ్లు తీర్చిన ధనువు సహదేవునిది.

ఉత్తర—ఇదియేమిటిది పర్వతము?

బృహ—భీముని గదాదండము.

ఉత్తర—ఇవియన్నియు నీకెట్లు తెలిసె?

బృహ—నేను తెలియఁదగినవాఁడఁగనుక తెలిసితిని.

ఉత్తర—ఆ పాండవు లెందున్నారు?

బృహ—మన వీట నేయున్నారు.

ఉత్తర—మనవీటనా? ఎవరువారు

బృహ—రాజకుమారా!

కం॥ మాలిని ద్రౌపది కంకుం
డాలలి ధర్మజుఁడు వలలుఁడగు భీముఁడొగిన్ ।
పాలుఁడు సహదేవుఁడు హయ ।
పాలుఁడు నకులుండు మనుజ పాలకతనయా ॥

కంకుఁడే ధర్మరాజు-వలలుఁడే భీముఁడు. దామగ్రంథి తంత్రీపాలులే కవలు. సైరంధ్రియే ద్రౌపది దానికై కాదె గంధర్వనామమున భీముఁడు కీచకులం జంపెను.

ఉత్తర—భీముఁడెవరు?

బృహ—వలలుఁడే భీముఁడంటినే.

ఉత్తర—వలలుఁడర్జునుఁడంటివి-నీవు మఱచినావు-జ్ఞాపకము చేసికొనుము.

బృహ—కాదు వాఁడు భీముఁడు.

ఉత్తర—ఇంకర్జునుఁడెవరు.

బృహ—చూపెద నిటురమ్ము. (కొంతదూరముపోయి.)

(అనుబంధము 34.)

[బృహన్నలకు రూపముమాఱి క్రమముగఁ గిరీటము-శంఖము-కవచము-కేతనముఁ గల్గును.]

ప్రవేశము-అభిమన్యుఁడు (శీఘ్రమున.)

అభి—(బృహన్నలనుఁ గౌగిలించి.)

(అనుబంధము 35.)

అర్జు—తనయా! అభిమన్యుకుమారా! నెలదినములనుండి యీవీటనున్నను, నినుమాటలాడింపకుండ నిన్నాశ్లేషింపకుండఁ జేసెఁగా నావిధి.

(అనుబంధము 36.)

అభి—తండ్రీ! నీ వేమిచేయుదువు? నీయజ్ఞాతవిధి తీరిన వెంటనే నిన్నాశ్లేషింపనెంచిన నాకు నేఁడాశాపరిపూర్తియయినదే పదివేలు నా పెద్దతండ్రులు పినతండ్రులు మాఱువేషముల ధరించిరిగాక, వారిచాతుర్యములేక నీకీతెఱంగెట్లు వాటిల్లె

అర్జు—కుమారా! ఇది ఊర్వశి శాపమున నింద్రుని యనుగ్రహమునఁ గలిగిన వేషము నీతో మాటలాడు వేళఁగాదు వైరివర్గము మఱియించి పసిఁ జాక్రమించె కదుపు బెట్టింపవలయు.

అభి—నేను బాణాసనమే సిద్ధపరచియున్నాను. నీకు శ్రమయేల నేనుపోయినత్తును.

అర్జు—కుమారా! నీవంతేకుఁ జాలుదువు

[ప్రవేశము-సేవకఁ వేగమున.]

సేవక—ఉత్తరరాజేంద్రా! కౌరవసైన్యము, రధికులతో నేతెంచి పట్టణమంతయుఁ గల గుండువెట్టుచున్నది.

అర్జు—తనయా! ఇది యీ కురురాజు దుర్యత్నము. పొమ్ము నీవు వీటికి అసైన్యము నటుమాడుము.

అభి—(సేవకునితో నిష్క్రమించును)

ఉత్తరు—(స్వగతము) ఏమి చోద్యము! ఇతఁడర్జునుఁడా? ఈబ్రాహ్మణుఁడర్జునుఁడా? ఆహా! ఇతనితో నేనేమేమో మాటలాడితినే—(ప్రదక్షిణ నమస్కృతి)

అర్జు—(ఉత్తరుని లేవనెత్తి) కుమారా! నేనన్యుఁడఁగాను

ఉత్తరు—విజయా! నేఁడెట్టి సుదినము

(అనుబంధము 37.)

మహాత్మా! చిరకాలమునుండి నాకొక్క యభిలాషముకలదు నీపదిపేరులు నీకెటుగలిగినవి

అర్జు—కుమారా! తెడవద్యోడు. శత్రువులపేరు తొలుతలేకుండజేసికదా నాపేరుఁ జెప్పికొందును. సారథికమ్ము లెమ్ము

ఉత్తరు— (నొగలపై కూర్చుండును)

అర్జు—(శంఖధ్వనిఁ జేయును)

ఉత్తరు—హా! (యని మూర్ఛిల్లును)

అర్జు—(ఉత్తరుని లేవనెత్తి-)కుమారా? శంఖారావమెప్పుడును వినవో.

ఉత్తరు—ఇదేమి-శంఖము-పిడుగుపాటునఁ గలుగునటు మయ్యెఁగదా!

అర్జు—కుమారా! ఇంకఁబోవనిమ్ము

(నిష్క్రమింతురు.)

(వెనుకయవనిక నెత్తగా)

ప్రవేశము. భీష్మ-ద్రోణ-కృప-అశ్వత్థామ-దుర్యోధన-కర్ణ-దుశ్శాసన.

ద్రోణ—(భీష్మునితో నేకాంతమాడి) ఔరా! వీడర్జునుఁడగుటకు సందేహమేమి? పదమూడు సంవత్సరములు బాణప్రోషణ తుష్టిరయి యుంగక, బూచిపట్టి మొగిలినుండి వెలువడివచ్చు మార్తాండు చందమున, బూదియూదిన వెలుఁగు జాతవేదుని భంగి వెలుఁగొందుచునధిక తేజోవిఖ్యాతుఁడై యజాళిపైవచ్చు శార్దూలము కరణి, కుంజరయూథములపైఁ బాఱుతెంచు సింహకిశోరము కరణివచ్చువాఁ డర్జునుఁడె వానితోఁ బోరాడు సమయముగాదు ఊరక పనిమానిపోదము.

కర్ణ—ద్రోణాచార్యా! నీకుఁ బాండవ పక్షపాతము వదలదు. వాఁడర్జునుఁడైన నంతియే చాలును. వానినుక్కడంచి వానితండ్రినిఁ జూడబంపెదను.

దుర్యో—కర్ణా! నీ మాటలు రుచికరములు. వాఁడర్జునుఁడాయెనా మరలఁ బండ్రెండేండ్లరణ్యమునకుఁ బంపెదను. ఇతరుఁడాయె నామద్బాణ పరంపరలఁ జూర్ణము చేసెదను.

ద్రోణ—ఆహా! కనులకు మిఱుమిట్లు గొలుపు నిలుకడఁగాంచిన మెఱుఁగుఁబోలె వెలయుఁగా యీకిరీటికాంతి? రోదసీతలమంతయుఁ బటాపంచలగునట్లుచేసి కర్ణకు వారములఁ బగల్చెఁగా నీశంఖరవము? తేఱిచూడ రాకుండ వేఁడిమైన మించికపిరూపమూనిన చండభానునిఁబోలె వెలసెఁగా యీకేతనవైభవము? కల్పాంత దీర్ఘనిర్ఘాత రావముపోలె వెలసెఁగా యీ ధనుష్టంకృతి? ధరాతలమున కేతెంచిన నాటన్మహా నటునిఁబోలెఁ జూడ్కికి ప్రేఁగై తోఁచెఁగా యీపురుషుని విభ్రమము? అది యేవాసవుఁ డిచ్చిన మకుటము? అయ్యది యేకపికేతనము? అయ్యదియే దేవదత్తము? అల్లదియే గాండీవము? వాడే సమరాభీలవిరోధిశిరః ప్రహారకుఁడైన కదన మృత్యుంజయుండు. వైరిసేనామహాటవీధనంజయుండు ధనంజయుండు ఈ వీరవరునితోఁ గారణము లేని కలహమేల?

దుర్యో—ద్రోణాచార్యా! మనము వచ్చినపనియేమి యిప్పుడాడు మాటలేమి? పాండవులు గుఱుతింపఁగదా సుశర్మనయ్యెడకుఁబంపి మనమిందువచ్చుట. సమరమున బోరాటించి మనమీ వెడమాటలతోఁ గాలయాపనము సేయనేల? యుద్ధమునకు నిలిచెనా వాఁడర్జునుఁడగుఁగాక నేను వానికి దహనుఁడనయ్యెదను. అయ్యో! విన్నవారు నవ్వుదురని యించుకైన గణింపక యీద్రోణాచార్యుఁడు నాయెదుటఁ దుచ్ఛవైరిం గొండఁజేసి ప్రశంసింపవచ్చునె? నాకు సిగ్గగుఁగద.

అశ్వ—దుర్యోధనా! నీవు శౌర్యాగ్రేసరుఁడవు నీ నిన్ను ప్రశంసచేసికొనఁదగుదువు ఈ ద్రోణాచార్యుఁడు కపటముధుకుఁడు నిన్నెఱిఁగినవాఁడు కాఁడు కావున నీకాడెను నీవు మహాయోధుఁడవై భీమయుద్ధమ్మునఁ బాండవుల జయించి వారిని నిర్వీర్యులఁ జేసినందున, పాండవులకుఁ బోయిరి. సుప్రవేటునకుఁ దాళలేకయే, భీముఁ గీటంబడి కోఁనుద్యోగించెను విషాన్నము దినిపించినఁ జావనుద్యమించెను నీవు కరుణాస్ఫూర్తివై వారిరక్షించితివి పాండవులు సనాతనముగలయంగును గలువరించెదరు అతిప్రీతులై ప్రాణములనైనఁ బాయుదమని యొకలక్కయిల్లు నిర్మించుకొనియందుఁ గిన్నిఁబెట్టించుకొనిరి నీవేకదా, జలయూఖహిమంబున వారిఁ బ్రోచితివి. నీవుఘోష యాత్రకుఁబోయినపుడు, ఈయర్జునుఁడు చిత్రసేన గంధర్వునిచేఁబట్టువడి, సర్వైహికాశలు మానియుండెను కృపాపరుండవై తప్పించితివి. నీ దాక్షిణ్యమును, నీనిర్లోభత్వమును, నీపరోపకార పరత్వమును నీకరుణానియతియుఁ గలి రాజైన నతింపఁజాల్గఁడు, నీకంటె ప్రశంసనీయుఁడు నీమామ శకుని

మీరిద్దరు దేనిసాధింపఁజాలరు? మహాశక్తి సమన్వితులైన యీపనుగురు గోరక్షకులను నేఁడే ఘోర యుద్ధమున జయించిన యేకాకియర్జునునకొక లెక్కయా? వాఁడేమి గాండీవమున బాణములు వేయునా? మహాస్త్రములు వేయునా? దుగదచ్చుబారలు. పాచికలతో వేయును

కర్ణ—ద్రోణపుత్రా! రాజరాజుని మాటలాలించి వాడవలయు? రాజేంద్రా! యుద్ధమునకు వచ్చుచు నీవీబాపలనేల తోడ్తెచ్చితివి? భోజనాదుల యన్నవము చెలువు వారుగాక యుద్ధమాడువారా? ఆర్యులారా! బ్రాహ్మణోత్తములారా! మాకు నమస్కృతులు. మీరేమియు యుద్ధమాడవలదు. ధనువుపట్టవలదు. మమ్ముఁ దెగనాడకుండినదే పదివేలు. సౌఖ్యముగఁబోయి భుజింపుఁడు మమ్మాశీర్వదింపుఁడు.

అశ్వ—కానిమ్ము! నిను నేఁడు క్షోత్రఁగాఁజూచెదమా? బాపలను మమ్మునేల తోడ్తెచ్చెనా? భీమాశనులఁబోలిన యర్జునుబాణ పరంపరలు నీయెడఁగాఁడి మృత్యువునకు నిన్నర్పించుచో నీకుఁ బ్రేతత్వవ్యర్థమై తిలోదకము లిప్పింప మేము రావలదో? మాకస్త్రనైపుణి యెక్కడిది? నీవైనఁజిత్రసేనునోర్చి చెఱఁబడియున్న మమ్మును దుర్యోధనుని విడిపించితివి మత్స్యయంత్రము నవలీలఁదెగవ్రేసితివి క్రూరకర్మా! సిగ్గులేక శూరుఁడనని ప్రశంసించుకొందువా? ఆద్రౌపది స్వయంవరకాలమున నీవు చచ్చియుండలేదా? పంచప్రాణము లుండెనె? చతుఃప్రాణములనిదె యర్జునబాణావళి యాకర్షించెనె? అపుడైన నెఱుఁగవైతివా? నిన్నాశీర్వదింపవలయునుఁగా? పిడుఁగులఁబోలిన నర్జునుబాణములచేఁ జావక యుండుమా? ఇదే పూర్ణాశీర్వాదము

కర్ణ—అశ్వత్థామా! నీవు బ్రాహ్మణుఁడవని యెక్కింపక యోర్చుకొనఁ దగియున్నది అయినను పరిమితి మీఱిన నీదుర్భాషణములనెల్ల నాక్షమాగుణము పేక్షచేయునని నమ్మకుము ఆచిత్రసేనుఁడు శూరుఁడె? అందున గంధర్వుఁడు వానినెవరు జయింపఁగలరు అర్జునుఁడు మాత్రము జయించెనా? అతఁడు వానిసఖుఁడైనందున యుద్ధమాడిన శాస్త్రము చేసి మానెఁగాక. అంగన నేమి పెద్ద చేసెదవు? ఇంకనాకు ద్రౌపదీ స్వయంవరకాలమునందలి కలహమున నన్నొక పతితైయొకరకమైనమేల పెంచవలయునని మానితిఁగాక నాదింపఁజాలకుంటినా? నన్నారకయేల దూషించెదవు

అశ్వ—ఓరీ! సూతపుత్రా! చిత్రసేనుఁడర్జునుని సఖుఁడైనఁగాని వారు యుద్ధమాడినరీతి చూచుకున్న నీవినవో? ఏల ప్రల్లదము లాడెదవు? ఒకసతికై యింతేలయని స్వయంవరకాలమున నర్జునుఁబోనిచ్చితివిగా? అసత్యకై యేకిదానీవంత మారముపోయినది దానికైకదా మత్స్యయంత్రముఁ దెగవ్రేయఁజూచిరిత్తవడి యాసింపఁబడినది దానికైకదా, యర్జునుతోడ యుద్ధమాడి ప్రాణావశిష్టుఁడవైనది ఏలయన్నుతె మాఁటెదవు? నీ నోరుపులియును. నీనాలుక పుచ్చిపోవును.

శా॥ ఓరీసూతసుతాధమా తెలియలేవో పాపసంభాషణం ।
బేరంజించునొ యేటిజిహ్వయది నోరే నోరుపాంచాలికై ।
పోరేయందఱు పార్థబాణతతినిప్పుల్ గాల్పఁగాఁగ్రమ్మఱన్ ।
రారె తాళఁగ లేకయీపలుకులానే కర్ణయిట్లాడుదె ॥

కర్ణ॥ శా॥ ఛీపాపా నాకిపుడాన తీవలయు నీపుణ్యే తరున్ .దుర్మృపా ।
లావున్నీచున్ కాలుపట్టి వడి నేలంగొట్టెదన్ బిట్టుగా ।
వాపోవన్ (అశ్వత్థామతో) పలుగాకిబోఁపఁడవు దుర్వాదంబులిట్లాడెదే
ఈపల్కుంకొకసారి యాడినను నీవెందుందురా దుర్మతీ ॥

దుర్యో॥ ఉ॥ తాళుఁడు తాళుఁడయ్యయను తాపము బొందఁగఁ బాడియ
నాలము సేయవచ్చు నభియాతిని జంపుటమాని క్రోధక । [య్యాపై ।
ల్లోలమనస్కులౌచు మనలో మనమే జగడంబు సేయఁగా ।
బాలిశులంచు మమ్ముఁగను వారలు చుల్కనసేయకుందురే ॥

ఇది మీకలహమునకుఁ గాలమా? శత్రువునిఁ గెడపు నుత్సాహమున నేను నేనని వెడలు సంతోషమునకుఁ గాలముకాక, కర్ణా! ఓర్చుకొనుము ద్రోణసుతా! ఊరడిల్లుము.

కర్ణ—ఈ బాడబులయీ పాలంభోక్తులవిని సైరించుట దుస్తరము. తీక్ష్ణుఁడను పేరెత్తిన బెగడుపడి ఎడకుచుఁ బ్రశంసింతురు వాఁడొక్క వీరుఁడేకదా? ఒకనికొకఁడే చాలును నేనే చాలెదను అర్జునుఁడంపు కుతూహలము నాకు మెండుగనున్నది. నేడు కాలము సమకూరినది విప్రులందరకు సెలవిత్తు

కృప—కర్ణా! ఏకుం కలిగెనింతె .బీంతనము ఎఱిఁగి యెఱిఁగి మొఱకుదనమేల? స్వయంవరము నాఁటియర్జునునే యెఱుఁగుదువుగదా ఇప్పుడాయర్జునుఁడు కాఁడు సుమా! శివునితోఁ బోరాడి పాశుపతముఁ బడసినాఁడు ఇంద్రుని మెప్పించి యర్ధాసనమునందుండి నాఁడు దివ్యకిరీటశంఖములఁబొందినాఁడు కాలకేయుని వాతకవచులనొక్కరుఁడే సంహరింపినాఁడు ఏవుసారుఁడవే? మహాధికుఁడవే? ఎలర్థమునన్న సముద్రము నీదిరాఁగలవు? ఒప్పుకొందును దావాగ్నిఁబట్టంగవచ్చు ఇయ్యకొందును. జగమునరతియ్యు నెత్తుకొనిపోఁగలవు సమ్మతింతును. మృత్యువుతోఁ బోరాడఁగలవు. ఒత్తును, కాని యర్జునుతో నొంటిపోరుదువన్న నొడఁబడనుసుమా? అది దుస్సాధ్యమైనను గాదసాధ్యము. వానితో నొంటిమార్కొన ముక్కంటియైనఁ జాలఁడు? నిబంటుతనము కుంటుపడును. అదియేల. మన మెల్లరము కలసి యనిసేయుదము.

కర్ణ—కృపాచార్యా! కానిమ్ము తినఁగల నాళ్లుతిని ధ్వంసము చేసితిరి. యుద్ధమన్నఁ జచ్చితిమందురు. మీసహాయమేమియు వలదు. శ్రాద్ధమే మీయుద్ధము! హోమగుండమే మీరణరంగము! సమిధలే మీశరాసనములు! దర్భలే మీబాణములు! ప్రాశాహుతులతోడనే కడుపునిండించుకొన్న సిద్ధము. మీకేల యుద్ధము. తిని [illegible] బాగడువారెంత పోరఁగలరు?

అశ్వ—ఇది నీకుఁ దప్పితము కాదయ్యా! నీతిరిపెంపుఁ దిండి చెప్పినను. శీడకెడు మాడుచ, నదిని బ్రదుకు శ్వానము ఎట్టివారిపైనను బోవును. అయినను దానికొక్క సుగుణముగలదు. తనపతికి మేలు గోరువారిఁ జెనకదు.

కర్ణ—రాజేంద్రా! నాకిప్పుడే యానతియ్యవలయు. యీయశ్వత్థాముని ఘోరపాపుని నాలుకఁ గోయుదును.

అశ్వ—ఓరీ! యర్జునుబాణముచేఁ జచ్చుపుణ్యము నీకు కాఁబోలు. నాపాదహతిచే నీశిరమును కాకఘూకములకు విందొనర్చెద.

కర్ణ—మదాంధా! చచ్చితివి.

అశ్వ—పలుగాకీ! నీల్గితివి.

దుర్యో—విప్రపతింసములారా! నమస్కరించి వేడుకొందును. క్షమింపుఁడు అంగరాజా! ఇది సమయముకాదు మానుము.

భీష్మ—సుయోధనా! ధర్మభంగి ద్రోణాచార్యుఁడాడె, ప్రతిష్ఠాపితుండైన పుత్రు బోలిన స్వక్షీయ శిష్యుం బ్రశంసించుట నేరమా. ధీరగుణము కలవాఁడు వైరికైనను బ్రశంసింపఁదగినవాఁడు. ఈయశ్వత్థామ సమయోచితాలాపములాడె ఇంగిత మెఱిగినవాడు గదా. కృపాచార్యుఁడు స్తోత్రార్హరాజపతి యుక్తివచనం బుగ్గడించెను పొగడఁదగినవాఁడు. పెద్దలను ఆచార్యులనువారు నన్యోన్యములు అట్టి స్నేహకారణమును లేక దేశకాల విచారము వింతైనఁ జింతింపక అవివేకమింపైన గణించక స్వజాతియోగ్య పరుషభాషణములఁ గర్ణుఁడాడెను. సజ్జనభాషణమును ఆత్మగర్హణమును, ఆత్మప్రశంసయు నేను దుష్టస్వభావులు వినికి వెన్నతోఁ బెట్టినవియై యుండఁగయ్యమునకైపుడు కాలుద్రువ్వుమందురు. పనిమాలులు పాటించినవారికి కీర్తిసుఖములు గలుగవు

దుర్యో—మీగూరకవాఁడెక్కుడు వీఁడెక్కుడని వాదులాడెదరు ఏయుపయోగము లేక మంచిమాటలు పురద్వారనిశబ్దారణ్య వాపములు, బాంధవులెల్ల మాయందే మీ వాగ్వాదమేల

అశ్వ—సుయోధనా! నీవు మోహమునఁ గన్నుఁగానక న్నంతఃపరమూర్ఖులు రాజ్యబాహ్యులై గణింపరాని పాటుఁబడిదిన మొకయేఁడుగాఁ గాచుచున్న పాండవులు నీవలె నవివేకులగుదురా? సమయము నెఱుఁగక వారెల వెలుఁగడియొదరు.

దుర్యో—పరుషభాషణము నీజన్యము. ఊరకుండుము. భీష్మాచార్యా! ఈకాల నిర్ణయము నీవొనర్పవలయు.

భీష్మ—నేనపుడే గణించియున్నాను. నిన్ననష్టమితోడ నేవారి యజ్ఞాతవత్సరము కడ తేరినది. అకటా! ధర్మదేవతయాకృతిఁగాంచి నిలిచినట్టు లీధరాతలమున వెలుఁగొందుధర్మనందను పోష్యమునసున్నవారు సమయభంగమొనర్తురే! సుయోధనా! వారితోమనమేల యింక సంధి కార్యము నడుపరాదు.

దుర్యో—అమాట లిపుడుండనీ-మనకార్యము చూచికొందము. పోవుదము.

ద్రోణ—అహా! ఏమి యీగాండీవి విశోదండ పాండిత్యము. నాపాదములయందు బడి నమస్కరణ సూచకములగు రెండమ్ములను చెవులు సోకీసోకని భంగిఁజిరవియోగ కారణకు శలప్రశ్న సూచక, బాణద్వయమును వేసియున్నాఁడు.

కృపా—నాకునట్లె.

అశ్వ—నాకునట్లె

భీష్మ—నాకునట్లె.

(అందఱు నిష్క్రమింతురు)

పునఃప్రవేశము-ఉత్తరుఁడు-(సారథి)-అర్జునుఁడు.

అర్జు—ఇట్టిట్టికేతనముల వారిట్టిట్టివారని నేను చెప్పిన గుఱుతులన్నియు జ్ఞాపకముననున్నవియా?

ఉత్త—ఉన్నవి విజయా! నాకు భయమేఁదంలేదు ఎన్నైన ననిపోయుండకై ఘోర సంగరము చేయుదువు?

అర్జు—భయపడకుము చూచితివా! రాజరాజు దూరమున నరుగుచున్నాఁడు వాని విడనాడి యిక్కడివారితో మనకేమి ప్రయోజనము అక్కడికేపోవలెను

(వెనుక యవనిక నెత్తిన దుర్యోధనుఁడు కనుపించును.)

అర్జు—సుయోధనా! ఏవేల యుద్ధమునకు వచ్చితివి? వచ్చినవాఁడవు ఇట్లేలపోయెదవు? ఓహో! పశువులఁదోలుకొని పోయెదవా అంగనకైనను తగవా? ఇది యుద్ధభూమి సుమా!

దుర్యో—ఏలయింతమాటలాడెదవు సమరభూమినినీవచూచినావో? చక్కఁగ యుద్ధమునకు నిలువుము. నిన్నుజయించి చెండాడెద

అర్జు—యుద్ధమునకు నిల్చెదఁగాక కొన్నిమాటల వినుము. దానిపై నీవు యుద్ధము

సీ॥ నానాఁటనంత కంతకుఁ బెల్లు పెఱిగిన
క్రోధానుభూత విరోధిగరిమ।
నీలాంబరుని శిష్యపాళి నెల్లను
మేటివీవన్నయతుల సంభావనంబు।
మోహనాంగిని సభ ద్రోహంబ
నకడీలు పడపుట్టు మొలుచుకట్టుడి తనంబు।
ఆరభిదురపాణి యానందమున
ఘోషయాత్రకేతెంచిన యధికగర్వ॥

గీ॥ మారయసమాప్తిగనుటకేఁ దారసిలితి।
సమయమిట్టిది గలుఁగుట సాధ్యమెందు।
కలఁగిఫారకి భూపాల నిలిచితేని।
బూనియివియెల్లఁ దీఱ్తునీయానసుమ్ము॥

ఇది కదనరంగముగాక పాచికెలాటకొాదు. స్వభుజాబలము నమ్మియుండఁజనుఁగాక శకునికైతవోపాయము పనికిరాదు మర్మములఁ జీల్చెడు నశని బాణములు కాక సొమ్ములందిచ్చెడు దుగడచ్చిబారలుకావు ఇందువైరి నర్మభేదనం బొనర్పనచ్చుఁగాక యబలకట్టిన ఫుట్టమొలుమటకాదు. ప్రహతగజతురంగ పదాతిజననిర్గళ దస్రవారి పూరంబున మునిగి తేలుటఁగాక నమ్మినబంధువు నట్టేటఁ ద్రోయుటకాదు. జ్వాలానలముల పరవాహినిఁ గాల్చుటఁగాక లక్కయిల్లు మండఁజేయుటకాదు. కంకి గృధ్రాదులకుఁ బ్రతివీరుల మాంసక   ఁసేయుటకాక తోబుట్టువులకు విషాన్నమిడుటకాదు.

దుర్యో—"శ్వేతంకో పెనపూఁ యేత్" అనులోకోక్తి నెఱుగని పాడను కొను ఇపుడు నిర్యాణఁ జేతకాని వెఱియాఁచులాలుకాక వేఁగునా! ఊరక యుద్ధమాడుము.

అర్జున—అయిన నాయితమగుము

ప్రవేశము (త్వరితగమనమున, భీష్మ-ద్రోణ
కృప-కర్ణ-అశ్వ-పదాతులు)

అర్జు—ద్రోహులారా! ఈ సమ్మోహనాస్త్రమును దాలుఁడు. (వేయును)

అందరు—. (మూర్ఛిల్లుదురు)

ప్రవేశము—అభిమన్యుఁడు.

అర్జు—కుమారా! పట్టణమున నేమాయెను?

అభి—అందలి సైనికుల నెల్లనుక్కడంచి వచ్చితి.

అర్జు—ఉత్తరా! నీచెలియలి బొమ్మ పాత్తికలు కైకొనుము.

ఉత్తరు—(పోయియందఱి యాభరణములు బట్టలుఁగైకొనును.)

అర్జు—ఆవైపుననున్న భీష్మునొద్దకు మాత్రము పోకుము. అతనికీ యస్త్రము బాధలేదు.

ఉత్తరు—అయ్యో! మిగిలినవారునట్లే మేలుకొన్న నెట్లు?

అర్జు—శంకింపకుము.

ఉత్తరు—వీరినందఱినిపుడే నాయస్త్రమున సంహారింతునా?

అర్జు—వలదు.

ఉత్తరు—అర్జునా! ఈగురుద్రోణ కర్ణదుశ్శాసనుల శేక దామిమ్మింత చేసినది. (వారి ముగ్గురికంఠములకు బ్రాఁదుఁగట్టును.)

అర్జును—ఇంకఁ దెమ్ము.

ఉత్తరు—(తెచ్చి) అభిమన్యుకుమారా! ఈయాభరణముల నవుఁగైకొనుము

అభి—(తీసికొనును)

అర్జు—ఇంకఁ బోవుదము. ఉత్తరా! [illegible] తెలియఁ జెప్పకుము.

(నిష్క్రమింతురు)

శ్రీ

బృహన్నల నాటకము.

పఞ్చమాఙ్కము-ద్వితీయరంగము.

ఉత్తరనగరు.

ప్రవేశము: ఉత్తరుడు-ఉత్తర

ఉత్తరు—చెలియలా! ఇదిగో నీవు కోరినబొమ్మ పొత్తికలంబరములు.

ఉత్తర—అన్నా! శత్రుసభలో నెవ్వడో మహాప్ర
దున, ఒయ్యను చెకూరెనని చెప్పితివంట? ఆమహా

ఉత్తరు—(నవ్వి) నీకెందుకు లెమ్ము

ఉత్తర—అయిన, నీవేమియు తెలిసితివా?

ఉత్తరు—(నవ్వును)

ఉత్తర—ఆహా! ఒక్కరుడవే కౌరవసేన నెల్లచెక్కాడితివి! [illegible]
పుణ్యమేకదా?

ఉత్తరు—నన్నేలయింత ప్రశంసించెదవు? ఆకౌరవసేనయెంత? ఆమాటలేల నాకాయా
సముగ్రమున్నది

ఉత్తర—అదియుండనీ? బృహన్నలయొక్కడ?

ఉత్తరు—నేనుముందువచ్చితిని బృహన్నల రాత్రికి వచ్చును.
([illegible])

[ప్రవేశము—అభిమన్యుడు రాజవేషమున]

ఉత్తర—[illegible] ప్రాణోత్తమా! [illegible] రాజవేషము [illegible]

అభి—బాలామణీ! ఈభోగములు [illegible] కోరుము ఈపటము [illegible] కోరుము

ఉత్తర—వజ్రవైడూర్యాగులతో సమానాల్యములుగా నన్నే ఈపటమొక్కడే.

అభి—దీనిలోనున్న వారిఁగుఱుతింపఁగలవా ?

ఉత్తర—(చూచి) ఏమిది ? కంకభట్టయు వలలుఁడు రాజవేషములనున్నారు. ఇతఁడే వఁడు ? బృహన్నలతోఁడ బుట్టువా ? ఇందెవరో యిరువురు మనోహరాకారులున్నారు. ఇక్కడ సైరంధ్రియున్నది. ప్రక్కన నింకెవ్వరో మోహనాంగి యున్నది. దీని ప్రక్కన నెవ్వరో సుందరుఁడు (అభిమన్యునిఁజూచి) ఆహా ! నీవేయున్నావు. వీరెవరు ? సైరంధ్రిప్రక్కనున్న యామె యెవరు?

అభి—ఈయమ యతని భార్య.

ఉత్తర—బృహన్నలతోడఁ బుట్టినవాని భార్యయా?

అభి—అతఁడు బృహన్నలతోడఁ బుట్టినవాఁడు కాఁడు బృహన్నలయే-అతఁడే యర్జునుఁడు.

ఉత్తర—ఏమాశ్చర్యము ? వీరెవరు ?

అభి—నకుల సహదేవులు.

ఉత్తర—ధర్మభీములేరీ ?

అభి—వీరే.

ఉత్తర—కంకవలలురా ? వినోదమా ?

అభి—యువతీ నేనుహాస్యమాడుదునా ? పాండవులందరిట్టి ప్రచ్ఛన్నరూపమున మీ వీటనే యుండినారు.

ఉత్తర—ద్రౌపది !

అభి—సైరంధ్రి

ఉత్తర—ఏమిసుదినము ! వీర లెవరు వ్రాసిరి ?

అభి—నేనే.

ఉత్తర—ఈమె యర్జునుభార్య యంటివికా ? సుభద్రయా?

అభి—అవును.

ఉత్తర—ఆమెప్రక్కన నిన్నేల వ్రాసికొని యున్నావు ?

అభి—తల్లియొద్దఁ గొడుకుండరాదో ?

[illegible] ?

అభి—అభిమన్యునికి సుభద్రతల్లికాదో?
ఉత్తర — (సిగ్గునలేచి పోవును.)
అభి—(చెయిపట్టుకొని)

(అనుబంధము 38.)

అభి—సతీ ! నా పేరుఁ జెప్పినంతనే నీకు సిగ్గల ?
ఉత్తర—నన్ను విడువుము పెద్దలున్నారు.

క॥ నేను పరాధీననునా !
దానను గాదన్న వాఁడతలితండ్రులికన్ ।
మానవ నాథకుమారక ।
నా నేరములెల్ల మన్ననము సేయఁగదే ॥

ఉత్తరు—(తుమ్మును)
ఉత్తర—ఎవరో వచ్చుచున్నారు (విడిపించుకొని పోవును.)

అభి— (నిష్క్రమించును.)
ఉత్తరుఁడు— (ముందరికివచ్చి)

(అనుబంధము 39.)

భళిరే ! మాతండ్రి కోరిక నెరవేరెను. అర్జునితోడిసంభోగము—కాదుసంబంధము కూడకలిగె. ఇపుడేపోయి కాలరుద్రునియుద్ధమునకుఁ బిలిచెదను

(నిష్క్రమించును)

బృహన్నల నాటకము.

పఞ్చమాఙ్కము-తృతీయరంగము.

విరాటమందిరము-ప్రవేశము-కంక, వలల అర్జున దామగ్రంథి-తంత్రీపాల.

వలల—అర్జునా! చూచితివా యీ ధర్మజు తన్నేమిచేసియున్నాఁడు. బృహన్నల సారథ్యమున నుత్తరునకు జయముగలిగెనని యన్నమాత్రమునకే యాడుచున్న పాచికలం గొని మోమున వేసెగా ఈ విరాటుఁడు! యిట్టిమహాత్ముని యహింసక మానవచ్చునే?

కం॥ జంభారి కాచెనేనియు।
శంభుఁడు రక్షించెనేని చంపెదఁ గనుమా।
శుంభద్గర్వాయుతసం।
రంభంబింపార మత్స్యరాజాధమునిన్॥

వలల—నా భాగ్యమున నిపుడే చూడ్కిమూసెగను

[illegible]—అంత లాలా! ఊరడిలుము. ఈ ధర్మాత్ముని సదనమున నిశ్శంకముగ మనమీ [illegible] [illegible]

[illegible]

[illegible]॥ ఏకూాపంబున సునికి [illegible]।
[illegible]
[illegible]
[illegible] నలజే।

తొలుత సుశర్మ నోడించి వచ్చినాఁడునైన తనిమానవ [illegible] సద్గతో [illegible] యది. సమరభీరుఁడైన తనయుత్తరుఁడు భండన ప్రచండులైన కౌరవులనెల్ల జయించి వచ్చినాడన్న చెప్పగూడదని యానతిచ్చిమున [illegible]ంగి మేను మఱచినాఁడు మేనెఱుఁగమిఁ జేసినది నేరమగునా? అతని నేలనవ్వవలె. మనోదార్ఢ్యవంతుగ్గల నేనే అర్జునా! నీవు కౌరవులగెలిచితివన్న, నబ్బుచే నోడకుండుఁగిక, రాజానకు మాఱాడి నిన్ను

భీమ—నీమాటల నాకూరటం గలుగదు. ప్రతీకారము యోచింపనేవలయు.

అర్జు—మనమందరము, నిజవేషముల విరటుని కెఱిగించుకొందము.

ధర్మ—అప్పుడతఁడు క్షమాపణము జెప్పికొనకున్న కలసిన భంగిఁ జేయుదము.

[ప్రవేశము-అభిమన్యుఁడు.]

అభి—(స్వగతము) ఆహా యిక్కడ చేరియున్నారా ? (ప్రకాశము) పిన్నపెద్ద తండ్రులారా మన్నింపుడు (నమస్కరించును.)

అందరు—(ఆలింగనముఁ జేసికొందురు.)

ధర్మ—అభిమన్యుకుమరా! మాదుఃఖము నేమనిఁజెప్పుదుము. పేరులబోగొట్టికొని హీనసేవకు నిలిచినదిగాక ప్రాణబంధువులజూచినను మాటలాడింప కుండనట్లు జేసినది.

అభి—తండ్రులారా! మీరు నాకుఁజెప్పవలయునా ! మీకిట్టి దుఃఖస్థితివచ్చినందుకై యెంతయో దుఃఖించితిని ఆహా! మీరెంతపరిభవము నొందితిరి.

అర్జు—కుమారా! ఊరడిల్లుము. ఏడుపున్నకాలమునందంతయు నింతదుఃఖము గలుగదయ్యె. ముందున్నదె, దానినెట్లు మీరవలయునని యోచననిండియుండె ఇపుడంతయు కడచనిన పిదపగదా చెప్పరానిదుఃఖ మావటిల్లుచున్నది

ధర్మ—చింతించి ప్రయోజనమేమి ? ఊరడిల్లుఁడు

(యవనిక దిగఁజారును)

శ్రీ

బృహన్నల నాటకము

పఞ్చమాఙ్కము-తురీయరంగము.

ప్రవేశము-ధర్మ-భీమ-అర్జున-నకుల-సహదే
అభిమన్యు (సింహాసనమున.)
ప్ర|| విరాట-ఉత్తరుడు.

విరాట—(వారినిజూచి,) కంకా! ఇదేమి దుష్కృతి? సింహాసనముం నారోహించి యున్నావు

అర్జు—

(అనుబంధము 40.)

రాజేంద్రా! ఈ మహాత్మున కీకంకనామము చిరంతనము కాదు. ఇతండిందు వంశాబ్ధిసోముండు-సత్యవ్రతైక భూషణుండు. జగద్విదిత ధవళయశోవిలాసుండు. పాండు రాజాంగనాదిమ కుమారుండు రాజసూయ మహాధ్వర సోమయాజి. ధర్మనందనుండు యుధిష్ఠిరుండుసుమా. అజ్ఞాతవిధి నిర్వహింప నీయెడం గంకసన్యాసిగనై వర్తించె.

విరాట—ఏమిమాట ఇతండు ధర్మజుండైన భీమార్జున మాద్రేయులును, ద్రౌపదియు నేరీ?

అర్జు—ఒకహిడింబ బకాసుర ప్రాణాపహారుండౌ కిమ్మీర నిషూదనుండు. పరార్థ్యైకదండ గదాయుధుండు మహాబలసంపన్నుండు ఇతండేసుమా నీయెడ వలలాఖ్యానమున వంటవాండై పులి సింగములతో జెట్టిల గమితో బోరాడుచుండిన వాండు ఇదిగోసుమా మహావీరులు తపనాధిక తేజస్సామ్రాజ్యులు మాద్రీసుకుమారులు కుంతియొంటరియై శుశ్రూష చేయునారలు సుశర్మతోడి యుద్ధమున నీకుం జేయూత నిచ్చిన యుద్ధారులు మహా బలశాలులు నీయెడ దామగ్రంథి తంత్రీపాలురను పేళ్లం గోసేవకులై యున్నవీరలు.

రాజేంద్రా! సుదేష్ణాంతఃపురమున మాలినియను సైరంధ్రియై సేవలొనరించుచుండ తనపైం దుర్మోహము గలిగి పరిభవించిన కీచకునకు వాని యనుజులకును మృత్యుదేవతపోలె విలసిల్లి వారినందరిని నీబకారిచేగూఢ వృత్తిం జంపించిన ఈతరుణియే ద్రౌపది.

భీముడు—మహేంద్రు నర్ధాసనమున వెలసియుండినవాఁడు, అప్సరోవధూమణియగు నూర్వశితానే మోహించి పైఁబడినను వలపనిన జితేంద్రియుఁడు, ఈశ్వరునితో బోరాడినను వెనుకడఁడను దివ్యాస్త్రవేది, చండగాండీవ కోదండ పాండిత్యవిలాసుఁడు. మఱి నిన్నఁ గౌరవానేకమంతయుఁ దానొక్కఁడ చక్కాడిన వీరశేఖరుఁడు శాపవశమున బేడితనమున బృహన్నల నామమున నిన్నాశ్రయించియుండిన సముదారి తర్జునుండగు నర్జునుండితఁడే సుమా

ఉత్తర—నిన్న నీమహాత్ముఁడు తనపేరు చెప్పవలదన్న మ్రానితిని నాకు జయము నొసంగిన మహానుభావుఁడితఁడే. ఇందుచూడుము. తండ్రినిమించిన కుమారుఁడు. ఎందును గొఱవడని రణభీషణుఁడు భోగజితశతమన్యుఁడు. సుగుణమాన్యుఁడు. ప్రత్యక్ష నిహన్యమానజన్యుఁడు. అభిమన్యుఁడు.

విరాట—ఆహా! ఏమినాపుణ్యము ఈ దినమే సుదినము. ఆహా! కంకభట్టా— కాదు ధర్మతనయా! నీకెంతయు నపరాధముగావించినాఁడ స్వీయబలప్రౌఢిమ యిట్లుండఁగా పెట్టనికోటలవలె విలసిల్లుతమ్ములచె పరిరక్షితుఁడవగు నీకాకాలరుద్రుఁడైన చిన్ని జీఱు చేయ నేరఁడుగదా? అట్టివో నేను నీమోమున రక్తధార లొలుకునట్లు చేసితినే నన్నుఁబరిపాలింపుము (నమస్కరించును.)

ధర్మ—విరాటరాజా! నీవేమొనర్చినాఁడవని యిట్లు ప్రార్థింపవలెను. నిగర్భవాసమున, నేవత్సరమంతయు నుండి పాలింపబడితిమి వాదమున గలిగిన కోపమున నీవు శిక్షించుటనేరమా? రాజువగు నీయెదుట మాఱాడినందున నేనొక ధర్మమునకు వెలితియయ్యె నాకాశిక్షతగినదే అదియుఁగాక, జూదమువలన నంత రాజ్యమునోడి శ్రమకునోర్వని పిన్నతమ్ములను, రొంపెకి స్నెఱుఁగని యిల్లాలిని నాతోగూడ నింత వందురింపజేసి, అట్టిదుస్థితి నుండియు, మరల, మరల, జూదమాడు నభిలాషగలనన్ను అంతగాదిక నెంతశిక్షించినను కొఱఁతయే. నీవు నాయెడ నిట్లు స్వాతంత్ర్యము జూపుట ప్రేమము వెల్లడి జేయుఁగా

కం॥ ఏపారమమ్ముఁ జేకొనిఁ,
భూపా యీవత్సరంబు భూరికృపాచేఁ,
గాపాడితి నన్నింకఁగాఁ!
బాపంబగుఁ గోరె ధరణి పాలకచంద్రా॥

విరాట—స్వామీ, ప్రాణమునఁ నా కీదియుఁ బోవదు అభిమానియ్యవలయు

(నమస్కరించును)

ధర్మ—రాజేంద్రా! త్రికరణశుద్ధిగా నాకుఁ గసలులేదు ఏబాసయైనఁ జేయుదును. నీవేమిచేయ మన్నఁ జేయుదును.

విరాట—ఏమిచేయుమన్నఁ జేయుదునని వచనమిచ్చినందున సాహసించెద. ఈ యభిమన్యునకు నాకూతు—నుత్తరు పాణిగ్రహణ మొనరింపనొడఁబడి.

ఉత్తరు—చక్కెరచల్లి పాల లోచింది నట్లాయెను.

ధర్మ—ఉత్తరా! అదియేమి?

ఉత్తరు—అభిమన్యుని మోముఁజూడుడు.

అభి—(లజ్జించును)

విరాటు—విరియువురికి నప్పుడే మోహామంకురించియున్నదా?

ఉత్తరు—అంకురించియున్నదా? అంకురించి, పెఱిగి, పెట్టై, శాఖలతో నిండి విజృంభించు చున్నయది.

భీమ—అట్లైన మిగులమేలాయె

ఉత్తరు—అవృక్షము పదినెలలలో ఫల మగుటకు నేనుత్తరవాదిని.

ధర్మ—అభిమన్యూ.

అభి—(లేచిపోవును.)

ధర్మ—విరాటరాజా! ఇంక సంశయమేల? నీబాంధవ్యముగలుగుట నాపుణ్యముగదా.

విరాట—సేవకా! మాయుత్తరనుబిలుచుకొని రమ్ము.

[ప్ర. ఉత్తర].

ఉత్తర అభిమన్యులకు కల్యాణము జరుపుదురు.

మంగళము పాడుదురు.

(అనుబంధము 41.)

యవనిక దిగజారును.

బృహన్నల నాటకము సంపూర్ణము.

శ్రీ

బృహన్నల నాటకము.

ఉత్తర రంగము. The Epilogue.

[ఒకానొకనటుడు ప్రవేశించి.]

ద్విపద—శ్రీరాజితమ్ముబుధ చింతితదాయ
కారూఢివెలయుబృహన్నలచరిత
మాలకించితిరెమ హాజనులార
చాలనీపాండవ చరితంబుఁగన్నఁడు. 4.

అలఘుగుణాధారులై యుండితమకు
నలనందనందనుం డనుఁగుగానుండి
యొకనాఁటిజూదాన నుజ్జ్వలబహుళ
సకలసంపదలను చయ్యనఁబాసి. 8.

పదియును రెండేండ్లు వనమునఁబడిరి
అదిగాక యొకవర్ష మజ్ఞాతభంగి
విరటుని మ్రోలస్వవేషముల్ మాని
గురునీచవృత్తులఁ గొల్వుండిరకట. 12.

ఘోల్లాగుపగజెంది రేమనవలయుఁ
గాల్పంబుదరియింపఁ గారాద్రిసుంధి
నాకేలకౌరవ్య వరులన్నుగనుఁడు
వారిచందముఁజూడఁగ బరమాద్భుతంబు. 16.

పరశురాముని బాహు బలమహోద్దామ
తిరుగంగఁదోలిన ధీరుండొకండు
అరుదుగానస్త్రవి ద్యలకుమగండు
గురుతేజుఁడగుధను ర్ధరుఁడొక్కరుండు.

అతనికంటెనుశూరుఁ డతిరథశ్రేష్ఠుఁ
డతులవిక్రముఁడుకృ పాచార్యుఁడొకఁడు
నిటలాక్షునంశ జన్మించినయట్టి
పటుబలుండాహవ భర్గుండొకండు.

తేజంబుననుదిక్కు దిక్కులనెల్ల
రాజరాజనుపేరఁ బ్రబలెనొకండు
అతిమించియర్జును ననిఁగూలవైతు
వెలిపేదియనుమేటి విలుకాఁడొకండు.

పోటునయమునైన బోరిప్రచ్చఁగడఁగు
పోటరివిలుకాండ్రు పోరిఁబెక్కువేలు
అంతటివారొక్క యర్జునునోర్వ
నెంతయుఁజాలక యిటుక్రిందఁబడిరి

యీలాగయిననింక నేమనవలయుఁ
గాలంబుదరియింపఁ గారాదుసుండి
ఈకీచకునిగంటి రేజనులార
పాకారికైనను బ్రతియగువాఁడు.

ఘనబాహుబలధుర్య కంజాప్తశౌర్య
జనదద్రిధైర్యకీచక వర్యయనుచు
భూజనంబులుసర్వ భూములఁబొగడ
రాజన్యులరులని రంతరమివ్వ.

దారుణంబుగవసుం ధర నేలినాఁడు
వీరశేఖరుఁడంచుఁ బేరొందినాఁడు

భీముఁడొక్కఁడుదక్కఁ బృథివి వేఱొక్కఁ
భూమీశుఁడతనితోఁ బోరాడఁగలఁడె 44.
పరసతీమణిభంగ పఱచినపాప
భరమునమతిఁదూలి సరశక్తిసాలి
ప్రాభవగతిమాలి పడియొంగాకున్న
నాభీముఁడైననే మతనికిసెదురె. 48

దుర్మార్గప్రవృత్తి బద్ధరోమహామత్తి
ధర్మనందనురాణి తలిరాకుబోణి
నలఘువిలాసహేమా మాయతనాస
న్నళికుంతలాళిన త్యధికపాంచాలి. 52.

నెటుబాధచేసెనీ హీనకీచకుఁడు
కటకటాతలపోయఁ గారాదుగాదె
తుదకుఁదానేమిసంతోషంబుజెందె
తుదలేనిదుర్బుద్ధి తోఁదానెవ్రమ్మదె. 56.

ఈబహుబలధుర్యుఁ డీయస్త్రవీర్యుఁ
డీబలాహకధైర్యుఁ డేమాయెనకట
యీకీచకునిభంగి రేయియిట్టులుండ
లోకులనోరులనాలోచింపవలెనె. 60.

అపకీర్తియొకటిపాయనిపాపమొకటి
యుపతాపమొక్కటీ యుసుదుఃఖమొకట్టి
పరిభవమొకటిప్రాభవహానియొకటి
చిరభీతియొకటిహెచ్చినవైరమొకట్టి 64

ధనహానియొక్కటి తనహానియొకటి
ఘనభయంకరనర కంబెయందొకటి
అతికామమునరావణాసురుఁడీల్గె
కీర్తినిందుదలపోయఁగీచకుఁడీల్గె. 68.

కావునధరపర కాంతలమీఁది
భావమెన్నఁడుగాని వలవదుసుండి
ఈకీచకాధము నీక్షించుకంటెఁ
బాకారిసుతునింత పరికింపవలదె. 72.

మాయురేయింతటి మహిమంబుభూమి
నేయెడనైనఁబ్ర తీక్షించినామె
ప్రజ్ఞావిశేషులై భాసిల్లువారు
యజ్ఞయాగాదుల నడరించికాక. 76.

యేకాంతమైసిరి నీక్షింపలేరొ
భూకాంతులై యుద్ధ భూములఁజేరి
భీతల్లకనిచేసి పృథ్విపై నీల్గ
కేతన్విసంభోగ మెఱుఁగంగలేరొ. 80.

అమరనిరాహారులై తపశ్చర్య
లమితాబ్దములుచేసి యఖిలవృత్తముల
నిత్యసంగముల మానినవారినైన
భృత్యోహామనఁజేసి వెలయంగఁజాలు. 84.

నేవారికడగంటి నెసఁగువాల్చూపు
దీనుఁడై వేఱొక్క దిక్కులేఁదించు
నడలెదనంచుదా సోహమ్మటంచు
నెడబాయనంచునీ వేడిక్కటంచు. 88.

నాపుర్వార్థసుందు హార్యద్వేష్యుండు
ఏపంకజాననకిలదాసుఁడయ్యె
ఆమానినీమణి యామోహనాంగి
యామ్ముద్దులాడియా యలరుఫూఁబోఁడి. 92.

ఆయుర్వశీసతి యనదియైతన్నుఁ
బాయకుండినముద్దు పల్కులేద్దనర

సశరీరసుఖమివ్వఁ జనుదెంచి దేవ
కృశమధ్యనరునిపై కేవలమోహ. 96,

మతివేలమైనిండ నకట తా నెంత
బతిమాలిననుబల వంతపెట్టిన్నను
నోజికాదనిత్రోసె నొప్పకపోయె
నీజితేంద్రియతయెం దేనియుఁగలదె. 100

అదియేమిమగని యాలాకాదువావి
గదురనివెలయాలు ఘనసుర వేశ్య
అట్టియింతినిఁదన యయ్యచేపట్టి
నట్టియింతియటంచు నటుపారఁదోలె. 104

చూచితిరేయెంత సొబగుఘటించె
కీచకునికిఁగ్రీడి కినిభేదమరయ
బలుకీచకునిబుద్ధి ప్రజలకుఁగల్ల
నిలనుబతివ్రత లెందుండువారొ. 108

పోలనీయర్జును బుద్ధిగల్గంగ
స్త్రీలోకమునవేశ్యలెందుండువారొ

(For staging)
Brihannala, Argument.

Act. I

The love of the celestial nymph Orwasi to Arjuna unreciprocated The curse of Orwasi

Act. II

Sce i Kali Temple—Pandavas make arrangements for their residence *incognito* Alayudha as eaves—dropper His punishment

Sce ii Arjuna joins the service of King Virata as a Eunuch by name Brihannala

Sce iii The dumb pranks of Alayudha not understood by Kowravas

Act III.

Sce i Keechaka's insane love of Syrandhri who was Drowpati in disguise

Sce ii Keechaka's attempt to make Brihannala a go between

Sce iii The fall of Keechaka (A grand scene)

Act IV.

Sce i The resolve of Kowravas to seize the cattle of Virata

Sce ii Love scene of Princess Ottara daughter of Virata and Abhimanyu son of Arjuna and Prince Ottara's bravery

Sce iii The coward Prince Ottara's Braggings Brihannala made a charioteer

Sce iv Abhimanyu's meditation

Act V

Sce i Prince Ottara's cowardice —Transformation of Brihannala into Arjuna Abhimanyu's joy Internecine quarrels among Kowravas The Battle field The defeat of Kowravas The loss of their jewels and clothes (A most inspiring scene)

Sce ii Prince Ottara recognises Abhimanyu

Sce iii The recognition of Pandavas by Virata and his respect The marriage of princess Ottara and Abhimanyu

(MANGA

The Epilogue

(ఖేలనమొనర్చుటకుగాను)
బృహన్నల కథాసంగ్రహము.

ప్రథమాంకము

ఊర్వశియర్జునుని మోహింపవచ్చి తిరస్కరింపబడి శాపమిచ్చుట

ద్వితీయాంకము

రం|| 1. కాళికాలయము—పాండవులు తమయజ్ఞాతవాసమునకై యేర్పాటులు చేసుకొనుట ఇవి పొంచుండి వినిన అలాయుధాసురుడు దేవిచే దండింపబడుట.

రం|| 2. విరాటు కొలువులో బృహన్నల యను పేరుతో నర్జునుడు చేరుట

రం|| 3. అలాయుధుని మూగి చేష్టలు, దుర్యోధనాదుల యనభిజ్ఞత

తృతీయాంకము.

రం|| 1. కీచకునికి సైరంధ్రి వేషమునున్న ద్రౌపదిపైని మోహము కలుగుట

రం|| 2. కీచకుడు బృహన్నలతో మాటలాడుచు తనకును సైరంధ్రి (ద్రౌపది)కిని మధ్యవర్తిగా చేయను అడిగికొనుట,

రం|| 3. కీచకవధ—(ధీరరంగము)

చతుర్థాంకము.

రం|| 1. దుర్యోధనాదులు విరాటపురిపై దండెత్తి పోయి గోధనము పట్టుటకు ఏర్పాటు చేసికొనుట.

రం|| 2 ఉత్తరాభిమన్యుల మోహాంకురము ఉత్తరకుమారుని శౌర్యము

రం|| 3 ఉత్తరకుమార పౌరుషము. బృహన్నల సారథ్యము

రం|| 4 అభిమన్యుని విచారము.

పంచమాంకము.

రం|| 1 ఉత్తర కుమారుని భీరుత్వము, బృహన్నల యర్జునుడగుట, అభిమన్యుని సమాగమము, కౌరవవీరులన్యోన్య కలహము, కౌరవుల మూర్ఛ, వారి సొమ్ములు, గుడ్డలు, ఉత్తరుడు హరించుట, (వీరరసప్రధానరంగము)

రం|| 2 అభిమన్యుని నుత్తర యెఱుగుట,

రం|| 3 పాండవులను విరాటు తెలిసి గౌరవించుట, ఉత్తరాభిమన్యుల వివాహము. మంగళం. ఉత్తరరంగము

అనుబంధము

(౧౮౨)

ఈనాటకమున నక్కడ నక్కడ ననుబంధమను సంఖ్యలను సూచింపఁబడియున్నవి. ఆసంఖ్యలు వేసినచోటనుండిన పాటలీక్రింద నుదహరింపఁబడియున్నవి.

అనుబంధము.

1. రాగము-కమాజు. తాళము-రూపకం.

ఇంద్ర—సంతస-మాయెను-క్షమనీ-యమణీ-రమణీ ॥ ॥పల్లవి॥

నీదగునాట్యము-మోదమునించెను ।

గాఁదిలిమెచ్చఁగఁ-గలనా-లలనా-యెలనాగ ॥ ॥౧॥

అలవడుమాధురి-కలగానముననుం ।

బోలుపుమీఱెను-సొలపుల్-పలుకుల్-గులుకుల్ ॥

2. రాగము-పీలు. ఆదితాళము.

ఊర్వ—భూరమణా-రతిఁగోరుదాన ॥ ॥౧॥

నీదువిలాసము-నిండెనుమది నీ-

పాదములాన-పల్కెదాన. ॥౧॥

వాడీశరమ్ముల-వంచనసేయుచు॥

స్నాఁడుబ్రతుకగా-నీఁడుమారుఁడు. ॥౨॥

3. రాగము నాదనామ, ఆది తాళము.

అర్జు—తగునే యీగతినాడ-నీమతి-తగదునీకు॥ ॥పల్లవి॥

ఈపరిపాటిగ-నెట్టుఁబలికితి-

తాపముగలిగెడుసోహో-తల్లిరో-పాపమువే॥ ॥౧॥

చింతసేయసేయ-నింతటిమాటలు-,

స్వైరితగఁబలికితివాహో-తల్లిరో-సంతాపముమీరే. ॥౨॥

రాగము-కేదార రూపకతాళము

ఊర్వ—కనుఁగొనుమారమణా-కాముబారికోర్వఁజాల ॥పల్లవి॥

అనుబంధము.

అర్జు—పలుకకు మాజననీ-పాపవేగమాపఁజాల. ||పల్లవి||

ఊర్వ—ధరణినాథవేడుదాన - సురతసౌఖ్యము - వరుసమాకు లేదు
కరుణఁజూపి కావుమింక. ||౧|| ||కను||

అర్జు—అమరనాథుఁగూడి-యిట్టులాడ జెల్లునే
కొమరుడైన నన్నునిట్టు-లమమ్మ ప్రేమఁజూడనానె ||ప|| ||౨||

ఊర్వ—నీ-కే-లా-నా-థ ||కను|| ||3||

అర్జు—మే-లా-యె-మా-త. ||పలు|| ||౪||

ఊర్వ—అమరీ-మణిపే-డగదో-లెదవే-తగునే-పలుకకు ||కను|| ||౫||

అర్జు—జననిం-దలుబొం-దగ నా-కగునె-తుదకా-నరకము||పలు||||౬||

ఊర్వ—ఈవూటెలా నీకే-పాపముగలుగదుగా-యోపగ పలుకులు
పలికెదు ||కను|| ||౭||

అర్జు—మాతాయీమాటేలా-పాటిగొనగదగునె-
యేటికి నుడువ్రలు నుడివెదు ||పలుక|| ||౮||

ఊర్వ—ఊరకపలికెదవో - యోఁగవమరసకునె - సారసదళనయనా-
సరసము విరసము సలుపకు ||కను|| ||౯||

అర్జు—సాకెకుపలికితినె-కోరకుమదిజననీ-
కూరిమితగదనసే-గురుతర దురితము-నరయుఫ ||పలు|| ||౧౦||

ఊర్వ—తమకమ్ముపగ నింతైనక-సమరసమది రాదాయె.
సుమశరనికిసేదాళ-కఘలగననువాడేనిక
రమణుడయనో దనువిడువకు ||కను|| ||౧౧||

5 రాగము-కానడ. అటతాళము.

అర్జు—ఇఁకవినఁగఁజాల-నీగాథ
నన్నుగనలజేసె-నీవేధ-పల్లవి||

అనుబంధము.

గాసిలకీడినా-యాసముఁజెందఁగ
జేసితివెంతపరాధ॥ము॥ ॥౧॥
తల్లివినీవై-తనయునిఁగోరఁదే.
యెల్లను నీదగుబోధ॥ ॥౨॥

6. రాగము-ధన్యాసి. ఆదితాళము.

ఊర్వ—మరువారికి-తాళఁజాలఁకాంతా
గుణవైరము-చూపఁదగునె యింతా॥ ॥పల్లవి॥

దేవరమణి వేడ-ఁబోవఁ బోలఁగనీదు.
భావమునకు ధర్మమూ॥ ॥౧॥
ప్రాణనాథుడమని-లోననమ్మితినిన్ను
దీనను నన్నుఁగావవె. ॥౨॥

7. రాగము-కేదారగౌళ తాళము రూపకము.

అర్జు—అహోఘోరతరశాప
ప్రయోగమున కోర్వఁజాల॥ ॥పల్లవి॥

వికలితమై చాపశర-ప్రకరంబుల మానజేయు
నకటకటా రొట్లునపులిసక భావము నోర్చువాఁడన॥ ॥౧॥

ఎటునామ హితాంగంబీ-పటుశాపము పాలయ్యెడు
కటకటయ్యా దేవికినీ-కటికబుద్ధి యేఁగలిగె ॥అ॥౨॥

8. రాగము-పూర్వికల్యాణి. రూపకతాళము.

శకుని—ధైర్యమెపలనెలా-తలఁపవలదు భూమిప్తా॥ ॥పల్లవి॥
చిరరాజ్యమది సమకూరెడు-సకలంబును నీదయ్యెడు
మరలఁ వనవాసమునీ-యరులకుఁజేకూరు ॥౧॥

గురుమోచన చేయఁగలిక-నేటికి మదినూరడుమా
కురునాయక నీభాగ్యము-కోదియొందు గలుగనేర్చు ॥౨॥

అనుబంధము.

౯. రాగము-బిలహరి తాళము ఆది.

ఇంద్ర—నిన్నుఁబోలువారలుందురే-యీలోకమునఁ
జెన్నారఁగనెంతబలు-విన్నాణము గలిగిన ॥ ॥పల్లవి॥
ఏంతచిత్రమైనభంగి-నీవుచేసియున్నవాఁడ
వింతవారలెవ్వరుందు-రీజగంబులోనఁజూడ ॥ ॥౧॥
దేవకీరవాణిపెడఁ-బోవఁదోలు నిగ్రహంబు
లేవిధంబులనుగార-వించియెచ్చి నాఁడసుతా ॥ ॥౨॥

10. రాగము-పీలు. తాళము-ఆట-ఛాపు.

అందరు—శూలాయుధురాణి-కాళీభవానీ-
పాలింపురుద్రాణి-పరమకల్యాణి ॥పల్లవి॥

అరుదారనిన్ను శంకరినమ్మినాము.
కరుణించి మమ్మింత-దరిజేర్పుమమ్మా. ॥౧॥

11. రాగము-జంఝూటి. రూపకతాళము.

బృహ.—శ్రీసుగుణమత్స్యభూ-పాలపుంగవా-
చాలనాదుప్రార్థనంబు-నాలకింపుమా॥ ॥పల్లవి॥

నవ్యభరతసంగీత నాట్యవిద్యల-
భవ్యరీతిఁగన్నియలకుఁ బరగఁజెప్పదు॥ ॥౧॥

పేదువాఁడ నీదుసేవ-చూడుకీరుణను
బేఁడిబృహన్నల యనంగఁ-బేరునాకును ॥౨॥

12. రాగము-మోహన -ఆదితాళము

బృహ—సముదారా-శూరా
శౌరితనూఁజుఁడు దాయఁడు ఘన్నుఁడు ॥పల్లవి॥

అనఘునివాతని వినుతింపఁగనా-
వనజాసనునకు-ఘనముగాదే. ॥౧॥

అనుబంధము.

13. రాగము-బ్యాగ్. ఆదితాళము.

కర్ణ—పదవేయునె-భండనమ్ములోన॥ ॥పల్లవి॥
ఎటుతాళువాడా-కుటిలాత్ములకై
యిటులేటికిఁ బటుచింతచేయ ॥ ॥౧॥

ఘనశక్తియింత-యును లేనివారు
మనుజేశ్వరా-యనిగూల్ప నేరనే. ॥౨॥

14. రాగము-కల్యాణి. ఆదితాళము.

శకుని—సమ్మదంబునను-చాఁ మేలుగలిగె
వమ్ముయోచనలు-వలదు సేయుఁగ. ॥పల్లవి॥

ఊరకేల యిటు-వాదములాడ
సారరీతియగునె-యిట్టులాడంగ

కారణమేమి-పనేమి-వైరీ-
న్మార్గడిల్లు-విధంబు సేయంగ॥ ॥౧॥

15. రాగము. సౌరాష్ట్ర ఆది తాళము.

శకుని—దారిగలైభళిరె-భళిరనేడు-వైరులను వెలారిచి వెరమున
బాధసేయంగను ॥ ॥పల్లవి॥

దురాచారులను-దుర్నీతిపరులను-విరోధులను మిగుల-
దురాపతాపముల-పాలుచేయుఁగ-నరణ్యవాసమున-
కంపగభళిరె॥ ॥౧॥

16. రాగము, బ్యాగు. ఆదితాళము.

చారులు—రాజ-రాజపురీగ్రామ-రాజీఁదెత్తుము
రాజీఁదెత్తుము-మీకుఁ-దేజమిత్తుము. ॥పల్లవి॥

అనుబంధము.

ఎట్టైనాపాండవుల ముట్టివత్తుము-
ముట్టివత్తుము-వారి-బట్టితెత్తుము. ||౧||

17. రాగము-సురటి తాళము ఆది.

ఉర్వ——ఈలలనామణి-కెంతటిసుఖమో
చాలఁగనెంతటి-లీలఘటించె || ||పల్లవి||
ఈనలినాక్షికి-దీనతగల్గెను
ఈనంపుసకుం-డెలినకతన || ||౧||
షండునిఁబుంస్త్వవి-ఖండునిఁబొందిన
యండజయానకు-నుండదెసుఖము || ||౨||

18 బిలహరి-రాగము. ఆది తాళము.

కీచక——గెడపవలెనెఘోరత-వెలయునాకారత-
యడరభూరిసారత-యలఘుధీరత. ||పల్లవి||

నరులనుసురలఁ ద్రోయనె-కరుగఁగారాయనె-
దొరలఁబొరలవేయనె - దూలఁజేయనె || ||౧||

19. రాగము-బ్యాగ్——ఆదితాళము

కీచక——అంగజుని-బంగారు-మంగళాంగి——యీనారి
సింగారు మంగనాకృతి-గనువలె-
రంగారుచున్నదగా-యీ-భృంగవేణి || ||పల్లవి||

కోకారిశృంగారియో-కాక-పాకారిదేవేరియో
కాకున్ననారంభ-యోకనకాంగియొ
యీకాంతయుండునెభూ-లోకమునలేకయున్న || ||౧||
లేదేనిరుద్రాణియో-యాభూదారుపూఁబోణియో।
కాదెనివిరించి-కాంతామణియోయీ
వేదండగామిని-వాదమేలకాద్గుకాదు || ||౨||

ఈపాట 27 పేజిలో కీచకునికందపద్యముగుగిసినతోడ నేపాడవలయును,

అనుబంధము.

20. రాగము. బిలహరి ఆది తాళము.

కీచ—భళిరెమేమి పుణ్యమీవు సలిపినాఁడవో
లలనబల్కుటాక్షదీప్తివెలసెనీపయి ‖ ‖పల్లవి‖

మేలిముద్దు చిలుకపలుకు లీలజూపుచు
బాలనీదండఁ బలుకుమేలుచాలదె ‖ ‖౧‖

21. రాగము-అఠాణా. తాళము-రూపకం.

ద్రౌపది.—మానసము లోననింత ప్రాణేశ్వర।
దీనగతి-యేనాడును-నేనెందును-గానఁగద ‖పల్లవి‖

ఊరకిటు-లాడెదవు-కోరికయె-సల్లాపమె ‖
బీరమా-నీకు-బీరమా-సుధి-చారమా-భుజ-సారమా
వైరింబోరిగొనుటయె-భారమా-పాటింపగ ‖ ‖౧‖

22. రాగము-కాంబోధి. తాళము-ఆది.

ద్రౌపది —పరి-పాలించితేరమణ-నాలీల-లాలించి-చాలాదయచే
కాలాను-కూలామె-యిట్లాడొనరె ‖ ‖పల్లవి‖

ఆమోదముననీదు-భామనికొసఁగినఁ
నీమాట-నేకుంచు-భీమామిగుల ‖ ‖౧‖

ఈవేళ-నావగ-బోవఁగఁజేసితివి.
కావవె-మహాను-భావాప్రమొక్కెద ‖ ‖౨‖

23. రాగము-తాళము. వాంపస్వని-రూపక.

ద్రౌపది—ఎందుకీ-భంగిసన్ను-తిరిపగా-చంద-మారయఁగ
మందు-రా-ల-న్నా-పై-మమతవెలయ-బలికెదవిటు‖పల్లవి‖

అనుబంధము.

ఊర్వ—కాంతనీ-చరితమెన్న-వింతగా। చింత-సేయగను.
సం-తో-షం-బు-న్నిం-చెక।బొగడఁగనిను-నలవియగునె॥పల్లవి

ద్రౌపది—సంతో-షమెం-తైనఁ-కాంతా-నన్నీ-రీతిక।
వింతగనుతి-యింతురెయిది-యెంతటిపని-యింతపొగడ ॥౧॥

ఊర్వ—మగువశో-సదమల-చరితము-జగతిని-నిలిపితి।
వరుదుగ। పొగడ-ఁదరమె-మిగుల-వగల॥ ॥౨॥

ద్రౌపది—నన్నిటు-లూ రక-యాడకు - మెన్నఁగ-నీదగుప్రీతియు।
మన్ననసా-కున్ననుజా -లున్నవలా-మిన్నవునీ-ఘన్నతియె-నె
న్నఁడునీ-మనంబునను-ఘనాదరణ-దనర్చినను-గనుంగొనవె॥3॥

ఊర్వ—చండబలవిలసితులౌ-పాండవులునినునరయుచు-నుండగనుదా
సఁగులునీ-దండమెలఁగి-మెండుకొనుచు-నుండఁగలవె-
చెండఁబడుసు-విచారఘన-కచావలదు-
పచారములవ-వచింపఁగను-పండువుగఁగంటినిగద॥ ॥౪॥

24 రాగము-కాపీ. అటతాళము

అందఱు—అనఘ మాదగుప్రార్థనంబుల-గనికరంబున బెంపవే.
వినుతిచేసెదమీసురాత్ముల-ఁగనలిమము విడిపింపవే ॥పల్లవి॥

నీదుసేవకుల కటమున్మన-న్నాదరంబునఁబట్టిరీ
యీదురాత్మునెలంత చేసినగాదుమము-పడఁగొట్టిరీ ॥౧॥
వివరణరెబు గధర్మసుతుడని-భీముఁడర్జునుడంచునూ
గవలుద్రౌపదియంచుమముజిల్లు-గాసిపెట్టిరిభూవరా ॥౨॥

25. రాగముకాంభోజ. రూపకతాళము

దుర్యో—చాలసంతసమాయె మాకును. మేలునించెగో-
మదిదఁలపగ ॥పల్లవి॥

అనుబంధము.

పోలవై రులలీలదోఁచెను - ఏలామతి - యాలోచన-లీలాగున
దేలింపగ॥ ॥అనుపల్లవి॥

కడుసాహసమడరింపుచు-గుడియడమల బడలించుచు
దౌడివిరటునిగోధనమును-పడిఁబోదివిన-గడుచలమున-దుడు
కునవెలిబడువారలు॥ ॥౧॥

26. రాగము-బ్యాగు. ఆదితాళము.

శకుని—సంతసింపఁ జేసె నేడుగా దెసుదినము ॥ ॥పల్లవి॥
భూరిసమ్రాజ్య-వైభవమెల్ల-చాలనీకునబ్బె
నేడుగా దె సుదినము ॥ ॥౧॥

27. రాగము-కల్యాణి. ఆదితాళము.

ఉత్తర॥—ఈమహానుభావుఁడు-కాముఁడో నాసోముఁడో ॥పల్లవి॥
పరగంగనిందిరా-తరుణినిమానియీ
ధరణికివచ్చిన-సరసిజనేత్రుఁడో ॥ ॥౧॥

తనరువినోదము-మనసునఁబుట్టగా
జనపాలుఁడైనయీ-వనజాతమిత్రుఁడో ॥ ॥౨॥

28. రాగము తాళము

అభి—పాపముగాదా-నాపాపము
తాపముదీర్చి యాపదలను-బాపగరాదా ॥ ॥పల్లవి॥

29 రాగము-భైరవి.- రూపకతాళము.

ఉత్తరుఁడు—నగధీర- సుగభీర-నానానామవిహార.
తగనీచరితము చెప్పవె-ధరణీనిర్జరవీర ॥పల్లవి॥
పూనిననీసత్యమునకు-భువినియంతయు నదరజొచ్చె.
నీనామమదేమగునో-నమ్మినాకుజెప్పరాదె ॥౧॥

30. రాగము-నాదనామక్రియ ఆదితాళము

ఉత్తరుఁడు—అయ్యో యయ్యో చచ్చితి.
ప్రాణముపోయె-నయ్యో ॥పల్లవి॥

అనుబంధము.

తల్లియుఁదండ్రులు-నెల్లరుండంగా.
వెల్లుగావచ్చె నే-యొల్లను చావు ||౧||

ఈపాటుగల్గు నే-భూపాలసుతుఁడను.
ఈపామునా కేడ-దాపురమాయెను ||తి||

31. రాగము-సురటి ఆదితాళము

అభి||——సార సాక్షి ద్విరదగమన-చారు నీలవేణీ ||
ఇట్టివానికీవుచెల్లె-లెట్టులైతివి |
మట్టుమీకే-నమ్మఁజాల-మానినీమణీ|| ||౧||

సాదరంబుదీర నిందు-మీద నేయకూ.
నాదు మోహ-మేదునంచు-నమ్మఁబోకుమా ||తి||

32 రాగము-భూపాల అటతాళము.

బృహ——నాజీవరత్నము-నాభాగధేయము.
నాశోడుచెలికాడు ననుఁబ్రోవరాదే || ||పల్లవి||

ఘోరపాపమున నే యీగతిఁదగిలితినా.
ధరకుమారుని [illegible]రంగ[illegible] || ||౧||

33 రాగము-[illegible] ఆదితాళము

ద్రౌ||——ఏమి[illegible]-[illegible]ందు[illegible] పోనగ్గె[illegible]మింత [illegible]|
[illegible]మహాత్మ-[illegible]-అయ్యయ్యో నే-[illegible]ట్టులుందు || ||పల్లవి||

తాపమున-కోపఁజాల-నైవమేమిచేసినన్ను.
పాపమంచు-బలుక[illegible]రి-పాపమనువా[illegible]లేరె|| ||౧||

34. రాగము-శంకరాభరణము ఆదితాళము.

ఉత్తరుడు——పో-రా-డ-నీ-[illegible]రె-పోవదే-మద-కౌరవ లబలా ||పల్లవి||

అనుబంధము.

నా చాపబాణముల్-చూచినంబార కే-
నీచులువారల-పీచమునడతు ॥ ॥౧॥

సామజపాళికే-సరితోడంబోరిన-
భామరో యెందును-క్షేమముగల్గునే ॥ ॥౨॥

35 రాగము-అఠాణ రూపకతాళము.

ఉత్తర—నేను వేడికొందునన్నా-చాలగ-మననారనాదు
ప్రార్థనం-బను రాగ మార చేయంగను॥ ॥పల్లవి॥

ఉత్తరుడు—అదియేమిచెప్పుమమ్మా-కొంకక। ముదమార నేమి
కోరినా-నాదవింతు నేం సందేహము ॥ ॥పల్లవి॥

ఉత్తర—కురుసేననెల్లను నీవు-కరిమార్తుగాదె యాజిలో-
మఱినాదు బొమ్మలాటకై-ఘ్ఘురదంబరంబు లీవేజెద ॥౧॥

ఉత్తరుడు—ఇదిరెంత కార్యమెయమ్మా-మఱినూరడిల్లు చెల్లెలా-
ముదమారబొమ్మపాత్రికల్-కొదలేకయుండ నేందెచ్చెద॥౨॥

రాగము-బిలహరి ఏకతాళము

అభి—ఏమీవిచిత్ర మో-యేమియుందెలియదు-
నామదిశంకయు-వేమాఱుగలిగెడు ॥పల్లవి॥
భీతిల్లకెంతేయుం-బ్రీతినారథ్యమున-
కేతెంచునాతడే-నాతండ్రియగానోకో ॥ ॥౧॥

37 రాగము-బిలహరి రూపకతాళము.

ఉత్తరుడు—అమ్మాయమ్మాయమ్మా-యిదే సైన్యము-
మామ్మరంబుగా-హూంగినిలిచెనా ॥పల్లవి॥
అబ్బాబరుబ్బాయబ్బా-తబ్బిబ్బులాయెను-
మబ్బుమూసెను-ఉబ్బికొంకు॥ ॥౧॥

అనుబంధము.

అయ్యో-అమ్మో-అయ్యో-వేయ్యేలచాలను-
కయ్యమునకునా-కాలునిలువదు ॥ ॥౨॥

38. రాగము-జంజూటీ. తాళము-ఆది.

ఉత్తరుఁడు——చావుదప్పె-నా-జీవమొప్పె ॥పల్లవి॥
కౌరవుల తోడను-బోరాడుపాడనే
పారిజూచినంతనే-నీరువట్టుపుట్టె ॥ ॥౧॥

పంపుమాటచేయక-పల్లకాటిసారథి-
కొంపఁగూలిపోవఁగాఁ-జంపుచుండెనన్ను ॥ ॥౨॥

పూరకంగమంతయు-వడవడవడకె-
పారివచ్చినంతనే-ప్రాణమింతదక్కె ॥ ॥3॥

39 రాగము-జంజూటి. తాళము-ఆది.

ఉత్తరుఁడు——ఇదేలా-యింతబల-పంతమయ్యెనీ-
పదంబులకుఁ-మ్రొక్కు-వాఁడ-పారనిమ్మనీ ॥పల్లవి॥

బృహ్న——కుమారా-భీరుభంగిఁ-బోవనేరా-
ప్రమోదంబౌ-నమ్మనన్ను-రమ్మురమ్మయో ॥పలవి॥

ఉత్తరుఁడు——భయంబయ్యె-జాలజాల-యుద్ధమాకనే-
నయోనా-ప్రాణమింత-మానరాదనీ ॥కి॥ ॥౧॥

బృహ్న——వచోరీతిం-బొటిసేయు-భంగియోడవే-
విచారంబేటికింత-నేనుగల్గరా ॥ ॥౨॥

40. రాగము హిందూస్థాని తోడి . తాళముమిశ్ర.

ఉత్తరు——అక్కటాసారథి-యెక్కడకికెళ్ళెదు।
దిక్కులేనిభంగినాకు-దెత్తువెనీయెల్లుగాల ॥పల్లవి॥

అనుబంధము.

చావువచ్చె నేనినాకు-జీవయేలచెప్పుచుమా !
దైవమేమిచేసెనన్ను-తాళజాలతల్లి దండ్రీ ॥ ॥౧॥

41. రాగము. తాళము.

ఉత్తర—నాకియ్యో ప్రాణభయము-పోకార్వగనె ॥ ॥పల్లవి॥
తామసముననీకియ్యెడఁ-దాలిమిగలుగదు మదిలో
నామనవినిఁదగఁజేకొని-ప్రేమబ్రోవరాదెనను ॥ ॥౧॥
పాపముపుణ్యమనవెయో-పాపిసారథిదయమాలి-
నాప్రాణమునాకొసంగి-కాపాడువారులేరె ॥ ॥౨॥

42. రాగము-జంజూటి తాళము-రూపకం.

బృహ్న—దేవదేవవైరివిదారణా-పాపవారణా-లోకకారణా ।
పాపవారణా-లోకకారణాపాపవారణాలోకకారణా॥పల్లవి॥
ఇందిరాపతికేశవా-నీలనీరదసమవిగ్రహా-(హరి.)
సుందరారవిందహారివిలోచనా-భవమోచనా ॥౧॥దేవ॥

శ్రీపతీహరిపావనా-లోకజాలభరణపీతాంబరా-(హరి.)
తాపసాంచితమానసాబ్జవినోదనామధుసూదనా ॥౨॥

43. రాగము: తాళము.

అభి—జనకాచేరనిమ్మా-నీదుతనయుని ననుఁజేకొమ్మ ॥పల్లవి॥

అనయముచూండఁగ-మనమునఁగోరితి-
మనవినివడిఁగైకొమ్మా ॥౧॥

చిన్నతండ్రినిను-గానక్షయుంటిని-పన్నుగదయ
రావిమ్మా-నాపయి ॥౨॥

44. రాగము-కేదార ఆదితాళము.

అభి—చేకొమ్మా నీముద్దు సుతుని-పొమ్మనక ॥పల్లవి॥
నెమ్మనమ్ము-నెమ్మిఁగ్రమ్మి-సమ్మదమ్ము గ్రమ్మరించె ॥అను॥

అర్జు—నా బాలా నేఁ గ్రూరుఁడనురా - ఈలాగాయె -
శీలతాల - వాలబాళిఁ - దాళఁజాల - జాలమేలనో ॥పల్లవి॥

అభి—రంగు మీఱ - కౌఁగిలించితి - పొంగెనంతరంగము -
భంగ మెల్ల - గ్రింగెనీడు - మంగళాలింగనంబు ॥ ॥౧॥

అర్జు—విన్ననైతి - నన్ను జేయు - మన్ననంబునన్నరో -
నిన్నుఁజూడ - కున్న నేర - మెన్న కింకఁ జెన్నుమీఱ ॥ ॥౨॥

45. రాగము - పీలు. రూపకతాళము.

ఉత్తరుఁడు—భూతనాధసమోహనా - శ్వేతవాహనా - భళీ ॥ ॥పల్లవి॥
ఎన్ని భంగుల నిన్ను నియ్యెడ - సన్నుతింతును
యున్నతముగ నీకు నేమని - విన్నవింతును ॥ ॥౧॥

అరసి ననుమన్నించినాదగు - భరము బాపవే ।
యరమరలేకింక నాపయి - గరుణజూపవే ॥ ॥౨॥

46. రాగము - సురటి తాళము - రూపకం.

అభి—సారసాక్షి తాళనీఁడు - క్రూరమారుఁడు ॥పల్లవి॥
లోకవినుతి కెక్కితి - నీకుఁ నేజిక్కితి,
నాకునింక సానతిమ్ము - లోకసుందరీ ॥ ॥౧॥

భావ రేణ్ణానందనీ । లావణ్యారూపిణీ ।
ప్రాణనాథ రామ్యతంబు దేవి యియ్యవె ॥ ॥౨॥

47 రాగము - నరసకన్నడ - రూపకతాళము.

ఉత్తరుఁడు—అరుదుగాఁదో చెనౌర - యనుపమానందమహిమ ॥
అరయఁగను త్తరపుణ్యమె - యనినిసమమాయెను ॥పల్లవి॥

చాలఁగనా భాగ్యమునకు - సంతసించితి - ఎంతో - సంతసించితి ।
కాలునికో అలువట్టి - యూఁచన్ను వాఁడనిపుడే ॥అ॥ ॥౧॥

అనుబంధము

48. రాగము-నాటకురంజి. చాపుతాళము

అర్జు——ఆలకింపుముభూవర-మేలగుప్రీతి (పల్లవి)
అరయగనీసత్య-పరుడుయుధిష్ఠిరు-డోరా చూడుము.
తెరలబలుకకు-పరాకుననిటు-ధరాధిపగడు-నిరాకృతునిగ ॥౧॥

రాగం-శంకరాభరణం-చాపు తాళము.

పోలుపుగనామహా-బలసూనుడితడు-విలసిల్లుభీముడు
వెలయజేయుము-విలోకనమును-త్రిలోకయుబను
బలోజ్వలుడితముడా ॥ ॥ ౨ ॥

రాగం శహాన-చాపు తాళము

కనుగొనువీరలశ్విని దేవసూనులు-ఘనులగుయమళులు
తనరజేయకు-మనాదరణము-జనాధిపనిను-వినాయెరుగరు॥3॥

రాగం-మోహన చాపు-తాళం

తుదకామాలినియని-యొదవినపేరున-వొదవెడుసైరంధ్రి
యదియె ద్రౌపది-సదాసుచితకు-యుదాహరణము-
గదానరవర ॥ఆ॥ ॥౪॥

రాగం-కేదారగౌళ చాపుతాళం

భీమ——అరుదారసీతడె-సురపతిసూనుడు-నరుడు-శల్యుడుండు
వరమహాజిత-సరోజహితుడు-విరోధివిసర-ధరోన్నతపలుకా॥౫॥

రాగం-సావేరి చాపుతాళం

ఉత్తరుడు——అభినవకాంతితో-నలరారునీతడె-యభిమన్యుడువీని-
విభవమేమన-ప్రభాపరిమిత-విభావసుడగు-శుభావహుడిత-డాలట॥

(ధర్మతనూజాలందఱిని వేరువేరుగా విరాటునకు తెలియజేయుచు వచ్చిన అంV రం. 4. వచనములకు ముందు రాగమాలికగానుండు అనుబంధ 48 ఒకొక్కచరణముపాడినతరువాత ఒకొక్కవచనము చెప్పవలసినదిగా భావించవలయును)

49. రాగము-బ్యాగు. ఏకతాళము

సర-సీరుహదళనయనా-పర-సారసభవగిరిజా-
వర-నారదబుధజనతా-సుర-వారనిగమవినుతా-
ధీరా-సారా-మితధీలోకాధారా ।
భంగో-జ్వలకం-ధశయా-కమలా ।
రామా-భీమా-ఘన-నేత్రాసర్వేశా ॥ ॥ సర ॥

మంగళము.

PRINTED BY S. MURTHY AND CO., 305 THUMBU CHETTY STREET, G. T. MADRAS.

శుద్ధపత్రిక



పుటసంఖ్య.	పంక్తి.	తప్పులు	ఒప్పులు.
1	1	మహాత్రిం	మహాత్రిక్.
,,	24	ధలిపఠాక్	డలిర్పక్ .
5	5	వేస్య	వేశ్య
,,	18	శేక	స్నేక.
6	10	వేశ్య	వేశ్య
7	6	యుట్టాడు	మట్టాడు.
,,	17.	నన్యాసము	సన్యాసము
,,	22	సంబుధి	సాంబుధి.
,,	24	పడుణం	షడ్గుణం.
10	1	రగడ||	కం||
10	9	సత్వ	సత్త్వ.
13	7	తేజ	శౌర్య.
,,	4	స్వత్వ—	స్పత్త్వ
15	10	యొక్కండ	యొక్కండు
23	10	సోదరుల్లలవల్ల తేజఖ్యాతులక్	సోదరుల్లవల్ల తేజః ఖ్యాతులక్.
24	2	బుట్టి	బుట్ట
,,	2	మున్నె	మున్న
26	3	ప్రతీపపతులు	ప్రతిపతులు
27	9	వెలివచ్చుటచేయేలి తీయని	వెలివచ్చుటచే తీయని
28	24	యన్నరదమ్ముల	యన్న దమ్ముల.
29	15	వైరులకు	వైరులకు
,,	23	యేన	మేన
,,	24	ప్రమోహాశవజ్రాద్రి ప్రతీపం	వజ్రాద్రి ప్రతీమానం
,,	28	శీర్షపత్రములు	కర్ణపత్రములు,

పుటసంఖ్య	పంక్తి.	తెప్పులు.	ఒప్పులు.
31	12	దుర్మోర్గో	దుర్మార్గో.
,,	26	ప్రాణమొండెనా ప్రాణముండె	ప్రాణముండెనా.
43	7	హార్యత	హారత.
,,	26	కామినీయత	కమనీయతయు.
,,	12	భూమిశా-రోమిశా-	భూమీశా-రోమెశా.
51	6	సామ్యానఁడు	సామాన్యుఁడు.
57	13	గడల	గదల
62	13	ప్రతారకుఁడై	ప్రభంజకుండై.
66	1	నీజన్యము	నీజన్మగుణము
74	15	గోసిక్షకులై	గోకులశిక్షకులై

శ్రీ

ముక్తావళీనాటకము.

ఇది

బళ్లారిలోనుండిన డిస్ట్రిక్టు కోర్టువకీలు

"ఆంధ్రనాటక పితామహ" యను బిరుదువహించిన

ధర్మవరము - రామకృష్ణమాచార్యులచేత

రచియింపఁబడి

డి. కె. కృష్ణమాచార్లు, వారిసహోదరులవల్ల ప్రకటింపబడియె.

మొదటి కూర్పు

చెన్నపురి.

యస్. మూర్తి అన్డ్ కంపెనీవారి

కపాలి ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె

1915

[క్రయము రూ 1-0-0]

శ్రీ

ఈ నాటకమునందలి ముఖ్యపాత్రలు.

తత్ప్రవేశస్థలములు.

పురుషులు.

చారువర్మ.—ఘూర్జరరాజు ప్రవేశము. అంకము I రంగము. 1-4. అంకము II రంగము. 4.

సునీతి—చారువర్మ మంత్రి. ప్ర॥ అం॥ I రం 1-4. అం॥ II రం 4.

సువిచారుఁడు.—చారువర్మమంత్రి. ప్ర॥ అం॥ I రం 1-4. అం॥ II రం 4.

నాగకేతుఁడు.—ముక్తావళిని వరియించియుండిన వాఁడు. ప్ర॥ అం॥ II రం 4 అం॥ III రం 4 అం॥ IV రం 1-3 అం॥ V రం 3. (జగంధరుఁడని, బోయయనియు వేషాంతరములు గైకొన్న వాఁడు)

మీననాథుఁడు—సోమశేఖరుని పినతండ్రి. ప్ర॥ అం॥ II రం 2-4 అం॥ IV రం 3 అం V రం 3. (బాదరాయణుఁడను యతివేషాంతరముఁ గైకొన్నవాఁడు.)

సోమశేఖరుఁడు—భూపాలరాజపుత్రుఁడు, కథానాయకుఁడు ప్ర॥ అం॥ I రం 2-3-4 అం II రం 2-3 అం III రం 5 అం IV రం 3 అం V రం 2-3 (విలాసకుఁడను బ్రాహ్మణ మాసపేరున మెలఁగినవాఁడు)

చతురవర్మ—పాండ్యరాజు, కళావతితండ్రి ప్ర॥ అం III V రం 1-3.

అంగారశర్మ —(కేరళరాజు) ప్ర॥ అం V రం 3.

మలయదత్తుఁడు —(వైద్యుఁడు) ప్ర॥ అం IV రం 2-4 అం V రం 3.

వీరసేనుఁడు —చారువర్మ పుత్రుఁడు, ముక్తావళిసోదరుఁడు. ప్ర॥ అం V రం 3.

అనిమేషుఁడు —కారాగృహ రక్షకుఁడు. ప్ర॥ అం II రం 2-4

లు.

ముక్తావళి —సోమశేఖరుని భార్య, కథానాయిక. ప్ర॥ అం I రం 3-4 అం II 1-2-3 అం III రం 3-6-7-8 అం IV రం 1-2-4 అం V రం 1-2-3. (పురుషవేషమున నీలకేతు నామమున కళావతిచే వరింపబడియుండెను.)

ప్రవాళావల్లి —ముక్తావళిసఖి. ప్ర॥ అం I రం 3.

నీలాలక — డిటో ప్ర॥ అం I రం 3 అం II రం 1-4.

చారుహాస —అనిమేషుని భార్య. ప్ర॥ అం II రం 1.

కళావతి —చతురవర్మ పుత్రి ప్ర॥ అం III రం 7-8 అం IV రం 4 అం V రం 3.

ఈనాటకములో ముఖ్యపాత్రలు.

పురుషులు.

1. సోమశేఖరుడు—భూపాలరాజపుత్రుడు—ఘూర్జరరాజు విరోధి—కథానాయకుడు.

1a. విలాసకుడు—బ్రాహ్మణవేషముననున్న సోమశేఖరుని పేరు.

2. చారువర్మ—ఘూర్జరరాజు.

3. మీననాథుడు—సోమశేఖరుని పిన్నతండ్రి.

3a. బాదరాయణుడు—మీననాథుడు యతివేషము వేసికొన్నప్పుడు కలిగినపేరు.

4. నాగకేతుడు—ఒకరాజపుత్రుడు ముక్తావళి నితనికివ్వవలెనని చారువర్మయుద్దేశించియుండెను.

4a. జగంధరుడు—నాగకేతుడు—కేరళమున చిత్రకారుడుగా నున్నప్పటి పేరు.

5. చతురవర్మ—పాండ్యరాజు—కళావతి తండ్రి.

6. నీలకేతుడు—ముక్తావళి పురుషవేషముననున్నప్పటిపేరు.

7. మలయదత్తుడు—పాండ్యరాజవైద్యుడు.

8. అనిమేషుడు—చారువర్మయొక్క మిత్రుడై సోమశేఖరుని చెరసాల గాచినవాడు.

స్త్రీలు

1. ముక్తావళి—ఘూర్జరరాజుకూతురు—ఈకథానాయిక ఈయమ పాండ్యరాజ్యమున నీలకేతు నామమున పురుషవేషమున నుండెను.

2 కళావతి—పాండ్యరాజు కూతురు—ఈమె నీలకేతుని మోహించి పరితాపపడినకన్య.

3. చారుహాస—అనిమేషునిభార్య.

4. నీలాలక, ప్రవాళవల్లి—ముక్తావళి సఖులు,

శ్రీ

ముక్తావళీ నాటకము.

— నాంది

శా॥ శ్రీలీలాసముదగ్రయై యనాదిలయయై క్షేత్రప్రభావేయయై।
కాలాతిక్రమయై యతిప్రథిత సంకల్పైకసంధానతా।
కేళీజ్వాల విశాలతాంచిత త్రిలోకీ నిత్య సంత్రాణనా।
పాలింపం జను దేవదేవుఁ డొసఁగున్ భద్రంబు లశ్రాంతమున్

ప్రథమాఙ్కము-ప్రథమరంగము.

ఘూర్జరరాజగు చారువర్మ యాస్థానము.



[ప్ర · చారువర్మ-సునీతి-సువిచారులు.]

చారు—చూచితిరే మంత్రులారా! ఈదురాత్ముఁడగు భూపాల పురాధీశుని కావరము! ఈబాధ వీడుమనకు న్యాయగలయు?

(అనుబంధము 1)

సు—రాజేంద్రా! మనకీమాగుణమే యింతకుఁగారణము యింకేమకైన గరుణఁ జూపరాదు.

చారు—భూపాలపురిపై మనమింక దండు వెడలిపోవలయు.

సువి—రాజచంద్రా! ఆలకింపవలయు తోఁచిన యభిప్రాయము చెప్పకుండుట సేవక ధర్మమునకు వెల్తిగదా? ఇన్నిదినములనుండి మనకు విధేయుఁడైయున్న భూపాల రాజిప్పుడు మమ్ముఁదిరస్కరించుటకుఁ గారణ మూహింతము ధనగర్వమున నందమా? అందునకాస్పదములేదు. మొన్న వానివిరోధితోఁ గలిగిన సంగ్రామమున కొంత

రౌ[illegible]క్రమమొనరించి [illegible] యున్నాఁడని [illegible] [illegible]సాహసము [illegible]! అతనియుబలేము. ఆయుద్యానవనమునకే వానికిఁ [illegible] వేలకొలఁది [illegible] కెరుక [illegible]గా [illegible]యొ్య సేనా [illegible]ములు [illegible] [illegible] నాకుఁజూడ వాని సమారుఁడు సోమశేఖరుఁడనువాఁడు [illegible] చండకాండ ప్రకాండ విఖండిత మండలాధిపమండలుండై గండుమీఱియుండువాఁడు. వానిబలమునే వానితండ్రి నమ్మియున్నాఁడని తోఁచుచున్నది. వానివిక్రమము నొకపరియేఁడుల క్రిందట జరిగిన యుద్ధముననే మనసైనికు లెఱిఁగిరిగదా? [illegible]సైన్యమంతయు [illegible] [illegible] వానొక్క రుఁడై చండమండలాగ్రము [illegible] [illegible]వేలసైన్యము నిండుసాహసమునఖండించె. ఆరెండవనాటియుద్ధమునఁ బరసైన్యమును [illegible]ంచించి, యనిసేయుచున్న యుభయ వాహినులన్నే సంగరమాడుచుండఁ, బ్రత్యర్థిపురము ప్రవేశించియుందున్న సైన్యముం గృపాణమాత్రసహాయుఁడై నుఱుమాడి [illegible] సాధించెననియు వింటిమి ఇట్టివాని సహాయసంపదగల యాభూపాలాధీశుని మనము చులకనగా నెంచరాదు.

కం. పరిపాటిగ యోచింపక
పరికింపక తారతమ్య భంగిఁగనక స
త్వరముగఁ గార్యాకార్యము
లిరవారఁగఁ జేయు నెంచు టెందును దగునే॥

పూర్వాలోచనమొనరింపక యేకార్యమును దుమికిపడి సాహసించుట కుద్యమించుట లస్సగాదు. ఇది నాకుఁదోఁచిన యభిప్రాయము

సునీతి—రాజేంద్రా! ఈసు[illegible]రుని యభిప్రాయము నాకేమియుఁ దృప్తికరముగా లేదు. ఈసుభాగ రాజధానికి భూ[illegible] [illegible] [illegible] - మాంత్రికుఁడై యున్న పనితోనే మని మనమా[illegible] [illegible] [illegible] ఏకనరకి [illegible]ులు సామంతులు పెక్కుండ్రు ఒక[illegible] [illegible] [illegible] [illegible] యున మా [illegible] [illegible] రాజ్యమై యుపేక్షింపఁబడుచుండెగదా [illegible] సా[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రాయమై [illegible] [illegible] [illegible] [illegible] [illegible] విశృంఖలాబద్ధ [illegible] [illegible] [illegible] భూపాలు [illegible] [illegible] తిరుగఁబడ [illegible] [illegible] మనరాజ్యము [illegible] ఈసువి[illegible]రుఁడు [illegible]యోచన మొనరింప [illegible]కార్యమును సలుపఁ[illegible] పని [illegible] [illegible] [illegible] సంతయుమొనరించి నసం దర్భపువేళ యోచనలని ప్రయోజనమేమి? కుడ్యమున్నఁగదా చిత్రవిలేఖనము? ఆ కుడ్యమే మోపు రాయి వదలి కంపోత్తరితము కాఁగాఁ జిత్రమెక్కడిది? దానిఁజక్కఁ జేసికొనుట మాని నఁజింతయేల? అది చక్కచేయుటలో గోడ కేయు పాయము కలిగిన చెట్లనియందురు. కలిగినను మానె - దానికై ప్రయోజనపని లేదు. ఆ సోమశేఖరుఁడలఘు విక్రమసోమశేఖరుఁడే యయినను నొక్కరుఁడు వాఁడేమి చేయఁగలఁడు. సాహస మొనరింపఁజాలు వాఁడుగాక కార్యము సాధించువాఁడా?

చ॥ మనసున నెక్కుడౌ దురభిమానమునం దంబడి మేర మీఱఁగా
ననయము నాత్మ శౌర్యమున నహంకృతి మైఁ గనలేక మొత్తఁగాఁ
జెనకుట సాహసం బొకటి చెల్లునె గాక తలంచి చూడఁగాఁ
దనరు నశేషకార్యసాధనము దానికి నైన వగ పేల భూవరా ॥

కావున మనము రణయానమే వెడలవలయును

చారు—సుమతీ! సువిచారా! మీ యిరువురి యభిప్రాయములు శ్లాఘ్యములుగా నున్నవి. మన మా భూపాలపురీశున కొక కపటమే మనము పంపుదము వాని మనఃప్రవృత్తుల వాని మోమున వేసి సామోపాయమున వానికిఁ గడమాట పచింతము వాని ప్రత్యుత్తర మందిలకించి కర్తవ్యము విచారింతము. ఆసోమశేఖరుని విక్రమాక్రమములను మున్ను నే విన్నప్పుడు నాకత్యంతాశ్చర్యమును, నిర్భరానందమును, దుస్సహసంతాపమును గలుగుచుండె. వాని శక్తివలన నాశ్చర్యము, నిట్టివాఁడు నాకు సామంతుఁడై సభా యుఁడగుఁగదా యని యానందము, వాఁడొకవేళ దిరుగఁబాఱినఁ గంటి నెరసగు నే యను భయమున సంతాపము నేను భీతిల్లుచున్నట్లే జరిగినది అయినను సామవిధాన మున వాఁడు నిష్కారణముగఁ గలహమునకు సాహసింపఁడని తోఁచుచున్నది. ఆజ్ఞాపత్రము వ్రాయింపుఁడు

శా॥ ఆలోచింపఁగ నన్యోన్యకార్యము లమాత్యశ్రేష్ఠులారా దయా
శీలస్వాంతతనూరకుంటిమిఁక నీక్షేపంబు పై నాసలే
కీలాగాడిన వచ్చువారమిదె నిన్నేపార్వఁగా నంచు భూ
పాలాధీశున కంత్యశాసనము పంపన్మాకు మేలయ్యెడిన్ ॥

అటులుండెను, మఱచియుంటిని. మన సేనానియొద్ద కా భూపాలపుర బ్రాహ్మ ణుఁడు వచ్చి మంతనములాడి పోయిన నాటనుండి యా సేనానిపై మీరు కాపుంచి యుంటిరే, యావలి వృత్తాంతమేమైనఁ దెలిసెనా

సువి—రాజచంద్రా! నాటనుండి విశేషములేవియు జరుగలేదు. ఆబ్రాహ్మణుఁడు మంతనములాడి పోయినదియొకటే. ఇకను గాలక్రమమునఁ దెలియఁగలదు

[ప్ర. సేవకుఁడు.]

సేవక—చారువర్మరాజచంద్రా! దండయాత్రాసమయమున నేలినవారి యాజ్ఞాపించు సామగ్రు లన్నియు సమకూర్పఁబడియున్నవి.

చారు—మంత్రులారా! మీరిందఱు నాయితముకండు. నేనే వెడలవలయును. ఈవసంత బుద్ధునంతయు మన మందే యుంచవలయును. సేవకా! అంతఃపురమున నందఱకు ప్రయాణసన్నాహ మొనరింపుము. ఇంకఁబోవుదము.

(నిష్క్ర.)

శ్రీ

ముక్తావళినాటకము.



ప్రథమాఙ్కము. ద్వితీయరంగము

వింధ్యోపాంతమున నడవి

[ప్ర సోమశేఖరుఁడు బోయవేషమున.]

సోమ—(స్వ) ఘూర్జరరాజగు చారువర్మ యిట్టి తీవ్రమయిన జాబువ్రాసియున్నాఁడు. ఈజాబున కనుగుణమైన ప్రత్యుత్తరము వ్రాయకున్న మహాసైన్యముతో నేతెంచి భూపాల రాజ్యము నాక్రమించెద నని వ్రాసెయున్నాఁడు నామిత్రుఁడగు బ్రాహ్మణుఁడు వానిసేనానితో మాటలాడివచ్చియున్నాఁడు కొంతద్రవ్యప్రయమమాత్రముకలిగెనా యీ ఘూర్జరరాజే భూపాలరాజునకుఁ గప్పములిచ్చుచుండిన లిఖితసాధనముల గ్రహింపవచ్చును అప్పుడుచారువర్మతో సకారణమైన వాదమునకవకాశముండును. నేనే పోయి యాసేనానితో మాటలాడివచ్చెదనేతెంచెదను

[ప్ర బ్రాహ్మణుఁడు [illegible]క వేషమున]

సోమ—ప్రియసఖుఁడ ఘూర్జరపురిసమీపమునకే వచ్చియున్నాఁడ

బ్రాహ్మ—అహా! అంతియు సమీపమునకే వచ్చియున్నాఁగా.

సోమ—ఏకేలయింతభయము!

బ్రాహ్మ—సోమశేఖరా! తెలిసె తెలిసె యీమోసపుఁదనమేల నేనంతయు నా సేనానితో మాటలాడివచ్చియున్నానే! అన్ని కార్యములు సాధింపఁగలుగుదునే? నాయెడ నింతవిశ్వాసము గలుగకున్నదెట్లు! నినుఁజూచిన వంటనే నలుకపలుకుననియున్న శత్రువుపురికి నీవే వచ్చుట చెల్లునా

సోమ—బ్రాహ్మణోత్తమా! భీతిల్లకుము నీయెడ నాకవిశ్వాసములేదు ఆసేనానివలన సంగతులెఱింగి దానిపై ద్రోహచింతఁజేసి యేయేకార్యము నెఱపవలయు నని నా

కభిలాషమునులేదు. మాకుగల లిఖితసాధనముల నీఘూర్జరరాజు స్వాధీనమున నుంచుకొనియున్నవాఁడు. వాని గ్రహింపఁబోయెద నని నాయభిలాషము

బ్రాహ్మ—ఇం దెవఁడైన నొక్కఁడు నిను గుఱుతించెనా యెంతటి కార్యమగును?

సోమ—మిత్రమా! నను గుర్తెఱింగినవారిం దెవ్వరున్నారు? ఏకేల యీ భ్రాంతి?

బ్రాహ్మ—ఇదేమిమాట? ఒక్కరైన నినుఁజూచియుండరా? ఇక్కడి రాజసైనికులు మనయుద్ధమునకు సహాయులుగా వచ్చియుండినవారుగదా?

సోమ—వా రిప్పు డెక్కడ నున్నారు? కొందఱు మాత్రము దప్ప నందఱును శత్రువులచే నిహతులు కాలేదా?

బ్రాహ్మ—ఆకొందఱున్నఁ జాలదా?

సోమ—అయిదాఱు సంవత్సరముల ముం దొక్క సారి చూచిన వారి కేమి జ్ఞాపకము?

ఉ॥ ఊరక యీవిచారమిది యెప్పుడు నన్ను నెఱింగియున్న వా।
రేరును లేరు రూపమొక యించుకయేని యెఱుంగ రానియా।
కారముగాదె మేననిట్టుకప్పును వేషముచాయ బోయె యి।
ప్డారసి ప్రాణబంధువుల కైన నన్నుం గుఱుతింప శక్యమే॥

నేనిప్పుడుండుస్థితిలో నా ముఖ్యబంధువులైన నను గుఱుతింపఁగలరా?

బ్రాహ్మ—సోమశేఖరా!

కం॥ ఎంతెంత నీవు చెప్పిన ।
సంతోషంబుప్పతిలదు స్వాంతంబునకుం ।
వంతలుదప్పవటంచుం ।
జింతించెద నమ్మదిని సోమశేఖర వింటే॥

సోమ—అదిగో! మరల నా పేరేల? "పిల్లోకి" యనుము.

బ్రాహ్మ—పిల్లోకియో గిల్లోకియో కానిమ్ము. మా ప్రాణములకు దైవమెక్కు వెట్టియుండ నీకు వేఱుబుద్ధి యేలపుట్టును?

సోమ—ఊరకే శంకింపకుము పోదమురమ్ము.

(నిష్క్ర.)

శ్రీ

ముక్తావళీ నాటకము.



ప్రథమాఙ్కము. తృతీయరంగము.

వింధ్యప్రాంతాటవి.

[ప్ర: ముక్తావళి-ప్రవాళవల్లి-నీలాలక.]

అందఱు— (అనుబంధము 2.)

నీలా—ముక్తావళీ! ప్రవాళవల్లీ! చూచితిరా! ఈవనమెంత ఘోరముగానున్నది? ఈ యపరాహ్ణమునను నడిరేయి యనిపించుచున్నది ఈవనసంతర్తుసముచ్ఛయమున నీ భూమిహిమానీవేళ యందలి చల్లదనముఁగలిగియున్నది

ప్రవా—ఔను ఈభూసతికి రవికిరణస్పర్శనములేమిఁ గలిగిన వియోగజనిత స్వేదమో యనుభంగి నున్నది

నీల—ఈతరు ప్రకాండములు తమనీడ నాశ్రయించిన వారికిఁదపన యోగముగలిగింపవని బద్ధకంకణములయినట్లు జలబిందువులచే రాజిల్లుచున్నవి

ముక్తా—ఎంతటి గాఢాంధకారమును మాయింపఁ గల యాచండభానుఁడు నిట్టుల నడిలఁదనుఁగబళించి కళాహీనుఁజేయుచు తమోగ్రహమో యను భీతినందుచుండెఁ జేకాంతిహీనమునొందెనని నాకుఁదోఁచుచున్నది.

ప్రవా—నీలాలకా! ఈ ముక్తావళి యాశయము కడుసొంపుగానున్నది దినకర ప్రచార రహితమగు నీయటవి నెట్లు వర్ణించెనో

నీలా—దీనికి దినకరస్పర్శనము మాత్రముగలుగవలయు

(లోపలమూల్గినధ్వని)

ముక్తా—ఇదియేమి? ఏదోధ్వని వినిపించె?

నీలా—ఆవైపున నెవ్వరో మూలుగుచున్నట్లుండి.

ముక్తా—అయ్యెడకేఁబోయి విచారింతమురండు.

ప్రవా—ముక్తావళీ! మనకేటికే? భయంకర కానన మృగముల కునికియగు నీ ఘనాటవి నిట్టి యార్తారావమ్ముబ్బురమా?

ముక్తా—ఇట్టిపగటి వేళ వనమృగములెక్కడివో? పోయి పరికింతము రండు

(వెనుక యవనిక నెత్తఁగా సోమశేఖరుఁడు నెత్తురుగాఱుచు మూర్ఛిల్లియుండును ప్రక్కన సింహము చచ్చిపడియుండును)

ముక్తా—చెలులారా! చూచితిరే? ఇతఁడెవ్వరో యిందు మూర్ఛిల్లియున్నవాఁడు ఆ ప్రక్కన సింగము చచ్చిపడియున్నది

ప్రవా—తెలిసెను. ఇతఁడు సింగముతోఁబోరాడి గాయములువడసి దానిం జంపియున్నాఁడు.

ముక్తా—వీఁడు శబర వేషము ధరించిన చంద్రకళాపతంసుని చందమున నున్నాఁడుగాని నిక్కంపు శబరుఁడు కాఁడు.

నీలాలకా! ఆసరసినున్న యుదకము గొనిరమ్ము. ఈ నెత్తురు గడుగుదము.

నీలా—ముక్తావళీ! మనకేటికే యీ ప్రసంగము?

ముక్తా—చెలియా! ఇది ధర్మమా? ఇట్టివాని మనము విడిచిచనవచ్చునా? నీరు తెమ్ము పొమ్ము

నీలా—(నిష్క్ర)

ప్రవా—ముక్తావళీ! నీ వన్నమాట నిక్కువము. ఇతఁడు వేషధారి కాకున్న నీ రూపమున కీ తేజమా? ఈ దుర్యత్న హర్యక్ష నిర్యాణ కరణ వీర్యమా?

(పునః ప్ర॥ నీలాలక జలకలశముతో.)

ముక్తా } ప్రవా } (సోమశేఖరుని ముఖము కడుగుదురు. పర్ణమంతయు మాఱును కవచము విచ్చెదరు రాజయోగ్యకవచీములోనఁ గనుపించును (విభ్రాంతిఁ జెందుదురు)

ముక్తా—ఆహా! ఇతఁడెక్కడి కిరాతుఁడే? అమేయ మహిమోపేతుఁడగు సుకుమారుఁడు ఇతని కరావలంబనము గల్గు నే తరుణీమణి ధన్యతఁ జెందఁదగియున్నదో! చెందియున్నదో! చెలులారా! మీ రెట్టయినఁ గరుణించి యీ ఘనోపకారునకుఁ బ్రాణదానమిచ్చితిరా. మీరు ప్రాణసఖులగుట యెప్పుడుగదా!

(అనుబంధము 3)

అందఱు—(సోమశేఖరునికి శిశిరోపచారము సేయుదురు)

సోమ—(కన్నులు తెఱచును)

ముక్తా—కన్నులు తెఱచుచున్నాఁడు. (స్వ) ఇదియే మోహనాకారము? ఈతం డెంత విశేషము? హృదయమా! నీకేటికీ తొందర?

సోమ—హా! హా! వనితామణులారా! నేనెచ్చటనున్నాఁడను?

ముక్తా—ప్రవాళవల్లీ! వచింపుము

ప్రవాళ—నీలాలకా! ఊరకేలయున్నావు? చెప్పుమమ్మ

నీలా—ఇదేమొయ్యారమే? మీకేలమాటలాడరాదు? నేనొక్కతెనో యుండుదునని?

ముక్తా—రాజకుమారా!

సోమ—తరుణీ! నేనెక్కడి రాజకుమారుఁడను బోయన

ప్రవా—ఆవేషము వేసికొన్నమాత్రముననే స్వాభావికముగా దాఁగకయుండఁగల తేజ మెందుఁబోవును?

ముక్తా—

ఉ॥ నీయనురూపరూపసరణింగనుఁ గొంటిమి రాకుమారనే।
బోయనటంచు నీకరణిఁ బోలదు వేసుగ వాదులాడఁగా।
నీయెడనుండ నేమికత మెవ్వఁడ వెవ్వరు తల్లిదండ్రి నీ।
కేయవి యూరుపేరు లివి యెల్లనుఁ దాఁపక యానతియ్యవే॥

నీవు దాఁచకుము. నీమోముదమ్మి రక్తసిక్తమైయుండినందున మేము కడిగినపుడు నీస్వరూపము వెల్లడియె. అదియట్లుండినను, నీలోపలనున్న రాజ్యయోగ్య కవచములుండలేదా? నీవెవ్వర విట్లుండుటకుఁ గారణమేమి?

సోమ—(చూచుకొని) (స్వ) ఎవ్వరుండు నీతరుణీమణి? దీనిస్మేరాపాంగము నాయాయాసమునంతయు నడంగించుచున్నది.

ముక్తా—రాకుమారా! నన్నట్టిగాఁజూడకుము నీ వృత్తాంతమానతిమ్ము

సోమ—అబలా! నీవునన్నుఁబలుమారు "రాకుమారా" యని పిల్చుచుండ నిక్కముగా రాకుమారుఁడనే యయ్యెద. దేశదర్శనాభిలాషముఁబూని యిక్కడకు వచ్చుచుండ నిర్జనవనమున సింహము నన్నుఁ గొట్టెను. ఈగాయమునుండి వెడలిన రక్తపూర్ణమునకు మైమఱచితిని (భుజముఁజూపును)

ముక్తా—ప్రవాళవల్లీ! నీలాలకా! చూడరే యెంతగొప్పగాయము (అని కవచముఁ దెంచి నీటఁగడుగుచుఁ గన్నీరునించును.)

సోమ—అబలా! నీకేటికిఁ గన్నీరుగలిగెను? నాకుఁద్ధలబాధకై వగచెదేవా? విగనకు మది యేమిచేయఁగలదు? (స్వ) ఔరా! ఈయతివకరస్పర్శ మెంతానందముగలిగించె!

(ప్ర) తరుశీమన్నా నాకీనాఁడింత ధన్యతగలుగ నాపాలిభాగ్యదేవతవైవచ్చిన నీ వెవ్వతెవో యానతిత్తువా?

(అనుబంధము 4.)

ముక్తా—(లజ్జనభినయించును.)

ప్రవాళ—రాజపుంగవా! ఈకన్యపేరు ముక్తావళి. ఈమె ఘూర్జరరాజగు చారువర్మ కూతురు.

సోమ—హా! దైవమా! (మూర్ఛపోవును)

ముక్తా—అయ్యో! ఇదియేమేనీలాలకా? మరల నీపురుషపుంగవుఁడు మూర్ఛిల్లెను? అకటా! ఈతఁడు కనుదెఱచి మరలమాటలాడఁగలుగునా? ఏమిబాధ కలిగియున్నదో?

(లోపల గుఱ్ఱములధ్వని)

ప్రవా—ముక్తావళీ! ఇదిగో గుఱ్ఱములచప్పుడు. మనరాజసైనికులు వచ్చుచున్నట్లున్నది. పోదము.

ముక్తా—సైనికులువచ్చిన నేమిచెసెదరే? మీకెంతక్కటికము లేనివారే? ఈపురుషవరుఁడిట్లు మూర్ఛిల్లియుండఁ బాసిపోనెంచెదరు?

నీలా—ముక్తావళీ! ఎకుబుద్ధిచాలదు. మనసైనికులు మమ్మిక్కడఁజూచిన నేమనరు? ఊరకరమ్ము

ప్రవా }
నీలా } —(ముక్తావళి నీడ్చుకొనిపోయెదరు.

[ప్ర. రాజసైనికులు.]

1 రా. సై—ఈతటాకమునఁ జలపానముఁజేసి యుండింతవిశ్రమింతము.

2. రా. సై—ఇదియెవ్వరురా? ఎవరో మూర్ఛిల్లియున్నాఁడు? వేషము రూపము గట్లున్నది

3 సై—ఏని సెక్కడనో చూచినట్లున్నది

4 సై—ఇంకిపెంగముంజూపెము ఉనితోఁబోద్రాఁడి చంపియున్నాఁడు

2 సై—ంని సెత్తుకొనిపోయి కాపాడి మారాజునకిత్తము

3 రా—ఎట్టిసింహాయతిసత్వుఁడు భృత్యుఁడుగాలక్షించిన మారాజున కానందముగల్గు.

అందఱు—(ఎత్తుకొనిపోగుదు)

[పునః ప్ర ముక్తావళి-ప్రవాళ-నీలాలక.]

ముక్తా—(చూచుపితిల్లి) అయ్యో! ఆమో నాంగు నింకెన్నఁడుచూతునే?

(అనుబంధము 5)

నీలా—ముక్తావళీ! మనభటులు వానినవశ్యము సంరక్షింపఁగలరు యోచింపకుము పోదము. విచారింపకరమ్ము (నిష్క్రా.)

ముక్తావళీనాటకము

ప్రథమాంకము-చతుర్థరంగము

చాపవర్మయాస్థానము

[ప్ర: చాపవర్మ-సునీతి-సువిచారుఁడు-సోమశేఖరుఁడు (భుజబద్ధుఁడై) భటులు.]

చారు—సోమశేఖరా! నీచందమంతయు దెల్లిసెంగదా? నీ బ్రాహ్మణుఁడు నున్న యుదంత మంతయుఁ జెప్పె కనిమసఁగ దెలకెగతిరుగులాడుచు నెట్టివారిన్నరకుగొనని యుపాం కృతిగల నీవిపుడు మాకు నంటయింటికుంటెలవయితివి మీతాతలమొదలొక్కని మా కుఁబాలికకోరిచ్చుచుంటిరి నాలుగైగు వత్సరములనుండి మీకవాంకృతియెచ్చె దానన్నగముఁజేసితిరి అంతరితత్వము ముఖ్యముగాని ఘనము ముఖ్యముగాదను చింతచె మేమూరకుంటిమి రెండువత్సరములక్రిందట నసము చెసికొంటిరి దానికిని నూర కుంటిమి. ఈసంవత్సరము బరిమాని గ్రాయితిగొ గిప్పు మెయిస్వామిని వాసితిరి కావరి ముహెచ్చె మాసేనాని తకుని బోడజెనకొని రాత్రియు యాపకె గంకించితిర మాయనేమొదిన సంగిమున్నగుపాడజెప్పె మాంగిముపల మాయిూపాయేతెంచి తివి నేమూయుతాం చి నసకన పకును వి ంచప బసెయున్నడ శిప్ప జెప్పుదువు?

సోము—నశ్శ్రలదాడుగిపుయు మనసునకునచ్చునభంగిఁ దుపునచ్చును మ్యోసెనాని ఏమియుచానిగాని నందుఁడు నాకె ప్పైననొసర్చుయున్న నా లన నికొకి మాసి మును గలిగియుండెపు పె గా ఁ ప్పునాఁగా దానిశిక్షించి ప్రయోజనమేమి? నే న్నునో పిసెఁబగవాఁడె పాలకర్మములు గతిగూడినను యధీసుఁజేసె. పియించ్చకు నచ్చునభంగి నొసర్పుయు అయిన నా ప్రాప్తాన ముకటెకిలగు. నిను వేఁడెపెచ్చునన్నిఁజెప్పె దను. వృతికిఁగొంచెమైనఁజంకని పాసనమాత్రుఁ డినన్యసహాయుండైయున్న వాఁడు కోరినకోరిక విని జరుపుకుసూలమి గలదేని గుడి వెద

చారు—నిర్భయముగా పచింపుము.

సోమ—

శా॥ శూరాగ్రేసరుఁడన్ రణేతరమ్మతిన్ శుక్రాంగవొప్పున్ ధను
ర్నారాచంబుల ఖడ్గకంకటములన్నాకిచ్చి నీక్షమా
వారిన్ నాపయిఁ బంచియుద్ధమునఁ జంపంబంచి చంపించియా
వీరస్వర్గముఁగల్గఁజేయుటకు నేవేనోళ్ళఁ బొగ్డింతెదన్

ఇదియే నాకోరిక. నేశూరుఁడనై శూరాగ్రేసరులనిపుతికెక్కిన వంశమునజనించిన వాఁడ. ధనుర్బాణముల ఖడ్గవర్మముల నాకిచ్చిన యిచ్చకువచ్చిన యొక్కరితోనైనను బెక్కండ్రతోనైనను ననిసేయించి ననుఁజంపి వీరస్వర్గము ఘటిల్లఁజేయుము. నీవును శూరశ్రేష్ఠుఁడనిపుతికెక్కినాఁడవు. నీశూరతకిదిగదా సార్థకము ?

చారు—నీశూరగుణము చాలును. చెఁజిక్కి నిర్బంధితుఁడైయున్న విరోధితో యుద్ధము చేయించుట యారాజనీతి ? అదిగాక నినుఁజంపవలయునను నభిలాషము నాకు లేదు భూభారమేమైనఁదక్కినగునా ? మృతితప్పించుకొను నుపాయమునే చెనున్నది. నీవైమృత్యువు నెదుర్కొన్నయత్నము లేదు ఇదినామాట. నేటినుండి పదిసంవత్సరములు మాకుసంగోరుగాఁగప్పము మాకీవలయు. తరువాతఁబాతికబాగముఁ జేసికొనవలయు. మాభృత్యతనొప్పికొని మాకులిఖితసాధనమిచ్చి యా భంగి జరుపుటకుత్తరవాదులుగా నీవుగాని మీతండ్రిగాని యైదేడులు మాయధీనమున నిర్బంధనమున నుండవలయు ఒప్పికొంటివేని జాబువ్రాయుము నీ తండ్రింపిలిపింతును

సోమ—రాజా ! ఈమాటలాడవలెను నోరెట్లాడెను ? ధరరణకంకణాంచితుఁడై యుద్ధమే మోక్షసాధనముగను రణరంగమే పరమస్థానముగను ప్రత్యర్థి నిహననమే సర్వైహికాశాపూర్తిగను భావించియున్న నేనాయిందుకు సమ్మతింపవలయు ? ఈమాట వలననాదేశముకాదు లోకమంతయు నిలువవలసినను, నింతింతగాననుఁగోసినను, నాయసువులన్నియు నిక్షేపయాడిపడినను, నెనిందుకియ్యకొందునా ? నాప్రాణముల వెంతతీపు ! అనిటలాతుఁడే యాపనిచేయుమన్నను జేయదునా ? నేనంత భీరుఁడననుకొంటివా ? ఎంతపొరవడితివి ? నాప్రాణములనంతిమధురములుగాఁజూతునని నమ్మితివా ? ఎంతిమూఢవిశ్వాసము ? నాముక్కున నావిగలుగ నేలోకనికి దాసుఁడుగానుండమెకొందునని తలంచితివా ? ఎంతతప్పుఁదలఁచితివి ? అర్థముగాదు, వీసమున విసమైనగు నికుఁగప్పము నేనేల యీయవలయు ? నామొకని ప్రాణమునకై తరతరములుగా మాపారతంత్రికమ్ముకొనుమంటివా ? తెపుదమ్ముపొందె నేఁడేచచ్చెదఁగాక నాస్వాతంత్ర్యమను ప్రాణమునీచేఁ జిక్కదు ననుఁబాసిపోవదు నీ చెఁజిక్కియున్నానని యీ గుర్వాలాపములనే నాడకుము

(అనుబంధము 5)

ఈ పాపాత్ముల నేఁ బరికింపుచుండఁగా నీవేళ నానిలాత్ముఁ డాడియున్నను, వాని మూఢపకన్ను మూయి—మచుంటిని యత్త్రిరాజనిర్భాగ్యుని మాటయెంత—

చారు—అక్క మా! ఇంకనో రుమూయము పంచయూర్బాటములన్నియు విననవ్వ కుతూహలమునఁగాని యింకొంచెమనలనఁగా చింతిపలకు నెనుమాటలాకనిచ్చుట. అయినను నికింకొక్క నెలదినములు గడువిచ్చెద. సేవకులారా! ఆసేనాపాతకుని నేఁడే పట్టణమధ్యమున నురిదీయుఁడు. ఆ బ్రాహ్మణ చండాలుని సముద్రముదాఁటించిరండు

క॥ క్రూరాత్మున్నృశంసునిఁ జీ!
జారాసుతుఁ గొంచునరిగి సౌరాష్ట్రపురిన్ ।
కారాగారము నం దిడి ।
యారూఢిన్ గావఁజెప్పఁ డనిమేషునకున్ ॥

ఈనీచాత్ముని సౌరాష్ట్రపురమునకుఁ గొనిపోయి యచ్చటి యంధకారగృహమున నెలదినములుంచియుండి పిదపఁ గొనిరండు. మనయనిమేషుని కనిపైఁ జక్కని కాపుదల కలిగియుండుమనుఁడు. ఇప్పుడే భూపాలపురిపై దండు వెడలవలయునని నూతన సేనానికి నియోగముఁ గొనిపొండు. (నిష్క్ర.)

శ్రీ

ముక్తావళీనాటకము.



ప్రథమాఙ్కము-పంచమరంగము

అంతఃపురము.

[ప్ర ముక్తావళి, చారుహాస]

ముక్తా— (అనుబంధము 6.)

చారుహాసా! ఈకార్యము ఎటు సాధ్యముకాదన్న నే నేమనఁగలను? లోకమంతియు, నీపతి నీస్వాధీనమున నున్నవాఁడనియందురే?

చారు—ముక్తావళీ! లోకమంతియు నీవన్నట్లనుట యథార్థమే. ఉండుటయు యథార్థమే. ఐననాయత్నమింతేమియు సాగకున్నది నయభయగతులనాపతి నుద్బోధించితిని నాపరిణమునపైఁబడి వలదనియె. నే నేమిచేయుదును? ఊరకయుండక! మీతండ్రియింతలోనె నిన్ను నాగకేతునకిచ్చి వివాహము చేయనెంచియున్నాఁడే? ప్రయత్నము లన్నియుఁజయప్రదమౌనా? దీనికేల్ల చేయుదువు.

ముక్తా—అందువలననే నీవు నేఁజెప్పినపనిఁజేయకున్నావా?

చారు—ముక్తావళీ! అందుకుఁగాదు. నీమాటచేసినదాఁక చాలదా ఈప్రస్తావముననే నాగకేతునిపై నాకుజ్ఞాపకము వచ్చినంతన నడిగితి

ముక్తా—ఆనాగకేతునిఁ నేఁజూచి యే యెఱుఁగనిదా? నాకేదియేమో తప్పుచున్నాఁడు నెలదినములలో రామన్నాఁడెట్లు ఇంతవరకు నేనెఱుఁగనుగాక అది యుండని చారుహాసా! నాకొక్కటిచెప్పవలయునని తోఁచుచున్నది. వంచన కార్యమని త్యజింపక చేసెదవా?

చారు—ఎట్టికార్యముగాని తెగసాహసించి చేయఁగానని మునుపే యొకటిఁగయుండు నేఁ జెప్పవలయునా?

ముక్తా—కారాగృహము నేమఱక నీపతి కాచియుండ నొక్కొకవేళ నీవయ్యెడకుఁబోవు టకలదుకదా? ఏయందున్న సమయమున నీపతినిఁ జూచుటయుఁ గలదుకదా? అప్పుడు గాని నీపతి భోజనాదులొనర్చుకాలమునఁగాని యేదేనిపరాకునఁ జెఱసాలతలుపు తాళములు చేఁజిక్కుట గుర్తెఱుఁగఁగా నట్లొదవినపుడు వానిబంధవిముక్తునిఁ జేయుటదుష్కరమా?

చారు—ముక్తావళీ! నీవెంతవెఱ్ఱిదానవు? నాపతి కనిమేషుఁడను పేరన్వర్థముగానున్నది. అతనికిఁబరాకుగాని స్వామికార్యమున నిద్రకానిగలుఁగునా? అదియెట్లున్నను, నూర్గురకన్న నెక్కువగానున్న కారాగృహము వెలుపలివాఁకిటి కావలియందు వారి నెట్లు మీఱిపోవలయు? ఇదికానిపని

ముక్తా—చారుహాసా! అయిననాభాగ్యమింతయేకదా?

(అనుబంధము 7.)

చారు—ఊరడిల్లుము నేనింకనుఁబ్రయత్నించిచూచెద దైవమున్నాఁడు

(నిష్క్ర).

శ్రీ

ముక్తావళీనాటకము

ద్వితీయాంకము-ప్రథమరంగము.

దేవాలయము.

[ప్ర: బాదరాయణుఁడను యోగి.]

బాద—(జపముఁజేయుచుండును).

[ప్ర: ఒకపురుషుఁడు.]

పురు—యోగిచంద్రా! నీదర్శనమువలనఁ గృతార్థుఁడ నైతి

బాద—నారాయణ! ఏలవచ్చితివి?

పురు—అయ్యో! పండ్రెండుసంవత్సరములనుండి కుక్షిశూలచే బాధపడుచున్నాను.

బాద—భోజనము చేసిన వెంటనే కలుగునో?

1 పురు—కాదు—

బాద—మాకుఁ దెలియును కొన్నిశూలములు జీర్ణమునకు వచ్చు కాలమునఁ గలుగును

1 పురు—నాకట్లునుఁ గాదు

బాద—అప్పుడు నీశూల రెంటికిఁ దప్పు తినయుచ్చచొప్పునఁ గలుగును

1 పురు—భాగ్యము మహామహుఁడవు నీకుఁ దెలియని విషయమేమున్నది? నా కుదయమునఁ గలుగును

బాద—రేపమావాస్యనాఁడు రమ్ము శ్రేయస్సుఁ జెప్పెదను.

1 పురు—అమావాస్యవఱకు నిండియుందురా?

బాద—నారాయణా!

1 పురు—అయిన నాకు సెలవా!

బాద—కూర్చుండుము. ఈయూర విశేషములేమి?

1 పురు—సర్వవిషయములఁ గరతలామలకప్రాయముగాఁ గాంచు మీకుఁ దెలియని విశేష మేమున్నది?

బాద—నారాయణ! అయినఁబోమ్ము. (1 పురు. నిష్క్ర.)

[ప్ర. 2వ పురుషుఁడును, గ్రుడ్డివాఁడొకఁడును.]

బాద—(చూచియుఁజూడక) కన్నులు లేవు. కన్నులు లేవు.

2 వ పురు—మహాత్మా! ఈయన తమయొద్ద నొక కార్యమునకై—

బాద—కన్నులు లేవు కన్నులు రావు

గ్రుడ్డి—అయ్యా! నా కన్నులకొఱకుఁగాదు. అవియెప్పుడో పోయినవి. నా కూతురు సర్వలక్షణసంపన్నయై యుండినను దానిమగఁడు కురూపి వేశ్యాలోలుఁడై యామె నుపేక్షించుచున్నాఁడు.

బాద—అందుకే కదా మేము "కన్నులు లేవు కన్నులు రావు" అంటిమి

గ్రుడ్డి—మహాత్మా! అజ్ఞులకు మాకిట్టి గూఢాశయములు తెలియఁగలవా! నాయల్లునికిఁ గన్నులు గలుగు నుపాయమైన నేమి?

బాద—నేఁడమావాస్యనాఁడు రమ్ము, చెప్పెదను. ఊరిలో విశేషమేమి?

గ్రుడ్డి—అయ్యా! నా బిడ్డ గోడే విశేషము.

బాద—ఇంకఁ జాలుపో నారాయణ!

2 పురు
గ్రుడ్డి } (నిష్క్ర.)

[ప్ర॥ చారుహాస-వీరబాహుఁడు]

చారు—స్వామీ! ఈతఁడు నా మిత్రుఁడు

బాద—[illegible]

వీర—[illegible] ప్రకృతిచే [illegible] భిక్షుకుఁడనయ్యున్నవాని మెప్పించి [illegible]. వారి [illegible] పెండ్లాము

బాద—[illegible]

చారు—నాలుగు సంవత్సరములనుండి యూరక చెవుడు పట్టియున్నది

బాద—ఆమూలనున్న మూటలోఁ దైలముగల కాఁచకుప్పె యున్న దిట్లు గొనిరమ్ము.

చారు—(పోవును)

బాద—(గట్టిగా) నీకు మిక్కిలిగాఁ జెవుడు కలదా ?

వీర—నా పేరు వీరబాహుఁడు.

బాద—(నవ్వి) కొంచెమైనను వినరాదా ?

వీర—వాననిలిచినది కొంచెమెందుకు ?

బాద—ఎక్కువగానున్నదే ?

వీర—మీవంటివారుండ నాకేమి తక్కువ ?

(పునః ప్ర॥ చారుహాస, కుప్పెతో.)

బాద—(వీరబాహుని చెవిలోఁబోసి) కొంచెముని ద్రప్పట్టుచు పండుకొననిమ్ము.

వీర—(పండుకొనును).

బాద—చారుహాసా ! ఊరిలో నేమివిశేషము ?

చారు—ఎన్నియో విశేషములు. నేనొక్కటిఁ బ్రార్థింపవచ్చియుంటి.

బాద—అదియేమి ?

చారు—చిరకాలమునుండి నేను సంతానము లేకున్నాను - మీరు మహాశయులు. నాకై దైన ననుగ్రహింపవలయు మీరువచ్చి పది దినములయియుండినను మీఖ్యాతి యూరంతయు నిండినది-రాజాంతఃపురమునకుఁ దెలిసినది మఱిచితి మీయెడకు నేఁడో రేపోయీ రాజుకూతురగు ముక్తావళియొక యర్థము నభిలషించి ప్రచ్ఛన్నము గా రావలెనని యున్నది

బాద—ఏమి కార్యము ?

చారు—ఏమికార్యమో యాయమయే చెప్పఁగలదు మీరు చెప్పుమన్నఁ జెప్పెదను. (చిఱునవ్వునవ్వును)

బాద—దివ్యదృష్టి దర్శించిన నాకుఁ దెలియనియర్థమేమున్నది ?

చారు—మీకుఁ దెలియనిదేమున్నది ? ఆలోచించితిరిగదా ? అదిగో నవ్వుచున్నారు. అప్పుడే విదితమయ్యెఁగాఁబోలు ఇంతవిచిత్రమోహమైన సాయమ నేమనవలయు ? తా నెక్కడఁ; దనతండ్రికాజన్మవిరోధియగు సోమశేఖరుఁడెక్కడ ?

బా॥—(ఆశ్చర్యపడి) వాఁడిప్పుడు చెఱసాలనున్నాఁడుగదా ?

చారు—ఇంక మూఁడునాల్గుదినములలో మా రాజాతనికిచ్చిన నెలదినములు గడవుమీఱు ను శిరచ్ఛేదనమొకాఁగలదు. వాని రాజ్యమంతయుఁబోయెను. వానితండ్రియు యుద్ధమున మృతిఁజెందెనఁట

బాద—(కన్నీరునించి) ఏమి చేయఁ దగు ?

చారు—అయ్యో! మీకును గన్నీరువచ్చుఁగదా? ధీరగుణముగల్గు వారికెవ్వరికిఁ రాదు? అట్టిమోహముగల యీకన్య నేమనవలయు? నాపై నామెకుఁ గోపము?

బాద—అట్లనా? ఏటికి?

చారు—(బాదరాయణుని చెవిలోఁ చెప్పును).

బాద—నీమగఁ డట్టివాఁడైయున్నపుడు నీవేమిచేసెదవు?

వీర—(లేచును)

బాద—మూఁడుదినములిట్లే యితని కీతైలము వేయుము, సుఖమగును.

చారు—నాకేమియుఁ జెప్పకపోయితిరే?

బాద—సంతానమునకా! ఈపమావాస్యనాఁడురమ్ము.

చారు }
వీర } (నిష్క్ర.)

[ప్ర: 3-వ పురుషుఁడు. పడుచు.]

బాద—ఈయమరాజు కూతురా?

3 పురు—కాదు. ఈయూరనేయున్న శరభరాజను పేరుగల భట్టువానికూతురు.

బాద—శరభరాజుకూతురైన రాజుకూతురేగాదా?

3 పురు—అయ్యో! నాకుఁదోఁచకపోయె. ఈకన్యకుఁ గొంచెము గ్రహబాధయున్నది.

పడుచు—(తలయూపను బ్రారంభించును)

బాద—(మంత్రములుపఠించి గ్రహమువిడిపించి పంపును).

3 పురు }
పడుచు } (నిష్క్రమము)

ప్ర॥ ముక్తావళి (మాఱువేషమున) నీలాలక

ముక్తా—మునీంద్రా! మీపాదయుగము దర్శింపనెంచితిని.

బాద—నీవీరాజు కూతురవా?

నీలా—మునీంద్రా! సర్వజ్ఞులరగు మీయెదుట నింతయడుగుచున్నవేమి మునీ, వచ్చిన దేమి? దాఁప నేటికి యీమె యీరాజు కూతురేయగును.

బాద—(యోచించి) ముక్తావళియా యీయమ పేరు?

ముక్తా—భాగ్యము.

బాద—తరుణీ! నాకుఁజూడ మోహమే యీబాలకకుఁగారణమై యున్నది. నీప్రియుని పేరు సకారాదియా?

ముక్తా—భాగ్యము.

బాద—వాఁడిపుడు కంఠగతప్రాణుఁడైయున్నట్లున్నది.

ముక్తా—భాగ్యము.

బాద—వానికి క్షేమము గలిగింప నిపుడుచేయు ప్రయత్నములన్నియు నిష్ఫలములయిన ట్లున్నది. అప్పులేనివాని యాటంక మెక్కుడుగానున్నట్లున్నది

నీలా—అప్పులేని వాఁడనఁగాఁ దెలియదయ్యె.

బాద—నాజ్ఞానచక్షువులవలన నంతమాత్రమే తెలియుచున్నది. మీరెఱుఁగఁగలరు.

ముక్తా—దేవా! మీమాటయథార్థము. నీలాలకా అనిమేషుఁడుకదమే?

నీలా—ఆహా!

బాద—తరుణీ! ఇది నెఱవేఱని కోరికయే? నీకెట్లుపట్టుపడెను?

ముక్తా—మహాత్మా! మీమాటయథార్థము కాకుండునా? ఆపురుషపుంగవుఁడు నాకు మగఁడు కావలదు నాయభిలాషపూర్తియుఁ గావలదు నాప్రాప్తమెట్లున్నదో యట్లువుఁగాక ఆధరణీశకుమారుఁడు సోమశేఖరుఁ డనువాఁ డిపుడు కారాగృహమునఁ గ్రూరాత్ముఁడగు మాతండ్రి శాసనమున నురిత్రాటకెక్కనున్న మెడతోనున్నవాఁడు. ఎట్లయినఁజేసి యతని నందుండి వెడలించితిరా యంతయేచాలును. అతఁడు ప్రాణవంతుఁడై యున్నాఁడని విన్నఁజల్లఁగఁ బ్రాణములవాసెద - ఎట్లైన నను గ్రహింపవలయు (నమస్కరించును)

బాద—తరుణీ! నీకుధీరమానసమున్నదా?

ముక్తా—దేవా! ధీరమానసమునకు నన్నగ్నిలోనొక యామ ముండుమన్న నుండఁగలను.

బాద—అయినఁజూడుము. (నీలాలకపైపొడి వేయును)

నీలా—(మూర్ఛిల్లును)

ముక్తా—(భయమున) దేవా! ఇట్లేఁ

బాద—తనయా! భయపడకుము ఇదిసమ్మూర్ఛికాశేయొను మూర్ఛికామార్గము ఎట్టివారిఁగాని యిదిరెండుయామములు తెలివిలేకుండఁజేయును నీతో నేనాడుమాటలు నీసఖివినరాదని యిట్లొనర్చితి ప్రనాకకా తురవు-అందుఁబోయి కూర్చుండుము మాటలాడుము అమ్మకో! ఏమియోచించెదు? నీచెలికిఁ గావలెనన్న నిప్పుడే తెలివివచ్చునట్లుచేయఁగలను పోయిరమ్మ

శ్రీ

ముక్తావళీనాటకము.

ద్వితీయాఙ్కము-ద్వితీయరంగము.

కారాగృహము.

[ప్ర: లోపల సోమశేఖరుఁడు-వెలుపల అనిమేషుఁడు.]

సో—ఆహా! ఇట్టినిర్భాగ్యుఁ డెందైనఁగలఁడే? ఈచారువర్మహతకుఁ డిట్టిదుష్కృత్యము సేయఁబాల్పడునే? నాకార్యమున నాతండ్రిప్రాణములఁగోలుపోయె. నేనేరపురి దీయఁబడుచున్నాను. నాకేలయీయపకారము? ఈచారువర్మ చెప్పినభంగి నాచరించి పట్టణమునకుఁబోయి రేపేయుద్ధమునకు వెడలివచ్చి వీనిజయింపఁజాలనా? ఇట్లేలచేయరాదు? ఆహా! నాకెట్టిభ్రాంతిగలిగెను? ఇట్లుయోచించుచున్నాను? నాప్రాణమునకా నేనింతదురటిల్లపలయు? నన్నుముద్దుచేసి పెంచిన తండ్రిలేకయున్న యీపాడూరికి నూరకయే నిర్బంధములేక యీచారువర్మపంపినను నేఁబోవఁజాలఁగదా? ఇట్లుండ నీదురాత్మునికిఁ బత్రమువ్రాసియిచ్చి నేఁబోవుదునా? అవశ్యము హతుఁడనయ్యెదఁగాక. అయిననొకటిమాత్రము నే నోచనైతిని. సింగముకాటున బెండ్లుపడియుండిన నన్నానాఁడాదరించిన యారమణీమణి నాశ్లేషింపలేకుండినను, ముద్దాడఁజాలకుండినను జూడనైనఁ బ్రాప్తిలేకున్నదికదా? నిశ్చయముగఁజావనున్న నాకుద్దైవ మీకొదవగలిగించె. ఆనాఁడా తరుణీమణి సాభిలాషముగ నన్నుఁజూచినచూపు నాకన్నులపైఁగట్టినట్లున్నదిగదా! ఆముద్దుమోము మఱచితి. ఆపటువుగుబ్బలచాయ మఱచితి. ఆసోగకన్నులమఱచితి. ఆబంగరుమేనిరేఖ మఱచితి. ఆకోమలహస్తములమఱచితి. ఆచేతులు నామేనులు నిమిరినపుడు నాకుఁగలిగిన యానందముమఱచితి మఱచితి, మఱవకున్నను మఱవఁగలను. కాని యాప్రేమనిండుచూపుమఱువఁజాల. ముక్తావళీ! నాకంతయే భాగ్యమునుమా!

(అనుబంధము ౧)

పరమపదవాసా, నినునమ్మియున్నవాఁడ. ఎట్టివేళనయినను, నిన్నుమఱవనివాఁడ. ఆసంకృతివేళమునపిచ్చలవిడిముందు వెనుకలెంచక శాత్రవుని యూరికసహాయుండనైవచ్చిన నాసాహసమునకీ విధితగినదే. సర్వసముఁడవై భక్తజనక్షేమంకరుఁడవై

శ్రితాళికాపదలఁబ్రాపు నవునాకాపదగలిగించుదువా ? సోమేలు కొలఁకిట్టి పాటునాకుఁ గల్పించితివిగాక సభక్తితాత్పర్యమున నేనిది నమ్మఁగలవాఁడ. ఇఁకఁగొన్ని దినములు మనియున్న నాపూర్వపాప ఫలములనే నింకెమనుభవింపనుంటినో? అవియన్నియుఁ బాపినను నీసన్నిధికిఁగొనవెంచు టనుగ్రహముగాక నిగ్రహమేలను? దేవా! తేప్పుడు యమున నిరాధారముగనను నెసరసకుఁగొమ్ము. మాముక్తావళిని రక్షింపుము అచే లువకు సర్వైహికసౌఖ్యముల నొసఁగుము. పరమేశా! ఇదె నమస్కరించువాఁడ.

సీ॥ సకలైహికానంత సౌఖ్యంబు లొసఁగునా
కేనారియవిరత ధ్యానమహిమ
యననుభూతాతి లోకానందము ఘటించు
నేనాతిరుచిరాభిధానగరిమ।
నాకలోకామితాస్తోక సంపదలిచ్చు
నేభామసన్నికర్షాభిలాష।
విగతాచరణలోక విస్మృతిఁగలిఁగించు
నేలేమకడగంటి వాలుచూపు॥

తే॥ గీ॥ అట్టిముక్తావళి దశనాళివిజిత।
సుచిముక్తావళికి సర్వశుభ మొసంగి।
చెలఁగిపాలింపుమయ్య రక్షింపుమయ్య।
దివ్యవిజ్ఞానభావమో దేవ దేవ॥

అనిమేం—(ఇంతవఱకటారకయే లేచిచూచుచు "ఎవరది" యనుచుతాళము చేతులఁబట్టి చూచుకొనుచు తలయూచుకొనుచుండి నిద్రించును

(ప్ర॥ బాదరాయణ. ముక్తావళి. పురుషవేషమున)

అని—(లేచి). ఎవరక్కడ? ఎవరక్కడ?

ముక్తా—నేను. (అనిచూర్ణము చేయును)

అని—(మూర్ఛిల్లును)

బాద—(అనిశేషుని మొలనున్న బిగము చేతులవిడుచుకొని కారాగృహముద్వాకిలి తెఱచి

సోమ—(లేచి) ఎవరక్కడ?

బాద—సోమశేఖరా! లెమ్ము. పోదమురమ్ము

సోమ—నీవెవ్వరవు ?

బాద—సోమశేఖరా! నీపినతండ్రిని మీనసాథునిఁ గుఱుతెఱుఁగవా ?

సోమ—దురాత్మా, నను మోసము చేయఁజూచెదవా ? నాపినతండ్రి మీననాథుఁడిట్టివేళ నిచ్చోటికెటువచ్చును ? ననుఁజంపవచ్చియుండిన నీవంచనయేల ?

మీన—కుమారా! నినుఁజూడ సంతోషముగలుగుఁగదా ? ప్రతిపక్షధరణీపాలక దంతావళీకేసరికిశోరని కాళుఁడవై యెదురెందులేని కడిమిఁదిరుగునీకాయిట్టిపాటు ?

సోమ—(స్వ) ధ్వనియట్లేయున్నది. పితృవ్యా! వచింపుమిదియేమి స్వప్నమా లేక నిక్కవమా ?

బాద—కుమారా! నమ్ముము. నేనేమీననాథుఁడను.

సోమ—పినతండ్రీ! మన్నింపుము. ఈచారువర్మఘాతకుఁడు నాకొనర్చియున్న యప మతివలవ మోసమంతయుఁ బొడవుగాంచినను జుట్టుకొన్న ట్టులుండుటచే నాకన్నుల నేనమ్మఁజాలకున్నాను వచింపుము, నీ వెట్లువచ్చితివి?

మీన—మాటలకవకాశములేదు. నినువిడిపింప యతివేషముఁబూనివచ్చితి లెమ్ము వెడలిపొమ్ము

సోమ- -ఆహా! నాభాగ్యమసమానము. ఇదేవచ్చెద (బట్టలువెుదలైనవి కట్టుకొనికూరుచుండి) పితృవ్యానాతప్పు మన్నింపుము నేనిక్కడనుండి రాఁజాలను.

మీన—అయ్యో! ఇదియేమిభ్రాంతి? రేపునిన్నురిదీయుట కీరాజచండాలుఁ డాజ్ఞాపించియున్నాఁడే? సిరికి మోకాలొడ్డినభంగి సంపదకు వీపుచూపినధంగిఁ జేసెదవేల ?

సోమ—పితృవ్యా!

ఉ॥ తోఁచకపోయెనామదికిఁ దొల్తనెనర్క్షమియింపుమయ్య "నీ।
కీచిఱుబుద్ధియిప్పు డుదయింపఁగ నోఁలనిపల్కకయ్య నే।
నోచితినయ్య నోములు మనోగతినిద్యుడఁజూపఁగానునే।
నీ చెఱఁబాయనయ్యవెలికేగఁగఁజాలఁగదయ్యవింటివే॥

ఈలోకమంతయు నెంతనశ్వరమని తెలిపియుండినను జనులెందుకందు బదికియుండ నేకోరుదురు? పదార్థప్రీతిచె నేకదా? నాకుఁబ్రియమగుపదార్థ మీలోకమున నొకటితప్ప వేఱులేదు. అదియిచ్చోట నేయున్నది. నాభాగ్యమును స్వామైశ్వర్యమును నాప్రాణమును నాకుఁగలయన్నియు నాపదార్థమే. కావున నిచ్చోటనుండి పోవఁజాలను. ఆపదార్థముగల యీచోట మృతిఁబొందినను నదియేధన్యత. అయ్య దియేకృతార్థత? అల్లదియే సర్వాశాపరిపూర్తి?

మీన—తనయా! అదియేమి పదార్థమయ్యా?

సోమ—చిన్నతండ్రీ! ఇంకఁ దాఁపఁజాలను. నామనసును హరించినదియు, నన్నుఁ దనలోని భాగముగను దన్ను నాలోని విశేషభాగముగను జేసినదియుఁ, దన్ను మానిన నీలోకమే నాకు లేదనిపించునదియుఁ, దలంచినమాత్రమున నేయిట్టిమరణము వేళను నాకధికధైర్యమును, సమధికోత్సాహమును, బరమానందమును, నమితభాగ్యమును గలిగించునదియు, స్థలాంతర సార్వభౌమ పదవికంటె నే తత్కారాగృహ మరణమే నాకుమేలని పించునదియు, నగుపదార్థము చెప్పుదునా? తలఁచినప్పుడే కన్నులకానందబాష్పములును గరితమునశోక గాద్గద్యమును మనసున నేనెక్కుప నేనెక్కుప యని పోరాడు శోకసంతోషములును గలుగుచున్నవి కావున నచించెదను ఆపదార్థము నాలుగక్షరములఁ బరిపూర్ణదశఁజెందియున్నది ఈరాజునకుఁగూతురై ముక్తావళియనుపేర

(అనుబంధము 7.)

ముక్తా—(పురుషవేషముతీసి పాఱవైచి లోనికిఁబోయి) హా! నాథా! నేధన్యను నేధన్యను నేనునీకింత సంతాపమును సంతోషమును గలిగించితినంటివి నను శిక్షించినను మన్నించినను నీదాననే. (ఆలింగనము)

(అనుబంధము 8.)

సోమ—స్వప్నముకాదుగదా! స్వప్నముకాదుగదా?

మీన—(స్వ) నుముహూర్తోస్తు (ప్ర) కుమారా! ఇదియే ముక్తావళి. మీరిరువురు వెడలిపొండు. తడవగును.

సోమ—మేమే వెడలిపోయిననీవు—

మీన—దీర్ఘసంవాదమున కవకాశములేదు. నేనిదేయతివేషమున నీపురమువారి నావారిఁ గాఁజేసికొని, యీముక్తావళి విశ్వాసముగఁడసి యీతనయసహాయు మొనరింప నింతి కార్యముఁజేసితి ఈకుమారి తినయయ్య ముద్రాంగుళీయకముఁదెచ్చినందుననీగృహాము వెలుపలికావలివారి మోసపఱచి లోనికివచ్చితిమి నేనెఱిఁగిన సమ్మోహకరణీవలన యనిమేషుని నిద్రవుచ్చితిమి వచ్చినవారమిరువురమవుటచే మువ్వురము వెలుపలికిఁ బోయితిమా వెలుపలికావలివారు సంశయింతురు. వ్యర్థప్రయాసమగును. ఈకారాగృహముచెనుక నే పాఱుచున్న తెరంగీనదముదాఁటి యావలికేరుపఱకు మీకు క్షేమము కలుగదు ఆనదియొడ్డున నే యొకతెప్ప సిద్ధపఱచియున్నారము. ఈముక్తావళి చూపఁగలదు. నేనిరిదేయుంచెదను యతినగుటచే మహాత్మ్యము ప్రకటించితినని చెప్పి తెప్పెట్టయినఁదప్పించుకొందును. అదిగాక నన్నెఱింగినవారొక్కరు నిందు లేరు. నాకు దండనమెట్లుసంగుటకుఁ గారణమునుండదు- లేక నిర్బంధమున నే యుంచియుండిరా నీవు సేనాసమాపేతుఁడవైవచ్చినన్ను విడుపింపఁజాలవా? అట్లుగాకొకవేళ నను వధించిన ను నీవొకఁడవు గట్టిగానున్న నాకంతయే చాలును.

సోమ—పితృవ్యా! ఇదియేమియూక్తి? ఆకాపాలివాండ్రకే యింతచింతింపవలయునా! ఒక ఖడ్గము నాచేనున్నఁ జాలదా? మనము ముప్పురముం బోదము.

శా॥ ఆలంభప్రళయప్రయత్నపటు నృత్యద్భీమకంఠాచర ।
త్కాలాహీశ్వరభోగభీషణము తత్కాల్పాంతదావానల ।
జ్వాలాసన్నిభముగ్రశూలయమపాశప్రాయమీఖడ్గమీ ।
కేలంగ్రాలఁగ సైన్యసంహననము న్గేళీగతిం జేయనే॥

మన—చిఱుతవాఁడ వైఱుఁగకిట్లాడెదవు. ఆకాపాలివారు నూర్గురకెక్కువగానున్నారు. హతశేషుఁడొక్కఁడెవఁడైనరాజున కీవార్తఁజెప్పిన మనము నదిదాఁటుట కనువగునా? ఇంకింతసేపటికీయనిమేషుఁడు లేచి యిందొక్కరు లేకుండుటఁ జూచెనా, యదియుం గార్యవైఫల్యమునకుఁ గారణమే ఇదియంతయు ముక్తావళితోఁ జెప్పి సమ్మతిపఱచియున్నాను ఉదయమగుటకు ముందే నదీతరణముమాత్ర మొనరింపుఁడు. ఈయమావాస్యాంధకారమును ఈచిటిపొటి చినుకులును మాకనుకూలము.

సోమ—పితృవ్యా!

మ॥ కరవాలంబునఁగోయని న్మొసఁగుదుం గంఠంబు నేభంగిదు ।
ర్మరణంబైనసహింతుఁగాక త్రిజగస్సామాన్యమహోదారుని ।
న్బరిబంధంబుననుంచి నేఁబడయు నాస్వర్గంబు నేనొల్లని ।
త్వరసాలంబులెయంత తీపులె పితృవ్యా నాదుప్రాణంబులున్॥

అట్టి మహోదారతిలకునిఁ జెఱనుంచి నేఁబడయు బంధమోచనమే నాకొల్ల. ఆ వైకుంఠపదవియేయబ్బినను నేనొల్ల ఆప్రాణమునకంటె నాప్రాణమంతియెక్కువయా?

మీన—ఏవింకమాటాడిన నాయాన గలదు ఎవిక్కడనుండి పోఁకుంటివేని నేనాలుకఁ ద్రెంచుకొని యసువుం బాసెద

ముక్తా—అంతియేల? మీరిరువురును బోండు నేనిం గుండెద మాతండ్రి నన్నేమి చేయును?

మీన—మరలమరల నీమాటలేల? మీరింకఁ బ్రత్యుత్తరమిచ్చెదరేని నాయాన గలదు.

సోమ—హా! దైవమా? ఏయానయని యిట్లాన పెట్టిన నేనేమి చేయఁగలను?

మీన—అదిగో! అనిమేషుఁడు కదలుచున్నాఁడు ఇందుండకుఁడు పొండు, పొండు పొండు

సోమ—(బీగము వేసి తాళముచేతులనిమేషుని మొలలోఁగట్టి) పితృవ్యా! నీయుపకార మిట్టిదని నేనెంతునా? నీయానకు వెఱతుఁగాక, యిట్టిలోకాతీత ధీరోదారు నిన్ను జెఱనుంచి నేఁబోవనాకుఁ గాళ్ళాడవు నాకించుకయు సంతసముచాలదు. ఇదే

ఘోరప్రతిజ్ఞ చేయువాఁడను. వాయసువులు నామేనమామ యైనను నిన్నీనిర్బంధము నుండి విడిపించుటయే వేదవిహితకార్యముగను గురుదేవులయాజ్ఞగను పాలించెదను. ఇందుకుఁదప్పిన నేదైవమునకు మాతాపితృలకుఁ దప్పినవాఁడనగుదు ఇదె నమస్కరింతును.

ముక్తా—జనకా! ఇంచుకైనఁ గరుణయెఱుఁగని జనకుఁడు నాకుండియు లేకుండు నయ్యె. కావున దుఃఖసాగరమునుండి నను వెడలింపను, నాసర్వాభీష్టములు సమకూర్పను, గలిగిననీవే నాజనకుఁడవు. నానాథుఁడొనర్చిన యీప్రతిన నెల్లపుడు స్మరణకుఁ దెచ్చుచుండఁగలదానను.

సీ॥ శరణాగతత్రాణ కరుణాకరవిధాన
జ్ఞానక్రియాబోధమీననాథ ।
ఈధరాతలమున నీధీరచరితంబు
వర్ణింపశక్తులెవ్వారుగలరు ।
అమ్మమ్మ యెన్నిజన్మమ్ము లెత్తిననైన
నీ ఋణంబునుఁదీర్ప నేరఁగాదె ।
ఇదె నేఁడుప్రతినేవట్టెదనిన్ను నానాథుఁ
డింతకావఁగ వచ్చునంతవఱకు ।

తే॥గీ॥ నీయుదంతంబునుడువుటఁ బాయసుమ్ము
ఇంకఁ బతికిని నిద్రరానీనుసుమ్ము
పూని నేనేకభుక్తంబుమానసుమ్ము
అంతవఱకీధవ్రునిఁ బెండ్లియాడసుమ్ము ॥

నినువిడిపించు ప్రయత్నమతఁడొనరించి ఏకేగుఃఖము లేకుండఁ జేయువఱకు నే నతనిఁ బరిణయమాడుదానఁగానని నేనిదె ఏపాదములానఁ బ్రతిన యొనరింతు నాథా! ఇది నీకును సమ్మతమే కదా?

సోమ—పరమభద్రము. పితృవ్యా! మీయిరువురిప్రతిజ్ఞల జరుపువారము

(ముక్తా తొనిష్క్ర)

అని—(లేచి నలుదిక్కులు చూచి లోపలగురక పెట్టుచున్న వానినిద్దలకించి తలయూఁచి బీగము చేతులఁబట్టచూచి పండుకొనును

(యవనిక దిగజాఱును.)

శ్రీ

ముక్తావళి నాటకము



ద్వితీయాఙ్కము. తృతీయరంగము.

తపతీనదీతీరము.

[ప్ర ముక్తావళీ-సోమశేఖరుఁడు. (తెప్పపై)]

(అనుబంధము 9)

ముక్తా—హా! నాథా! చూచితివే యెట్లుమమ్మునుద్రోయుచున్న దీ ప్రవాహము? నాకు భయముగలిగె

సోమ—ముక్తావళీ! భీతిల్లకుము దైవముమనకంత దుఃఖముఁగలిగింపఁడు ఈవానతమి [illegible] యేట నిప్పుడేపైనరు వచ్చుచుండుటఁగొట్టుకవడి పోవుచున్నారము కాని తెప్ప బలిష్ఠమైనట్టున్నది. భయంప[illegible]ము

ముక్తా—నాథా! [illegible] అంతఁ బోయిన నేమిచేయుహారము?

సోమ—[illegible] నేమాయె [illegible]

ముక్తా } ([illegible] బడియెదరు తెప్పరెండు భాగములైపోవును. ముక్తా
సోమ } [illegible] ఒక్క భాగమున వేఱైపోయెదరు)

(యవనిక దిగజారును.)

ముక్తావళీనాటకము.

ద్వితీయాఙ్కము-తురీయరంగము

కారాగృహము

(లోపల మీననాథుడు పండుకొని యుండును.
వెలుపల ననిమేషుడు కావలి)

[ప్రచండవర్మ-నాగకేతుడు-సైనికులు-మంత్రులు-
సునీతి-సువిచారుడు.]

చారు—(అనిమేషునితో వాకిలితలుపు తెఱచి) దురాత్మా! దుష్టాత్మా! లెమ్ము. ఇదె నిన్నురడీయువారు సిద్ధముగా నున్నారు. కపటమాటలచేత నీతో [illegible] పట్టణము రాజ్యమంతయు మాయాధీనమయ్యె [illegible] ద్రోహమున నేటికి ప్రాణములు [illegible] జెప్పుము [illegible] నాయాజ్ఞ [illegible] పుదు వేని [illegible] రాజ్యము [illegible] కిచ్చెద

మీన—(ముసుగుతోనే నవ్వును)

చారు—నవ్వెదవా! ఏడ్చెదవా! [illegible] ముసుగు తీయుము! ఈ [illegible] మున నేమిఫలము?

సైని—(మీననాథుని ముసుగుదీయుచు)

మీన—నారాయణ! నారాయణ! ఏమిది! నేనెవ్వడను [illegible]

అందఱు—(ఆశ్చర్యము నభినయింతురు)

చారు—అనిమేషా! ఇదియేమి?

అని—ప్రభువా! ఇందు నాయపరాధమింతైనను లేదు. అగ్నిపట్టి ప్రమాణముజేయు మన్న జేయుదును.

చారు—సైనికులారా! మీరు వెలుపలనుంటిరిగదా? మీకుఁదెలియక నీకార్యము జరుగునా? ఇదియేమి?

సైని—(స్వ) ముద్రయుంగరము వృత్తాంతముఁజెప్పితిమా మాప్రాణముపై నేమివచ్చునో? (ప్ర) దేవా! ఇట్టి యాశ్చర్యము మేమెందు నెఱుఁగము. నేఁడే సోమశేఖరు సుందీయుదురుగదా! ఇంతలో నేమిసంభవించునోయను భయముననూట యేవురును నిన్నరాత్రి నిద్రలేక మేల్కొని యుంటిమి. వెలుపటికొక్కరును రాలేదు.

చారు—అయిననీఁడెవఁడు?

సునీతి—రాజేంద్రా! ఈతఁడీపదిదినములనుండి మనయూరనేయున్న యతీంద్రుఁడు మహాత్ముఁడని జనులందఱు చెప్పఁగావిన్నాను

చారు—ఏమాశ్చర్యమిది? సన్యాసీ! నీవెట్టికపట సన్యాసివి? ఇక్కడికెట్లువచ్చితివి? నిక్కముఁజెప్పకున్న నినుఖండింతును.

మీన—(ఇంతనఱకు "నారాయణ" యనుచుండి) ఆహా! నేనా? ఇక్కడికాని వచ్చితినా? ఆహాహా!

చారు—ఈదురాత్ముఁడే హానిని విడిపించుటకుఁగారణము. అసమా! చెప్పెదవా? చంపుదునా?

మీన—అహా! అహా! ననా! చంపుదురా? (నవ్వి) ఎవరు?

అని—నేను. (అనిసమీపించి ఖడ్గమెత్తును)

మీన—(మన్నుగొనిచేతినుంచి—అని మొగముపైనూదును.)

అని—(మూర్ఛిల్లును.)

మీన—ఇంకెవరువచ్చెదరో రండు!

(అందఱు నాశ్చర్యము నభినయింతురు.)

చారు—దురాత్మా! నన్నాటికి విడుతునని యెంచితివా? నిన్నింతలింతలుగాఁగోసి వేయింతును.

మీన—ఊ—కానిమ్ము

(అనుబంధము 10)

చారు—(స్వ) వీనినేమిచేయవలయు? నాకేమియుఁదోచకున్నది. (ప్ర) నీవునిక్కముఁ పుయతివో కైతవయతి వో యాదైవమెఱుఁగు. ఎట్లువచ్చితివిందు?

మీన—రాజా! నీకూరక దుఃఖమేల? నేను గతజన్మంబున నేమి యెఱుఁగను గాని పాపసేమి యునాకుఁగొదువలేదు నేనువచ్చి మంచిరాజ్యమని యూరియూరఁ దిరుగుచుండఁగా నూరివారందఱు నన్నూరక బాధించి పరుషంబులాడుచుండిరి కష్టము తీరనందున నందఱిని నమావాస్యనాఁడు రమ్మంటి అమావాస్య నిన్నగిరా నాకొక పుత్రుఁడుండెను పైఁ గోపముగలిగి విసరివేసెను. ఎక్కడ బడితినో యెఱుఁగను. అప్పుడది కారాగృహమని తెలిసెను ఈకోట నెవ్వఁడో యొకసుకుమారుఁడున్నట్లుండెను. నేను పడిన వెంటనే మిద్దెపూఁటుపొడుచుకొని పోయినట్లాయెను వాఁడెవఁడో యెక్కడికిఁ బోయెనో యెఱుఁగను

చారు—సైనికులారా! ఈపలుగాకిమృషాలాపము లాడుచున్నాఁడు పట్టి ఖండములు ఖండములుగా నొనరింపుఁడు

(సైనికులు వెనుకకుఁ దొలఁగుదురు)

చారు—దురాత్ములారా! వెనుదీసెదరా? మీపనిచక్కఁజేయఁగలను. వినిపని నేన చేసెదను (కొట్టును)

మీన—అయ్యో! నాబిడ్డయేమాయె నాబిడ్డయేమాయె? హా హా హా

చారు—పలుగాకీ! నీబిడ్డయెవరు? ఏవురుసన్యాసినైన నీకుబిడ్డయెక్కడనుండివచ్చె?

మీన—బిడ్డయా! హా హా హా నాబిడ్డ ఎంతముద్దుబిడ్డ పోయె పోయె హా హా హా

(ప్ర: శీఘ్రగమనమున శిలాలిక)

శిలా—దేవా! నాయపరాధము క్షమింపవలయు నిన్నరాత్రి యర్ధరాత్రివఱకు మేము ముక్తావళియు మాటలాడుచు మేలుకొంటిమి కొంతసేపటిలోననే ముక్తావళి వెలుపటికిఁబోయెను నేనువత్తునన్నఁ బలుకదాయె తర్వాతనాకన్నె నిద్రవచ్చె ఉదయ మగుటకు జాముండఁగనే లేచితిని ముక్తావళి కానరాకున్న వెదకితిమి.

కం॥ ఆయర్ధరాత్రినుండియు
యీయెల్లెడ వెదకితిమి తలోదరి నదియు।
మాయయెుకనఁబడకున్నది।
మాయపరాధంబులేదు మానవపాలా॥

ప్రవాళవల్లియు వెదకె. ఎందెందు వెదకినఁ జిక్కకున్నది మహీశా! మన్నింప వలయు.

చారు—హా! హా! హా! దైవమా! (మూర్ఛిల్లును)

నాగ—హా! శ్రీహరీ!

మీన—నాబిడ్డపోయె. నాబిడ్డపోయె. హా హా హా

చారు—(లేచి) నాగకేతూ! నాబంగారపు కూతురునాకుఁ దక్కునా?

(అనుబంధము 11.)

నాగ—అయ్యో! కాంతామణీ! ముక్తావళీ! నీవునాకుభార్యవై సర్వసుఖములొసఁగఁ గలవని నమ్మియుంటినే? నాచిత్రకారశక్తివలన నీరూపముఁజూడకుండినను బ్రశంస వలనవిని రూపమెట్టిదిగా నుండఁగలదని యెన్నియోచిత్రములవ్రాసి పేరాసఁజేసి నిన్నుఁజూడనెంచితినే? ఇంకనొక గడియకు నిమంగళాంగ దర్శనము నాకులభించు ననియుబ్బుచుంటినే? ఇంతాశాభంగముఁగలిగించితివా?

మీన—నాబిడ్డ. నాబిడ్డపోయె. హా హా హా

చారు—నీలాలకా పోదమురమ్మ. సైనికులారా! మీరందఱుపోయి దిక్కు దిక్కుల నా కుమారిని వెదకిరండు.

(నిష్క్ర)

(అనుబంధము 12)

నాగ—దైవమా! నాకేమిప్రాప్తిగలిగె? ఆ ముక్తావళి లేకున్న నేనెట్లునిర్వహింతును? భూమియంతయునైనఁదిరిగి దానిపొలకువ గుఱుతింతు, నొండేని యట్లనె మరణము నొందుదుగాని యాతరుణీమణిలేక నేజీవింపఁజాల

(నిష్క్ర)

[ప్ర సైనికుఁడు]

సైని—యతివర్యా! నమస్కరింతును మాచారువర్మరాజుగారు మీకిత్యంతవిధేయు లై కె మాపణముఁ నప్పుకొనుచుఁ గ్రమగృహామునకు మిమ్ము విజయముచేయించుకొని రమ్మనినారు పల్లకివచ్చియున్నది వేంచేయుఁడు

మీన—నేనిప్పుడు రానని వానితో చెప్పుము ఊరిలోనికిఁ బోయి వదిప నిట్టుమువచ్చి నప్పుడు వచ్చెదనని చెప్పు (నవ్వుచు లేచిపోవును)

అని—(లేచి చూచి) హా! హా! ఏమాశ్చర్యము (నిష్క్ర)

శ్రీ

ముక్తావలీనాటకము.



తృతీయాఙ్కము-ప్రథమరంగము.

కేరళరాజ్యమున సముద్రప్రాంతభూమి.



[కొందఱు తురకలు మాటలాడుకొనుచుండఁ బ్రవేశము ముక్తావళి.]

ముక్తా—మహాత్ములారా! అనదనై గత్యంతరములేక వచ్చియున్నాను. మీరెవరైనఁ గాపాడవలయు.

తురకలు—(తమమాటలతో హాస్యమాడెదరు.)

ముక్తా—అయ్యలారా! మీమాటలు నాకేమియుఁ దెలియవు చూడఁగా నను మేలములాడునట్లున్నది ఇదిధర్మమా ?

తురక—(ముక్తావళిపైఁబడఁబోయెదరు)
ముక్తా—(చూర్ణము వారిపైఁజల్లును)
తురకలు—(మూర్ఛిల్లెదరు)

ముక్తా—దురాత్ములారా! ఇట్లనేపొందవు దైవమా! నేనింకేమి సేయుదును. నానాథుని యాశ్లేషసుఖమొక్క సారికేకడగావలయునా? తపతీనదము దాఁటి యేతెంచిన నాకనంతసౌఖ్యము కలిగెనని నమ్మియుంటిఁగదా? అనదము వేగమున సముద్రమున రెండు క్రోశములు గొట్టుకొని పోవలయునా? పోయినను మానెఁగాక నానాథుని తోనుండినదియే పరమానందముగనుండెనె? అదియులేక పోయె దక్షిణమునకు నన్నును బశ్చిమమునకు నానాథునిఁద్రోయవలయునా? అప్పటియొడ్డకు వచ్చుచుండిన యోడబేహారియొకఁడు చోళరాజ్యమునకుఁ బోవువాఁడు నన్నుఁదనయోడనెక్కించుకొని వచ్చుచుండినవాఁడు దారిలోనిందే తనయోడతోఁగూడ మునుఁగవలయునా?

(అనుబంధము 13)

హతభాగ్యురాలనగు నాకొక్కతెకుమాత్రము మృతిగలుగకుండ వలయునా? ఈరూపమున నే నెక్కడికిఁబోయినను భంగపాటుగలుగుఁగాక వేఱుగాదు. (తన

చీరఁజూచి) నినుఁగట్టినవారిఁగలకాల మబలలఁగాఁ బరతంత్రురాండ్రుగాఁజేసి యె వ్వరివలనను భంగిపాటు గలిగించి హాస్యమునకు నిడుమలకుఁ బాత్రభూతలుగాఁజేయు వస్త్రమా! సెవిబ్టైపొమ్ము. (పాఱవేసి) రూపమువలనఁగాకున్న వేషమువలనైననే బురుషుఁడనయ్యెద (పురుషవేషముధరించి) ఇంకనన్నెవ్వరేమి చేయఁగలరు? నానాథుని ప్రథమాలింగనము వడయఁగోరి గూఢవృత్తిఁగారాగృహప్రాంతమున కరు గుటకేవేషము ధరించితినో యదియేయిప్పుడు నాపాలికిలభించినది. ఆహా! లోక మున వేషమువనెంతయున్నది? అప్పుడేనాకు మగతనము లభించినట్లు ధీరత్వమంత యుఁ గొఱవడుచువచ్చె ఒకఖడ్గము మాత్రముననే యుద్ధమునకుఁ బోవుదానివలెను న్నాను "పోవుదానివలె" నేల? "పోవువానివలె" నందును. వేషమువేసికొనినవారి బ్రదుకు నిరర్థకము. ఈదేశముననే యుంటినా, యీతురకలమూలమున గుర్తింపఁబడు దునేమో? ముందుపోయెదను పేరొకటికావలయుఁగదా? నీలకేతుఁడను పేరుఁబె ట్టికొనియెదను. ఎందైనఁ బోయిరాజునొద్ద నూడిగమునకు నిలిచి నానాథునికొఱకడ నన్వేషించెదను

(నిష్క్ర.)

శ్రీ

ముక్తావళీనాటకము



తృతీయాఙ్కము-ద్వితీయరంగము.

కేరళదేశములోని వీధి.

[ప్ర: చారుఁడు.]

చారుఁడు — జనులారా! బ్రహ్మక్షత్రియ శూద్రవతంసములారా! వినుఁడు వినుఁడు. ఈ కేరళరాజ్యమున నొక వనకుంజరము, అప్పుడప్పుడు రాత్రివేళఁబట్టణములకుఁబల్లెలకువచ్చి యిండ్లను జనులను వనములను నాశనముఁజేయుచుండుట యంతయు నెఱుఁగుదురుగదా? దానివధించుటకుఁ జేయఁబడిన సర్వోపాయములు విఫలములై యుండుటయు నెఱుఁగుదురు అది సర్వాయుధాభేద్యమై గజరూపమూనిన మహాసురుని చందమున నెందు నెదురులేకున్నది నిరపరాధజననాశనమునకుఁ గటకటపడి కేరళ రాజ్యరమా విలాసులగు సంగారశర్మరాజుగారు వక్ష్యమాణవిధమునఁ జాటించుచున్నారు ఎవ్వరైనను శూరులగువారీకుంజరమును ప్రశాంతియుక్తముగ దిష్టాంతి మొనర్చిన యీరాజ్యములో మేముపాతికభాగమిచ్చుఁగలవారము వారివంశమున్నంతవఱకు నడపువారము అట్టివారు బ్రాహ్మణక్షత్రియులలో జేరినవారేని, శూరాగ్రేసరుఁడని జగత్ప్రసిద్ధిఁగనిన వానిఁగాక యితరులఁ బెండ్లియాడనని ప్రతిజ్ఞపట్టియున్న మాయేకపుత్రి నిందులేఖాదేవిని మేమట్టిశూరవరునకుంబరిణయముఁజేసియిచ్చి యర్ధరాజ్యమివ్వఁగలవారము. ఇది త్రికరణశుద్ధిగా జరుపువారము శూరులకెల్ల మంచి సమయమొదవినది ఉపేక్షయొనరింపరాదు సుమండీ

(నిష్క్ర)

శ్రీ

ముక్తావళీనాటకము.

తృతీయాఙ్కము-తృతీయరంగము.

పాండ్యరాజగు చతురవర్మ యాస్థానము.

[ప్ర : చతురవర్మ-మంత్రి.]

చతు—మంత్రీ! వస్తువాహుఁడిపుడే వచ్చెనా?

[ప్ర : వస్తువాహుఁడు. ముక్తావళి (పురుషవేషమున.)]

వస్తు—పాండ్యధరామండలాధీశా! చతురవర్మరాజేంద్రా! నమస్కరించువాఁడను మీయాజ్ఞతెలంగున సింధుదేశమునుండియు ఘూర్జరదేశమునుండియు మీరుకోరిన సర్వపదార్థములఁదెచ్చియున్నాఁడను, బండినుండియిప్పుడే వచ్చితి

చతు—వస్తువాహా! మిక్కిలి సంతసించితిని. ఈ ముదుకుమారుఁడెవ్వఁడు?

వస్తు—రాజచంద్రా! ఇతఁడు నీలకేతుఁడను రాజపుత్రుఁడు కేరళదేశపు సముద్రప్రాంతమున నాకుఁజెలికాఁడయ్యెను మిక్కిలి శాస్త్రపరిచయమును యుద్ధపాండిత్యమును గలవానిఁగా నెఱిఁగితి దేశసంచారియైయున్నంగున మీ యాశ్రమమున నుండఁగలవాఁడని పిలుచుకవచ్చితి

చతు—కుమారా! నీతలిదండ్రు లెవరు?

నీలకేతు—దేవా! నాతల్లిదండ్రుల నేమని చెప్పఁగలను?

కం॥ అనఘాత్మనాయదృష్టం
బున నదియే జనని యుడసముద్రుఁడె జనకుం
డను భంగిగలిగె నేమని
వినిపించెడివాఁడ నాదువృత్తాంతంబునుగ॥.

ఇప్పటికినదియే నాతల్లి సముద్రుఁడె నాతండ్రి.

వస్తు—రాజచంద్రా! ఇతనిచరిత్రమద్భుతము. ఈతనితలిదండ్రులు ఘూర్జరము వైపున నున్నవారఁట. శత్రుబాధ మిక్కిలియైన కతమునఁగడు చిన్ననాఁడే యితనిఁబాసివారెక్కడికో పోయిరఁట. తదన్వేషణవ్రతమూని యూరూర సంచరించుచున్నాఁడఁట. వారియిక్కడ యెఱుఁగువఱకుఁ గేశఖండనమైనఁ గావింపఁడఁట. మొన్న సముద్రమున నొక్కయోడలోఁబోవుచుండి యీయోడ కేరళప్రాంతమున మునుఁగఁగా నితఁడొక్కరుడుమాత్రము బ్రదికెనఁట. ఇవియన్నియు నెఱింగి నేఁ దోడ్తెచ్చితి

చతు—కుమారా! నీవు మావీటనే యుందువు. నీతలిదండ్రుల నెమకింతుము

నీల—రాజచంద్రా! నిష్ప్రయోజకుఁడనై నేఋణము జీవనముచేయఁగలవాఁడఁగాను. ఏదైనఁగార్యమిచ్చిన నుండెద.

చతుర—అంతేనఁ బాలుగారి కసిగందు మోము దమ్మిగల సుకుమారుఁడవే? నీవేమి కార్యముచేయఁగలవు?

నీల—చూచుటకట్లున్నాఁడఁగాని యెట్టికష్టములకైన నోర్చుకొనువాఁడ.

ఉ॥ చాలనివాఁడనంచు నలసక్రియుఁడంచును నన్నుఁజూడకేఁ ।
జాలుదు యుద్ధభూమిపురిస్ఫారమడంపఁగ వ్రాతవ్రాయఁగాఁ ।
జాలుదువంటకైన మఱి చాలుదునన్నియుమించి కాపృమో ।
భూలలనేశనీఋణము భోజనమొల్లను మ్రొక్కి వేఁడెదన్ ॥

దండునసుంచినను, విలేఖకునిఁగా నొనర్చినను, దుదకు, బాచకకృత్యమునకైనఁ దగుదు

చతుర—ముద్రఁగైకొమ్ము. ఈముద్రాధికారము నికుండనిమ్ము. విలేఖకగణకాదులపై నధికారము గలిగియుందుము (నిష్క్ర)

శ్రీ

ముక్తావళీనాటకము.

తృతీయాఙ్కము-తురీయరంగము.

కేరళపురివీధి.

[ప్ర: నాగకేతుఁడు.]

నాగ—ఆహా! ఎన్నిదినములకింత వృత్తాంతము తెలిసె. ఆ ముక్తావళి యీ కేరళరాజ్యప్రాంతమునకు వచ్చియున్నట్టు తెలిసె. ఈరాజ్యముననేయున్నదో లేక యింకెందైనఁబోయినదో? అయినను రాజధానికిఁబోయి యందేయుండి విచారింపవలయు. అయ్యో! ఆసోమశేఖరునిపై మోహమునఁ దలిదండ్రులసయితము మాని యెటనైనఁబడ నుద్యమించిన యాతన్వంగి నన్నుఁగోరునా? అదినాకు లభింపకున్న నేజీవింపఁగలనా? ఈ సంవత్సరమునుండి దానికై పరితపించుచు నాధనమును బ్రాణములను దానిపాలుచేయనున్నానే? అక్కటా! సింహాయత సత్త్వుఁడగు నా సోమశేఖరునితో నేనీడగుదునా? ఇదేల నాకీవట్టియాస? దీనిమాని నాపురికిఁబోవుదునా? అయ్యో! ఎట్లు ప్రాణములభరించి పురికిఁబోదు?

(అనుబంధము 14.)

మొదట నాముక్తావళిపోయిన యాఱుమాసములవఱకు నదిమృతిపొందెనని యే నేనును దానితండ్రియుఁ దల్లియు నందఱుం నమ్మియుంటిమి. నీలాలక తనమరణకాలము రాఁగా వృత్తాంతముఁ జెప్పె. దానివలన సోమశేఖరుని వృత్తాంతమును వా కృత్రిమయతి, కపటసన్న్యాసి వృత్తాంతమును దెలిసె. నాటనుండి తదన్వేషణవ్రతముఁ బూని యడుగఁదగినచోట్లన్నియు నడుగుచు ముక్తావళి కట్టియుండిన చీరకుఁ జతచీర చేపట్టి యూరూరు విచారించుచు రాఁగా నట్టిచీర యీయూర దొరికె. ఈ యాఱుమాసములుపడిన శ్రమమంతయు వీటఁబుచ్చి యూరకయూరికిఁబోదునా? ముందెట్లు జరుగనున్నదో చూచెదను. రాజధానికిఁబోయెదను. (నిష్క్ర-)

శ్రీ

ముక్తావళీ నాటకము.

తృతీయాఙ్కము-పంచమరంగము.

కేరళవీథి.

[ప్ర: సోమశేఖరుఁడు-బ్రాహ్మణవేషమున.]

సోమ— (అనుబంధము 15.)

ఆయ్యో! నాయట్టి పాపాత్ముఁ డెందైననుండునే? రాజ్యముఁ బాసితి. తండ్రినిఁ గోలుపోయితి నాకై తనకుఁ గారాగృహవాసముఁ గల్గించుకొన్న పిన్నతండ్రిఁ జెఱవిడిపింపలేనైతి ధీరోదారగుణవిరాజితుఁడుగా నాపినతండ్రి చెఱవిడివింపఁ బ్రయత్నించుటయే సత్యవ్రతముగా జరుపుదునని చేసిన ప్రమాణపూర్వకమగు ప్రతిజ్ఞ జరుపలేనైతి అక్కటా! ఆచెఱసాల నతఁ డెట్టి యిడుములఁ బడెనో?. ఇంత యశక్తప్రతిజ్ఞ గలుగునే? ననుఁ బాసిపోయిన యాముక్తావళిజాడ యించుకంత తెలిసిన నూరికిఁ బోయి సర్వసన్నాహములు చేయనెంచియున్నాఁడనే. అది తెలియకున్నదే? నా ప్రాణపదముగా నే నెంచి సర్వాశలు మోపెట్టియున్న తరుణీమణి ముక్తావళివిధి పై పరిత్యమున ననుఁ బాసినది మొదలు పశ్చిమసముద్రతీరమున నున్న యన్నిపట్టణములఁ బల్లెల వెదకుచువచ్చితినే? రెండుసంవత్సరములయ్యె నించుకైనఁ బొలకువ తెలియకున్నదే? తెప్పనుండిజాఱి సముద్రమునబడియెనో? కాదేని నక్రాదులగు జలచరములేవైన మ్రింగెనో, యొండేని లేకున్కిఁ గల్లడిల్లి బొంగడొంది యపగతాశయై యసువులఁ బాసెనో, లేకున్న సజీవయై నన్నెందైన వెదకుచున్నదో, లేక యాసముద్రమున నట్లే తేలి యాడుచున్నపుడు నా కైవడిని నను బోవు నావికులెవ్వరైన నాయతిఁ జెఱఁ బట్టిరో యెఱుఁగఁజాలఁగదా?

సీ॥ ఎడఁబాసి జడరాశిఁ బడఁద్రోసి కడఁజేసి
నందుకా విధి కెంత యుడలిపడితొ।
బలుపంత జలజంతువుల పొంతఁ దలకెంత
మదిఁ దాల్చి విధిలేక యదరిపడితొ।

కవగానకెవ్వరైన నవమానలవమైన
నడలొందికడుగుంది వెడఁగుపడితొ ।
మనఁగోరినినుమీఁతి కొనసారిననుఁజేరి
కడునాసవిడలేక బడలుపడితొ ।

తే॥ గీ॥ యకట ముక్తావళీ తరంగావళీవి ।
భావళీహావ లీలాశుభావళీస ।
ధావళీఢసురో భావళీవినమ్ర ।
భావలీనసతీభంగి పావనాంగి ॥

ముక్తావళీ ! నీఋణము నాకంతయే కలదుగదా ? మృతిఁ గలిగింతురను భయము వినువెంటఁ గలిగిన చావునకు సిద్ధముగనున్న సంభ్రమము వేళ నొక్కటియు మదికిఁ దోఁచకుండు కాలమున నాకారాగృహమున నినుఁ గౌఁగలింపఁ గలిగినది మాత్రమే నానోముఫలమా ? నాయట్టి హతభాగ్యుఁడుండునే ? అయ్యో ! నాకొరకై, హతభాగ్యుఁడనగు నాకొఱకై నీవు తల్లిదండ్రులఁ బాసి దేశమువీని పడరానిపాటులఁ బడితివే ? దానికై దుఃఖించెదఁగాక నాయునికి కింతయైన వగవను హా ! దైవమా ! ఇది రాత్రియయ్యె ఇందొక సత్రమున్నట్టున్నది ఈ రాత్రి యిందుండి రేపు ముందుపోయెద. (పండుకొనును) ఏమిటిది ? ఇట్టియద్భుతాకారముగల యీకుంజరము ఎడయాడు నీలశైలము పగిది నూరిలోపలికి వచ్చుచున్నది అయ్యో ! ఆ యింటినక్షే త్రొక్కుచున్నది

(లోపల కలకలము ప్రవేశము-ఏనుగు)

ఏమియు నెఱుఁగని భంగిమదించి యుద్ధడఁగిల యీసామజమున కిట్టి నెడుతలం పేలకలిగె ?

(పోయి యేనుఁగును చంపును.)

[ప్రవ బ్రాహ్మణుఁడు.]

బ్రాహ్మ—మహాత్మా ! నీసింతిరోము మాకు బాధనొసంగుచు నిర్భీతిదైయు గ్రూరకృత్యముఁ లెన్నియొనరుచు సర్వాయుధాభేద్యమైవిచ్చలవిడిఁ దిరుగుచున్న యీపాపపుఁ గుంజరమును జక్కాడి బకాసురుఁగూల్చి యేకచక్రపురిఁగాచిన వాయుసూనుని భంగిఁ-హిరణ్యకశిపుఁ ఖండించి దేవపురిఁబ్రోచిన నరకేసరిభంగిఁ గిరిగిన్న నీవెవఁర నడుగ వచ్చునా ?

సోమ—బ్రాహ్మణోత్తమా ! నన్నేల యింత ప్రశంసించెదు ? ఇదియేమంత ఘనకార్యము ? నేను విలాసకుఁడను బ్రాహ్మణుఁడను

బ్రాహ్మ—విలాసకా ! నీపుణ్యమగణ్యము. ఈకేరళాధిపతియగు నంగారకర్మ బ్రాహ్మణక్షత్రియులలో నెవ్వరైన నిమడికరిం జంపినఁ దనకూతు నిచ్చి యర్ధరాజ్య మిచ్చెదనని ప్రతిన పట్టియున్నాఁడు

సోమ—విప్రపుంగవా ! నాకు మీరాజ్యమును వలదు. మీరాజుకూతురును వలదు.

బ్రాహ్మ—అయ్యో ! ఇట్లేటికి ? ఇక్కడికి మూఁడామడలో రాజధానికలదు పోయి రాజదర్శనమైననుఁ జేసికొందువు రమ్ము బ్రాహ్మణోత్తమా ! ఇంకొక్కమాట. ఈయూరికింత దూరముననున్న సముద్రతీరమునఁ గొన్ని దినములకుముందు కొందఱు తురకలు సముద్రమునుండి యప్పుడే యుద్భవించిన జయలక్ష్మింబోలె నలరారు చుండెరింగాంచి కామింపఁగా నాయంగనామణి తంత్రములుచ్చరించి భూతిచల్లినంతనే యాతురకలు మూర్ఛిల్లిరఁట. ఆయమ మఱియేమి తంత్రముఁజేసెనో నాటినుండి యాకుంజర మీరాజ్యము నంతయుఁ బాడుచేయఁదొడఁగె నీకెట్టైన మంత్ర పరిచయమున్న నామంత్రమునకుం బ్రతిక్రియ యొనరింపుమా ?

సోమ—ఎన్ని దినములైనది యాయమ వచ్చి ?

బ్రాహ్మ—దాదాపుగా రెండుసంవత్సరములకంటె నెక్కుడయ్యే యాయె.

సోమ—హా ! దైవమా ! ఆతరుణీమణి యేమాయె ? ఇప్పుడెందున్నది ?

బ్రాహ్మ—అప్పుడు మూర్ఛపోయిన తురకలు తెలిచూచినఁ గానరాలేదు ఎందువెదకినను జిక్కలేదు

సోమ—హా ! శ్రీహరీ ! బ్రాహ్మణా ! పోదము రమ్ము మీకేరళ రాజధానికి.

బ్రాహ్మ—ఇప్పుడుగదా మాకుధన్యత ఆరాజకూతురున్నదే—భళీ!

సోమ—పోదము రమ్మిప్పుడేల (నిష్క్ర)

శ్రీ

ముక్తావళీనాటకము.

తృతీయాఙ్కము-షష్ఠరంగము.

చతురవర్మకొలువు.

[ప్ర: చతురవర్మ-నీలకేతులు.]

చతుర—నీలకేతు కుమారా! ఈమూడేడులనుండి నీగుణము చూచియున్నారము, మహోన్నత వంశమున నీవు జనించియుండవలయు ననుటకేమియు సందియములేదు కొన్నిమాటలు నీతో నాడవలసియున్నది. ఇతరులతో నీవిషయమున మాటలాడింప నెంచితి. ఎంచియు ధీరగుణోపేతుఁడవగు నీతో నాడుటకు సంకోచమేలయని నేనే యుద్యమించితి. నాకుఁ గళావతియను పుత్త్రియుండుటయు, నాపుత్త్రి నాప్రాణంబు ప్రాణమగుటయు, దానికై నేనింతరాజ్యము గలిగియున్నను బునర్వివాహముఁ జేసికొనకుండుటయు నీవు వినియుందువు కేరళరాజ్యమునుండి నేఁబిలిపించియున్న జగంధరుఁడను చిత్రకారివల్లనే వ్రాయించియున్న యాకన్నియ చిత్రపటములోని రూపమును జూచియుందువు ఆకన్నియ ప్రౌఢయై రెండుసంవత్సరములైయుండియు నాయమ మనసరయక వివాహముచేసి యివ్వరాదని యీవఱకుఁ గాచియుంటి ఒక్కఁడైన రాజకుమారుల నాయమ నొప్పుకుండె అదేమి దైవాయత్తమో నిన్నెపుడు చూచెనదో యాయమకు నీపై మదిగలిగియున్నది ఇకభీష్టమైన నాయభ్యంతరములేదు

ఉ॥ ఇన్నిదినంబులున్నృపుల నెవ్వరినొల్లక యున్నకన్నెదా
నెన్నఁడుజూచెనో ఘటన మేక్రియనున్నదిరాకుమారవో।
రన్నిన్నుఁగోరెనే సుత కళావతిభాగ్య విశేషమయ్యెనా।
కన్నియఁగోరనీకుమది గల్గినలేదొక యంతరాయముల్॥

నీల—రాజచంద్రమా! ఇది యెన్నఁటికైన నొప్పునా! కను గానక మీకుమారి వరించినను, బుత్త్రియెడఁగల ప్రియమున నీవేయభయదాన మొసఁగినను, తారతమ్యమరయక నేనిందుకు సమ్మతింపవచ్చునా? నేను మీభటుఁడ భటశబ్దముఁబట్టితివయుఁడ,

ఆయమనాచెల్లెలు. ఇట్టివావిసరియా? మీసరివారలో మీకు సుఖముకాదా? నాకు మాత్రము కీర్తికరమా? ఇదికానిపని. క్షమింపఁగలరు

చతుర—కుమారా! నీలకేశా! నీసుశీలతకెంతయు సంతసించితి. యువరాజువై సర్వసుఖములఁ గోరవలయువాఁడవై, సుందర రాజనందనసహాశ్రీశాలములు, నానావిధములగు రాజసుఖమును మీకబ్బనుంటేఁ తారతమ్యమెంగినది ... జననమునుఁదప్పక చాటఁగలదుగదా?

(అనుబంధము 16).

ఆయిన నీవాడిన యీవిషయము యోచనీయమే. ఈవిషయము నేను నాతనయకుఁజెప్పితి. ఆయమయెుప్పదయ్యె ఆమెను గాదనఁజాలకయే గానిమ్మంటి. అయిన నీవే యీయాశయము చెప్పుటవలన మరలఁజెప్పెదను. అంగీకరించినను సంతోషమే. అంగీకరింపకున్నను మఱియుసంతోషమే (నిష్క్ర.)

నీల— అకటా! నాకిదేమవస్థవచ్చెను? నానాథుని వెదకుచు నేనూరక దిరుగుచున్న నతఁడును వెదకుచున్న నొకరికొకరికి సమాగమమే లేకుండుగావున నొక్కయెడ నేనున్నమేలని యిందేనిలచి వెదకుచున్నానే! ఇట్లుండ నీసందర్భము రాఁదగునే? దైవమెట్లుచేయనున్నాఁడో తెలియదు. (నిష్క్ర.)

శ్రీ

ముక్తావళీనాటకము.



తృతీయాఙ్కము-సప్తమరంగము.

కళావతి యంతఃపురము.

[ప్రః కళావతి-చతురవర్మ.]

కళా—అయ్యా! క్షమింపుము. చనువుమైఁబలికెదను. నీవే నీలకేతునితో నీమాటచెప్పినట్లు తోఁచుచున్నది.

చతుర—కుమారీ! నీయభీష్టము నెఱవేర్చుటకంటె నాకు వేఱొకకార్యముగలదా? ఆ నీలకేతునే పంపెదలెమ్మా. మాటలాడుము. (నిష్క్ర—)

కళా—హృదయమా! తల్లడిల్లకుము నామనోహరుని మంగళాంగదర్శనము సమక్షమునఁ గలుగుటకు మదిభుగుల్లుమనుచున్నది

[ప్ర నీలకేతుఁడు.]

నీల—(స్వ) ఈపాండ్యరాజగు చతురవర్మయొద్ద నెన్నిదినములనుండి సౌఖ్యముగానుంటిని. ఇప్పుడిదియేమి యవస్థవచ్చెను? అతనికూతురు నన్నుఁగోరియున్నదఁట నేఁ బెండ్లియాడవలయునఁట నేవలదనినకారణము లెల్లఁజెప్పితిని తనతనయతో మాటలాడెదననియె ఇప్పుడు తనకూతురియొద్దకే నన్నుఁబంపియున్నాఁడు దైవమా! నన్నేమిచేయనెంచితివి? (ప్ర) కళావతీదేవి! ఏమిపిలిపించితివి? ఆజ్ఞయేమి?

కళా—రాజకుమారా! నిన్నేటికిఁబిలిపించుటయో మాతండ్రిచెప్పఁడా?

నీల—తరుణీమణీ! చెప్పియున్నాఁడు నేనునందుకుఁ బ్రత్యుత్తరముఁజెప్పితిని నీవు నన్న వరింపనెంచుట యపకీర్తికని సరివారిలో నగుఁబాటునకుఁ గారణము. రాజ్యసంపదలుగల యువకులగు రాజకుమారులెందఱోయుండ, నిన్నుఁజేపట్టుటయే స్వర్గభోగమని తలంచి యాశించు సురూపులగు ధరణీధవసుతులెందఱోయుండ నన్నుఁగోరుట నీకుఁజాడిగాగు మీతండ్రినాకేలికయగుటచే నాకునుందండ్రివావి ఇట్టివరుపతిగసనా

(అనుబంధము 17)

కళా—ధీరపుంగవా! రూపముకొఱంతి వలనఁగాని, గుణలోపమువలనఁగాని, నడత తప్పువలనఁగాని, నేనీకుఁదగననియంటివేని యేకుమాటాడకుండుఁగాని యీయాకారములు నన్నెట్లు బాధించును? నామనసునకువచ్చిన సుగుణశీలసంపదలుగల మనోహరునిఁ బెండ్లియాడుట నపకీర్తిగాని నగుఁబాటుగాని యేటికలుగు? ఇంక నాపితగు దని నీవాడుట యాశ్చర్యము. పతితల్లి పత్నియేయని స్మృతులుఘోషించుఁగదా? అందున నీసతి తండ్రియగుటకును, నాపతితండ్రియగుటకును సందేహమేమి? అది తప్పనివాదింపఁగదా?

నీల—వనితా! ఏదియెట్లున్నను నావంశము నాకె తెలియకున్నదె, నీవెవ్వరియాలి వెవ్వరి కోడలవని నిన్నడిగిన తలవంపులగుఁగదా!

కళా—మనోహరా! ఈమాటకుఁబ్రత్యుత్తరము నీకుఁదోఁపదా? నీధీరగుణమే నీసద్వంశజననమును ఘంటాఘోషముగఁ జాటుచుండ నదియొకరు వ్రాయవలయునా? నీవెవ్వరియాలవన్న నామగని యాలనవఁజాలనా? ఎవ్వరికోడలవన్న—

నీల—తరుణీ! నేను నాతలిదండ్రులఁ గనిపెట్టువఱకుఁ గౌశఖండవమైన—హా! శ్రీహరీ!—చేయననియున్నవాఁడ నీభోగమున కెట్లియ్యకొందు?

కళా—త్రికరణశుద్ధిగా నేఁగోరినమగని కాల ననిపించుకొనుటకంటె వేఱొకభోగము నపేక్షింపను

నీల—మానినీ! నీకట్టియుత్తమములనిచ్చినను నాకు మనసొప్పదు. కీర్తియుండ నాడికలుండ సౌఖ్యమయినను నేకులభింపదని నాకుఁదోఁచుచున్నది

కళా—ఇంతియేల నవ్వుమాటలాడెదవు! దాఁపక వచింపుము. ఏకింకెవ్వరిపైననైన మనసుఁ గలదా?

నీల—మానవతీమణీ! (కన్నీరునించి) నెంచినకలికి —

కళా—అయ్యో! కన్నీరెలకొరకె [illegible] నేఁబోఁబుట్టువుగాభావించెద [illegible] మోహ మంతియు [illegible] మెచ్చుపాటిగొనఁగినా నన్నొక దాసియనె యనుగ్రహించిన చాలును.

(అనుబంధము 18)

నీల—భామామణీ! పతివ్రతాతిలకమనని నిన్నుసుతికొలుపుటకు మాటలు సాధ్యపధీనములు నీయట్టిసతీమణి భార్యగాలభించుటకుఁగడుంగడునోఁచియుండవలయుంజుమా! నీమగఁడు. కావుననే నేనీకుఁదగనివాఁడ

మ॥ అలినీలాలక నీసతీసుచరితంబత్యద్భుతంబయ్యెధీ
ర లలామంబవ నిన్నువంటిలలనా రత్నంబుచేఁపట్టఁగాఁ
దొలిజన్మంబున దుర్గసేమఁదప మెంతోచేయఁబోలుం జుమీ
యలపుణ్యాత్ముఁడభాగ్యసంగతుఁడ నేనర్హుండఁగానిందుకున్॥

క్రూరాత్ముఁడ. కలుషమానసుఁడ. నను వరింపకుము.

కళా — నీగుణమే నీవాడినమాటలఁ గల్లఁజేయఁజాలు. క్రూరాత్ముఁ డిట్లు చెప్పికొనునా?

నీల — కామినీ! నీవిట్లుపట్టుపట్టిననే నియూరును నీతండ్రిదాస్యమునుమాని యెక్కడి కైనఁబోయెద.

కళా — ఇది పరమసమ్మతము — నీవెంట నేనునువచ్చెద

నీల — హా! దైవమా! భామినీ! ఒకవేళ నేను మోసగాఁడని నీవు గుఱుతెఱిఁగిన నెట్లు?

కళా — నీమోమునందలి తేజముఁగాంచిన మోసమనునది మూడామడ యెడగలుగ నుండఁగలదుగదా?

నీల — అతివా! మోసమెట్లయిననుండని. నేను నినుఁగన్నెత్తియైనఁజూడక యాదరింప కున్నఁబరిణయమాడుటొక్కటితప్ప వేఱుసౌఖ్యము కలుగదే?

కళా — నేవిన్నవింపనా నీకు భార్యననిపించుకొనుటకంటె వేఱభిలాషము నాకులేదని. ఏలయిట్టి విషమపరీక్ష? నేను నీదానఁగాక యింకొక్కరిదానఁగాను. నీకిదితీఱనిపని.

నీల — ఎలయియనని కిన్నులు తెఱచి దుఃఖాంబుధిఁబడి పొతిపోవ సెంచెదవే. నిన్నే మనఁగలను?

(అనుబంధము 19)

కళా — నన్నుగుఱిఁచి [illegible] ప్రతిజ్ఞ [illegible] గాక నాయభిలాషము — నీవు [illegible] నేమానను నీవు నన్నొల్లని నాఁడు ప్రాణములవేళ [illegible] నేమనఁజాల నీవేమి [illegible] చేయుము న్నను జేయుదాన [illegible] నానకట్టుకొనదాన (అని చేయెత్తఁగ).

నీల — అతివా! యిట్టిట్టి [illegible] మాటలేదు [illegible] చెప్పిన నేకొనిమ్ము (పోవఁబోవ)

[పునః ప్ర. చతురవర్మ.]

చతు — (నీలకేతునితో) మాటలాడితివా? నీలకేతుకుమారా!

నీల — మాటలాడితిని. నాయత్నములేకున్నది.

చతుర — యోచింపకుము. పొమ్ము (నిష్క్ర.)

శ్రీ

ముక్తావళీ నాటకము



[తృతీయాంకము-అష్టమరంగము.]

కళావతిపడకటిల్లు.

[ప్ర: నీలకేతుఁడు మంచముపైఁబండుకొని]



ప్రక్కన కళావతి వీణెతో

కళా— (అనుబంధము 20.)

నీల—(లేచి) కళావతీ వలదన్నను మానక మాదేశపద్ధతి భంగి ననుఁ బాణిగ్రహణం మొనరించితివి. నీసౌఖ్యమింతయేయని యెంచుము.

కళా—ఇంతకంటె వేఱు సౌఖ్యమును నేఁగోరలేదే ?

నీల—చెలువా ! నేఁగడుక్రూరాత్ముఁడసుమా ! అరయలేవైతివి.

కళా—అక్కటా ! నిష్కారణముగా నూరక నిన్ను ఎవ యేమిట్లనుకొనియెదు ? ఆహా ! తెలిసెను అగ్గలంపు మరులు పెంపున నిను నిర్బంధమున సేవించుట క్రూరకృత్యమని నన్ను దూషించు నెపమున నిట్లనుకొనియెదవో ?

నీల—అయ్యో ! అటుగాదు నిక్కముగ నేఁ క్రూరుఁడను

కళా—కానిమ్ము నీవలన నే వంచితకానైతినే-నానే-శంకిల

నీల—పోనిమ్ము. ఇకిపుడేమి కావలయు

కళా—

క॥ పాలింతువేనిగోరిక ।
యీలాగొనరింపవేకు ...తమేనియు నీ ।
యాలింగన మొక్కటియే ? .
చాలుం బ్రాణేశ వేఱు ఛందము గోరన్ ।

నీకు సమ్మతి కాకున్న నీ యాశ్లేషమొక్కటియే

నీల—అదినే నంగీకరింపను,

కళా—భాగ్యము. నీమనసును హరించినయా వేఱొక్క వనిత నీకు లభించుచుండకున్నఁ గైకొనవో ? అట్లనే కానిమ్ము. నాతోఁబుట్టువాయమ యెందున్నదో యానతిచ్చిన-

నీల—అట్లుగాదు.

కళా—కాకున్న భాగ్యము.

నీల—నే దురాత్ముఁడనని తెలిసిన నీవు నన్ను శపింపవోటు ?

కళా—ఆమాటననుము. నీవు దురాత్ముఁడ వేరైన నినుఁబాప పరిశుద్ధముఁజేయుము దైవమును బ్రార్థించెద నీయాన నిక్కము.

నీల—కళావతీ ! నిన్ను నేనొక వేళ నితరుల వరింపుమన్న నేమి చేసెదవు ?

కళా—అక్కటా ! నన్నేలయిట్లు పరీక్షించెదవు ? నీ యాశయమేమో తెలియదు. పతివగు నీవు నన్నింకొకని వరింపుమన్న నీయాన నెఱవేర్చిన నాకే పాపమేలకలుగు ? అదియే హితమైన నన్నుడుగవలెనా ?

(అనుబంధము 21)

నీల—ఇపుడు నీవు నాదానవు. ఏది నీయాలింగనమిమ్ము ?

కళా—(సంభ్రమమున నిలకేతు నాలింగనముచేసి యాశ్చర్యము శంకయు నభినయించి వెనుక జరుగును)

నీల—(స్త్రీరూపము పూని) చెలియలా ! ఇపుడు తెలిసెనా ? నాదు కృత్యము నా మోసము నా చరిత్ర మేమని విన్నవింతు ? శుద్ధమానసమునకు నేనేమపకృతి యొనరింతు ? ఈ నా మగఁడు (చిత్రపటము చూపి) నాపై లక్షించనేని నిన్నాతని కగ్రమహిషిగాఁ జేసెద

కళా—హా ! దైవమా ! (మూర్ఛిల్లును)

నీల—సతిమతీ ! ఇదియేమి ? (ఉపచారములు చేయును)

(అపనిక పడును)

తృతీయాఙ్కము.

సమాప్తము.

శ్రీ

ముక్తావళి నాటకము.

తురీయాఙ్కము-ప్రథమరంగము.

ఒకగది.

[ప్ర: జగంధరుఁడు.]

జగం—ఔరా! నాభాగ్య మసమానము. నీలకేతునిఁజూచినప్పుడంతయు నాకేమేమో సంశయములుప్పతిల్లుచుండె ఇప్పుడంతయుఁదెలిసె ఈతరుణియే ముక్తావళియని తోఁచుచున్నది అయ్యో! దీనికై నేనెంతశ్రమపడితి.

(అనుబంధము 22.)

సోమశేఖరుఁడెక్కడ నున్నాఁడో? వాఁడొద్దలేకుండుట యొకటి తెలిసెఁగదా, ఎట్లయిననుఁ గార్యము సాధింపవచ్చును, తపతీ తీరవాసులు కొందఱు నాతో వాఁడు తెప్పపై నిరువురు సతీపురుషులు పోయినది తొలి జామునఁజూచితిమనియు నా తెప్ప విఱిగి సముద్రమునఁ బడియెననియుఁ జెప్పిరి అదియే నిక్కువమాయె. అయిననుఁజూతము

[ప్ర నీలకేతుఁడు.]

నీల—జగంధరా! రాజ్యాభిషేకము నాకుఁగలిగినందుకు నే బహుమతులిచ్చుచుండ నీ జాబేల వ్రాసితివి? ఏకాంతమున నాతో నేమిమాటలున్నవి? నీకెక్కువ బహుమతులు కావలసియున్న నా స్థానమునకే యడుగరాదా?

జగం—దేవా! నీతోడనే విశేషముగా రెండుగంటలకు మాటలాడఁదగియున్నది ఇప్పుడవకాశము గలుగకున్న మఱియొకప్పుడు కానిమ్ము

నీల—ఇప్పుడే కానిమ్మేమిమాటలు?

జగం—క్షమియించవలయును నాకు నేమియు నభిలాషము లేదు నేను జగత్ప్రసిద్ధుఁడనగు చిత్రకారుఁడను నాకంటె నెక్కుడు పాండిత్యముగల వాని నేఁజూచియుంటిఁగాను అట్టిది నిర్యోగినున్నట్టున్నది అదికావలయు

నీల—ఏదియది?

జగం—ఏను నిన్నరాత్రి నీభార్యకుఁజూపఁబోయిన నీమగని చిత్రపటము నేఁ జూడఁగోరెద.

నీల—నామగఁడెవరు? చిత్రపటమేది?

జగం—ఏలదాఁచెదవు? సవిస్తరముగాఁ జెప్పెదలెమ్ము. భావచిత్రములు వ్రాయుటలో నా నేర్పు మాకళావతి చిత్రపటములే నిదర్శనములు. కేరళప్రభువునొద్దనున్న నన్నీ పాండ్యరాజుపిలిపించి యీయంతిపురివైపున నాకెడమిచ్చి వ్రాయించుమండె. ఎందోనీయాడురూపుగల చిత్రమునేఁజూచియుండుటచే నిన్నిందుఁజూచినప్పుడంతయు నామదికిసంశయముకలుగుచుండె. నిన్నరాత్రి నీభార్యతోమాటలాడువేళ నేనాగవాక్షమునొద్దకు నాకస్మికముగావచ్చియుండి "కళావతీకనుమా నామగనిపటము" అని నీవువచించినమాటవింటి. ఆశ్చర్యచకితుఁడనై నిలిచితి.

మ॥ ఇదియేలా మఱిఁగింపఁజూచెదవు నీవృత్తాంతమాద్యంతము।
న్విదితంబయ్యెనునాదుభాగ్యమునఁ దానీపెండ్లినాఁడేనిశి।
న్మదనాభోగరతీసతీభ్రమద భామారూపమున్మానినీ।
కదియేమీపుకషక్రియాపరత కాంతానాకెఱింగింపుమా॥

నీల—(యోచించి) ఇవన్నియుఁ జెప్పుటవలన నీకేమిఫలము?

జగం—ఫలములేక యొకకార్యముండునా? అపటముఁజూచి నీచరిత్రము వినుటయే ఫలము.

నీల—జగంధరా! రూపముమగరూపము కార్యమునందును బౌరుషమునకుఁ గొదువగలుగదు. అయినను నావృత్తాంతము నీవడిగినందున నాస్త్రీత్వమంతయుఁ దిరిగివచ్చుచున్నది. నీవన్నమాటసత్యము. నేముక్తావళియనుదానను. ఏమాశ్చర్యపడెదవు? నన్నెఱుఁగుదువా?

జగం—నామిత్రుఁడు నాగకేతుఁడను రాజకుమారుఁడు నీవృత్తాంతమంతయుఁ జెప్పియున్నాఁడు. అతఁడు నీకొఱకై మిక్కిలి పరితపించుచున్నవాఁడు. పిచ్చిపట్టినవాఁడయి దేశదేశములు దిరుగుచున్నవాఁడు. ఒకసోమశేఖరుఁడనువానికై వానిని నిరాకరించితివంట. అయ్యో! ఆనాగకేతుని సురూపమును నీవెఱుంగుదువుగాక యింకొరులకుంగలుగునా? అట్టివానినేల తిరస్కరించితివి?

నీల—జగంధరా!

ఉ॥ పావననాగకేతుని ప్రభాసముపేతునిఁగాంచి తేనిఁకము।
క్తావళినీకుఁజెల్లెలను మారమణీమణి సోమశేఖరు।
భావమునందుఁదప్పదను మావినుమానను మానియెంచెడం।
బావనిచారుఁగాత్రిఁగొను మోమును మాయను మాజగంధరా॥

నీమిత్రుని నింకొక్కసారి నీవుచూచిన నాతని ప్రాణమానసముల నాప్రియుఁడగు సోమశేఖరుని యధీనమొనర్చుదాననియు నాకొఱకై పరితపించు వాఁడనియు వచింపుము. ఆనాగకేతుని నేవిని యెఱుఁగుదుఁగాని చూచియెఱుఁగను.

జగం—కావుననే యిట్లాడెదవు. వానిఁజూచియున్న నిట్లందువా?

నీల—ఊరక నాయెదుట నేల ప్రశంసచేసెదవు? వాఁడెట్టివాఁడైనను నాజీవితేశుఁడు సోమశేఖరుఁడే.

జగం—ఎందున్నాఁడా సోమశేఖరుఁడు?

నీల—ఆమనోహరుని కొరకేకదా యింతపరితపించుచున్నాను? ఎందున్నాఁడో యెండతని దర్శనము గలుగునో యెఱుఁగను.

జగం—తరుణీమణీ! నీకైమనసారఁదపించు నాగకేతునిమాని యెందు నెఱుఁగఁబడనివానికై యిట్లేల తపించెదవు?

నీల—మఱియొక్కసారి యామాటనకుము

జగం—కానిమ్ము, నాకేమిపట్టినది? ఎట్టివాఁడా సోమశేఖరుఁడు?

నీల—చూడుమీ పటము. (చూపును)

జగం—(ఆశ్చర్యపడును.)

నీల—ఏమిట్లులికిపడితివి? నీవే పురుషునిని నెఱుఁగుదువా?

జగం—ఎందో చూచినట్లున్నది జ్ఞాపకమునకు రాదు.

నీల—జగంధరా! నీవు నన్నింతదూరము నాచరిత్రము నడుగుట ఘనాశచేఁగాని యితరముగాదు కదా? నీకు వలయునంతి ధనమిచ్చెదను ఈ రాజ్యమే యిమ్మన్న నిచ్చెదను అనుగ్రహించి జ్ఞాపకమునకుఁ దెచ్చుకొని యా మనోహరుఁడెందున్నాఁడో చెప్పుమా?

జగం—నేనింకను యోచించి జ్ఞాపకమునకుఁ జేసికొని యూరికిఁబోయివచ్చి విన్నవింతును. అయిన నీ చరిత్రమంతయు విన్నవించిన నట్టివాని నేఁ జూచినపుడు కార్యసాధనము కలిగింతును (నిష్క్రమి)

నీల—అవశ్యము చెప్పెదను యిప్పుడా స్థానమునకుఁబోయి మరలనింతలోన నేవచ్చెదను.

జగం—ఆ విలాసకుఁడా! సోమశేఖరుఁడు. ఈ తరుణీమణికి నాయందిం దిమిత్తైన ననురాగములేదు

ఉ॥ ఈశ్వనోతాలలామ నన్నెంతయుఁగోరదెమ్ముఁపు నేఁడు న।
న్నీ పగసోమశేఖరున కేదున నేదులయకాదుసక్ర్యటా।
భావభవాంగనాసుచిర భావముగన్న సతీలలామము।
క్తావళినాకు లేదనినఁ బ్రాణము లెట్లు ధరింతు నైవమా॥

ఆసోమశేఖరునితోఁ శక్తియందుఁ రూపమునందుఁగాని నేనుదులఁదూఁగనోపుదునా? దీనిఁబాసి నేజీవింపఁగలనా? ఏమిచేయుదును? యోచింతుఁగాక (నిష్క్రమి.)

శ్రీ

ముక్తావళీనాటకము.

చతుర్థాఙ్కము-ద్వితీయరంగము.

మలయదత్తుని యౌషధశాల.

[ప్ర: నీలకేతుఁడు-మలయదత్తుఁడు.]

నీల—వైద్యచంద్రమా! నీ యౌషధసంగ్రహము పరమాద్భుత దాయకము. ఎన్ని యమూల్యౌషధములున్నవి? ఈ యౌషధము లున్నయన్ని జాడ్యములున్నవియా యనిపించు.

మల—ఎన్ని యౌషధములోయున్న నొక్క జాడ్యము కుదురుట దుస్తరముకదా?

నీల—ఇదియేమి దీనిపై జీవారిరసమని వ్రాయఁబడియున్నది!

మల—ఇందుననే నా శక్తి వినియోగము దీని నావగింజంత సేవించిన నెట్టి ప్రాణిగాని మూర్ఛిల్లును. కొంతసేపటికిఁదెలివివచ్చి రెండుమూడు గంటలలోఁ జచ్చును. శవముఁ గోసిచూచినను విషమేయుండదు.

నీల—దీనికట్లు నిదర్శనము? ఎట్లు నీకుఁ దార్కాణపడియె

మల—క్షుద్రజంతువులపై వినియోగముఁజేసి చూచితిని

నీల—ఈ యౌషధ మెందుకు సృజించితివి?

మల—ప్రాణ మిట్టిదని గుఱుతింప దలంచున్న.

నీల—గుఱుతించితివా?

మల—అట్లు గుఱుతించియున్న నీ భార్యజాడ్య మిన్నిదినములకుఁ గుదురింపలేకయుంటినా?

నీల—వైద్యవర్యా! నా భార్య జాడ్యము నింకేమిచేసెదవు? నిన్నటిరాత్రియంతయుఁ బాడిదగ్గు వదలకుండె.

మల—రాజా! నేను నదియే యోచించుచుంటి. నీ వధిక మనోదార్ఢ్యముగలవాఁడవు. ఏయౌషధమిచ్చినను గుణపడకయున్నది. నీకిష్టమున్న నింకెవ్వరినైనఁ బిలిపింపరాదా?

నీల—అయ్యో! ఈ మాటేల? నీకంటెఁ దెలిసినవాఁడెవ్వఁడు? నే నీ సంవత్సరము నుండి చెప్పుచున్నానే? మనోజాడ్య మేమైననున్న దానికిఁ జికిత్స చేయరాదా?

మల—ఎన్నఁటికైనఁ గలదా? తాఁ గోరిన సుందరవరుఁడు, నందునను మగవారికైన మోహింపఁగల నీయట్టి కందర్ప సుందరుఁడు, లభించియుండుట నెన్ని మనోజాడ్యము లుండినను వెలిఁజేరవలయుఁగాక లేని మనోజాడ్యము వచ్చునా? ఒకవేళ నీవన్నట్లయుండినను మనోజాడ్యములకు మందులు వేఱు, నితర జాడ్యములకు మందులు వేఱుగా నుండునా?

నీల—భిషగ్వరా! కన్నులు ముక్కుమాత్ర మేర్పడి శరీరమంతయు నింత శుష్కించియున్నదే? ఏమైన నాశయుండునా?

(అనుబంధము 23.)

మల—ఊరడిల్లుము చింతిల్లకుము. నేనింకను బ్రయత్నముఁ జేసెద.

నీల—ఐననేఁ బోయివచ్చెద, మఱచితి ఈ జీవారిరసము నాకింతయిమ్ము నేనును బరీక్షఁజేసెద.

మల—నను క్షమింపుము. నీకీఁదగనిదొకటియు నాకులేదు. అయినను దీనినియ్యను.

నీల—ఏల?

మల—చెప్పుదునా? చెప్పవలయునా?

నీల—నిర్భయముగా.

మల—నీకును గళావతీదేవికినిఁ బ్రాణ సమమయినప్రీతి. ఆమెకో రారాని జాడ్యము వచ్చినది. అట్టివేళ నీయొద్దనిట్టి యౌషధియుండరాదు.

నీల—అట్లైన వలదు మా కళావతికి గుణముగలిగినవెనుకనే యిత్తువఁట లెమ్ము.

(నిష్క్ర—)

మల—నా జీవారిరసము ప్రభావమునంతయు సవిస్తరము నీరాకుమారునకుఁ జెప్పుదునా? (యోచించి) ఇప్పుడేల? ముందు చూతము. (నిష్క్ర—)

శ్రీ

ముక్తావళీనాటకము.



చతుర్థాజ్కము-తృతీయరంగము.

కేరళమున నొకసత్రము.

[ప్ర: ఒకబోయయందుఁ బండుకొనియుండును.

తరువాత ప్ర: విలాసకుఁడు.]

విలా—ఏమిది? నేఁడొక్కరైన సత్రమునకువచ్చినట్లులేదు ?

బోయ—హా! ముక్తావళీ! హా! ముక్తావళీ! నిన్నుఁ గన్నకడుపు దగ్ధముగుఁగాక.

విలా—(స్వ) ఇన్నాళ్ళకు వీనులుచల్లఁగ ముక్తావళియను పేరువింటిని. (ప్ర) అయ్యో! నీ వెవరు?

బోయ—నేనెవరైన సౌఖ్యము నీకేమయ్యా? కడుపుగాలి చచ్చుచున్నాను.

విలా—ఏమి? నీకేమైనది?

బోయ—ఎవరువిని యేమిచేయఁగలరు ? నాకొంపకూలె. హా! ముక్తావళీ! హాలాహల హృదయమా!

విలా—అయ్యో! దుఃఖమొకరికిఁజెప్పిన నింతతగ్గుఁగదా? దయచేసిచెప్పుము: ముక్తావళి యెవరు? నీవెవ్వరవు?

బోయ—అయ్యో! నేనొక్కబెబరుఁడ. ఐననుఁబెద్దలు సంపాదించినద్రవ్యముఁకలిమి ధనికుఁడనైయుండుటచే నక్షరస్థుఁడనైతి. దాపాలిమాలదైవము నన్నుముక్తావళియను తొత్తుపాలుచేసె. దానినమ్మి సర్వస్వముం బోఁగొట్టుకొని షాదైతి తుదకు నన్నది మోసపుచ్చి—అయ్యో! ఎట్లుచెప్పుదును—ఒక మాలవానివెంటఁ బరుగెత్తిపోయెను.

విలా—అయ్యో! ఆముక్తావళి యెవరు ?

బోయ—అయ్యో! దానిమాటనమ్మి చెడితినయ్యా! మొదటనే దాని వృత్తాంతము తెలియకపోయె.

విలా—ఇప్పుడేమి తెలిసె ?

(అనుబంధము 24)

బోయ—ఒకటియని రచింతునా ? అది ప్రాణసంకటము [illegible] చెడియుండెనంట ఒకరివెంట నూరువిడిచి పరిగెత్తిపోయి వారి కడలి కలుగును కురకర కేకపత్నియై యుండి వారిదగ్గరి నాకొదవినది అది [illegible] కపటేకను [illegible], కెపుకనచ్చిన దాననియు రాజుబిడ్డయనియుఁ జెప్పినమాటలకు మోసపోతివి అయ్యో! మహాత్మా! రాజుబిడ్డయయినది శుద్ధాత్మిక యయినది నీయట్టి నిబరాధమునకు లభించునా యని తెలియలేవైతివే ? హా! నీజన్మమేల ?

విలా—(స్వ.) హృదయమా! నెమ్మదింగనుము అయ్యా! ఆముక్తావళితో నే రాజుబిడ్డయని చెప్పెను ?

బోయ—ఏరాజుబిడ్డ యయిన భాగ్యమేమయ్యా ? ఆరాజు గొంతుకోసు. ఆ బిడ్డమంట పెట్ట దానికై జగంధరుఁడను చిత్రకారునకుఁ బదినేలనిష్కములిచ్చి యీ భా[illegible] చిత్రము వ్రాయించితినే ? (చిత్రపటము చూపును)

పావిలా—(దీపముదెచ్చి నాలుగైదుమాఱులు బోయచుపటమును వీక్షించి కన్నెరునించి) దురాత్మా ? నీ వెవ్వఁడవో ఘాతుక బుద్ధిఁజేసి యిట్టు కల్పించితివి నీయన్నమాట లొక్కటియు నిశ్చయముకాదు. నీ వాడిన యసంబద్ధ ప్రలాపముల నీవు స్థిరపఱుప కున్న నీ ప్రాణము నిప్పుడు తీయుదును

చం॥ తెలిసెఁబతివ్రతామణి సతీమణినూరక నిందచేసిన ।
న్గలఁటిపేఁగవచ్చినాఁడవిటు ఘాతుకమానస యోకిరాతయో ।
కలుష నిదర్శనంబులను గల్గినఁ జూపుము చూపకున్న నీ ।
తల పగలించెదన్గలఁగ ద్రుంచెద నొంచెదఁ ద్రుంచి చించెదన్ ॥

బోయ—ఏమయ్యా! నా సుఖదుఃఖముల వినఁగోరి నన్నడిగిన వ్యాజుఁడని నమ్మి నామనసునంతయు వెలిఁబెట్టితిని

విలా—నీవు దృష్టాంతములు చెప్పకున్న [illegible]ంతుకోయుదును

బోయ—అయ్యా! నాసంకటమునకు నేను జవాబు చెప్పుకొని దృష్టాంతము పలయునా? [illegible] యనను జూడుము ఇది యా ముక్తావళి సోమ[illegible] దురాత్మునిఁ జెఱనుండి విడిపించినవాఁడు కట్టియున్న [illegible] కారాగృహ రక్షకుల మోసపుచ్చుననాగయ్యాళి తన తండ్రినుండి దొంగిలించిన ముద్రాంగుళీయకము [illegible] (ఉంగరము నిచ్చును)

విలా—హా! దైవమా! దురాత్మా! ఇంతైన నినునమ్మను. వినినీవేల దొంగిలించి యుండరాదు ? ఇంకొకటిఁ జెప్పుము ముక్తావళితో నే వేకాంతగోష్ఠికల వాఁడవు

నిజమైన నాసోమశేఖరుఁడెట్టి రూపముఁ గలవాఁడగుటయు నీకుఁ జెప్పియుండ వలయుఁ గదా? దానివచింపుము. అదిగాక ఆ సోమశేఖరుఁడును దానుఁగూడి యున్న స్వల్పకాలమున వాఁడు తన్ను ముక్తావళియనుటమాని వేఱొక పేరుపెట్టి కొమ్మనిన పేరును నీకుఁ దెలిసియుండవలయు. దానివచింపుము.

మ॥ తాళలేనునిదర్శనంబు నిదర్శనంబులఁజూపుమో।
జోలియేటికిఁ జూపుచూపుము చూపుచూపుము చూపఁగాఁ।
జాలవేనిదె జచ్చితీవిదె చచ్చితీవిదె చచ్చితీవిదె చచ్చితీ।
జాలిదీఱఁగ జంపెదన్నినుఁ జంపెదన్నినుఁ జంపెదన్॥

నాకుఁజూడ నీవు మహాపాపుడవై పతివ్రతా తిలకము పేరుచెప్పఁబూనిన కాల హృదయుఁడవని తోఁచుచున్నది. నేనడిగినది వచించితివా బ్రదికితివి. కాకున్న నిప్పుడే చచ్చితివి.

బోయ— అనఘాధీరవిచార సారతరపుణ్యా నేడునాపాలి పి।
ల్వని పేరంటమవౌచువచ్చి కుశలప్రశ్నంబుగావించినా।
యను తాపాయతి నాలకించినను సంహారంబుగావించెదే।
ఘనధర్మాత్ముఁడ వింకనన్విడు నమస్కారంబు గావించెదన్॥

పుణ్యాత్మా! పిలువని పేరంటమవై నాయెడకేతెంచి నాపాలిపగదాయవైతివి. జారిణులగు స్త్రీలొకవిటుని మర్మము మఱియొకరికిఁజెప్పుదురా? ఒకనాఁడు తతాం తమైయున్న సంతోషపువేళ సోమశేఖరుని రూపవర్ణము ఘ్రాతము వచించె. దానిపై నీ కీయభిమానమేటికో యెఱుఁగను నీవు లిఖితదృష్టాంతము లడుగునట్లు న్నది ఇంక నన్నడిగితివా నీకు గురువునాజ్ఞకలదు సింగము గఱచిన యంశ మూలముగల వానిరూప విభవ మీ చిత్రపటమే తెలుపఁజాలదా? (పటమిచ్చును)

విలా— పేరుచెప్పుము-పేరుచెప్పుము. ఆసోమశేఖరుఁడిడిన క్రొత్తపేరు-చెప్పుము-చెప్పుము. చెప్పకున్న గొంతుపట్టు.

బోయ—అయ్యో-అయ్యో-మంజువాణి-మంజువాణి.

విలా—హా! శ్రీహరీ! (మూర్ఛిల్లును).

(అనుబంధము 25.)

బోయ—దురాత్మా! పడిపొమ్ము. ఆముక్తావళితో దానిమగని గుఱుతించుటకని మోసపుచ్చి యీయంతరంగ మర్మములన్నియుఁ దెలిసికొని రియున్నందున బ్రదుకు తెఱవయ్యె-అయ్యో! యీపాపాత్ముఁడు నాగొంతెంతగాఁ బిసికెను? ఆపురుష

కాంతపైనాకున్న మోహామతిమేలము. వీరిరువురకు మనసుచెడినదాని సులభముగ సాధింపవచ్చును.

నిలా—(లేచి) పాపాత్మా! శబరాధమా! (బోయపైఁబోవు.)

బోయ—(పరుగెత్తును).

నిలా—హా! దైవమా! నన్నీగతికిఁ దెచ్చితివా? ఇక్కడికి నీకార్పణ్యమంతయుఁ దీరెనా? హృదయమున దావాగ్ని నెక్కొనియె. తలపై నశనిపాతమయ్యె. మృతపితృకుఁడనై బందీకృత పితృవ్యుఁడనై, విభ్రష్టరాజ్యస్వీకుఁడనై, అవిదిత మిత్రబాంధవుఁడనై, విఖండితాశుఁడనై నేనేల ప్రాణములధరించితి? ఆముక్తావళికైకదా? ఎవ్వరినిఁ దలఁపుగొనక యీయెడకుఁ బోవలయునను నిచ్చలేక దేశమంతయు నేనేల వెదకసాగితి? ఆముక్తావళికైకదా? దినమొక యేడుగానున్నను నాముక్తావళి నాకులభించునను నాశమాత్రముగలుగ గతివర్షములు దినములుగా భావించి ననుమించిప్రాణము వారింపనెంచిన నీదుఃఖసాగరము నొంటిచే నీఁతందరింపలేకున్నను, గట్టుచేరఁజాలకున్నను తిదపతరణ మెట్టికార్యమో యెట్టిమాటయో యనునిరాశజనించినను, మునుఁగఁజాలక వెలికిఁ దలఁజాపఁజాలక సర్వసంకటముల ననుభవించి గ్రింగరాక గ్రింగితినే? ఆముక్తావళికైకదా? ఇదంతయుఁ నిట్లగుటకా? అకటా! నేనేభంగి ప్రాణముల భరించువాఁడ? ఎవరియాసఁగొని పృథివిపైనుండఁగలవాఁడ? ఏయౌషధమున నీజాడ్యము హరించుకొనువాఁడ? ముక్తావళీ! ననుఁజెఱనుండి దప్పించిన దిట్లొనర్చుటకా? నీవు శబరచండాలుల పాలగుదువని స్వప్నముననైనఁ దలంచియుంటినా? సోమశేఖరా! ఇట్లే దగ్ధుఁడవైపొమ్ము (పటముగాల్చి) ఈసోమశేఖరుని పాలికి మృత్యుదేవతయగు ముక్తావళీ! నీవును నీశేషము నిట్లేపొందుము. (చీరనుగాల్చి)

(అనుబంధము 26.)

హా! నిర్భరము. ఆపటము నేను దహించినట్లు నన్నిప్పుడెవ్వరైన దహించువారు గలరుగదా? ఎట్టియగ్నికైనఁ దాళుకొందుఁగాక యీదావాగ్ని కెట్లోర్చుకొందు? ననుఁజంపువిషము నొసఁగఁగల పుణ్యాత్ములులేరే? ఏవిషముసైన భక్షించి యోర్చుకొందుఁ గాక యీ గ్రింగుడుపడని కాలకూటమును కెట్లూతాళుదు?

సీ॥ నాధనామక్రియాగానవ్యాప్తైఖరిభామ
నన్నాదరించునంచెంచియుంటి।
కోనఁడామ్రెనెసాదు కష్టవి
ధానంబునా దేవదేవ్యందునా విభుండు।
నానందభైరవ ప్రారూఢిగలుగ నా
కీయార్యదక్షునం చెంచియుంటి।

సకలేశహననంబునకునైనఁ జాలు నా
శక్తియంతయు నేఁడు సమసెనకట ।

తే- గీ॥ బిలహరి ప్రాయమయ్యెనా పెంపదెల్ల ।
పొలఁతిలేకుండ నే నెందుఁబోవువాఁడ ।
వెలసెబాళివరాళి బల్ తలఁపుమాలి ।
యీవిరాళి సహింపనేనిందు మాళి ॥

ముక్తావళీ ! ముక్తావళీ ! నే నేల యింకను జండాలినిఁజేరఁ బిలుచుచున్నాను ? వలదు. వలదు. అయ్యో ! ఎట్లు వలదు ? ఏమిచేలయు ? ఏమివలను ? ఓపఁజాల. ఈ తాప మాపఁజాల నా పాపపు మోమొరులకుఁ జూపఁజాల విలాపమునైపఁజాల. హా ! హా ! చండాలిని శిలాకఠిన వజ్రకఠిన మానసా ! అక్కటా ! నేఁదప్పుఁదలఁచితి. మది మది నాముక్తావళి యట్టికార్య మొనర్చునా ? హతభాగ్యుఁడనగు నను వరించి నా వెంటవచ్చినందున నా దౌర్భాగ్యము దానిఁబట్టి ననుఁ బాసిపోవఁజేసిన నా ధరహిత మైయుండిన యా సుందరాంగి సౌందర్యమున మరులుఁజెంది యే దురాత్ముఁడో దాని నిర్బంధమువలనఁ బరిభవించియుండవలయు. అవిధి మూలమునఁ గలిగిన పరిభవమొక కారణముగా దానికిట్టి యుచ్చరితము గన్యాంతరమ్ముగానని సహజభావమైయుండవచ్చు ను దాని పరిభవమునకుఁ బాపాత్ముఁడనగు నేనుగదా కారణము ? ఆకష్టకాలమున నన్నెంచి తలఁచుకొనెనో ? తన విధి నెంతదూఱెనో ? ఎంతపాటు ఎడియెనోకదా ! ముక్తావళీ ! ఏమిచేయుదువు ? నేనేమిచేఁయగలను ? మన యిరువురి ఋణమంత యే కలదుసుమా ! నేనెంత పాపకర్ముఁడను ? పుట్టిననాఁటఁగోలె సుఖమన్నమాట యెఱుఁగక యచింత్య కష్టములనువాచ్య దుఃఖములపాలైతి నా క్రూరపుఁదలంపు పెంపున జగజ్జేగియమాన పతివ్రతాలలామ ను ... [illegible] నా యర్ధాంగిని గానున్న ... [illegible] చండాలుల ... [illegible] చేసితి ... [illegible] ... [illegible] యాశాభంగంబునఁ ... [illegible] నాఁటకి ... [illegible] యాయంగార్ శర్మతనూ జాతయగు ... [illegible] గడపకలప్పుడు. ... [illegible]

(అనుబంధము 27)

[ప్ర మీననాథుఁడు.]

మీన—(చూచి) హా ! సోమశేఖరా ! ఇన్ని దినములకు లభించితివా ? ఈ కేరళరాజ్య మున నున్నావని తెలిసివచ్చినందుకు నెంత సత్ఫలము కలిగెనుమా ? నీవెట్లుతప్పించు కొంటివి ?

విలా—పితృవ్యా ! నన్నెట్లు గుఱుతించితివి ? నేనింగుండు టెట్లు తెలిసె ? ఆర్యా ! ఇట్టికాలమున నానీమంగళాలింగనము నాకుఁ గలుగఁగలదా ?

మీన—కుమారా ! నీ వెట్లు తప్పించుకొన్నది యున్నట్లుండనిమ్ము. ఈ రాజ్యమునసర్వాయుధాభేద్యమైయున్న వనకుంజరము నొక బ్రాహ్మణుఁడు చంపినాఁడను మాట జగమంతయు నిండియుండ నీ విందున్నాఁడవని నాకు వేఱొకరు చెప్పఁగలరా? అదియు నుండనిమ్ము. "ఇట్టికాలముననా" యని నీవాడితివి అదియేమికాలము ? నీ ముక్తావళి యింకను నీకు లభింపలేదో ?

విలా—పితృవ్యా ! ఆ చండాలిని పేరెత్తకుము.

మీన—తనయా ! ఇదియేమిట్టిమాట లాడెదవు ?

విలా—ఆర్యా ! ఆసంగతినంతయుఁ జెప్పెద నిటురమ్ము.

(నిష్క్ర)

శ్రీ

ముక్తావళీ నాటకము.

చతుర్థాఙ్కము-తురీయరంగము.

కళావతి యారోగ్యశాల.

[ప్ర: కళావతి మంచముపైనఁబండి నీలకేతుఁడు ప్రక్కన.]

నీల—కాంతామణీ! నేనెంతచెప్పినను మానకముప్కారముపట్టి క్రూరాత్మకయగు నా వలన వంచింపఁబడి యీ గతిదెచ్చుకొంటివి. నీయట్టిచెలికత్తె నా కెన్ని జన్మములకు లభింపవలయు? నానాథుఁడు నాకు లభించెనా నిన్నుతని యగ్రమహిషిఁగాఁజేసి నీదాసినై వర్తింపవలయుననియుంటి నీశుద్ధమానసమున కిదియే ప్రతిక్రియగా భావించియుంటి నాయభిలాషమంతయు నమ్మయ్యో ఇంతకువచ్చునని యెక్కడ నాఁడెఱుఁగ నానాథుఁడు నను వెదకికొనుచునందందుఁదిరుగాడనట్టిచో నేనొక్కఁడనుండక తిరుగాడుచున్నఁ బరస్పరసంపర్కనమున కేయాస్పదము గలుగదని యిందేయుండఁగోరి నీవలవంతమునకుఁ గాడనేరక నామోహము గుఱుతించినను నీవు ప్రాప్తమని యూరడిల్లుగువనియు మన మిరువురము సహోదుల మగుటను నీవు శంకింపవనియు నమ్మి యీ కూహాక పరిణయమునకు సమ్మతించితిఁ గాక యిట్లగునని తలంపనైతిఁగా? సోదరీ! నీయునికి నింకదాఁచి యేమిప్రయోజనము? నీకు మృత్యువాసన్నమైనది నీతండ్రి పడుసంతాపమున కేమేరమేలేదు. ఇన్ని సంకటములకు నేను గారణము. నీ చేతికి కరవాలము నిచ్చెద నను ఖండింపుము.

(అనుబంధము 28)

సోదరీ! యెక్కింత మహాత్మ్యము నీకింత భంగపాటు కలిగించు సుద్దేశము నాకుండుటయు లేకుండుటయు నా దైవమెఱుఁగు. ఇంతకువచ్చినపిదప నాయునికియేల? నాకింక నాథుఁడేల? నీయట్టిసాధ్వీమతల్లి నాకుఁ దోడులేకున్న నెట్టిసంపదలు నాకే యూరటఁదేఁగలవు? నీగుణగణముల గుఱుతించునప్పుడంతయుఁ బురుషునకుఁగల మోహాముకంటె నెక్కుడగు వ్యామోహము నీయెడ నాకుఁ గల్గుగు. నా చరిత్రము నంతయు మఱతు. శేషముననున్న భంగి నిక్కముగ నీవు పురుషుఁడవనేఁ గానైతినేయని తలపోయుదు. ఇంతనిన్ను మోసపఱచి నను పంటిసందున నీవృత్తాంతము నీకుఁగూర్చు

తండ్రికై నఁజెప్పుకున్న దానవే. నీవట్టిగుణగరిష్ఠు నెంజైనం గంటివే? అట్టి నీవు ననుఁ బాసిపోవ నున్నావు? అక్కటా! నేఁజూడఁజాల. భరియింపఁజాల. నాచరిత్రము బాప జాల, ఇదెపోయి నితండ్రితో నున్న యీదంతమంతయు విన్నవింతు. తలచున్న ట్లుగా శోకాంబురాశి మునిఁగియున్న యాతనికిది భరించుట కెంత? ప్రాణము ప్రాణ మవై సుతునికి మాఱు సకల సంపదలకు మాఱుగానున్న నీయట్టిపుత్రి మృతిఁ గెంఉట చూడనున్న వాని కీశోక మొక యెక్కువయా? నాకాజ్ఞయిమ్ము. పోయెద.

కళా—(చేయిచాపి నిలిపి) నాథా!

నీల—అక్కటా! ఇన్ని దినములయ్యు నన్ను నాథాయనుట మానవే దినికెట్లు భరియింతు?

కళా—క్షమింపుము. ఆ శబ్దము పూర్ణముగా నాథానమున నిలిచియుండుట నీయునికి యెంత యెఱింగినను నాథాయని పిలుపుటమానను నివు స్త్రీవైన నేమి? నీవేనాదైవము వు. నానాథుఁడవు నాకుఁగలయన్నియు. అదియుండనిమ్ము. దీర్ఘాలోచన మొనరింపు ము నాప్రాప్తికి నీవేమి చేయుదువు? నీతప్పైన నేమి? పెండ్లికి సమ్మతించినదిగదా? నీవు సమ్మతింపకున్న నే బ్రదికియుందునా? పరిణయమైయున్నందున నొక్కొక్కవేళ నివు పురుషుఁడవు కావని మదికి గోరంతతోఁచినను నాపతిపరివేయనియునది కొఱఁతయని యెంచుట పాతివ్రత్యమునకు భంగమని కటకటపడి యా పాపము గలుగకుండ దైవ ముఁ బ్రార్థించుచు నెడఁబాయని పతిగా నిన్నుఁ జూచుకొనుచు సంతసించుచు నింతవ ఱకు బ్రదికితినిగాని యటు కాకున్న నాఁడే మోహాతిశయమువలన దుర్మరణము పాల మననో మతియెట్లోకాయము బాయుదుమంటి ఇందున నేమి నీకేమి? అదిగాక యిట్లు కాఁగల సంగతినంతయు బరిణయమునకు ముందే నివునాకుఁగంఠోక్తగాఁజెప్పి తివి దానిఁ సరకుగొనక మనఃపూర్తిగ నేనే యందుకు సమ్మతించితి దీన నీనేర మేమి? నీవు పురుషుఁడవు కాకున్నందున తుచ్ఛమగు ననంగ సుఖము నాకొక్కటి కలుగదయ్యెఁ గాక ఏ చెలిమెనము వడియుబకును, పతివ్రతాధర్మముల నాచరించుట కును నాకేమైనఁ గొఱఁతగలిగెనా? ఇంక యేటికి? నివు నిక్కంపుఁబురుషుఁడవై యేదేనికారణమున నన్నాదరింపక నాకు సుఖము గలిగింపకపోయియుండిన నాపతి వ్రతాధర్మాచరణమునకు బాధకమేమైనఁ గలుగుచుండెనా? ఇప్పుడింతకంటె నేమి వేడుము? కావున నింకొక్కమాటాడెదను. అడిగినా యానిబడ

(అనుబంధము 29).

మాండ్రప్రకట్యము చెప్పినందున ఏకేసీ స్వాన నవెనిక్రసి నెమీభయము? అన్నెన్నిఁ టికని నౌనర్చుకుమ. ఇది నావిజ్ఞాపనము నిండేయుండు. నెనయావియోగము నబొక్కుచునిడఁగిల మాయయ్యె నాతండు మనినంతకాల మూరిడలవుము సోమ శేఖరుఁడు నకు లభించిన నందెయుంచికొని ఖూయయ్య మ్మెలిఁ వందిన పిదప నాతని వివాహామాడి పెట్టము గిట్టుము నకుల గొడుఁగలిగిరా వాలలో నొక్కని నాకు సుతుగా నౌనర్చు నాపారలౌకికకరణీయముల నాచరింపఁ బంపుము ఇంకెమియుఁ

జెప్పఁజాల. ఈమరణకాలమున దైవము నింతమాత్రము ప్రార్థించుచుదాన. ఈజన్మమునే నోచనైతిఁగదా ! రాఁగలజన్మమున నైన నాపరమేశుఁడు నీకు పురుషరూపము నిచ్చినన్నుఁ ద్రికరణశుద్ధిగా నీ సతిఁగాఁజేయఁ బ్రార్థించుచుదానను. ఇంక మాఁడకుము. నాలుగు నిమిషములకంటె మనఁజాల. దైవభజనముఁ జేసెదను. పోయి మాయయ్యను రమ్మనుము.

నీల—(పోఁబోవ)

కళా—నాథా ! పోయెదుగాని నాశోకకడముద్దొసంగుము.

(ఇద్దరు నాలింగనము చేసికొందురు.)

[ప్ర: మలయదత్తుఁడు.]

మల—(నాడీచూచి కూరుచుండును.) రాజా! ఈయమజాడ్యము నాకేమియుఁ దోఁపకుండె ఇప్పుడు చూచియున్నాఁడ ఈబిడకు ప్రాణభయములేదని చెప్పవచ్చును. కానియిఁక రెండు మూడు దినములలోఁ దెలివివచ్చెనా మేలు. కాకున్న నంతయుఁ మఱపుగలిగి యున్మాదము పుట్టవచ్చును. చూచెదముగాక. భయపడకుము.

యవనిక దిఁగజారును

శ్రీ

ముక్తావళీనాటకము.



పఞ్చమాఙ్కము-ప్రథమరంగము.

నీలకేతునినగరు.



ప్ర. చతురవర్మ, నీలకేతుఁడు (జాబుతో)

చతుర—నీలకేతుకుమారా! ఏదీవిందము నీమిత్రునిజాబు

నీల—మిక్కిలి పొడవుగా వ్రాసియున్నాఁడు. అయినను ముఖ్యాంశములఁ జదివెదను. కొన్నికారణములు కలిగియుండుటచేతను, నా వ్రాత పరిపూర్తియై యుండుట వలనను నేనిందులేఖను బరిణయమగుట కొప్పికొనియున్నాను. ఈకార్యమొనరింపుమని నీవు నాకు బలుమారు వ్రాసియున్నను జేయక యిప్పుడు నే నొనరించుట నీకు వింతగాఁ దోఁపవచ్చును. అది వ్రాత విషయముగాని యితరముగాదు. నీ ప్రజ్ఞావిశేషమును, గరుణామహాత్త్వమును నైపుణ్యప్రశంసయు, నీతి కుశలత్వమును, బ్రసంగవశమున విని నిన్నెప్పుడు చూతుననియు నిను ప్రేమాలింగనము సేయుదు ననియుఁ బరమాపేక్ష గలిగియున్నాను ఉత్తరప్రత్యుత్తరములవలన మాత్రమేకదా నిన్నుఁ జూచి యెఱుఁగుదు? అయినను నీకలాకౌశల్యము నందువలననే తెలిసి యున్నాఁడను చూడవలయునని మాత్రము కుతూహలము చెందియున్నాను నాచరిత్రమున నింకను నెఱుఁగదగిన రహస్యములున్నవి అవి యన్నియు సమక్ష సంవాదమునకు మీఁదుపెట్టియున్నాను నా పరిణయమునకు నిన్నురమ్మనియనుటకు నాకు నోరురాదు ఈసందర్భమునుండి నీ ప్రయత్నము నా ప్రయత్నము నొకటి విడిచిన మేనమామ కూతురునగు కళావతికై యనంత చింతచే నున్నవేళ నిట్టికార్యమునకు నేనొప్పుకొనుట యనుచితము అయినను మిత్రనిస్వార్థ చెప్పవలెఁ జెప్పు చిరశోకముచేఁ బ్రయోజనములేదు -ఇట్టి సంశయములు గలిగిన మిత్రుఁడు వాదమూలమున దానిమాన్పఁ బ్రయత్నింపవలయు-

ఇట్లు,

విలాసకుఁడు.

చతుర—కుమారా! నాకు దయగలుగఁగనే నే జింతిల్ల వచ్చుఁగాక నీకేటి కీయెడతెగని శోకము. పొమ్ము నీమిత్రునివివాహమునకు

నీల— సుగంధివృత్తము.

అంతమెందులేని దుర్వ్యథాంబురాశిఁబుత్రికా ।
చింత చేనిరంతరంబుఁ జీఱిసోలిదూలునీ ।
చెంతనుండి యూరడింపఁజేతఁగాకయున్న దీ
పొంతనట్టి నిన్నుమానిపోవనౌనె భూవరా ॥

అయ్యో! నీదండనుండి నిన్నూరడించుట దుస్తరముగానున్నదే. నిను మానిపోవుదునా? నీవు మని యెంత కాలము నిన్నువిడిచి—

చతుర— కుమారా! నాకొఱకంతయేల? తనూజాని కంటె నాయెడనీకెక్కువగాఁ బితృభక్తికలుగుట నాకొక్క చింతయు లేదు నీకొఱకు నేనేవచ్చెదను.

కవిరాజ విరాజితము.

సుతునికి మాఱుగ సర్వవిధంబులఁజూచితినన్నుదారకృపా ।
మతిమఱిఁబెండిలియాడఁగనొల్లవు మాటలనాడఁగనొల్లవు స ।
మ్మతిహితమిత్రులతోడనొకప్పుడుమానకయాడఁబల్కుచుమా ।
న్చితిసుతకై కడు నేఁబడుశోకమునీబుణమెన్నఁడుదీర్పఁగనే ॥

నామఱదికేరళరాజు నాకును సకరణముగ జాబు వ్రాసియున్నాఁడు. ఇరువుర ముంబోవుదము

నీల—అట్లయిన సంతోషము ఏమిది నాదక్షిణనేత్రమదురుచున్నది? యెట్టియశుభముగలుగనున్నదో—

చతుర—కుమారా! దక్షిణనేత్రమదిరిన మిక్కిలి శుభము గదా పురుషులకు—?

నీల—ఔను-తోఁచవాయె

చతుర—ఎన్నఁడువివాహలగ్నము?

నీల—చైత్రశుక్ల సప్తమియన్నియున్నదీ ఇరువది నాల్గుదినములున్నది. ప్రయాణమున కాయితము చేయింతము.

(నిష్క్రమింతురు)

శ్రీ

ముక్తావళీ నాటకము



పఞ్చమాఙ్కము-ద్వితీయరంగము.

[విలాసకుని విడిది.]



విలా—సేవకా! ఆనీలకేతుఁడెట్లున్నాడు? ఎప్పుడువచ్చెదనని చెప్పెనంటివి!

సేవ—విలాసకరాజేంద్రా! ఇదె తలఁచుకొను వేళకే వచ్చెను

ప్ర: నీలకేతుఁడు.

విలా—రమ్మా! మిత్రమా! (ఆలింగనము చేసుకొనఁబోవ)

నీల—(మానిపి చేతులు పట్టుకొనును.)

విలా—సోదరా! (ఆశ్చర్యమున) నిన్నేకవచనమునఁ బిలువ నాజ్ఞయిమ్ము. నీరూప మెట్లోయున్నట్లు నేనెంచియుంటి చూచిన నెంత వ్యత్యాసము? మిత్రమా? నవింకను శోకము మానినట్లులేదు. మఱవవలయును. ఎంతశోకించినను నీకళావతి మరల వచ్చునా?

నీల—(స్వ) ఆహా! ఈ మనోహరుఁడు నామనోహరుఁడే ఇప్పుడే గాఢాలింగనము పడవలయునా? హృదయమా! తట్టుకొనుము. వ్రతపరిపూర్తియయినట్లు తెలిసె. అదియేమో విచారింతును.

విలా—మిత్రమా! సుఖుఁడవౌట వచించెదను. ఇదిమాన నెవ్వు ప్రయత్నింపవలయు.

నీల—ఏది మానవలయు?

విలా—ఆశ్లేటికదరివె డెదవు? నీ కళావతిపైఁజింత చేగివా నీవిట్లు యోచింపుట? నా కాలింగన మైన వీకుండుట? నిన్ను నేను గుఱుతింప లేదని యెంచితివా?

నీల—ఏమిగుఱుతించితివి? (భయమున)

విలా—అయ్యో! ఇంతభ్రాంతియున్నదెట్లుమని యున్నావు? ఉలికిపడిమాటలాడెదవు. ఏమిగుఱుతించినా? తొలుతనిన్నాలింగనముఁ జేసికొనఁబోవవలదను భంగినీవు

హస్తాలింగనము మాత్రమిచ్చిన జాడ తెలియనా ? ఇప్పటికిని నీఫాలభాగమున స్వేద ముద్భవించి కటతటములన్నియు నదురమహావేదనము గలిగిన చందము సూచింపు చున్నావు. లభింపఁజాలని పదార్థమునకై వందురిన నేమి ప్రయోజనము? నేమిత్రుఁడఁ గాని నీకన్యుఁడఁగానని నమ్ముము

(అనుబంధము ౩౦)

నీల—అంతయేనా ? ఇదియే నాపుణ్యమా ?

విలా—శక్తిమీఱినది. నీయధీనముగాని నాయధీనముగాని యేమియులేదు

నీల—హా ! దైవమా !

విలా—అదిగో ! మరల నీచింతమాన వే? (స్వ) ఎట్లైన మఱవఁజేసెదను. (ప్ర) కుమా రా ! మీమామయేలయిక్కడికి రాలేదు ?

నీల—మామామయెవరు ?

విలా—(స్వ) ఇదియసాధ్యము ఇట్టివాని నేనేలరాఁ గోరితి? (ప్ర) మిత్రమా ! కాల దేశముల ననుసరించి పరితాప ముజ్జగింపవున్న విధిలేదు. నీమోహము వలని పరితా పము నేనెఱుఁగనివాఁడఁగాదు. అదినాకుఁ గ్రొత్తదియుఁగాదు.

నీల—నీవును మోహమునఁబరితపించిన వాఁడవా ? ఎవరిని మోహించి యుంటివి ?

విలా—సచివా? ఆవృత్తాంతమునన్నడుగకుము సంకటమునకుఁగారణమగు. ఈనాఁడు మనము క్రొత్తఁగా మొదటి సారి నొక్కరి నొకరు చూచికొనుట. కావున—

నీల—అట్లునా ?

విలా—"అట్లునా"? ఇదేల యిట్లడిగెదవు ? అదియును నీకుఁదెలియని విషయమా ? కావున నీ సంకటమునకుఁదోడు గానన్ను సంకటము గుఱిచేయకుము

నీల—"నీసంకటమునకుఁదోడు నాసంకటము" సంకటము సంకటమే-ఏమిసంకటము?

విలా—నీవునన్ను విడుచునట్లు లేదుకావున—

నీల—నీకెట్లు తెలియును ?

విలా—(స్వ) వీఁడేమి మాటలాడినను నదియేధ్యానముగానున్నాఁడు. ఊరక మాటలు పెంచుట కంటెనీనికిఁజెప్పుట మేలని తోఁచుచున్నది (ప్ర) మిత్రమా ! నేను హత భాగ్యుఁడనై యొకతెవ్వైపై మోహముగలిగి యుండియిన్నాళ్ళు పరితపించుచుంటిని కావునఁజెప్పితిని

నీల—ఇప్పుడు ?

విలా—బుద్ధివచ్చియున్నది. కావుననింగు లేఖంగొనుట కొప్పితిని.

నీల—ఎవరిని మోహించియుంటివి?

విలా—ఆదుష్కర్మురాలిపేరు నన్నడుగకుము.

నీల—అదియేల దుష్కర్మురాలు?

విలా—ఆచరిత్రము నన్నడుగకుము.

పద్మనాభవృత్తము॥

ఆరామచారిత్ర మేలావిచారింప నత్యంతతాపంబు గల్గించునా
కున్ । గారాగృహావాసమాయెన్ మహాశోపాధిగల్గెంగదా దానిఁగన్
గొన్ననాఁడే । నారాజ్యముంబోయె నాసౌఖ్యముల్పోలెనా పిన్నతండ్రిన్
జెఱింబెట్టనయ్యెన్ । వారాశిపాలైతి రారానిశోకాబ్ధిభంగంబుపాలైతిఁ
బాడైతినయ్యో ॥

ఆచరిత్రము నన్నడుగకుము. దారను బాసితి. ప్రేముడించు పిన్నతండ్రిం జెఱనుంచితి. ఊరూరుతిరిగి పేరుపోఁగొట్టుకొని నాలుగేండ్లనుండి నన్నే కలవరించుచుఁ గృశయయిపోయియున్న పతివ్రతాతిలకమగు నిందురేఖ కెంతయు నపరాధ మొనరించితి.

నీల—ఆతరుణి యిప్పుడు జీవించియున్నదా?

విలా—ఎక్కడపాడయియున్నదో నాకేటికాచింత?

నీల—ఆతన్వియపరాధమైన నేయ్యది?

విలా—అపరాధములన్నియు నాయవియే అందేమియు నపరాధమొనరింపదు. నాకింక దుఃఖములే గలుగుచున్నదియే కాని మనుపు పొందదా ... మోహించినవాఁడనై రాజ్యముఁబోవ జెఱనునుంపఁబడితి, దానియాలింగనము-చేసెపు నాలింగనముగలిగి నప్పుడే ప్రాణమునకుంబెక్కుడగు పిన్నతండ్రిం జెఱనునిచి తత్సర్వమంతయు పిటుఁవోవ శత్రువుపురిమునుండి దొంగతనముగఁ బాఱిపోయితి దానిముద్దుగొన్నయప్పుడే నయ్యుడిమునఁబడితి దాని వలపున్న వేళనంతయుఁ జెప్పలేని యిడుమలఁ బాలైతి. ఇట్టిద్రోహిణికిగా స్మారకం గాలిగోటికైన నవియైనకాదా యనరపేరు పలుం చిననోటఁదానిపేరును దలిననుచ్చరానిదైన మహాపాపము గలుగఁగలదో యట్టి సతిమణినిందురేఖను సంకటములకు గురిచేసితి. ఇఁకకేమి కావలయు? (కన్నీరునించును)

నీల—(కన్నీరునించి) అయ్యో! నన్ను క్షమింపుము. నీకుఁ గన్నీరు గలుగునట్లొనర్చితి.

మేఘవిస్ఫూర్జితవృత్తము.

బలాత్కారంబంచున్ దలఁపకుమయో పల్కు నీమాటలింకన్ ।
విలాపంబింతేలా కలిగెనకటా వెగ్గలంబౌచు మోము ।
గ్గళాహీనంబౌ యెగ్గనలకుననుగ్గన్నులన్నీరు ముక్తా ।
వళింబోలెన్ బాతెన్దలపఁగ మహోపాయ విభ్రాంతిదోఁచెన్ ॥.

ధారలుధారలుగా ముక్తావళిఁ బోలె నేటికిఁ గన్నీరు దెచ్చికొనియెదు ?

విలా—"ముక్తావళి" (ఆశ్చర్యమున) ముక్తావళియన్నందున నీయర్థమేమి ?

నీల—అర్థమేమి ? ముక్తావళియన్న ముత్యముల గుంపనుట నీ వెఱుఁగవా ? ముక్తావళి కింకేమైనఁ జూడఁదగిన యర్థమున్నదా ?

విలా—ఏమో నే నెఱుఁగను.

నీల—నీవూరక యింతపలుకు దానిద్రోహిణియని యంటివిగానిదాని ద్రోహము వచింపవైతివి.

విలా—అదినన్నడుగకుము నే వచింపఁజాలను. నీవిఁక నన్నడిగిన సాయానగలదు.

నీల—

కం॥ తోయనిధిఁబడఁగఁరూపము ।
బాయఁగఁదలిదండ్రులనెడఁబాయఁగనసువు ।
ల్ద్రోయఁగనైనను నొకటికి ।
నీయానకు వెలచుభంగి వేవెఱపఁగదా ॥

నీయానకు వెలచుభంగి నేనింకొక్కటికి వెఱపను కావున మానెద. మఱియు నొక్కటి వచింపుము ఆతరుణియే యిక్కడకి వచ్చిన నిప్పుడేమి చేసెదవు ?

విలా—ఏమిచేసెదనా—

తే॥ గీ॥ దానితల్లఁగొఱిగించి సున్నమెనల్లు
పూసిపోరకను గొట్టించి రాజసభమున
నుంచి మాలలచేనుమియించి పురిని ।
ద్రిప్పవలయును నాకసిఁదీఱుకొఱకు ॥

నేఁబడినపాటులకసియంతయుఁ దీఱ దానికి క్షురకర్మ చేయించి మోమున మసి పూసి పారకతోఁ గొట్టించి మాళ్లలతో నుమియించిగాడిదెపై నూరేగించి —

నీల—హా! సోమశేఖరా! (కన్నీరునించును.)

విలా—(స్వ) ఏమిది? సోమశేఖరా యనియె. ముక్తావళి యనియె (ప్ర) మిత్రమా! నీచందము చిత్రముగానున్నది. సోమశేఖరాయని సంబోధించితివే? యర్థమేమి?

నీల—సోమశేఖరుఁడు నాదైవము నాకులస్వామి నారాజాయని యెంచియుండుట చే సంబోధించితి. తలఁచుకొన్నదైనరాదా? పేరైనకొనుఁగరాదా? (లేచును.)

విలా—ఏమిలేచితివి? ఏలపోయెదవు?

నీల—అవును పోయెదను. (కన్నీరునించుచు) (నిష్క్ర)

(అనుబంధము 31).

విలా—ఈరాజకుమారుని చందము చోద్యముగానున్నది. ముక్తావళి యనియె. సోమశేఖరాయనియె. ఏమి భావమో? ఓని నేనెన్నఁడును జూడకున్నను రూపముచాయ కొంతపరిచయముగా ధ్వని యెంపోవినినట్టుగానున్నది. (తలగీరుకొని) ఏమియుఁ దోఁచదు. ఒక్కటి తోఁచుచున్నది. వీఁడును నాముక్తావళితీపులనుభవించినవాఁడు కాఁబోలు. దానికైయిట్లు పరితపించుచున్నాఁడుకాఁబోలు ఆటంకులాడిచెప్పియుండిననారూపములుచాయగుఱుతించినాఁడు కాఁబోలు. నాకుదానిదుశ్చరితముచెప్పిన బోయ యది ప్రౌఢయగుటకుముందే చెడియుండెనని చెప్పఁడా? అట్లు దానిననుభవించినవాఁడు వీఁడేకాఁబోలు. సౌరాష్ట్రపురమునఁ గారాగారమున నేనుండినకాలమున వీనిధ్వనివిని రూపముచూచియుంటిఁ గాఁబోలు వీఁడు నాకుఁబరమమిత్రుఁడాయె. వీనియెద్దుట నాకులటా వృత్తాంతము నేనేలదాఁపవలయు? వానివిడిదికేపోయివృత్తాంతము లన్నియుఁజెప్పి వినివచ్చెద

ప్రః సేవకుఁడు.

సేవ—రాజచంద్రా! పల్లకివచ్చియున్నది. చతురవర్మ రాజుగారి నాందీవ్రతములకు వేళయయినదనియు నభ్యంజనము చేసికొనవలయుననియు రాజసేవకులు విన్నవించుచున్నారు.

విలా—ఇదేవచ్చెది. (స్వ) అభ్యంజనమయిన పిదప నీలకేశుని యొద్దకుఁబోయెద

(నిష్క్ర)

శ్రీ

ముక్తావళీనాటకము.

పఞ్చమాఙ్కము-తృతీయరంగము

నీలకేతుని విడిది.

ప్ర: నీలకేతుఁడు.

(అనుబంధము 32.)

నీల—ఇదిఫలమా! ఇదిఫలమా? హా! నిర్భరము. ఇన్నిదినములు సంకటములన్నియు ననుభవించి భరించినయాశ నేఁడుపూర్తియయ్యె—పరిపూర్తియయ్యె. కడుపునిండె. నోములన్నియు ఫలించె మనసున కానందము జనించె ఇట్లవుటకేకదా నేనిన్ని దినములు జీవించినది? సముద్రమా! నీవెంత పగసాధించితివి? నాకగు కష్టములన్నియు నీకుఁదెలియకుండెనా? నన్నేల మ్రింగవైతివి? ఒకటికాక రెండుమాఱులు, ఒకదినముగాక నెలదినములు మునిఁగిపోవుచుండి నీలోనివసించియుంటినే? ఇన్నియు ననుభవింపుము పొమ్మని నన్ను వెలివేసితివా? అయ్యయో! అక్కటికము మించుటకైన లేక కేరళస్థానముదండ నేనున్నయోడనంతయు ముంచితివే? నన్నేల బ్రదికించితివి? ఇప్పుడు ఎపగతియౌనా?

హా! కళావతీ! ప్రియకళావతీ! నినువంచించినందున కిదిఫలమా? ఇదిఫలమా? చేసేతఁ గుడుచుచున్నాను. నిరక్షరాధినినై యేమియు నెఱుఁగని గోలనై యతిలోకమోహైకదర్శినినైనను నిన్నువంచితనై మృతిఁజెందిన నీయుసురు నన్నూరక పోవనిచ్చునా? జననీజనకులారా! మిము నుల్లంఘనముచేసి నాపై నత్యంతమోహము నిండార ప్రేమఁ బెంచి నన్నుఁగాపాడుచున్న మీతో నొకమాటైనఁ జెప్పక మిము వంచించి దొంగనై వెడలితినే? అయ్యో! ఇదిఫలమా? ఇదిఫలమా?

అయ్యో! నాకిట్టిగతికలుగునని యొకనాఁడుఁ దలంపనైతినే? ఈపాపపు వివాహమునకు వచ్చుబుద్ధి నాకేలకలిగె? వచ్చి నామనోహరు నిందేలచూచితిని? చూడకుండినను నభిలాషచే నాళచే మృతిఁజెందియుండిన క్షేమముగనుండెనే? అట్లుఁగా కామనోహరుఁడే మృతిఁజెందెనని నాకుఁ దెలిసియుండినను, నింత దుఃఖము నాకుఁ

గలుగకుందునే ? తృప్తిమై బ్రాణములఁ బాయుచుంటినే. నిర్భాగ్యురాల నౌదుఁ గాని యిట్టి హతభాగ్యురాల నౌదునని యూహింపనైతి "నావిభుఁడు నాకొక్క నాఁడైనఁ జిక్కును. చిక్కినను మక్కువచేయును. నానోము ఫలించును" అని యంతరాళమున సౌధములు నిర్మించినభంగి నూహలు చేసికొనుచు సంతసించుచుంటినే ? ఎంత యెక్కుడుకసారె నిరాశకలిగినను లేనియాశలు పెట్టుకొని నెమ్మది పొందుచుంటినే ఇదిఫలమా ? ఇదిఫలమా ?

ఇంతవఱకు నాశయను కోటకట్టుకొని ప్రాణముల నందునిలిపికొనియుంటిఁ గదా ? ఆయంతరాళసౌధములన్నియు నేఁడుకూలిపడియె. ఆకోట నేఁడు పెక్కలింపఁబడియె. అక్కటా ! ఆవిభుఁడు నేనొనర్చిన యపరాధములన్నియు నుగ్గడించి యుండిన సంతోషమున నతని చరణసన్నిధిఁ బ్రాణములఁ బాయుచుంటినే ? నా తప్పే నాకుఁదెలియని గతికలిగెఁ గదా ? ఇట్టి దిక్కులేని భంగికలుగునే ? నను మోహించిననాఁడుతాఁజెఱపడియెనఁట కౌఁగిలించిననాఁడు బనధిఁబడియెనఁట. ఇది నానేరమా ! తనకంటె నెక్కుడగు దుష్ప్రాప్తి నాకుఁగలుగదో ? తలిదండ్రులు కలిగియుండియు లేనిభంగినొనరించుకొంటి పక్షిణిపాకల యుండఁజేరుటకు భీత నగుదాననయ్యుఁ బూర్ణప్రవాహసంచలితతపతీతరణమున కుద్యమించి జలరాశిపాలైతి. రాజపుత్త్రినయ్యు నీచసేవకుత్సహించితి. ఇదియంతయుఁ బరమభాగ్యమని నేభరింపనా ? ఇదిఫలమా ? ఇదిఫలమా ?

మీననాథా ! మీననాథా ! నాకొఱకై యెంతప్రయత్నము లొనరించితివి ! అభేద్యమగు కారాగృహమునకుఁ బోయి యనన్యసాధ్యుఁడగు నని మేఘపంచనంబొనరించి మాకుగా నీవే మనఃపూర్వకముగఁ గారాగృహనివాసమునకు సమ్మతించి తల పోవునంతటి కార్యమున కియ్యకొను నతిలోకధీరకృత్యమొనరించి తనయుయందు నన్నాదరించి సంతసము జనింపఁజేసితివి. ఇదిఫలమా ? ఇదిఫలమా ?

అయ్యో ! నేనేమి చూచుచు _ ? ఏమి వినుచున్నాను ? అన్నియుఁజూచుచున్నాను ఒక్కటియుఁ గానరాదు అన్నియు వినుచున్నాను. ఒక్కటియు వినరాదు కన్నులారా ! మీకింకొక్క పదార్థముఁజూచుట కిచ్ఛయింత్రా ? మీరిక్లే మూసికొని యేలపోరాదు ? చేతులారా ? మీకింకేకార్యము చేయఁగలరు ? అటె యేలపడిపోరాదు ? ప్రాణమా, మొండిప్రాణమా ! నీకింకే యాశ్రయిలేదు ? ఏల నను విడలేక పోవకున్నావు ?. అహో ! నాతల నిలుపదయ్యె (పెట్టెలోనున్న జీవాంకితసముద్రసి) ఇదే యీవిధముయముంగొని మసుపువలెబోసెద (నోటివఱకు గొనిపోయి) చేతులారా ! మీకేల యీనడుకుగలిగె మానసమా ! నీవేల తటతటఁ గొట్టుకొనుచున్నావు ?

జీవాంకిరసమా ! నీవేనాయేడుగడ. నీవేనాకష్టములకంత్యము, నీవేనాకుఁదరుహోపాయము. మానభంగ భంగోత్తుంగ చింతాశోకసముద్రమునుండి నకుఁదరిఁజేర్చు

తరణిపీప — అమలయదత్తుఁడను వైద్యునొద్ద నతనిప్రాణము. విసికించి పరీక్షింతునను నెపమున మోసపఱచి సంగ్రహించిన యీజీవారిరసము నాకెంత యుపయోగకారి యయ్యె? నామనోహరుఁడు చచ్చెననువార్తవినిన యుత్తరక్షణముననే దీనిసాధించి కృతకృత్యనౌదునని యెంచియుంటి. ఇప్పుడు నాయెంచినభంగి నట్లుగాకున్నను ఫలముననంతకంటెను గ్రూరకృత్యమాయె. దీనినిప్పుడే భుజించుదానను. (ఎత్తి నోటివఱకుఁగొని క్రిందఁబెట్టి) చేతులారా! మీకేల యీవణఁకుగలిగె? ఎల్లప్పుడు సేవావృత్తిఁజేయుచుఁ బురుషరూపకాంతయైయుండినను దప్పని పతిభావమునొందిన కళావతీ సతీమణిని మనసార స్మశానమున దహించు నగ్ని పెట్టునపుడైన మీకు వణఁకులేదే? ఇప్పుడా కలిగె?—మానసమా! నీవేల తటతటఁగొట్టుకొనుచు డోలాయితమగుచున్నావు? తలిదండ్రులయాజ్ఞఁగొనక వారిఁబాసి వచ్చునపుడైన సముద్రమున దిక్కులేనిభంగిపడి మునుఁగ నున్నపుడైన నీకుశంకాతంకము గలుగదే? సమయము వచ్చినపుడు వెనుదీసెదవా? చేతులారా! ఈమానసమునకు మీరైన బుద్ధి చెప్పుఁడు. (మొట్టమొదట ననుభంగపాటొనరింపఁ బాల్పడు పురుషుల బాగలక్షుం దలఁకి నేఁబురుషవేషముధరింపనెంచి నప్పుడందునకుఁబ్రతిబంధకముగానున్న నాగబ్బిచనుంగవ నబ్బెయుణంచి కట్టుకొన సమకట్టితిఁగా? అప్పుడఱను నీదుష్టమానసము తోడఁబడియె అయ్యో! నాథుని కరములకానందము గలిగింపనున్న యీయుబ్బుగబ్బిగుబ్బగవనిట్లు రూపముమాయ్చుట తగునాయని వాదులాడె. కాపురుషవేషమున లోకమును వంచింపనైన—ఆమూలమున నొక్కటియు నెఱుఁగని ముద్దులాడి పతివ్రతాతిలకము ప్రాణమునకుఁ గురారమెత్తుటకైన నోర్చుఁగాని కుచకలశములనదుముటకోపదయ్యె) అప్పుడో చేతులారా! మీరే విజృంభించి దానికి బుద్ధిఁగఱపి యీమానసమునే యణఁచికట్టి నలీలనా కార్యము చేసితిరి? ఇప్పుడేల యట్లే బుద్ధి గఱపరాదు? పరాకుమానిలెండు (చేతులనోషధి తీసుకొని)

ఒక్కమాట దీనిఁదీసికొని నేమృతినైన నేమిసాధించినట్లు? పురుషవేషమున నిన్నాళ్ళుండియు నిందకైనఁ బౌరుషములేకునికిదగునా? నన్నా-సోమశేఖరుఁ డేమనియె? క్షౌరము చేయించి—అయ్యో! నాకు వెండ్రుకలు తలనిండ నుండుటఁ జూచి యెవ్వరైన నాపురుషాకృతి సంశయింతురోయను భయమున దానికిఁదప్పఁ గారణము సృజింపనేఁ దలిదండ్రులచెంద మెఱుఁగుపఱుపఁ గేశఖండనమైనఁ గావింప నని ప్రతిజ్ఞపట్టినట్లాడితి అట్లాడినప్పు డాక్షేశఖండనమనుమాట యెంతిసంకటపడి యెంతపరితాపముఁ జెందియాడితి అట్టి నన్నిట్టు చేయింతునవేఁగదా? కొరిగించి స్నానమునమసిప్రూసి—మాలలచేనుమియించి—శివియన్నియు నేల్లత్రవ్వుకొన్నవేలయు—ఇట్టి భంగికలిగింతునవేఁగదా? నామోహమంతయుఁ దుచ్ఛమొనరించి యిట్లాడిన వాని నేమొనరించినట్లయ్యె. ఇంతపగదాయయగువాఁడు నేఁజచ్చుటవినిన నింకను నానందముఁ జెందఁగలఁడుకదా? తొలుత వానినేఁజంపి—రామరామా ఎంతమాటాడితిని? నేఁజేసినపాపములకెల్ల నన్నె పెట్టినట్లీకార్యము నేనాచేయనెంచితి? అయ్యో!

పతివ్రతా మహోదార తిలకమగు కళావతితో నిన్నిదినములు సహవర్తనము గలిగి యుండియు నిట్టిబుద్ధియా? తొలిజన్మమున నే దంపతులఁబాపఁజేసి యెంతటిపాప మొనర్చి యుంటినో యీజన్మమున నిట్లనుభవించుచున్నాను. ఈజన్మమున నీ పాపము వలయునా? పరస్పర మోహాతిశయముల వెలయుచు, నేఁడే సకలైహిక సౌఖ్యముల పొందినట్లానందించుచున్న యిందురేఖా సోమశేఖరుల నొంటి కడితీసె నట్టులెడఁబాపవలయునా? ఆయిందురేఖ నాసోమశేఖరుఁడౌదల ధరించిన భంగి నీ యిందురేఖ నీసోమశేఖరుఁడు శిరసావహించి సుఖముగనుండని. పరమేశా! నా కిట్టిబుద్ధి కలిగినందున రానున్న పాపములనెల్లఁ బాపుము. తప్పాడితి, తప్పాడితి. ఇంక యోచింపను. భక్షణముఁజేసెదను. (మందుచేఁబట్టి).

మఱచితి, నాచరిత్రము నెఱిఁగినవా రొక్కరునులేరు కావున దానినంతయు వ్రాసియుంచి పిదప మృతనయ్యెద. (కాగితము లేఖినియుఁదీసికొని)

అక్కటా! అంధకార సదృశమగు నాచరిత్రము నిట్టివెలుఁగున వ్రాయఁజాల వ్రాయుచున్నదిచూచి యోర్వఁజాల, నాకన్నుల నేనమ్మఁజాల, నన్ను నేవిశ్వసింపఁజాల, చీఁకటింటనే వ్రాసెదను (లోనికిపోవును)

వ్ర: విలాసకుఁడు.

విలా—ఇందునీలకేతుఁడులేకున్నాఁడు లోపలనున్నాఁడని చెప్పరి ఇందుఁగూర్చుండి యున్నట్లున్నది వచ్చునుగాఁబోలు ఇందే కూర్చుండెద ఆహా! ఏమోమంచివాసన వచ్చుచున్నది ఎన్నఁడు నిట్టిసువాసనగానను పుష్పాదులవాసనగాదు. (వెదకి వెదకి) ఆహా! ఈసంపుటమునుండియే యీవాసన వచ్చుచున్నది ఇదియేదోలేహ్యముపలెనున్నది. (తీసికొని) ఏమపురూపమగువాసన? దీనిరుచియెట్లుండునో? నీలకేతుఁడువచ్చిన నడిగి భుజింతును. ఎంతసేపునకురాలేదు ఇంతయున్నదే? ఒక్కింతి రుచిచూచిన తక్కువగునా? నీలకేతుఁడు వలదనునా? (రుచిచూచి) ఆహా! ఎంతిమధురముగానున్నది? లేహ్యమింతిమధురము నే నెన్నండును జూడను. ఏమిది? తలతిరుగుచున్నది? కడుపునఁజేయిపెట్టికలచినట్లున్నది? అయ్యో! ఇదేమి లేహ్యము? హా! హా! (మూర్ఛిల్లును)

(అనుబంధము లేదె)

పున: ప్ర. నీలకేతుఁడు

నీల—అహా! ఈసోమశేఖరుఁడిందిట్లుపండుకొని యున్నాఁడు అయ్యో! ఈయోషధి యితని చేతికెట్లు వచ్చె? తినియున్నాఁడే ఏమిగతి? ఏది తెఱఁగు? అక్కటా! నాకెట్లునుఁబ్రాప్తిలేదుకదా? ఆ యిందురేఖ ప్రాప్తియునింతియేనా? ఈమహిని యుండెంత పనునోనాడినను నామోహము తగ్గకున్నదేం మోహమా! ఇదఘోరమోహము.

(అనుబంధము 34.)

ప్ర: జగంధరుఁడు ప్రక్కన.

ఇపుడు విషభక్షణముఁజేసి యింకొ క్కొ-ఱు గడియలకుఁజావనున్నాఁడు.

జగం—(స్వ) ఆహా! ఈతరుణియే వీనికి విషమిడియున్నదా ?

నీల—ఎంతవిషాహారమునఁ జావనైనను మోముముద్దుగాఱుటకు లోపములేకున్నదే! మనోహరా! నీకును నాకు నింతయే భాగ్యము సుమా!

సీ॥ ఆభోగిపరఫణాయతము నీపేరురం
బున గూర్చుభాగ్యంబు మొనయనైతి।
కల్యాణియనినీవు కడుముదంబునఁబిల్వ
వినుభాగ్య మింతైనఁ గనయనైతి।
వటునాదుప్రణయమౌ నాటకురంజిల్లు
నిన్నుముద్దాడంగ నేరనైతి।
భైరవంబైన యీభంగినుండఁగ నిన్నుఁ
జూచుభాగ్యమునకే నోచియుంటి।

తే॥ గీ॥ పాతకంబెగడనచేసి పాడుపడితిఁ।
బూర్వభవమునసూరక పోవఁగలదె।
తోడినీడగనినుఁగూడి యాడలేని।
కలుషవతినాకు దక్కంగఁ గలవెనాథ॥

తెలివినున్న ప్పుడు నాకియ్యని ముద్దు నేనిప్పుడైనఁ గైకొందునా? ఆహా! మానఁజాలను (ముద్దుపెట్టుకొని) అక్కటకటా! ఇట్టిభయంకరమూనుగ్య మింకైనగంటమే? మనోరమణా! ఎవఁరుప్రాణదానమిచ్చుటకు శక్తిగలవారైన నేరరుగదా? నేనుమాత్రము నినుఁబాసి జీవించి యుండుదునని నమ్మకుము. అయ్యో! నను దుఃఖాంబుధి పాలుచేసినను, నీ యిందులేశమైన సుఖముసంగఁ జాలవైతివే? అయ్యో! ఈదుఃఖమునేనెట్లు తాళుదు? నాకల యీకష్టపు కలుగుచున్నది! శివా! క్రూరాత్ములుగదా?

జగం—కామిని—చూచితివిగదా! ఈసోమశేఖరుఁడెట్టివాడాయెను? ఇట్టివానినీవు పరదైవమంచు నమ్మి నీకై పంతపించుచున్న నాగకేతునిఁ గన్నెత్తియయినఁజూడవైతివి. ఇదిపాడియగునా ?

నీల—జగంధరా! ఇట్లాడుటకా నీ విందువచ్చినది? ఇప్పుడా నీవు నానాథుని గుఱుతించిన చందము చెప్పవచ్చినది?

జగం—భామామణీ! దీర్ఘముగా యాలోచించుట కవకాశము లేక, ఇంత సేపు [illegible] న నిప్పుడయిన నా నాగకేతుని నీకు చూపింతునా? అతని చెప్పకే [illegible] వచ్చెదను

నీల—ఛీ! దురాత్మా! తొలఁగిపొమ్ము.

తే॥ గీ॥ ఔర యిది సమయంబె దురాత్మ నీకు
నాగకేతుని వర్ణింప నావలె నె;
నీవు నీనాగకేతుండు నీరరాశి।
గుండు మెడఁగట్టి పడిచావఁబోండు నేఁడు॥

నీనాగకేతుఁడును నీవును సముద్రమునఁబడుఁడు.

జగం—అతివా! ఇంకనీరకమాటలేల? ఏచరిత్రమంతయు విశదమయ్యె. పురుషవేషమున లోకమునంతయు వంచించితివి కళావతిని మోసపుచ్చి చంపితివి. ఈరాకుమారు సోమశేఖరు నిట్టిమిడి పాలియించితివి. ఈవృత్తాంతము లు నేఁదప్ప నితరు లెఱుంగరు. నీప్రాణము నాచేనున్నది. ఇసుమంత వెలిపెట్టితినా? నవేమగుదువో నీవే యెఱుఁగుదువు ఇప్పుడైనఁజెప్పుము దీనినంతయు బయలుపెట్టక నాహృదయపేటిక లోననే దాఁచిబీగము వేసికొనియుండుట నీవా నాగకేతునిఁ బెండ్లియాడుటకు సమ్మతించుటయను కార్యమునకుఁ బ్రత్యుపకారకరణముగా నుండఁగలదు కాని—

(అనుబంధము ౨౫.)

నీల—(జగంధరునిఁ బట్టి పడవేసి) క్రూరాత్మకా! ద్రోహీ! ఏవేలపని వెలిఁబెట్టవలయు? నీపని నే నేయొనరింతును (గట్టిగా) ఓపురజనులారా! ఓపుణ్యాత్ములారా! దాక్షి బోవునోమహనీయులారా! వినుఁడు, వినుండు నేఁ గ్రూరమానసను కళావతిని మోసపుచ్చిదాని చావునకుఁ గారణమైనదానను ఈసోమశేఖరు నిట్లు యోగమున వధించుటకుఁ గారణభూతను రండు, రండు చూడుఁడు, చూడుఁడు

(ప్ర. చతురవర్మ అంగారశర్మ, మీననాథుఁడు, శీఘ్రగమనమున)

అంగా—ఏమి? ఏమి? ఏమి?

[illegible]ల—ఈరాకుమారుఁడు సోమశేఖరుఁడను భూపాలుని కుమారుఁడని ముక్తావళి [illegible] ను మూర్ఛితురాలై [illegible] మోహించియుండె [illegible] ఏమగు (కాగితమిచ్చును)

అంగార—(చదివి) ఏవరా ముక్తావళి? ఎవ్వరది?
ఈపూతిభాగ్యరాలే యా ముక్తావళి (స్త్రీయగు)

చతుర—హా! హా! దైవమా! (మూర్ఛిల్లును)

అంగార—వైద్యులఁబిలిపింపుఁడు

(అనుబంధము 36.)

ముక్తా—ఈమనోహరుని మోహించినందుకు ఫలముగానితనియాలింగన సుఖమొకసారి గంటి. భోగమెఱుఁగగదా? భుక్తశేషభోజనమును నెఱుఁగ అది యిప్పుడులభింపఁ గలదు. ఇదియేభుక్తశేషము. (అనిజీవారిరసముదిని మూర్ఛిల్లును)

విలాస—(లేచి) ఏమీకలకలము? పితృవ్యా! ఇదియేమి?

అందఱు—(ఏడ్చుచు) కుమారా! ఈచరిత్రము చదువుకొనుము (చరిత్రమునిత్తురు)

విలా—(చదివి) అయ్యో! ఎంతపాపాత్ముఁడను? శ్రీహరీమలయదత్తుని జీవారిరసను ప్రభావము జగద్విదితమైయున్నది దానికింకఁ బ్రతిక్రియలేదు పితృహ్యా! నాప్రాప్తి యిట్లున్నది (నాగకేతుఁజూచి) అయ్యా! నీవేల యిందువచ్చితివి? నీవునన్నా నాఁడుచూచిన బోయవుగదా?

అంగా—అయ్యా! ఇతఁడు బోయగాడు. నారాజ్యముననున్న జగంధరుఁడను చిత్రకారుఁడు

విలా—ఆనాఁడు బోయవేషమేలధరించితివి?

జగం—నకువిషయోగమునఁ గన్నులకుఁజాంచల్యము గలిగియున్నది నేనెన్నఁడు బోయ నైయుంటి?

మీన—(చూచి) కాఁడు. కాఁడు వీఁడునాగకేతుఁడను రాజపుత్రుఁడు సౌరాష్ట్రపురి కారాగృహమున నాఁడుచూచియుంటి. ముక్తావళిపై మోహమునఁబరితపించుచుండెను

విలా—అట్లునా? పితృవ్యా! నాకొక బోయ యావృత్తాంతము చెప్పెనని యంటి నే వాఁడేవీఁడు

మీన—దురాత్మా! ఇప్పుడు తెలిసెను వృత్తాంతము చెప్పుము చెప్పకున్న—

జగం—ఇంకనాకేల? చెప్పెదవెందు. నేనునాగకేతుఁడగుట నిశ్చయమే, బోయనగుట యు నిశ్చయమే, ముక్తావళిని మోహించియుండుటయు నిశ్చయమే. ఇంకోమీరే మనుకొన్నది యంతయు నిశ్చయమే?

విలా—నీవునాతో నాఁడన్నమాటలన్నియుఁ గల్లలా?

నాగ—మిథ్యాబద్ధములు.

మ॥ ఇఁకమీకేటికిఁ దాపఁగాపలయునే నేనాగకేతుండ నిం
దఱునెల్లన్మతిపాత్రభూతుఁడఁబ మోదంబారసు ముక్తావళీ
వికచాబ్జాత ముఖిన్వరించినమనో భీష్టంబునకా పాపిష్ఠ
ణికిఁగానింత యొనర్చితిన్మదము నింకకా జాలు నేఁబోదుదకా।

మీన—తే॥ గీ॥ ఛీ! జగద్ద్రోహిపాపాత్మ సిగ్గులేక।
పోవఁజూచెదెయింత దుర్బుద్ధిగలదె।
యీసతీమణిపాణిక్కై యాసఁగొంటి।
నిదియుపాణిగ్రహంబు నీకెత్తు [illegible]।—

[illegible]

నాగ—అయ్యో! అయ్యో! (క్రిందఁ బడి మూర్ఛిల్లును)

విలా—హా! దైవమా! నాయట్టి పాపాత్ముఁడెందైన సుండఁడే?

ముక్తా—(మేలుకాంచును)

సోమ—ముక్తావళీ! విశుద్ధమానసమిత్రిని [illegible] జాంఛయించేవు చిత్ర కారుఁడైయుండిన నాగకేతుఁడు [illegible] నాలో [illegible] [illegible] మోపెట్టి దృష్టాంతములన్నియుఁ [illegible] యుంచకొల్ప మొనర్చితి నేఁగృతఘ్నుఁడు. క్రూరాత్ముకుఁడు [illegible] జీవా [illegible] మహాఘుమగుట జగమంతియు నెఱుఁగు [illegible] జాలనున్నాడను. నాపుల్పాపరాధములు క్షమించితినని [illegible] నిశ్చంతిముగాఁ జచ్చువాఁడనుమా!

(అనుబంధము 36.)

([illegible])

ముక్తా—(లేచినిల్చి) నాథా! [illegible]

[illegible]—[illegible]! [illegible]! (మూర్ఛిల్లును)

విలా—హా! [illegible]

[illegible] నిచ్చెదనా?

ముక్తా—నాథా! [illegible] సమానము [illegible] జచ్చుం [illegible] ప్రేమాలింగనము [illegible] (ఆలింగనముచేసుకొని మూర్ఛిలును.)

సోమ—ముక్తావళీ! ముక్తావళీ! (చూచి) హా! ముక్తావళీ! (మూర్ఛిల్లును)

చతుర—(లేచి) హా! కళావతీ! కళావతీ!

(అనుబంధము 37.)

[ప్ర: మలయదత్తుఁడు. వీరసేనుఁడు.]

వీర—వైద్యచంద్రమా! ఇంత యనర్థమైయున్నదే? ఇంక నాగతియేమి?

మలయ—భయపడకుము. నాజీవారిరసమువలన నేకదా వీరి క్రీప్రాప్తి కలిగియుండుట యని వింటిమి?

[చికిత్సయొనర్పఁగా నందఱు లేచెదరు.]

ముక్తా—అన్నా! వీరసేనా! ఎప్పుడు వచ్చితివి? (ఆలింగనము చేసికొనును.)

చతురి—మలయదత్తా! ఏమిచిత్రము? ఎప్పుడు వచ్చితివి? ఎట్లు వచ్చితివి?

మలయ—మహామహులారా! మీరందఱు నేనచింపఁబోవు చరిత్రము మహాద్భుతము. వినుఁడు నాజీవార రసప్రభావము జగమంతయు వినియున్నదిగదా? జగమున కింతయుఁదెలిసి నంతకంటె నొక్కింత యెక్కుడకలుగు అవిషయము నేనింకను నెవ్వరితోడనుఁ జెప్పియుండలేదు దానికిదె సాక్షి మాచెల్లెలు (వెలికిఁబోయి కళావతిని బిలుచుకొని వచ్చును)

అందఱు—(కళావతినిఁజూచి యాశ్చర్యమును భయమునుఁ జెందెదరు.)

మలయ—మీరు భయపడకుఁడు నిక్కంపు కళావతియేకాని కళావతియొక్క భూతము కాదు. ఈచిత్రమునంతయు వినుండు నాజీవార రసము మృతకంబులైన దక్కుడవని యవస్థను గలిగించునను మృతిఁగలిగింపదు [illegible] నాలుగేను దినములలోపల దానికిఁ బ్రతిక్రియ నొనరించిన ప్రాణములన్నియు వ్యాపించును అసాధ్యములైన జాడ్యములఁ గుదుర్చుటకు నిట్టియవస్థ కలిగించినఁ గుదురి వచ్చునని నాకుఁ దోఁచియుండుటచే [illegible] చితిఁ [illegible] ని, నేనొక్కసారస్థ్యమును బ్రయోగింప [illegible] కళావతి [illegible] మోహాతిశయము [illegible] ఁగినవాఁడ [illegible] టచే గళావతికిఁ గల జాడ్యమునకై యంతయుఁ బంతాపము నొందుచుంటి. ఈజీవారి రసప్రయోగము వలననైన నామె జాడ్యము కుదర్పవలయునని ప్రయత్నమొనరించితి మీతోడఁ జెప్పిన మీరొడంబడరని నాకుఁదెలిసియే యెట్లును జచ్చుచున్నదని మీరెఱుంగుదురు కనుక మీకుఁ జెప్పకయే నిశ్చయించి యీకళావతి మృతిచెందెనని మీరెంచినప్పుడాయమశరీరమునకంతయు నగ్నిస్తంభనముగల రసలేపనమొనరించి జీవారి [illegible] కుసుమకుణికి చచ్చెనని మీరెంచుకొనిపోయి చితియనుర్చి యగ్ని

నిడితిరిగఁడా ? అగ్ని సంస్కారమునకు నాయనగారేమి వహింపఁజేసిరయ్యె ఇంతలో రాత్రియాటచే మీరింటికేతెంచితిరి. నేనంతలో ఘోరాగ్నము సహించి యక్కడి కాపరివానిని బెదరించి పాఱఁబోయి కళావతిని నెలుఁగెత్తి పిలిచి నాయం టికిఁ గొనిపోయి చికిత్సఁజేయుచుంటి ఏదో మిడి దినములో నామెకుఁ జైతన్యము గలిగి యించుక శక్తివచ్చె ఈనాఁడు మీరొక్కరు ముక్తావళి చరిత్రము నా యమనోట వింటిని. అద్భుతమాయె. తండ్రిని, గృహమును బాసినదాయెనని మిక్కిలి ఖిన్నురాలగుచు నన్ను వేఁడినను నేనందఱకు కన్యకోనక యింటియందె నెలకు రానియ్యనైతి ఆయమకుఁ బూర్ణముగ నారోగ్యము గలిగిన పిదప సమయము చూచి మీకొప్పగింపఁదలఁచియుంటి ఇంతలో సంవత్సరమాయె మీరీ కేరళపురికి వెడలి వచ్చితిరి. మీరు వెడలివచ్చిననాఁడే ముక్తావళి యొక్క పురుషుఁడైవచ్చినను భ్రాంతికలిగించు రూపముగల యొకరైన రాజకుమారుఁ డయ్యెడ కేతెంచి నేనును భ్రమించితి అతని వల్లనము గడిచిన యాతని చరిత్రము నెఱింగితి. అతఁడు ముక్తావళి యన్న యనియు, జగంధరుఁడను చంద్రికాపురాధీశుఁడైయున్న నాగకే తుఁడను రాజకుమారుని వలన ముక్తావళి పాండ్యనగరమున నున్నదనియు నా ముక్తా వళికి సోమశేఖరునకు వివాహామాజగంధరుఁడు తానే కలిగించి యున్నాఁడనియు నెఱిఁగి ముక్తావళిఁగాంచుటకై యతఁడు పాండ్యపురికి వచ్చెననియు నెఱిఁగితి మంచి సమయమని యెంచి యిక్కడికి యువరాజుతో వచ్చితి. వచ్చిన వెంటనె మీచరిత్రము వింటి ఇంక నాలస్యమేటికి భగవానుసన్నిధానమున మీకీ సంతసమొసఁగితిని. ముక్తావళి నిసోమశేఖరునకు నిందే వివాహము గావింపవలయు

(అందఱుఁ కళావతి నాలింగనముఁ జేసికొని) కానిండు. కానిండు.

మీన — అతిదేవ లగ్నం సుదినం తదేవ (మంత్రము చదువును)

ముక్తా — తాలిఁడు పతివ్రతాతిలకమగు నీయమలేఖామూలమున మాకు సంతోషమొదవె ఆయిందులేఖ యీసోమశేఖరునకు గ్రమమైన భావమును గనఁబఱిచినదై యుత్తే భోగినియయ్యెను.

వివాహములు జరుగును.

మంగళం పాడుదురు.

ముక్తావళీనాటకము సంపూర్ణము.

అనుబంధము. (Appendix)

1. రాగం ధన్యాసి, తాళం రూపకం

చారు—వింత వినరె మంత్రులార-వింత సేయఁగా ||ప||

నింత కావరంబెకలదె-సంత సంబిక ||అ||

సునీ—ధారుణీశవలవదింక-న్మారకుండఁగా

ధీర భంగిఁదీప్పవలయు-వైరమొందును. ||౧||

2. రాగం-బ్యాగు. తాళం-ఆది

అందఱు—సినమెంతో-ఘనంబయ్యెన్-వినోదంబై-లతాంగి

ఘనతుంగా-వనీజంబుల్-వినువీధిన్-గనంబాఱె ||పల్లి||

అరుదయ్యెం-గరంబిందు-తరుపాళీ-విలాస

మిరులెందున్-గరాళించెన్-ఘనమాయె సరోజాక్షీ. ||౧||

పగలైనం-దిగంబాఱె-దిగుల్నించెన్-మదించి

మృగపాళుల్-వగల్మీఱెన్-నగసీమన్-వగలాడి. ||౨||

3 రాగం-నాదనామక్రియ. తాళం ఆది

ముక్తా—చెలులా-రానను-గావరే-యో ||ప||

ప్రాణసఖులనుచు-నేనెరనమ్మితి

నీనెఱిఁబుణ్యము-చూపరే ||౧||

గాసిలకిదియా-యాసమనకయీ

భాస్కరాంగునిగరు-ణింపరే. ||౨||

4. రాగం-జంఝూటి తాళం-ఆది

సోమ—వర-మరాళగ మనా-నీవెవరే ||ప||

ధరోద్యద్దురోజసరోజనేత్రి|| వర ||అ||

వైభవమయ్యో-నీభక్తిఁజూడ

నాభాగ్యదేవత-వీవేనేఁడిందుముఖీ. ||చ|| ||౧||

మాన్యత మీరె-మహిమము సేరె
ధన్యత చేకూరె-పుణ్యము మీరెవగ. ||౨||

5. రాగం. మోహనకళ్యాణి తాళం ఆట.

ముక్తా—చూడవే బాల నా-మోహనాంగుఁడే డేలేఁడే ||ప||
వాఁడేమాయె. తాళఁజాలనే-లేఁడేరాఁడే. ||అ|| ||౧||

మారసుందరుని-నాకునిచ్చు-వారే లేరే
నారులారా-మీరు వేగమే-పోరే తేరే. ||౨||

6. రాగం కమాజు తాళం ఆది.

సోమ—తగు నెయీమాటలాడఁగా-మదిలో
వగవక తెగడఁగనిటు (పల్ల)

కడుకొనియీగతి-కష్టపుమాటల
దుడుకుతనంబున-దొడబడకే-నుడివినవడిఁబోడిచెద ||౧||
నింకొక చోటను-ఫాలాక్షుఁడయిన
నా యెదుటఁ-బలికినఁ దలఁపఁగలదె ||౨||
దుర్మతినీ కీకర్మమేలా-మర్మము చీల్చదె-దుర్మదాంధా
యెంచక యీలాగేలరా

7 రాగం-పలు తాళ

ముక్తా—సంతోషమానుచుఁ-జాలఁగనాకుఁ
గాంత [illegible] నను నెంచి-[illegible] జింపవే (పల్ల)

శోకాంబుధిలో-సారిదిమునిఁగితి-శేకారిదరిఁజేగ విధిగానక-రా
కేందుముఖినా-యాకులగతిదీర్చ-నీకం టెనసఖులింక నా కెవ్వరే

8. రాగం-వరాళి తాళం.

ముక్తా—వేవేగమే-కావవె కరుణించి
భావమునను వేలు-త్రోవగానని నన్ను (పల్ల)

కడుదయచేసన్నుఁగావకయుండిన
బడలికనసువుల-విడుతునె చాకుహాస. ||౧||

9. రాగం-నాదనామక్రియ. తాళం-ఆది.

సోమ—పావనపోషణ-కావవె దేవా
భావమునననిశ-భక్తినిగొలిచెద|| (పల్ల)

నీరమణీయుప-దార విధంబులె
సారెకుఁబౌయుక-సన్నుతించెదనశ
జేరికావ-యిటు-కోరిరా వా-సము
దారభావ-నా-ప్రారబ్ధ మెటులున్నదో.

10. రాగం-సావేరి తాళం-ఆట.

సోమ—సంతాపమే-తీఱెను
వింతగునెంతోమది సంతోషముచింతించఁగ|| (పల్ల)

మేనునఁబులకలు-మానుగఁగలిగెడు.
మానసమునఁగడు-నానందముఁజానా రెడు|| ||౧||

ఏమని తెలుపుదు-నెంతనిపొగడుదు
నామదిఁబ్రేమాయతి-వేమాఱునుగామించఁగ|| ||౨||

11. రాగం-యదుకులకాంభోజి తాళం-ఆది

ముక్తా—చేకొనవే-నాథ-నాకా-నందము గలిగె ||ప||
ప్రాకట కరుణా-లోకముగలుగ ||అ||
అకదుగనిన్నే-నిరతము దలఁచితి
కరుణముక్తావళీ-కాఁతనునన్ను ||౧||

12. రాగం-జంఝూటి తాళం-ఆది

సోమ—మనసారనింత సంతసంబుమీఱె-నెకోకిలవాణీ || (పల్ల)
ఘనతాపముదీ-ఱెనుగా-వనజా-తముఖీ|| (అను) ||౧||

ముక్తా—ముదమూన్మెజాలనింక లేదునాకును-ఖేదమునాథా ॥ (పల్లవి)
మదికింపుగ నీ-యదనన్-ననుంగాంచుటచే. ॥౨॥

సోమ—అలివేణియీ-వెలలేనిసొం-పులజల్కు-నీ-బలుసంగతిన్
నేనేకడున్-ధన్యాత్ముఁడన్-నానోములే-జానారెగా. ॥౩॥

ముక్తా—మననేర్చితి-న్మనుజేశనీ-ఘనసంగతి-న్నను మెచ్చఁగా
నింతేటికిన్-ప్రాణేశనా-సంతోషమే-నిండారెగా ॥౪॥

13. రాగం-కాంభోధి. తాళం-ఆది

చారు—ఏమదిచిత్రమో-యేమియు తెలియదు
నామదికెందుకో-నమ్మిక గలుగదు. ॥౧॥

వారకయీయతి-కారాగృహంబున
కిరీతివచ్చిన-కారణమేమియో. ॥౨॥

14. రాగం-బ్యాగు తాళం-రూపకం.

చారు—వగనించుచుబో-వగనే-టికి
తగునే-ననుఁబాయఁగనో తనయా॥ (పల్ల)
ఘగభాగ్యముమించినయోసుతా
నినుఁజూడకనే-మనఁగాగలనే ॥౧॥

15 రాగం-ధన్యాసి తాళం-రూపకం

నాగ—క్రూరమైకఘోరమాయనే-నాదారిజూడఁగ
నారినిన్నన్నారఁజూడఁగ-నేరనైతినే-సారసాక్షిరో
ఎందుకన్నుల విందుగానిను గందునందముగా
ఓసుందరీకోమందభాగ్యుఁడోముందునేనికనెందుబోదును॥౧॥

16 రాగం-బేహాగ్ తాళం-రూపకం

ముక్తా—సుందరుగనులారనే-జూడనైతి
నేఁజూడనైతిము-ద్దొడనైతి (పల్ల)

అంతయు క్షణమున-నంతగతిఁబొందెను
ఇంతటిసంతాపము-స్వాంతమునకయ్యె. ||౧||

17. రాగం-శంకరాభరణం తాళం-ఆది.

నాగ——సుందరినివిడిచిచనవా-తరమ-భరమా
నారిఁగోరి-మేరమీరి-చేరికేరి-క్రూరుఁజా
మారుశరంబుఁబూరికి-సారెకుబడలితినిఁక. ||౧||

·18. రాగం-సావేరి. తాళం-రూపకం.

సోమ——మనగలనే-ఆహా-ఓ
వనితామణినిన్ను-జూడక॥ (పల్ల)
ఘనరాశిని విధిమాయచు-వనునెంచుచునేమైతినో
ఘనవేణీ-సుమపాణీ-కలవాణీ-సువితంబనిరమణీమణి. ||౧||

19. రాగం-శంకరాభరణం. తాళం-రూపకం.

చతుర——సారమైగంభీరమా యెగా-నీదారిఁజూడఁగ
భూరిరాజ్యము-తోరహించిన-నారీమణిని-గోరవైతివి. ||౧||
ధారుణీశకుమార నీసము-చారవంశమును-ఈదారినారెకు-
దారహించదె-కోరిమెచ్చితి-ధీరచరిత ||౧||

20 రాగం-కాంభోజ. తాళం-ఆది

నీల——రాకేందు వదనా-రమణీ-తగునే
నాకీ-వగను-వళిన-నయనా॥ (పల్ల)
ఈ-లాగువన్నుఁగోరకేలు బాగుగాదబాలా
రాగం బోకటే-రసమా-యశమా

21 రాగం-ఆనందభైరవి. తాళం-ఆది.

కళా——వర-దినాధిపాంచిత-భావా-నా
మనోజదయగనలేవా॥ (పల్ల)

కాంతా-ఏటికినింత-తీరనివంత-షుడగదునాకిబలు
వంత-యెంతయుజింతించితి-సంతాపము-వింతాయెను॥

22. రాగం-ఖమాజు. తాళం-ఆది.

నీల——మానినీమణీ-మానవేలయింత-కానక పలికెదు
పూనియీవిచారమేల-పొగులగ - సుఖమును - గలుగదు-
తగదిక॥ (పల్ల)

కళా——ప్రాణనాయకా-దీనరీతిగలుగ-నేనికబ్రదుకను
మానవేశనిన్ను గాక-మనసుననెపుడును గనంగదయితగుల.

నీల——బాలా-తగదీ-వగిది-కడు
బేలవై తిచాఁదుఃఖ-లీలలబడియెదు. ॥౧॥

కళా——నాథా-చనవీపలుకుల్-కడు
బాధలేలకల్గుకార్య-సాధకమగుగద ॥౧॥

23 రాగం తాళం

కళా——నా-ప్రాణనాథాయీవే
నాకా-లింగనంబు॥ (పల్ల)
పాలింతువేని నాయాశ
లాలించినన్ను ప్రాణేశ
లోకాని-క్రాగలియీవే.

24 రాగం-బ్యాగు. తాళం-ఆది

నీలా——భళిక ళావతి-భళీ దెనీవునా ప్రాణపవ మోయాలివేణీ॥. (పల్ల)
సతీమణి నాకును-సద్ధితంబు చేకూర్చితి
నుతింపఁగారాదె నీదుచరిత-యో
పతివ్రతామణి-రావే-యీవే-లేవే-కౌగిలి. ॥౧॥

25. రాగం-ఖమాజు. తాళం-ఆది.

జగ——నేడేకలుగదె-యీడులేనిసుఖము॥ (పల్ల)
వాడవాడచుట్టి-చుట్టివచ్చివేసరితి.
జూడఁగాబోలునీ-చేడెయెముక్తావళీ॥ (అను)
కడకీచోటను-పొడగానఁగనయ్యె
బడతిని నింకనా-భాగ్యమెట్లున్నదో.

26 రాగం-పీలు తాళం-ఆట

నీల——సన్నుతించెద-వైద్యచంద్రమా-విన్నపంబుచేకొని
యున్నదేయే మైననాశ-యున్నమాటచెప్పవే॥ (పల్ల)
అర్భకుండనంచు-చూడకు మాతురంబు చూడకు
దుర్భరంబై తోచెనాకా-నిర్భవించెశోకము. ॥౧॥

27. రాగం-కానడ తాళం-ఆట

బోయ——మోసమాయె-న్నాయాసమాయె
వాసిఁజెందిన-పరువంబుపోయె॥ (పల్ల)
దానిమాటలనమ్మి-లేనియాసలజెంది
యానందము భాగ్య-మటుగోలుపోతి ॥౧॥

28 రాగం-అఠాణ తాళం-రూపకం

బోయు——పడిపొమ్ము నీవుపాషి-యిట్లనె
జడుఁడైన-నీకు నైకదా-యుడలించెనన్ను ముక్తావళి॥
ఇఁక మోదమాయెనాకు - సకలంబు సాధకంబుగా బ్రక
వాడవెంట నే-శుకవాఁడనన్నుఁజేపట్టెదె ॥౧॥

29 రాగం-ఖమాజు తాళం-ఆది.

విలా——నారి-కోరి-యీరీతిఁజేసితే
రి-వై తే-నోపాలికి స్మరణ్మొనరాదా యు॥ (పల్ల)
వైగల్యకై నను-లఁదీదుఃఖము
బ్రూరకన్నురాలినయ్యో-జేరికోరివాడె తె ॥౧॥

30. రాగం-కమాజు. తాళం-ఆది.

విలా——మన-సాతలఁపకు-నారులకూరిమి -మనసాతలపకుకొనసాగనిదః
వననిధిమునిఁగి-దరిజేరఁగజాలవు॥ (పల్ల)
స్నేహముగలుగదు-నిలుకడవెలయదు
మోహమనఁగనున్న-ముద్దులుమిన్న
ద్రోహఁపుచింతయె-శోచునుమదినిండ
దేహముఁపడిఁదెగ-దీసెడుబాస్సలు. ॥౧॥

31. రాగం-నీలాంబరి. తాళం-రూపకం.

నీల——ఏమిపాపకార్యమాయెభామా ॥ (పల్ల)
ప్రేమజూడనేటికింక-కోమలాంగికామినీయిదేమి ॥ (అను)
చింతయేటికింకనన్ను-నంతమొందజేయరాదె
నన్నింతగా-ననంతమై-నవంతపాలు
పరపితి సుందరి నెలకొని. ॥౧॥

32. రాగఁ-శహాన తాళం-రూపకం

కళా——ఈ మాటలెల్లనాథనీ-వేమంచునాడితి
నామీదగోపమూనఁగా-నేమంటివల్లభా॥ (పల్ల)
ప్రాణేశయీమనోవ్యథ-బూనఁగనేటికి
మానవె ఘోరకార్యము-నేనిన్ను వేడెద ॥౧॥

౩౩ రాగం-ఫ్యాగ్. రూపకము

విలా——రాకుమారపోల్చుదిట్లు-వ్యాకులింపఁగా
శోకవారాసి-మునిగివీకమానఁగా
ఎన్నినాళ్ళుదుఃఖపడిన-నెంచిచూడుమా
నన్నుతాంగినీకుజిక్క-నున్నదేభువి.

౩౪ రాగం-బిలహరి. రూపకం.

విలా——ఏమికారణమో-నామనంబున-దెలియదుగద-ఖుది ॥ (పల్ల)
భామామణి (ని)-నామంబనియె-సోమసేఖరఁడనే.

ఈ కుమారునిపోకీజూడఁగ నాకువింతగుశోకదోఁచెను
ఏకైవడియొ-యీకాతరము-చీకాకుఁజెందెను. ॥౧॥

35. రాగం-నాదనామక్రియ. తాళం-రూపకం

నీల——ఇదిఫలమాయె. దైవమా-మహోపాయం బయోకలిగె.
విరోధంబీ-గతింజేసి-నిరాశయీ-పరిపాటికరాళంబై-వపాటిని
నించిరాయిడిశేసితేనేడు.

36. రాగం-కీలు తాళం-ఆట

విలా——బాలమనసున-సంతోషమాయె.
నీలీలవాసన-నేసెందుజూడ ॥ (పల్ల)
అమమాయిదేవదార్థమొలేకయమృతమొ
తమకించెమశిదీని-దమినింతతినఁగ.

37. రాగంఁపీలు తాళం-ఆది

నీల——ఇటు-కరాళగతిబోయెదవే-యో-ధరేశనాధ ॥ (పల్ల)
మానినీకై-నేనిలఁబ్రిదికిలి
ప్రాణేశనన్ను బాసెదవే-యభిమానముమాని. ॥౧॥

38 రాగం-మోహన తాళం-ఆది.

జగ——కనశేవేకామినీ-కాంచితి స్సాహసకార్యములెల్ల॥ (పల్ల)
ఈవిధమంతయు-నేవెలిఁబెట్టిన
నీవగయేమగునోవనితా ॥౧॥

39 రాగం-పీలు. తాళం-ఆ-

ముక్తా——వెడలెదనేమీ-వెంటనే-యిదె॥ (పల్ల)
కడుకొని నేలపై-పడియెనునావిభుఁ
డు దుగకయీతని-గడసారిపోడగని. ॥౧॥

40. రాగం-కేదార తాళం-రూపక

సోమ——నను-రమ్మనవే-పిర-పమ్మోదముచేకొమ్మని
నెమ్మినార్రి దయఁగనవే-
ఘనసమ్మదమ్ము నెమ్మనమ్ము-గ్రమ్మఁగా (పల్ల)

మానినీ-నావగ-మానిచి-నీదయ (వేగ)
బూనినసంతోషముగా ప్రాణములనుమానెద. ||ఇ||

41. రాగం-బ్యాగు, తాళ-ంఆది.

చతుర—అమ్మరోనా-కిమ్మాట-నెమ్మిజెప్పలేవైతి.
ఇమ్మెన ప్రాణంబుల-నేనెమ్మాడ్కి- ధరియించెద
నోకొమ్మ నేడు. (పల్ల)
ముందొక్క- నాడైననే-బలు-చందమువివరించితే మందొల్ల
నన్నునీమాటనేనరసితి - మందభాగ్యుడనే- నెందుబోదుసుం
దరాంగి. ||ఇ||

42. రాగం-పీలు. తాళం-రూపకం.

సోమ—కలదే-మఱివే-ఱిలగా-రణము
తొలిజన్మము నందలిపాపముగా-హా-హా. (పల్ల)
అదిరా-గదిరెన్-దుదకీ-గతిగా
నిద్రప్రాప్తిగదా-గదలం-బోడిచెన్-హా-హా.

మంగళము.

ఇంగ్లీషు నోటు

అందంబౌ-శుభనిచయం
బిందీవర-నయనుడుతా
వందారల్-మోదముగన
వరదయచే నొసగన్ ||
చందంబుల్-ధృఢమగుబల్
చందంబున్-బదిలముగా
జెందించి-శ్రీనాథున్
వందించి- సేవించి
బృందారక-నుతునకునత
మందాకిన-కఘహరునకు
నెందున్-గజవరదునకున్
హితగతి-మంగళమనరే|| ||అంద||

ముక్తావళినాటకము సంపూర్ణము.

శ్రీ

ప్రహ్లాద నాటకము.

ఇది

బళ్లారిలోనున్న డిస్ట్రిక్టు కోర్టువకీలు

"ఆంధ్రనాటక పితామహ" యను బిరుదు వహించిన

ధర్మవరము - రామకృష్ణమాచార్యులచేత

రచియింపఁబడి

డి. కె. కృష్ణమాచార్లు, వారిసహోదరులవల్ల ప్రకటింపబడినది

మొదటి కూర్పు

చెన్నపురి

యస్. మూర్తి అండ్ కంపెనీవారి

కపాలి ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

1914

[క్రయము రూ. 1-0-0]



శ్రీ

ప్రహ్లాదనాటకము.

రామకృష్ణకవి రచితాంధ్రనాటకములం బెక్కింటిలో నిదివఱకుఁ జిత్రనళీయ, విషాదసారంగధర, పాదుకాపట్టాభిషేక, సావిత్రీచిత్రాశ్వములు మాత్రము ముద్రాశాలనుండి వెలువడినవి. వీనిలోఁ బొంటిదైదవకూర్పును రెండవది రెండవకూర్పునుం జెందె. తక్కిన రెండును ముద్రితమైయచిరకాలమైనను వానియెడ జనసామాన్యమునకుంగల యాదరణ వెలయఁ దెలియుచున్నది. ఆంధ్రభాషాభిజ్ఞులకీ కవి రచితనాటకములపైఁగల యాదరమాతని యితరనాటకములం బ్రకటింపఁబూనియున్న సుహృద్బృంధ జాలోద్యమంబున కనూనప్రేరకంబని నుడువఁబనిలేదు. అయ్యది శీఘ్రగతిం దుదముట్టునటుల బాలభాషాభిమానులగువార లడుగడుగునకుఁ బ్రతీక్షించువాఁడ

ఈ ప్రహ్లాదనాటకమున నాంధ్ర కవితామహనీయుండగు బమ్మెర పోతనామాత్య ప్రణీతంబగు శ్రీమద్భాగవతంబు నందుఁగల భక్తిరస పూరిత పద్యంబు లందందు నెక్కొల్పఁబడియుండుటం జదువరు లెల్లంగఁ గలరు. ఈసమ్మేళన మాహ్లాదజనకంబునకుఁ గారణంబని నొక్కి

చెన్నపురి
18-7-14

సుధీజనవినీతుఁడు,
ధ॥ శేషాచార్యులు.

శ్రీ

ప్రహ్లాద నాటకము

ప్రథమరంగము - ప్రథమాంకము

ఇంద్రసభ.

[ప్రవేశము. ఇంద్ర-అగ్ని-యమ-వరుణ-నైరృతి]

ఇంద్ర—దిక్పాలవరులారా! రంభాదు లిన్నిదినములయ్యు నదేలొకో రాకయున్నారు కార్యసాఫల్యము కలిగెనో లేదో తెలియకయున్నది

అగ్ని—దేవేంద్రా! మనకేల యీయోచన ఆహిరణ్యకశిపుం డెట్టి [illegible] చేసెనను మన కేమికొదవ. వానినేల మనము తొడవుకొనవలెయు' [illegible] యత్నించు వా[illegible] స్వంతయు నిర్వహించి [illegible] బడసె నాకమెల్లను నాక్రమించుకొన్నా [illegible] విష్ణువు మనకు బాసటగానుండునంతకు మనకేకొదవయు [illegible]

వరుణ—అట్లు కాదు వానిసోదరుండగు హిరణ్యాక్షుండు భూమినంతయు చాపకట్టగా నెత్తికొనిపోయెబట్టెగదా వానిసంహరించుటకై శ్రీమహావిష్ణు [illegible] సిద్ధి [illegible] రూపమును [illegible] వాని సంహరింపవలసివచ్చె [illegible] చావువలనం గలిగినపగం [illegible] తపమొనర్చుచున్నాడు [illegible] వైనపొందెనా వాని నిర్జించుట యసాధ్యమగు

యమ—అంతకువచ్చిన నామహాదండమునకు [illegible] [illegible] ము మమ్మురక్షింపంగలంగు

[[illegible]]

ఇంద్ర—అప్సరోంగనలారా! సాధించితిరా'

రంభ—దేవేంద్రా! సాధించుటయేమి సాధించుటకంటు [illegible]

ఇంద్ర—అదియేమి? [illegible] కరముగానున్నది

రంభ—మాకేమియు శ్రమమొసంగకయే యాహిరణ్యకశిపుండు మృతిం బొందెం

ఇంద్ర—ఏమి? ఏమి! తపమొనర్చుచున్నవాం డెట్లు మృతిం బొందెను

రంభ—మేముపోవుటకుముందే చచ్చియుండె

ఇంద్ర—అది యెట్లు తెలిసెను.

రంభ—చూచియే వచ్చియున్నారముగదా ? కన్నులుమూతపడి యొడలుచల్లఁబడి శవమైయుండె మొట్టమొదట నింకను తపమొనర్చుచున్నాఁడనియెంచి వానియెదుట నాట్యమునుగానము నెంతోయొనర్చితిమి ఒక్కింతైన కనువిప్పఁడయ్యె. శవమంతయు పుట్టలుపెట్టినట్లు మంటితోనిండి తలమాత్రము కన్పించుచుండె ఇంచుకైన చలనములేకయుండె కొన్ని దినములు భీతిల్లియుండి మేముదవ్వుదవ్వులనే సంవిధానములనొనర్చితిమి ఏమియుకదలకున్నందున తుదకు ధైర్యమున వానిమోమంటితిమి శవమునకున్న విధానమున చల్లనీళ్లుగిల మృత్పాత్రయున్నట్లులుండె శరీరము నిండియున్న మంటినిఁద్రవ్వి శరీరము నింతతాకితిమి అదియు మంచుగడ్డపై చేయివైచినట్లుండె పదిగడియలవఱకు నూపిరియున్నదాయని పరీక్షింప నించుకంతయుఁగానరాదయ్యె ఆశవమునుఁజూసి దానితోనేమిపనియని యిటువచ్చితిమి

(అనుబంధము 1)

ఇంద్ర—వనితామణులారా! ఎంతసంతోషవార్తఁదెచ్చితిరి అయిననాకింకను సంశయమొదమెడి మృతిఁజందినవాఁడైయున్నఁగూర్చొనియెట్లుండె?

రంభ—అదియేమాశ్చర్యము! తపమొనర్చుచుండఁగా గాలికి నూరక శరీరముపైమన్నుపడె కింద్రమునకుఁ బూ[illegible] తిరువాతి మృతిఁజెందె కూర్చుండియుండుటకేమవ్యంతరము? ప్రాణమున్న నూపిరియుండదా? నాడులుండవా? ముక్కునవావియుండదా? ఒడలున వేడియుండదా?

వరుణ—దేవేంద్రా! [illegible]నిష్ఠులగువారు తపమొనర్చుచు మృతిఁజెందిన విధానమిదివఱకు [illegible] ఇది [illegible]మగానున్నది

ఇంద్ర—[illegible]చూచియే వచ్చియున్నారుగదా! ఇంకేటిసంశయము? మృతిబొందియుండెనా [illegible] ఎంతో [illegible] తెచ్చియున్న యీ సంతోష [illegible] యోచింపవలయు [illegible] గర్భ [illegible] సురుఁడెనిగో [illegible] జెందక [illegible] నా [illegible] యీ [illegible] పుంచిన [illegible]

(నిష్క్ర.)



శ్రీ

ప్రహ్లాదనాటకము

ప్రథమాంకము-ద్వితీయరంగము.

అరణ్యము.

[ప్ర దేవేంద్రుఁడు-లీలావతి]

(అనుబంధము 2)

లీలా—ఆహా! నన్నుఁగాపాడు పుణ్యాత్ములెవ్వరును లేరే యీదురాత్ముఁ డొనర్చు పరి భవమువల్ల నను దప్పించు కరుణాకరుఁడు లేఁడే హా! దైవమా! (ఇంద్రునిఁజూచి) దురాత్మా! నీకా దేవేంద్రపదము నెవ్వరొసంగిరి? అనదనై, యబలనై యరక్షిక నైయున్న యువతీమణిపై పౌరుషముఁజూపు క్రూరుఁడవు నీవొకవీరుఁడవా? పందా! నాపతియున్నవేళ నీవు రాఁదలఁచియుండెదే అప్పుడు నిప్పైనను నిలువనుండెదే నేమో చూచుచుంటివి. అసంయుక్తపతికనైయున్న నన్ను నిగ్రహించు నౌదార్యము నకు నిన్నే మనవలయు?

ఇంద్రు—అమ్మా! లీలావతిదేవి! నీకేమియు నేనపకారముఁగావింపను నినుకన్నతల్లి గానేఁజూడను. సమంచిత పతివ్రతాలలామమని నతికెక్కియున్న నీకు కీడొనర్చు దురాత్ముఁడుండునే అయిన మమ్మెల్లర నెల్లవేళ బాధించుచుండిన నీపతి యంతరించి యుండ నీగర్భమున నెట్టిక్రూరుఁడు పుట్టనోయును సందేహమున నీ ప్రసవము అంతమా త్రము నిన్నుఁ జెఱయందుంచెద

లీలా— అయ్యో! దురాత్మా! [illegible] అపరాధమనుమాట యింతైన యెఱుఁ గనికసిగందువు సంహరింప నెంచితివా! [illegible] మాత్రము [illegible] నోరెఱుఁగని శిశువుల వధింప నెంచు పాపాత్ముఁడవు సహింపగ నగునే. [illegible] పాప మేటికి? [illegible] జన్మ మేటికి?

[ప్ర నారదుఁడు]

(అనుబంధము [illegible]

ఇంద్ర—నారద ఋషులకు వందనము. ఎక్కడనుండి విచ్చేయుట?

లీలా—మహాత్మా! ఋషితిలకా! నన్నైన రక్షింపుము యీదుష్టుఁడన్యాయముగ నన్నుఁజెఱ బట్టియున్నాఁడు.

నారద—దేవేంద్రా! ఎవ్వరీతరుణీమణి?

ఇంద్ర—నారదా! నీవు చూడలేదా? దురాత్ముఁడగు హిరణ్యకశిపునిభార్య లీలావతి.

నార—ఆమె యిక్కడికెట్లువచ్చె?

ఇంద్ర—చెఱఁబట్టినేఁదెచ్చితి

నారద—అట్లయిన దేవేంద్రా నినుఁబోలినశూరులు లోకముననుండరు మహాశక్తిసము పేతుఁడగు హిరణ్యకశిపుని ఘోరరణమునజయించి యతనిసతినిఁ జెఱఁబట్టితివిగదా?

లీలా—ఋషితిలకా! యుద్ధమా నిరుద్ధమా! ఈనీచాత్ముఁడ అసంయుక్త పతికనైయున్న నన్నన్యాయముగ నిర్బంధించె నాపతి ఘోరతపమొనరించుచున్నవాఁడు, అతని కాలిధూళినైన శిరమునధరించుయోగ్యత యీపాపకర్మునకుఁ గలదా?

అనుబంధము (4.)

నారద—ఔనా? దేవేంద్రా! నీవా హిరణ్యకశిపుని యుద్ధభూమిని జయించలేదా?

ఇంద్ర—మునీంద్రా! తపమొనర్చుచు నాయసురుఁడట్లే మృతిఁజెందె.

నార—అకటా! దేవనాథా! నీవిట్టి యవివేకివగుదువే తపమొనర్చుచున్నవారు మృతిఁజెందుట యెన్నఁడైనవింటివే మృతిజెందెనని యేయందుము పో. ఈపతివ్రతాతిలకము నేలతెచ్చితివి? ఈమె పాతివ్రత్యమెంతని వర్ణింపవచ్చును?

సీ॥ కురులుమాత్రముదువ్వి కొప్పుపెట్టుటె కాని
తోరంపుఁబూసరుల్ దుఱుమఁబోదు।
ఫాలుపారుకుంకుమ బొట్టుపెట్టుటె కాని
ముద్దుగాఁదిలకంబుఁ దిద్దఁబోదు।
పాటిగానెమ్మేనఁ బసుపుపూయుటెగాని
చందనాదికములలందఁబోదు।
పతికిక్షేమముఁగోరి వ్రతముసేయుటెగాని
శృంగారవని విహరించఁబోదు।
కంటె, తాళిబొట్టు; కమ్మలు, కడియంబు
లొక్కవన్నెచీరె లొకటిరెండు।
వీడియమ్మువెకాని విభవమొల్లదుతన
విభుఁడురానికతన వెలదిమిన్న॥

ఇంద్ర—ఈమెగర్భమున నాయసురతేజమెన్నినాళ్లనుండియో పెరుగుచున్నది. ఇక నెట్టిక్రూరాసురుఁడుపుట్టునోయను భయమున వానిపుట్టినప్పుడే నఱుకవలయునని తెచ్చి—

నారద—అయ్యో! అయ్యో! ఇంతన్యాయమా? శిశుసంహారణమునకు నీవెట్లోర్చుకొందువు? నీవొకప్పుడు దితిగర్భముననున్న శిశువును సప్తఖండములుగా నొనర్చితివే

ఫలమేమైన సమకూరెనా? అఖండములు సప్తమారుతములైపోలేదా? ఈశిశుసంహారణమున కుద్యమించితివా? అదినీచేనగునే? నీపితామహునకైన సాధ్యమగునా? ఈసతిగర్భమున నున్నవాఁడెట్టివాఁడని యెంచితివి? పురుషరత్నమగుఁగదా. అది శుద్ధవజ్రము మిక్కిలినిర్మలమైనది. ఇంతైన కళంకములేనిది. ఉత్తమజాతికంటె హెచ్చైనది. దోషమన్న నెఱుఁగనిది అష్టాంగ యోగములనిండినది. ఎవరికిఁగాని రంధ్రమెఱుఁగుటకు సాధ్యముకానిది ఇంక నీవజ్రమునసైనఁ దెగనిది. మహాభాగవతులగువైష్ణవశిఖామణుల కిరీటనైర్మల్యము నలంకరింపఁదగినవజ్రము పోపొఁమ్మూరక నీదారిని ఇంతయజ్ఞానివని నిన్నెఱుఁగ.

ఇంద్ర—మ॥ వనితారత్నమువైష్ణవాగ్రణినిగర్భంబందుదాల్చెనం ।
చునునీవింపుగబల్కి బ్రోచితివె యీచోద్యంపువృత్తాంతముల్
వినసంతోషముగల్గెనీతరుణికిన్ విజ్ఞప్తినేఁజేసెదన్ ।
ననుమన్నింపుమనీమదిన్ గొనకు మూనానేరముల్ నారదా ॥

మహాత్మా! నీవలన సముంచితధర్మము నేఁడువింటిని. నీమాటలేలకల్లలగు? ఈసతీమణిగర్భమునఁనున్న శిశువువిష్ణుభక్తుఁడగునని నచించితివిగాన నాశిశువుపై నాకేమియుఁగార్పణ్యముగలుగదు (లీలావతిఁ జూచి) సతీతిలకమా! నాయపరాధములను మన్నింపుము. నీమహాత్మ్యము నేనెఱుఁగనైతి. నీవువైష్ణవమాతవుకానున్నానఁట కావునమాకెల్లరకు భజనీయవు నాకానతిమ్ము. (నారదునితో) ఋషితిలకా! అయిన నాహిరణ్యకశిపుఁడు మృతిఁజెందెననుట కల్లయేయగునా?

నారద—కల్లయా? నేఁడో, రేపో తపస్సాఫల్యమున వరములఁబడిసి మీళ్ళొంపలాబ్బరానున్నాఁడు.

మ॥ ఇదిగోఁ పెతపఃప్రభావమున వాణీశాను మెప్పించిమీ ।
పదముల్గోననున్నవాఁడువిబుధప్రత్యర్థిసామాన్యుఁడే ।
త్రిదశాధీశ్వరమీదెఱుంగక సమదోద్రేకంబుతో నేఁడుత ।
త్సదతీరత్నముతెచ్చినాఁడవిటులన్ శోకింపనెంతేనియున్ ॥

ఇంద్ర—నారదా! ఇట్లేల కఠినోక్తులాడెదవు? వాఁడువచ్చెనా యవశ్యమురాసమ్ము నావజ్రాయుధమురుచి వాఁడు నింతచూడఁగలఁడు. (లీలావతితో) పతివ్రతామతల్లికా! లెమ్ము ఈవిమానము నారోహింపుము నీయింటనిన్ను విడిచివచ్చెద

నారద—ఇంద్రా! ఏమియువలదు. ఈతరుణీమణి నాయాశ్రమముననే యుండఁగలదు

లీలా—ఋషితిలకా! కడుపుణ్యముఁ గట్టికొంటివి నేనీయాశ్రముననే యుండెద మన్నోషార్థవిధానమున నీవుగ్గడించుధర్మములు గ్రహించెద.

ఇంద్ర — మునీంద్రా! అట్లయినభాగ్యము (అనినారదునికి లీలావతికి నమస్కరించి నిష్క్రమించును)

నారద—అమ్మాయీ! నాయాశ్రమము వెడనింకఁబోవుదమురమ్మ. (నిష్క్ర)

ప్రథమాంకము-తృతీయరంగము.

సత్యలోకము.

[ప్ర:—బ్రహ్మ-సనకుఁడు-సనందనుఁడు-సనత్కుమారుఁడు-ఋషులు మొదలగువారు.]

బ్రహ్మ—కుమారులారా! వింటిరా శివప్రభావము? ఆమహేశునిఁబోలిన దైవము వేఱొండుగలుగఁడు అతఁడు భక్తావనుఁడు కరుణాగుణభూషణుఁడు ఆర్తపరిపోషణుఁడు

సనత్కు—జనకా! కర్ణామృతముగా నీవుగ్గడించినయీ మేశు మహాత్మ్యము మమ్మెంతియు నలరింపఁజేసె

(లోపల నగ్నిప్రకాశము)

బ్రహ్మ—ఏమిది? ఎందోమంటయున్నట్లున్నది?

[ప్ర—(శీఘ్రగమనమున) ఒకఋషి.]

ఋషి—విధాతా! సత్యలోకమంతయు నగ్ని దగ్ధంబగుచున్నది ఏమిచిత్రమోకాని నాలుకలుక్రోయుచు మంటలుమండుచున్నది మాకందఱకుఁ గాకదగులఁగ న్నగి

బ్రహ్మ—అదే! నాపీఠమును గాకఁగొనియున్నది

సనక—అయ్యో! మాకునుఁ దగులుకొనియె

ఋషి—కమలాసనా! ఈమంట భూలోకమునుండి యింతవరకు నొక్కశిఖిమముగనున్నది

బ్రహ్మ—ఆహా! తెలిసెను, నాపైమనసిడి యెన్నియేండ్లనుండియో ఘోరతపమొనర్చుచున్న హిరణ్యకశిపుఁడను రాక్షసేంద్రుని తపోగ్నియిది ఇంకఁ దడయరాగు

ఋషి—విధాతా! వాడుగ్రాసురుఁడే ఏవరమ్ములేకయే లోకములనెల్లఁగాల్చుచుండెను వానికి వరములు లభించిన యిఁకఁజగమవడైనా?

బ్రహ్మ—ఇంకఁ దడయరాగు వాఁడెట్టివరములడిగి యడగినదే. పోయెద నాక్షరములనలని నిర్భయుఁడైవాఁడు క్రూరకృత్యములొనర్చినా నారాయణుఁడేయున్నాడు.

ఋషులు—(ఎగురులాడుచు) విరించీ! పొమ్ము. పొమ్ము.

(అవనిక దిగఁజాఱును).

ప్రథమాంకము-తృతీయరంగము.

ప్రథమాంకము-తృతీయరంగము.

హిరణ్యకశిపుతపోభూమి.

పుట్టలో హిరణ్యకశిపుడుండును-తన్పై మంట మండుచుండును.

[ప్రః— ఆకాశమార్గమునుండి-హంసారూఢుడై-చతుర్ముఖుడు]

బ్రహ్మ—చాలింపుము చాలింపుము హిరణ్యకశిపూనీతపము మెచ్చితి మెచ్చితి కోరుము ఎలయువరముల. అయ్యో! ఇంతకుమ్ముంచిసటించి ఘోరరీతితపమొనర్చు వారుందురే.

మత్తకోకిల॥ ఓసురారికులేంద్ర నీవలెనుగ్రమైన తపంబుముం |

జేసిచూపినవారులేరిక జేయువారును లేరుగా |

నీసమాధికిమెచ్చితిన్దయ నీయభీష్టములిత్తునా |

యాసమెటికిలెమ్ము లెమ్ము మహాత్మకోరుముకోరికల్ ॥

తొలుదొల్తటియొప్పటి రూపునీకొసంగెద లెమ్ములెమ్ము

(అని కమండలోదకము పైజల్లును).

(హిరణ్యకశిపుడు స్వాకారము ధరించిలేచి)

హిరణ్య—మహాత్మా! నేడుగదాశుదినము నేధన్యుడ నేధన్యుడ

సీ॥ కమలాసనవిధాత కంజగర్భమహాత్మ

నేనెంతవాడను నినునుతింప |

జగములెల్లసృజించి పొగడుగాంచియుంసంగు

లోకేశుడవుగదాలోకసంధ్యా |

పుణ్యమూర్తిస్వయంభు ప్రకటమై జన్మించి

విభుతజెన్నారిన ప్రభుడవీవు |

సర్వకారణుడవు సత్వరజస్తమో

గుణమయుడవు నీగుణవిలస

ద్భక్తజనముల్ బ్రోచి కీర్తిమవీవు |

యాపదుద్ధారకుండ వాయజుడవీవ |

నీకుజేతురాననునాకువాణీధవునకు |

నభవునకునమస్కృతి శతంబొచరింతు ॥

ప్రహ్లాదనాటకము.

బ్రహ్మ——కుమారా! నీ స్తవమునకు నే మెచ్చితి. వలయు వరములడుగుము. ఒసంగెద.

హిరణ్య——మహాత్మా! కరుణాసముద్రుఁడవగు నీవు ననురక్షించి వరములొసంగవచ్చుట నాయభీష్టము నెఱవేఱకపోవునా? రెండుమాటలలో నాకోర్కె విన్నవించెద. నా కమరత్వమున జేయత్వము నొసంగుము.

బ్రహ్మ——కుమారా! ఇదిసాధ్యమా అమరత్వమొసంగుట కెవ్వరికి సాధ్యమగు. ఆసామర్థ్యము నాకేయున్న దేవాసురులు తమ సంగ్రామము మానుకొనేల. క్షీరసాగర మథనప్రయత్నమేల? విష్ణువునకు కూర్మావతారము గల్పింపనేల? సముద్రునకు పుత్రపుత్రికోదయము గలుగనేల? శంకరుడు గరళకంఠుఁడనిపించుకొననేల? అంత యల్లకల్లోలము కలుగనేల? కావున దానినిమానుము. ఇట్లాడుట నీకీరాదనికాదు నాకు సాధ్యముకాదనియే వేఱువరము లెవ్వియైన నడుగుము.

హిరణ్య——భాషానాథా! ఆవరములిచ్చుటకు నీకు సాధ్యములేదన్న నే నేమనగలను? విపులరీతిగా నమరత్వము వలని ఫలమునకు సదృశమైనఫలము గల్గించువరముల నేనడిగెద. కోపగింపకుము. నాకుపగటివేళనైన, రాత్రినైన, శుష్కాయుధముననైన నార్ద్రాయుధముననైనఁ, బంచజాతికప్రాణులచేనైన, మృగములచేనైన, మృగేతరములచేనైన, నింటనైన, నింటివెలినైన, నరణ్యముననైనఁ, బర్వతముననైనఁ, దరుగుల్మలతాదులనైన, నెట్టిలోహాదులనైన, మృత్పదార్థములనైన, నగ్నినైన, జలమునైన, దేవయోనులచేనైన, నరవానరులచేనైన, జగమున నీపుడుపుట్టి వెలయుచున్న యేప్రాణిచేనైన, నేపక్షివితానముచేనైనఁ, బిండజములచేనైన, నండజములచెనైన, శిలకంటకాదులచేనైన నాకు మృతికలుగకుండ వరమిమ్ము.

సీ॥ పరమేష్ఠి నేఁగోరువరముల నెల్లనీ
విచ్చెదనంటివే యింకఁగదయ్య!
నీవుసృజించిన నిఖిలభూతములచే
నన్యులచేత గేహంబులోన।
బయటనుభూమినిఁ బగలింటరాత్రిని
నగసురాసురమృగనాశముఖ్య।
జీవులచేతనిర్జీవులచేతను నశియింపకుండ జన్మంబులందు।
స్వప్రతాపద్వంద్వపౌరుషమఖిలలోక।
పాలనమహిమంబు సర్వాధిపత్యమ్ము నై।
వంబుచిరకీర్తి యసమతేజంబుశక్తి
యింపుమీఱంగనొసఁగి మన్నింపుమయ్య॥

బ్రహ్మ——ఇచ్చితిని నీతనువమానుషభేద్యము. అజంతు తరుచ్ఛేద్యము. నలోహాదివిభేద్యము నఖరాయుధభేద్యమగుగాక.

పంచమరంగము-నారదునియాశ్రమము.

[ప్ర. లీలావతి-నారదుఁడు.]

నారద—కుమారీ! వింటివా? కర్మబంధ మోచనంబగు నీయితిహాసము. ఇక్లేమముముక్షు లైన జీవులుతమ యభీష్టములఁ బడయుదురు. జ్ఞానులగు వారికికర్మావ రోధములేదు. అదిలేకున్న జగమంతయు విష్ణుమయమనియు మనుజులందఱు సహోదరప్రాయుల నియు బుద్ధిపొడము. జ్ఞానచక్షువుల నింతమాత్రము తిలకించిన జగమంతయు తన యందే యిమిడియున్నట్టు శరీరికిఁదోఁచు. జ్ఞానులకు కులములేదు. జాతిలేదు ఎవఁ డుకాని నిక్కపువేదాంత జ్ఞానముఁబడిసిన నతఁడుజగమునందుండు చర్యలన్నియు నిష్ప్రయోజనమనియెఱిఁగి జనులఁజూచి హసించు. జనసామాన్యమన్న నో జ్ఞానియగు వానినున్మత్తునివలె భావించు. జ్ఞానమొసంగుటకును భవబంధనములఁ దొలఁగించుట కును శ్రీమన్నారాయణుఁడే కారణభూతుఁడు. అతనిచరణయుగళి ధ్యానముగల వానికి లోకమంతయు నశ్వరమనియుఁ దోఁచుటయేకాక నాపరమాత్ముని తేజమున తనయాత్మతేజము లీనముకాఁగలదినము ప్రత్యహమెదురు చూచుచుండు కూతు రా! వైరాగ్యము కలుగుఁగాక భక్తియేయుండుఁగాక; సాధుత్వమే యలవడుఁగాక. జ్ఞానమువలన శరీరికిఁగలుగు సుఖము వేఱొండువలన లభింపఁజాలదు

(లీలావతి గుఱకపెట్టును.)

నారద—ఆహా! ఏమాశ్చర్యమిది? ఈసతీమణి నిద్రించుచున్నది మైమఱచియున్నది. ఇట్లుండియు నేఁజేయుచుపదేశము నూఁకొట్టినధ్వని వినిపించుచున్నది అదియీావ లనునేను గుఱుతింపకుంటి ఎవ్వరూఁ కొట్టుచుందురు? (ప్రకాశముగా) వింటివిగదా జ్ఞానమువలని మహాత్మ్యము.

(లీలావతి కడుపునుండివచ్చినట్టు ఊఁ అనిధ్వని)

నారద—ఆహా! ఇప్పుడుతెలిసె ఇదియేమి వైచిత్రిమననలయు? నేఁజర్చించు వేదాంత విషయమంతయు గర్భముననున్నబాలుఁడూఁకొట్టుచున్నాఁడు ప్రతిదినము నిదేరీ తినే యాకర్ణించుచుండెఁగాఁబోలు భళిరే! ఇదియింతయొప్పునే? ఈబాలకుఁ డాగర్భవైష్ణవోత్తముఁడుకాఁగలఁడు ఇక్లేయనవరతము-శిశువునకు వేదాంతధర్మ శ్రవణముఁగావించెద

[ప్ర. హిరణ్యకశిపుఁడు.]

హిరణ్య—(నారదునికి నమస్కరించి) నారదా! నీయుపకారము నేనెట్లుమఱువఁగల ను? దేవేంద్రుఁడొనర్చిన దుడుకుతనమునంతయు నాపట్టణమున నెఱిఁగితి. నీ కరు ణాపారీణతయు నీయాశ్రమవాసమున మా లీలావతియుండుటయు నెఱిఁగితి. నినుదర్శిం చుకొని నాకృతజ్ఞత విన్నవించుటకై నేనే—

లీలా—(దిగ్గునలేచి) నాథా! నాథా! ఎట్టిసుదినము! (అని పూర్ణాలింగనమొనర్చును.)

నారద—(స్వ) చిరకాల మెడఁబాసియున్న మోహపూర్ణదంపతుల పరస్పరానురాగాలాపములకు నాయునికి యనభీప్సితాటంకము. నేఁబోయెద.

(అని పోవఁబోవ)

హిరణ్య—ఋషితిలకా! మాలీలావతి యనురాగవశమున మూర్ఛిల్లె. ఈతన్వికింతుప చార మొనరింపవలయు. (అని లీలావతిని శయ్యపైఁబరుండఁబెట్టి శిశిరోపచారములఁ జేయును) నారదా! ఈగమణీమణి కిట్టియాపదవచ్చుటకాదురాత్ముఁడగు నింద్రుఁడుగదా కారణము, వానిపని యింకఁదెలియఁగలదు! వాఁడింత కీడొనర్చినవాఁడై నను మాయన్నను నిష్కారణముగ వధించిన పాపమొనర్చిన విష్ణువు వానికంటె నాకపరాధమొనర్చినవాఁడగు. వలసినవరముల నెల్లవిరించి వలనఁగైకొంటి. నిరంకుశాధికారమున జగమునంతయు నాపాదాంగుష్ఠములోనిదిగానొనర్తు.

ఉ॥ కీడనియెంచకింతతమకించి సతీమణిఁబట్టితెచ్చియు।
న్నాఁడుగదా దురాత్ముఁడగు నాయిఁకవానినుపేక్ష సేయఁజెం।
డాడెద నేలరాచి తెగటార్చెదఁదీర్చెదనావిరోధముం।
జూడుముమౌనిచంద్ర బలసూదనుఁడెంతటిపాటుఁజెందునో॥

మొట్టమొదట వైకుంఠమునకుఁబోయి నారాయణుని కాలనలిపిచంపి, తరువాత శచీతరుణీ మంగళసూత్రముఁ ద్రెంపఁబ్రయత్నించెద.

లీలా—(నిద్రలో) నాథా! ఇంకనెన్ని దినములు నీ తపము? ఏలననుఁజూడ రావు?

హిరణ్య—నారదా! ఈకాంతామణి కలవరించుచున్నది. విమానమయ్యెడ నేనిలిపియున్నవాఁడ. వేగిరముపోయి పురముఁజేరెద. నీవునువిచ్చేసి యాతిథ్యము స్వీకరింపవలయునని ప్రార్థించెద

నారద—అసురకంఠీరవా! నీవిచ్చునాతిథ్యములన్నియు నాకువచ్చెను. నాకుఁ దుఃమునంతరాయకుభీష్టము కాదు. కావున ననుమన్నింపుము నీకుఁ గల్గుగఁ గల చిన్నికుమారుని ముచ్చటలుచూడ నింకొకసారివచ్చెదనటలెమ్ము.

(అనినికదిగఁజాఱును.)

ప్రహ్లాద నాటకము

ద్వితీయాంకము-ప్రథమరంగము.

వైకుంఠము.

[విష్ణువు లక్ష్మియు నున్నతాసనములపైన, పీతాంబర శంఖచక్ర కిరీటధారులై సారూప్యముక్తులు. ప్రక్కన ఋషులు, సామీప్యముక్తులు.]

ముక్తులు—(విష్ణువును స్తుతించుచుందురు)

(వెనుక మహాధ్వని)

ఋషులు—(భయమున) లక్ష్మీరమణా! వైకుంఠమున నిట్టిధ్వని నెన్నఁడును వినలేదు గదా? ఏమాశ్చర్యమిది?

విష్ణు—ఋషీశ్వరులారా! తెలిసెను మొన్న నే వరాహరూపమున సంహరించిన హిరణ్యాక్షుననుజన్ముఁడు హిరణ్యకశిపుఁడనువాఁడజుని మెప్పించి పడయరాని వరములఁబడసి తనయన్ననుఁజంపిన పగఁదీర్చుటకై నాపైవచ్చుచున్నవాఁడు

ముక్తుడు—జనార్దనా! వానికెంత కావరమైనవలయు? నీచక్రప్రభావము నించుకంతయు సరకు గొనకవచ్చుచున్న వాఁడుగదా నాకు సెలవిమ్ము నేనిప్పుడ పోయివాని నుక్కడంచివచ్చెద

విష్ణు—కుమారా! ఇది అట్టుకాదు సమయమునుఁగాదు. బ్రహ్మయొసంగిన వరములనాలోచింపనింకను కొన్నినాళ్ళవ్వాని మననిచ్చుటయే యుక్తము వానికిప్పుడు మంచి కాలము మీనకు సాధ్యుఁడుకాఁడు కొన్ని యేండ్లు కడచనినపిదపగాని నేమడియఁగలఁడు. ముక్తులారా! నేనిపుడు వానికంటఁబడరాదు పడితినా వాఁడవశ్యము నన్నుఁజెనకు నేసంహరింపవలసివచ్చు అది మదభీష్టముగాదు

(అనుబంధము 5)

కావున నే సూక్ష్మరూపము ధరించి యాదనుజునికి కంటఁబడకుండునట్టి భంగివాని నాసారంధ్రముల నుచ్ఛ్వాసరూపమున నడఁగియుండెద కాంతామణీ! నీవెందుండఁ గలవు?

లక్ష్మి—ప్రాణేశా! నన్నడుగవలయునా? నీకెప్పుడు వానిసంహరింపవలెనని మనసుకలిగెనో అప్పుడే వాఁడధిక పుణ్యహీనుఁడయ్యె నేను వాని వీట నే కొన్నినాళ్లు వాసముఁజేసెద

(లోపల సమీపమున ఘోరధ్వని)•

విష్ణు—ఇంకఁదడయుట యనుచితము రమాసతీ! నేను పోయెదను

(అని లక్ష్మితో నిష్క్ర)

[ప్ర: హిరణ్యకశిపుఁడు పరివారముతో.]

హిరణ్య—ఏడీయాదురాత్ముఁడు? వానినుక్కడంచెద. సొక్కడించెద. ప్రక్కచించెద.

ముక్తులు—అయ్యా! నేవిష్ణువుఁగాను. చూడుమా నాయెదలక్ష్మిలేదు ? (అని యొకఁడు శంఖుచక్రములఁ దీసివైచును. ఒకఁడు కిరీటము పాఱవేయును ఒకఁడు పీతాంబరము నూడఁబీకును.)

రాక్షసులు — (ముక్తులనామములనాకి ఋషులనెత్తులపైఁ గాళ్లుపెట్టి యల్లకల్లోలముఁ జేయుదురు)

హిరణ్య—రాక్షసోత్తములారా! ఈపందలతో మనకేమిపని? ఆదురాత్ముఁడు తప్పించుకొనియున్నవాఁడు. చరాచర ప్రపంచమంతయు వెదకియైన వానిఁబోనీయను. పోదమురండు వానిఁబట్టి యుక్కడంతము (నిష్క్ర)

ద్వితీయాంకము-ద్వితీయరంగము.

ఇంద్ర సభ.

[ప్ర. ఇంద్రాగ్నియమవరుణులు, ఇతర దిక్పాలురు, ఋషులు, అప్సరసలు, రంభ ఊర్వశి మేనక మొదలగువారు].

అప్సరసలు — (గానముచేయుచుందురు)

(అనుబంధము 6.)

ఇంద్రుఁడు—అప్సరలారా! ఈనాడు మీ గానము కడురమణీయముగానున్నది పరమోత్సాహమునఁబాడితిరి మిక్కిలి సంతసించితి

(లోపలకోలాహలధ్వని)

ఇంద్రుఁడు—ఏమి యీకలకలము ?

[ప్ర రాక్షససైన్యముతో హిరణ్యకశిపుఁడు]

(దేవసేనవారినడ్డగించును రాక్షసులుదేవతలఁ బడఁద్రోయుదురు ఇంద్రుఁడు హాహాయని యఱచును హిరణ్యకశిపుఁ డింద్రుని కిరీటముఁగాలఁదన్ని మెడఁబట్టి యున్నతాసనమునుండీ క్రిందికీడ్చును. అప్సరసలు పరుగెత్తినున్న హిరణ్యకశిపుఁ డావారిని నిలువఁబెట్టును హిరణ్యకశిపుఁ డింద్రుని యాసనముపైఁ గూర్చుండును)

హిరణ్య—రాక్షసులారా! ఈదేవతాధముని మొదటకట్టివేయుఁడు.

శా॥ ఓగీపాకవిరోధినారమణిఁ గ్రూరోక్తిఁ బ్యోగివెట్టితే।
వేరాగర్భిణియైన కాంతయెడనాయీశభంగినీచాదయా।
దూరాజ్ఞానవిహీన యన్యాయహరా, దుర్జాత, దుశ్శీలనీ।
వేరీతిన్ ఖరియింతువింకఁజెపుమాయే నిచ్చశిక్షావిధుల్॥

ఓరీ! ఇంద్రా! నీకు మూడుమార్గములు గలిగించెద. నాకత్యంత విధేయుఁడవై నాచరణములాశ్రయించి యుందువా? కారాగృహమున నుందువా? కాకున్న నీభార్యతో నీపురి వెలువడిపోయి యజ్ఞాతనాముండవై యొందేని యడఁగియుందువా? నీభార్యతో యని నేనంటిఁగదా? అందున నీయదృష్టమని యెంచుము. కాకున్న నిరపరాధినియై భర్తదండ లేకుండుట ననదయైయున్న సాధ్వీశిరోమణిని చెఱఁబట్టి యాఱడివెట్టిన నీయట్టిపలువకు భార్యాసాంగత్యముఁ గలిఁగింపక యే నీభార్యను చెఱవట్టనలసియుండె. ఐనను కారుణ్యమున నాకార్యము మానితి. ఏమందువు?

ఇంద్ర—ఇఁక నేమనఁగలను? నాభార్యతో వెడలిపోయెద

హిరణ్య—అయినఁబొమ్ము దూషణా! వీనిఁగొనిపొమ్ము. వీనిభార్యను కట్టుగుడ్డలతో వీనివెంటఁబంపి పురముదొలగించిరమ్ము

దూషణ—(చిత్తముఅని యింద్రునిఁ దోసికొనిపోవును).

హిరణ్య—దిక్పాలులారా! కూర్చుండుఁడు మీకు రెండుమార్గములు గలిగించెద

అగ్ని—ప్రభువా! మేము నింద్రుఁడు పోయినట్లే వెడలిపోయెదము

హిరణ్య—అదిగాదుసుఁడీ! ఆమార్గము మీకొనరించుటకు నేసమ్మతింపను మీరుకారాగృహమునందు రాలేక నేనిప్పుడు నియమింపఁబోవు దిక్పాలురకు దాసానుదాసులరైయుండి వారును నేనునుఁ బంచినపని సేయుచుందురా?

అగ్ని—మహాప్రభూ! నీయిచ్ఛకు వచ్చినట్లు జరుపుము. కారాగృహమునకుఁ బొమ్మంటివా యిప్పుడేపోయెదము లేక నీకువిధేయులుగా నుండుమంటివా యట్లేయొనర్చెదము ఇంతకంటెమమ్ముఁ బురి వెడలుమంటివా యింకనుఁగృతజ్ఞులుగా నుందుము

హిరణ్య—ఇప్పుడామార్గమంగీకరింపను ఇదే నాభ్రాతృజులు ముగ్గురును నాభాగినేయులేడురునున్నారు వారికి దిక్పాలుర పదవుల నొసంగెద వారిచేతిక్రింద వారుచెప్పిన పనులొనర్చుచు మీరుకొన్నినాళ్లుండవలయు మీరు తృప్తికరముగా మీకార్యముల నెఱవేర్చితిరా పిదప మీకు పురము వెడలిపోవ సెలవొసంగెద మీరు మీకార్యములఁ జక్కగ నెఱవేర్పరైతిరా మిమ్ముఁజెఱసాలనుంచెద మీరొనర్పవలసినకార్యములఁ గొన్ని వచించెద మీరు వినియుండవచ్చుఁగదా విష్ణువు నాతో నోడిపోవుట నాయన్ననుఁజంపిన పగదీర వానిఁజెట్టునకు కట్టించి కశాఘాతములనే వాని సంహరింపనెంచియుంటి వాడు తప్పించుకొనియె. వైకుంఠమునంతయు నాక్రమించి యందున్నవారనెల్ల నాచరణదాసులుగనొనర్చి యేతెంచితి. విష్ణుఁడు లేఁడాయెఁగదా మీరెల్లరుదాసులరైతిర. ఇంక యజ్ఞాదులొనర్చువారందఱు "నింద్రాయస్వాహా," "విష్ణవేస్వాహా" "అగ్నయేస్వాహా" యని యీతీరున నుడువుట కింకేమికార్యము? నేనే యింద్రుఁడ నేనేవిష్ణుఁడ నేనేవిష్ణుశిరచ్ఛేదకుఁడ నేనేయంతియు కావున నాహుతులిచ్చువేళ నన్నిచోట్లను "హిరణ్యకశిపవేస్వాహా" యనన్ నేనాజ్ఞయిడియున్నానని మీరందఱికి నెఱుఁగఁజేసి వారట్లాచరించులాగున నొనర్పవలయు. సంక

ల్పములు చెప్పువేళ "భగవదాజ్ఞయా భగవత్ప్రీత్యర్థమ్" నుమాటలవదలి, "హిరణ్యకశ్యపురాజ్ఞయా హిరణ్యకశిపు ప్రీత్యర్థమ్" ని నుడువునట్లొనర్పవలయు అగ్నీ!- నాపోష్యవర్గముననున్న జంతుసంతానమునకు శీతబాధలేమియు లేకుండునట్లు నీవు కాచియుండవలయు. యెవ్వఁడైననొకఁడు నా ప్రకృతిజనులలోనివాఁడు శీతబాధ చేయించుక తుమ్మెనా చాలును నిన్నీడ్చుకొనిపోయి నీళ్లలోఁ ద్రొక్కించెద. యమా!- నీ యధికారము నీకే యుండనిమ్ము మా కాలనాథుని యాజ్ఞతో నీ కార్యముల జరుపుచుండుము. నావిధేయుల నామిత్రుల నన్ను స్మరించువారల పాపవిమర్శ యేమియుఁ జేయక పుణ్యలోకమునందే యుంచుము. నైరృతీ!—నీయధికారము సైతము నీకే యుంచియున్నాను. అయిన మా వజ్రదంతుని యనుమతితో నీ కార్యభాగములు నెఱవేర్చుచుండుము వరుణా!—నీవు చేయవలయు పనియిది నాయాజ్ఞకులోఁబడిన యీ లోకములయందెందుగాని యతివృష్టి యనావృష్టిదోషములు గలుగనీయక సకాలమున వర్షింపించుము సంవత్సరమునకు మూడుపంటలుగా భూములనెల్లఁ గలిగింపుము. ఎందుగాని వానలేదనుమాట పుట్టునట్లొనర్చితివా నీకుంజరముతోడనే నినుఁ ద్రొక్కించెద హెచ్చరిక. సమీరా!- నీకార్యమిది. ఏవేళ నాయేలుఁబడిఁగల లోకములవారెవరుగాని యేవిధముగ నీవు వీచుటకు కోరిననట్లు నీవు వీచవలయు కర్షకులుత్తమభూముల కెరువు దెచ్చుకొను శ్రమ వారికీ రాదు. ఎక్కడనున్న యెరువును నీవే మోసికొనివచ్చి యే భూమి యందే వేళ కెంతికావలయునో యంతంత వైచుచుండుము. ఇది చేయుటకుఁ దప్పితివా నినుపాములచేఁ గఱపించెద. కుబేరా!—ననుఁ జేరినవారి కెవరికెంతధనము కావలయునో యంతధన మిచ్చుచుండవలయు నీనవనిధులు వట్టివైనను సరే నా ప్రకృతి జనులలో నెవ్వనికిఁగాని దరిద్రుఁడని పేరుండరాదు. యిట్లాచరించుటకుఁ దప్పితివా నీకింకింత కుష్ఠుజాడ్యము వచ్చునట్లొనర్చెద. అశ్వినీదేవతలతో నొకవిధము చెప్పించెద. మఱచితి నిరృతీ! నీ వశ్వినీదేవతలం బిలిపించి నాయాజ్ఞవారి కెఱిఁగింపుము నాలోకమునను భజించు నెవ్వరికిగాని యెట్టియామయముగాని రాకుండ వారుత్తరవాదిత్వము వహింపవలయునని వచింపుము. ఎవఁడుగాని యించుక తలనొప్పి మొదలనైన బాధఁ జెందుట నేవింటినా వారి మందులన్నియు పాడిచేసి నోటముక్కున తంప్లనించెదనని సాటింపుము. ఈశాన్యా! ఏడీ యీశాన్యుడు? అప్పుడే పోయెఁగాఁబోలు పోవనిమ్ము ఆభిక్షుకునితో నేమిపని? అంతేదిక్పాలవరులారా! విచారించుడు దినదినమునొకసారి నాచరణసేవకువచ్చి విద్యమాన విషయములన్నియు నాకు వచింపుచుండవలయు. ఎవ్వఁడుగాని విష్ణుస్తుతి యొనర్చుచున్నట్లు మీ రెప్పుడైన వింటిరా నాకుఁ జెప్పవలయు వారినే సంహారణము గావించెద పొండింక మీకు సెలవిచ్చితి అప్సరోవతంసములారా! మీగాననాట్య చాతుర్యములు దినదినమును నాకు వలను వడినవేళ వేచియుండి ప్రదర్శింపుచు రావలయు ఇందుకుఁ దప్పిన మిమ్మెల్లర సముద్రమున ముంచునట్లొనర్చెద

(నిష్క్ర)

ద్వితీయాంకము-తృతీయరంగము.

క్షీరవారిధి.

[ప్రవేశము. విష్ణుశేషశాయియై ప్రక్కనలక్ష్మి, ఋషులు మఱియొక ప్రక్కనుండి బృహస్పతియు నింద్రుఁడును వచ్చెదరు.]

బృహస్పతి—దేవనాథా! కంటివే యీక్షీరవారాశి. ఎంతకన్నుల పండువొనర్చుచున్నది. అంతరంగములనుండి యెంతమనోహరముగ వాయువువిసరుచున్నది ఈయనుకూలవాయువు మనకార్యసాఫల్యమునకు సూచకముగానున్నది అదే యయ్యెడ నేరమారమణుఁడు భోగీంద్రశయ్య నలంకరించియున్నాఁడు

సీ॥ వనధినొంచినయల్గుఁ దనుధరించినపుల్గు।
గలుగువాఁడుతనంత వెలుఁగువాఁడు।
కలువఁదట్టినరూపు చిలువమెట్టినయేపుఁ।
గన్నవాఁడువిధాతఁ గన్నవాఁడు।
గిరినిమోచినసత్తి కరినిఁగాఁచినబత్తిఁ
దనరువాఁడుగిరీశు నెనరువాఁడు।
కరువలియెరసజ్జ మురువుతామరబొజ్జ
నెసఁగువాఁడుశుభంబు లొసఁగువాఁడు।

గీ॥ హేలుఁగనులవాఁడల బిల్లవాలువాఁడు।
మేలువాఁడిందిరకు జగమేలువాఁడు।
జాళువాసాలు వాఁడంఘ్రిజాలువాఁడు
డాలుగలవాఁడు తనుమచ్చడాలువాఁడు॥

(అని యిరువురును విష్ణువునకు నమస్కరింతురు).

విష్ణువు—దేవగురూ! దేవనాథా! ఏమివచ్చియున్నారు?

ఇంద్రుడు—రమారమణా! సమస్తవిషయములు కరతలామలకముగా తెలియఁగలనీవు "ఏలవచ్చితిరని" మమ్ము డిగిగ మేమేమివచింపఁగలము? నీపోష్యవర్గముననున్న మాకెట్టిపరిభవమ్ములెట్టిసంకటములువచ్చినను నీప్రాపునపరాభవముదప్పి యున్నాఁడెప్పుడు మంటిమి ఇప్పుడు మాకైయున్న హిరణ్యకశిపుని వలనిపరిభవమునింతయని వచింపఁజాలము. నేనొంటిగా సతీయుతుఁడనై యరణ్యావాస మొనర్చుచున్నవాఁడను- నాతోడి దిక్పాలుర దుఃఖమ్మంటివాదాని పరిమితిఁజెప్పఁజాలను. నాతో నీచరణసన్నిధికి వారెల్ల రుఖావలయునని యెంతయో కుతూహలమున్నను వానిదాడికి జడిసిరాఁజాలరైరి. ఎవ

శైన విష్ణుస్తవమొనర్చినవారి మట్టుపెట్టుటకు తనయొద్దకుఁగొని రావలయునని దిక్పాలురకారక్కసుఁడాజ్ఞ యిచ్చియున్నాఁడఁట. ఇట్టివాని నుపేక్షించియుండుట మహాత్మా నీకు ధర్మమా? నీవుమమ్మిఁగా పాడికున్న మే మెవ్వరి శరణొందువారము.

(అనుబంధము 7.)

బృహస్పతి—దేవదేవా! నిర్జరులపైన నీకెల్లప్పుడునున్న కరుణనేఁడేల కొఱవడియె. నీవింతచే పట్టినవారికిఁ బ్రాభవము కలుగుఁగాక నీవుపేక్షించినవారు నిర్నామములైపోవరా? లెమ్ము, అనుగ్రహింపుము. ఆ క్రూరాసురుని సంహరించి యమరుల నెల్లఁ బాలింపుము.

విష్ణువు—మహేంద్ర నిర్జరగురువులారా! లెండులెండు మీరింతనన్నుఁ బ్రేరేపింపవలదు ఆదుష్టదనుజుఁడొనరించుక్రూరకృత్యములనెల్లనే నెఱిఁగియేయున్నవాఁడ. వినని దియు వసుగాదని యిప్పటికికూరకున్నవాఁడ. అంతయేల? ఆదానవుఁడు నీయెడకురాకమునుపు నావైకుంఠమునకేతెంచి యదమదమొనరించెను

(అనుబంధము 8.)

ఇట్లయినను దాళుకొంటిని. నేనుసమయనిరీక్షణమొనరించుచున్నాను. అచిరకాలముననే వానిసంహారము కాఁగలదు మీరూఱడిల్లిపొండు. వానికిఁగలిగియున్న కుమారుఁడు ప్రహ్లాదుఁడున్న వాఁడుగదావాఁడే యాదైత్యునికి మృత్యువుఁదెచ్చువాఁడు యోచింపకుఁడు పొండు.

(ఇంద్ర-బృహ)

సీ॥ దండంబుశార్ఙ్గకోదండోగ్రకాండప్రకాండ
ఖండితదైత్యకాండనీకు।
జోహారుమదగజ ద్రోహోహావగ్రాహ
గ్రాహచ్ఛిదావహోత్సాహనీకు।
వందనంబరవింద మందిరామందర
త్సుందరోరస్థలాళిందనీకు।
జేజేహరాజాదిరాజీవపూజాస
మాజోచితాంఘ్రిపంకేజనీకు।
తే॥గీ॥ బహునమస్కారములు చక్రపాణినీకు।
నైకసాష్టాంగములు జగన్నాథనీకుఁ;
బ్రాంజలిశతములు సురసార్వభౌమునీకు।
ననంతసేవాంజలులు సదానందనీకు॥

(నిష్క్ర

ద్వితీయాంకము-తురీయరంగము.

హిరణ్యకశిపునియిల్లు.

[ప్రహ్లాదుఁడు రెండేండ్లవాఁడై తొట్లయందు పండుకొనియుండును. ప్రహ్లాదుని నాడించుకొనుచు లీలావతి.]

(అనుబంధము 8.)

లీలా—(బాలునిముద్దాడి తొట్లయందుంచి)

(అనుబంధము 9.)

(తొట్లయందుంచి నిద్రపుచ్చి నిష్క్రమము.)

[ప్ర: హిరణ్యకశిపుఁడు.]

హిరణ్య—అయ్యా! ప్రహ్లాదా! నిద్రించుచున్నావా? చిన్నపాపఁడ వెంతముద్దులాఁడవు. (ముద్దాడును)

ప్రహ్లాద—నారాయణ! నారాయణ!

హిరణ్య—ఛీ! ఏమిది? ఇట్లుకలువరించుచున్నాఁడు? ఈరెండేండ్లబాలునికిఁ బ్రహ్లాదునికి నారాయణశబ్దమెట్లు పట్టువడియె? (లేపి, ఎత్తుకొని) కుమారా! ఏమంటి వయ్యా?

ప్రహ్లాద—అమ్మ! అమ్మ!

హిరణ్య—అమ్మవచ్చుమన్నదిలెమ్ము పిలిచెదను. నీవేమిభయపడితివా, అట్లుకలువరించితివి?

ప్రహ్లాద—ఊఁ! ఊఁ!

హిరణ్య—ఏమిచూచితివయ్యా? ఎట్లుకనుఁబడియె?

ప్రహ్లాద—ఏమిలేదే!

హిరణ్య—అయ్యా! నీవుకలఁగంటివో యెప్పుడోకానియేదోయొక దుశ్శబ్దమును బలికితివి.

ప్రహ్లాద—ఏమంటిని?

హిరణ్య—ఏమోయంటివిలెమ్ము. ఇప్పుడేల? కుమారా! ఒక్కమాట. నీవెప్పుడైనకలఁ గాంచిభీతిఁజెందినపుడు నాపేరుహిరణ్యకశిపు “హిరణ్యకశిపూ”యని పల్కుము వేఱొక్కరిపేరెత్తకుము.

ప్రహ్లాద—ఊఁ.

హిరణ్య—అయ్యా! నీవెప్పుడైన నారాయణశబ్దమును వినియున్నావా? లేక నీకెవరైన చెప్పియున్నారా?

ప్రహ్లాద—నాకెవలు చెప్పల్యా దొందుపాతల్లువచ్చు.

హిరణ్య—ఈరెండేండ్ల యీడునకే పాటలునేర్చితివా ఎంతగట్టివాఁడవు? (ముద్దిడుకొని) ఏవీ యాపాటలు?

ప్రహ్లాద— (అనుబంధము 10)

హిరణ్య—(స్వ) వీనిచందముఁగన్న నాకెంతకంటగించుచున్నది వీనికిట్టిపాట లెవారు చెప్పియుందురు (ప్ర) కుమారా! మాయన్నా! యిట్టిపాటలింక మఱచిపొమ్ము

చం॥ తలఁపకుమన్నయీకరణిఁ దప్పుడుపాటలుపాడకన్నవే।
పలుకకుమన్నయీపలువ పాపఁపుఁబేరుల ముద్దుమాటలన్।
బలుకకుమన్ననాబలము చేఁబడిచచ్చినవైరివర్ణనల్।
సలుపకుమన్నదుర్జనుని సన్నుతి నిన్మనసార వేఁడెదన్॥

యివి లెప్పుడుపాటలు పోని మఱియొక్క పాటపాడుము

ప్రహ్లాద— (అనుబంధము 1.)

హిరణ్య—హా! హా! నేఁడేమి దుర్దినము! వీని తొక్కుపాటలకు సంతోషించవలయునా దుఃఖింపవలయునా! (ఆలింగనముచేసికొని) అయ్యా! యీపాటలింక పాడకుము ఇఁకొకసారి నాయెదుట ననకుము ఎవరుచెప్పిరయ్యా యీపాటలు? కు

ప్రహ్లాద—ఓంబాల్యా

హిరణ్య అటులనినివి నీ ... గట్టిగాడెవు?

ప్రహ్లాద అమ్మా! అమ్మా (అని యేడ్చును)

హిరణ్య—పోదమురెమ్మా మీ యమ్మయొద్దకు (నిష్క్ర)

ద్వితీయాంకము-పంచమరంగము.



హిరణ్యకశిపునగరు.

[లీలావతి యొక ప్రక్కన హిరణ్యకశిపుఁడొక ప్రక్కనఁగూర్చుండియుండి.]

హిరణ్య—తరుణీ! ఇదియేనాదుఃఖము.

లీలా—పసిబిడ్డ. వాఁడేమెఱుఁగు? కొంచెముబుద్ధివచ్చినపిదప నుపదేశింపవచ్చును.

హిరణ్య—నాకేమియుఁ దోఁచకున్నది.

ఇరువురు—(పండుకొందురు)

[ప్ర: 3, 4 ఏండ్లప్రహ్లాదుఁడు]

ప్రహ్లాద—అమ్మా! అమ్మా! నాకుఁబాలిచ్చెదనంటివే? ఇయ్యవా? నిద్రపోయెగదా!

(అనుబంధము 12)

హిరణ్య—అయ్యా!. ఏమిపాటపాడితివి?


ప్రహ్లాద—ఏమిపాడితిని?

హిరణ్య—ఏమోస్మరణ మనియంటివే?

ప్రహ్లాద—ఓహూ! అదియుండనీ, ఇదివినుము

(అనుబంధము 13)

హిరణ్య—(బాలునెత్తుకొని నోటిమూసి) (నిష్క్ర.)



శ్రీ

ప్రహ్లాద నాటకము

తృతీయాంకము-ప్రథమరంగము.

హిరణ్యకశిపు నగరు.

హిరణ్యకశిపుఁడుండును.

హిరణ్య—మా జేడులబాలుఁడు వీనిచరిత్రముఁజూచిన నాకేమియుఁ దోఁచకున్నది కదా! ఎందెందు నిట్టిపై పరీక్ష్యముండు నే? ఇందు కేమనవలయు? ఆదురాత్ముఁడగు నారాయణునిస్మరణ మొకనాఁడునుమానఁడు. చిన్నప్పటినుండి యిరువదియేండ్లన అకు హరిభక్తిలో మునిగినవారికైన నిన్ని హరికీర్తనలువచ్చియుండవు. తోడిబాలురతో నాడుకొననైనఁబోఁడు కూర్చుండియుండి యేమో తలఁచుకొన్నట్లాకాశముపైపునఁజూచి "శ్రీహరీ" యని కన్నీరునించును. పడుకపైఁబండుకొని ముద్దు మాటలాడుచు నట్టే కన్నుమూసుకొని మాటలాడక మాకు భయమ్ముకలిగించునట్లొక గడియసేపూరకుండి "నారాయణా" యని యట్లేలేచును.

సీ॥ ఆకసంబుననేమొ యట్టెతాఁదిలకించు
సరిమీఱియూరకసంతసించు।
మనసారనెవరినో కనినట్టెవచియించు
"శౌరీ"యనుచుఁ గన్నునీరునించుఁ।
బలుమాఱుహరినామములఁ బాడినటియించు
నెగరాడియాఅట నింతకాంచు।
ఘనమాటలొకటియు విననిభంగిఁ బరించు
నలువారసూర్ధకనవ్వునించు।
రాత్రియునుఁబవలును జాగరవమునమించు।
నెఱఁబవలురాత్రిఁ గొన్నాళ్ళునిద్రఁగాంచు।

మేలినిద్రనదోటునమేలుకాంచు ।
సుతునిమాదిరిఁగాంచ నద్భుతమునించు ॥

పలుకులు తొక్కుపలుకులైనను పాటలుమాత్రము వ్యాకృతభాషచే నిండియుండును. ఎవ్వరు వీనికీపాటలఁ జెప్పియుందురు ? వానిలోనొక్కటియైన నెందు నెవరు నింతకుముందెక్కడనువినినదికాదు. వీనికివియెక్కడపట్టువడియుండును? అదిగోనచ్చుచున్నాఁడు.

[ప్ర: ప్రహ్లాదుఁడు పాడుచు తాళము వేసికొనుచు].

(అనుబంధము 14.)

హిరణ్య—(ఆలింగనముచేసికొని ముద్దాడి.) అయ్యా ! నీముద్దుపాటలు విన్నమఱియొకసారివిన నపేక్షకలుగుచున్నదికాని వానిలోనియర్థముకడు దుష్టమైనది. ఆమాట నోటనైన నుడువరాదు ఇట్టిపాటలెక్కడ నేర్చితివి ? ఇంకవాని విడిచిపెట్టుము. నామాటవినుము నీవట్టిపాటలు పాడుటవలన నాగ్రహముఁజెంది యెన్నిమాఱులో నిన్నుఁగొట్టవలయునని యుంకించితిని కానినీముద్దుమోము చూచుటవలనను నీజిలిబిలిపలుకులు వినుటవలనను దండింపలేకపోయితి కుమారా ! ఆదుష్టపుపాటలు చాలింపుము.

ప్రహ్లాద—పాటబాగున్నదయ్యా. స్వామికిఁజోతచేసి పాడుచున్నాను. ఇదివినుము.

(అనుబంధము 15.)

హిరణ్య—(స్వ) నాగ్రహచారమునకే మనవలయు ? ఏలయీచిన్నిపాపని కిట్టిదుర్బుద్ధి ? వీనికీపాడుపాట లెట్లలవడియుండును ? ఇదియెట్లుతప్పించవలయు ? (ప్ర) కుమారా ! నాచిన్నియన్నా ! నాముద్దులయ్యా నినువేఁడికొందు ఈపాటలువలన దుడుగుము మాయన్నవుగా ? ఇంకొకసారి యిట్టిపాటలు పాడకుము

ప్రహ్లాద—ఆపాటవద్దా ! ఇంకొక పాటపాడెదను. (అని పాటపాడఁబ్రారంభింపఁగా)

హిరణ్య—(చెవులుమూసుకొని ప్రహ్లాదుని నోరుమూసి) వలదయ్య వలదయ్య యీపాటలు దీనియర్థము నీవెఱుఁగవు. ఆపాటలలో చెప్పఁబడినవాఁడు దురాత్ముఁడు. మనకులములోఁ బుట్టినవారెవరును వాని పేరైనఁ దలఁపరాదు

ప్రహ్లాద—(పాట మఱియొక్కచరణము పాడినప్పుడు)

హిరణ్య—ఓరీ ! సేవకా ! (ప్ర సేవకుఁడు) నీవీక్షణమునఁబోయి యాచార్యులవారి నిందుదయచేసి రమ్మనుము,

సేవక—చిత్తము. (నిష్క్ర.)

హిరణ్య—ఇంకచెప్పవుగా ఆపాటలు.

ప్రహ్లాద—అదిపోనీ! వేఱేపాటచెప్పెదను.

[ప్ర. శుక్రాచార్యుఁడు.]

హిరణ్య—(నమస్కరించును)

శుక్ర—రాక్షసేంద్రా! ఏల నీసేవకుఁడు కడుసంభ్రమమున ననుఁ బిలుచుకొనివచ్చె?

హిరణ్య—గురుసత్తమా! నేనిదివరకు నీతో వచించియుండలేదా యీప్రహ్లాదుని విచారము?

శుక్ర—ఓహో! వీనిహరికీర్తనలవిషయమా? ఇప్పుడు వీనికెన్నియేండ్లు?

హిరణ్య—ఇఁక నయిదుదినములకు నాల్గవయేడు పడనున్నది

శుక్ర—పోనీ! ఇంక నొక్కసంవత్సరమేకదా తరువాత వానికి సరియైనవిద్య చెప్పించితిమేని యీబుద్ధిజాడ్యము తానేకుదరఁగలదు.

హిరణ్య—ఆచార్యా! అదియట్లుండుగాక. వీనినోట సాధారణముగా నూతారుకీర్తనలు నేవినియున్నాను అదియెవరు రచియించినదియో తెలియకున్నది దారుణభంగినాయాజ్ఞ కలిగియుండుటచే నారాష్ట్రములోని వారొక్కరును రచియించియుండరుగదా? ఇంకబాలునికన్ననో మాటలువచ్చియు రానిస్థానమునన్నది. పాటలోని సాహిత్యమంబమాధీకరీతి రాజిల్లుచున్నది ఈచిన్నిపాపఁడు వానిరచియించియుండఁడుగదా? నీకిదియెట్లుపడియెరాయని నేనడుగనెందోవినియున్నానని చెప్పె వీఁడెక్కడవినియుండును? కడుచిత్రముగానున్నది అర్థములరచనావిశేషమునద్భుతముగానున్నది నూతనభక్తి విలసిల్లుచున్నది ఇది చిత్రమైనది నీవేమైననూహింపఁగలవా?

శుక్ర—ఇదినాకునుఁ జిత్రముగాఁ దోఁచుచున్నది ఇప్పుడేల వానియిచ్చచొప్పునఁ బోనిమ్ము అయిదేఁడుయేడు రానిమ్ము

ప్రహ్లాద—(పాడుకొనుచు)

(నిష్క్ర.)

తృతీయాంకము—ద్వితీయరంగము.

హిరణ్యకశిపు నగరు.

[నాల్గు సంవత్సరముల ప్రహ్లాదుఁడు పండుకొనియుండును.
ప్రక్కన హిరణ్యకశిపుఁడు లీలావతియుందురు.]

లీలావతి—నాథా! ఇందుకేల యింతయోచింపవలయు? ఏమో పసివాఁడు. ఎట్లెట్లో వానికి బుద్ధిమాంద్యమి యున్నది కొంచెము బుద్ధిగలిగినపిదప నాపిచ్చి తీఱకుండునా?

హిరణ్య—అదికాదు. నాకుఁగల యాశ్చర్య మేమన్న నెందెందును నేను వినని కీర్తనలు పాడుచున్నాఁడే యనియే వీనికవి యెట్లు వచ్చియున్నవి?

లీలా—ఔను అది నాకును జిత్రముగా నే తోఁచుచున్నది

ప్రహ్లాద—(నిద్రలో) రమారమణా! ఇప్పుడునాకెంత యానందముగానున్నది?

హిరణ్య—చూచితివే లీలావతీ! కలయందును కలవరించుచున్నాఁడు వీనికేమి కనుపించుచుండవచ్చును? నేను జయింపఁబోయియుండిన కాలమున కానరాకున్న విష్ణుడు స్మృతిఁజెందియుండి వీనికి భూతమై పట్టియుండునా? వానిఁజూచినట్లే మాటలాడుచున్నాఁడే!

ప్రహ్లాద—(నిద్రలోనుండిలేచి యట్లే కన్నులుమూసికొని పాట పాడును)

(అనుబంధము 16)

హిరణ్య—చూచితివే లీలోదరీ! వీనికీ వాద్యము మించిపోవుచువచ్చె అదియట్లుండ వింతైనసొంపారు గానము వీనికెట్లబ్బె

లీలావతి—ఈపాట నేనెక్కడనో వినియున్నాను. (జ్ఞాపకముఁజేసికొనుట నభినయించి) ఆహా! తెలిసెను. నేనా నారదఋషి యాశ్రమమందుండు కాలమున నా గర్భమందుండఁ బాటలోనిపల్లవియని నల్లగాను నేవినియుంటిను జ్ఞాపకమునకువచ్చె.

హిరణ్య—అదివీనికెట్లుపడియుండును భూతచికిత్సకులరానించి చికిత్సచేయించినఁగాని నా కూరటగలుగదు.

లీలా—కానిమ్ము (అని ప్రహ్లాదుని నాలింగనముఁజేసికొని) బాలకా! ఏమిట్లుపిచ్చిపట్టిన చందమునఁజేసెదవు? నీ నిద్రయేమి? నీపాటయేమి అయ్యో! నీకెట్లుకనుపించుచున్నది?

ఆ॥వె॥ అన్న యిందు రార చిన్ని పాపఁడ రార
నీవిధంబు వెలుఁగు నించెమాకు।
నిద్రపోవు టేమి నీపాటయేమినీ
కరణియేమి యెట్లు కానిపించె॥

ప్రహ్లాద—("మానసంబున" అనుపాట ఒక పల్లవియని) ఈ పాట పాడితినా?

లీలావ—అది కాదు. వేఱొక్కటి.

ప్రహ్లాద—అయిన నీ పాటవినుము. ఎంతబాగుగానున్నదో? (అనిమఱియొకపాట పాడును.)

(అనుబంధము 17.)

హిరణ్య—ఇదిభూతవిధియే-కుమారా! ఈ పాటలన్నిఁటిని మఱచిపొమ్ము.

ప్రహ్లాద—మఱచుటయన్న నేమి?

హిరణ్య—అవి లేవనియు, లేకనీ వెఱుఁగవనియు లేకనీకు రావనియుననుకొనుట.

ప్రహ్లాద—అయ్యా! ఉన్నవి లేవని యెట్లనుకొందు? వచ్చినవి రావని యెట్లనుకొందు?

హిరణ్య—కుమారా! అవియింకను కొనకుము అవిపాడితివేని నినుఁగొట్టెదనుసుమా!

ప్రహ్లాద—(ఏడ్చుట నభినయించి) ఏలకొట్టెదవయ్యా! నేనేమి చేసితిని?

హిరణ్య—(ప్రహ్లాదునాలింగనము చేసికొని) ఏడ్వకుమా మాయన్నా! ఏడ్వకుమా! నియట్టిబంగారు కొండను నేను కొట్టెదునా? ఊరకి యట్లంటిగాక. నిన్నేమియు కొట్టను ఇంకకొన్ని మాసములలో నీ కైదవ యేడు పడఁగలదు. అప్పుడొజ్జలచే నీకు మంచి విద్యఁజెప్పించెదను అప్పుడవియన్నియు మఱచిపోఁగలవు ఏడ్వకుమా (అని ముద్దాడును) (నిష్క్ర—)

తృతీయాంకము-తృతీయరంగము

పాఠశాల.

[ప్ర-బాలుర-ప్రహ్లాదుఁడు-చండుఁడు- అమర్కుఁడు

చండుఁడు—ప్రహ్లాదా! నేచెప్పినట్లేల చెప్పవు? నీతండ్రియే యిప్పుడు జగత్కర్తయు జగత్పాలకుఁడునయియున్నాఁడు కావున నతనిని స్మరించియే ముందువిద్య నభ్యసింపవలయు ననుము. "ఓం హిరణ్యకశిపవేనమః".

ప్రహ్లాద—అయ్యా! అన్నియుఁ దెలిసిన నీవేయిట్లాడిన నెట్లు? నాతండ్రి జగత్కర్తయు జగత్పాలకుఁడునవునా? అతఁడు నాకు కర్తయగుటచే నతనికాళ్ళంటి జోతచేతుఁగాక విద్యక్తై ముందుముందతని నుతించుట సరియా? "ఓన్నమో నారాయణాయ" యనిగేసే నేస్మరించెద.

చండ—ఆమాట గూయమము. నీతండ్రి నినుఁజంపివైచును. ముందుపాఠములు కానిమ్ము (అనిపాఠముఁ జెప్పును.)

చండ—ఇప్పుడైననను. "ఓం హిరణ్యకశిప వేనమః."

ప్రహ్లా—"ఓంనమోనారాయణాయనమః."

అమర్క—(ప్రహ్లాదునిఁ జంపఁగొట్టి) దుర్మార్గుఁడా! నీకింత యవిధేయతయా? బాలకులారా! మీకుభోజనమునకువేళయాయె. మీరెల్లరు వెడలిపొండు. ఓరీ ప్రహ్లాదా! "ఓంహిరణ్యకశిపవేనమః"యని నీవనువఱకు నీవిక్కడ నేయుండవలయు కూడులేక చావవలయు. ఏమో, బాలుఁడవని కొన్నినాళ్ళు పోవనిచ్చిన నీకింత తలపొగరు గలిగెనా? బాలకులారా! పొండు.

(బాలకులు నిష్క్రమింతురు.)

చండ—ఏమి? మేము చెప్పినమాట చెప్పుదువా లేదా?

ప్రహ్లాద—మీకు మారుపలుకఁగలనా? పాఠముల మీరు చెప్పినదంతయు నేర్చుకొనుచున్నానే.

అమర్కుడు—ఇట్లుండవలయు బుద్ధిమంతుల లక్షణము. అనుము "ఓన్నమో హిరణ్యకశిపవే!"

ప్రహ్లాద—"ఓన్నమో నారాయణాయ"

చండుడు—పేలుగాక్కి. ఇటుగాదు నీకు శాస్తి. పడియుండు మిందు మేముచెప్పినమాట యనుటవఱకు నీకు కూడులేదను కొనుము. (అని అమర్కునితో నిష్క్ర.)

ప్రహ్లాద—అయ్యో! వీరెంతతెలివిలేనివారు? నాతండ్రియేదైనమనుచున్నారె? లేకున్న కూడులేక చంపెదమనుచున్నారే నారాయణా! శ్రీహరీ! నిభక్తినాకొక్కటి కలిగియుండ నాకన్నము వేఁడకావలయునా? ఈ చండామర్కుల వంటివారు నన్నుఁజంపుపారలా? వారితెలివియింతేయున్నది పరమేశా! లక్ష్మీవల్లభా! ఏదీ నాకుఁగాన్పింపుము ఆహా కనుపించితివా? భళిరే భళిరే (అని గంతులు వేయుచు) దేవా ఏలమరల మఱుఁగయ్యెదవు! పోకుము పోకుము నీవు పోయిన నాకుసుఖముగలుగు. (అనిపాటపాడుచుండ).

(అనుబంధము 18.)

(పునః ప్రవేశము. చండుఁడు, అమర్కుఁడు. దూరమున.)

చండుఁడు—అమర్కా! చూచితివే యీ బాలుని హరిభక్తియెంత దృఢమైన దనవలయును? ఆకలియనిద్రయైన ననకున్నాఁడే రక్షోవల్లభుని కెట్టికుమారుఁడు పుట్టెను. వీనికీనారాయణ స్మరణ విడిపింపుమని శుక్రాచార్యుఁడు నియమించెఁగదా? ఖిగుపించుట్లుండగా స్మరణముదురుచు వచ్చెనే?

అమర్క—ఓరిచండా! మనమూరక యీ బాలునికాకలి గలిగించిన నేమి ప్రయోజనము? తుదకు ప్రభువునకు కోపము వచ్చునో యేమో? వాని హరి స్మరణవానికే యుండుఁగాక. కూడులేక చంపిన నేమి ప్రయోజనము? ఇంటికిఁబిలుచుకొని పోదమురమ్ము. (అని ప్రహ్లాదుని యొద్దకు వచ్చి) ప్రహ్లాదా!

ప్రహ్లాద—స్వామీ! వచ్చితిరా! మా శ్రీహరినిఁ జూచితిరా? కనిపించినట్టే కనిపించి నాకు కానరాకఁబోయెనే. అయ్యో! పిలుపుఁడు నాకుఁ జూపుఁడు.

చండుడు—కానిమ్ము మీ శ్రీహరి గోహరి పోదము రమ్ము.

(అని పిలుచుకొనిపోదురు.)

తృతీయాంకము-తురీయరంగము.

హిరణ్యకశిపునగరు.

[ప్ర. హిరణ్యకశిపుఁడు-లీలావతి.]

లీలావతి—నాథా! నాకు కుమారుఁజూడ బుద్ధిపుట్టుచున్నది దాదాపున నాలుగు నెల లాయెనే వానిఁజూచి భుజింపఁబెట్టక, తలయంటక నిద్రపోయక ముద్దాడక

ఉ॥ ఆరయనాలు నేఁడు నెలలాయెఁగదా మనపట్టి విద్యకై ।
నేఁడు నొజ్జలొద్దకును నిచ్చలపున్మదిపోయె నొంటిగా ।
నేరపినిచ్చెనో చదువునెట్లు గ్రహించెనో హీనకేతునిన్ ।
గేరెడు నాకుమారుఁ దిలకింపఁగ నాకుమనంబు గల్గెడిన్ ॥

హిరణ్య—కామినీ! నాకునన్నే చూడ బుద్ధికలుగుచున్నది. వానిచూడకుండుటకు నాకేమిపగయా? ఇంటికి వచ్చుచుండినవానికి భయముకలుగదనియు వానికిఁబట్టిన డిన దుర్మతము మానదనియు నూహించి గురుకులవాసమే యొనర్చి భోజనమజ్జనాదులకు సయితమందే యుండిన మేలుకలుగఁగలదని కదా వాని శుక్రకుమారుల కప్పగించి యిన్నినాళ్ళయింటి? సేవకా! నీవీక్షణమునఁ బోయి చండామర్కులను నాకుమారునిఁబిలుచుకొని రమ్మని చెప్పుము

సేవక—చిత్తము. (అని నిష్క్ర.)

హిరణ్య—అఱుమాసములకు ముందే చక్కఁగ విద్యనేర్చియుండె. ఇప్పుడక్కడనే యుండినందున నింకను విద్యాధికుఁడైయుండును. ఆపేరు పిలువరాని పలుగాకిని మాత్రము స్మరింపకయుండెనా యెంతయో విద్వాంసుఁడనిపించుకొనుచుండె అదే యందెల చప్పుడు వినిపించుచున్నది వచ్చుచున్నాఁడు కాఁబోలు.

[ప్ర. చండామర్కులు ప్రహ్లాదునితో ప్రవేశన.]

చండుఁడు. ఉ॥ "త్రిప్పకుమన్న మామతముదీర్ఘములైన త్రివర్గపాఠముల్
దప్పకుమన్న నేఁడుమన దైత్యప రేంద్రుని మ్రోలమేముము।
జెప్పినపాఠముల్ వదలిచెప్పకుమన్న విరోధిశాస్త్రముల్।
విప్పకు మన్నదుష్టమగు విష్ణుచరిత్రకతార్థజాలముల్ ॥"

అయ్యా! ప్రహ్లాదా! నిన్ను వేఁడికొందుము మేముచెప్పినపాఠములన్నియుఁ జక్కగ వచింపుము అడిగిన మాటకుత్తరమిమ్ము ఆవిష్ణుని ప్రస్తావన మాత్రము నితండ్రి యెదుట నెత్తకుండ మమ్మనుగ్రహింపుమా!

హిరణ్య—(ప్రహ్లాదుని సమీపించి యాలింగనముఁ జేసికొని పీఠముపైకిఁబోవును)

లీలావతి—(ప్రహ్లాదుని కౌఁగిలించి ముద్దాడును)

హిరణ్య—(ప్రహ్లాదుని లెనతొడపైఁ గూర్చుండఁ బెట్టుకొని.)

శా॥ "చోద్యంబియ్యెడి నింతకాలమరి గొర్లె శోధించియేమేమి సం।
వేద్యాంశంబులు నెప్పిరో గురువులో వెంటంబరింపెంచిరో
విద్యాసారమెఱుంగఁగోరెద షట్పద్విజ్ఞాతశాస్త్రంబులో
బద్యంబొక్కటి నెప్పి, సార్థముగఁదాత్పర్యంబు భాషింపుమా॥"

ప్రహ్లాద—"కం॥ చదివించిరి నను గురువులు ।
చదివితి ధర్మార్థముఖర శాస్త్రంబులు నేఁ ।
జదివినవి గలవు పెక్కులు ।
చదువులలో మర్మమెల్లఁ జదివితిఁ దండ్రీ॥"

కం॥ కడివెడు పెరుఁగుచిలికి వ ।
ట్టెడు వెన్నఁ వెలికి దీయురీవిని నేనే ।
క్కడు వేద శాస్త్రములలోఁ
బడసితి సారంబు దనుజపాలక చంద్రా॥

హిరణ్య—అయ్యా! చదువులలోని మర్మముఁ దెలిసితివా? నాకెంత సంతోషము. నీతోడి బాలురెల్ల మహానీతి విదులైయున్నారని విని నీకొఱకై యెంతో యెదురు చూచితి.

శా॥ "నిన్నుఁ మెచ్చరు నీతిసారగరిమన్ నీతోడి దైత్యార్భకుల్ ।
కన్నారన్నిరుఁజెప్ప నేర్తురుగదా గ్రంథార్థముల్ దక్షులై ।
యన్నా యెన్నఁడు నీవు నీతిమతి వాదించున్ మహావాంఛతో ।
నున్నాడన్నను గన్నతండ్రి ఫవదీ యోత్కర్షమున్ జూపవే ॥"

కుమారకా! శాస్త్రములలో సారముఁబడసితినంటివే? ఏదీనీసారము?

ప్రహ్లాద—

కం॥ శారీరకాంతివిజభవసారము భక్త్యావనైకచాతుర్య దయా ।
సారముఖరభీకర భుజసారము, హరితత్వమొకటె సారము తండ్రీ ॥

హిరణ్య—(ఆశ్చర్యమునొందించి) అయ్యా! కుమారకా ఇదియేమిచదువు? ఏమి సారము? అగురుబోత్తుల్లడిగు ఒకినియేల స్మరించెదవు?

శా॥ "నాకున్ జూపఁగఁజో ద్యముఘ్నుఁడిఁగదా నాతండ్రియోబుద్ధితా ।
నీకున్ లోపలఁబోఁ వెనో పగలుదుర్నీతుల్ హరింపించిరో ।
యేకాంతంబున భార్గవుల్ పలికిరో యీబాలవ శ్రేణికిన్ ।
వైకుంఠుండుగృతాసురాధుఁడతనిన్ వర్ణింపనీ కేటికిన్ ॥"

ప్రహ్లాద—అయ్యా! అదియంతయు దైవాయత్తము. మాధవమనోహార చరణములపై భక్తి మైనెలకొనియున్న మానసము దేవాంతర ప్రసక్తికిఁ బూనునే?

సీ॥ మందారమకరంద మాధుర్యమునఁ దేలు
మధుపంబుపోవునే మదనములకు।
నిర్మలమందాకినీవీచికలఁదూఁగు
రాయంచజనునెతరంగిణులకు।
లలితరసాలపల్లవఖాదియై చొక్కు
కోయిలసేరునే కుటజములకు।
పూర్ణేందుచంద్రికా స్ఫురితచకోరకం
బరుగునే సాంద్రనీహారములకు॥

తే॥ గీ॥ నంబుజోదర దివ్యపాదారవింద
చింతనామృత పానవిశేషమత్త
చిత్తమేరీతి నితరుఁ జేరనేర్చు
వినుతసద్గుణశీలయో, దనుజపాల॥"

హిరణ్య—శుక్రకుమారులారా! ఇదియామీరు చెప్పినచదువు?

చ॥ "పటుతరనీతిశాస్త్ర చయపారగుఁ జేసెదనంచు బాలునిఁ।
వటుగొనిపోయివానికిఁవనర్థములైనవిరోధిశాస్త్రముల్।
గుటిలతఁజెప్పినాఁడవు భృగుప్రవరుండవటంచు నమ్మితిన్।
గటకట బ్రాహ్మణాకృతివిగాక యథార్థపుబ్రాహ్మణుండవే॥"

చండుడు—(చేతుల జోడించి)

ఉ॥ "చెప్పులు లవ్వమాపలనదాన సనాథవిరోధిశాస్త్రముల్
జెప్పమకూరికుఱైనఁ గలుఁజెప్పగ నీచరణంబులాన సు।
మ్మెప్పుడు నీకుమారకునకు నింతయునైజమనీష యెవ్వగన్।
జెప్పెడిపాటిగాదు ప్రతిచింతఁ దలంపుము మాటలేటికిన్॥"

అమర్క—కం॥ "మిత్రులము, పురోహితులము।
పాత్రులమేమదియుగాక భార్గవులమునీ।
పుత్రునికటువలెఁ జెప్పఁగ।
శత్రులమే మేముదైత్య చంద్రానీకుఁడా॥

ప్రహ్లాద—అయ్యా! వారినేల కోపగించెదు? పూర్వజన్మ సుకృత పరిపాకమునఁగాక హరిపూజా పుణ్యము లభించునా? అదియొకరు చెప్పినవచ్చునా?

ఉ॥ "అచ్చపుఁజీఁకటింబడి గృహవ్రతులై విషయప్రమత్తులై।
చచ్చుచుఁ బుట్టుచుఁ మరలఁ జర్వితచర్వణులైనవారికిఁ।
జెచ్చెరఁ బుట్టునే పరులు సెప్పిననైన నిజేచ్ఛనైననే
మిచ్చిననైనఁగానలకు నేఁగిననైన హరిప్రబోధముల్॥"

హిరణ్య—కులనాశకా! నీ వింకొకసారి వాని పేరెత్తిన నినుఁజంపి వైచెద.

ప్రహ్లాద—తండ్రీ! ఆపేరెత్తవలయునన్న నాయత్నమా? ఎత్తకుండుటకు నాకు సాధ్యమా?

(అనుబంధము 19)

హిరణ్య—కులనాశకా! నీకింతకావరమా? (అని కత్తినెత్తి ప్రహ్లాదుఁ గొట్టఁబోవ.)

(అనుబంధము 19.)

లీలావ—(చేతులుపట్టుకొని) నాథా! నవు కోపగించుట కీబాలుఁ డెంతటి వాఁడు? పిచ్చుకపై బ్రహ్మాస్త్రమన్న విధానమగుఁగదా?

చండ—మహాప్రభువా! క్రోధముజ్జగింపుము

కం॥ "నీపాపనిఁజదివింతుము। నీపాదములాన నింకనిపుణతతోడఁ।
గోపింతుముదండింతుము।కోపింపకుమయ్యదనుజకుంజరపట్టిఁ."

హిరణ్య—ఇంక చాలింపుడు. మీచదువులింకేమియు నలదు వెడలిపొండు.

చండ
అమర్క } చిత్తము. నిష్క్ర

హిరణ్య—బాలకా! నీవిదుష్టమతిము మానుదువా లెదా!

సీ॥ "అస్మదీయుంబగుసా దేశమునఁగాని
మిక్కిలిరవి మింటమెఱయవెఱచు।
నన్నికాలములందు ననుకూలుఁడైకాని,
విచ్చలవిడిగాలివీవవెఱచు।
మత్ప్రతాపానలమందీ కృతార్చియై
విద్వేషమున నగ్నివెలుఁగవెఱచు।
నతితీక్ష్ణమైననాయాజ్ఞనుల్లంఘించి,
శమనుండుప్రాణులఁ జంపవెఱచు।
తే॥ గీ॥ నింద్రుఁడాదల నామ్రోలనెత్తవెఱచు
నమరకిన్నర గంధర్వయక్షవిహగ।
నాగవిద్యాధరావలి నాకువెఱచు
నేలవెఱవవ పలువనీకెవరుదిక్కు॥"

ఎవఁడున్నాఁడురాఁక దిక్కు?

ప్రహ్లాద—అయ్యా! నీవిట్లడుగనే నేమనివచింతు?

కం॥ "బలయుతులకు దుర్బలులకు।
బలమెవ్వఁడునీకు నాకు బ్రహ్మాదులకున్।
బలిమెవ్వఁడు ప్రాణులకును।
బలమెవ్వండట్టి హరియెబలమగుఁదండ్రీ॥"

హిరణ్య—ఇంతయ్యు నేదుష్టమతము మానవా? తరుణీ యింక నేను సహింపఁజాలను కొడుకగుఁగాక ఎవఁడైన నగునెగాక. నావిరోధిపక్షమవలంబించినవాని మన నివ్వను. ఒకగడియ విని కవకాశమిచ్చితి కొడుకే నీకుఁగానలయునన్నఁ జక్కగనుపదేశమొనర్చి దుష్టమార్గమునుండి త్రిప్పుము

(అనుబంధము 20.).

బ్రదికియే యుండవలయునని వీఁడిచ్ఛయించునేని వీఁడీదుర్బుద్ధి వీడువాఁడు నే మరలివచ్చెద. (నిష్క్రమించు)

లీలా—అనఁగుపట్టీ! చూచితివా? నీ జనకుఁడెంతకనలియున్నాఁడు? ఏలయాతనికిఁ గ్రోధము జనించుభంగినాచరించెదవు? జనకాజ్ఞయవశ్యము పాలింపఁదగినదికదా?

కుమారా! తండ్రిని తిరస్కరించుట పాడిగాదు అతఁడు దుష్టమార్గమన్న దానిని నీ వేలవిడువరాదు?

ప్రహ్లాద—అమ్మా! లోకరక్షకుని జగదీశుని రమావల్లభుని స్తుతియొనర్చుట దుష్ట కార్యమా?

లీలా—అయ్యో! దుష్టకార్యముకాదనియే యనుకొనుము. తండ్రికోరకైన నదిమాన వచ్చుఁగదా?

ప్రహ్లాద—సత్యమే? నాయట్టిబాలుని మనసునకు సయిశము తరణో పాయముగలి గించు సత్కార్యము దుష్కార్యమన్నఁ దండ్రియైన నేమి? అదివినవచ్చునా? ఇందునఁ బిత్రాజ్ఞోల్లంఘనా పాపము గలుగునా?

లీలా—అన్నా పోవనిమ్ము నీవు సత్కార్యమేయని యంటివిగదా? దాని విడువకున్న మానె నీ మనసున నీవు నుతించుకొనుము. వెలికిఁజెప్పి తండ్రిమనసున కేల యసం తృప్తిగలిగింపవలయు?

ప్రహ్లాద—అమ్మా! నాకేమి భయము? ఆ శ్రీవల్లభుని పాదసేవ మనోవాక్కర్మములనే నొర్చునుండ మనసునఁ దాఁచనేల?

లీలా—అయ్యో! కుమారా! నీ తండ్రినిను శిక్షింతు సంహరింతునని చెప్పలేదా? అట్టి క్రోధమునకేల యవకాశ మీ వలయు?

ప్రహ్లాద—అమ్మరో! నీ వాడునది భ్రాంతికదా? ఈ లోకమున నొకరుశిక్షించువారు న్నారా? అన్ని శిక్షలకు మాధవుఁడేగదాకర్త? అతని యాజ్ఞలేక నొకరి నొకరు శిక్షించువారలా?

లీలా—పుత్రా! నీ కేమి గుణముపుట్టినదియో? ఈ యాడునకే నీకుఁగల దైవభక్తికి సంతసింపవలయుట మాని దానికకొఁగిల ఫల్గమునకై దుఃఖింపవలసి వచ్చెఁగదా? మాయన్నా! విడువుమీ మతిము

(అనుబంధము 21.)

ఏ జనకుఁడు జగమునంతియు గెలిచి స్వాధీనమ్మొందుంచుకొని జగదీశుఁడను జగ దీశుఁడును నతఁడేయై యున్నాఁడు అతని యెదుటఁ బ్రత్యుత్తర మిచ్చియొకఁడు బ్రతుకఁగలఁడా? అతని కొకరడ్డము రాఁగలవారలా? పట్టి నామాటవినుము ఎవరి కొఱకుఁగాకున్న నిన్నొక రంగుళమునఁ జెనకుటఁ జూడఁజాలని నాకొఱకైన నీపట్టు మానుము.

ప్రహ్లాద—తల్లీ ! ఈమాటనకుము. బ్రదుకఁజెరువుపదేశింపఁగల నీవు నాకిట్టుపదేశము సేయఁజనునే ? నీవేమైన నానప్పుమనుము శిరసావహించి యొనర్చెద. హరిభజనమానుట మాత్రము నాచేతఁగాని పని. నీకు నమస్కరింతు. నను మన్నింపుము. (అని కాళ్ళఁబడును.)

[పునః ప్ర॥ హిరణ్యకశిపుఁడు.]

హిరణ్య—ప్రియా ! ఈకుమారుఁడు తనదుర్బుద్ధి వదలినట్లున్నదే ? నిను మన్నింపఁగోరినట్లున్నదే ? ఇప్పుడు సంతసించితిని. [ప్రహ్లాదునెత్తికొని ముద్దాడి] కుమారా ! నీవుమాయన్నవుగా నిన్నెంతెంతో శిక్షింపవలయునని యెంచియుంటినే ? నీయసువుల హరింపఁదలఁచి యుంటినే ? కుమారా ! ఇంకఁ జేయవుగా హరిభజనము ?

ప్రహ్లాద—అయ్యా ! ఆభజనమానుట నాకుసాధ్యమా ? నాశరీరముతోఁ బుట్టినదికదా నాకా విష్ణుభక్తి ? నీవుగొప్పవాఁడవు ? జగమునంతయు స్వాధీనమందుంచుకొన్నవాఁడవు. నాకు తండ్రివి. పూజనీయుఁడవు నీమాట జవదాటకనే జరుపఁగోరుదు వేని హరిభజనము మాత్రము మానుమనకుము.

హిరణ్య—ఓరీదురాత్మా ! ఐననీ దుర్బుద్ధిమానవా ? చూడుము. మరలనేఁ దిప్పవాఁడనుగాను. కొడుకని చూచువాఁడనుగాను చంపింతునంటినా చంపింపకఁ దప్పను. ఇంకా భజనము మనోవాక్కర్మములమానితినని నాచరణములంటుము కాకున్న నీవు చచ్చితివను కొనుము.

ప్రహ్లాద—అయ్యా ! ననుఁజంపితివా మేలాయె. అందుకెక్లైన నోర్చుకొందుఁగాక రమావల్లభు భజనమాత్రమునీవేమన్నను మానను. ఆకంజాక్షునకు నమస్కరింపని శరీరమొక శరీరమా ? గాలినించిన తోలుతిత్తియగుఁగదా ! ఆవనజ లోచను నుతింపని నోరొక్కనోరా ?

సీ॥ కంజాక్షునకుఁగానికాయంబు కాయమే
పవనగుంభితచర్మభస్త్రిగాక
వైకుంఠుఁబొగడని వదనంబువదనమే
ఢమఢమధ్వనితోటిఢక్కిగాక
హరిపూజనములేని హస్తంబుహస్తమే
తరుశాఖనిర్మితదర్విగాక
కమలేశుఁజూడని కన్నులుగన్నులే
తనుకుడ్యజాలరంధ్రములుగాక

చక్రిచింతలేని జన్మంబుజన్మమే
తరళసలిల బుద్బుదంబుగాక
విష్ణుభక్తిలేనివిబుధుండువిబుధుఁడే
పాదయుగముతోడిపశువుగాక

హిరణ్య—దురాత్మా! మూయుమిఁకనీనోరు ఇంతకావరమా? నాకెదురుగ మాటలాడెదవే అయినచివా పాపాత్ముని స్తోత్రముసేయుట మానవు? మాటికి ముమ్మాటికి పచరించెద వదలవా? వదలవా? వదలవా?

(అనుబంధము 22)

నినునిక్కముగా సంహరింతు

ప్రహ్లాద—అయ్యో! ఏలయీమాటలు? లోకములనెల్ల పుట్టింపఁ, బెంప, సంహరింప వైకుంఠుఁడొకఁడు కర్తగాక నేను సంహరించెదనని యొకరు చెప్పుటకు సాధ్యమా? చావురావలసినవేళ చేరష్టము వచ్చినను వచ్చును రాఁగూడనివేళ నెందఱు సంహరింప నెంచినను రాదు.

హిరణ్య—ఆగుము. వాగకుము చెప్పుమొక కడమాట.

ప్రహ్లాద—ఇదియే నాకడమాట త్రికాలములయందును త్రికరణములయందునువిష్ణుచింతనమే నాతరణోపాయము

హిరణ్య—కానిమ్ము దురాత్మా! ఓరీసేవకా!

[ప్ర—సేవకుఁడు.]

నీవిక్షణమ యీ పాపాత్మునిఁగొనిపోయి కాలనాభాదిరాక్షసుల కొప్పగింపుము. వారితో నా యాజ్ఞవచింపుము ఆ పశ్చిమభాగమున దూరముననున్న యున్నత శైలమునకు వీనిఁగొనిపోయి శిఖరమునుండి క్రిందికిఁ బడునటుల దొరలింప నాజ్ఞయిచ్చినానని చెప్పుము నానందనుఁడనియు, సుకుమారుఁడనియుఁ దలఁచకుమనుము (అని ప్రహ్లాదునిఁ ద్రోయును)

సేవక—(ప్రహ్లాదుని యీడ్చుకొని నిష్క్ర)


లీలా—హా! నాథా! (అని చరణములపైఁ బడును)

హిరణ్య—భామామణీ! ఇంకనాశక్తిమీఱినది అట్టిదుష్కృత్యుఁడుండుటకంటె లేకుండుటే మేలు లెమ్ము లెమ్ము (అని లేవ నెత్తుచుండ)

(అవనిక దిగఁ జాఱును.)

శ్రీ

ప్రహ్లాదనాటకము



చతుర్థాంకము-ప్రథమ రంగము.

పర్వతభూమి.

[ప్ర: కాలనాభుఁడు వజ్రదంతుఁడు ప్రహ్లాదునితోఁ బర్వతశిఖరమున.]

కాలనాభ—ఓరీ! పితృద్రోహీ ఇదేమాకాజ్ఞయైయున్నది ఎఱుఁగుదువుగదా? ఇప్పుడైనను నీవాదుష్టచింతమానెదనని మాటయిచ్చితివా జగదీశునియొద్దకుఁబోయి మేము మన్నింపవేఁడుకొందుము ఏమందువు?

(అనుబంధము 23)

ప్రహ్లాద—నేనేమందును కృష్ణాయందును నారాయణాయందును కానిండు. మీయాజ్ఞనిర్వహింపుఁడు.

కాలనా—(వజ్రదంతునితో ప్రత్యేకముగా) ఓరీ! వీనికి నిద్రవేళవచ్చినది నిద్రపోయినప్పుడు మరుపాతి మొనర్చిపోదము.

వజ్ర—అవును అదియేమేలు

ప్రహ్లాద—(పాటపాడుచుఁ బండుకొనును).

(అనుబంధము 24)

కాలనా—వజ్రదంతా! నిద్రబోయినట్లున్నది. ఇంకమనపనిఁజేయుదమా?

వజ్ర—(ప్రహ్లాదునిఁజూచి) కాలనాభా! ఇంకను నిద్రపట్టినట్లులేదు కొంచెముతాళుదము. (ఇరువురు కొంచెముసేపునిలిచి ప్రహ్లాదునెత్తి యట్టెక్రిందవేయుదురు) (శబ్దముతో ప్రహ్లాదుఁడు క్రిందపడును)

ప్రహ్లాద—

(అనుబంధము 25.)

[ప్ర॰ నారదుఁడు]

నారద—భళీ! కుమారా! నీవుకడుధన్యుఁడవు ఆవిష్ణువునన్గ్రహము నీకుపరిపూర్ణము గాఁగలదు. ఉన్నతశైల శిఖరమునుండి పాతమొనర్చియు నించుకైనఁగందకుండ యున్నాఁడవే?

ప్రహ్లాద—మహాత్మా! నమస్కరించెద నీవెవ్వరవో నేనెఱుఁగను. ఐన నీ వీణా గానము వినగా నీవును హరిభక్త శిఖామణివని తెలియవచ్చెఁగాని నీ ధ్వనిమాత్ర మెందోకలలో విన్నట్లున్నది

నారద—కుమారా! నేనారదుఁడను మునిని.

ప్రహ్లాద—ఆహా! నీవా నారదుఁడవు? సాధారణముగా మానవులకంటి కగోచరుఁడవైన నిన్నుఁ గనుఁగొను మహాపుణ్యమెవరికి లభింపఁగలదు? మహాత్మా! ననుధన్యుఁ జేయఁగదా నీ విందేతెంచుట.

నారద—కుమారా! నిన్నుఁగాంచుటచే నాకునుధన్యతసిద్ధించె. హరిభక్తులను మముబోంట్లెల్ల నికు వెలుఁగుబట్టుటకైన నర్హులముగాఁజాలము. ఇదియంతయు నీపూర్వజన్మ సుకృతఫలము ఎవరుమాన్పినను నీకా రమేశుమీద భక్తిమానఁజాలదు దృఢభావమున నీ వతనిని నమ్మితివా యేకీడునురాదు

సీ॥ ఓబాలహరిభక్తయోగి నిన్నుఁజూడనా
స్వాంతంబునను నిండెసంతసంబు।
బరికింపఁగాఁబూర్వ భవపుణ్యఫల
మునగాకింతఘనభక్తి గలుగఁగలదె।
యీయీఁడునకేయున్న యీభక్తియెవరెం
తమాన్ప బూనినసైన మానఁగలదె।
వైష్ణవాగ్రణులలో వరమణివైయీడులే
కున్నవాఁడవే యోకుమార।

వసుధనినుబోలు భక్తులెవ్వారుగాని
తెలియనీవ్రాతమునకు దివియపట్టఁ
జాలువారమెయ్యెన్ని చండాలసైన
వేదహితపాదలోల ప్రహ్లాదబాల॥

చతుర్థాంకము-ద్వితీయరంగము.

నినుఁజూచుటకే నే వచ్చితి ఇక నేఁబోయివచ్చెద

ప్రహ్లాద—మునికుల తిలకా! ఎంతప్రాణముపై వచ్చినను హరిభజనము మానని పుణ్యము నాకుఁ గలదుగదా?

నారద—(ప్రహ్లాదునాలింగనముఁజేసి) బాలభక్తాగ్రేసరా! నీ వేమియు యోచింపకుము ఈ భక్తి నీకెన్నఁటికిని తప్పదు ఎవరెంతి కీడొనర్చినను నిన్నేమియు బాధింపఁజాలదు (నిష్క్ర)

చతుర్థాంకము-ద్వితీయరంగము.

హిరణ్యకశిపునగరు.

[లీలావతి మూర్ఛిల్లియుండును ప్రక్కనహిరణ్యకశిపుఁడు]

హిరణ్య—తరుణీమణీ! ఏమిచింతించి యేమిప్రయోజనము? ఇదియత్నములేనిపని ఊరకశోకముమానుము

లీలా—నాథా! బాలుఁడనియైన నించుకంత కరుణింపకఁ బోయితివే? ఎట్టిదుర్మతమ లవడినను సుతుని శిక్షింపవలయుఁ జక్కనిమార్గమునకుఁ దేవలయుఁగాక చంపఁబంపుదురే? అయ్యో! ఈవఱకు నాకుమార్గుఁడే మైయుండెడినో? వానివియోగదుఃఖముభరియించి నేమనఁగలనా?

సీ॥ రక్కసుల్బడద్రోయ రక్షింపరావె
మాతల్లియనుచున వ్వలచెనేమొ।
పైనుండిపడఁబోవ పడిదిక్కుదోపక
యమ్మాయనుచుఁజాల నలచెనేమొ।
మిగులనేరములేకఁ దెగటార్చెఁదండ్రి
బల్కారిరుండనుచు నాపకొనియె నేమొ।
తండ్రిచంపఁగబంపఁ దానడ్డపడదయ్యో
దల్లియంచనితల్ల డిల్లెనేమొ
యెట్టులున్నవాఁడొ యేమయినాఁడొనా।
• కకటవానిముద్దు మొకముఁజూచు।

భాగ్యమింక లేదా పాపని వేసెందు ।
వెదకుదానసెట్లు బ్రదుకుదాన ॥

ప్రాణేశా ! మన్నింపుము. నీసుతుని. పిలిపింపుము నీకులాభరణమును.

హిరణ్య—తన్వీ ! ఇదియేమిభ్రాంతినీకు ? వాఁడొకకొడుకని నీవుభావించెదవా ? నందనవనమున విషవృక్షము పుట్టినట్లు బుట్టినాఁడే ? ఇంతివిధేయుఁడు బ్రదికినసాకీర్తి యంతయుఁ పాలివోవదా ?

[ప్ర: కాలనాభుఁడు.]

కాలనా—దేవా ! మీయాజ్ఞతెఱంగున మీకుమారుని శైలశిఖరముపైఁగొనిపోయియందు నుండియాపైవుననున్న యగాధబిలమునఁ ద్రోసివచ్చితిమి.

హిరణ్య } హా ! కుమారా ! (యనిమూర్ఛ)
లీలా }

(అనుబంధము 26.)

లీలా—అయ్యో ! పుత్రా ! ఈయేడేండ్లు మాత్రము పెంచుటయేనాకు ఫలమా? నీకాపాడుహరిభజన మెట్లులవడియె ? నీజనకునికినీవేల శాత్రవుఁడవైతివి ? అయ్యో ! తనయా ! అంతయెత్తునుండి నీ వగాధకూపమునఁ బడునప్పుడమ్మాయని నన్నెంతి తలఁచితివో. ఎట్లుభరించితివో అయ్యయ్యో నేనెట్లుసహింతును ? నాథా ! నీ కించుకైన కరుణలేదయ్యో నే ? కన్నకుమారు వధింపఁబాల్పడితివే ?

హిరణ్య—హా ! కుమారా ! నినుఁబాసియేనెట్లు జీవింతు ? ననుతిరస్కరించుబుద్ధి నీకేల కలిగె ? ఏలయాదురాత్ముని స్మరించుటమాన వైతివి ? పాటలయర్థమునేఁ గింటగించినను నీ ముగ్ధపాటల మరల మరల వినగోరుయభిలాష జనించుచుండెనే నేనింకెవ్వరిపాటలవినఁగలను ? హా ! ప్రహ్లాదా (అని గట్టిగ నఱచును)

(లోపలధ్వని " అయ్యా ఇదేవచ్చితి " నని)

హిరణ్య—తన్వీ ! ఏమాశ్చర్యమిది ? మన కుమారుని ధ్వనివిన్నట్లాయె ? నాకేమైనను భ్రమయా ? నీకునట్లేవినఁబడెనా ?

లీలా—నాథా ! నాకును నిక్కముగా వినఁబడియె.

థ

[ప్ర ప్రహ్లాదుడు పాడుకొనుచు.]

(అనుబంధము 27.)

లీలా—(పోయిగట్టిగా నాలింగనము చేసుకొనును)

హిరణ్య—(కొంతసేపు దిగ్భ్రమమునభినయించి తర్వాత పోయిప్రహ్లాదు నెత్తికొని ముద్దాడి)

నాతనూజా! మరలనాకెట్లకు వచ్చితివా? ఇంకని దుర్మతము మానితివిగదా? అయ్యో క్రూరాత్ముఁడనైన నేను నకు శైలపాతశిక్ష విధించితినేయని ఏకాగ్రహము కలుగదుకదా? అయ్యో నీవెట్లు వచ్చితివి? ఆకూపమునుండి యెట్లు తప్పించుకొంటివి? మహోన్నతస్థానమునుండి క్రిందఁబడుట కెట్లోర్చితివి? నీవే తప్పివచ్చితివా లేక నావారలే నిన్నుఁద్రోయలేదా?

ప్రహ్లాద—అయ్యా! నీవారలునన్ను కూపమునఁద్రోసెదమనిరి ఎంతసేపు చూచినను ద్రోయరైరి. ఆశైలశిఖరముపై నిద్రించితి. ఇంతకు కొంతముందు నిద్రనుండి లేచితి. చూచెదకదా! ఎట్లోయీ పర్వతముక్రిందికి వచ్చియుంటి వారేత్రోసిరో నేనే పడితినో నేనెఱుంగ ఇట్లేవచ్చితి

హిరణ్య—కుమారా! మిక్కలి సంతసించితిని నాభాగ్యవిశేషమునఁగదా నీవుమరలివచ్చితివి. ఇంక పోయినదిపోవనిమ్ము నీకు పట్టువడియున్న దుష్టమతము మానుము. ఆకలుషాత్ముని పేరింక వుడువకుము మాయన్ననుఁజంపిన పాపాత్ముఁడుగదావాఁడు?

ప్రహ్లాద—జనకా! తననామస్మరణ చేయువారికలుషములు నాశనముసేయనున్న ప్రభావముగల యాయిందిరావల్లభుని నీవు కలుషాత్ముఁడంటివే? ఇందుకునేనెట్లోర్తును?

హిరణ్య—ఛీ దురాత్మా! మరలనీమాటచెప్పుటకా నీవువచ్చితివి? కలుషమతులగు నాభటులు నేచెప్పిన యాజ్ఞనిర్వహింపక నినుశైలమునుండిఁ బడఁద్రోయక స్వామి ద్రోహమొనర్చియున్నారు వారికిఁదగిన శిక్షయొసంగెద. అట్లుగాకున్న నీవుప్రాణములతో నిటువచ్చియుందువా? ఓరీ సేవకా!

[ప్ర సేవకుఁడు]

నీవీక్షణమునఁబోయి మంత్రిసత్తముని విప్రజిత్తునిఁ దోడికొనిరమ్ము.

(సేవకుఁడు నిష్క్రి)

సేవక—చిత్తము.

హిరణ్య—లీలావతీ! చూచితివా యీదురాత్ముని కండక్రొవ్వు? ఇప్పుడు వీఁడాడిన మాటయింకొక్కసారి యాడిననేని నిఁ జంపింపకవిడువను.

[పునఃప్రవేశము సేవకుఁడు]

సేవక—దేవా! ఆచార్యులవారు విచ్చేసియున్నారు మీమంత్రిసత్తముఁడు నిప్పుడే వచ్చెదనని నుడివె

[ప్ర: శుక్రాచార్యుఁడు.]

శుక్ర—హిరణ్యకశిపూ-నీ కుమారుని శైలమునుండి పడఁద్రోయించితివఁట అది వినినా మనసున కళవళముఁజెందె నీభటుఁడగు కాలనాభుఁడును నీ కుమారు శైలమునుండి యగాధకూపమునఁ ద్రోసినది నిక్కమనిపచించె నీతో మాటలాడవచ్చుచుండదారిలో నీ కుమారుఁడు బ్రదికి వచ్చియున్నాఁడని తెలిసె. ఏమాశ్చర్యమిది?

హిరణ్య—బ్రదికివచ్చియున్నాఁడనియే దుఃఖించుచున్నాను. ఈకులనాశకుఁడు చచ్చియున్న నాకింత దుఃఖముండదుకదా? గురువర్యా! మీరును చూచితిరిగదా చిన్నప్పటినుండి వీనికి హరిస్మరణయను దుర్మతమెట్లొ పట్టువడియున్నది ఎంత చెప్పినను ప్రాణములొప్పఁజెప్పునుగాక నదిమాత్రము మాననను చున్నాఁడు ఎట్లును వీఁడుచావవలసినవాఁడేయగు ఏదోయొక్క విధానమునఁ జంపించెద

శుక్ర—కుమారా! బాలునిఁ ద్రుంచిజేయుట పాడియా? ఎట్టివిధానము పెట్టినడినవెట్లో యొకమార్గమునఁ ద్రిప్పఁజూడవలయుఁగాక చంపునంతపగసాధింపఁగూడునా?

హిరణ్య—అయ్యో! గురూత్తమా! నాకేమిపగయా? నీవెఱుఁగవే? ఈ రేడులోకముల నాయాజ్ఞనిర్వహింపనివాఁడొకఁడున్నాఁడా? ఈ బాలునియవాంకృతికి నే నోర్వఁగలనా? మీరైనను ద్పోధించి వాని మతిమువిడిపించితిరా సుఖ్యుఁడనయ్యెదఁగదా?

శుక్ర—లీలావతీదేవి! నీపుత్రుని బోధింపకఁ బోయితివా?

లీలా—ఆచార్యసత్తమా! నేను నెంతెంతో బోధించితి ఎట్లు మఱిత్రిప్పఁజాలకున్నాను నాథుని యాగ్రహముజూడఁజాలకున్నాను మీరైనను బోధించినా నాథుని యభీష్టముఁ జెల్లింతురా?

శుక్ర—చూడుమింకొకసారి వానికిఁజెప్పి

హిరణ్య—గురువర్యా ! నేనిదెయొక కార్యమునకై పోవలయు.. నామంత్రియురాఁడయ్యె ఇప్పుడెవచ్చెద-ఇంతలో నీకష్టాత్ముని దుష్టమతమువారింప నుద్యోగింపుఁడు. (నిష్క్ర-9.)

శుక్ర—లీలావతీదేవీ ! నీవుబోధింపుము. నేనునువిందు

లీలా—(ప్రహ్లాదుని కౌఁగిలించి) అన్నా ! నేనెన్నిమారులో వచించితిని. తండ్రిమనస్సునకు వెగటగుకార్యముజరుపఁవలదని వినకున్నావే ? నేనేమిసేయుదును ? అయ్యా ! నీకంతభక్తియున్న వెలికిఁజెప్పికొనక మదిలోన నే యుంచుకొమ్మని సహితము చెప్పితినే ? కుమారా ! నీవుపెద్దవాఁడవైయుక్తాయుక్త పరిజ్ఞానముగలిగిన పిదప నీయిచ్చవచ్చినట్టు లాచరింతువుగాక. ఇప్పుడుమాత్రము నామాటజఱుపుమా.

సీ॥ అన్నరో మదినెంత హరిభక్తియుండిననిను
పారవెలికిరానీ యకయ్య ।
తనుఁగాంచిపెంచిన తండ్రియాడినమాట
పాటింపకుండుట పాపమయ్య ।
తనమాటవినకున్నఁ దప్పకనీతండ్రితెంపుమై
నినుఁజంపఁబంపునయ్య ।
విభుఁడైనతండ్రియేవెసఁ జంపఁబంపినలాఁతులిం
కెవరునినోర్చుతురయ్య ॥
వంతలీవొందనెట్లు భరింతునయ్య ।
నీకుఁగీడైన నాకెంతశోకమయ్య ।
యీవుగాకననోర్చుచు వారెవ్వరయ్య ।
లీలనామాటలిప్పుడాలింపుమయ్య ॥

అయ్యో ! నీకుశైలపతన విధికలిగినందునకింతవఱకు నేనెంతదుఃఖించితినో యాదైవమేయెఱుఁగు భాగ్యవిశేషమున నెట్లోతప్పివచ్చితివి ఇంకనుఁడుకుమా నీయాచరణము చిన్నికుమారా ! రాజనకుఁడు పట్టినపట్టు సాధింపక మానఁడు నీవతని మాటవినకున్న నినుఁజంపకమానఁడు నిష్కారణముగ మృతిగలిగించుకొందువేని దీనికెట్లోర్తును ?

శుక్ర—చూచితివే బాలకా ! నీపిల్లిమాటలయందెంతయుక్తియున్నది పుత్రతకుఫలము జనకవాక్య పరిపాలనమేకదా ! నిరంకుశాధికారముగల నిజనకుఁడు నీవు మాటతప్పిన నోర్వఁడు , నిను సంహరింపకమానఁడు ఊరక వ్యాగ్రోషమున సంహరింపఁబడుట వివేకమతమగునా ?

ప్రహ్లాద—గురువర్యా! మాతా! మీమాటలకు నే నచ్చెరువందితి. ఎన్ని ధర్మములో తెలిసినవారలు మీరింత ధర్మసూక్ష్మము నెఱుఁగకుందురా? చంపవలయుననన్న పాలింపవలయు నన్ననందుకు జగదీశుఁడగు శ్రీవల్లభుఁడు కర్తగాక నితరులకు సాధ్యమా? ఒకరినొకరు చంపువారా? చంపనే చంపిరనుకొనుఁడు అందుకేల యోచింపవలయు? శరీరము ధరించి పుట్టిన మానవునికి చావెంత నిక్కువమో బ్రతుకంతె నిక్కముకాదుగదా? చావుతప్పనిది స్థిరమైనది. బ్రదుకు సంశయమైనది. అస్థిరమైనది. ఇట్లుండ జావునకు వెను దీయవలయునా? నూరేడులకు చచ్చువాఁడ నిప్పుడే చచ్చెదఁగాక భవతారకమై యానందజనకమై యప్రతిమానమై యున్న శ్రీహరిస్మరణనే మానుదునా? ఇంకనాకుఁ జెప్పకుఁడు. ఇదికాని పని. బ్రతికియున్నను హరి నన్ను రక్షించువాఁడు. చచ్చిననతఁడే ననురమ్మను వాఁడు. మానను. మానను అదిగో యా శ్రీహరి దివ్యమంగళ విగ్రహము. ఎందు బోయినను నాకన్నుల కగపడుటమానదు. అదె యా యిందిరావల్లభుఁడందున్న వాఁడు ఇందున్నవాఁడు. ఎందునున్నవాఁడు.

శుక్ర—(స్వ) ఆహా! ఈ కుమారునకెంత దృఢభక్తి వినితండ్రికెంత దృఢవైరము!? నాకుఁ జూడఁ బుత్రునకు తండ్రిమృత్యువో తండ్రికి పుత్రుఁడే మృత్యువో యెఱుఁగ రాకున్నది.

[పునః ప్ర-హిరణ్యకశిపుఁడు]

హిరణ్య—ఆచార్యా! సతీమణీ! ఎంతవరకు వచ్చియున్నది?

శుక్ర—(స్వ) కంఠమునకు వచ్చియున్నది తలమున్క లొక్కటియే తక్కువ

హిరణ్య—ఏమి యూరకుంటిరి? ఈ దురాత్ముఁడు తన మతమును మానఁడా? ఆహా! మీ వాదము వలననే యెఱుఁగనయ్యె. విప్రజిత్తు.

[ప్ర-దూరమున విప్రజిత్తు.]

విప్ర—మహాస్వామీ!

హిరణ్య—మంత్రులారా! నేఁ జెప్పితిఁగదా యీ కుమారుని పాపపుప్పొడల? వీనినిఁ జంపుటకై యెట్టిదైన నేర్పరుపుఁడు మండుచున్న యగ్నిలోవైచి చంపుమనుము. సముద్రమునముంచి గుండ్లపై నెత్తుమనుము. కాలవ్యాళముల గప్పించి కఱపించి చంపుమనుము కొట్టినవేసి గాలమునకెక్కించి అలసటకించి యేనుగులచేఁ ద్రొక్కించి రాళ్ళచుట్టించి యేవిధానమునసైన సంహరించి యాసంతోషవార్త నాకెఱింగించి నాతో బహుమతిఁ గైకొనుమనుము. కొనిపొమ్మా చండాలుని.

హిరణ్య—

(అనుబంధము 28.)

(అని కాలఁదన్నును)

(అనుబంధము 29.)

శుక్ర—దైతేయ చంద్రా! నామాట యింతపాటింపుము నాకుమారు లిదివఱకు వానిఁ బఠింపించి యున్నారుగదా? నేనొక్కింత విద్యఁ గఱపెద తప్పక బుద్ధిమంతునిఁ గావించెద నెలదినములలో నయ్యుద్ధకరుఁడెంచి యిప్పటిప్రహ్లాదునికిని యప్పటి ప్రహ్లాదునికిని గల భేదము నీవేయెఱుంగునట్లొనర్చెద. ఇప్పటికి కోపముపసంహరింపుము

హిరణ్య—గురుపుంగవా! నీ మాటకు మాఱాడు వాఁడనా? ఎట్లైన వీనిబుద్ధి ద్రిప్పిన నాకత్యంత సంతోషము జనించుఁగదా? అవశ్యము కొనిపొమ్ము విప్రజిష్ణూ! మాయాచార్యుఁడు తానింత ప్రయత్నముఁ జేసెదనని వచించుచున్నాఁడు నెలదినముల గడవుకొనియున్నాఁడు ఇదియే మాట. ఇంకొకసారి నాయొద్దకీకుమారునిఁ దేవలయునన్నఁ బరిత్యక్త హరిస్మరణునిగాఁ దేవలయు లేదా సంహరింపవలయు. ఇంకొకసారి యాజ్ఞవలను గురువులవారియింట వీఁడెట్లు నడచుకొనుటయు విచారించుకొను చుండుము. వీనిబుద్ధి తిరుగకపోయెనా నేచెప్పినవిధానము నన్నింకొకసారి యడుగకయే చంపఁబంపుము శైలపాతి మొనన్నియు బ్రదికివచ్చినయీ దురాత్ముఁడింకెట్లు తప్పించుకొనునో చూచెద

శుక్ర-ప్రహ్లాద— (నిష్క్ర)

లీలావతి—నాథా! నేను ఎతిభాగ్యురాలను ఇట్టికుమారునిఁగనియు వాఁడులేకుండ నొనర్చుకొనువిధి ఘటింపనున్నది. వాఁడు గానివాఁడయినంచుకైనను బ్రెప్పుడని నాకుఁ దోఁచుచున్నది అయ్యో! పరమాశ్చర్య సుధిసముపేతుఁడగు నాముద్దుకుమారుఁడు, నాకు లేకుండెడిగా నీపైనఁగరుణించి నానియిచ్చుచొప్పున వానిఁబోనివ్వరాదా?

హిరణ్య—మానవతీమణీ! ఇదిసరియైన మార్గమగునా? నాకొడుకులని నేఁ నాకిట్టితిరస్కారముగలుగఁగూడునా చూచినవారేమందురు? తిన్నకొడుకునే యాజ్ఞలోనుంచుకొనఁజాలనివాని యాజ్ఞ నింకెవరునిర్వహింతురు? అదిగాక నాకా జన్మశత్రువగువాని నాయెదుటనే ప్రశంసించుచుండ మాఁటి నే నోర్వఁగలనా?

శా॥ అంగవ్రాతములోఁ జికిత్సకుఁడు-దుష్టాంగంబు ఖండించి శే
షాంగశ్రేణికి రక్షసేయుక్రియ-స్వాయుజ్ఞఁ గులద్రోహుఁడు
స్సంగుఁ గేశవపక్షపాతి-నధముఁ జంపించి వీరవ్రతో
త్తుంగఖ్యాతిఁ జరించెదన్ గులము నిర్దోషంబుగావించెదన్॥

లీలా—— (నిష్క్ర.)

సేవక——దైతేయచంద్రా! నారదఋషి వచ్చియున్నారు.

హిరణ్య——(లేచిపోయి నారదఋషినిఁ బిలుచుకొని వచ్చి నమస్కరించి కూర్చుండఁ జేయును).

(అనుబంధము 30.)

నారద——హిరణ్యకశిపూ! ఏమి మిక్కిలి చింతతోనున్నట్లున్నది?

హిరణ్య——సంయమీంద్రా! నేనేమని వచింతును? నియట్టివాఁడు నయితము చిరకాలమునుండియున్న నారాయణ స్మరణమాని నాపైఁగల యభిమానమున నాస్మరణ చేయుచుండునే? ఇట్లుండ నాకొడుకునకు నెవరుగఅపియున్నారో నారాయణ స్మరణవ్యాధిజనించియున్నది. ఎంతచెప్పిన నెవరుచెప్పినను వినఁడు అయ్యో! నారదా! ఆదురాత్ముఁడగు నింద్రుఁడు నా సతీమణిఁజెఅపట్టుకొని పోవుచుండ నీవు విడిపించి నాకెంతయు నపకారమొనరించితివి నాసతికిఁ గలిగిన శిశువుఁ బుట్టినవెంటనే ఖండించు నుద్దేశమున చెఅపట్టితినని వాఁడునీతోఁ జెప్పఁడా? అట్లె ఖండంచియైన నున్న నాకెంతో సంతోషముగానుండె. నాకున్న పీడ వీడుచుండేఁగదా?

నారద——ఆఁ! అట్లనా? నికంత దుస్స్వాస్థ్యముగానున్నదా! చిన్నిపాపఁడు వాఁడు నిన్నంత తిరస్కరించువాఁడా? నాకాశ్చర్యము జనించె. అట్టివానిమాత్రము మన నీయరాదు. మననిచ్చిన నీయశమునకే కళంకము పెట్టినట్లగు నియన్నను జంపిన మహావిరోధిని నీచిన్నిబాలుఁడు నీయెదుట నేనుతించునది విని యోర్పుట సాధ్యమగునా? అట్టి యహంకార బుద్ధిమాత్రము పెరుగనీయరాదు తుదకువాఁడు పోయిననేమి? మీరిరువురుఁ జల్లగనున్న నెందఱట్టి కుమారులు గల్గరు?

హిరణ్య——శబాస నారదా! నివు నిష్పక్షపాతివి నీకున్న గుణము మఱియొక్కరికిఁ గలుగదు నారదా! భోజనమునకు వేళయాయె దయచేయుఁడు.

నారద——ఇదె వచ్చితి

(అనుబంధము 31.)

(నిష్క్ర.)

చతుర్థాంకము-తృతీయరంగము.

పాఠశాల

[ప్ర: బాలురు, ప్రహ్లాదుఁడు, శుక్రుఁడు, చండుఁడు, అమర్కుఁడు.]

శుక్ర—ప్రహ్లాదకుమారా! మీ తండ్రితోనేఁ జెప్పియున్న నెలదినముల గడువు మీఱఁజొచ్చె ఈ నెలదినములు సత్తమోత్తములగు పాఠముల నిక్కగ్గడించితి వాని యర్థము మఱవవుగదా? రేపు నీ తండ్రియొద్దకుఁ బోవుదమా?

ప్రహ్లాద—అవశ్యముగాఁ బోవుదము.

శుక్ర—ఇప్పుడు బుద్ధిమంతుఁడవు పోయినప్పుడు నేఁజెప్పిన పాఠము మాత్రము వల్లింపుము మీ తండ్రికేవ గలుగు విధ యెన్నఁటికిని గ్గడింపకుము ఈ దినము సంతోషపూర్వకముగా మాయింటపండుగ గావింపఁబడియున్నది చక్కగ భోజన మొనర్చి రేపు మీయయ్యయొద్దకుఁ బోవుదము బాలకులారా! మీరెల్లరు నేఁడు మాయింటనె భుజింపవలయును మేము స్నానమునకు వెడలెదము. మీరింకెంత సేపు మీ పాఠముల వల్లించి పోయి స్నానమొనర్పరండు

శుక్ర, చండ, అమర్క. (నిష్క్ర)

1 బాలకుఁడు—ప్రహ్లాదా! ఏమి మన యాచార్యులవారేమేమో చెప్పుచున్నారు? ఎల్ల శాస్త్రముల చెప్పుటకుముందే నేర్చుకొను నిను వారింతచెప్పవలయునా?

ప్రహ్లాద—బాలకులారా! ఏమో మన గురుఁడు చెప్పుచున్నాఁడని నేనూఁకొట్టెదఁగాక మాగురువులవారు చెప్పుమార్గము ఋజుమార్గముకానేకాదు.

2 బాలకుఁడు—అట్లనా? ఏమి చిత్రము వింటిమి? అది ఋజుమార్గముగాకున్న నింకేది ఋజుమార్గము? అదినీకెట్లు దెలిసె? ఏది నీనోటనింత వినఁగోరెదము?

ప్రహ్లాద—ఇట్లడుగుఁడు! రున యోచింపుఁడు. మన ప్రాయపు బాలురీ నెలదినములలో నెందఱో గతించిరిగదా! వారెలగతింపవలయు? మనమేల జీవించియుండవలయు? వారి శరీరములెక్కడబోయె? అవి మొదలవారికెట్లు కలిగియుండె? ఇవి యించుక యోచించితిరేని కర్మానుగుణముగాఁగాక దీని కింకొక కారణముండునే? శరీరమువలన ప్రయోజనముండునే యన్న నొక్కింత ప్రాణముపోయిన వెంట నేకుళ్ళి, దుర్గంధముపుట్టి నశింపదా? దానిఁగాల్చెదరు. పూడ్చెదరు. పక్షిసంఘమున కాహారముగా

నొనర్చెదరు. కావున శరీరము ముఖ్యముకాదుగదా? ఆశరీరమునందున్న యింకొక పదార్థముగదా దాని స్వాధీనమందుంచుకొనియుండునది. ఆ పదార్థమేది? అది యేజీవుఁడు ఆత్మ. ధ్వనిమనచెవులవిందుము. పదార్థముల మనకన్నులఁజూతుము. కన్నులుచూచునా? చెవులువినునా? జీవాత్మగదా కన్నులమార్గమునఁ జూచుట చెవులమార్గమునవినుట? జీవాత్మలేని శరీరము నిలువఁజాలదుగాని శరీరములేని జీవాత్మనాశనమొందదు. అట్లునాశనమొందకున్న నెక్కడఁబోవును? పుణ్యపాపముల ఫలమనుభవించి వెంటవచ్చినకర్మకొలఁది మరల శరీరాంతరము గ్రహించును. అదియేపుట్టిక. అందున కొన్నాళ్ళుండి మరలనశించును. ఇట్లే పుట్టుచు చచ్చుచు చచ్చుచు పుట్టుచునెడతెగకుండును. ఆజీవాత్మ మరల పుట్టకుండుటకు నుపాయములేదా? అదియే తరణోపాయము. అదిదేనివలన లభించును? ఊరకశాస్త్రములవలనఁ బ్రయోజనమేమి? "సర్ధచ్ఛేదనపూర్ణయోః" అని చదివితిమిగదా? ఆధాతువువలన నెన్నిశబ్దములు బుట్టిన మనకేమి ప్రయోజనము కలుగు? అట్టిచదువు లెన్నిచదివిన నాత్మతారకములుగావు. మనవారు గృహస్థమార్గము నవలంబించి సంసారక్లేశములఁ జిక్కి చచ్చుచు పుట్టుచు, పుట్టుచు చచ్చుచు నెన్నిజన్మము లెత్తినను బంధముల మానఁజాలకున్నారు. తల్లియని తండ్రియని కొడుకని బిడ్డయని యూరకవ్యామోహమున మడియుచున్నారు. ఈజన్మమునఁ దండ్రియైన పూర్వజన్మమున రాఁగలజన్మమున నాతఁడెవరు? ఇది వివేకమార్గము కాదు.

సీ॥ దీనసుఖములేదుదివ్యకీర్తియులేదు।
జగతిఁబుట్టిపుట్టి చచ్చిచచ్చి।
పాపలనేలనెందుపుట్టనిచావని।
త్రోవవెదకికొనుట పెద్దబుద్ధి॥

1 బాలక—అయ్యా! నీవు చెప్పినమార్గము విన్నినంతనె సన్మార్గమనిపించె. అయిన మనకెల్లరకు తరణోపాయమేది కలదు?

ప్రహ్లాద—కలవు. మార్గములెన్నియో కలవు. తెలియక యాచరింపని వారల్నుండ తెలిసి యాచరింపనివారి సంఖ్యయే యీలోకమున నెందు. అవి చెప్పువారు కలుగుట దుర్లభము. చెప్పినఁ జెప్పుదురుగాక వారే యాత్రోవఁద్రొక్కరు. ఇట్లే ప్రపంచమంతయును మాగియుమై జనులు భవబంధములు వాయఁజాలక సంసారక్లేశములమునిఁగి తేలుచుందురు. ఒకవేళ మార్గము చూపినను దాని ననుసరించువారు లభించుట పరమదుర్లభము. మీకామార్గము చూపిన మీరొప్పుకొందురా? ఆచరింతురా?

2 బాలక—అయ్యా! నీవు పుట్టిననాఁటినుండి మహామహుఁడవని పేరొందినవాఁడవు చక్రవర్తి కుమారుఁడవు. శైలపతన మొనరింపించియుండినను బ్రతికివచ్చిన మహాపురుషుఁడవు. నీమాట మేము త్రోయుదుమా?

ప్రహ్లాద—అట్లయిన వినుఁడు. సంసారమనునది గొప్పసముద్రము మమ్మునెల్ల ముంచునది అందు మునిఁగితిమాలోపల చిమ్మచీకటి. కన్నులుగానరావు. వెలుతురు తెలియదు. జలజంతువులెన్నియో మ్రింగుటకు కాచుకొనియుండును. వాని మోఁజాలము. కన్నులు మూసుకొనియేవాని నోటఁబడుటయు సుఖము లేనే లేదు బ్రతికిననన్నాళ్ళు దుఃఖమే అది మనము పరిగ్రహింపవచ్చునా ?

బాలకులు—కూడదు, కూడదు, మనకు సంసారముపలదు.

ప్రహ్లాద—అట్లైనవినుఁడు. దీనినుండి తరింపవలయునన్న మనకొకటేసాధనము తారకుఁడొకఁడే అతఁడు తననామస్మరణసేసి తనుభక్తితోఁ బూజించువారికి సంసృతిక్లేశములు దప్పించును. అతఁడుతప్ప రక్షకుఁడింక లేఁడు

బాలకులు—ఎవఁడతఁడు. ఎవఁడతఁడు ? అతనిస్మరింతము. భజింతము. ఉపాసింతము.

ప్రహ్లాద—అయిన వినుఁడు అతఁడు వైకుంఠలోకమున నుండువాఁడు. ఆదిమధ్యాంతములెఱుఁగనివాఁడు భక్తులపాలిచింతామణి నారాయణుఁడు అతనికరుణ వడయవలయునన్న నేండ్లకొలఁదిఁ బూజింపఁ బనిలేదు కాయము శుష్కింపఁదపము సేయఁబనిలేదు భక్తిమై నతనినామము స్మరించి భజించినఁ- [redacted] జగద్వ్యాప్తుఁడు. కేశవాదినామము లెన్నియోగలవాఁడు. ఆతని భజించిన మనకు భవబంధము వీడును

(అనుబంధము 31)

బాలకులు—అయినఁ బ్రారంభింతుము ఎట్లు భజింపవలయునో యెఱింగించి మాకు మార్గదర్శివికమ్ము

ప్రహ్లాద—(లెండు అని బాలకులందఱితో నిలువఁబడి జపము సేయును)

(అనుబంధము 32)

[పునః ప్రవిశ్య శుక్రుఁడు]

శుక్ర—(బాలకులఁబిలిచి) బాలకులారా ! ఏమి మీయాగడములు ? మీపాఠములు యిట్లేల యెగురులాడెదరు ?

1 బాలక—అయ్యా ! ఇవియే మాపుస్తకములు ఈపాఠములు మాకు ఇవి మాకేగొనుడు మాయాచార్యుఁడు ప్రహ్లాదుఁడు నాకుతలనొప్పి గలిగించియున్నాఁడు. దానిఁ జూచుకొందుము.

2 బాలక—అయ్యా! ఇన్ని సంవత్సరములనుండి మాకెన్నియోపాఠములఁ జెప్పితివి. ఈనాఁడు మేము నేర్చినపాఠమునొకనాఁడైనఁ జెప్పకపోయితివే? సంసార సముద్రమున ముంచుపాఠములే చెప్పవచ్చితివే?

3 బాలక—కానిరా ఊరకేల యాలస్యము చేసెదరు? మనపాఠము నొప్పఁజెప్పుదము. (అని యందఱు భజనచేయుచు నెగురులాడెదరు)

శుక్ర—ప్రహ్లాదా! ఇదియా మాకిచ్చు గురుదక్షిణ? "తాఁజెడ్డకోతి వనమెల్ల జెరిచె" నన్నట్లు చేసితివే. సోదరులరమ్మా నీతండ్రియొద్దకు నెదురుదోఁగము ఫలముఁ గందువుగాక.

(నిష్క్ర.)

చతుర్థాజ్యము-చతుర్థరంగము.

సముద్రము.

[ప్ర: ప్రహ్లాదునిఁబట్టుకొనికాలనాభుఁడు, వజ్రదండుఁడు మొదలగువారు.]

(ప్రహ్లాదుఁడు హరిభజనము సేయుచుండును.)

(అనుబంధము 33)

నాభ—ఓరీ! దురాత్మ[illegible]కు డా! ఇంకనేయాయినువుసుగిసి ఇప్పుడైన శ్రీహరి స్మరణమానితినని వచనమిచ్చిన మీ తండ్రితో నేటైనఁ జెప్పినిన్ను మన్నింపఁ యుందుము లేకున్న నిన్ని సముద్రమున నిను సారముగొని పోయి పాఱవేసెదము

—ఈ జన్మమున హరిస్మరణమానుట నాచేతఁగానిపని

ప్ర—సీ॥ నుడి హాని ప్రేలెడుబుడుతఁడ వీవి నీకింత
కావర మానెహానకర్మ।
-యమదారుణ క్రిమి హరినామము భజనంబుగడఁగి

కాలనాభ—విడువిడుమాటూఁత విడకున్న నీవారినిధి
ముంచిచంపెద నిన్నుఁగూళ!

ప్రహ్లాద—వెలయుశ్రీహరిప్రాపు గలిగియుండఁగ
నిట్టితోయధుల్నన్నేమిసేయునయ్యా!

కాలనాభ—ఛీ! దురాత్మక హరిపేరు సెప్పకింక!

ప్రహ్లాద—మదినడరియుండునా పేరువదలనగునె!

కాలనాభ—రమ్ము ముంచెదఁదీసెద బ్రాణసమితి!

ప్రహ్లాద—నటులైకానిమ్ము పిదపనా హరిగలండు॥

కాల—అట్లైన నీయాశ్వాసము ముగిసె పోదమురమ్ము.

(అని ప్రహ్లాదు నీడ్చుచుండ)

[ప్ర: బాలకులు].

బాలకులు—అయ్యా! అతని విడిచిపెట్టుఁడు మమ్మెవరినైన మమ్మందఱినైనఁ గొని పోయి సముద్రమున ముంచివేయుఁడు

కాలనాభ—దురాత్ములారా! మీకింత యహంకారమా

(అని బాలకులఁగొట్టి పరువెత్తించును)

కాలనాభ—(ప్రహ్లాదునిఁగొనిపోయి సముద్రమునవైచును) ప్రహ్లాదుఁ డీదుకొనుచుఁ బోవును.

(అవనికదిగఁజాఱును.)

చతుర్థాంకము-పంచమరంగము.

వీధి.

[ప్ర: బాలకులు.]

---

1 బాలక—ఏమిప్రభావమురా ప్రహ్లాదునిది! చిన్నిపాపఁడై సముద్రమధ్యమునఁబడి యీఁదుకొని పోవఁబట్టెను. అప్పుడారాక్షస దురాత్ములు వాని సముద్రమధ్యమునకుఁ బట్టుకొనివచ్చి లోనముంచిరి. విడువకయే పోయిరి. పదిగడియలట్లు పట్టియుంచి విడువగా నారాయణ స్మరణయొనర్చుచు నట్లెలేచెను.

2 బాలక—మరల వానిఁబట్టిముంచలేదా?

1 బాలక—ముంచుట కనిపట్టఁబోవవారికి చిక్కకయే దూరముపోయెను. ఇంతలో నారాక్షసులెక్కియున్న పడవ గొప్పగాలికిఁ దలక్రిందై యారాక్షసులు మునుగఁజొచ్చిరి. అప్పుడామహాత్ముఁడు నారాయణభజనమొనర్చుచు లక్ష్మీవల్లభా వారినిరక్షింపుమని వేఁడుకొని చావనైయున్న యాయిద్దరిరాక్షసుల రెండుచేతులతో నీడ్చుకొని పోయి గట్టుఁజేర్చెను. వారుమృతతుల్యులై ప్రహ్లాదునిఁగొనియాడుచు నిండ్లుసేరిరి.

2 బాలక—చూచితిరా యివియంతయు హరిస్మరణ ప్రభావము. మాయాచార్యుఁడగు ప్రహ్లాదుఁడు మాకుత్తమోపదేశముఁ జేసియున్నాఁడు అస్మరణమాత్రము గట్టిగఁబట్టితిమా మనకీడులేదు. ఏకీడునురాదు (అని భజనమొచేయుచుండ ప్ర—మఱియొక బాలకుఁడు)

8 బాలక—మిత్రులారా! వినలేదా? ప్రహ్లాదుఁడు గట్టుఁజేరి తండ్రియొద్దకుఁబోయి పాదచూపిన వెంటనే యాదురాత్ముఁడాజ్యాహుతిఁగొన్న యగ్నివలెమండిపడి తన యితర సేవకులఁబురికొల్పి పాములచేఁ బ్రహ్లాదుని గఱపించుటకై యుత్తరవిచ్చియున్నాఁడు అయ్యో! యింకమ యాచార్యుని పాములు గఱచిచంపునే! ఎట్లుచేయుదము?

2 బాలక—మనమందఱముపోయి ఆపాములవాఁడు తెచ్చిన సర్పములన్నిఁటినిఁ జంపివేయుదము

బాలక—అవిచచ్చిన వేఱుకొన్నివచ్చును దానివలననేమియుఁ బ్రయోజనములేదు. సముద్రమునుండి యీఁదివచ్చిన మహాత్ముని పాములేమిచేయులా? మనమేమియు భయపడవలదు. అతఁడు నమ్మిన నారాయణుఁడే యతనిపాలినుండువాఁడు. పోదము రండు.

(అనుబంధము 34.)

(నిష్క్ర.)

చతుర్థాంకము-షష్ఠమరంగము.

మేడ.

[ప్ర: పాములవాఁడు పాములతో.]

పాముల—పిల్లోన్ని సంపేస్తేవక్కపూరు యిస్తాడంట. యెందుకబ్బా? మాపామునోళ దాన్ని పంపేస్తేఅరగడియలో బూడిదసేయదూ? అందుకే నమ్మకంగా సంపేదానికి రెండుపాములతెచ్చియుండా. ఆపిల్లోడు యిక్కడికేవస్తాడంట. రెండున్ను విడిచేస్తా. అదిగో వస్తుండాడు.

[ప్ర: ప్రహ్లాదుఁడు. పాడుచు.]

(అనుబంధము 35.)

పాముల—(రెండుపాములవానిపైవిడుచును. అవికఅవకమునుపే రెండుగరుడపక్షులు ప్రవేశించి వాటినెత్తుకొనిపోవును) అయ్యో! నాబంగారుపాములు పోయెనే. (అనిఏడ్చును).

(అవనిక దిగఁజాఱును.)

శ్రీ

ప్రహ్లాద నాటకము

పంచమాంకము-ప్రథమరంగము.

హిరణ్యకశిపునగరు.

[ప్ర: హిరణ్యకశిపుఁడు-లీలావతి.]

లీలా—నాథా! ఈకార్యము మాత్రమువలదు ఇంకనైన వానిననుగ్రహింపుము. మన చేతులార మనబాలునికి విషమీవలయు నన్నెట్టికాలమనవలయును? అయ్యో! నేనెట్టులోర్తును? వలదు. వలదు. ననుమన్నింపుము. ఆవిషము నాకిమ్ము. నేమృతిఁ జెందెద. పిదపనీయిష్టమునకు వచ్చినభంగి వానిఁజంపుము.

హిరణ్య—తరుణీ! నీకెట్టియవివేకము? ఇంతదురాత్ముఁడై నన్ను సరకుసేయనివాఁడు మనియుండిన రాష్ట్రమంతయుఁ జెడిపోవుఁగదా? చూడుమిప్పుడె మనయూరిబాలకులకు వానియుపదేశము పట్టువడి, యసాధ్యముగా హరిభజనమొనర్చుచు-నూరిపెద్దలకు వారేయుపదేశకులైయున్నారట. ఇంక నేఁబ్రతికియుండిన నేమిఫలము? వానిఁజంప నేవలయు. కావున నేవిషముఁదెప్పించితి. శైలపాత మొనర్చినప్పుడు నాభటులే పొరబాటొనర్చియుండవలయు సముద్రమునఁద్రోసినవారును వారేయైనందున వారితరులకులోనై చక్కఁగ కార్యము నిర్వహింపక సముద్రమునఁ బడవైచునట్లు పడవైచి వానిఁదెంచుకొని తెచ్చి వాఁడే తిమ్ముద్ధరించినట్లు నాతో నబద్ధములాడి యుండురని నాకుఁదోఁచుచున్నది. ఇంక నాపాములవాఁడన్ననో, వాఁడులోఁబడుట యేమియెక్కువ? గరుడపక్షులువచ్చి పాములనెత్తుకొని పోయినట్లు నాతో నబద్ధము చెప్పియుండవచ్చు. కావున నేనెవ్వరినమ్ముటకును సాధ్యముగాదు. నేనైన నీవైనఁ జేతులార నీకార్యము సేయకున్న నాకు విశ్వాసము కలుగదు. నాకుఁ జూడ నారాష్ట్రములోనివారందఱుఁ జిన్నివాఁడని ప్రహ్లాదునియెడఁ బక్షపాతముకలిగి నాయాజ్ఞ నిర్వహించుటకుఁ గొంకుచున్నారని నేనెంచెద. అదిగో వచ్చుచున్నాఁడు నేనేయొసంగెద వానికీవిషము. వాఁడుతీసికొనకున్న నీవైన బుజ్జగించి త్రాగునట్లొనర్పుము. అక్కడికిఁ సాధ్యముకాకపోయినా సేవకులఁబిలిపించి క్రిందబడఁద్రోసి బలవంతముననైనఁ ద్రావించెద

[ప్ర: ప్రహ్లాదుఁడు.]

ప్రహ్లాదా! ఇటురమ్ము. ఇదేయీపాత్రమున విషమున్నది. ఈశ్వరుఁడు మ్రింగిన హాలాహలమునకు రెండవదియని పేరొందినది. అశ్వినీదేవతలనడిగి నిర్బంధించి దీనిఁజేయించి యున్నాను ఇంక నీరెక్కముక్కలాడనివ్వను. చెప్పుము. కడసారి నీవు హరిస్మరణ మానెదవా లేక యీవిషముభుజించి చచ్చెదవా?

(అనుబంధము 36.)

ప్రహ్లాద—(చేయిసాచి) అయ్యా! నీవునాకు పరమోపకారివి. రెండుమార్గముల నాకుఁ జూపితివి. హరిస్మరణవిడువుమని యొక్కమార్గమే నాకుజూపిన దుఃఖించుచుంటిని కాని యిప్పుడు కడుసంతోషమయ్యె. తెమ్ము. ఆవిషమునిట్లందియిమ్ము.

లీలా—కుమారా! ప్రహ్లాదా! వదలుమా! అయ్యో. ఆవిషమింతుక నాలుకపైఁబడిన నెవఁడుగాని మడియునఁట. వదలుము. వదలుము. హరిస్మరణ విడిచితిననుము.

ప్రహ్లాద—అమ్మా! నీవూరకుండుము. చూచెద నావిషమునందట్టి మహాత్మ్యమున్నదేమో. (అని విషపాత్రచేఁ బట్టుకొని) అయ్యా! యీవిషమంత చెడ్డదియా? హాలాహలప్రతిమానమా? (అని నోటికెత్తిత్రాగును).

లీలా—(హా! యనిగట్టిగనఱచి మూర్ఛిల్లును).

ప్రహ్లాద—అమ్మా! అమ్మా! (అనితల్లియొద్దకుఁబోయి శిశిరోపచారములఁ జేయును).

(అనుబంధము 37.)

హిరణ్య—(స్వ) ఆహా! ఏమనవలయును? ఆవిషముతప్పక చంపునదియని చక్కఁగపరీక్షించి గుణముగుఱుతించి తెచ్చియుంటినే? త్రాగుమనక మును పేపానకముద్రావినట్లు త్రావియించుకంతయుఁ దెలివిసెడక యున్నాఁడు

చం॥ "ఎఱుఁగడుజీవనౌషధమునెవ్వరుభర్తలులేరుబాధఁజెం
దఱుఁగడునైజతేజమున తథ్యముజాడ్యమ్ములేదుమిక్కిలిన్
మెఱయుచునున్నవాఁడొకఫి మేషముదైన్యమునొందడింక నే
తెఱగునద్రుంతువేసరితి దివ్యమువీనిప్రభావమెట్టిదో."

(అవనికదిగజాఱును)

పంచమాంకము-ద్వితీయరంగము.

అడవి.

[ఒకప్రక్కన నేనుఁగులగుంపు. వెనుకభాగమున యవనికాభ్యంతరము మాత్రముగలిగి ప్రజ్వరిల్లుచున్న యగ్నిజ్వాలములు. ఒకప్రక్కన బాలకులు. మధ్యప్రదేశమున ప్రహ్లాదుఁడును రాక్షసులును.]

రాక్షసులు—ప్రహ్లాదా! అదే యేనుఁగులు వచ్చుచున్నయవి. ఆవెనుక నగ్నిమండుచున్నయది. మావిభుని యాజ్ఞమాకయియున్నది. నీవుహరిస్మరణ విడిచితినంటివా నిన్ను తనయొద్దకుఁదెమ్మనియె. లేదంటివానిన్నీ యెడఁగట్టివేసి యేనుఁగులతోఁద్రొక్కింపుమనిమాకుయాజ్ఞ హరిస్మరణ విడిచెదనందువాలేదా?

ప్రహ్లాద—ఇదిగో హరిస్మరణము దిగ్దేశముల వెదచల్లుటకై విడుచుచున్నాను. (అనిగట్టిగ పాడును)

(అనుబంధము 38.)

రాక్షస—(ప్రహ్లాదుఁడు పాటపాడుచుండఁగనే క్రిందఁగెడపి చేతులు కాళ్ళు బిగగట్టి) ఏనుఁగుల విడువుఁడు. (అనిగట్టిగా నఱచును)

బాలకులు—(ముందటికివచ్చి) అయ్యో! అయ్యో! ఈపాడేనుఁగులు మాయాచార్యునిఁజంపుచున్నవి యే! మనమైనఁబోయి యడ్డపడుదుమా?

1 బాలక—మిత్రులారా! మనముపోయి యేమియుఁ బ్రయోజనములేదు. ఆరాక్షసులు మమ్ములఁ బటిమివేయుదురు. నారాయణ ప్రభావమున మనయాచార్యునకేమియు బాధకలుగఁజాలదు కావున నీనాఁడందఱుఁజేరి మాగురుఁడు వెలికివచ్చినవెంటనే యతనినేకాంతమునకుఁ బిలుచుకొనిపోయి మనమందఱముగలసి హిరణ్యకశిపునిరాష్ట్రముపిడిచిపోయి వేఱొకచోట సుఖముగానుందుమని బోధింతము అతనికివేఱు బాధలులేకుండఁజేయుదము

[ప్ర ఏనుఁగులు ప్రహ్లాదునిఁ ద్రొక్కఁబోవును]

ప్రహ్లాద—(పాటపాడుచుండును)

రాక్షసులు—దురాత్మా! ఇంకనుఁజావవా? కానిమ్ము. ఏనుఁగులు ద్రొక్కిచంపిన నీ శవమే నగ్నిలోవేయ నెంచియుంటిమి. ఇప్పుడటుకాకున్న నిన్నే యందుంచి దహింతుము. (అనియెత్తుకొనిపోవుదురు.)

(వెనుక యవనిక నెత్తగా గొప్ప గ్నిగనిపించును దానిపైడుము ప్రహ్లాదుఁడునిలిచి పాటపాడుచుండును)

(అనుబంధము 39)

(అవనిక దిగజాఱును)

పంచమాంకము-తృతీయరంగము.

వీధి.

[ప్ర: బాలకులు.]

---

1 బాలక—మన తల్లిదండ్రు లిట్లుచెప్పుచున్నారే? మన మేమిసేయవలయు? అదిగో నీతివేదివచ్చెను.

[ప్ర: నీతివేదియను బాలుఁడు.]

నీతివేది—ఏమిరా? నన్నిక్కడికి రమ్మనిచెప్పి పంపితిరి?

1 బాలక—అయిన నీవేమియు వినలేదా?

నీతివేది—ఏమేమియు వినలేదే? నిన్న ప్రహ్లాదుని నేనుఁగులతోఁ ద్రొక్కించిరఁట మీ రందఱుపోయి యుంటిరఁట ఇంపైన నెనుడలిసె ఇప్పటికిని నాకింకను తలకొప్పి. దుర్భరముగ నున్నది.

1 బాలక—పినికెళ్లు తెలియవలయు మనకుతెలిపింత్రు అన్నారుగనుక వారిగోడు. వారుచెప్పుకొనిరి పాపము ఎటేకేమి తెలియరాకుండెనా? వానికెవరు చెప్పవలయు?

నీతివేది—ఏమిరా మీ తల్లిదండ్రులపోవు ఎరుటకు చిత్రముగానున్నది నాకెంతయు తెలింగింపుఁడు

1 బాలక—నీకెతెలింగింపక మే మేమైన నడుచుచుంటిమా? వినుము ఆనాఁడు మనయాచార్యుని సముద్రమున వైవఁబోవ మనము వలదని యడమువోవ లేదా? ఆవృత్తాంతము

హిరణ్యకశిపునికి నివేదించినంతట నాతఁడు మండిపడియెనఁట. మరలనిన్న మనము పోయినవృత్తాంతము రాక్షసులు రాజుతోఁ జెప్పిరఁట. రాజు రేపు నిండుసభ చేయనున్నాఁడఁట. ఆసభయెదుటనే యురిదీయుటకై మ్రానుగట్టించి యున్నాఁడఁట. ప్రహ్లాదాచార్యుని నురిబోసినపిదప మమ్మెల్లర వరుసగా నురిదీయుటకై యేర్పఱిచి యున్నాఁడఁట. మమ్మెల్లరఁబట్టుకొని నిర్బంధమున నుంచుటకు సేవకులమాయిండ్లకీరాత్రియే పంపనున్నాఁడఁట. మాతలిదండ్రులు మమ్మెక్కడికైన వెడలిపొమ్మని బోధించియున్నారు. ఏమిసేయుదమని యాలోచించుటకై యిందుజేరితిమి. ఇది మాకథ.

నీతివేది—మీరేమినిర్ధార మొనర్చియున్నారు?

1 బాలక—ఏమియు నిర్ధారమొనర్పలేదు నీకొఱకై వేచియుంటిమి. ఇందేయుండి ప్రహ్లాదునితోఁగూడ నురిదీయఁబడుదమా లేక దేశభ్రష్టులమై కానరాకుండఁబోవుదుమా? ఈరెంటిలో నొకటి కర్తవ్యము.

నీతివేది—నాయభిప్రాయము చెప్పుదునా?

1 బాలక—చెప్పుము

నీతివేది—ప్రహ్లాదాచార్యుని నొంటిగవిడిచి మనము వెడలిపోవుట యెంతయునయుక్తము అతఁడురిదీయబడఁజాలఁడు అతని నారాయణుఁడు కాపాడఁగలవాఁడు మన యాచార్యుఁడు మమ్ముఁగాపాడువాఁడు ఒకవేళ నతఁడురిదీయఁబడి ప్రాణములఁ బాసెనా యతఁడు పోయినపిదప మనముండియుఁ బ్రయోజనములేదు కావున సంతోషమున మృతిజెందుదము ఒకవేళ నతఁడు కాపాడఁబడి మమ్మురివేసెరా యతఁ యేమేమివ్వగల యాచార్యసంభావనయని యెంతెము ఎట్లుచూచిన నిది యేవిధానము.

బాలకులు—భళీ! భళీ! నీతివేది. బాగుగఁజెప్పితివి మాకెల్లరకిని యేయభిప్రాయము

(అనుబంధము 39)

(నిష్క్ర)

పంచమాంకము-తురీయరంగము.

హిరణ్యకశిపుని యాస్థానము.

[ప్ర: హిరణ్యకశిపుఁడు, మంత్రులు, సేనాధిపులు, సేవకులు.]



[శుక్రుఁడు. చండుఁడు. అమర్కుఁడు. ప్రహ్లాదుఁడును బాలురనుభుజ బద్ధులై యుందురు. ఆస్థాన స్తంభములు మనోహరమైనవి కనుపించు చుండును. ఒకచోనురిమ్రాను గనిపించును.]

సేవక—అయ్యా! మేముమంచి పగ్గములతో నెన్నిమారులురి వేయ నెంచినను బగ్గములు దెగినవి మాతప్పితముగాదు ఈసారియినుపసంకెలలఁ గట్టియున్నారము ఇంకతెగుటకుఁగారణములేదు మన్నింపుము ఇదేమరల నెత్తెదము (అని ప్రహ్లాదుని మానున నెత్తియురివేయుదురు) (యినుపసంకెల తుత్తునియలై క్రిందఁబడును అందఱు నాశ్చర్యమునభినయింతురు.)

హిరణ్య—(గద్దియడిగివచ్చి) (స్వగతము)

ఉ॥ మ్రుంచితివార్ధులఁ గదలనొత్తితిశైలతటంబులందుద్రో
బ్చించితిశస్త్రరాజిఁబొడిపించితిమీదనిభేంద్రపఙ్క్తిఁద్రొ
క్కించితి ధిక్కరించితి శపించితిఘోరదహాగ్నులందుఁద్రో
యించితిఁబెక్కుబాధలఁగుంచితిఁ జావఁడిదేమిచిత్రమో॥

(ప్రకాశము).

సీసమాలిక

హిరణ్య—కాలాహితతుల తోఁ గఱపింగఁజేసినిఁ జంపంగఁబంచితిఁజావ
వైతి!

ప్రహ్లా—గరుడవాహనమున నయోధ్యాయధుసునుకాలుచుచ్చోఁ గంబులఁద్రుంచు టెంత!

హిరణ్య—ఉడికించునగ్నిలోఁ బడఁద్రోసికాల్చినిన్ జంపంగనెంచితిఁజావ
వైతి।

ప్రహ్లాద—తాపత్రయములెల్లఁ బాపుధీరునకు నాచిఱుత
మంటలఁజల్లఁజేయుటెంత।

హిరణ్య—విలయంబుగాభూరిజలరాశిముంచినిన్
జంపంగనెంచితిఁ జావవైతి।

ప్రహ్లాద—కడఁగిసంసృతివార్ధిఁ గడజేయువానికిఁదెలియఁగొం
చెపువార్ధిఁదేల్చుటెంత।

హిరణ్య—పగమీఱిమదపుటేనుఁగులచేఁద్రొక్కించి చంపంగ
నెంచితిఁ జావవైతి।

ప్రహ్లాద—కరిరాజవరదుఁడైయరుదారువానికి నీగజశక్తి
మాయించుటెంత।

హిరణ్య—వెగటుగానసహామావిషముద్రావించినిన్
జంపంగనెంచితిఁజావవైతి।

ప్రహ్లాద—పలభోగిరాజశయానుఁడౌ విభునకునీయల్ప
విషముమాయించుటెంత।

ణ్య—కడఁగిమాయలనెల్లఁగల్పించి
ఎంచితిఁజావవైతి।

ప్రహ్లాద—విఁలోనియెల్లమాయలడంచువానికాదను
ఒమాయలడఁచుటనఁగనెంత।

హిరణ్య—ఎన్నివిధములనోసినన్న హింసబెట్టి
చంపఁగాఁబంపినన నీవుచావవైతి।

ప్రహ్లాద—అసురనాయకానీకేలయజ్ఞఫంగి
మాధవుని భక్తులకునెందు బాధగలదె॥

హిరణ్య—ఓరీదురాత్మా ! ఎన్నివిధములనో నిన్నుఁ జంపనెంచితి. విఫలమనోరథుఁడ నైతి. నీకేమైన మందు మంత్రము తెలియునేమిరా చావకుండుటకు.

ప్రహ్లాద—అయ్యా ! మందు మంత్రములేక యింత బ్రదికియుండుటకు సాధ్యమా ? నా మందు వినుము

సీ॥ ఎల్లెడసేవింపనుల్లసిల్లెడుమందు మందులలో
నెల్లమంచిమందు।

పాలుపారభవరోగములనుఁదీర్చెడిమందు

కడుకొనియెందైనఁగానంబడెడిమందువెదుకంగఁ
బనిలేకవెలయుమందు।

పథ్యంబపథ్యంబుపలుకఁగోరని మందువండకనూరకఁ
బరగుమందు।

దనరుహరిపాదతీర్థంబు తప్పనింక।
నొక్కయనుపానమునుఁ గోరకున్న మందు।
అదియెఁజెప్పెదనేమని యడుగుదేని।
సమ్మదముమీరతులసీదళమ్ముతండ్రి॥

ఇంక నామంత్రమంటివా అదియెఁజెప్పెదవినుము.

సీ॥ కమనీయసద్గుణ గణములకెల్లనాకర్షణమం

భరియింపఁగారానిపాప సంతతికిదిగ్బంధనమం
త్రమైకదియనీదు।

అనయంబుదుశ్చింతలన్ను భూతతతికినుచ్చా
టనమంత్రమైసడలఁజేయు।

కామాదులగులోనఁ గదురుశత్రుపులకుమార
ణామంత్రమైమంఁదజేయు।
దానికిపురశ్చరణమును, దానములును
హోమమునుజపమునుశాంతియొకటిలేదు।
రెండుమూడక్షరములలో నిండియుండు
నదియుమాధవయను మంత్రమమరవైరి॥

హిరణ్య—పాపకర్మా! మాధవమాధవయని యూరకవదరెదవే వైకుంఠమునంతయు వెదకివచ్చితినే చిక్కియుండిన గుమ్మిచంపుచుంటినే? అప్పుడెక్కడనుండె నిప్పుడెందున్నవాఁడురా?

ప్రహ్లాద—అయ్యా! ఎల్లకడలనున్నవాఁడు నీయందునాయందు, చూచినపదార్థముల యందు. ఇందున్న వాఁడందున్నవాఁడనిచెప్పనేల? ఎందుదిలఁచిన నందున్నవాఁడు.

కం॥ ఇందుగలఁడందులేఁడని
సందేహమువలదు చక్రిసర్వోపగతుం।
డెందెందువెదకిచూచిన
నందందేగలఁడుదాన వాగ్రణివింటే॥

హిరణ్య—చూపఁగలవా వానిని? ఎందుండుజూపుము పొడగూపెనావానిని, వానితోడనిన్నుఁ జంచిచెండాడెద. (అనిచేబట్టియీడ్చును)

ప్రహ్లాద—ననుఁ జూపమననేల? నేనీస్థలమని చెప్పనేల? నీవేకోరికొమ్ము నీవేకనుఁగొమ్ము.

హిరణ్య—దురాత్మా! ఇదేచూడుమీ ఖడ్గము దీనిలో విష్ణువును చూపకున్న యిప్పుడే నీతలఁ దునుమాడెద ఎంద్దైననున్నాఁడా? ఈ ఖడ్గముననున్నాఁడా? ఈసింహాసనముననున్నాఁడా? ఈ దివియనున్నాఁడా? ఈస్తంభముననున్నాఁడా?

ప్రహ్లాద—నీ వడిగినయన్నిటి యందును, యింకనడుగఁబోవు నన్నింటియందును న్నాఁడు.

(అనుబంధము 40)

హిరణ్య—చూపకహ మ్ము. చూపరాకుటిలమానసా! ఈ స్తంభమున (అని స్తంభమును చేతితో గట్టిగఁగొట్టును) (ఉరుములు మెఱుపులు మహాధ్వనులు పుట్టును. మహాధ్వనితో స్తంభము రెండైపడును).

[ప్ర: స్తంభము మధ్యనుండి నృసింహామూర్తి.]

హిరణ్య—ఔరా! నీవా నారాయణుఁడవు? ఇప్పుడెందు తప్పించుకొనఁ గలవు?
(ఇరువురు యుద్ధమాడెదరు. నృసింహుఁడు హిరణ్యకశిపుని కడపపైఁబరుండఁ బెట్టి గోళ్లచే ప్రేగులాలించిహారము వేసికొనును).

[ప్ర: శీఘ్రగమనమున నలువైపులనుండి లక్ష్మి, ఇంద్రుఁడు, శచి, దిక్పాలురు, ఋషులు, నారదుఁడు, బ్రహ్మ, సరస్వతి.]

అందఱు—(చేతులు జోడించుకొనిభయమునభినయించి నృసింహుని వైపునఁజూచెదరు)

ఇంద్ర—దిక్పాలులారా! ఋషీంద్రులారా! ఇట్టిభయంకరాకారమెందునుఁ జూడము. పలుకరించుటకైన నుతించుటకైన సాధ్యముగాకున్నదే. ఎవ్వరీ నరసింహ హరిని మాటలాడింపఁగల వారు?

ఋషులు—ఎవరికిసాధ్యమబ్బా! ఎవ్వరిచేతనుఁ గాదు ఇదే మాతల్లిలోకమాతరమాదేవి వచ్చియున్నది. ఆమెకైన సాధ్యమగునేమో?

లక్ష్మి—అయ్యలారా! నాచేతనుఁగాదు నామనోహరునికిట్టి యాకారమిట్టి యాగ్రహ మెందెందు నెఱుఁగ. నేనిప్పుడు మాటలాడింపఁజాల.

ఇంద్ర—నారదా! నీవెప్పుడును రమారమణు నొద్దగానమొనరించి చనవుఁబడిసినవాఁడవు నీవింపుకయిపుడు మాటలాడింపరాదా?

నారద—అబ్బా! యిదిగానమునకుఁగాలమా? మానమునిలుచునా? ఏమోయెప్పుడైన శాంతభావముగానుండి యామహాత్ముఁడే నన్నింత వీణవాయింపుమన్న యట్లుమీటుచుంటిఁగాని నేనైమాటలాడించునంత చనవునాకుఁగలుగదు ఉండేఁబో. ఇట్టివేళనదిపనికివచ్చునా? కాదు. కాదు.

ఇంద్ర—ధాతా! నీవుకుమారుఁడవు నీతల్లికాదనియో ఈకుమారుఁడు వలదనియో, నీకే ల శ్రమ నీవలెనని యింతవరకూరకుంటిని నీకిఁకఁభయమేదు

బ్రహ్మ—దేవేంద్రా! కొంచమోర్చుకొనుఁడు ఇప్పుడు సమయముగాదు. కొంచెము శాంతిపడనిమ్ము

(అనుబంధము 41.)

ప్రహ్లాద—నృసింహుని సమీపించి మహాత్మా! నాయెడఁగల యవ్యాజకరుణచేఁ గదా నామాటదక్కించితివి నీదర్శనముఁజలని ధన్యతనాజనమని మరణముపలనఁ గలిగిన

దుఃఖమును సహితము మాన్పించె. శరణాగతరక్షకా! ఇదేనమస్కరించువాఁడ (అని నమస్కరించును).

నృసింహ—కుమారా! లెమ్ము. నీభక్తికి సంతసించితి (అని

అందఱు—(కరతాళ ధ్వనియొనర్చి మంగళము పాడుదురు)

(అనుబంధము 42.)



మంగళం



In Memory of Late I Sanjeeva Rao
Pleader, Presented by Nephews

Appendix-అనుబంధములు.

రంభ:—వింతాయెఁ వినఁ సంతసమాయెనుగా।
దేవేంద్రా! సురనాథా!
అడగెను దేవారి బెడిదపుఁదపమునఁగూరి।
పడిప్రాణంబెడబాసి ॥౧॥
మనసుననానందమును మిగులగనీవొంద।
దనుజుండు-మృతిఁజెంద॥

(అనుబంధము 2.)

లీలావతి:—కటకటకటా-నన్నెవ్వరుఁగావరారుగా।
కుటిలతతోనీచాత్ముఁడు-గోడుపెట్టఁగా॥
అనాథనై యున్ననను-మనసులోనను।
కనికరమే-గణింపక-కడఁగి తెచ్చెఁగా॥
మనఁజాలఁ-బాపమింత-మహినినుండనే।
తనరంగా-నన్నుబ్రోచి-దయఁజూడరే॥
అరణ్యమందెవ్వరు-నాదరంబున
గదుణించినన్ను నేఁడు-కాపాడరారే
విరోధ-మెంతయో-పెంచినాఁడుగా
ధరలోన-నింతపాప-కార్యమున్నదే॥

(అనుబంధము 3.)

గేయము.

నారదుడు—మురారిదానవ-విరామ కేశవ-పరాత్పరాభవ-మోచనా-
హరాదివందిత-ధరాధినాయక-వరాంబుజాతవిలోచనా-అపార
నిస్తులశ్రీప్రాకరాసక్తపాపతతి-విచ్ఛేదనా-విపాక కారణ-విప
క్షనాశన-సుపావనామధు-సూదనాదినాథ-పాలన-యనార
మావరవినాయకాంచితవాహనాఘనాఘనాంచిత-దేహవి
గ్రహా-సనాథలోకవిమోహనా॥

(అనుబంధము 4.)

లీలా:——తాపసపుంగవమా-వింటికాదే
పాపమెునర్చెను-బాకవిరోధి ॥ పల్ల ॥
ఇంతయుగ్రూరత-నెంచకయీలాగున
పంతముతోనిటు-బాధలజేసె॥

నార:——ఈసతియాడినదే-నిక్కమానె
వాసవయింతటి-పాపముకలదే

వైరముసేయఁగఁ-గారణమేమీ॥

ఇంద్ర:——మానికులాభరణా-యీలతాంగి
నేనిటుతెచ్చుట-నేరమెుచెపుమా
వైరములేదీగర్భ-బాలుఁడుక్రూరుఁడని
కోరితినీమెుకు-మారువధింప ॥ ౧ ॥

(అనుబంధము 5.)

విష్ణు:——మానులార వానికిఁ-మంచికాలవిష్ణుఁడు
మంచికాలమిప్పుడు-కొంచెమట్లులుండనీ ॥
ధాతయొసంగినవరముల్-తలఁపవలదెనామదిలో
చూతుఁగాకముందువీని-జోలియిప్పుడేటికి
జోలియిప్పుడేటికి-నే-తాళవలయునూరక ॥

(అనుబంధము 6.)

(అనుబంధము 7)

ఇంద్రుడు:——శ్రీవాసుదేవామాధవా-కావావెదాసుసి
ఘాపంబునందు-సిన్ను నేవేళనెంచద॥
పీపాదనీరజాతముల్-బూజపెనూరమిఁ
గాపాడవేదయాకరా-యాపన్నరక్షకా ॥

(అనుబంధము 8.)

విష్ణు:—ఓసుర గురుసురవరులారా। వలదింక-మనమునశంక
ఆతుర్థమునఁదలఁకఁగ నేలా।చనుడింక-మీపురివంక
యిది-భరమనితలఁపకుఁడయ్యాహితులారా-స్థిరమతులారా
జింతమానుండు-మీమదిలోవెతపోనిండు ॥

(అనుబంధము 9.

లీలా:—రారా-ధీలోలా-నాబాలా
రాజితగుణజాలా ॥ పల్ల ॥

కాలియందెలు-ఘల్లునమ్రోయ-బాలారమ్మిందు
బిరబిర-బాలారమ్మిందు-బాలారమ్మిందు
తనయా-లీలల్గనుగొందు ॥ ౧ ॥

తటపటనంజలఁ-దాళము వేసి-యిటురారాపుత్ర
గునగున-యిటురారాపుత్ర-ఇటురారాపుత్ర
తనయా-హేమాంచితగాత్రా॥
డామకృష్ణకవి రత్నముఁబ్రోవఁ-దామసమింకఁ
దగదురా-తామసమింక-తామసమింకఁ
తనయా-తనుజితమీనాంక॥

(అనుబంధము 10.

లీలా:—సుకుమారా-గుణశాలీ-అకలంకానసలాలీ. ॥ పల్ల॥
మదనసమంచితరూపా-మానితనిర్జితపాపా।
నిదురపో-చిటిపాపా-నేపాడెదని దెజోజో॥
జోజో ముఖజితచంద్రా సురుచిరభోగజితేంద్రా।
లాలితసద్గుణజాలా-లసమానాశ్రితపాలా
లాలీకవిరామకృష్ణ-లాలితసురుచిరబాలా ॥

(అనుబంధము 11.)

ప్రహ్లాద:—నారాయణభజనంబుధరలో-సారంబై నదిగా
నోరారంగను జేయఁగ రారే-సారంబై నదిగా॥
పగలును రాతిరిమానకయుండ-భజనము జనులారా
మిగులసంతసంబదిమదిలోనన్-వగవక చేయండిజనముల్॥
ఏంతగుభక్తినిభజనమొనర్చ్పుడు-వేగమె కేశవునిన్
సంతసమారఁ-జింతలుదీఱ-సల్పుఁడుమీమదిలోజనముల్॥
సారసాక్షునీచరణకమలముల్

(అనుబంధము 12.)

ప్రహ్లాద:—చేరికొలుతుశౌరీ-శ్రీరమణా-గిరిధారీ ॥ పల్ల ॥
వైరివిదారీ-పాపహారీ॥

క్రూరదనుజవైరీ-శ్రీరమణాగిరిధారీ ॥అను॥
కమలచరరో-కాంతకరుణా
విమతచయ హరణా
విమలధామా-వినుతనామా
కమలావరనామా ॥శ్రీరమణా॥
సామజపాలా సద్గుణజాలా
భామితబహులీలా
రామకృష్ణకవి రక్షణశీలా
సామగానలోలా ॥శ్రీరమణా॥

(అనుబంధము 13.)

ప్రహ్లాద:—మానసంబున నానందమాయె
ఆనందమాయె-బ్రహ్మానందమాయె।
కోరికోరీ-చేరిపిలువ
నారాయణాయన్న నామంబెచాలు ॥ ౧ ॥

హరినారాయణు-దురితనివారణు
గరుడశతాంగుని-స్మరణంబుమీఱ ॥

(అనుబంధము 14.)

ప్రహ్లాద:—జగములోదైవమీవె-యీ-జగములో
మిగులవెదకికనుఁగొంటిమురారీ
పగలనడఁచి పరమానందమెసఁగ ॥జగ॥

చింతలఁబాసితి-జేరఁగవచ్చితి
సంతసమారఁగ నీకడకిపుడే
సంతోషమారంగఁ-గాపాడుశ్రీహరీ ॥జగ॥

నీదయనాయెడ-నిండగనెందును
ఖేదముగల్గదు-మానసమునకుఁ
ఆదరమారంగఁ-బాలింపుమాధవా॥

(అనుబంధము 15.)

ప్రహ్లాద:—మన్నించికావవేదేవా-కరుణించిచేకొనిమనవి
సేవించివేఁడెదమునిన్నుఁ-బాలించియీఁగదేభక్తి ॥
నీసమానదైవమునెందుఁ-గన-రమారమణనన్నిందు
నీకుమారుఁడనిసొంపొందు-కరుణా-కరుణమానకో
గోవింద-కలి-తమానితా శ్రితబృంద॥

(అనుబంధము 16.)

ప్రహ్లాద —కమలనయనశౌరీ-కలుషహర-కమలనయన
కమలవాసినీకాంతమునివరా-ఘనఘనదయాకరా ॥
సురపాలనమనసిజ సుందరమాధవసదా
నీ-లీలలమనసునఁగొనియాడుదుముకదా
శ్రీలోలాశ్రితవారరంజన ॥కమలవాసినీ॥

నినుఁబాయనిభక్తినుతింతుఁగదాగిరిధరా
నా-రాయణాధరాధారాదానవహారా
మాయాతీతగుణాంచితాహారి ॥కమలవాసినీ॥

(అనుబంధము 17.)

ప్రహ్లాద:—దీనార్తిపాలనా శ్రీనాయకా।
శ్రీనాయకా-హరి-శ్రీనాయకా
మీనావతారా-మానాయకా ॥
వేదాంతవేద్యా-కేశవా-దామోదరా
నిత్యాదరా-వనజోదరా
నీదాసుఁడను బాలింపుమా-సాదరంబున
పాదాంబుజంబులకా-భక్తిమెయిఁగా-
మోదంబు మీఱఁగ మ్రొక్కెదనే॥ శ్రీ ॥

(అనుబంధము 18.)

ప్రహ్లాద:—కలుషహరణ-భువనభరణ-జలజచరణరారా ॥
దళితదానవరా-కలితనిర్జరా-జలజనయనరా ॥
దినాధిపతి-చంద్రమా-దివ్యలోచనా
అనాధరక్షకా-మాధవా-హరిరోచనా
ప్రణుతపాలనరా-వినుతసద్గుణరా-మనసిజపితరా
కరీంద్రఘన-రక్షణా-సురవందితా
గరుడగమనరా-నిరతపావనరా-దురితమథనరా ॥

(అనుబంధము 19)

ప్రహ్లా:—తలపుమానఁగ తండ్రిసాధ్యమే-ధ్యానవారి పేరు ॥
మఱఁగియెందు-మానసవీధిని వెలసియుండగ విడువకుండగ

లీలా:—ఏలచేయఁగ నింతకోపము-చాలుఁప్రాణనాథా
బాలుఁడు వేఱే-పాపమెఱుంగడు-మేలుగల్గునె బాలకుఁజంప

హిరణ్యా:—వైరిగాక వాఁడు పుత్రుఁడే-వారిజాక్షీ క్రూర
యూరకయింతయోరిచికొంటిని-నోరువజాల నేనూఅడుమింక॥

ప్రహ్లా:—అమ్మయి దేటికి అడ్డముపల్కాదుసమ్మతిజెందుముచంపఁగరా।
నిమ్ము శ్రీహరి-యేగలఁడేటికి-నుమ్మలింపఁగ-నూఅడుతల్లీ॥

హిరణ్యా:—కావర మెంతయుఁగానఁగ నయ్యెనె-యేపగమానుడప నీ
తులువ దేవివీనివధింపకయుండిన-భూవలయంబునఁ బోవునా
కీర్తి॥

(అనుబంధము 20.)

హిరణ్యా:—విడిపింపు-తలపోసి-వీనిమతముఁ
విడకున్న వీనిఁజంప-విధియింతునిక్కముగఁ
బడరానిబాధలింకఁ-బడఁజేయువాఁడసతి॥
భామరో-నీకు-కొడుకు-కుండంగా
వలెననినీమానస-మునఁదలఁచితివే
తామసముమానవే-దండించి
బోధించి-వేధించి-బాధించి-సాధింపవే॥

(అనుబంధము 21.)

లీలా:—మానుమునాయనా-యీమతము
కానవెతండ్రికా-దుర్మతము
బాలకయాతఁడు-తాళఁడుకోపము
చాలును-పాపమగున్॥

(అనుబంధము 22.)

హిరణ్యా—నాతోసరీ-పోర-నేరీ-వీరుల్-ధరనోరీ
ననున్ గొల్వంగ-హరబ్రహ్మాదుల్-కడున్ రారోరి॥
నాకంటె వేతొక్క-నాథుఁడున్నాఁడ యీలోకములేలన్.
ఆకులతను జెందు-ఘన-నాకవాసులెందు
నాకుదాసులై-నతులొనర్చుచున్నారే॥ ॥౧॥

ఎక్కువమాటల-నేటికినాడఁగ-దక్కవునుమ్మా
ఎక్కడనెప్పుడైన-హరి-నెంచినంతలోన
చక్కాడెదనీ-యుక్కడంతుఁబోరా ॥

(అనుబంధము 23.)

హిరణ్యః—ఓరీ-దురాత్మా విరోధంబు-తగునా
పార-చూడు-విధియింతుఁగదరా
పర్వతమునుండి-పడఁద్రోతుఁగదరా॥
మూఢా-యింకైనన్-మురారిన్ వదలరా
వీడకున్న నీ-ప్రాణమెపోవురా
గాఢముగాఁగోపమునన్-బడెదురా

(అనుబంధము 24.)

ప్రహ్లాదః—వాసుదేవా-పీతాంబరా-పతంగవాహనా
శ్రీసతీపతీ-చిత్రవర్తనా ॥ పల్ల ॥
దేవ-దేవా-జనార్దనా-దినేంద్రలోచనా
భావనాతీతా-భద్రదాయకా ॥

(అనుబంధము 25.)

నారః—నారాయణ-దామోదరా-నగారిపాలనా
శౌరిగోవిందా-శంభుసన్నుతా ॥

(అనుబంధము 26.)

లీలా :—రార-తనయా-బిరాన కుమారా
నేరమెల్లను దయన్ నీవు సన్నించర ॥పల్ల॥
హిరణ్య—అయ్యనా-నేరమే-మందునింక
నెయ్యమంతా-నీగినిన్నుఁ
డెనిక్-దెగటార్చఁగా ॥

లీలా :—అన్న నీముద్దుమోము మందమార
నెన్నఁడింకఁ జూచుదాన
నన్నుఁబ్రోవంగమా-యన్న యిందె
నాయనా రాగదే-నామది చెలంగఁగ ॥

(అనుబంధము 27.)

ప్రహ్లాద:—శ్రీవాసుదేవా-మాధవా-కావావెదానుని
భావంబునందునిన్ను నే-నేవేళ నెంచెద ॥పల్ల॥

నీపాదనీరజాతముల్-జూపవెకూరిమిఁ
గాపాడవేదయాకరా-యాపన్నరక్షకా॥

(అనుబంధము 28.)

రాగం-తాళము.

హిరణ్య:—ఘోరపాపి-బుద్ధివిహీనా-క్రూరాచారా మదాస్పదా
తీరునూమదటంక-నెదుటనిలువకుర-తెగనరికెదరిదె॥

రా

హరీహరీయనునారడికూతలు-దురుద్యమంబునఁద్రోయకురా
సురారిశేఖరుల్-కరాళరీతిగా-బిరానవచ్చియీ
దురాత్ముఁజంపుఁడీ-కరుణింపక-దఱిగాదు॥

(అనుబంధము 29.)

రాగం—తాళము

నారద:—నారాయణ-నారాయణ-నారాయణ శౌరీ

(అనుబంధము 30.)

రాగం-తాళము.

ధీరగుణా

(అనుబంధము 31.)

రాగం—తాళం

నారద :—తలపరెజనులు-హిరణ్యాకశిపు దైవముగాగ
అలఘువిచారుని-అంచితధీరుని-ఆశ్రితమందారు ॥
హరియెందుకొ ఆహరుఁడెందుకొ-మనహిరణ్యా
కశిపుఁడు-పురుషోత్తముఁడని పూజించిన
కడుపుణ్యంబేపారు ॥

(అనుబంధము 32.)

రాగం—తాళం

ప్రహ్లాద:—ఆహరియే పరదైవమా హరియే ॥
ఆరయధారుణి-లోన ॥ పల్ల ॥

దేహముద్ధరియించి-తెలివింతగలవారు
దినదినమునుగొల్వ రాదే శ్రీ ॥ అను ॥

పరమాదరమున-భక్తులనెల్లను
నిరతంబుఁ బ్రోచుఁగదా
హరిహరియనినామ-స్మరణంబు సలిపిన
గరుణించురామకృష్ణ-కవినుతుఁడా ॥ ॥ ౧ ॥

(అనుబంధము 33)

రాగం—తాళం.

దయ-యేపారఁగా-నన-తాపము పోవమమ్ముఁ
గాపాడఁగావే-శ్రీహరీ ॥ పల్ల ॥

నేడుమాపాల నీకృపఁజూపుచుఁ-బాపము లెల్లన్ను బాపవే ॥
ఘనవిలాసము మీఱఁగాఁగల కాలమున్నదుభక్తితో
నినుభజించెడువారలోపర నీరజాయత లోచనా ॥
దినముచేయుదుమెంతయున్నఖి దీఱనీదగు సేవలఁ
గనికరంబుచెలంగగా మముకావరావెరమాధవా ॥

మన-మానందముఁ జెంది జానారఁగా-దయ
రానీయవే కరుణానిధీ ॥

(అనుబంధము 34.)

రాగం—తాళం

ప్రహ్లాద .-- -నీ-సరియెవరున్నారు హరీ-యిల-
కరుణతోడనా-శ్రితులఁగావఁగా
సరసిజాసనాద్యమరవందితా ॥ ॥ నీసరి ॥

దేవసన్నుతా-దినమణినయనా
బ్రోవగరావే-యసురహరా
భావమందునిఁ దలంతునెపుడుఁ
శ్రీవరామహా-దేవపూజితా ॥

(అనుబంధము 35.)

రాగం—తాళం

కరుణాలోకా-వరశ్రీలోలా-మముఁ
బాలింపవే దేవపాలా॥
ఉచితా-లాపములను లాలించి-
మముచాలాకృపను గావరాదే ॥
నీనామకీర్తనల్ నిరతంబుభక్తిచే
మానసము నందునించి
ఆనందమారఁగా నందంబుమీరఁగా
యేనాఁడు నినుఁగొల్చు వారలో-పర
శ్రీనాధ దయమీఱఁ బ్రోవవే ॥

(అనుబంధము 36.)

రాగం—తాళం.

ప్రహ్లాద:—మురవైరి-పాపహరా-రావేనను-గావంగా॥
సరసిజభవ-హరముఖసుర-సన్నుతపర-నామహరిశ్రీ॥
స్వాంతములోననినున్-సన్నుతుల్ జేయుచుందున్
వింతగానీతనువున్-వేగతుల్ గనుచుందున్
చింతల్ బాపవెయో-శ్రీహరి నినుగందున్
ఎంతయు నభక్తినినే నెప్పుడున్ కథవిందున్
వంతలుదీరంగ-వాక్కులీడేరంగ
జెంతకు చేరంగ-శ్రీరమణా॥

(అనుబంధము 37.)

రాగం—తాళం.

హిరణ్య —కడమాటయిదా-కట్టికానీరా
విడిచెదా-లేదో-విష్ణునిచింత ॥పల్ల॥
కడికండలుగా-గావించెదనీ
పడలిచావంగా-హరినెంచితివా।
పిడుగులనడచెద-మెడవిఱిచెదరా
పొడిచెద నేని-య్యెడ నేఁగనరా ॥౧॥

(అనుబందము 38.)

రాగం—తాళం

ప్రహ్లాద—భీతివారణా-పీతాంబరా-ప్రేమగావవె
మాతల్లిని ॥పల్ల॥
ఎల్లవేళని-న్నెంచువాఁడనే-విన్నసిల్లుచూ
తల్లిగావవే ॥౧॥

(అనుబంధము 39)

రాగం—తాళం.

నారః—గోవింద-దామోదరా-నారాయణ
వనజాక్ష-శ్రీనివాసగోవింద॥
శ్రీమానాయక-కామితదాయక
ప్రేమానుసంధాయకా ॥౧॥
వేదవినోదన సాధుప్రసాదన
మాధవమధుసూదనా ॥౨॥

(అనుబంధము 39.)

రాగం—తాళం

కోరిభజింతుము గోవిందుᳲ

(అనుబంధము 40.)

రాగం-బిలహరి-తాళం ఝంపె.

హిరణ్య —చూపఁగాగలవెయో-శంకరహరిని ॥పల్ల॥
చూపకుందువ్రసుమా-పాపాత్మకా ॥అను॥
ఆనాడువైకుంఠ-మంతయుᳲ వెదకితిని
కానరాఁడాయెనా-కలుషాత్ముఁడు
హీనుఁడామాధవుం-డెటుపోయెఁజెప్పరా
యేనాఁడుచేరెరా-యెందుండెరా॥
దీనుఁడై మానముం-దిగనాడిచనినవాఁ
డేనాటిదైవముర-యిటులాడఁగా॥

(అనుబంధము 41).

ఆభేరిరాగం • • ఆదితాళం

ప్రహ్లాద —ధరలోనఁగలదేనీ-సరిదైవ-మరరే
సరసిజ-లోచనా-సలలిత రోచన ॥ పల్ల ॥

అరుధారం-గరుణించి-పరిపాలింప-గరాదె
పరమే-శరమా-వరసు-స్థిరకరుణన్
బరమాదరణన్ ॥
వినయంబు-నిండారంగ-నిను వేడు-కొనువాఁడ
మనసారంగ-వినినీదయ-మనుపంగను-రాదే
నను బ్రోవం-గను వేతె-ఘనుఁడెవ్వ-డున్నాఁడు
వినిపించెదనా-మనవిన్-వేగన్-వినుమా
రామకృష్ణనుత ॥

(అనుబంధము 42.)

రాగం—తాళం.

శ్రీవరా-మునివినుతా॥శ్రితపరిపాలన
నిగమకళిందేవా-నందనా-ధీరవినుత మంగళం॥
నీ-అనుపమ కరుణను నే-వినుతి
సలుపగలనా- ॥యిశనశి.



CORRECTIONS.

పేజి 33 పంక్తి 21 కడపటినుంచి

ప్రహ్లాదునివచనము:—"ఇంతవాయించిన డమడమ వాగువాద్య ముగదా! ఆ శ్రీహరిని పూజించని చేతులొక్క చేతులా! కట్టెగతి తెలుగదా! రమారమణునిచూడని కన్నులు కన్నులనవలయునా! దేహమనుగోడయందుంచిన జెరుగండ్లనవలయుగాక." అని చదువరు లెరుంగవలయు.

అనుబంధము:—11 పాటలో కడపటిచరణము "సారసాక్షనీ-చరణ కమలమల్ యనునది." అనుబంధము 12 పల్లవిగా భావించవలయును.

అనుబంధము 39 పాటలో.

కోరిభజింతుము-గోవిందుణ్-మదినారమణుని ముకుందుణ్,
నీరేజనేత్రుం-సారాసనాభుని--వారసికన్యకానందుణ్.
మానాసమునందు-మానాని భక్తివర-దీనాది
హరినాభ్యాసుణ్-శ్రీనివాసుణ్-జ్ఞానబాసుణ్-మీనాది
రూపవిలాసుణ్-కరుణనందమనో వికాసుణ్ ॥ ॥ కోరి ॥

అనుబంధము 18 పాటలో.

"సురవనందితా-సురారిహర-శ్యామకృష్ణ సుకవివందితా."
అని నుడుగును సవరించికొనవలయును

అనుబంధము 42 పాటలో

ఘనశశివరనయనా-ఘనసాశ్రితా-సనాతనా-
జనార్దనా-ఘనారినిచాయ వినాశనా ॥ శ్రీవర ॥

శ్రీమోల్ల-మముకరుణనను పాలింపు-తగమనపుల్ల
నాలించి-సుఖవనధిని దేలించి-మించీ-రా-మా-
కృష్ణా-పా-లా-మంగళమగు. ॥ శ్రీవర ॥

శ్రీ

అభిజ్ఞాన మణిమంత నాటకము.

లేక

(చంద్రహాస)

ఇది 5 యంకముల తెనుగు నాటకము.

బళ్లారిలోనుండిన డిస్ట్రిక్టుకోర్టు వకీలు

"ఆంధ్రనాటక పితామహ" యను బిరుదువహించిన

ధర్మవరము - రామకృష్ణమాచార్యుల చేత

రచియింపబడి.

డి. కె. కృష్ణమాచార్లు, వారి సహోదరులవల్ల

ప్రకటింపబడియె.

మొదటి కూర్పు.

చెన్నపురి.

పార్కర్ అండు కంపెనీవారి

పియర్ లెస్ ముద్రాక్షరశాలయందు ముద్రింపబడియె.

1916.

[క్రయము రూ. 1-0-0.]

శ్రీ

ఈ నాటకమునందలి ముఖ్యపాత్రలు.

పురుషులు.

సుదర్శనుఁడు—(కుంతలరాజు) అం. I. రం. 1, 4 అం II రం, 2, అం. IV రం. 3, అం. V రం. 1, 2. 3.

కుంభీనసుఁడు—(సుదర్శనుని మంత్రి) దుష్టబుద్ధియని మరియొక పేరు) అం I రం. 1, 2, 4 అం II రం. 2, 3. అం III రం 1, 2, అం IV రం. 1, 2, అం V రం. 2, 3.

మదనుఁడు—(కుంభీనసుని పుత్త్రుఁడు) అం II రం. 3, అం III రం 3.) అం IV రం 1. అం V రం 1, 2, 3.

చంద్రహాసుఁడు—(సుదర్శని మేనల్లుడు, కథానాయకుఁడు) అం III రం 1, 2, 3. అం IV రం 1. 2 అం V రం 1, 2, 3

మణిమంతుఁడు—(చంద్రహాసుని చిన్ననాటిపేరు) అం I రం. 3.

కుళిందుకుఁడు—(చందనావతిరాజు) అం I రం. 3. అం III రం. 1, 2.

గాలవ—(కుంతలాస్థానపు జ్యోతిష్యుఁడు) అం I రం 2.

సదాచార నాగరికులు (చందనావతిలోని వారలు) అం II రం I

జంఘాలుఁడు—(రాజసేవకుఁడు), అం III రం 1.

బిందోజి—(పాము లాటవాఁడు) అం IV రం 2. అం V రం. 2.

అఘోరుఁడు—అం I రం 3. అం V రం 1, 2, 3.

బోయ—అం I రం 3.

చెంచువాఁడు—అం I రం 3 అం V రం 1, 2

కేరళ బ్రాహ్మణుఁడు—అం I రం 4. అం V రం. 1, 2, 3.

పూజారి—అం V రం 2.

స్త్రీలు

విషయ—(కుంభీనసుని పుత్రి. చంద్రహాసుని పట్టపుభార్య కథానాయికి అం. II రం 3. అం III రం. 3. అం IV రం 1 అం V రం. 2, 3.

చంపకమాలిని—(కుంతలేశునిపుత్రి) అం. III రం 3 అం. IV రం 3. అం. V రం, 1, 2, 3.

వాసంతిక—(మదననుని మోహించిన కుంతలేశుని చెల్లెలు) అం III రం 3. అం IV రం 3. అం V రం 1, 2, 3.

సేవకులు, రాజ భటులు మొదలగువారు.

ARGUMENT OF

)bhignana Manimantha

ACT I

SCENE 1, Sudarasana King of Kunla holds council with minister Kumiinasa (alias Dustabudhi) about the ·lay in the arrival from Kerala of his ·phew Manimantha and his sister asanthika who had both become phans recently

SCENE 2, Kumbhinasa has consulıtion with Galva who was a Statestrologer and resolves to put Maniıantha out of his way

SCENE 3, The forest —Aghora an ssasin brings Manimantha He ınds himself unable to kill the boy Ie cuts the right thumb of the boy's oot and goes away Kulindaka King of Chandanavathi and a Vassal of Sudarasana finds the boy and adopts ıim, giving the name of Chandrahasa o the boy

SCENE 4, Sudarasana's griet for the loss of Manimantha.

ACT II

SCENE 1, The conversation of Sadachara and Nagarika on the Benign rule of Chandrahasa over Chandana vathi.

SCENE 2, Grand presents are sent to Sudarasana by Kulindaka Kumbhinasa most mischievously inclined, gets the permission of Sudarasana to visit Chandanavathi

అభిజ్ఞాన మణిమంత నాటకము.

కథాసంగ్రహము.

ప్రథమాఙ్కము.

రంగము 1. కేరళ రాజ్యములోనున్న తన పినతండ్రి కూతురి కోమర్తియు కొమారుడు నగు వాసంతికా మణిమంతులు తల్లి దండ్రుల పోగొట్టుకొన్నవారు యింకను శివపురికి రాకుండుటకు కారణమును గురించి కుంతలరాజగు సుదర్శనుడు మంత్రియగు కుంభీనసునితో (ఇతని పేరే దుష్టబుద్ధి) ఆలోచించుట.

రంగము 2. కుంభీనసుడు ఆస్థాన జ్యోతిష్యుడగు గాలవునితో నాలోచన సేలుపుట. తనయభీష్టసిద్ధికి నడుమనున్న మణిమంతుని తొలగించి వేయుటకు మనసున నిర్ధారము చేసికొనుట.

రంగము 3 అడవి—అఘోరుడను హత్యకారుడు, మణిమంతుని చంపుటకై యడవికి కొనిపోయి చంపను మనసురాక కుడి కాలు బొటనవేలు మాత్రము నఱికికొని పోవును. సుదర్శనరాజునకు సామంతుడైన కుళిందకు డను పేరు గల చందనావతీ విభుడు చూచి స్వయంప్రాప్త సుతుని గాచేకొని వానికి చంద్రహాస నామమునిడును

రంగము 4. మణిమంతుని పోగొట్టుకొన్న సుదర్శనని సంతాపము

ద్వితీయాఙ్కము

రంగము 1 చంద్రహాసు [illegible] చందనావతి [illegible] [illegible] నాగరికుల అన్న [illegible]

రంగము 2. కుళిందకునిచే సుదర్శ[illegible] అమూల్యములగు కానుకలు వచ్చియుండును. దురాత్ముడగు కుంభీనసుడు చందనావతిచూచి [illegible] సుదర్శను ననుజ్ఞవడయును.

SCENE 3, Kumbhinasa asks his daughter Vishaya to marry an old king by name Madhava. He next asks his son Madana to be prepared to marry Champakamalini the daughter of Sudarasana The rebellious children

రంగము 3. కుంభీనసుడు తనకూతురగు విషయను మాధవుడను ఒకముదిరాజునకు కట్ట నుద్దేశించుట. తరువాత తన కొడుకగు మదనుని సుదర్శనుని కూతురగు చంపకమాలిని పరిణయ మాడుటకు సిద్ధపడుమని అడుగును. ఉభయులు తిరుగబడుదురు.

ACT III

తృతీయాఙ్కము.

SCENE I, Kumbhinasa in Chandanavathi His jealousy He discovers that Chandrahasa was no other than Manimantha His duplicity and insane grief

రంగము 1. కుంభీనసుడు చందనావతిని చూచి అసూయాగ్రస్తుడగుట. అందున్న చంద్రహాసుడు మణిమంతుడగుట నెరిగి తనయభిప్రాయము దాచుకొనుట. కుంభీనసుని అధికదుఃఖము.

SCENE 2, Chandrahasa in the procession to the Temple Kumbhinasa aims with his arrow to kill Chandrahasa but in vain

రంగము 2. చంద్రహాసుడు ఆలయమునకు పోవు సంభ్రమము. కుంభీనసుడు చాటునుండి చంద్రహాసుని చంప బాణమువైచి గురితప్పిపోయి గుర్తింపబడి. చంద్రహాసునివలన సన్మానముకలుగుట.

SCENE 3, A garden in Kuntala: The arrival of Chandrahasa with an open letter from Kumbhinasa Princesses Champakamalini and Vasanthika as also Vishaya roaming about in the garden The meeting of Vasanthika and Madana Madana's declaration of his unfaltering love for Vasanthika Vasanthika's doubts Madana's peroration, Champakamalini discovers Chandrahasa and falls in love with him Descrying Vishaya at a distance, she conceals herself on the steps of a pond Vishaya in her turn loves Chandrahasa and wakes him up Their conversation Champakamalini's humiliation and unmeaning conversation with Chandrahasa Junghala brings to Madana his father's private letter, Vishaya prompted by curiosity intercepts the letter and discovers that it was the death warrant of Chandrahasa By a few dixtrious corrections, she converts the letter into her own marriage epistle The beautiful conversation of Champakamalini and Vishaya Madana performs the marriage of Vishaya and Chandrahasa (The grandest scene in the drama)

రంగము 3. కుంతలలో ద్యానము — చంద్రహాసుని ఆగమనము, విషయ వాసంతిక, చంపకమాలిని మొదలగువారి వనవిహారము. వాసంతికా మదనుల సంభాషణము. మదనుడు తనకు వాసంతికపై మోహము తిరుగరానిది అని చెప్పికొనుట. వాసంతికకొన్ని సంశయించిన మాటలాడిన మదనుడు మహాదుఃఖమున ప్రతిజ్ఞ యొనర్చుట. నిద్రించియున్న చంద్రహాసుని చంపకమాలినిచూచి మోహించి. విషయ య్యాయెడకు వచ్చుట గమనించి సరసిలో దాగికొనుట. విషయ చంద్రహాసుని మోహించి మేలుకొలుపుట. వారిక్షేమ సంభాషణము. చంపకమాలిని దుఃఖావేశము. తరువాత చంపకమాలిని చంద్రహాసుల అన్యోన్యస్థితి సంభాషణము కుంభీనసుని యొద్దనుండి మదనునకు జంఘాలుడు తెచ్చియున్న రహస్యలేఖను కుతూహలముతో విషయ విప్పిచూచి అది చంద్రహాసుని మరణలేఖగా నెరుగుట. విషయ దుఃఖించి యాలోచించి

ACT IV

SCENE 1, Kumbhinasa finds that his plot had been miscarried and becomes desperate

SCENE 2, Kumbhinasa consults Bindoji a snake charmer and determines to kill Chandrahasa that night in the Kali Temple

SCENE 3, Vasanthika reveals the truth of Champakamalini's love

ACT V

SCENE 1, Sudarasana learns from Aghora about the attempted assasination of Manimantha by him The revelation Champakamalini betrothed to Chandrahasa

SCENE 2, The Kali Temple — Kumbhinasa's determination The arrival of Madana instead of Chandrahasa into the Temple The advent of furious cobras Madana bit by them His fall Kumbhinasa's discovery Apprised of the event by the Pujari the Royal family Vishaya and others arrive at the Temple Bindoji finds that Madana was not still dead brings round by treatment Aghora recognises Kumbhinasa, Kumbhinasa's confession His attempted suicide which prevented by Chandrahasa

SCENE 3, The marriages of Champakamalini, Chandrahasa and Vasanthika and Madana

MANGALAM

సూక్ష్మముగా కొన్ని తుడుపులు పెట్టి యామరణ లేఖను తన పెండ్లికిమ్మగా చేయుట. చంపకమాలిని విషయః విచిత్రసంభాషణము. మదనుడు చంద్రహాసునికి విషయనొసగుట (ఇది యీ నాటకములోని పరిపూర్ణ ... మహాద్భుత రంగము).

చతుర్థాంకము.

రంగము 1. కుంభీనసుడు తా నాలోచించిన కుతంత్రము నిష్ఫలమౌట తెలిసి మహాదుఃఖము చెందుట.

రంగము 2. కుంభీనసుడు బిందోజి యనుపాము వానితో నాలోచించి యా రాత్రియే కాళీకాలయమున చంద్రహాసుని నిర్ధారియొనర్చుట.

రంగము 3. వాసంతిక చంపకమాలిని ప్రేమ సుదర్శనునికి నెరిగించుట.

పంచమాంకము.

రంగము 1. అఘోరునివలన మణిమంతుని హత్యోద్యోగము సుదర్శనరాజు తెలిసికొనుట. చంపకమాలిని మణిమంతునికెనిశ్చి ... ము చేయుట.

రంగము 2. కుంభీనసుని పూర్ణోద్యోగము చంద్రహాసునికి మారుగా మదనుడు కాళీకాలయమునకు వచ్చుట సర్పములచే కఱవబడి మూర్ఛిల్లుట. కుంభీనసుడు తనకోరికను గుర్తించి దుఃఖించి మూర్ఛిల్లుట పూజారివలని వృత్తాంతము నెరిగి సుదర్శనాదులు కాళీకాలయము చేరుట, మదనుని బిందోజి చికిత్సయొనర్చి సర్పవిషము దించుట అఘోరుడు కుంభీనసుని గుర్తించుట. కుంభీనసుని ఒప్పుదల ఉత్తరరంగ రూపమైన కుంభీనసుని యుపదేశము. కుంభీనసుడు ... నుద్యమింప చంద్రహాసుని ... మాన్పుట.

రంగము 3. చంపక మాలిని చంద్రహాసుల వాసంతికా మదనుల వివాహములు జరుగుట.

సంపూర్ణం



Bellary, D KRISHNAMA CHARLU,

ANDHRA NATAKA PITHAMAHA,

Born 1853 — Died 1912

శ్రీ

అభిజ్ఞాన మణిమంత నాటకము.

ప్రథమాఙ్కము.

ప్రథమరంగము - కుంతలరాజగు సుదర్శను నాస్థానము

[ప్రవేశము : సుదర్శనుఁడు, కుంభీనసుఁడు.]

సుదర్శనుఁడు— కుంభీనసా! ఇన్నిదినములయ్యె నింకను గేరళమునుండి యొకరును రాకున్నారు ఆమణిమంత కుమారునకును, వాసంతికకును నెట్టిపాటుకలిగెనో తెలియకున్నదిగదా!

కుంభీనస—రాజచంద్రా! కేరళరాజ పురోహితుఁడు వారినింతలోననే పంపుచున్నానని వ్రాసియుండలేదా?

సుదర్శన—మంత్రి సత్తమా! నే నేమని వచించువాఁడ? ఆ కేరళాధీశురాణియగు హైమవతీదేవినాకుఁ బిన్నతండ్రికూతురైయున్నను బ్రేమమున నా చెల్లెలికంటె నెక్కువ. ఆ యనుంగుఁజెలియలిఁ జూచి యాఱుసంవత్సరము లాయె. ఆయమ కుమారుఁడు మణిమంతుఁడు పుట్టినపిదప నెన్నిమాఱులో నన్నయ్యెడకు రమ్మని చెప్పిపంపె. కార్యపరవశత్వమున నేఁబోవఁ జాలనైతిని. నాయమను, నాయమ విభుఁడు, నామఱఁదియగు పురందరునిఁ జూడవలయునని కేరళమునకుఁబోవఁ బ్రయాణసన్నాహ మొనరింపుమని రెండు నెలలక్రిందటఁగదా నీతోఁ జెప్పితిని! ఇంతలో నిట్టి యొట్టిపాటు కలుగునే! ఆచెలియలు నామఱఁదియు నిట్లుమృతిఁ జెందుదురే!

ఉ॥ ఆదాట నేమలేని కడునర్మిలి నాకు ముదంబు నించు నా
సోదరియున్నదిందొయొక చో నొకనాఁడె ధరిత్రిఁ బాసి ర
య్యో దయమాలి పైవమిట్టు లొప్పుమిదాసమునూహ్యఁజాలునే
యీాదరిలేని శోకమెటు లే భరియించెద మంత్రిసత్తమా॥

కుంభీనస—సుదర్శనరాజేంద్రా! మీరీవిషయమునకెంతశోకించినను ప్రయోజనమేమైనఁ గలదా? శూరవతంసమని నుతికెక్కి దిక్కుల రాజులనెల్లఁ జరణదాసుల నొనర్చి వన్నెవాసిఁగాంచియున్న నీమఱఁదిపురందరునకు యుద్ధమరణము కంటె సౌఖ్యము వేఱుగలదా? హస్తమున ఖడ్గముపట్టువదలక రణరంగమున వీరస్వర్గముఁ గాంచిన యాతనికై చింతిల్ల వలదు.

మ॥ కరవాలంబు కరంబుఁ బాయక నిరాఘాటక్రుద్ధాభీలతన్
బరసైన్యౌఘము వాహినీపతులతో భంజించి చెండాడి ని
ష్ఠురయుద్ధావనిఁ బోరిపోరి హతులై సొంపొందు స్వర్లోక ని
ర్భరసమ్మోదముగాంచు కంటెఁగలదే భాగ్యంబు శూరాళికిన్ ॥

ఇంక నా హైమవతీదేవి యన్ననామృతపతితో నగ్నిప్రవేశ మొనర్చి సతీమహత్వమున నపరహైమవతి నానుతికెక్కె. ధీరసతులకంతకంటెఁ బుణ్యమ్ముకలదా? ఆయమకును జింతింపఁబనిలేదు. ఇంక నీమేనయల్లుఁడు మణిమంతి కుమారుఁడును, మేనకోడలు వాసంతికయుఁ గెరళపురోహితుని కరుణఁజేసి యింతిలోన నే రాఁగలరు.

సుదర్శన—కుంభీనసా! నీ వేమో యూఱడిల్లి నాడెదవు నాకూఱట గలుగదు. ఆ పురోహితుఁడు వారలఁ బంపెదనని నాకుజాబువ్రాసి నెలదినములు కావచ్చెనే ఇంకను రారైరి. నామదికి భీతివొడమెడు. ఏమేమో యాలోచన లుప్పతిల్లెడు ఆమణిమంతి కుమారునిపై నే నెంతయాశనో నెట్టియుంటిని నాకు నలువదియూడు సంవత్సరముల వఱకు నెన్నివివాహములైనను సంతానము కలుగకుండుటచే మన పురోహితుఁడగు గాలవునితో నిప్పుడు నాలుగేఁడుల క్రిందట నాస్తాలోచనము సలిపి యుంటిని. అతఁడు నాకుఁ గుమారులు గలుగఁజాల రనియు, దౌహిత్రి సంతతివలన రాజ్యమునిలువఁగల దనియు నాపిదప నాయల్లుఁడగువాఁడే యీరాజ్యమునకు రాఁగలవాఁడనియు నుడివె ఈ వృత్తాంతము నీతోఁడనుజెప్పియుండనైతి అప్పటికి నాచెలియలు మణిమంతునిఁగని యొక వత్సరమైయుండెను గాలవుఁడు వచించిన తీరున నాకుఁ గూతురు గలిగెనా మణిమంతున కొసఁగి కీర్తిముతోఁ గూడ నీ రాజ్యమును గట్టనెంచియుంటి అట్లే రెండుసంవత్సరముల క్రిందట మా చంపకమాలిని నాకుఁగలిగె. నాయెంచినతీరున జరుగఁగలదని యని సమధిక సమ్మోదోత్సాహభరితుఁడనైతిని. ఇప్పుడిట్టు సంభవించె నాయభిలాష మెటు పూర్ణము కాఁగలదో యెఱుఁగను

చ॥ చెలియలికైయలందు రెదఁ జేడ్పడి పొక్కెద నా మఱందికై
బలువెతలెన్ని గల్గినను బాసిభరించి సహింతుఁగాక ని

ర్మలవిభవోజ్జ్వలుండు మణిమంతకుమారుఁడు రామిచూడఁగాఁ।
దలఁకుఘటిల్లె నెమ్మదినిఁ దాళఁగఁ జాల నమాత్యపుంగవా ॥

కుంభీనస—రాజేంద్రా! ఊరక యింతేల యోచింపవలయు? గాలవుని యెడ నాకెంత విశ్వాసము గలిగియున్నను జ్యోతిషమునందు నాకేమాత్రమును నమ్మకము గలుగదు. "భవంతి నభవంతిచ" యనుట శుద్ధానిశ్చయ శాస్త్రము. మీకుఁ గుమారుఁడే యేల కలుగరాదు? పోనీ. కలుగలేదనియే యనుకొనుము. ఇప్పుడు యోచింపను గారణమేమున్నది? మణిమంతుఁ డవశ్య మచిరకాలముననే రాఁగలఁడు. మీయభిలాషము నెఱవేఱఁగలదు. అదిగాక యిప్పుడు మనము కేరళమునకు గొప్పసైన్యముఁ బంపి యుండలేదా, యందుఁ జెఱలోనున్న పురందరుని యనుజుని సుపేరునిఁ జెఱవిడిపించి శత్రువులఁ దునుమాడిరాజ్యము సాధింపను? సంఖ్యాతీతమగు మన సైన్యమేమి సాధింపఁజాలదు? అన్నియు శుభోదంతములే వినవచ్చెడు. ఊఱడిల్లవలయు.

సుదర్శన—మంత్రిసత్తమా! నీమాట సత్యము. రానున్నదుఃఖము వచ్చువఱకు ముందుగా యోచింపనేల? ఎదుర్కొననేల? ఊఱడిల్లెదను. కేరళమునకుఁ బోయియున్న మన సైన్యము వృత్తాంతము దినదినమును నెఱుఁగుటకై యంచెలవారిఁ బెట్టింపుము. విధి లేకున్న మనమే మిగిలిన సైన్యముతో యుద్ధమునకుఁ బోవలసివచ్చినను వచ్చును.

కుంభీనస—భాగ్యము. మీరు చెప్పుటకుముందే యీకార్య మొనరించి యున్నాను రేపు ప్రథమ వృత్తాంతమును దెలియఁగలదు.

(నిష్క్రమి.)

ప్ర థ మా ఙ్క ము.

ద్వితీయరంగము - కుంభీనసుని యిల్లు.

[ప్ర. కుంభీనసుఁడు. గాలవుఁడు.]

కుంభీనస—గాలవా! ఈ వృత్తాంతము నాతో నేలచెప్పవైతివి?

గాలవ—ఏమి విశేషవృత్తాంతమని చెప్పఁగలయుదు? ఆప్రస్తావమును గలుగలేదు.

కుంభీనస—శాస్త్రము నకేము? కొడుకే యేలకలుగరాదు?

గాలవ—నా యెఱిఁగిన శాస్త్రమునుఁబట్టి కలుగఁడనియే చెప్పవలయు. ఇప్పుడదేల యడిగెదు?

కుంభీనస—మారాజునకుఁ గొడుకు కలుగఁడని వినినందున నెక్కుడగు సంతాపము నొందమట విచారించితిని. నీకుఁ గోపమువలదు. నాకెందుకో విశ్వాసము గలుగదు?

గాలవ—నీ యిష్టము, నాతప్పిదముకాదు.

కుంభీనస—పోనీ! నాకొడుకు మదనుని జాతకముఁజూచి వానికి రాజసంబంధము కలుగు నంటివే, యది నిశ్చయమా?

గాలవ—విశ్వాసమే కలుగని యప్పుడేది యెట్లు నిశ్చయమగును?

కుంభీనస—ఊరక వినోదమున కడిగితిని. విశ్వాస మున్నదనియే చెప్పుము.

గాలవ—విశ్వాసమున్న ఫలము వెంటనే కలుగు.

కుంభీనస—ఫలముకలుగునేని వచింపుము. మా మదనునకు నీరాజు కూఁతురు చంపక మాలిని యనుకూలమగునా?

గాలవ—ఇది నేనెట్లు చెప్పఁగలను? తన చంపకమాలిని నీరాజు కేరళఖునందలి లిప యల్లునకు మణిమంతున కియ్య నెంచియున్నాఁడే, నీ వెఱుఁగవా?

కుంభీనస—నే నెట్లెఱుఁగుదును! నాకేమి జ్యోతిషము తెలియునా? రాజును జెప్పఁ డాయె. నీవును జెప్పవైతివి.

గాలవ—ఏమో ప్రస్తావము రాలేదు.

కుంభీనస—ఇప్పుడు నాకు సంతోషము

గాలవ—ఏమి సంతోషము?

కుంభీనస—తనకూఁతును నాకొడుకున కిచ్చుటకు రాజెక్కడ కాలవంతెను చేయునో యని భయపడి యుంటిని.

గాలవ—అందునకు భయమేటికి?

కుంభీనస—గాలవా! నిక్కము వచించెదను. జనసామాన్య మెందును దుష్టము ఏమియు లేకయే యీ రాజు నావలనఁ జిక్కి చేతిబొమ్మవలె నే నెట్లాడించిన నట్లాడుచున్నాఁడని మంత్రులనుకొనుచున్నారు నాకుఁ గుంభీనసుఁడను పేరే చాలుఁగదా? అని సెప్పఁబ్రా లిడిన పేరు విధిలేదు. అదిగాక యీ నీచాత్ములు నాకు "దుష్టబుద్ధి" యని యిష్ట పే రొకటి పెట్టియున్నారు ఈజను లెట్లయినను దప్పులెంచువారేగాని గుణము గ్రహింపువారు కారు. రాజునొద్దఁ గొంచెమెడము కలిగియుంటి మా సరియైయున నేకవుఁడు గాదందురు ఒద్దికగలిగి యుంటిమా రాజు విని చేతిబొమ్మ యందురు ఎట్లున్నను గష్టమే. నేనసిధారావ్రతము వోలెఁ గాలము నెట్టుచున్నాను. ఇందులో రాజుతో సంబంధము నాకొకటి కలిగెనా మనినంతకాలము తలమున్కలుగా నపకీర్తిరాక పోదు. కావున నదితప్పుట మిక్కిలి సంతోషముగదా? పోనీ. గాలవా! ఆ మణిమంతుఁడైనను జంపకమాలినిఁ జేపట్టువాఁడుకదా?

గాలవ—నన్నేమి కథనము చెప్పుమంటివా? నాకు దేవపూజవేళ యయినది. నేఁ బోయివత్తును. (నిష్క్రా.)

కుంభీనస—ఆహా! ఇట్లున్నదా? ఇప్పుడు తెలిసెను. ఈ రాజు నాతో వినోదము లాడుకాలమునఁ బూర్వము నాపైఁదనకూరిమి వెల్లడిచేయుచో నాకుఁ గొడుకును దనకుఁ గూతురును గలిగినను, లేక దనకుఁ గొడుకును నాకుఁ గూతురును గల్గినను సంబంధ మొనరింపవలయు ననిమాటలాడుచుండె. అట్టి ప్రాప్తినాకుఁ గలుగునాయని యేఁకరుచుంటి, దైవాధీనముగా నేఁడుసంవత్సరముల క్రిందట నాకు కుదనుఁడు కలిగె. రాజునకు దుహితపుట్టునాయని కోరుచుంటి. రెండేండ్లక్రిందట నదియుఁగలిగె. ఆబిడ్డపుట్టుటకు మూఁడు సంవత్సరముల క్రిందట వఱకు "మంత్రీ! మనమెంచిన భంగి నీకుఁగొడుకు కలిగె, నాకుబిడ్డ మాత్రము గలుగవలయు"నని రాజువచించుచుండె. ఆ బిడ్డకలిగిన నాటనుండి యీమాటే యాడఁడాయె. సందర్భవశమున నొకప్పుడు నేనేయాప్రస్తావము నెత్తినను దాని గీటునఁ బుచ్చుచు వచ్చె. కారణమారయనైతి. నాయట్టిమూర్ఖాత్ముఁడెవ్వఁడైనఁ గలఁడా? వాని పినతండ్రికూతురగు హైమవతికి మణిమంత కుమారుఁ డుదయించిన వృత్తాంతము తెలిసికొనియుండియు నీరైదువత్సరముల నుండి యీ విషయము నూహింప లేకుంటిఁగా? ఇట్లు కావలసియున్నదా? ఈముది వగ్గున కింకఁ గొడుకు కలుగఁడు. నా కొడుకే వాని కల్లుఁడై రాజ్యమునకు రాఁ గలఁ డనియు, నుబ్బుట్లూఁగు చుంటినే? ఇంతాశాభంగము కలుగనున్నదా? నా జన్మమున నెట్టివిషయమునఁగాని యాశాభంగమన్న మాటయే యెఱుఁగను. ఇప్పుడు ఘటింపనున్నదా?

శా॥ నానాభంగుల రాజ్యమబ్బెనని యానందంబునిండారలో
లోనంబొంగితి నిన్ని నాళ్ళొదవె నీతోనంతరాయంబు ప్ర
జ్ఞానవ్యక్తిని నేనెఱుఁగఁగద యాశాభంగ మీవేళనా
న్యూనత్వంబె ఘటిల్లఁజేయ మశిమంతుండేడఁ జేకూరెనో॥

కానీ! కానీ! ఈవైయర్థ్యత కేదికారణము? ఆకుమారాధముఁడగు మణిమంతుఁడే కదా? నాకును రాజ్యమునకును నడుమనున్న వాఁడ్డాపాలెముఁడగు మణిమంతుఁడే కదా? ఇంకేఁదడయవచ్చునా? ఆ మణిమంతుఁడొకఁడు లేకుండెనా నాకొడుకున కుఁగా నాకు నీ కుంతలరాజ్యము లభించును. ఆ కేరళరాజ్యమన్నో నా సైన్యమింతివఱకు దానిని సాధించియుండును. నిర్భాగ్యుఁడగు నాసుమేరుఁడు చెఱనుండి విడిపింపఁబడి యుండును ఈ కారణమునవాఁడు నాకు భృత్యానుభృత్యుఁడై యుండును. ఎపుడైనేనాకు మనసువచ్చినపుడు వానినిఁబాఱఁదోలి దాని నాక్రమించుట కష్టమా? ఉభయరాజ్యము నీకీయ సాధింపఁగలిగిన మార్గము, నందు కు

దగినబుద్ధి విశేషమును వలవడియుండ నీ సమయము నూరక వ్రేళ్ళ సందున జాతి పడిపోనియ్యవచ్చునా? పోనియ్యను. పోనియ్యను. రాజాధిరాజుల తలలఁ బోడిచి చరణదాసులుగాఁజేసి యిక్కడివాని నక్కడికి నక్కడి వాని నిక్కడికిఁ బుట్ట చెండులభంగిఁ ద్రిప్పులాడుచు నెందును నెదురు లేనికడిమి భూమ్యాకాశముల కంతరాళమున సూత్రములు కల్పింపఁజాలు నే నొకకుమారహంతకునకై కన్నులు దెఱవని కసుఁగందునకై గత్యంతరముగానని నిర్భాగ్యునకై పరితపించుచు నంతరాయములఁ గల్పించుకొనవలయునా ?

అనుబంధము 1

వాఁడప్పుడే కేరళమువిడిచి దాదులవెంటఁ గూఢ భంగిదారిలో వచ్చుచుండ వలయు. చూచెదఁగాక. ఈ జ్యోతిష మెట్లు నిజముకాఁగలదో ?

(నిష్క్ర)

ప్ర థ మా ఙ్క ము.

తృతీయరంగము - అడవి.

(ప్ర॥ అఘోరుఁడునుబోయయు, మఱియొక బోయవాఁడును గన్నులుగట్టిన మణిమంతునితో)

మణిమంత—అయ్యో! అయ్యో! నన్నేమిచేసెదరు? ఎంపుచున్నారా? ఎందుకు? నేనేమిచేసియున్నాను? దాదీ! దాదీ! అమ్మా! అమ్మా!

అఘోర—కూయకు, కూయకు (మఱియొకనితో రహస్యముగా) ఏమిరా! మనకేమి మోసమువచ్చునోరా! ఊరకేదుడ్డున కాశపడితిమి.

బోయ—మోసమేమిరా? వేయిరూపాయలద్రవ్యమూరకే చిక్కునవలెనన్నఁ జిక్కునా?

అఘోర—నాకీ పిల్లవానినిఁ జంపవలెనన్న మనసుగలుగదు. ఎంత ముద్దుగానున్నాఁడు? వీనిఁజంపుటవలన వానికేమిలాభమో తెలియదు

బోయ—లాభమట్లుండనీ! ఎవఁడువాఁడు. మనకింత ద్రవ్యము నిచ్చినది? అంత భద్రముగా ముఖముగాని కన్నులుగాని యొడలిలో నేభాగముగాని. కనుపించ

ప్రథమాఙ్కము - తృతీయరంగము.

(అ డ వి)

(ప్ర॥ అఘోరుడు - బోయం కన్నులుగట్టిన మణిమంతునితో).

అఘోర —వారెన్నా. యేమిశెయ్యాల్రా. సంపాల్నంటెయెమో అవుతుంది.

బోయ·—అగ్గోరా! బోకిమండా కొడుకెవ్వడ్రా వాడు? నిండాకాన్కోకుండా ముస్కోస్కోనివచ్చి వెయ్యిరూపాయ లిచ్చిండాడు యీపిల్లోణ్ణి సంపెకి.

అఘోర·—ఆతప్పుడు నాకొండె కొంతముక్కురా?

బోయ:—ముక్కోడ నూస్తివిరా?

అఘోర·—యెన్నెట్లో గాలివచ్చిండ్లె - నూడెనూస్తి.

బోయ —ఊ - కాన్రాయింకపోదాం. తెల్లార్తుంగి.

అఘోర —సేసెమో సంప్లేనప్పా. నీమంచు.

బోయ·—అనోద్దె స్తామంట్మి యిట్లింటె యెట్లరా?

అఘోర —యెమోనూస్తా ముందుపోదాంపద.

బోయ·—వాడెవడురా. తొంగెసి తొంగెసి నూస్తాడు

అఘోర - శొవ్రా. ధర మెడటివాణ్ణి మెత్తదాం. శెరంకెపానానికే వచ్చినీ.
(ముందుపోవుదురు. అందొక చెంచువాడుండును).

అఘోర:—యవడశీ నీవు?

చెంచు:—(ఊరకుండును)

అఘోర —నీపేరెం. శెప్తావాతెల పగల్మొత్తెద్యా.

చెంచు·—(నవ్వును)

అఘోర:—దబ్బర నాకొండె. (గొడ్డలిలెత్తును)

చెంచు —(మూగసైగలు చేయును).

అఘోర —(బోయతో) తీయశ్శీ ఈ నెమ్మమూగి నాకొండె (దూరముపోయినవ్వి) హాపోడా! నిన్నెమి సంపెల్లెద్దు. అప్తే యింతపని అన్కాశేయ కుంటె ఆము సంగి నాయాలు·తప్పుకోడు. (అని, మణిమంతుని కుడికాలు బొట్టవ్రేలు కత్తిరించి తీసుకొని బోయతో నిష్క్రమించు)

ప్రథమాఙ్కము తృతీయరంగములో ముద్రించియుండు అఘోరు-బోయలవాక్యములు పోరబాటుండుట వలన ఇదివాటికి బదులుగా మణిమంతుని - హా! నారాయణయనువరకు సవరించు కొనవలయునని చదువరు లెఱుంగవలయు.

కుండునట్లు వచ్చి యింతదుడ్డు నిచ్చినాఁడు? వాఁడెవఁడో యసాధ్యుఁడు గా నున్నాఁడు.

అఘోర—వానికంటె నేనసాధ్యుఁడనుగానా? తీక్ష్ణమైన దృష్టినుంచియావెన్నెలలో నే కొంచెముగాలివలన ముఖము ముసుఁగు దప్పినప్పుడు వానిముఖము చూచితిని.

బోయ—అయిన గుఱుతుపట్టితివా?

అఘోర—గుఱుతు పట్టలేదుగాని వానిముక్కును గన్నులును జక్కఁగాఁ గను పించె. వెయ్యిజనములోనుండినను నానిడివిముక్కు గుఱుతింపఁగలను. వానిని మాత్రము నేనెన్నఁడుఁ జూచియుండలేదు.

మణి—పాపాత్ములారా! కన్నులుపోయె. అమ్మా! అమ్మా!

అఘోర—కూయకు ఇట్లనేచంపి వేసెదను.

బోయ—ఓరీ! తెల్లవాఱుజాముకావచ్చె. మనము మఱియానవాలు మాపవలయుఁగదా!

అఘోర—ఓరీ! నాకొకటి తోఁచుచున్నది. వీనిని మనమింకను దూరమునకుఁ గొని పోయి దేహమునం దేదైన నొకభాగమును నఱకుకొనిపోయి చూపించి చంపితిమని చెప్పుదము.

బోయ—వాఁడొకవేళ యిట్లే మనవెంటవచ్చుచుండిన నేమిచేయవలయును?

అఘోర—వానికెక్కడ ధైర్యమురా? అంతరాఁగలవాఁడైనయెడలఁ దానే యీ పాపనిఁ జంపియుండఁడా? ఈనెత్తురుకందును జంపుటకు వేయిరూపాయలిచ్చునా?

బోయ—అదిసరే, రేపొకవేళ నీపాపఁడుచిక్కిన మనమాటయేమౌను?

అఘోర—ఏమౌను? మమ్మెవ్వరేమిచేయఁగలరు? మనకు రొక్కమిచ్చినవాఁడు మమ్మునడిగి నిర్బంధపెట్టినా యీ వృత్తాంతము వెలిపెట్టి లోకమున కంతయుఁ జెప్పుదుమనియందము. వాఁడు మొదటనే భయస్థుఁడు కావున మనజోలికేరాఁడు.

బోయ—ఓరీ! అఘోరా! వాడెవఁడురా యాచెట్టు మఱుఁగుననుండి గడియగడి యకు మమ్మును బెదరి చూచునట్లున్నది? ఇంతసమీపమున నున్నాఁడు. మనకేమి చెడుగుగలుగునో?

అఘోర—ఔనురా! ఈపాపనినీవు చూచుకొనుచుండుము. నేను వానిపనిదీర్చి వచ్చెదను (గండ్రగొడ్డలితో ప్రక్కకువచ్చును) (అక్కడనొక చెంచువాఁడు కూర్చుండియుండును.)

అఘోర—(చెంచుతో) ఎవఁడవురా నీవు?

చెంచు—(ఊరకుండును)

అఘోర—మాటలాడవేల? పలికెదవా? చంపుదునా? నీపేరేమి చెప్పుము.

చెంచు—(నవ్వును)

అఘోర—ఏమిరానీపేరు? (గొడ్డలియెత్తును)

చెంచు—(మూఁగసైగలతో దనకేమియుఁ దెలియదనియు కొట్టవచ్చిన, దానను యుద్ధమునకు సిద్ధముగా నున్నట్టును జెప్పును.)

అఘోర—(చెంచువానిమాని, నవ్వుకొనుచు బోయయొద్దకు వచ్చి) ఓరీ! మనమూర కే భయపడితిమి. వాఁడొక చెంచువాఁడు. మూఁగవాఁడు.

బోయ—(నవ్వి) అట్లనా? అయినను మనము ముందుపోవుదము. వెన్నెల మునుఁగుచు వచ్చె. ఈబుడుతని వెదకుకొనుచు నెవ్వరైన రావచ్చును.

అఘోర—అయ్యో! పిచ్చివాఁడా! వీనిఁబట్టినచోటనుండి మూడుపరువులు వచ్చి యున్నాము. మార్గమా? తెలివా? ఎవ్వరు రాఁగలరు? ఇంతకు దాదియైనలేచియు న్నదో లేదో? అయినను ముందుపోవుదము రమ్ము.

బోయ—(కొంతదూరముపోయి యరణ్యమున బాలునిఁ బండఁబెట్టి).

అఘోర—పాపఁడా! నిన్నుఁ జంపవలెనని మేమువచ్చితిమి. చంపను బుద్ధిపుట్టలేదు. అయినను మేము నిదర్శనము చూపవలసియున్నది గనుక నింతమాత్రము చేయకున్న విధిలేదు. (అని బాలుని కుడిబొటనవ్రేలు కత్తిరించి బోయతో నిష్క్రమి.)

మణి—అయ్యో! దైవమా! నారాయణా! అమ్మా! నారాయణా!

(అనుబంధము 2.)

(ప్రవేశము. గుజ్జుముతోఁ గురెంచుఁడు.)

కులింద—అబ్బా! ఇంత దొంగపులిని నేనెన్నఁడు చూడలేదు. రాత్రియంతయు నర ణ్యమునఁ దటిమితటిమి చాలా యలసిపోయియున్నది. కాఁబట్టి యీపాదవాటికే రావచ్చును. ఇందేయుండి నిరీక్షించెద.

మణి—హా! నారాయణా! అమ్మా! నారాయణా!

(అనుబాధము 3.)

కులింద—(స్వ) ఎక్కడ? అదియేనగో బాలుఁడు రోదనము చేయుచున్నట్లున్నది! (పోయిచూచి) అయ్యయో! ఈముద్దుపాపని కెవ్వరీక్రూరాంపుథంగి వాటిల్లఁజేసె

(అనుబంధము 4.)

నది? (కన్నులువిప్పి) అక్కటా! ఈబొటనవ్రేలు తెగనడకేయున్నారె? పాపా తుమ్మలు! (నెత్తురు తుడుచును).

మణి—అయ్యో! అయ్యో! (అని భయపడును.)

కులిం—కుమారా! భయపడకుము, నేనేమియుఁ జేయను (లాలించును

కుళిం—కుమారా! నీవెవ్వరవు? నీపేరేమి?

మణి—(ఏడ్చుచు) మమ్మంత-మమ్మంత.

కుళిం—మమ్మంతా! ఇదేమి పేరు? హనుమంతుఁడవా?

మణి—కాదు మమ్మంత.

కుళిం—ఏడ్వకుము-ఏడ్వకుము. మాయన్నా! ఏడ్వకుమా. నీపేరేమి?

మణి—మమ్మంత.

కుళింద—అయ్యో! ఈబాలుఁ డించుకయు మాటలాడఁజాలని నాలుగేండ్ల కసుఁగందువు. దైవమా! వీనికా యిట్టిపాటు? కుమారా! నీతండ్రియెవరు?

మణి—అయ్య అయ్య.

కుళిం—ఔను, మీయయ్యపేరేమి?

మణి—అయ్య.

కుళింద—ఇఁకఁ బ్రయోజనములేదు. వీని జననీజనకుల నరయు నుపాయమే లేదు. కొడుకులు లేరని దుఃఖించుచున్న నాపై దైవమున కనుగ్రహముకలిగి యీపాపని నాకొసంగినట్లున్నది. చంద్రునిఁబోలుమందహాసమువాఁడు వీఁడు. చంద్రహాసుఁడను పేరఁబరఁగుఁగాక, వీఁడు నాస్వయంప్రాప్తసుతుఁడు. వీని నూరికింగొనిపోయి పెంచెదఁగాక.

(పాపని నెత్తుకొని నిష్క్రమించును.)

ప్రథమాఙ్కము

తృతీయరంగము - (కుంతలరాజ సౌధము)

—∞∞—

ప్రవి॥ సుదర్శనుఁడు, కుంభీనసుఁడు, బ్రాహ్మణుఁడు.

కుంభీనస—రాజచంద్రా! మీరిట్లు శోకించుటచే నేమిప్రయోజనము? ముందు జరుగఁదగిన విషయముల నాలోచింతము.

సుదర్శన—కుంభీనసా! నేను నాఁడే నీతోఁ జెప్పలేదా? నాకేటికో చెప్పరాని భీతి మదికిఁగలిగె. ముఖ్యము నేను నిర్భాగ్యుఁడను. అట్టి చెలియలిని మఱఁదినిఁ బో

గొట్టు కొంటిని నాసర్వాశలమోసెట్టియున్న మద్దుకుమారుఁడిట్లు కావచ్చునా? ఎవరెత్తుకొనిపోయిరో? ఎవ్వరికా కుమారునిపైఁబగయోయుంటైననుఁ దెలియకున్నది గదా? ఇందుకే నాకు మొన్నటి దుస్స్వప్నము వచ్చినది. నీతోఁ జెప్పుదమన్న లేకుంటివి.

(అనుబంధము 5.)

కుంభీనస—రాజపుంగవా! ఎవరెత్తుకొనిపోయిరో యని యోచింపవలయు నేల? సందర్భములమీఁదనే యాదురాత్ముని గుఱుతింపవచ్చుఁగదా? ఆముద్దుకుమారునిపై వాని తండ్రికి విరోధియగు జలంధరుఁడుగాక పగసాధించువాఁ డింకెవ్వరు? వానికూష చారులేయీపని చేసియుండవలయు.

సుదర్శన—సచివా! వాఁడేయుండుఁగదా?

కుంభీనస—వాఁడుగాక నేనామతి? ఇంత యోచింపుఁడు. వానిపైనున్న యాభరణముల నాశించి యెవరో దొంగలాపనిచేసి యుందురని మీరంటిరి. అట్లైన్నఁటికినిన వడదు; అంతకంటె నూఱంతలగు సొమ్ములు వాసంతికపై నుండలేదే? అపుడు మను దాని కడకుఁ బండించుకొని యుండెననియు నా కుమారుఁడు—ఉత్ర్సాహాత్ముఁడు—దాని—వీరి మధ్యమున నుండెననియు, వింటిమిగదా? సొమ్ములకొఱకు వచ్చినవాఁడువాసంతి కనుమాని యీబాలుని నెత్తికొనిపోవునా? కావునఁ జలంధరుని భటులేయెవ్వరో వాని నెత్తుకొని పోయినారు ఇది నిస్సందేహము

సుదర్శ—మంత్రిసత్తమా! జలంధరుని భటులైన యెడలఁ కౌశపురిఁ బాసి మీరు మంగళపురికి వచ్చుగాఁక యేలవిడిచిరో యెఱుఁగఁగాకుండెనే.

కుంభీనస—ధరణీశపుంగవా! ఇదేమాశ్చర్యమైన విషయము? యనేదవు? వీరిం దక్క నూష కీతిగా వచ్చుచుండుటవలన వీరి వంక మింతేకాని కాన్పింపకుండ రాసుకుంటే గాంబోలు, లేగా మంగళపురి ప్రాంతమున నరణ్యములు మిక్కుటముగా నుండుటచే నూష వృత్తినా బాలునిఁ దెగఁజేయుట సులభముగ నెంచి కాంబోలు. ఎన్ని కారణము లుండరాదు?

సుదర్శన—మంత్రిసత్తమా! ఎట్లైననేమి? మాబాలుఁడు మాకు లేక పోయెఁగదా? ఎవరెత్తికొని పోయిననేమి? ఎవ్వరేమిచేసిననేమి? అయ్యయ్యో! అంతిపుర బాలుగాను పెట్టుకొని లేఁగందువే? అట్టివానిపైనా పగ కావలయును? ఇది యెంతటి యాశ్చర్యము!

కుంభీనస—

ఉ॥ ఆసురకృత్యమాయిది మహాసురకృత్యము దేవలోకముల్ ।
వాసిగ నిద్రఁబోవు పసిబాలుని నెత్తుదు రెందు సాహసా ।
త్రాసుని నెంతయు న్పరపరాధి భయంబది లేక వీరయుక్ ।
దీసి హరించి రన్న జగతి న్నిని నారమొయ్యి చందముల్ ॥

మహాసురకృత్యము. ఇట్టిది నేనెన్నఁడునువిని యెఱుఁగను. దానితో సుఖలీలఁ బండుకొని యుండఁగానే దేవాలయమునఁ బ్రవేశించి నీచకృత్యము౯ కంటగింపక పసి బాలుని నెత్తురుకందువును నిర్భీతిగాఁ గొనిపోవలెనన్న నేమనవలయు? అయ్యో! ఆయాసురబీజుఁ డిట్టివాఁడనిమాత్రము తెలిసి చిక్కినా యింతింతగా వానిఁ గండలు కోయువఱకు నాకూఱటగలుగదు ఇంతిరాజకమా? ఇంతన్యాయమా? ఇంత—

సుదర్శన—శుంభీనసా! మనమూరక యీమాటలాడుచున్నఁ బ్రయోజనమేమి? బాలుని మనసాధ్యమున్నంత వఱకు వెదకింపవలయుఁగదా?

శుంభీనస—(దుఃఖించుచు) రాజేంద్రా! ఇంకేటియాస? అట్లుచేఁదప్పి పోయినముద్దు బాలుఁడు మఱల మనకులభించుటకా పోయినాఁడు? నా కించుకంతైన నమ్మకము గలుగదు. ఐనను వెదకించి చూతము.

బ్రాహ్మ—రాజచంద్రా! మంత్రివర్యా! నోటికిఁ బోవుకడిని నేలఁ బాఱవైచిన భంగి నా నీడ, నా బాలుని నింతవఱకుఁ గొనివచ్చి యిట్లు పోఁగొట్టుకొంటి. ఈ యిరువది దినములు దారినున్నపుడు బాలునేమఱకుండుటకై రాత్రులెల్ల నిద్రమానికూరుచుండియుంటి. ఆ పాడు అమంగళ పురిని దేవాలయముగదా యనిమైమఱచి నిద్రించితి. ఇట్లైతి. నేనే పోయెదను. ప్రాణమున్నంత వఱకు వెదకి సాధింపఁజూచెదను.

(యవనిక పడును.)

ప్రథమాఙ్కము-సమాప్తము.



శ్రీ

అభిజ్ఞాన మణిమంత నాటకము

ద్వితీయాఙ్కము

ప్రథమరంగము - చందనావతిలోనొక గృహమేధియిల్లు

(ప్ర|| నాగరికుఁడు సదాచారుఁడను మిత్రులు.)

సదాచార—మిత్రమా! నాగరికా! ఎన్ని దినములకు నిన్నుఁ జూడఁగలిగె? నీవు ప్రయత్న పూర్వకముగా నీ చందనావతికి వచ్చుట నాపై నీకుఁగల యవ్యాజకరుణను సూచింపుచున్నది కదా?

నాగరిక—మిత్రమా! సదాచారా! మైత్రియను నొక బంధమున్న నెంతిదూరమున నున్నవారి నైనఁ జేరఁదీయుఁగదా? నీయట్టి హితమిత్రావతంసమున్న యెడకు వచ్చి గోష్ఠికలుగుట ముప్పదియేయేల మూడునూర్ల యామడలైన వచ్చుచుంటిఁగదా? సదాచారా! శాబరదేశమునఁ జందనావతియన్న పట్టణమొకటి యున్నదని యెంచియుంటి. ఇదెంత రమ్యముగా నున్నది. ఈ జలనాళికలేమి! ఈ తోఁటల వైభవమేమి స్వర్గపురికిఁ బ్రతినిధిగా నున్నదిగదా! నన్నింత మోసము చేయుదువా? నాఁడు భీమపురిలో మనముండిన కాలమున "మాపట్టణము రాజధానియని పేరొకటియే కాని పల్లెకొంపవలె నుండు" నంటివే

సదాచా—నాటికట్లనే యుండెఁగాని నేటికట్లయినది. ఈ వృద్ధియంతయు నీ నాలుగేండ్లలో నయినది. నేను చెప్పినది యాఱేఁడుల క్రిందట.

నాగరిక—ఈ నాలుగేఁడులలో నిట్లయినదా? ఏమి విచిత్రము!

సదాచా—మా రాజునకుఁ గొడుకులు లేకనియు, నాతఁడు వేటకుఁబోయియుండఁగా నందుఁ బడియుండిన నొక నాలుగేండ్ల బాలుఁడు చిక్కెననియు, వాని స్వయంప్రాప్తసుతునిఁగా గ్రహించి చంద్రహాసుఁడని నామకరణ మొనర్చి పెంచుచున్నాఁడనియు, నా బాలుఁడు చిఱుతదనముననే ధీరగుణోదారుఁడని ఖ్యాతికెక్కెనాఁడనియుఁ జెప్పలేదా? ఆ చంద్రహాసునికిఁ బదియునాఱవయేట మారాజు రాజ్యభారము మోపె. ఇప్పటికి నాలుగేండ్లనుండి యసదృశలీల రాజ్యమేలుచున్నాఁడు. ఈ పురమునఁగల సర్వసౌఖ్యములకు నతఁడే కారణభూతుఁడు.

నాగరిక—అట్లనా! అతని దర్శనము నాకు లభింపఁగలదా?

సదాచార—అయ్యో! మిత్రమా! దీని నడుగవలెనా? పౌరులగు వారా రాజన్యుని సందర్శించుటకుఁ గాల నియమముగాని సేవకుల యభ్యంతరముగాని కలుగదు. నిదురపోవుచున్నను సరియే. భుజింపుచున్నను సరియే. మధ్యాహ్నమైనను సరియే. అర్ధరాత్రమైనను సరియే. అంతయేందుకు? నీవీమాట నాడితివికదా? అతని గూఢచారుఁడెవఁడైన వినియెనా, యతఁడే నీ యభిలాషముచు దీఱ్పమనయింటికి వచ్చినను రావచ్చును.

నాగరిక—అట్టి మహానీయుఁడా? అయిన మనము భుజించిన పిదపఁ బోవుదము. నేనించుక వెలుపలికిఁ బోయిరావలయు. నేను దెచ్చియుండిన పొగచుట్టలు వ్యయమయినవి. అంగడి వీధికిఁ బంపి తెప్పింపుమా.

సదాచార—నాగరికా! క్షమింపుము. ఈయూర నయ్యవి దొరుకవు. సత్కర్మనిరతుఁడై సత్సంప్రదాయ తత్పరుఁడై రాజ్యమేలు రాజన్యు వీట నిట్టి దుష్టములును నప్రయోజకములు నగు పదార్థములుండవు.

నాగరిక—ఏమాశ్చర్యమిది? పొగాకైన నుండునా లేదా?

సదాచార—మందునకైన, వాసనఁజూడనైనఁ గలుగదు

నాగరిక—నస్యము వేయువారు, చుట్టలు త్రాగువారు, వీరి గతియేమి?

సదాచార—అట్టివారున్న వారికి దుర్గతియే. నస్యము వేయువారిని హాస్యము చేయువారున్నారు. పొగచుట్ట చేఁదువారిని బిగఁబట్టి మోదువారున్నారు.

నాగరిక—ఇదే మసాధ్యరాజ్యమే! ఇంకఁ బొగాకునకే యిట్లన్న, బంగి, నల్లమందు కల్లు, సారాయి, వీటికెట్లు?

సదాచార—సరిపోయె భంగి దుర్భంగియే. నల్లమందు పల్లమందే. కల్లు పొల్లే. సారాయి యన్నఁ జోరాయందురు. ఈ పదార్థముల పేరెఱిఁగి మూడు సంవత్సరములాయె.

నాగరిక—ఇట్లయిన నసాధ్యము.

సదాచార—ఊఱకుండుము. నీపుణ్యము ఇట్టి క్షేమరాజ్యమెంద్రైనఁగలదా?

నాగరిక—కానిమ్ము, నాకేమిపట్టినది? మిత్రమా! నేనిందు నేఁటి కనాఁడే యుండుటకు వీలు కావున నీమధ్యాహ్నమున రాజదర్శనమైన పిదపఁ బురసంచారము గావింపవలయు. సాయంకాలమున నేమి చేయవలయు? మఱచితి ఈయూర సంగీత పారకు లెవరైనఁగలరా?

సదాచార—ఎందఱో కలరు వినికత్తము.

నాగరిక—వారేమి పురుషులా? స్త్రీలా?

సదాచార—అకడమాటనకుము.

నాగరిక—ఏమీ! ఇందు భోగమువారే లేరా?

సదాచార—రోగములు పుట్టులుగనున్న భోగముదిట్ట లెల్లఁబుర త్యాగముఁబట్టిగాని, విరాగము పుట్టిగాని నాకభోగముల ముట్టిరి.

నాగరిక—అట్లయిన నిందున్న చిరబ్రహ్మచారులకు విధురులకు, విటులకు గతియేమి?

సదాచార—మంచి మాటడిగితివి చిరబ్రహ్మచారులు హరబ్రహ్మవిహారులు కారా? విధురులు వనితాంతరభోగవాదబధిరులైరి. విటులన్న వారెట్లుందురు? మీ సీమ నట్టివా రున్నారా?

నాగరిక—ఇంకఁ జాలును మీ ప్రభావము. పాపమా వెలయాండ్రను బురివెడలఁగొట్టుటవలన నీరాజున కేమి పుణ్యము?

సదాచార—అయ్యో? ఎట్టిభ్రాంతి! వారినిఁ బుర మెవ్వరు వెడలఁగొట్టిరి. సత్ప్రవర్తనా పారీణులై జను లెల్లఁ గన్నెత్తియైనఁ జూడక నాట్యాదులకు రావింపక నిరాదరణ మొనరింపవారె యుండరామి గలిగి మీయట్టి సత్ప్రభువులు గలయూరులకుఁబోయిరి.

ఉప్పర నాగోజు (ప్రవేశించి - ఉప్పోయమ్మ! ఉప్పో——

సదాచార—ఓరీ! యిందురమ్మా! మాయింటఁగావలయు. ఉప్పెట్లిచ్చితివి?

ఉప్పర—నూటయిరువది కొలారములయ్యా.

సదా—అదేమి? సరికొలతలు తగ్గించితివి?

ఉప్పర—అయ్యా! ఎక్కడఁజూచిన వాన. వోడలలో నుప్పెలువవు.

సదా—కానిమ్ము లోపలికిఁబోయి యుడుగుము.

ఉప్పం—(లోపలికిం బోవును)

నాగ—మిత్రమా! ఎంతకు నూటయిరువది కొలారములు?

సదా—రూపాయకు.

నాగ—కొలార మెట్టిది?

సదా—ఇట్టిది (కొలతమాపును)

నాగ—(ఎదకొట్టుకొని) నేనేమ స్వప్న[illegible]మున నున్నానా లేక నేనే [illegible] లోనున్నానా? అయ్యో! మీ యూర నుప్పం[illegible] యుల్లాయునా?

సదా—ఇదేమి? [illegible] [illegible]

[illegible]

నాగరిక—[illegible]

సదాచా—[illegible] కొలతలు? [illegible]

నాగరిక—ఔను. కారణమును జెప్పెదను [illegible] మీ [illegible] రాజ్యమున నుప్పునకుఁబన్ను కలదా? లేదా?

సదాచార—ఉప్పునకుఁబన్ను! ఉప్పునకు! పన్ను! ఉప్పునకా! పన్నా! (భ్రాంతితోఁ - జూచును)

[illegible]

అపేక్ష—నీవేమైనను జెప్పుము, నేనువినను. నా కాల్వంబూడుదను నీకు ధైర్యమెట్లు కలిగె? నన్నేలయడుగ వైతివి?

ఆత్మ—నామళ్ళంతయు జలమయ మగుచుండంగాం జూచియూరకుండు మన్నావా? నీకాల్వ పూడినంబీడవీడ్చినది.

అపేక్ష—నాకాల్వ పూడినంబీడవీడెనా? నీయొనుమూడిననాకుంబీడవీడదో? తట్టుకొనుము. ఎవ్వరిపీడవీడునో చూసెద.

ఆత్మ—సిద్ధము. రమ్ము. కీడుమూడునో! పీడవీడునో! కాడుకూడునో!

ఇరువురు—(కొట్టుకొనుచుం గ్రిందుమీందగుదురు).

సదా—(దిగివచ్చి) అయ్యా! అయ్యా! తాళుండు! తాళుండు! (అనియెంత చెప్పినను వినక పిడిగ్రుద్దు లాటలాడెదరు. తుదకు) ధూర్తులారా! మీకుం జంద్రహాసు నాజ్ఞ కలదు.

అపేక్ష-ఆత్మ—(కొట్టులాడుటమాని యొకనినొక రాలింగనము చేసికొని) సోదరా! క్షమింపుము. మనము మిత్రులను పోయివత్తము (అని ఒకరికొకరు నమస్కరింతురు.)

సదా—(తిన స్థానమునకు వచ్చును.)

నాగరిక—అబ్బా! మీ చంద్రహాసుని దర్ప మెంతనవచ్చును?

ప్ర॥ రాజభటుండు.

భట—సదాచారా! చంద్రహాసరాజుగారు నినుం దోడ్తెమ్మన్నారు మీయింటికిం గ్రొత్తగా నెవరో వచ్చియున్నారే వారినిగమ్మన్నారు. మీరు రాదటన్నం దామె యిప్పుడేవచ్చెదమన్నారు

(నిష్క్రమము)

నాగి—ఇదేమాశ్చర్యము! రాజచంద్రుని కీ వృత్తాంతమెట్లు తెలిసెను?

సదా—అతనిగూఢచారులు సంఖ్యాతీతులు పోవుదము రమ్ము.

నాగి—(లేచుచు నల్గున్న వెండి చెంబుపట్టుక)

సదా—నాగినీ! దానితో నేమి? అందే పడియుండనీ.

నాగ—ఈవస్తు నిట్లు వీడి పోవుట యెట్లు?

సదా—ఇంతియే నా చంద్రహాసరాజు ప్రభావము! భాగ్యమున్న చోట యింతెలుంగను వలసినపదార్థము వలసినచోట వేయుము పోదు. పోదము రమ్ము

(నిష్క్రమి)

ద్వితీయాఙ్కము

ద్వితీయరంగము - కుంతలరాజు నగరు.

[ప్ర॥ సుదర్శనుఁడు. కుంభీనసుఁడు. చంద్రహాసుభటులు.]

భటుడు—(చంద్రహాసుఁడు కానుకగాఁ బంపిన యమూల్యాభరణములు మొదలగు పదార్థములసర్పనముచేసి.)

ఏలికా! మా చంద్రహాస మహారాజు దేవరయడుగుం దమ్ములకు బత్తితో మొక్కితినని విన్నవింపుమన్నాఁడు. దేవరకూరిమి గలుగఁ దనకేమియుఁ గొదువగలుగదని విన్నవింపుమన్నాఁడు ఎల్లప్పుడు దేవరయానతి నాఁదల మోసికొని నెఱవేర్చువాఁడ నన్నాఁడు. పొడుపుగుబ్బలి మొదలు గ్రుంకుమెట్టుదాఁక మంచుకొండనుండి సిరిచందపు గుబ్బలి వఱకు నెడములేక నిండియుండు దేవర యసమునీడఁజా నొక మానిసి నైతినన్నాఁడు. ఏకిమీఁదాపరాకు.

సుదర్శనుఁడు—భటసత్తమా! మిక్కిలి సంతసించితిని. మీకులిందుఁ డిప్పుడు సమధిక సంతోష యుక్తుఁడై యున్నాఁడనుటకును నాకు మోదముగలిగెడు. ఇప్పుడు మీ చంద్రహాసుని రాజ్యము చక్కఁగ నున్నదా?

భటు—జియ్యా! ఆయేకిమీనియేలుబడి కడుచల్లని దని ప్రజలందఱు నుగ్గడింతురు. లెంకలనెల్ల నెయ్యురఁబోలెఁ జూచుచు వారినేమమే మీనేమమని తలపోయుచు దచ్చికడలఁ బేరెన్నికకలుగు కైవడిపజలఁ బ్రోచుమిమ్ముందఱ మా ఏలిని నగ్గింపనేఁ జాలువాఁడఁగాను. అయినను, సాహేబూ! నీవైచనవిచ్చుటఁ బలికెదను మా రాయఁడు దేవరలెంకలకెల్ల వన్నెదెచ్చువాఁడు

సుదర్శన—సుభటా! మిక్కిలి సంతసించితిని ప్రజాపాలి తృప్తిపొందుటీలరాజ్యమేలువాఁడు గలుగుటరిది కావున మీరాజుతో నాకెంతయు నామోదము గలిగెనని చెప్పుము. మీకులిందకుని క్షేమమునడిగితిననుము. మైత్రినాయక యుంచుమనుము

భటు—జోహారులు (నిష్క్ర)

సుదర్శన—చూచితే! సచివా? ఆకులిందకుని కెంత తుష్టాన్తర్యముగా నున్నది? [illegible]పత్సరము నాకలిఁడు పంపియుండు పదార్థము లమూల్యములు

కుంభీనస—రాజేంద్రా! నాకువిశ్వాసము గలుగదు. ఆకులిందకుఁడు [illegible] మేలుమన్న వానికిట్టిపదార్థములు గలుగఁ జాలవు మన్నింపుఁడు. వానిభటులు చెప్పిన మాటలవైననే మనము నమ్మవచ్చునా? అందేమో జరుగుచున్నది. మమ్ముఁ గన్నులుమూయుటకును, ఆయుధర్మముల వెలికిరానీయకుండుటకును నిట్టియమూల్య వస్తువులఁ బంపి యున్నాఁడు, కానియితరముకాదు.

చ॥ జనముల కెట్టిబాధలు విశంకతఁ జేసెనొ దుష్టకృత్యముల్ ।
పనుపడి యేమొనర్చెనొకొ వానిని బాహిరపెట్టకుంటకై ।
కనుమఱఁగింప మమ్మిటు కప్పములంపె నమూల్యవస్తువుల్ ।
మనకటుగాక లేని బహుమాన మొసర్చుటనేఁకు నైజమే ॥

సుద—కుంభీనసా! నాకుఁజూడఁగానీవుజగము నంతయు వేయికంట నేచూచునట్లున్నది.

కుంభీనస—అయినఁ జిత్తము. నాకేమికావలయును? మీకేయంత విశ్వాసము నంతృప్తియుఁ గలిగినపుడు నాదేమిపోవును? ఈవుప్రాణము పై వచ్చినపుడుగదా కుంభీనసుఁడు కావలయును?

సుదర్శన—కుంభీనసా! కోపగింపకుము. నేనూరక యంటిఁగాని నీకుమనసురాకున్న నామాటాడియుండను. క్షమింపుము.

కుంభీనస—అయ్యో! ఇటుకలదా? నాకెన్నఁటికైనఁ గోపముగలుగునా? నేనెవ్వారిపైఁ గోపగింపవలయు? ననురక్షించునేలికపైననా? ననుఁగాపాడు తండ్రిపైననా?

ఉ॥ చెన్నగుఁ గోపమంచనినఁ జెప్పెడిదేమిఁకఁ గోపమేరిపైఁ ।
బిన్నటనాటనుండి ననుఁ బెంచి దయామతి నాదరించి య ।
భ్యున్నతినించి సంపదలమంచి భరించినవానిపైననా ।
యెన్నఁగనాదుకోప మిటు లేనిధరిత్రిని నుంచువాఁడనే॥

నిక్కముగా నేనుజగమును వేయికంటఁజూచుటపై చూపువలనఁగాదు. లోని చూపువలన. ఈపులిందకుఁడు మనకుఁ గీడుదలఁచి యున్నాఁడనుట కింతకంటె వేఱు నిదర్శనములేదు.

సుదర్శనే—కుంభీనసా! ధీవిశేషమున నీకెప్పుడు నేనెడమియ్యవలయు. నీవన్నమాట యదార్థమే యుండవచ్చును. ఇదెట్లు పరీక్షింపవలయు?

కుంభీ—నీచరణదాసుఁడనేనుండ యోచింపవలయునా? నేనేపోయి పరీక్షించికత్తును

సుదర్శన—అట్లయిన నవశ్యము కానిమ్ము.

కుంభీనస—నాకుఁ గులిందకుని సింహాసనచ్యుతుఁజేయుట కధికారపత్రికయిమ్ము

సుద—అదిప్పుడేల?

కుంభీ—అదియుఁ జెప్పవలయునా? నేఁబోయియిందు విచారింతును అంతయుఁ జక్కఁగనేయున్న నూరకయేవత్తును. ఏదేని యపాయమున్నట్టున్న మించిపోవక ముందే యాపనిఁ గావింతును.

సుద—నీయిష్టము వ్రాయించియిత్తును. అయినఁ ద్వరపడి యట్టికార్యమునుమాత్రము చేయకుమా?

కుంభీ—దానికై మీరు భయంపడవలదు. నేఁబోయివత్తును.

సుదర్శన—మణిచిత్రి, నీవు తొల్త నిచ్చటికి వచ్చినప్పుడు నాతో నేమో విశేషవృత్తాంతము మాటలాడవలయునని వచ్చితినంటివి. ఇంతలోన నీకుళిందుని కానుకలు వచ్చినందున నాప్రస్తావమును మానితిమి. ఏమికార్యము?

కుంభీ—రాజచంద్రా! ఒకవిషయమున నాకేమియుఁ దోఁపకున్నది నీకుఁ గూతురును, నాకుఁగొడుకును గలుగక ముందుమనము సంబంధులము కావలయునని వినోద సంభాషణము చేయుచుంటిమి. అప్పటి కది హితమని తోఁచెనుగాని పిదప నాలోచింపఁగా నట్లు ఘటిల్లుట నాకును నీకును నపకీర్తికి హేతువని తెలిసితి. తెలిసి గాలవునితోఁ బదునేను సంవత్సరములకుముందే యీవిషయము వచించితి పుట్టిన నాటనుండియున్న యనుంగుసైదోడువలెనున్న నీమాట త్రోయుదునా లేక యపకీర్తి పాలౌదునాయని యోచించుచుంటి. ఒకనాఁడు నీవు నాతోడ నీకూతును మణిమంతుఁడను నీపితృవ్యదౌహిత్రు నికివ్వఁదలంపుగొనిన చందముచెప్పఁగా నా నెత్తినఁబాలు వోసితివని రంజిల్లితిని. నాతలపై నున్నభారము దీఱెనని సంతోసించితిని. నాదౌర్భాగ్యమునఁ నసురులచే నాముద్దుకుమారుఁడుచిక్కి పదునైదు సంవత్సరములైనను గానరాకున్నాఁడు. వానికై నీకుఁజెప్పక నేనెంత పరితపించినదియు నెంతకార్యము చేసినదియు నాదైవమునకే తెలియును. ఇప్పుడు భీమపురమున నున్న మాసంబంధులు తమ దుహితను నాసుతునికివ్వఁ దలపడి మిక్కిలి నెక్కుచ్చిగాఁ జెప్పనంపి యున్నారు. ఇంకఁ దడయఁజాలమని మాట నంపియున్నారు. వలదందు నావారికి లేని యాగ్రహము గలుగును. కానిమ్మందునా చిన్ననాటనుండి నేఁ జెప్పుచున్నమాట మీటఁబుచ్చితివా? అని నీవందు వేమోయని భీతిల్లెద కొడుకన్ననో యిరువదిరెండేఁడులవాఁడాయె ఏమియుఁ జేయనేరకున్నాఁడను. ఎట్లయిన నను గ్రహించి నాకొడుకునకు నాయిష్టముగ లవోట వివాహము నెఱవేర్ప నానతీయ వలయునని ప్రార్థించెద. నామాటల నొండు భంగి గనక కరుణింప వేఁడెద

(నమస్కరించును)

(అనుబంధము 6)

సుద—కుంభీనసా! లెమ్ము లెమ్ము నీసువిచారగతికిఁ బరమానందము వహించితి న యట్టివానితో-సంబంధము తప ఫలమునఁగదా లభింపవలయు? అయిన నిశ్చితమా! నేము నాప్రార్థన మొనరింపవలయు.

తే॥గీ॥ మంత్రి సత్తిమ ఎవామణి మంతుపగారు।
తెలియునందాఁక నొక్కింత తలఁపుమయ్య
సచివయొత్తిన నాఱు మాసములవఱకు।
నీ కుమారుని పెండిలి నిలుపుమయ్య॥

నాచెలియలిపైనున్న నాప్రేమకై యాయన లేకుండుటవలన నామెకొడుకునకు నాతనయ నివ్వ నెంచియున్నాను. ఆ మణిమంతకుమారు నరయుటకుఁ బోయియున్న కేరళబ్రాహ్మణుఁడు మూడునెలలక్రిందట వ్రాసినజాబుఁ జూచితివిగదా? మూఁగతనము గలిగియున్న నొక చెంచువానివలన నొక్కింత వృత్తాంతము తెలిసిన దనియు, నింకను విచారించుచున్నాననియు వ్రాసెను. అదేమి దైవాయత్తమో, లేక నాయభిలాష విశేషమో, నీవెంత నిరాశచెప్పినను నా మణిమంతుఁడు నాకుఁ జిక్కవచ్చునని తోఁచుచున్నది. కావున నెట్లైన నన్నుగ్రహించి యింకొక యాఱునెలలు నీకుమారునకుఁ బెండ్లి గావింపకుము. అంతలో వాఁడు చిక్కకున్న నిను నిర్బంధపెట్టియైన నాసుత నొసఁగెద.

కుంభీనస—అయ్యో! నాకా యభిలాషయే లేదే. మీరేల యిట్లు నిర్బంధపెట్టెదరు?

సుద—ఇం కొండాడకుము. నామైత్రి నూఁదియింత పాలింపుము.

కుంభీ—భాగ్యము. (నిష్క్రమి)

ద్వితీయాఙ్కము.

[తృతీయరంగము - కుంభీనసుని యిల్లు.]

[ప్ర॥ కుంభీనసుఁడు. విషయ.]

కుంభీనస—విషయా! ప్రియతనయా! నీవిట్లొనర్పకున్న విధిలేదు. ఆమాధవుఁడు వయసున నింత మీఱినవాఁడే కాక గుణమున రూపమున మిక్కిలి యెక్కుడగువాఁడు. తనయా! కన్నకూఁతురుల మంచిచోట్లఁ బెండిలిచేసి యిచ్చుటకంటెఁ దండ్రులకు వేఱొక చింతగలుగునా? నామాట త్రోయక పాటింపుము.

సీ॥ చంచలత్వముమాని మింపుగాఢపలక్ష్మి ।
తవిలి వానింట దాండవము సేయు ।
మొదవియుండెడునందు మదపుటేనుఁగులన్ని ।
బలితురంగములన్నఁ గొలఁదిమీఱి ।
వనితలుపెక్కులైయును బిడ్డపాపల ।
జగజాటమొఱుఁగని జనవిభుండు ।
ప్రాకటమతిఁ దనరాజ్యభారము నీకె ।
చెన్నారనర్పింప నున్నవాఁడు ॥

గీ॥ సర్వసుఖములఁగనన య్యె నుర్వియేల ।
నయ్యెనిదియెంత భాగ్యమయ్యా రెతనయ ।
యట్టివయసున నింతెక్కువైన నేమి ।
మాధవుండన్న రెండవమాధవుండు ॥

(అనుబంధము. 7)

విజయ—అయ్యా ! నీమాటనే జవదాఁటుదానవా ? అయినను నాయభిలాషము నీవడుగ నుత్సహించినందున నింతమాటాడ సాహసించెదను. ఇది నీకెంతి యభిలాషముగానున్నను నాకు మదికలుగదు. రాజ్యము నాకుఁ గలుగునాయని నీవాలోచించినట్లున్నది మనసురాని సురరాజ్యముకంటెను మనసుకలిగిన దరిద్రభంగియయిన మేలగుఁగదా? ఎట్టి బీదవానికైన నన్నొసంగుము. కలదనను నాకు రాజ్యము మేలుమాత్రమని యాచోటికియ్యకుము.

(అనుబంధము. 8)

కుంభీనస—కుమారీ! ఎన్నెన్ని చోట్లనో విచారించితి నే నీకనుకూలవరుని. ఎందునుఁ జిక్కకున్నాఁడు నేనేమిచేయుదును? నీవు పసిదానవు. కావున నిట్లాడెదవు రాజ్యమన్న నూరక వచ్చునా? ఈలోకమున జనించి నందులకు ఫలము భోగము లనుభవించుటయే కదా? నాకంటె నీక్షేమచింతయందు నీకెక్కువగాఁ దెలియునని నమ్మితివా? నీకుపదేశింపఁగోరి నిన్నడుగుటయే కాక వలయునని నేఁ బట్టుపట్టిన నీవడ్డమాడుదానవా? ఊరకియ్యకొనుము. నీ వెఱుఁగవు. నేను జాబువ్రాయఁ బోయెద

- (నిష్క్ర)

విజయ—అయ్యో! మాయయ్యకేమి భ్రాంతికలిగి యున్నది? ఎనుబదియేండ్లు వీగా వచ్చిన ముదివగ్గునకు నన్నిష్వనెంచి యున్నాఁడే? ఇట్టిదుఃఖ మెందైనఁగలదా? నాకుఁబరిణయము కావలయునని మొఱవెట్టికొంటినా? ఏలపెట్టి పిడుగునెత్తిఁబెట్టించు గలిగినాఁడు? రాజ్యము నాకు లభింపవలయు నని యాచించినాఁడు నాఁ గోలు అయ్యో! రాజ్యమా! ఆరాజ్యమున నేమిసుఖము లనుభవింప వలయు ? రాజ్యమునా నన్నుఁబరిణయ మాడుమను మన్నాఁడు? మాంద్రేడిగా! కడుముష్కరము గలవాఁడు పట్టినపట్టు తప్పకసాధించువాఁడు, నేనేమిచేయుదును? ఎవరు నన్ను రక్షింపువారు? కన్న తండ్రియైనను నిక్రయింపఁ దలంపఁగొన్న నాఁపఁగలవారెవ్వరు? దైవమా! నన్నేమిచేయ నెంచితివి?

(అను బంధము 9)

అక్కటా! తండ్రియగుఁగాక దైవమేయగుఁగాక, నాకేమి పుట్టుకార్యముఁ జేయుమన్నఁ జేయుదునా? అంతవిధిలేనిసందర్భము వచ్చినపుడు విషముండదా?

(నిష్క్ర).

[పునఃప్రవేశము. కుంభీనస మదనులు.]

కుంభీనస—మదనా! అదియేమి? సంతోషాంతము చెప్పినను దలయూఁచ మూరకున్నావు?

మదన—జనకా! నేనేమియు మాటాడఁ జాలకున్నాను.

కుంభీనస—అట్లన్నా? ఎందుకు? సంతోషమునకా?

మదన—ఏమయిన ననుకొనుము. పోనీ, రాజిందుకు సమ్మతించెనా?

కుంభీనస—ఇదేల యిట్లడిగెదవు? ఇరువదిరెండేండ్లకొడుకవయ్యు నీతండ్రిసామర్థ్యము నూహింపఁజాలవా? నాకభీష్టమైన కార్యమునకు నీ మగరాజు సమ్మతి యొకటి కావలెనా! అప్పుడే చెప్పితినే! ఇంకొక యాఱునెలలవకాశము మాత్రము కోరినాఁడని, నేనిచ్చితినని.

మదన—అవును, కాని మిమ్మిప్పుడేల? యింకను నాఱునెలలున్నదికదా?

కుంభీ—ఓరీ! నిర్భాగ్యుఁడా! ఈ యాఱునెలలలో జగత్ప్రళయము కాఁగలదనియెంచెదవా! అదిగాక ఏచందము నాకుఁదెలియనే తెలియదు భూరిరాజ్యముతోడ రాఁగలరాచకన్నియనిటుఁ జేపట్టుటకు వలయు సన్నాహములు నేఁ జేసియుండఁ గొంచెమైన సంతసించినభంగిముఖ భావమువలనఁదెలుపక యుపేక్షించుచున్నావే?

మత్త॥ ఓరి ఏయెుళవించుకైనను నూహసేయఁగఁజాలనే।
భూరిరాజ్యము నిచ్చుబంగరుబొమ్మ ముద్దులగున్నని।
దారగాఘటియింపఁ జాలినతండ్రి నించుక మెచ్చవే
గారవింపవె సంతసింపవె కారణంబది యేమొకో॥

నీరోగమైననేమి?

మదన—అయ్యా! నన్నపరాధిగా భావింపక వాత్సల్యత మన్నింతు వేనిమగిదున్న యాశయము, తెలుపలనిశ్చితిగా నాడుటకు నీ నభయదానా మొసఁగుగుదేని వచించెద

కుంభీనస—నీ యాశయము నాశనమాయె. అగియేమి వచింపుము. నాయభీష్టము గాంచక నీవింకెవ్వరినైన—

మదన—తండ్రీ! క్షమింపుము నన్ను నీ వెంతెదురాత్మునిఁ జేసెంచినను నీచరణములపైఁబడి క్షమింపవేఁడువాఁడ నాసకైవ్యహితౌలు గొప్ప నమగొ నింకొకరిపై నొనెట్టియున్నాను.

కుంభీనస—ఎవ్వరిపై?

మదన—వాసంతికపై.

కుంభీ—ఏసంతిక?

మదన—నీవునన్నేమని ననునేను మహాపరాధి ననియెుప్పుకొనఁ గలవాఁడఁగ్గానినిక్కముదాఁపఁజాలను. ఈరాజు మేనకోడలగు వాసంతిక నామనసు గొన్నది. దానిఁ

దప్పనోరుల నేఁజేపట్టనని శాసయొసర్చినాఁడ. నీవునాకిప్పింపనెంచిన చంపకమాలి నీదేవియే మాయిరువురి మోహముల వర్ధమాన దశకుఁదెచ్చుటకు వలయునాస్పదములు కలిగించినది. ఆచంపకమాలినీదేవిని, నేవిషయ నెట్లోయట్లుతోఁబుట్టువుగా భావింపువాఁడ. ననుదూఱకుము. నీయాననే జవదాఁటువాఁడఁగాననుటనీవేయెఱుఁగుదువు. ఆవాసంతిక యన్నను మణిమంతుని నరయుటకై పోయియున్న కేరళబ్రాహ్మణుఁడు మఱలివచ్చిన వెంటనే యామణిమంతుఁడు చిక్కినను జిక్కకున్నను నేనునిన్నును, నాఁడాసంతిక తనమామను బ్రార్థించి వివాహముచేసికొన వలయునని నిన్ననే నిశ్చయించి యున్నాము.

(అనుబంధము 10)

కుంభీనస—దురాత్మా! నీవునాకుసుతుఁడవా? పిత్రాజ్ఞపాలించినపుడుకదా సుతత్వమునకు ఫలము? నాయుత్తరువు గొనకనీవు దుడుకుఁదనమున నావాసంతికను మోహించినది యొక్కవిధేయత. నేఁజెప్పు మాటత్రోయించునది మఱొక్కటి..సిగ్గులేక యీనీచవృత్తాంతములు నాతోఁజెప్పుకొన సాహసించినది యింకొకటి. దీనికి నిన్నేమి చేసినఁబాపమగును? నీకెక్కడ దాపరించెరా యావాసంతిక? తండ్రి యున్నను దండ్రిలేఁగానక రాజ్యదూరమై మేనమామయింట నొకపిడికెడు కూటికై పడియున్న యా దుర్విధనానీవు కోరవలయు? నీ కెవ్వరుం జెప్పువారులేరా? నాకెంత యపకీర్తి తెచ్చుట కుంకించితివి?

మ॥ కనుగారామునన్నిన్నుఁగూర్తుననిపొంగన్నోఁకుమేఁగూర్మిఁజా।
వెనువోటం గనుశీతునోడెయున నాభీలక్రుధావహ్నికిన్ ।
గసిగాఁదిన్నెలిపించుఁజాలునునుమా, నాయానతిక్రమ్మోయు [illegible] ।
బహుశాస్త్రస్వసిముగ్ధగోన్న పగిదిన్ భావింపు పుత్రా [illegible]।

ఇంతెగుండె [illegible] వదలుము. నేటినుండి నీవురాజ్యాంతఃపురమునకుఁబోయి [illegible] [illegible] నాకడకింక [illegible] ములలో మఱలినచ్చెద ఇంతేయకు నీకు [illegible] మిచ్చితి యోచించుకొనుము [illegible] సౌఖ్యము [illegible] [illegible] వచ్చి [illegible] నాయిష్టానువృత్తి [illegible] తివా, నేను దండ్రిని గాను నీవు కొడుకవు కానవు కొనుము.

మణి—[illegible]!

కుంభీనస—ఇంక మాటాడకుము పొమ్ము పొమ్మిక్కడనుండి

(నిష్క్ర)

[ద్వితీయాఙ్కము సమాప్తము.]

అభిజ్ఞాన మణిమంత నాటకము.

తృతీయాఙ్కము.

[ప్రథమరంగము-చందనావతిలో కుంభీనసుని విడిది.]

[ప్ర॥ కుంభీనసుఁడు. ఏకతమున.]

కుంభీనస—ఆహా! ఏమియీచందనావతీ పురిసొంపు? ఇదినాకన్నులు చల్లచేయు కొలఁది కడుపునదావాగ్ని పుట్టుచున్నది. ఇంతవైభవమెట్లు కలిగె? ప్రభువగు కుంతలాధిపున కైననింతలేదే? సేవకుఁడగు కులిందున కెట్లు కలిగె? ఇదియూరకయిట్లే పోవనిచ్చిన ప్రమాదము కలుగు. ఈ చంద్రహాసుఁ డెవ్వఁడో వీని కెంతఖ్యాతి? ఎంతయైశ్వర్యము? తలఁచుకొన్నంతనే. సంతాపమును జూచినంతనే నిర్భరదుఃఖమును కలుగుచున్నది.

ఉత్సాహావృత్తము.

అతిశయంబు మతిభయంబు నావహించెఁజందనా।
వతి చెలంగ మతికలంగె వసట పొంగె వీనిచే।
గలిగినయూరె హితము గోరుగతిని నూరకుండినన్।
వెతలఁబొందు మతముకాదు వితముకాదు చూచెదన్ ॥

ఏదేని యొక కారణమున వీని రాజ్యభ్రష్టునిఁ జేయకున్న మోసమగును

[ప్ర॥ సేవకుఁడు.]

సేవ—మంత్రిసత్తమా! కులిందకరాజన్యుఁడు కుమారునితో విచ్చేసి దేవరవోలగము నపేక్షించియున్నాఁడు

కుంభీనస—(లేచిపోయి కులిందకుని చంద్రహాసునిఁ గౌఁగిలించుకొని కమ్చు) రాజచంద్రా! నీ రాజ్యమువంటి క్షేమరాజ్యమును నేనెన్నఁడును చూచియెఱుఁగను నీప్రజలెంత తుష్టులైయున్నారు! పురమునకెంత సౌకర్యము కలిగియున్నది! కన్నులకానందముగా నున్నది

కుళింద — సచివోత్తంసమా! ఇదియంతయు మన యేలికయగు సుదర్శను ననుగ్రహము కదా? నీ సన్మంత్రమహాత్మ్యమున బ్రకృతి జనులఁజల్లనిచూపుచూచు నా సుదర్శన రాజన్యుఁ బోలినచల్లని యేలికకలిగియుండ మాయట్టి భృత్యులకేమి కొరత?

కుంభీనస — రాజవతంసమా! ఇచ్చటి వృత్తాంతమా భూమీధవుఁడు నావలన వినిననీ వినయసంపత్తికిని నీరాజ్యపాలన వైదుష్యమునకును మిక్కిలి సంతసించువాఁడు. కానుకలఁ గొనివచ్చిన మీభటులు చెప్పినంతనే నన్నుఁజూచి రమ్మనిన యీ తేఁ డిట్టి మహానందవృత్తాంతము చెప్పిన నెంత సంతోషింపఁడు? నాకెంతయు నామె ముద్భవిల్లె. నీవొనర్చిన యిట్టి బహుమతికిని, నిట్టి యపూర్వానందకరస్వాగతవిష కును నేఁదగనివాఁడనని యెంతును.

కుళింద — అయ్యో! పెద్దడా! నేనేమంత యొనర్చితిని? ఇందున నాయదియేమున్నది? అంతయు మనప్రభువు సంపదయే కదా? మహనీయుఁడవగు నీవు రాక రాక స్వామి భృత్యాంతరునిపైనున్న ప్రేమ ప్రకటింపనుగదా విచ్చేసితివి? నీయట్టి యుదారగుణ భూషణునకు నవ్యాజకరుణాగుణ పోషణునకు నర్హసత్కారము లొనరింపనాకు సాధ్యమా? ఎట్టి లోపములున్నను మన్నింపవలయు? ఇదే నాకుమారు నీకుమారుఁ బోలె నింకముందు కాపాడుకొనుచు రావలయు.

చంద్ర — (నమస్కరించును.)

కుంభీనస — ఈకుమారుఁడేనా చంద్రహాసుఁడు? ఎంత యన్వర్థాభిధానము! కుమారా! నిన్నుఁజూడ నిర్భరానందముప్పతిల్లె, నీ మూడింటివయసునకైన నౌరులు సేకరింపఁ జాలని సత్కీర్తి నీకీయీడునకే యార్జించితివి.

చంద్ర — అమాత్యపుంగవా! కరుణాగుణభూషణుఁడవగు నీయట్టి విజ్ఞానమణులు నా సద్గుణముల నన్ను బ్రశంసించిన మాటలాడెదవు కాక నాయొద్ద [illegible] మున్న చందమున నీయెదుట నేనెంతవాఁడను?

ఉ॥ ఏమని చెప్పనైనాఁడ జగన్నుత నయ్యెను [illegible]
ధామిత సాహస బృహస్పతినా [illegible] ।
మామకబుద్ధి [illegible] కుప్పగ తులల్ ।
నా మెత్తి [illegible] నీ సచివ చంద్రమహూటలు వెయునేకకే ॥

కుంభీనస — ఔరా! కుమారా! సవినయసంపద కడుకొండాడఁదగిన [illegible]! నీవీ కుమారునకుఁ బట్టము గట్టఁదగుదు నీవిట్టి పుత్రుఁడని స్వామికిఁ మనవి వ్రాసు కొంటివి. ఇతఁ డెవ్వరికొడుకు

కుళింద — సచివోత్తమా! దత్తపుత్రుఁడనికాదు - స్వయంప్రాప్త పుత్రుఁడని వ్రాసితి

కుంభీనస — అవును స్వయంప్రాప్తపుత్రుఁడే? ఇతఁడు నీకెక్కడ లభించె?

కులింద — అమాత్యచంద్రమా! నేనొకానొకనాఁడు రాత్రి వేఁటకుఁబోయి యుండి యలసి యరణ్యముననొండుచోఁ గూరుచుండియుండ నొకానొక బాలాక్రందనము విని పోయి చూడఁగా, ఈ కుమారుఁడు విఖండిత నిజదక్షిణ పాదాంగుష్ఠుడై రోదనము చేయుచుండె.

క॥ రాసూనుఁ డనక నను భూ।
తాసూముండనక పాపఁ డనక కరిచతా।
భ్యాసమనక కటకటయే।
యాసురబీజుండు వీని నడఁచెనొ తెలియఁగ॥

ఏయాసురబీజుఁడు కన్నులు తెఱవని యీముద్దుకుమారు నట్లొనర్చియుండెనో యెఱుఁగ.

కుంభీ — (ఆతురమున) ఇది యెన్ని దినముల క్రిందట?

కులింద — ఇప్పటికిఁ బదునైదు సంవత్సరములాయె.

కుంభీ — ఈపాపఁ డెచ్చటఁ బడియుండెను?

కులింద — ఇదేమి సాభిలాషముగా నడిగెదవు? నీ వీకుమారు చంద మేమైన నెఱుఁగుదువా? వీఁడు మంగళపురి పై పునన్న యరణ్యమునఁ బడియుండె.

కుంభీ — సాభిలాషత యేమియులేదు. నాలుగేనేండ్ల పాపనిఁగ్రూరాత్ము లిట్లొనర్తురే యని యనుతాపమున నడిగితి.

కులింద — నిక్కమేగ వాఁడు నాలుగైదేఁడులివాఁడే. చెప్పకమును పే వయసు గుఱుతించితివి?

కుంభీనసి — అదేల? వానివయసు నీవే యింతకుముందు వచియించితివే?

కులింద — చెప్పితిఁగాఁబోలు. వీనికిఁబేరు సయితము చక్కఁగాఁ జెప్పఁజాలనితేఁ బ్రాయము.

కుంభీనస — పేరేదైన జెప్పెనా?

కులింద — "మమ్మరేత" మమ్మంత యనీయే యనసాగె. ఇప్పటికిన్ నెఱుఁగడు.

కుంభీనస — (నవ్వుచు) "మమ్మంత" ఇది యేమి పేరు? మన్మథుఁడన్ని పేరిడి. యుండెరికాఁబోలు నీకుమారునికి. (చంద్రహాసు నాలింగనము చేసికొని కన్నీరు నించి) చంద్రహాసకుమారా! ఎంత చిన్నవాఁడవు నీ వెంతపాటు గంటివి?

సీ॥ తలిదండ్రు లెవరన్నఁ దెలియజాలన్నీరీతి నకటశోకాబ్ధిపాలైతివన్న।
కసిగందునినుఁగాన నసిధారఁగోయింపనెంచునంతటిపగ యెవరికన్న।

నిరుఁగాలుగోసిన సీచులు నిపసితివమైన నొక్కింతతలఁపరన్న ।
తవిలి రాతిరి ఘనాటవిఁగాలుగోయ నాజాలి కేగతి నోర్వఁజాలితన్న ॥

తే॥ గీ॥ పాపిదైవంబునకు నెంతవైరమన్న ।
యెంతలేఁ బ్రాయమున బాధలెనసితన్న ।
భంగములకోర్చి యేలీల బ్రదికితన్న ।
తలఁచినంత సంతాపంబు గలుగునన్న ॥

కావుననేకదా నీ వింత ప్రజ్ఞావంతుఁడైనది? నీయట్టి ముద్దుపాపని కకారణ శత్రువు లెట్లేర్పడిరో - ఏ దురాత్ములు, ఏహాలాహాల హృదయులు నీ కిట్టి పరిభవముం గలుగఁజేసిరో అంతపగసాధించిరో. కుమారా! నీ చరిత్రమింత సకరుణముగా నుండునే! (దుఃఖించును.)

కుళింద — మంత్రివర్యా! ఏల శోకించెదవు? అయ్యో! ఎంతటి కరుణాళుఁడవు? మా పట్టి చరిత్రము నిన్నింత పశ్చాత్తాపయుక్తునిఁ జేసెనే? ఇంతయే చాలును. వాఁడు ధన్యుఁడయ్యె. ఇట్టి కృపాబుద్ధినే వీనిఁ గాపాడుకొనిరావలయు

కుంభీ — కుళిందకా! ఈ తనయుని పాటువిన్న నెట్టి వజ్రపుగుండె యైనను గాలి యంగారప్రాయమై పోవదా? నాతినివినిదీఱ సంతటి పాటుదప్పిన వానికేమి యుప యోగము గావింపఁగలను? కుమారా! ఇట్టి యద్భుత చరిత్రుఁడవు నీవు. నీవు బ్రదికియున్నంతకాలము నన్నుఁ దలంపుమానఁజాలనిదివ్యసుఖము కలిగింప నా సుతునకు జాబువ్రాసి పంపుదు. నీవు రేపుదయమునఁ గుంతల రాజధానికిఁ బ్రయా ణము కావలయు

చంద్ర — భాగ్యము. మన్నింతువేని యొక విన్నపఁ మొనరించెద.

కుంభీ — అదేమి? నిర్భీతిగా వచింపుము.

చంద్ర — చిన్ననాటనుండి నాయొద్ద నొక సాలగ్రామ మున్నది. అరణ్యమునను నఁగాలు ద్రెంపినపుడు నాకద్దనుండె. దాని మహాత్మ్యమువలననే కాఁబోలు గొంతుకోయ నుంకించిన హాత్యకారులు కాలుమాత్రము కోసిరి. నేను పెద్దవాఁడనైన పిదప నా సాలగ్రామము వాసుదేవమూర్తియని యతిరఁగితి సభక్తమై యా పరమేశున కం దొక్క యాలయము కట్టించియున్నాఁడ. రేపుదయమున నందు శ్రీగిరివాని పూజ మహోత్సవముగా జరుగఁగలదు కావున—

కుంభీ — ఇంకేమియును నవసరము. మఱియుమేలయ్యె. ఆపూజ జరిగిన పిదపనే పోయెదు గాని లెమ్ము.

కుళింద — మంత్రివర్యా! ఆ దేవోత్సవమునకు వంచేయుటకు నీ కేమైన నభ్యంతరము కలదా యని యడుగవచ్చునా?

కుంభీ:—నేను స్థిరవార ముదయమునఁజరజ్జపమును గావించువాడుక. ఊరివెలుపల నడుచుచునే చేయఁదగిన దగుటం జరజ్జపమనిపించుకొనియె. సాయంకాలమున—

కుళింద:—భాగ్య మట్లే నీయిచ్చచొప్పునఁ గానిమ్ము.

కుంభీ—ఇంక మీరు సెలవుగైకొనవచ్చును. (చంద్రహాసు నాలింగన మొనర్చు.)

కుళింద } చంద్ర } నమస్కరించి. (నిష్క్రమింతురు.)

కుంభీ:—హా! దైవమా! ఇట్టి విపరీత మెందైనవింటిమే? అమణిమంత హాతకుఁ డెన్నఁడో నీల్గినిద్దుర వోయెనని నమ్మి యుంటినే? తుదకిదియిట్లు పరిణమిం చెఁగా? ఆయఘోరుఁడను కృతఘ్నునకు వేయిరొప్యముల నిచ్చితినే? ఇట్లు గా వించుటకా? అయ్యయో! ఈదావాగ్ని నేనెట్లు సహింతును? ఆయఘోరుఁడను చండాలునితోఁ దలదెచ్చి యిమ్మనక యేదో నొకయంగముఁ దెచ్చియిమ్మని యేల కట్టడిచెట్టితిని? ఇంత మారణోద్యోగమునకు సమ్మతించియు నాతలఁజూచుటకే నేల రోఁతఁగలిగించుకొంటి? తీరె - నాపని యంతయుఁదీరె - బుద్ధికడలకుఁ బారె - దుఃఖాం బుధిమీరె - సర్వాశాంతము సమకూరె.

కవిరాజ విరాజితము.

తలగొనిరమ్మని యాజ్ఞ యొనర్పక తప్పొనరించితి నెంతయుదు
ర్బలమతి నంగముదెమ్మని పల్కితిఁబశ్చిమబుద్ధితనాకొదవెన్ ।
విలయముడాసె విశంకతబాసె వివేకముమాసెను నాగతికిన్ ।
దలఁపఁగనెంతనినామిడిమేలపుదైవము దూఱెదమూఢుఁడనై ॥

ఇంక నేమిచేయుదు "సప్తమందైవచింతనం" అనుభంగినాసప్తమభంగియేచెల గెఁగా? ఆహా! "తానొకటి తలఁప దైవము తానొక్కటి తలఁచు" నట్టుట కిదియే తార్కాణముగదా? ఇంకేమి చేయఁగలను? నాయన్నియభిలాషములును మాసెను. రాజ్యమా! నాతలఁపునుండి వెడలిపొమ్ము ఐశ్వర్యమా! నీవు నాకుఁ గడుదూరము. హా! దైవమా! ఆహా! నేనేల యింత జెలనయ్యెద!

(అనుబంధము 10)

ఇప్పటికినీ మించిపోయినదేమి? అప్పుడే ప్రతిక్రియ నూహించితినే? ఇంతలో నేలనిరాశ? ఈ రాజ్యమున కీచంద్రహాసుఁడు సార్వభౌముఁడై యాబాలవృద్ధముగాఁ జల్లని దొరయని పొగడొంది యన్నాఁడు. ఇందు వీనికిఁ గీడుచింతించితినేని నాకే మోసమగును. స్థలాంతరావాసుఁ డనియు, ద్రష్టైకదర్శియగుట నిష్కర్షణ తాదండ

ధరుఁడని నుతిగన్నవాఁ డనియు నమ్మిన యఘోరుఁడే యిట్లొనర్చె. ఇంకెవ్వరి నిట్టి కార్యమునకుఁ బెట్టవలయు? "తా నొనర్చుటుత్తమము. కొడుకొనర్చుట మధ్యమము. అన్యుఁ డొనర్చుటపాడు" అని లోకోక్తి కలదు. కావుననాయభీష్ట కార్యము నేనైన, నా కొడుకైనఁ జేయవలయు. నాకొడుకుతోడను జేయింపఁజూచెద. నాకొడుకునకు జాబువ్రాసెద. వాఁడు నాయానమీఱనివాఁడు. అట్లు మీఱఁజాల కుండుటకు వాని కిని నొక మోసముగావించెద. వాని వాసంతికం గొనుటకుసమ్మతించెదనని యంటినా, వాఁడు తనతల్లినయినను జంపఁగలిగి నంతయుత్సాహము గలవాఁడగును. కార్య మొకటి కాఁజేయనీ తర్వాతి వాసంతిక కీశాంతికయే. ఇదియేమేలు. (జాబువ్రాసి) ఓసీ!

[ప్ర॥ సేవక]

నేను నా కుమారున కొక యత్యావశ్యకమగు రాచకార్య విషయమై జాబు వ్రాసియున్నాను. ఈ జాబు నీ వెవ్వరికిం జూపక నీవియ్యోడకుఁ బోదుననిర్మైన వచిం పక గుఱ్ఱము నెక్కి శీఘ్రగమనమునఁ గుంతలమునకుఁబోయి మా మదనున కీజాబిమ్ము. ఈ జాబులో వ్రాసియున్న వాఁడు రేపు సాయంతనమువ నిచ్చోటువిడిచి రాఁగలఁ డనియు, నతనిగుఱించి నే వ్రాసియున్న విచారము సంకోచింప కొనర్పవలయునని యు, నోటిమాటలఁ జెప్పుము. ఇప్పుడే-ఈ రాత్రియే-నీవు వెడలి పొమ్ము.

సేవక:—భాగ్యము. (నిష్క్ర-9.)

కుంభీ—ఇప్పుడా వాసుదేవ సాలగ్రామ మెక్కడనుండునో చూచెదఁ గాక (నిష్క్ర-9.)

తృతీయాఙ్కము.

ద్వితీయరంగము - చందనావతిలో వీధి.

(ప్ర॥ చంద్రహాసుఁడు, కులిందుకుడు, గుఱ్ఱపుసైన్యము అందేఱు నుత్సవముతో)

చంద్ర.—సైనికులారా! ఈపౌరులనేల నిర్బంధించెదరు. హరిసూనకి ష్టోవనించు. కొంచె మెడగలుగ మాత్రము చూచుకొనుఁడు.

(ఒకయమ్ము చంద్రహాసుని చేవికిఁ దగులును.)

చంద్ర.—హా! (అని గుఱ్ఱమునుండి వ్రాలును.)

కుళింద—(వచ్చి) కుమారా! కుమారా ఇదియేమి (దుఃఖించును.)

సైనికులు—పట్టుడు. పట్టుఁడు. ఎవఁడో మానవహంతకుఁడు మా ప్రభువుఁ జంపఁనమ్మేసినాఁడు. ఆవైపున నుండివచ్చినది. అందేయెందోనుండవలయు. చూచిపట్టుఁడు.

(అందఱు అలబలము చేయుచుఁ బోయెదరు.)

కుళింద—అయ్యో! కుమారా! నాకింతభాగ్యమైనను దైవము మాడఁడాయెనే! నే నేట్లు భరియింతును?

చంద్ర—జనకా! ఏమియులేదు. నీవు భీతిల్లకుము. ఎవఁడో గుఱితప్పినాఁడు. శ్రవణమునకు మాత్రముతగిలి యంత నెత్తురు వచ్చినది. ఒక్కింతయినను నపాయముగలుఁగదు. దేవదర్శనమునకుఁ బోవుదము. ఏమియులేదు.

(అనుబంధము 11)

సైనికులారా! నా కపాయ మొనర్ప నెంచిన వాఁడెవ్వఁడైనను మొఱకుఁడన మున వాని బాధింపకుఁడు. నేను దండ్యుఁడనని యతఁడెంచిన నా శిరసును మన సార యొసంగనేనే సిద్ధముగా నున్నాఁడనే? యీభంగియేలయని వచింపుఁడు.

[ప్ర॥ సైనికులు కుంభీనసుని బట్టుకొని వత్తురు.]

సైని—రాజచంద్రా! ఈ దురాత్ముఁడే నీకుఁ గీడొనర్పనుద్యమించినవాఁడు. మాకాజ్ఞ యిడిన పట్టణమున నిప్పుడే వీని నింతింతఁ గోయుదము.

చంద్ర—(చూచి) అయ్యయ్యో! దురాత్ములారా! ఈ మహామహుఁడు నా తండ్రినిఁ బోలినవాఁడే? నా యేడుగడయే? నాదైవమే? ఈతనినా మీరిట్లు పరిభవించితిరి? మీచేతులఁ బురువులు పడవే?

తే॥ గీ॥ సిగ్గుగలుఁగదె మీకు దుశ్చింతులార।
ప్రాణములయాశ లేదె పాపాత్ములార।
ఈ మహాత్మునిఁబట్ట మీకెట్లు చేతు।
లాడె పలుగాకులార క్రూరాత్ములార॥

మంత్రివతంసమా! నా భటులగు నీ దురాత్ములు నీకొనర్చిన యవమతి నా జన్మమున్నంతవఱకు నన్ను నపకీర్తిభాజను గావింపఁజాలియుండు రక్షింపుము రక్షింపుము. (అని నమస్కరించును) పురరక్షకులారా! ఈ సైనికహంతకులను నేఁడే పట్టణ మధ్యమున—

ౘ—చంద్రహాసా! తాళుము. వా రేయపకార మొనర్చిరి? జగజ్జప పరాయణుఁడై తిరుగాడుచున్న నన్ను వీరేల యిట్లు పట్టుకొనివచ్చిరి? ఇది వచింపుము. అయ్యో! నియంసమాలమున నిట్లు రక్తమేల గాఱుచున్నది? వృత్తాంత మేమి?

చంద్ర — సుధీసచివతిలకమా! దేవాలయమునకుఁ బోవుచున్న నాకిట్టియెడ నా వైపున నుండి యొక్కఁడు మ్మ తగిలె. నన్నుఁ జంపఁ బూనినవాఁ డెవ్వఁడో దప్పిపోవ నిచ్చి నాఁడు. నా సైనికులు :—

కుంభీనసః—(చంద్రహాసు నాలింగనముచేసికొని) కుమారా! దైవమునకు నీ యెడ బగయున్నట్లున్నది. ఎన్ని గండములు తప్పించుకొనఁగలిగె ?

(అనుబంధము 12.)

చల్లని ప్రభునని నిన్నెల్లెడఁ గొండాడుచున్న నీ రాజ్యమునకు, నిట్టి యసంతుష్ట మానవాధముం డున్నాఁడా? ఇంక నీ వెట్లు భరియింపఁగలవు? అయ్యో! చంద్రహాసా! (దుఃఖించును).

చంద్ర—మంత్రివతంసమా! యోచింపకుము. దైవానుగ్రహ మొకటికలిగియుండవలయు గాక, యిట్టి యపాయము లెన్ని కడచనఁజాలవు? కొంచెము నిమ్మళింపుము నీ యట్టివాని నకారణముగా నవమతియొనర్చిన దురాత్ముల —

కుంభీ — నాకొఱకై వారి క్షమింపుము. నీయెడఁ బ్రీతిగలవా రగుటచే వారు పొరపాటున నిట్లొనర్చిరి కాక వేఱుకాదు.

చంద్ర — దురాత్ములారా! ఈ మంత్రి చంద్రుని కరుణఁజేసి బ్రతికితిరి పొండు.

సైన — అయ్యా! క్షమింపుము. నీకొఱకై మేమును మరణమన్నఁ దృణముగాఁ జూచెదము. మమ్ముఁ జావువలనఁ దప్పించు పుణ్యముగట్టికొన్న గ్లెంచీన యీ మంత్రివర్యునకు మేము వందన మొనర్పవలసిన వారయ్యు నిట్టి మానవశ్రేష్ఠుని పుణ్యము నిలుపఁగలిగిన ప్రాణములు మాకువలదు. ఇపుడే కైకొనుము ఉన్నమాట చెప్పుటకు వెనుదీయము. ప్రమాణము చేయుమన్నఁ జేయఁగలము. ఈతఁడూ చెప్ప—

కుంభీ —(నవ్వి) అయ్యో! వీరికిట్టి భ్రాంతి అయిన నిట్టి విశ్వాసయోగ్యులగు సేవకు లున్నందునకు

చంద్ర — ఇంక నిర్భయముగాయుడు. మంత్రీంద్రా! ఎట్లును వచ్చియున్నాఁడవు దేవాలయమునకుఁ బోవుదము పొమ్ము (నిష్క్రమింతురు)

తృ తీ యా ఙ్క ము.

తృతీయరంగము - కుంతలోద్యానవనము.

(ప్ర॥ చంద్రహాసుఁడు - హయారూఢుఁడై)

చంద్ర—అహా! ఈ యుద్యాన మెంత మనోహరముగా నున్నది? నాయశ్వము మిక్కిలి యాయాసముగొని యున్నది. ఈ రెండుదినములలో నలువది యోజనములు వచ్చియున్నది. ఇందింత విశ్రమించుకొనియెద. నాకు మంత్రిపుంగవుఁ డేమి సౌఖ్యము గలిగింప నున్నాఁడో యెఱుఁగను.

(అనుబంధము 13.)

(జాబు తీసి చదువును.)

"నేను జంఘాలుఁడను భటునివెంట నీకుఁబంపిన జాబునందు వ్రాసియున్న చంద్రహాసుఁడే జాబు తెచ్చునతఁడే. కొంచెమైనను యోచింపకనే నీకాజ్ఞాపించియున్న పని యొనర్పుము. ఇతనిగుణములిట్టివియనియు నితనివలన సంపూర్ణము లగుకార్యములిట్టివియనియు వర్ణింప శక్యముకాకుండు. నీవు నాకుఁ గొడుకవై నందుకు నే నాజ్ఞ వెట్టిన కార్యమొనర్చుటయే ఫలము. దానివలన నీ యభీష్టమును, నాయభీష్టమును నెఱవేఱఁగలవు"

ఏమి యొనర్ప వ్రాసియున్నాఁడో యించుకయుఁ దెలియకున్నది. ఈజాబును మూయకయే నా కిచ్చినాతో జెప్పేఁడాయె. ఇంతకు నా జంఘాలుఁడు వచ్చియున్నాఁడో లేదో. వాఁడు నాకంటె నొకదినముముందే చందనావతినివిడచె. నాయశ్వమెంత వేగము కలదియైనను నేఁడుదయమునకైన వాఁడు వచ్చియుండఁడా? సావకాశముగా విచారించుకొని పోయెదఁగాక. నాకునిద్దుర వచ్చుచున్నది. ఇందింత పండుకొందును. (అని పండుకొని నిద్రించును.)

[ప్ర॥ విషయ. చంపకమాలిని. వాసంతిక. దాసి.]

(అనుబంధము 14)

చంప.—వాసంతికా! ఊరడిల్లుము.

వాసం—ఉన్నాఁగడిల్లు. మననేల. నాకేమియు యోచనలేదే.

విషయ—చంపకమాలినీ! వాసంతికా! మన మావెపునఁబోయి వనవినోదములఁ దిలకించి వత్తమా?

చంప—ఇంతకంటె నేమిజూడవలయునే? వనమంతయు దిరిగితిమే, భోజన మయినప్పటి నుండి?

విషయ —నాకింకను జేసినభోజన మరుగనే లేదు. అట్లుపోయివ త్తము రండు

చంపక—మాచేతఁగాదు. నీవుపోయిరమ్మ.

విషయ—ఇంతలసభావ మేటికే? దాసీ ! ఆవైపునఁ బోయివత్తము రమ్ము. చంపకమాలినీ! నేనిపుడె మరలివత్తును . (నిష్క్ర)

చంపక—(కూర్చుండి) వాసంతికా ! కూరుచుండుము. ఏలయిట్లు యోచించెదవు ? నీయభీష్టములన్నియు నెఱవేఱఁగలవు లెమ్ము.

వాసం —(కన్నీరునించి) చెలియా! నేహతభాగ్యురాలను. ఊరక తీఱరాని పిచ్చి మోహముపట్టితిని. బేలనయితిని.

చంపక —సఖీ! నిక్కముగా నీవు బేలవే.

(అనుబంధము 14.)

ఇంతయామదనుని ధృఢమానసము గుఱుతింపఁ జాలవు! వాఁడు వ్రాసియున్న జాబునైనను జక్కఁగ చూడవేమే ? ఎంత సకరుణముగా వ్రాసియున్నాఁడు. మీరరాని జనకాజ్ఞవలనఁ గాక యతఁడు గాకుండునా ? యోచింపకు మింతలో ననే యతఁడు వచ్చును.

వాసం —నెచ్చెలీ ! ననుక్షమింపుము. నేనామదనునిఁ జూడఁజాల. చూచి సంతాపము ధరియింపఁజాల. లేనివ్యర్థాశలు నాకేల కలిగించెదవు? క్షమింపుము.

(అనుబంధము 16.)

చంపక.—అనుఁగా ! ఇదేటిమాట ? జనకాజ్ఞ మేరకు మదనుఁడు మన యింటికి వచ్చుట మానినాఁడని కదా మనమీ వనభోజన నెపము పెట్టి వానినియ్యెడకు పిలిపించితిమి ? ఇట్టిచో వానికి నీసమ్ముఖము కలిగింపకున్న నెట్లుండును ? అదిగో ! మదనుఁ డియ్యెడకే వచ్చుచున్నాఁడు. వలసినదంతయు నడిగి తెలిసికొనుము. నే నా విషయ యున్నయెడకు బోయెదను

వాసం — చెలీ ! పోకుము (చీరపట్టి) నన్నొంటిగా విడువకుము. ఈ పది దినములనుండి సంతాపము తగ్గించుకొనుచు మానుచు వచ్చియున్న నాకు క్రొత్తగా నేటికిఁ గలిగించెదు ? వలదు వలదు.

చంపక —వాసంతికా ! ఇట్టి మూర్ఖము నీకేలకలిగె ? సంతాపము సంతాపమని నీవిట్లేల వనటఁ జెందెదు ? ఎట్టి కార్యమైనను ప్రాణమైన నొసంగి సమకూర్చునా యట్టి సఖి నీకుండ సర్వైహిక సౌఖ్యములు నీవలననే కలుగునని ప్రాణపదముగా నిన్ను నమ్మియున్న మదనునట్టిపతి నీకుండ నీకు సంతాపము కలుఁగునా ?

(అనుబంధము 17.)

ఇది యంతయు మీ మోహము పరిపూర్ణ ఫలమునకు వచ్చుటకై కలిగినయవశ్య కాంతరాయమని భావింపుము. ఇందువలన నే మీయానందము మఱింత యెక్కు వగునని నమ్ముము. నను వీడుపుము. (విడిపించుకొని నిష్క్రమను.)

(ప్ర॥ మదనుఁడు.)

వాసంతిక —(మొగము మాపై పునఃద్రిప్పి కన్నీరునించును.)

మదన —కామినీ! ఏటికిట్లు కన్నీరు నించెదవు? ఇట్టివంతకు ముఖ్య కారణమయ్యిన యీ పాపాత్ముఁగన్నెత్తి తిలకింపుము. (కన్నీరు తుడుచును.)

వాసం —(చేయివిసరి యేడ్చును.)

మదన —మనోహారిణీ! నే నిక్కముగా క్షంతవ్యుఁడనుగాను. నీకెంతయుఁ జెప్పరాని యపరాధ మొనర్చినవాఁడ. నా మనవిమాత్ర మింతయాలకింపుము. పిదప వలసిన శిక్షయొసంగుము.

సీ॥ ఇంత్రైన నరయక యీలోగు కనలూని తలఁకంగఁదగునె
యోకులుకులాడి!
చెన్నారఁగడగంట నన్నింతకనవు నీకీరసమింతేల యెమ్మెలాడి!
యకట నామనవి నీవొక్కయింతవినునంత చెవికి వ్రేఁగగునెయో
చిన్నెలాడి!
యపరాధము లెయున్నఁ గృపమీఱనొకమాటు మన్నింపఁ
దగదెయో వన్నెలాడి॥

నీవు మనసారనన్ను మన్నింపకున్న।
మేనుబరువగు నీయానమెచ్చులాడి।
వినుము నాయాన యే నేరమును నెఱుంగ।
మోహమును వీడనాడకో ముద్దులాడి॥

నిన్నెల్లప్పుడు ప్రాణప్రదముగా భావించువాఁడు. నీవులేకున్న నీలోకమే తనకు లేనట్లు త్రికరణశుద్ధిగా దలంచువాఁడు. సర్వాశలు నీపైననే మోపెట్టియున్న వాఁడు. నీవు నిక్కంపుటర్ధాంగినిగా నిన్నాశ్లేషింపఁగలుగు కాలమును మేఘాగమయ మును వానకోయిలవోలె యెదురుచూచుచున్న వాఁడు. ఉల్లంఘింపరాని జనకాజ్ఞకై యుదయమునుండి మరల నుదయమువఱకు నొక్కటేభంగి నాహారనిద్ర లెఱుఁగక

రోదన మొనర్చుచు విధినిదూఱుచున్నాఁడు. నీ వనాదరణ మొనర్చినఁ బ్రాణములనైనఁ దృణప్రాయముగా మాననిశ్చయించి యున్నవాఁడు. అనన్యథాగతికుఁడై, విఖండిత సమస్తాశాపాశుఁడై, యవిదితక్రియాంతరుఁడై, అనవలోకిత పదార్థాంతరుఁడై, అననువేదితగంతుఁడై, యననుభూత సౌఖ్యప్రక్రియుఁడై, అతిభ్రాంతుఁడై, అజ్ఞాతశ్రాంతుఁడై, అక్రమితచింతుఁడైయున్న మానవమాత్రుఁడు. మనస్సాక్షిగనున్న సంకటములు వచింప విని మన్నింపఁ గుతూహలము గలదేని యాలకింపవలయునని నీచరణముల పైఁబడి విన్నవించువాఁడ. (అని కాళ్ళపైఁ బడును.)

(అనుబంధము 18.)

వాసం — ఊం హు.

మదన — అయ్యో! వాసంతికా! ప్రియాయనుట మానితివి. నాధాయనుట మానితివి. మోహనాయనుట మానితివి మదనాయనుటమానితివి. ఆర్యాయనసాగితివి. కానిమ్ము ఇది యంతయు నా దురదృష్టము గదా?

(అనుబంధము 19.)

తరుణీ! నే నంత యపరాధము గావించిన వాఁడనైనను, అంతటి ద్రోహాత్ముఁడఁగాను సుమా! రాజాంతఃపురము నొద్దకుఁ బోవలదని మాజనకుఁడాజ్ఞ పెట్టియు న్నందున నేవడిన సంతాపము విచారించువారే లేకయున్నారు.

తరుణీ! తండ్రియానాట నతనికే కరుణకలుగ వచ్చుననియు నింతలోఁ బితాజ్ఞ యుల్లంఘనము చేసినపాపమేలయనియు నింతితడసితిఁగాక యన్యముకాదు. నేఁడో రేపో యతఁడు రానున్నవాఁడు. వచ్చినవెంటనే యతని చరణములపైఁబడి, యానతిఁ గాంచి ధన్యుండఁగా నెంచియున్నాఁడను. కావున నింతలో నన్ను నార్యాయని యిట్లు గంటఁజూడకుము. చూచితివా, నాప్రాణములు నిక్కముగా నిలువవు.

వాసం — పోనిమ్ము ఇంతైన వచింపుము. నీతండ్రికి నాపై నింతపగయేల?

మదన — తరుణీ! పగయేల కలుగును? ఇట్టి యకారణవైర ముండునా? ఏమికారణమో యాకస్మికముగ నూరికిఁ బోవనున్న వాఁడదేమి దైవాయత్తమో యిట్లు వచించె. వేఁడుకొననైన నవకాశము గలుగదయ్యె ఈబుద్ధి యున్నాళ్లుండఁగల దు లెమ్ము. వచ్చిన వెంటనే త్రిప్పెదను.

వాసం — సాభాగ్యము నే నేమనఁగలను? నీతండ్రి నాపైఁ చింతమానుమని యాతిచ్చె నని వ్రాసితివిగదా? ఇంకెవ్వరినైనఁ బరిణయ మాడుమనెనా? లేక బ్రహ్మచర్యము నే యుపాసింపుమనెనా?

మదన — తరుణీ! ఆసంకటము నన్నడుగకుము. నానోటినుండి నాదుశ్చరితము నాడింపకుము. రెండు, మూఁడు దినములలో నాయభీష్టము లన్నియు నెఱవేఱఁగలవుకదా యేల త్వరపడియెదవు?

వాసం—సచివోత్తమా! నీవేల యీభ్రాంతివహించెదు? నీతోడనేల నెఱవేఱునికోరికలను నాయాస పెట్టెదవు? కారణము లెన్నియో నాలోచించి మీతండ్రి నీకాయాజ్ఞ నొసంగెఁగాక యూరక కతనికిఁ బిచ్చివట్టెనా? నన్నింకఁ దలంపకుము. మన ఋణమింతయే యని యెంచుము. నీ కేమి నాయట్టియు, నన్ను మించినట్టియుఁ దరుణు లెందఱో దాసులై యుండఁగలరు. నాకుఁగదా ప్రాప్తముచాలదు. ఊరకా శలువెట్టుకొనకుము. నన్ను మఱవకుము. అంత తీవ్రశాసన మొసంగియున్న తండ్రి మరలనన్ను వరించుటకు సమ్మతించునను కెట్టి భ్రాంతి? వదలుము-వదలుము చెలితనము మాత్రము మఱవకుము. నీవును, నీతండ్రి కోరికలిగించెడు నీ యిల్లాలును సుఖముగా నున్నఁ జూచి సంతోషించుటయే నాకుఁ బదివేలు పొమ్ము. నమస్కరింతును.

మదన—నాజీవరత్నమా! నా జగన్మోహినీ! నన్నుమన్నింపుము. ఇన్ని దినముల నుండి నన్నుఁజూచియు నామనసు నింతారయవైతివేయని వందురుచున్నాఁడఁగాక నీమాటకు నాకేమియు దుఃఖము కలుగదు. నాతండ్రి నన్ను వరింపుమన్న దుశ్చరితము నూరక వెలికేల చెప్పవలయునని మానితి. నీ వీమాటలాడుటవలన విధిలేక చెప్పవలసి వచ్చెడు. అదియేది యెట్లున్నను జగమంతయు నావలన నిలువవలసివచ్చినను, నన్నింతింతగా ఖండించినను, తండ్రిగాఁడాపితామహుఁడేనను నర్బంధించినను, నిన్నుమానిన వనితాంతరప్రసక్తికి నిశ్చయింతునని నమ్మితివా? నామోహామంత యులికిపోవునది యని విశ్వసించితివా? కొడుకే తనకుఁగావలసియున్న వాఁడైన నాతండ్రి నినుఁ జెట్టపట్టుటకు సమ్మతింపఁడా? సమ్మతింపకయే పోనిమ్ము. ఇంత విశాలమయిన యీజగమున మనమెక్కడ నింత పొట్టపోసికొనఁ జాలము? రాజ్యమేవలయునా? మంత్రిత్వమే వలయునా? దినదిన ప్రశంకితదేహయాత్రా విచారుఁడనగు బీదనైయున్నను నీదండనుండఁగలనుగాక, రాజ్యసామ్రాజ్యమును జరణాంగుష్ఠమున మోసికొనియున్న యా నృపరేందిర నైనను నే నొల్లను.

(అనుబంధము. 20)

నా నిశ్చయము నింత యూహింపలేవైతివా? చెప్పఁగూడదనియున్న రహస్యము చెప్పవలసి వచ్చినను బాధకము గలుగదు.మాతండ్రి నాకుఁ బరిణయమొనర్ప నెంచిన సతీమణి పేరు మాత్రము నే నుడివితినా యప్పు డాకార్యము నేఁ జేయజాలుటయుఁ జాలకుండుటయు నూహింపఁగలవు ఏవరినిఁ బరిణయమాడుమ నెనంటివి? మఱి యెవ్వరినిఁగాదు. నాతల్లి వరుసయన్ననేమి, తోఁబుట్టువు వరుసయన్ననేమి, యే మన్నను బూజనీయరాలగు-చంపకమాలినీ సతిని సుమా-ఇంకనైననూహింపుము.

వాసం—నిక్కమా? (నవ్వి)

మదన—నీయాన నిక్కము దీనికి నేనవ్వవలయునో యేడ్వవలయునో యెఱుఁగను

వాసం.—మాయన్న మణిమంతుని నరయఁబోయిన వృత్తాంతమును జంపకమాలిని మా మామ యతనికి నివ్వ నెంచియున్న వృత్తాంతమును మీ తండ్రి యెఱుఁగఁడా?

మదన.—ఎఱింగియుండ వచ్చును. దీర్ఘముగమాటలాడుటకేయవకాశమే లేకపోయెఁ గదా?

వాసం.—నాథా! అయిన మీ తండ్రివచ్చిన నేమి చేయనెంచితివి?

మదన.—ప్రియా! నాథా! యను తియ్యనిమాట నీ ముద్దునోట మరలనీనోటవినఁగలిగెఁ గదా! ఇంక నా సర్వాశలు ఫలించె. (ఆలింగన మొనర్చును)

వాసం.—ప్రాణేశా! నన్ను విడువుము. చంపకమాలిని యదే వచ్చుచున్నది. మనమావై పునకుఁబోయి తనివిదీఱ మాటలాడుదము రమ్ము.

(మదనునితో నిష్క్రమి.)

పునః ప్ర॥ చంపకమాలిని.

చంపక.—విషయయు దాసియు నెందుఁబోయిరో తెలియదయ్యె. ఇందుండిన వాసంతికయు మదనుఁడును కానరాలేదు. ఆవైపున నేమైన పోయియున్నారేమోచూచెద. (ప్రక్కకు పోవుట నభినయించి పండుకొనియున్న చంద్రహాసునిఁజూచి) ఆహా! ఏమహానుభావుఁ డిందుఁ బండుకొని యుండునది? లక్షణములన్నియుఁ జూడరా కుమారునివలె నున్నాఁడు. రాకుమారుఁడై యున్న నేకతమున యశ్వారూఢుఁడై యీయుద్యాన వనమునకురాను గారణమేమి? ఏమిది? ఈ మనోహరునిఁ జూచినప్పుడే నా గుండెలిట్లు తటతటఁ గొట్టుకొనుచున్నవి? మనసునకేమియు నెఱుఁగరాని శంకాతంకములుగుచున్నది. ఆహా! ఇతనియా మోహము? చూచినఁ జూడఁగూడ దనిపించుచున్నది. చూడకుండినఁ జూడవలయు ననిపించుచున్నది? చూచిచూడకున్నాను. చూడక మానుచున్నాను. ఇతనియామోహము? అయ్యో! వీనిముద్దుమోము, వీనిగొప్పకన్నులు, వీని వెడదయురము, వినినిడివి చేతులు, వీని శృంగారవైభవ మాయనంగునికైన నుండెనో—లేదో?

(అనుబంధము. 21)

ఇట్టివానికి నంధాగినీ యనిపించుకొనియున్న యిందువదన సౌఖ్యమే సౌఖ్యము అకటా! నాతండ్రి నన్నుఁ గానకున్న మణిమంతునికివ్వఁ దలంచియున్నాఁడు. పెద్ద కాలము వినుటఁజేసి చూడనివాఁడైనను నా వ ణిమంతునిపై మనివామమియుండె. ఆమణిమంతుఁడు చిక్కకుండుటఁ జేసియే కాఁబోలు నీధరణీవరునిపై నాకు మోహము ప్పతిల్లి యున్నది. ఈమహాపురుషుఁ డెవ్వఁడో మేలుకొల్పి విచారింతుఁగాక (సమీపమునకువచ్చి దిక్కులుచూచి) దూరమున విషయ వచ్చుచున్నట్లున్నది అటుపోయి నపిదప విచారింతును ఇప్పుడా సరసినీఁదిగి యణగియుందును. (ప్రక్కకు బోవును.)

(పునః ప్ర॥ విషయ.)

విషయ—ఏమిది? సాయంకాలము కావచ్చినను నొక్కరైనఁ గానరాకున్నారు! దాని యెప్పుడో నన్నువిడిచితనికై యిందువచ్చిమాడ వాసంతికయుఁ జంపకమాలినియు లేకున్నారు. విడిదియొద్దకుఁ బోయియుందురు. నాకును నాయాసమయ్యె. పోయెద. (ప్రక్కకుఁబోయి పండుకొనియున్న చంద్రహాసునిఁజూచి) ఆహా! ఎవ్వఁడీపురుషోత్తముఁడు! రోహిణీప్రణయశాంతి నిరీక్షించుచు ధరాతలమునకు దిగిపండియున్న యకలంకుఁడగు హిమభానుఁడో! పిన్నాటకై డాగియున్న రతీసతిని నెయకి కానక యాయాసమున మేనుపఱచి సుఖశయనముగాంచిన సాంగభూషణుఁడగు ననంగుఁడో! వనేందిరాభోగతుష్టుండై శయనించియున్న జాతిసంయుతుండగు మాధవుఁడో! రంభాప్సరసాకల్పితసంకేతప్రాగాగతుఁడై పగటిపై విసుగుజనింపఁబండియున్న నిమేషశాలియగు నైలబిల కుమారుఁడో! తెలియరాకున్నాఁడు. ఈ పురుషోత్తముహృదయసీమవసించు భాగ్యముఁగన్న చెలువదికదా లక్ష్మీవిలాసము! ఈచతురాననుముఖసీమముద్దాడు ధన్యతగన్నరమణీమణిది గదా వాణీవిశేషము? ఈమహేశునర్ధాంగి యనిపించుకొన్న వెలఁదిదిగదా సర్వమంగళాత్వము? ఆహా! ఇంతటి చెలువము, నింతటి తేజోవైభవముఁ, బుడమినున్న యేపురుషునందును జూడనైతిఁగదా!

(అనుబంధము 22.)

ఎట్లయినను జేసి యీమోహనాంగు చరణతలంబునఁబడియెద. అయ్యయో! మాజనకుఁడు నన్నెవ్వరికో ముదివరునకివ్వనెంచియున్నాఁడే. అదియంతయు నిష్ప్రయత్నముగా నొనరించెద. ఈ పురుషవరుని మేలుకొలిపి దాసిగానన్నేలు మని విన్నవించి కృతార్థనయ్యెద పురుషవర్యా! పురుషవర్యా! ఆహా! పథిశ్రాంతుఁడై యధికనిద్రాయుక్తుడై యున్నవాఁడు. శరీరముపై చేయిపెట్టిననైన మేలుకొనునేమో (శరీరము ముట్టి) ఆహా! యింతైనను లేవఁడు. ఈ శరీరస్పర్శనమే నాకనంత సుఖము సంగఁ జాలియుండు. సమ్మతివడయ కీతని యొడలు నేస్పృశించుభంగి సమ్మతిపై నీమహాత్ముని వరణము లాత్మభాగ్యము నాకుఁ గలుగునా? ఈతని మేలుకొల్పు విధామునైన నెయ్యది? ఇతని దండనున్న నా నోములన్నియు ఫలించినమహానందముగలిగెడు. ఊరకతనివిదీల నితని ముద్దాడు కుతూహలము నన్నెంతయుఁ దీవరించెడు చేయుదునా? అక్కటా! ఎంతయలౌకికము? ఎవ్వఁడో? ఎట్టివాఁడో? ఏదేశమో యనుటెరయక యిట్లొనరపవచ్చునా? ఎట్లయిన వేఱుభంగి మేలుకొలిపెద. శరీరముపై మెల్లఁగఁ గొట్టును).

చంపక—(ప్రక్కన స్వగతము) అకటా! ఇది నాకెట్టి యవస్థవచ్చెను? ఇక్కడినుండి వెడలిపోవు మార్గమేలేదు. విషయయున్నయెడనుండియే పోవలయు పొంచులు

వినుచుంటిననియది యేమనుకొనునో? ఇప్పటికే మిక్కిలిదూరము పోవనిచ్చితి ఇంక యత్నము లేదు. విధిలేక పొంచు లే వినవలసి వచ్చెను.

చంద్ర —(లేచి విమయనుజూచి) అలివేణీ ! నీవు సాక్షాత్కరించిన యీ వనలక్ష్మివలె నున్నావు. నీ వెవ్వరవింత వచింపుమా.

విమయ —ధరణీశకుమారా ! ఎన్నఁడును నీవిందు వచ్చినవాఁడవుకావనితోఁచుచున్నది

ఉ॥ పంచపాది॥

ధీరత గాఁగణింపక సుధీగుణభూషణ నీచరిత్రమిం।
తారయవచ్చునేని వెలయంగరుణించెద వేనిఁ జెప్పుమే।
యూరవసింతు నిన్నుఁ గననోపినతల్లియుఁ దండ్రియేరునీ।
పేరదియేమిరా కొమరు పెంపు వహించియునొంటి నిందురా.।
గారణమేమి విస్తరముగా వినుపించి యనుగ్రహింపవే॥

(అనుబంధము 23)

నీ వెవ్వరవేయూరు? ఏకతమున యశ్వారూఢుఁడవై యిచ్చోటకు రానేమి కతము ?

చంద్ర – నేను జందనావతీపురి కొడయఁడగు కుళిందకునికుమారుఁడను. చంద్రహాసుఁ డనినన్నందురు. ఈయూరనే నాకించుకకార్య మున్నందునవచ్చియున్నాఁడ ఇంక నీవెవరు?

విమయ —రాజకుమారా! నేనీకుంతలేశుని యొక్కానొక సచివునికూతురను విమయయను పేరిదానను. ఈరాజును రాచకన్నియలును వనభోజనములకు వచ్చియున్నారిది కని వచ్చియున్నదానను.

శా॥ సీతారామ సరస్తటీవట పలాశిచ్ఛాయవిశ్రాంతిమై।
యాతాయాతజనంబులాగనక నిద్రానందతాధీనతన్।
ప్రీతుంగాన్నినుఁ గ్రొత్తవాఁడవనకే మేల్కొల్పి ... నా
స్వాతంత్ర్యంబుకు మీపు ... నేసాహసం ... ॥

నీవు మిక్కిల నిద్దురపోవుచుండఁగాజూచి నకీనాగతుఁడ వౌటచే నీయు దంతము నరయ నుద్యోగించిన స్వాతంత్ర్యమును మన్నింపుము.

చంద్ర —(స్వ) ఆహా! దీని రూపముఁబోలె దీని పల్కులును ముద్దుకాఱుచున్నవి. ఇది నామనమును హరింపఁజేయుచున్నది. (ప్రకాశము) విమయాదేవీ ! నీవు నన్ను మేలుకొలిపి కడుపుణ్యము గట్టుకొంటివి. చందనావతినుండి యహోరాత్రముల

నకతురంగముపైవచ్చిన యాయాసమున శ్రాంతుఁడనై యుండుటచే రేపుదయము వఱకు నిట్లే నిదురించుచుంటిఁ గాఁబోలు. కార్యభారము మిక్కిలిగా నున్నది నేనిఁకఁ బోయివచ్చెద. (లేచును.)

విషయ —పురుషపుంగవా! పోయెదుగాని కూరుచుండుము. ఇంకను సాయంకాలము కాలేదు. మఱచితి నీవు చందనావతి నుండి వచ్చితినంటివికదా? ఇప్పుడు మా యయ్య యందుండ వలయు. అతనికి —

చంద్ర —మీయయ్య యెవరు?

విషయ —కుంభీనసుఁడను పేరఁబరఁగు మంత్రి సత్తముఁడు.

చంద్ర.—ఆసచివవతంసుఁడు మీజనకుఁడా? మిక్కిలి మేలయ్యె. అతఁడు పంపఁగనే నే నిపుడీ కుంతలమునకు వచ్చితి తరుణీమణీ! నీకుఁదోడఁబుట్టు వెవరైన నున్నారా?

విషయ —మదనుఁడను మాయన్న గలఁడు.

చంద్ర —ఆ మదనునొద్దకే నేనుమీయయ్య పంపియున్నాఁడు.

విషయ —ఏమికార్యము?

చంద్ర —ఆకార్య మేమో నాకుఁదెలియదు.

విషయ —అది రాచకార్యమగుట గోప్యముచేయఁ జూచెదవు కాఁబోలు.

చంద్ర —అకటా! నిక్కమముగానాకే యాకార్యము తెలియదు. ఆ మంత్రిసత్తముఁడు నాపూర్వ చరిత్రమంతయువిని నాయెడఁబరమప్రీతి గలిగి "చంద్రహాసా! నీ వీక్షణమునఁగుంతలమునకు నా కొడుకు మదనునొద్దకుఁ బొ" మ్మనియెఁ అతఁడున్నారు దివ్యసుఖము గలిగింపగలవాఁడని మాత్రము నడివె. ఒకజాబు వ్రాసి యొకజంఘాలుఁడను భటునిచే నా కంటె ముందు పంపె. నాచేనీజాబిచ్చె. ఆజంఘాలుఁ డింకను మీ యొద్దకు రాలేదా? (అని జాబిచ్చును.)

విషయ —జాబుచేకుని దీని నంటింపనైన లేదే?

చంద్ర —అట్లనే యిచ్చియున్నాఁడు.

విషయ —(జాబు చదువుకొని) ఈజాబు కడుచిత్రముగా నున్నది. జంఘాలుఁ డింకను రాలేదు. కానిమ్ము చూతము రాజకుమారా! మాయింటికి విందవై వచ్చినందున మన కపరిచయదోషము గలుగదు నేను నిన్నొకటి యడిగినఁ గోపము రాదుకదా? నీకు వివాహమై యున్నదా?

చంద్ర —తరుణీమణీ! నీ యడిగిన యర్థము విశదమయ్యె. నేవివాహితుఁడనుగాను. నాభాగ్యదేవతఁబోలె విలసిల్లు నీయట్టి సూహానాంగి తనకుఁ బుత్రిగానుండుట తెలిసిన పిదప నీజనకుఁ డాడిన "దివ్యసుఖము" నర్థ మిప్పుడు గ్రహించితి.

(అను బంధము 24)

విషయ:—అయిన నేఁగడు ధన్యను. ఎమిదైవాయత్త మోనిన్నుఁ జూచినక్షణమే నామనసు నాదికాదయ్యె. నేను నీస్వత్వమనియనుకొంటి. చెప్పరాని మోహాశంకాభిలాషములు ముప్పిరిగొనియె. నీవునీకడఁగంటిచూపున నను వీక్షించు భాగ్యము నాకుఁ గలుగునాయని వేఁకరితి. నీవీమాటలిప్పుడాడుటచే నా దైవము నెంతియుంగొండాడెద.

మనకవకాశము మిక్కిలిగఁ జాలదు. అందందు విహరింపఁబోయియున్న నా యాళీజనము నన్ను వెదకుచుందురు. మాయన్న మదనుఁ డీవనమునందే యున్నాఁడు జంఘాలుఁడు తెచ్చియున్న జాబింకను వచ్చియున్నదోలేదో యరసి నీ వృత్తాంతమును వివరించి యిదె చనుదెంచెద. నాకు సెలవా?

చంద్ర—తరుణీమణీ! నీవు నా చెంతనున్న నీలోకము నేమఱచియుంటి.

(అనుబంధము 25.)

జంఘాలుఁడు వచ్చియున్నను రాకున్నను మానె. మదనుఁడు ననురమ్మనినను రావలదన్నను మానె ఎట్లును నేనీవాఁడసుమా! నీవు ననుఁబాసి పోయెదవన్న నీ వియోగము క్షణమాత్రమే యుండఁగలదని యెంత తెలిసియున్నను నాకు మదికి సంతాపముద్భవిల్లెడు. అయినను బోయిరమ్ము.

విషయ—అయిన శేఁబోయివత్తునా?

చంద్ర—పొమ్ము, - పోయిరమ్ము.

విషయ—అట్లయిన ననుఁబొమ్మంటివా? ఆసతిత్తువా?

చంద్ర—అదేల యిట్లు పలుమాఱడిగెదవు? ఆహా! తెలిసెను. కామినినన్ను క్షమియింపుము నేనగరవాస మెప్పుడును నొనరింపనివాఁడనగుటచే నాకెంత మోహాము కలిగినా మాటలమించి వేఱొక కార్యమొనర్చుటకు సంకోచించితిని నీవై యప్పుడనుగ్రహించిన మాటలాడితివి. ఇంకఁ బోయిరమ్ము పోయిరమ్ము. శీఘ్రముగ రమ్ము

క॥ కోరికలెల్లను నేఁడే।
తీరెనుగా నాదుభాగ్య దేవతవగు నీ।
శ్రీకీర్తిఁ గటాక్షింపను।
దారిగ నాపోయి మనలఁ దడయక రమ్మా॥

(అనుబంధము 26)

(అని యాశ్లేషించి ముద్దాడును).

విషయ—(చంద్రహాసుని ముద్దాడును)·

చంప—(స్వ) హా!

విషయ:—రాజశేఖరా! నేఁబోయివత్తును. నిన్నియ్యెడ విడచిపోవుటకు నాకుఁగాల్లు రావు. అయినను, బోయివత్తును. ఈ సరసినున్న యుదకముకడుమధురము. నే వచ్చువఱకు నీసరసునకె కాలకరణీయము లొనర్చి జలపానముచేసియుండుము.

(ఆశ్లేషించి - నిష్క్ర.)

చంప:—(స్వగతము) అయ్యో! గ్రహచారమా! ఇంకేమిగతి. (పండుకొని, నిద్రన భినయించును)

చంద్ర —(సరస్సిలోనికిదిగిపండుకొనియున్న చంపకమాలిని జూచిభ్రమము, నభినయించి) ఆహా! ఈతరుణి యెవరు? ధరణికి నవతరించిన సాక్షాద్రతీసతివలె నున్నదికదా?

(అనుబంధము 27.)

ఇదియింత సమీపమున నున్నది. మామాటలన్నియు వినియేఁగాబోలు. అయిన నిద్రించియున్నది. భయమేమియులేదు. అయినను మేలుకొల్పియింతె విచారింతును. ఇదియు నా మనసునుహరింపఁజాలియున్నది. ఎవ్వరో విచారించెద. అబలా!

చంపక —(నీలిగిమూలిగి కన్నులుదెఱచి భయమునభినయించి నిలిచి) ఆహా! నాకన్నుల కేమయినభ్రమగలిగెనా? మానవపుంగవా! నీవెవరవు?

చంద్ర:—మానినీమణీ! నేనుస్థలాంతరమునుండి వచ్చియున్నవాఁడ. నేనెవ్వఁడైనదియు విన్నవించువాఁడఁగాని జగన్మోహనమగు నిట్టిరూపముధరించియు నీ సరసిగట్టున నీచెట్టునీడ నిట్లు నిదురించుతలంపుగొన్న నీవెవరవో యింత వచింపుము

చంపక —ఆహా! ఈవృత్తాంతము నడుగుటకా నీవు నన్నిట్లు నిద్రాభంగము గావించినది? ఔరా! నీవెంత సాహసముగలవాఁడవు? స్థలాంతరస్థుఁడవై యూరుపేరెఱుఁగని వనితలు నిద్రించియుండ నబలాయని పిలిచి నిద్రచెఱచుటకు నీకేమక్కఱ?

(అనుబంధము 28.)

మీసీమయున్న పురుషులెల్ల వెలఁదులనిట్లే యొనర్చువారా? ఆయూరైన నెయ్యది యింత వచింపుము. తెలియవలయు. కాదేని యూరక నీదారిఁబొమ్ము

చంద్ర —వనితామణీ! నేనెంతయుఁ గావరమున నొనర్చిననీమధుర నిద్రాభంగ సాహస కృత్యమునకు నన్ను క్షమింపుము నాయూరవచించెదను. నీమనసునకు నొప్పికలి గింతునని నేనెంచనైతి

తే॥ గీ॥ రమణి మన్నింపు నాకొనరింపుకరుణ।
కుసుమకోమలమగు మేనుఁ గులుకఁ జాళ్ళ।
నెంత నొచ్చెనొయనుకొంటి నింతెకాని।
యకటనీచంద మెఱుఁగలేనైతినబల॥

మన్నింపుము. మన్నింపుము.

చంపక.—నామనస్సునకునొప్పికలిగించినది యింతమాత్రమా? ఇంతాగదమా? (ఏడ్చుచు)

చంద్ర—అయ్యయో! తరుణీజనవతంసమా! గాఢనిద్ర నీవిందుండుటనట్లే సరసిలో నెక్కడ పడియెదవో యనుభయమున—

చంపక—భయమువనట్లే సరసినిఁబడవైచితివి కాంబోలు. అయింతకార్య మొనర్చి యున్న నీకుఁగడుపుణ్యము కలిగియుండుఁగా? (దుఃఖించుచు).

చంద్ర—అక్కటా! నేనెంత తప్పుచేసితిని? కామినీ! నాయపరాధములన్నియు మన్నింపుము. నిన్నెంతయు నలయించినవాఁడ అరయక నీమనసునకిం తాయాసము కలిగించినవాఁడ. కామినీ! నేఁజేసిన యపరాధములలోనిది యొకటి యని గ్రహించినను గ్రహింపుము. అపరిచయురాలగునిన్న డిగెడు నాస్వాతంత్ర్యమును మన్నింపుము. నీపరితాపము చూడఁగా నాకువింతగాఁ దోఁచుచున్నది. నిద్రాభంగ మాత్రమున కింతిదుఃఖించువారి నెందైనఁ గంటిమే? కావున నీసంతాప కారణ మేమో నాకువచింపఁ దగినదేని వచింపఁ బ్రార్థించెద

చంపక—రాకుమారా! నీవేమియార్చెదవా-తీర్చెదవా-నాసంతాపము నన్నేల యడిగెదవు?

చంద్ర—అయ్యో! తరుణీ అట్లేలసంశయించెదవు? అన్నిపనులను నాకుమాత్రము శక్యముండెనా నాయాన వలయునంతి శ్రమించెదను "అయ్యయో! నీయట్టి కోమ లాంగికిసంతాపము కలిగింపఁ గలిగినపదార్థమైన నెయ్యది? శోకింపకుము. ఊ డిల్లుము నీకన్నులను గండువిూలు బావ్పనదమున మునిఁగి తేలుచున్నవి గదా? ఏల నీకిట్టి యలత?

చంప—రాజచంద్రమా? ఏరాకన్నియను, ఈ శ్రేని మంత్రికూతు [illegible] నెయ్యంపుసఖిని దానిదాసియని నన్నన్నుగాఁ [illegible] [illegible] మునిఁగి యీూరడసిని నను యుంచెను. విధిలేక నాకుఁ [illegible] [illegible] యున్న దాననై నిద్రించితి ఆసంకేతముకలవో లెఁ [illegible] [illegible] కొనుము సంకేత భంగమైనట్టు కనిపించెదగాఁని సంకేత [illegible] కాలేదు [illegible] కాలేదనియనఁజనునా? భంగమేయయినది. ఆశలమానితి— [illegible] అ సంతాపమునకే దుఃఖించితి— ఆదుఃఖమును [illegible] సంతసించితి

(అనుబంధము 29)

చంద్ర—మానవతీమణీ! నీమాటలు నాకించుకైన నర్థముకాకయున్నవి.

చంప—నాకేయర్థము కాలేదు, మఱొకసారి వచింతు లెమ్ము.

(ప్రక—కు నిమి—9.)

చంద్ర — ఇది యేమాశ్చర్యము? ఈయబల యిట్లు మాటలాడెను? ఇట్లు లేచిపోయెను? ఆహా! తెలిసెను. దీనికించుక యున్మాదమున్నట్లుతోఁచుచున్నది. దీని పేరైన నడుగనైతి. మావిషయవచ్చిన వృత్తాంతములడిగెదను. ఇప్పుడీసరసినిడిగి యుచితకర్మల నిర్వర్తించెదను. (నిష్క్రమి)

(పునః ప్ర॥ విషయ. జాబుతో. ప్రక్కన)

విషయ — ఆహా! ఇది యేమనర్థముగా నున్నది? మాజనకుఁ డింతటి క్రూరకర్ముఁడగునే? నీరపగాధిపుఁడైయున్న యారాకుమారునిందుఁ బంపుట చంపుటకొఱకా? అక్కటా! ఎంతఘాతుక కృత్యము. ఈ జాబుమాత్రము మాయన్న చేతఁ బడియుండెనా యావా సంతికకై యీకార్యము నొనర్చుచునే యుండేఁగాఁబోలు. నామనోహరుఁడగు చంద్రహాసున కాయుశ్శేషమున్నందునఁనే యీజాబునాచేతఁజిక్కె. కానున్న నెంతనర్థము జరుగనుండెనో?

(అనుబంధము 30.)

మాయన్నకిచ్చెదనని చెప్పియా జంఘాలుని యొద్దనుండి బలవంతముగా నీజాబుఁ దెప్పించుకొంటిని. తెప్పించుకొని, యెంతమోస కృత్యమైనను మానెనని మెల్లఁగ విచ్చి చూచితి. కంపెడుకపాటుం గాంచితి. ఇప్పుడేమి చేయుదు? నామనోరమణున కీజాబుచూపించి హెచ్చరిక నొసంగి యూరక చందనావతికిఁ బంపుదునా? అట్లయిన నేమిఫలము? ఇట్టి దురాత్ముని పుత్రియనినన్నితఁడు పరిణయమాడుటకు నిచ్చయించునా? లేకమాయన్న కూరకయీజాబిచ్చి యాకార్యమొనర్ప వలదని చరణములపైఁబడి విన్నవింతునా? అదియు నిష్ఫలము. మాయన్న జనకాజ్ఞ మీఱువాఁడు కాఁడు. నాప్రార్థనపై నిప్పటికి మాత్రమూరకున్నను నాప్రాణవిభునకు వేఱుభంగినయిన కీడుజనింపఁ గలదు - ఒండేని నీ జాబు నూరకయిట్లేచించి వైతునా? దానివలననేమి కార్యము సాధించినట్లు? జాబెక్కడపోయెనని విచారించిన నామోసమేర్పడుఁగదా? దైవమా! ఏమిచేయుదును? ఆహా! నాకొకటి తోఁచుచున్నది. అట్లొనర్చిన నెట్లుండును? దానికీజాబాస్పద మిచ్చునేమో చూచెద. (జాబు చదువును.)

"తనయా!

ప్రేపు నీయెడకు రానున్న చంద్రహాసుం డనువాఁడు మనకు మహామిత్రుఁడు.

"మహామిత్రుఁడు అమిత్రుఁడన్నను నగునబ్బును. మిత్రుఁడన్నను నగునగును దీనివలన దోషములేదు. ముందుచూచెద.

"మహామిత్రుఁడునాయుదంమములని యు వానివలన నవివేలములు కాఁగలవు.

"వానివలనవిఫలములుకాఁగలవు" దీనినిట్లు చదువవచ్చుగదా? వానివలన, నవి ఫలములు కాగలవు మంచిమాటాయె-ముందు చూచెద.

"ఫలములు కాగలవు. వీఁడు మనువాఁడైన నాసర్వోపాయ ముల సార్థకములగు"

ఇది కొంచెముకష్టము. వీఁడు మనువాఁడైన" ఇట్లయిన సరిపోవును. "ను" అను అక్షరమునఁ గొమ్ము తీసెదను. అప్పుడు "వీఁడు మనవాఁడైన" ననియగు. ఆతీసిన కొమ్ము "సర్వోపాయముల" యనుచోఁ గడనుంచెదను. సాగను వీఁడు మనవాడైన నాసర్వోపాయములు సార్థకములగు తరువాతఁ జూచెదను.

సార్థకములగు వీని ప్రభావములనంతములు. శక్తి యపరిమి తము. ఇందున్న వారిచే గుణభూషణుఁ డనిపించుకొనినాఁడు. ఇట్టివానికేమిచేసినఁ దీఱునని యోచించి యోచించి, యిందేమియు నొనరింపను శక్యముకాకుండుటచేఁ దుదకు నియోద్ధకుఁ బంపియున్నాఁడను.

ఇదియంతయు నిరుపాధికముగానే యున్నది. ఇంకను ననుకూలముగానున్నది, ముందు.

"ఉన్నాఁడను వీఁడు వచ్చినవెంటనే యొండెనక యిదియేమని విచారింపక నిర్భీతిమై నిశ్చలమానసమున భూరిభోజన యుక్తముగా విషమునొసఁగి ప్రాణపీడనకార్యము నిర్వహించి కడగావించి నాకానందము ఘటిల్లఁజేయుము.

దీనికేమిచేయవలయు? (యోచించి) భళీ! భళీ! ఇదియింత యొప్పనే? "విషమునొసఁగి" యనుదాని "విషయనొసఁగి" యనిచేయుట కెంత కావలయు? "ప్రాణపీడనకార్యమును" ప్రాణిపీడనకార్యమనిచేయుట యొక హెచ్చా! ఔరా! ఇదియెంతయనుకూలముగానున్నది? "భూరిభోజనయుక్తముగా విషయనొసఁగి ప్రాణిపీడినకార్యము నిర్వహించి కడగావించి నాకానందము ఘటిల్లఁజేయుము" అనియగును ముందు.

"నేదండ లేనని యించుకైన యోచింపక యూరుని యొనర్పుము. ఇదియే నీపుత్రతకు ఫలము. నాపూర్ణానుగ్రహమునకుఁ బాత్రుఁడవయ్యెదవు. ఆయనుగ్రహమునకు సూచకముగా నీవాసంతికను నీవు పెండ్లియాడనిప్పుడే సెలవిచ్చుచున్నాను. నేనొక నాల్గుదినముల [illegible] గొండకు వచ్చెద.

వచ్చిన వెంటనే నీపరిణయము యథావిధి నొనరించెద. ఈ చంద్రహాసో ద్వాసనముమాత్రము తడవుసేయక యొనరింపుము.

“ఉద్వాస” మన్న మారణమగుఁగదా! దీని నుద్వాహమని చేయుటకుఁ గష్టము కాదు. భళిభళి! ఇది యిట్లనుకూలమగునే? మాతండ్రి యేమి తలంచియున్నను దైవమే మేనెంచినట్లే యగుటకుఁ దలంచి యున్నాఁడు. ఇంచుకైన గుఱుతు తెలియని భంగినీ-కార్యము మొట్టమొదట నొనర్చి యీ జాబును మాయన్నకిచ్చెదను.

(అనుబంధము 31.)

అప్పుడు మాయయ్య దుష్కార్యము నానాథునితోఁ జెప్పవలసిన పనియులేదు. జాబుదిద్ది నాకాశాభంగముకలుగు కార్యమును లేదు. నానాథునికింక ముందపాయమును గల్గదు.

సీ॥ బళిబళియీకమ్మవలెనేనిదయ్యోఁగా యెన్నికార్యములఁ జేయుం
చెనిదియు!
మోహార్ణజలరాశిమున్గి కాననినాదుకోరికలెల్ల నిండాఱు
టొకటి!
యేపాపమెఱుఁగకయిటువచ్చియున్న నాప్రాణేశునిపుడు కాపా
డుటొకటి!
యసువులాఱఁగ విసంబానఁగుచుం డెనో యేమొ మాయన్న
పాపంబువాయుటొకటి!

తే॥ గీ॥ సమయదమెంబునకుఁ జక్కఁబంప నెంచి
యున్న జనకుని కుపకార మొనయుటొకటి!
యిన్ని మది నెంచి యిటుచేసియున్న దాన!
నోపి పరమేశ పాపవే పాపసమితి!

పరమేశా! నేనొనర్చినది పాపకృత్యమే యయినను నెంతో పుణ్యమునకు ప్రకారముల కొసఁగుదమగునని సాహసించితి. అనవరతము నినుమదినమ్మియే పాపము నెన్నఁడు నెఱుఁగనిదాన. మాధవా! నను రక్షింపుము. మాధవా! రాజ్యము నాకివ్వనెంచియున్న మాధవా!-నీకు మాత్రమా శాభంగముకాఁ గలదు. ధనాశగలవాఁడు లెందఱు నీకుఁ జిక్కఁడు? ఇప్పటికి నూఱడిల్లుము. నేఁజేదప్పితినిగాని-యంకెందఱో తరుణులు నీవలఁ బడఁ గలరు లెమ్ము.

(పునః ప్ర॥ - చంపకమాలిని)

చంపక:—విమలా! ఇదియేమే ? చూచియుఁజూడనట్లు సంభ్రమమునబోవుచున్నావు?

విమల —చంపకమాలినీ! నీ కొఱకై వెదకుచుంటి ఇప్పుడు నన్నువిడువుము. మరల వచ్చి మాటలాడెదను.

చంపక:—ఇదేమి యొయ్యారమే ? ఎక్కడికిఁ బోవుచున్నావు! మాటలైన నాడవు?

విమల.—మాయన్నయొద్దనొక తీఱరానిపని యున్నదే క్షమింపుము. నీకునమస్కరింతును నన్ను విడువుము.

చంపక·—విడువక కట్టివైతునా ? పోయెదుకాని కూర్చుండుము. చందనావతినుండి మీయయ్య యొద్దనుండి జంఘాలుఁడనువాఁడు వచ్చియున్నాఁడే వినలేదా ?

విమల —వింటిని. నీకువాని పేరెట్లు తెలిసెను ?

చంపక·—అదియేమబ్బురము? మీయయ్యకు క్షేమమా ?

విమల·— సఖీ! నేనిప్పుడేవచ్చి యంతయు వివరింతును·ఇప్పుడు మాత్రము నన్నువిడువుమా. నీకు నమస్కరింతును.

చంపక —నీకే నమస్కరింతును. కూర్చుండుము నేనొక వృత్తాంతము చెప్పుటకు వచ్చియున్నాను. నిన్నువిడువను ఎట్లు పోఁగలవు?

విమల —ఇదేమి సవతిమచ్చరమేనీకు ?

చంపక·—సవతి మచ్చరమునకు దూరమేల ? నీయొడినుండు కాఁగదమేమి ?

విమల —చెలియా! మనము ప్రాణసఖులము. నీవు నన్నింకఁ బోనిమ్మకున్న మనసఖీత్వమునకే సంశయమని యెంచుము. విడువుము.

చంపక.—(విడువక) ఎంత నేర్పరివే? అదియంతియునుండనీ! నీముఖమేల యిట్లు వికాసభావము జెందియున్నది? నాకంటెఁ బ్రాణసఖినీకుఁగలదా ? నీసంతోషమునందింత భాగము నాకివ్వరాదా ? ఈయానందమునకుఁ గారణమేమింత వచింపుము.

విమల:—అవునా బ్రహ్మానందము ఇంకనైన విడువుము.

చంపక —ఏమి ? మగఁడుదొరకినంత సంతోషముననున్నావు కదవే?

విమల·—నాకు మగఁడు దొరికినంత సంతోషమైన నీకు మగఁడుపోయినంతదుఃఖమో?

చంపక —(స్వ) ఔరా! ఇదెట్టి మర్మభేదనవాక్యము? నా చందమునీకేమైనఁదెలిసెనదా ? (ప్ర) సోదరీ! నీవీమాటాడిన నాకుఁ గోపముకల్గుననియెంచి పొరవడితివి నీకు మగఁడు కల్గినదానాకు కల్గునుఁడా నాకుఁ బోయననీకుఁబోవఁడా? ఇంతగోప్యము చేసెదవే? నీమానసము చంద్రహాసమున సింగించినట్లిట్లేల ఖండితోక్తు లాడెదవు.

విమల:—(స్వ) ఇదేమి యిట్లనుచున్నది? (ప్ర) కావుననే నీవును నాయెడే చంద్రహాస

చంపక:—(స్వ) నాకుఁ దెలియకున్నది. ఎంతవఱకుఁబోవునోచూచెద. (ప్ర) విషయా! నేఁడేటికే యిట్లయితివి? మాటలు నిష్ఠురములు మోమున నాచంద్రహాసానంద శర వికసనభావము. ఈచందమేమో తెలియకున్నది. ఇంతైనఁజెప్పవు. అది మీ యయ్యవ్రాసినజాబా? నీకుఁదగినమగనిఁ బంపుదునని యేమైనవ్రాసియున్నాఁడా?

విషయ:—ఛీ! నాకున్నూ నీకునుఁదగినవానినే పంపుదునని వ్రాసియున్నాడు.

(విడిపించుకొని మఱియొకప్రక్కకు నిష్క్రా.)

చంపక.—ఈవిషయచందము నాకించుకైనఁ దెలియకున్నది. ఇదియాడినమాటలు నర్మగర్భములు ఆకస్మికమనుటకు నొకటికాదు రెండుకాదు. కావుననే చంద్రహాసుఁ బ్రేమడించి చూచినచందము గుఱుతెఱిఁగియే యిటు మాటలాడినది. ఎట్లెఱిఁగెను? మొదట వానియొద్దనే నుండినది చూచెనందు. నాసరసిలోనున్న నావైపుననైనఁ జూడదయ్యె. అట్లునేసరసినుండుటఁ దెలిసియున్నఁ జంద్రహాసుతో నంత నిర్భతిగా మాటలాడునా? అది యక్కడనుండి వెడలిపోయినపిదప మరల నాస్థలమునకు రాలేదు. నాకేమోయగమ్య గోచరముగానున్నది. చందనావలినుండి జంఘాలుఁ డిప్పుడే వచ్చుటయు జాబుఁ దెచ్చుటయు నది యీవిషయచేఁ జిక్కుటయు నాకుఁదెలిసి విచారింపబూనిన నది యించుకైన నాస్పదమీదయ్యె. ఇంత మచ్చరమా? ఆచంద్రహాసుఁడు నాకెట్లు లభించువాఁడు? హా! దైవమా! నేనింకెట్లు భరించుదాన అదిగో వాసంతిక యిచ్చ్యెడకే వచ్చుచున్నది. మదనుఁడు తోడులేక విచారగ్రస్తుఁడైన చందమున నొంటిగా నిట్లు వచ్చుచున్నదీ. నేదీనితో నిప్పుడు మాటలాడఁజాల.

(నిష్క్రా.)

(పునః ప్ర॥ - వాసంతిక.)

వాసం.—అక్కటా! సాయంకాలమయ్యె. ఇంకను శిక్షిఁ బోవలయు ఇంకమామదను నెన్నఁడు చూడఁగలుగునో?

(అనుబంధము 32.)

ఇంతమోహము గలఁవాడయ్యు నంతఃపురము నికటమునకు ధ్యానసుచున్నాఁడు. ఇతనితండ్రి యింతటి యాజ్ఞయిడునే? ఆ తండ్రి యెప్పుడు వచ్చునో వచ్చినా మనోహారుని మనవిక్షేమనునో స్వాప్రాప్తియెట్లున్నదో తెలియకున్నదికదా? ఈ యుద్యానమునసైన నామోహనాంగునితోఁ దనివిదీఱ మాటలాడ వలయునన్న నెన్నియో యంతరాయములు. రెండ్రుమాఱులా విషయవచ్చుటచే నొకరినొకరొక్కింతసేపు జూసిపోవలసివచ్చె. ఇంతకుముందు మామాము పిలుచుచున్నాఁడని సేవకుఁడు చెప్పెనందునఁబోయె. అఱగడియలో వత్తునన్న వాఁడు. నాలుగ్గుగడియలైయుండియురాఁడు. అందేమి యంతరాయము గలిగెనో..

(పునః ప్ర॥ మదనుఁడు. జాబుతో)

(అనుబంధము 33.)

మదన.—వాసంతికా ! వాసంతికా ? మనభాగ్య మసమానము. (కౌఁగలించును)

వాసం:—నాథా! నాథా ! ఏమి? ఏమి ?

మదన:—నాకుమాటలుగావు. ఈ జాబుచూడుము

వాసం.—(జాబు చదివికన్నులకొత్తుకొని నమస్కరించి కన్నీరునించి) నాథా! మీ జనకుఁడు నాపైనవ్యాజకరుణఁబూని నన్నింత ధన్యాత్మఁజేయునే ? నాకింతటి భాగ్యమున్నదే! నాథా ! ఇది యంతయు స్వప్నముకాదుగదా? నేను నిదురించు చుండలేదుగదా ? ఇదికృత్రిమపుఠేఖకాదుగదా ?

మదన —కామినీ ! అనుతాపము వెనువెంటఁ జనుదెంచు సంతోషము కడుంగడు మధురముగదా ? ఊఁటడిల్లుము, కార్యభారములు మిక్కిలిగానున్నవి. ఈ జాబునందలి చంద్రహాసుఁ డిక్కడికేవచ్చి యున్నాఁడఁట పిలుపింపవలయు. మా విషయకిప్పుడే నిశ్చితార్థ మొనరింప వలయు. ఓరీ సేవకా !

(ప్ర॥ సేవకుఁడు)

నీవీక్షణమునఁబోయి యాచంద్రహాస కుమారునిఁదో డ్కొనిరమ్ము

సేవక.—భాగ్యము. (నిష్క్ర)

(పునః ప్ర॥ విషయ,)

మదన —రమ్మా ! విషయా ! మనయిరువురకు మనతండ్రి యత్యంత శ్లాఘము గొనంగియున్నాఁడు. ఈజాబు చదువుకొనుము.

విషయ —(చదువుట నభినయించి లజ్జించును)

మదన —విషయా! నీవిందేయుండుము. అయ్యోడనా గారుకుమారుఁడు వచ్చియున్నాఁడున్నది. పిలిచికొని వత్తును (నిష్క్ర)

విషయ.—వాసంతికా ! కాదు మఱచితి వదినియా! నీకీజాబు గాంచి యున్నావా ?

వాస్కం —విషయా! ఇదేమి వినోదమే? మఱలినుగిరిమారి మఱచితివా గేజి వదినా యనని సరసము లాడఁజూచెదవా?

విషయ —మంచిసరసమాయె లెమ్ము. మదనునిఁ జూడలేదే యని యొంటికంటియే మనఘ గలిగియుంటివే నేఁడది యొదలోనందుకా నీకీయు పేళు ?.

(పునః ప్ర॥ మదనుఁడు - చంద్రహాసుఁడు.)

[పునః ప్ర॥ దాసి.]

దాసి:—వాసంతికా దేవి! చంపకమాలినీ దేవి శిరోభారమువలనఁ బండుకొనియున్నది. నిన్ను రమ్మన్నది.

మదన:—మన మందఱము పోవుదము. చంద్రహాసకుమారా! ఇంతగాఁ బ్రశంసించితివి. మామయ్య లేఖ వ్రాయకుండ నేనింకొకటాడ నేల? ఈజాబున నతఁడు. "భూరిభోజన యుక్తముగా విషయను నీకొసఁగుమనియుఁ దడవు సేయవలదనియు" వ్రాసినాఁడు. ఈరాత్రియే లగ్న మేర్పఱచి ససాకల్యముగ నుద్వాహమహోత్సవము నెఱవేర్చువాఁడ. ఇప్పుడే యీవనదేవతయెదుట మాజనకునాజ్ఞచొప్పున నీవిషయాతలో దరిని కొసఁగువాఁడ. (చేయిచేయిఁ జేర్చును.)

అందఱు మంగళము. పాడుదురు

తృతీయాఙ్కము - సమాప్తము.

శ్రీ

అభిజ్ఞాన మణిమంత నాటకము.



చతుర్థాంకము - ప్రథమరంగము.

(కుంభీనసు నిల్లు.)

[ప్ర॥ కుంభీనసుఁడు.]

కుంభీనస—ఏమిది? త్రోవ నెందఱో బ్రాహ్మణులు నన్నుఁజూచి పరమసమ్మోదమాశీ దీవన లిచ్చుచువచ్చిరి. ఇంటికివచ్చి చూతుఁగదా పెండ్లిపందిళ్లు వేయఁబడి గృహమంతయు నలంకారయుక్తమై పచ్చతోరణములు గలదియై యున్నది పోయినపుడు దానే తెలియుఁగదాయనియు నెవరిపెండ్లియని యడిగిన నాకుఁదెలియకయే పెండ్లి జరిగినదాయని యితరులనుకొనుట యేలయనియు నొక్కరినే నడుగకపోయితి తెల్లవాఱియున్నను నింటనొక్కరు లేవకున్నారు ఏమిచిత్రమో?

[ప్ర॥ మదనుఁడు].

మదనా! రమ్ము కూర్చుండుము. నాజాబు ముట్టినా?

మదన—నాఁడే ముట్టెను

కుంభీ—దానియందు నేనాజ్ఞయిడిన తీఱున నొనర్చియున్నావా?

మదన—అభ్యంతరములుగలదా? వీసమంతయుఁ దక్కువగాకుండ జరిపియున్నాను

కుంభీ—ఆజాబేమి చంద్రహాసునకంటె ముందే వచ్చెనా? వెనుకనా?

మదన—ఒక్కనాఁడే చంద్రహాసుఁడును జాబునువచ్చినది

కుంభీ—ఆజాబునందలి కార్యమెప్పుడు జరిగెను?

మదన—నాఁడే నాఁటిరాత్రియే జరిగినది.

కుంభీ—దానివలన నూరిలో నేమైనఁగలకల మాయెనా? లేక యూరకే నెమ్మదిగనే ముగిసెనా?

మదన:—ఊరిలో నసాధ్యకోలాహలముగా జరిగినది.

కుంభీ—[illegible]?

మదన—సంశయించువా రెవ్వరు ? అందఱు ప్రశంసించువారే.

కుంభీ—ఇంక మనకు నిర్భయముకదా ?

మదన:—ఈమాత్రమును భయములేదు. మీయాజ్ఞకేమైనఁ దిరుగుబాటుండినఁగదా

కుంభీ—ఈ పెండ్లి పందిలి యేటికి ?

మదన—ఇది లేకున్నఁ గార్యమెట్లు జరుగఁగలదు ?

కుంభీ—ఆహా ! పెండ్లినెపమున నాపనికాఁ జేసితివో ? పోనీ ! చంద్రహాసుఁడేమైనఁ గటకటపడెనా ?

మదన—అయ్యో ! ఇట్లేలపలికెదవు ? వానియానందము మిన్నుముట్టినది.

కుంభీ—అయినఁగొనవఱకు నట్లే యానందముననుండెనా !

మదన—కొనవఱకు నెందుకు ? ఇప్పటికిని.

కుంభీ—ఇప్పటికిని ! ఇప్పుడువాఁడెందున్న వాఁడు ?

మదన—నిద్దురపోయి యున్నాఁడు

కుంభీ—లేవని నిద్రయేకదా ?

మదన—అయ్యో ! నీకెందుకు కోపము ? పెండ్లి సందడిని రాత్రియంతయు నిద్దురలేదు ఇప్పుడింకను సూర్యోదయమైనను గాలేదు. ఇంతలోననే లేవవచ్చును. నేను మేలుకొల్పి పంపుదునా ?

కుంభీ—ఎవరిని ?

మదన—అదేల యిట్లడిగెదు ? ఎవరిని ? చంద్రహాసుని.

కుంభీ—ఎందున్నాఁడు ?

మదన—ఇంకెందుండఁ గలఁడు ? పడకటింటియందు.

కుంభీ—ఏపడకటింటి యందు ?

మదన—నీకేమిభ్రాంతి ? విషయాపడకటిల్లు గాక యింకే పడకటిల్లు ? నాచెలియలిని వానికిచ్చి వివాహము చేయుమని జాబువ్రాసియుండి యిట్లడుగు నేమి కారణము ?

కుంభీ—ఆజాబు నీయొద్దనే యున్నదిగదా ?

మదన—ప్రాణసమముగాఁ బదిలపఱచి యున్నాను అందేమైన సందేహమా ?

కుంభీ—(నవ్వి) సందేహ మేమియులేదు. నాకు దానిందెచ్చియిమ్ము.

మదన—నాయొద్దనే యున్నది కైకొమ్ము (ఇచ్చును)

కుంభీ—(దానినిఁజదివి) మదనా ! ఇదిసరియే. దీనియందేమియు సంశయములేదు. ఇప్పుడు వివాహమై యెన్నిదినములైనది ?

మదన:—నేటికి నెనిమిది దినములు కాలేదా?

కుంభీ:—సంతోషము. నీ కింకను నిద్రవచ్చుచున్నట్లున్నది. నాకును నిద్రవచ్చుచున్నది పండుకొనుము పొమ్ము.

మదన:—భాగ్యము. (నిష్క్రా.)

కుంభీ:—హా! హా (అనిముఖము మోదుకొని) నా మాలదైవము నాకింత భంగపాటు కలిగించునే? కట్టా! ఇట్లౌనని నేనొకనాఁడుం దలఁపనైతిఁగదా? నాలుగేండ్లబాలు నా క్రూరకర్మఁ జంపుటకు వేన వేలుద్రవ్యమిచ్చితి. అదురాత్ముఁడగు నఘోరుఁడు ఘాటన క్రేలితోఁ బరిసమాప్తి యొనరించెనే నే యా చందనావతిలో వేషము వేసికొని యెట్లైనను కానిమ్మని వానిపైనమ్మి వేసి వెంటనే యాధనువును జెలువున బడవైచితి. కాండీరులలో నాయట్టికృత పుంఖుఁడుగలుగఁడని యున్న నాయాహాపురుషిక యంతయుఁగడఁజేర గొంతునకు వేసినయమ్మి చెవికిఁదగులు నట్ల పరాద్ధృవత్కుఁడ నైతి. ఆ భటాధములకుఁజిక్కి గుఱుతింపఁబడి ప్రాణములెట్లో తప్పించుకొంటిని. ఇప్పుడు ఖండితముగా నాచెవులార యాదుర్బీజుని చావువిందునని వచ్చి, వాఁడునాకల్లుఁడైన దుర్గతికి నాటుపట్టైతి. నాయట్టి హతభాగ్యుఁడుండునే? ఏదుర్బ్రజుఁడి జాబునిట్లు దిద్దియున్నవాఁడు? అక్కటా! రెండుమూ డక్షరములు మాత్రముమాత్చి జాబునంతయు విపరీతార్థముగా నొనర్చి యున్నాఁడే? ఏమాశ్చర్యము? నాపాడు చేతులకట్టి శబ్దములేల రావలయు? విషము నొసఁగుమనుట కంటె గరళము నొసంగుమనియు, ప్రాణపీడన కార్యమనుట కంటె, సంహార నోద్యోగమనియు, ఉద్వాసమనుటకంటె [illegible] మనియు నేల వ్రాయనైతి? ఇదియంతయు. దైవాయత్తముగదా? ఇట్టి [illegible] వేఱుభంగి నెట్లగు?

శా॥ భావం బెవ్వరెఱుంగరాని కరణిం భాజింతుఁ బ్రత్యర్థి-
తేవిద్యాంసుఁ డనంచు నెంచితిఁ బరాధీనుండెగా [illegible]।
ధీవైయగ్ర్యత నేఁడు నాకొదవె సాధింపంగ లే నైతిఁగా।
దైవాధీనతయింత చేకురెమదికా దర్కి [illegible] కింకిరా॥

అక్కటా! నా కడుపున దాపాగ్నిపుట్టె, మాచినఁదెగ ట్లూప్పనున్న యాజన్మ శాత్రవుని నాయల్లునిఁగాలింకెట్లు పూజింపఁగలను? ఈజాబునిట్లు కల్పించినవారైన నెవరు? నాకుఁజూడ చంద్రహాసుఁడో, ఈదురాత్ముఁడగు మదనుఁడో, లేక యేమైన విషయ హృదయయగు విషయయో, కాదేని నాకొడుకుంగోని యా చంపకమాలినియో యుందురుగాక వే రెవ్వరికో యాస్థ? ఇంకను విచారించిచూచెద ఇంతలో విడిచితినా? నన్నుఁగాలకలచి నేలరాచుచున్న నాదుష్టదైవము నేనేపాద [illegible] గాని-చూతము.

(అనుబంధము. 34)

అదే! యారాజహంతకుఁ డగుచంద్రహాసుఁడియ్యెడకే వచ్చుచున్నట్లున్నది. ఈ దుర్బీజుఁడు చచ్చియుండునని నమ్మి యాకుళిందకుని రాజ్యచ్యుతునిఁ జేసి యందు మా ప్రతినిధినుంచి వచ్చితినే? ఈ వృత్తాంతమునకు వీనికే ముత్తరమివ్వఁగలను?

[ప్ర॥ చంద్రహాసుఁడు. విషయ.]

చంద్ర }
విషయ } (కుంభీనసునకు నమస్కరింతురు.)

కుంభీ:—చంద్రహాస కుమారా! తనయా! విషయా! లెండు. (ఆలింగనము చేసికొనును).

చంద్ర—మామా! మంత్రిసత్తమా! నాపైఁగలనీయ వ్యాజకరుణ నేనేమని కొండాడుదును? ఎన్నిజన్మము లెత్తినను నీ ఋణము నేఁ దీర్చికొనఁజాలువాఁడనా? అజస్ర కృతజ్ఞతా సూచకములగు మన్నమస్కృతులఁ గైకొనుము.

కుంభీ:—కుమారా! నీయట్టివాఁడు నాజామాతగాఁగలుగుట నాభాగ్యమునఁగదా. నాదైవమునేన నుతింప వలయుఁగాక నీవునన్నుఁగొండాడ వలయునా? తనయా! విషయా! నీకనురూపవతి నెందుఁ గానకయున్నవారిలో నింత వయసు చెల్లిన వానినేనాఁడు ప్రస్తావించిన సంతోషాగ్రహముగ మాటలాడితివే? ఇప్పుడైన నీకు సంతోషము కలిగెనా?

విషయ.—అయ్యా! కన్నతండ్రివగు నీవునన్నట్లు త్రోయుదువా? వేడుకకట్లంటివి కాక. నీ యాజ్ఞ యొనర్చుటకంటె నాకు సంతోషము కలుఁగునా?

కుంభీ.—కుమారీ! నీమగనితో నేనంతరంగమున గొన్ని మాటలాడవలయు. నీ వంతఃపురమునకుం బొమ్ము. తరువాత నీతోడను గొన్ని మాటలాడవలయు రమ్ము.

విషయ:— (నిష్క్రమి.)

కుంభీ:—కుమారా! ఇప్పటికి నామనసున నెన్నఁడులేని యానందము గలిగె. నీడతో నీ వృత్తాంతము చందనావతిపురి నేఁ ద్రోల్త చెప్పకుండినందునకును, నా మనస్సంతోష మొదవింపఁగల నీవివాహమునకు నేను రాకుండుటకును క్షమింపుము. మఱియొక్కమాట నీవు చందనావతినుండి వెడలివచ్చితివిగదా? నేనందు విచారించితి. ఆనాఁడా వాసుదేవదేవాలయమున నుత్సవముతో నీవు పోవుచుండిన కాలమున నీపైనమ్ము వేసిరిగదా హరిని గుఱుతించితి. నీయానవచించెదను

(అనుబంధము 35.)

నీతండ్రియని పిల్పించుకొనుచున్న కుళిందక చండాలుఁడున్నాఁడే వాఁడే యాకార్య మొనరింపించినది. దృష్టాంతయుక్తముగ నీవృత్తాంతము వెలికి వచ్చినవెంటనే యాహంతకుని రాజ్యచ్యుతునిఁ గావించితి.

చంద్ర:—హా! దైవమా! (మూర్ఛ.)

కుంభీ:—(ఆలింగనముచేసికొని సేదదీర్చి) కుమారా! కుమారా!

చంద్ర—(లేచి) హా! హా! (యని ముఖము మోదుకొని) శ్వశురా! నిన్నెంతపూజ నీయుఁడని యెంచితి ఎంత నీకు కృతజ్ఞుఁడుగా నుండఁగలవాఁడనని భావించితి?

అయ్యయో! ఏమి కార్యముఁజేసితివి? నాకెంత పాపము వినిపించితివి? అక్కటా! నాతండ్రియే నాలుగేండ్ల బాలుఁడగు నన్నుఁబెంచి పెద్దచేసి కాపాడినతండ్రియే? కన్నతండ్రి నరయ నేరకున్న పరాచితునకు నాకు గన్న తండ్రికంటె నెక్కుడు మన్నించిన పెంపుడు తండ్రియే? అతఁడు ననుఁజంపఁగోరెననుట నీవెట్లు నమ్మితివి? చంపవలసియుండెనా చిన్నఁనాడే యట్లు గొంతుపిసికి మృతి కలిగించియున్న నతని కడ్డమా? నీవు నాకువలదని యతఁ డాడియుండిన నతని చరణములసన్నిధి నాతలగోసి యిడుచుంటినే? అట్టివాని నానీవిట్లొనర్చితివి? ఇంతఘాతుకకృత్యమెం దైననువింటిమే దురాత్మా! నీవునాకు మామవై నకతమున నియ్యెడ బ్రతికితివిగాక. యింకొరుఁడైయుండిన మొండె మేర్పడుచుండె నీవు నాశ్వశురుఁడవా శాత్రవాగ్రసరుఁడవుగాక? ఛీ! ఏమి సంతోషమని యా నీచవాక్యము నాడసాగితివి? ఇదే పోయెద. పరిపంథిస్తోమమునుజించి చెండాడి ధూళీపటలముగావించినను బ్రేముడించుతండ్రినిఁ జెఱ విడిపించెద.

శా॥ హేతిప్రక్రియలోక భీషణముగా నిమాడ లాగ్రంబునా।
చేతంగల్గఁగలోకముల్ గలఁగ వేచే సేతఁబ్రత్యర్థిసం।
ఘాతంబుందునుమాడి మ్రాజనకుంశిక్ గారుణ్య సంయుక్తునిక్।
బ్రీతస్వాంతునొనర్చెదక్ యశమొగిక్ బృథ్వీస్థలిన్నించొక్॥

అక్కటా! నీవిషయము నాకొసంగి పుణ్యముఁగట్టికొన్నవాఁడగా నెంచితిఁ గాక యిట్టివిషము నొసగగల పాపాత్ముఁడవని యెఱుఁగనైతి ఇదే పోయెద. (అని పోఁబోవ)

కుంభీ—(చంద్రహాసు నాలింగనము చేసికొని) కుమారా! [illegible] గింపవాఁడవని [illegible]. [illegible] లేకున్న నీకింత సౌఖ్యమునొ [illegible] వింతునా?

సీ॥ చందనావతినీకు చరితంబు వినిపింతి కరుణ
చూపినభంగి యరయనలదె।
వినినంత నేనాగ తనయునకొసఁగ కన్యయనట్టి
పంపినరీతి యరయవలదె।

నిను బాలిశులు బాణమున వైచినపుడు
నే నడలిన పగిదియింతరయవలదె ।
గారాము తనయానీదారగాఁజేయును దా
రవై ఖరి యింతయరయవలదె ॥

తే॥ గీ॥ యింతయునుజూడ కిటులాడనెంచినాఁడ ।
వకటయీజాడనకేడయనఘవీడ ।
వలదె నీఁవాడఁ గొనియాడవలయువాఁడ ।
గాక నెనేడనఘమేడకడిఁది ప్రోడ ॥

నీయేలుఁబడి చల్లనియేలుబడియని జనులందఱు నినుఁగొండాడ ననూయతోడ నిన్నుఁగనని తండ్రిగావున గుళిందకుఁ డికార్యమొనర్చియుండిన నుండవచ్చుననినమ్మితి. నీవు ధనువేల పూనవలయు? నీకు శత్రువు లెవరున్నారు? ఇదియంత నీకహితమగు భంగిరైన నంతయేల నేనే రాజేంద్రునొద్దకుఁబోయి ప్రత్యాజ్ఞ గైకొని వచ్చెద.

చంద్ర —హా మ్మ - హా మ్మ - తొలుతఁబొమ్ము. పోవకున్న —.

కుంభీ — (శీఘ్రముగ నిష్క్రమి.)

చంద్ర —హా! దైవమా! (మూర్ఛిల్లును).

(యవనిక దిగజారును.)



శ్రీ

అభిజ్ఞాన మణిమంత నాటకము.

చతుర్థాఙ్కము - ద్వితీయరంగము.

కుంభీనసుని యిల్లు.

[ప్ర॥ కుంభీనసుడు బిందోజి.]

కుంభీ—బిందోజీ! కాలసర్పములంత క్రూరములా? వాని నాకుఁ దెచ్చి యివ్వఁగలవా? నేనొక మహౌషధమునకై వానిఁబట్టదగియున్నది.

బిందో—వలసియున్న నీకొఱకు ఈ సంధ్యవేళకే యట్టివాటిని పదింటినిఁ దెచ్చి యివ్వఁగలఁడు. విషముతీసియేకదా తెచ్చియియ్యవలయు?

కుంభీ—విషముఁ దీసినపిదప నౌషధమున కేమి ప్రయోజనము? పూర్ణవిషములగునవియే కావలయు.

బిందో.—ఆహా! అట్టివాని నేనెట్లైనఁ దెచ్చి యివ్వగలనుకాని నీవెట్లుపట్టియుంచెదవు?

కుంభీ—ఒక సంచిలోనుంచి యుంచునని చెప్పితినే? అట్లొనర్పరాదా?

బిందో—ఉండవచ్చునుగాని వానిని వెలికిఁదీయుటయే యసాధ్యము. మూతి విప్పినవెంటనే యడ్డమువచ్చినవారిఁ గఱచిచంపును.

కుంభీ—అట్లుకాదు నేనొకగదిలో నింతగండిచేసి యాగండియం దాసంచినుంచి వెను కట్టిసూత్రములనీడిచి లోపలికిఁద్రోసి భస్మము చేసెదను.

బిందో—అంతయేల? నేనేవఁ యున్నవానిఁదెచ్చి నీయిష్టమువచ్చినచోట వైచెదనే?

కుంభీ—అట్లైన యోచనయుండెనా? అదియొకకాలము గుఱుతించి పక్వముచూచి యెవ్వరు నెఱుఁగకుండ వేయవలయు.

బిందో—అయిన దేవరచిత్తము నేనేమొ స్వామియాన జరుపఁగలవాఁడను. హానియం దధ్యాయమైన నేనుత్తరవాదినిగాను.

కుంభీ—ఆవిషయమున నీవేమియు భయపడకుము. నాకు మాత్రముభయములేదా? పోనీ! బిందోజీ అట్లు గండిలోనుండి వేసినకాలమున నాగదిలో నెవ్వరైనమనుష్యు డున్న నెట్లు?

బిందో—అయ్యయ్యయ్యయ్యయ్యో! బ్రదుకునా?

కుంభీ —కాఁబట్టి మిక్కిలి జాగరూకతతో చేయవలయుఁగదా?

బిందో:—ఆడుగవలెనా? మఱి నేను పోయివత్తును. మీకీ సాయంకాలమునకెన్ని కావలయు?

కుంభీ—నాలుగింటికిఁ దక్కువలేకుండ కావలయు. సాయంకాలమునకే కావలయు మఱువకుము. తప్పకుము.

బిందో:—అయిన పోయివత్తును. (నిష్క్ర-9.)

కుంభీ —ఇంక నాచంద్రహాసుఁ డెక్కడనుండునో చూచెద. అయ్యో! నాయల్లుఁడే. బిడ్డమగఁడే. వాడుపోయిన నాబిడ్డ విధవయగునే. ఆ దుఃఖము కలకాలము చూడ వలసివచ్చునే. దీనికెట్లు చేయవలయు? ఊఁ హూఁ నేవినను నేవినను. ఓయంతస్సాక్షీ! నన్నిట్లేల కళవళింపఁజేసెదవు? నాపట్టినపట్టువిడుచుట నాజాతకమున వ్రాయఁ బడ నేలేదు. ఈమణిమంతుఁ బొలిపుచ్చుటకుఁ గంకణము పూనితి. అఘోరుఁడు కృతఘ్నుఁడయ్యె. నాశరలత్య్య మసార్థకమయ్యె. కొడుకు శత్రువయ్యె. అయినను మించిపోయినదేమి. అవశ్యము నాప్రతిని నెఱవేర్చెద. విడువను విడువను. అల్లుడు! అల్లుఁడు! కనలేదు వెంచలేదు అరణ్యమునఁబోయెనఁట-నలుకఁబడియుండెనఁట-తాఁదెచ్చి కొన్నాళ్లు సంరక్షించెనఁట-అట్టి కులీందకుని లేని యభిమానముపూని వానిఁజంపను లేదు నలుకను లేదు రాజ్యచ్యుతునిఁ మాత్ర మొనరించినంత నే పూజ నీయుఁగొ నైశ్వశరుఁడనైయున్న నన్ను నీచాతినీచములగు నిష్ఠురోక్తులాడె-వాఁ డల్లుఁడా? నిష్కరుణుఁడగు భిల్లుఁడుగాక వానికై యింకేల చింతింపవలయు?

బిడ్డ! మంటిగడ్డ! ఎట్లును నేను దానినొక వృద్ధకులజుగా సుతునికివ్వ నెంచియుంటి. అచిరకాలమున నే విధవగా నొనర్ప నెంచియుంటి. ఇప్పుడునట్లే కాఁగలదు. లోపమేమి? అదిగాక నే విచారింప విచారింప నీదుర్జాతి యేనాజాబును మార్చినదనుట రూఢ మయ్యె. "ప్రాణపీడనమని" నేవ్రాసినందున "ప్రాణపీడన" మని మార్చఁబడియెఁగదా? యాణికారమునందు గుడి (ఇత్వము) వ్రాసిచే వ్రాలుపోలిక నేయున్నది జనకుఁడను పక్షపాతి యింతైనలేక జాబుదెచ్చి సుసర్గముగ మార్చి యాజనకునాజన్మవిరోధిని పలు గాకిఁదాఁ పెండ్లియాడునే? ఇంత యసహ్యకార్యభరితే సౌండిత్యముకారకసి విధ వయై కాఁగగి యున్నది

కుంభీనసా! నీవింకనల్లుడను నామమును దలంపకుము. బిడ్డయను నభిమానము నెక్కొనఁ నీయకుము. పిడుగును పిడుగును కరుణయను పదార్థమే యెఱుఁగనినీకిట్లే టికి గరుణఁపుమాట. కట్టితివి సీమసీమల నీవిజయతోరణముల. కొట్టితివి పరిపంథిస్తోమ మడుగుపట్టి మెట్టితివి రాజాధిరాజుల కిరీటములపై ధీవిశేష సంభావనీయముగా నీచ రణయుగళము. పట్టితివి నీవైరిని భంగినైనఁజంపుటకు ఘోరప్రతిజ్ఞ ఇంకశంక పొట్ట నేల? వేఱుమది పుట్టనేల? దైవముఁ దిట్టనేల? నీచకరుణ చూపట్టనేల? ధీరతపోఁ గొటనేల?

తే॥ గీ॥ తనయయగుగాక తగుఁగాక తగదుగాక ।
సమయమగుగాక చనుఁగాక చనదుగాక ।
దుఃఖమగుగాక దురితంబు ద్రోడరుగాక ।
వీనిఁజంపక విడువనే విడువ విడువ ॥

ప్ర॥ చంద్రహాసుఁడు.

కుంభీ—కుమారా! చంద్రహాసా! (ఆలింగనము చేసికొని) రమ్ము. చూడుమిదె నీ తండ్రిని మరలరాజ్యపట్టమునను నుప నొసంగిన రాజశ్రీ ముఖము.

(అనుబాధము 36.)

చంద్ర—(చూచి) శ్వశురా! నీకారుణ్యభావము నింతని పొగడనేర్తునే? కాలబలము నను బిత్పృభక్తి విశేషమునకు నిరుద్దేశముగానే నొర్చిన సర్వాపరాధములు క్షమింపఁ వలయు. (నమస్కరించును).

(అనుబంధము 37)

కుంభీ—కుమారా! లెమ్ము. లెమ్ము నీ యెడనా నాకు భేదబుద్ధి? నిదుఃఖము దప్ప నాకు వేఱొకదుఃఖము గలుగునా? క్షమాపణము నడుగవలసిన వాఁడనేగదా? నిన్నింత పరిభవించినందుకు

చంద్ర—జనకా? నాకిప్పుడే యాజ్ఞయిమ్ము. అశ్వారోహుఁడనై నేనే పోయెద.

కుంభీ—పుత్రా! అంత నీకేలతొందర? నీధీరవచనము నాలించిన వెంటనే నేనా రాజశ్రీ ముఖముపచ్చుటకై నఁదడవగుఁగా యని నేనే యందున మాప్రతినిధి కాజ్ఞా ప్రతము వ్రాసి యొకసాదితోను దయమున్ననే పంపితి. ఇప్పుడిదియు మఱియొక యాశ్వికు నితోఁ బంపెద

చంద్ర—మామా! అంతయేల? నాకేమియు శ్రమగలుఁగదు. నేనేపోయెద

—కుమారా! నామాట పాటింపుము నీకింత మనస్తాపము గలుగుటకుఁ గార ణము నిప్పుడు తెలిసితి మాయింటఁ బెండ్లియయిన మూడవనాఁడుగాని తుదకు పదిదినములలో పలఁగాని యూరివెలినున్న దుర్గాలయమునకు రాత్రిపది గడియల పిదపఁబోయి ప్రదక్షిణాత్రి తియమొనరించు సంప్రదాయము. నే నిన్నుఁ జందనా వతి నుండి పంపునపుడు దీనిఁజెప్పుటకు మఱచితి. ఇదియొనర్ప మింజేసి నీకీదుఃఖ మొదవినది మీ తండ్రికై నీ వింతైనఁ జింతింపకుము నేటికే నీ వివాహమై తొమ్మిది దినములైనది ఈ రాత్రి యా సంప్రదాయవిధి యొనర్పుము అది మహా శరీరకార్యము. దానికెన్ని యాటంకములు గలుగు. ప్రదక్షిణకాలమునఁ బెద్ద ... మేమొభయంకర వృత్తములు

జరుగును. వానిస్సరకుగొనక నెఱవేర్ప వలయును. ఈ రాత్రియాకార్య మొనర్చి రేపుదయ ముననే వలసియున్న పోయెదవులెమ్ము. అయ్యో! కుమారా! నీవిప్పుడు పోయిన మా ముద్దుకూతురు నీవియోగము నెట్లు సహింపఁగలదు? ఆతనయతో మహోత్సవమున నీ పురస్సరముగ మీవీటికిమరలు పెండ్లి యొనర్చుటమాని నిన్నొంటిగాఁబోవనిత్తునా? ఇంకను సంగతుల వచించెద నిట్లురమ్ము.

(నిష్క్ర-).

శ్రీ

అభిజ్ఞానమహేమంతనాటకము.



చతుర్థాఙ్కము - తృతీయరంగము.

[సుదర్శను నంతఃపురము]

ప్ర॥ సుదర్శనుఁడు - చంపకమాలిని - వాసంతిక

సుదర్శన—తనయా! చంపకమాలినీ! మనమానాఁడు వనభోజనమునకుఁ బోయియున్న నాటినుండియు నీ చంద మొకవిధముగా నున్నది. చెలికత్తియలతోడను జననులగు మాతోడను జక్కఁగ మాటలాడవు. నిద్రయందూరక కలవరించెదవు. నిన్న మీ జనని నిన్నెంత గ్రుచ్చిగ్రుచ్చి యడిగినను జెప్పవైతివఁట.

(అనుబంధము 38)

అయినను నేగుఱితించి యున్నవాఁడ. కుమారి! నీకు మిక్కిలియున నుంగౌ యెడఁబాయ కుండిన నీ విషయ య్యానాఁడే వివాహిత యగుటంజేసి నీయొద్దకు రాకున్నందున నీ కునట్లే వివాహమేల కాలేదని కదా యోచింతువు! నిక్కము వచింపుము.

చంపక—జనకా! నాకాచింత యేమియులేదు. ఆ నాఁడెండకుఁ దిరిగినందున నింతా రూపమై యిఁకను దగ్గకున్నదిగాకి యొండొకటికాదు నా వివాహమునకై నాకు చింతయేటకిఁ గలుగు? ధరాభారము నంపియు మోసియున్న నీయట్టి క్షేమమిడించు తండ్రియుండ నాకిట్ట చింకెలుగునా? నా పెవాహము నీ వెప్పుడొనలఁచినఁగాదు?

వాసంతి—మామా! నే వచించెదను చంపకా! నమ్మఁగోపగింపకుము. మామా! నీవన్నమాటయే సత్యము ఆవిషయకుద్వాహమగుటచే నీకిన్నె కాతిలఁపు పుట్టి యిట్లే యున్నది.

చంపక—మంచివి నోదమాయను లేవే. నిత్తోడఁ జెప్పుకుంటినా?

వాసం—ఇంకూరకుండుము. మామామ యెంతయో విశ్వాసముగా నడుగుచున్న నిప్పు

సుదర్శ—వాసంతికా! నీవు నిక్కమాడితివి. పుత్రీ! నేనేమి చేయఁగలను? మా మణిమంతునికై యిన్నిదినము లూరకుంటిఁగాక కాకున్న నిన్నిదినములు నిన్నవివాహితగా నుంచియుందునా? ఆ ప్రాప్తము నాకు లేదు పదునైదు, పదునారు వత్సరములయ్యు వాని పొలకువయే కానరాలేదు. ఇంతవఱకు లేని యాశలు కల్పించుకొనుచుంటిని. మొన్న కేరళ బ్రాహ్మణుఁడు వ్రాసిన జాబుపై నింకనిరాశయాయె. చెంచువానితో నీ పదునైదు వర్షములు నూరూరు తిరిగెనఁట. వాఁడుతుదక ఘోరుండనుబోయవానిఁ జూపెనఁట. వాఁడో యెంతబాధించినను దనకేమియుఁ దెలియదనుచున్నాఁడఁట. ఆ చెంచువాఁడే పారవడియెనో కాకదేశము దిరుగఁ జాలకవిసిగి యెవ్వనినో యొక్కనిఁ జూపెనోయే మిగతియో తెలియకున్నది.

వాసం—మామా! మా కేరళ బ్రాహ్మణుఁడు వారినిఁబిలుచుకొని వచ్చెదనని కదా వ్రాసెను?

సుదర్శ—అవును. మొన్నయుదయముననే రావలసియుండె ఇది వఱకు రాలేదు. ఏమయినఫలన్న ముఁగడా వచ్చును.

చంపక—జనకా! నాకొఱకై యెంతయో వగఁజెందితివి. హతిభాగ్యురాలగునాకు నా మణిమంతుఁ డెక్కడ లభింపఁగలఁడు? (దుఃఖించును).

(అనుబంధము 39.)

సుదర్శ—పుత్రికా! పుత్రికా! దుఃఖింపకుము ఎప్పుడో యాశవిడిచిన వానికిప్పుడు దుఃఖించి యేమి ప్రయోజనము? మణిమంతుని భాగ్యమిట్లయ్యె. వాసంతికా! శోకింపకుము. ప్రయోజనమేమి? మణిమంతుని భాగ్యమిట్లయ్యెఁగదా? ఇంకెవరినైన నరయుదము. కుమారీ! నీ మన్ననకు వచ్చువాఁడైన నున్నాఁడా?

చంప—అయ్యా నీమనసున కెవఁడువచ్చునో యతఁడే నామనసునకు వచ్చువాఁడు గదా?

సుదర్శ—పట్టీ! మన కుంభీనసుని కుమారుఁడు మదనుఁడెట్లు?

వాసం—(తలవంచును)

చంపక—రామ! రామ! అయ్యా! ఆమాటనకుము.

సుద—అమ్మతో! ఇదియేల?

చంపక—అయ్యా! చెప్పవలసివచ్చినందుననఁ జెప్ప నేవలయు. తండ్రీ! నీవు నాపైఁ బ్రేమగలవాఁడవనుట ఎన్నియో దృష్టాంతములు కలవు? ఇప్పటి నామాటజరుపుదువేని యిదియొక్కడగు దృష్టాంతము. ఆమదనుఁడు నాతోడఁబుట్టువుగా భావింతు-నాయనుంగు మఱదలి వాసంతిక నాయెడఁదప్పని పతిభావము వాటించి యున్నది ఆమదనుఁడును వాసంతికయే తన భాగ్యలక్ష్మిగా భావించియున్నాఁడు. ఇంకేమికావలయు? నీయానతి యొక్కటియేకదా?-నా వివాహమునకై యోచింపకుము. నీయిష్టము వచ్చినప్పుడు కాఁగలదు. పుత్రినగు నాయెడనీవు నిక్కంపు

కరుణ గలదేని యీవాసంతికా పరిణయమున కానతీయవలయునని యత్యర్థము విన్నవించుచుదానను. (నమస్కరించును.)

వాసం —(లజ్జించును).

సుదర్శ —(వాసంతికయెడను జంపకమాలిని యెడనుజూచి) తనయా! లెమ్ము. నీవింత ప్రార్థింపనేల? ఈమదన వివాహమునకుఁ గుంభీనసుఁడొప్పునున్నాఁడా?.

చంప —విషయను జంద్రహాసున (గుటికలుమ్రింగి) కిమ్మని మదనునకు వ్రాసినని నేఁ జెప్పియున్న యాజాబునందే దీనికి శతఁ డంగీకరించి యున్నాడు.

సుదర్శ —అట్లయిన మిక్కిలి మేలయ్యె. నాకుఁ బరమసమ్మదమగుఁగదా? తనయా! నీ యభీష్టము నెఱవేఱ్చుట? త్రేపే వివాహప్రయత్నము లొనరించెద.

వాసంతి.—మామా! పుత్రిపై గరుణగలుగుట నీకబ్బురముకాదు. నైజమే. చిన్ననాఁటి నుండి తలిదండ్రుల నెఱుఁగక నాతల్లియుఁ దండ్రియు దైవమును నేడుగడయు నీవేయని భావించియున్నదానను. పుత్రికంటె నన్నెక్కువగా మన్నించి పెంచి రక్షించితివి. నీపుత్రి యభిలాషమైన నొకప్పుడు నీవు లేదని యన్ననని యుందువుగాక నాకుఁ దీఱుని యభిలాషమే నీకుఁగలుగదు. అట్టినన్న వ్యాజ్య కరుణచే నీనాఁడు మనస్సిద్ధి కలిగించితివి.

(అనుబంధము 40.)

ఈ సంతోష సమయముననే నిన్నొకటి యడుగుదును. నీ వవశ్యము నెరవేర్త వను విశ్వాసముననే యడుగ సాహసించెదను. నాయనుంగగు నీ చంపకమాలిని మనసు హరించిన వాఁడీ యూరనే యున్నాఁడు మా యింకొక్క యనుంగగు విషయను పాణిగ్రహణ మొనర్చియన్వర్థాభి ధానమగు చంద్రహాస నామమును వహించి యున్న వాఁడు. పుత్రి యభిలాషము నిండింపను గాపాడిన భంగి నా యభిలాషము నిండింప నీపుత్రి నింత రక్షింపుము

సుదర్శ —(ఆశ్చర్యమున) తనయా! నిక్కమా!

చంపక —(లజ్జించును.)

సుదర్శ —అమ్మరో! ఏకట్టి యభిలాషమా! కృతసాపత్నికయై యావిషయ యుండ నీవు భోగినీత్వమున కియ్యకొందువా?

చంపక —జనకా! ఇంక నీయెదుట నాడుటకు సిగ్గేటికి? నీవు విషయవిషయ వైధ్యాత్వము సిద్ధించుటకు శంకించిన మాటలాడితివిగాక వరవై లక్ష్యమునకు శంకింపనైతివి. ఇంతియే చాలు. ఆ విషయయును నేనును బరమాప్తలము. ఆ మనోహరునకై దాని దాసియని పించుకొనఁజాలుదు. అందునున్న చరిత్రము కడువింత. ఆ చంద్రహాసుని తొలుత మోహించినది నేను. అతఁడు తొలుత మోహించినది విషయను. మాలో

సుదర్శ—తనయా! మీ యిరువుర వృత్తాంతములు వింతలుగా యున్నవి. మీ యభి
లాషములం దీఱ్చుటకంటె నాకు వేఱుకార్యము కలదా? అయినను మీజననితో
మాటాడి వత్తము రమ్ము.

క॥ ఎడఁగానకెందు మిమ్ముం ।
దడయక నేఁజూతు నాదుధననిధులనుచుఁ ।
ఊడుగని మీ యభిలాషమె ।
కడునా యభిలాషమయ్యెఁగా మినులారా ॥

(నిష్క్ర-)

శ్రీ

అభిజ్ఞానమణిమంత నాటకము.

పఞ్చమాఙ్కము - ప్రథమరంగము.

సుదర్శనునంతః పురము.

ప్ర॥ సుదర్శనుఁడు - కేరళబ్రాహ్మణుడు. చెంచువాఁడు.

విషయాద్యంతః పురస్త్రీలు. (దూరమున)

సుదర్శన — బ్రాహ్మణోత్తమా! మొట్టో నేనేమియు నెఱుఁగనని కూయిడుచున్న వాని నియ్యెడకుఁ బిలుచుకొని వచ్చినందున నేమిఫలము?

బ్రాహ్మ — రాజేంద్రా! వాఁడుగా కింకొక్కఁడుండదు, మన మణిమంతుని వృత్తాంతము నెఱిఁగినవాఁడు ఏమిదుష్కృత్యమొనర్చి యున్నాఁడో మాటుపఱచు చున్నాఁడు

సుదర్శ — అవును. మనమింకఁ జేయవలయునుపాయమేమి? విప్రనాయకా! నీవేల పొరవడి యుండరాదు?

చెంచు — జియ్యా! నేనాచెట్టు చాటుననున్న ప్డీ తులువలెక్కలు మాటలాడిన జాడ వింటిని పేరుపిలిచినదియు వింటిని. మఱచిపోయియున్న కతమునఁ తొల్లనగ్గ డింపలేనైతి పట్టినవెంటనే వీనిపేరు తెలిసె తెలిసినంతనే యఘోరుఁడనుట్లు మదికివచ్చె. వీఁడుగా కింకొక్కఁడు కాఁడు?

సదర్శ — అయిన నా యఘోరుని బిలిచికొని రమ్ము

చెంచు —

సుదర్శ — సేవకా! ఇప్పుడ పోయి మాకుంభీనస మంత్రినిఁ గొలిచికొని రమ్ము

(పు॥ ప్ర॥ చెంచు అఘోరునితో.)

అఘోర — పోవిరా! దండం

సుదర్శ — అఘోరా! ఘోరంపుంకసము నీ ముఖము చూచిన నీవుసత్యవాది వనుట చాటుచున్నది ఇయ్యెడ నబద్ధములాడినఁ బ్రయోజనములేదు. అఘోరా! నీ పుణ్యము గుడు నీ చేతులంటి వేఁడుకొందును ఆకుమారుఁడు నీచేతనే చిక్కినాఁడు. నీవేమొనర్చి యున్నను భయపడక వచింపుము. చంపియున్నను చెప్పనుమాత్రము చెప్పితివా

దుఃఖపడము. నిర్భాండనము. ఇంకే భంగి నెట్లొనర్చియున్నను సంతోషమున నీకు బహుమతియిత్తుము, నిను వేఁడికొందు వచింపుమా !

అఘోర — సోమీ ! నీవు మాతోక రాయఁడున్నట్టుండావు. నీయెదుర్గా కల్లలాడేది లేదు. మాయబ్బతోడు-నీతోడు. తోకరాయణితోడు. సత్తిగం-సత్తిగం-సత్తిగం సెప్తాను. ఆపొద్దూరేతిరికాడ పిండిపోశినట్టు యెన్నెలుండాది. ఎవ్వఁడో న్యాలినల్లి గనె త్యాట్లు కొణ్ణుంటికా లోరుదంకా సల్లాడం. అంగీ పైఅంగి నిండాక రే-క రే-క రే-మొద్దాల వచ్చిలిల్సు కొనుకొని అగ్గోరా ! అగ్గో రా నన్ను పిలుస్తాడు. పిలుస్తా డయ్యాఅంటె సత్తిగం సత్తిగం తోకరాయడున్నట్టుండావు ఏయూరప్పాయంటి. శేతిలో అట్టే యెయ్యిరూపాయలు పోశిండాఁడయ్యా. పోశిండాఁడు. యెయ్యి రూపాయలు యెయ్యా. నూరో లచ్చోదావన్నా లాయేడికిఁ దెల్సు ? యిన్ని రూపాయలు పోశిండాఁడు మాన్యాస్తగా డెయ్యి రూపాలనే పోశిండాఁడు. యేమి సెయ్యా లేస్పాయంటి. గుల్లోబుడుతో డుండాడు. నతికే శానోద్దెస్తే యింకాకోటిరూపాలిస్తానంటాడు. సెనన్కొంటి. యీగాడ్దుల్కుబుట్టిన్నా యీలు బుడుతోణ్ణి నతికే శేకియింతిస్తాడ అన్కొంటి. సూస్తి. సెంస్నే పోతి. గుళ్ళోకి గమ్మంగాను. పోతి. పెల్లోడుండె యెత్తుకొస్తి. సూస్తి. అయ్యా తోకరాయణి తోడు సెప్తాను ఆయ్యో-ఆయ్యో-అయ్యో-యెంతముద్దొస్తుణ్ణయ్యా !

బ్రాహ్మ — చంపితివా ?

అఘోర — నిలశ్శి, కుయ్యాకు. ముద్దొస్తుణ్ణయ్యా ! సూస్తి నర్కెకిశయ్యాడ్డ నేనూ నా న్యాస్తగాడు మట్టాడ్తో వుంటాంగదా. యీనమ్మనాయీలు యీశెంచోడు గొణి కేశిగొణి కేశిగొణి కేశిశెట్టు మొంటిమణ్ణున్నొండి సూస్తుండ. గంద్రగొడ్డలి తీ స్కొని మెత్తాల్నని పోతానూ మూగినాకొండ్యాలె శేశేనయ్యా. లేకుంటేబూ డాలకా. నా తెంచేస్తుంటి. యెంతమోస్గం శేశిండాడయ్యా. సత్తిగం - సత్తిగం తోకరాయఁడున్నట్టుండావు.

బ్రాహ్మ — పాపనినేమి చేసితివి చెప్పుము.

అఘోర — సోమీ యీ పాపన్నాయీలు నోరు మూయించు. ఈడు భవే దబ్బర నాకొండె

సుదర్శ — బ్రాహ్మణా ! ఊరకుండుము అఘోరా ! అర్వాత నమాయ

అఘోర — ఇంకన్నా వూర్కో పాపన్నాబట్టా ! అకాడ్డ సూటి యీ మూగినా కొండె సెరిట్కి కుపాల్నని పెల్లోణ్ణి కొండొబ్బి పండెబెట్టి. యెంతముద్దొస్తు ణ్ణయ్యా !

సుదర్శన — చంపితివా ?

అఘోర — అద్దిగో ! నిశూబుగ్నె తెవులు. సెప్తాన్లండి యేలగస్తారు సంపం సెమ్ర్రు పెక్కుంటుంద్రి బొక్కెలుకోసి తీస్కొపోయి ఆకిద్రినాయీల్కు గూపంచిపెడ్తు తీస్కొనిపోత్మి.

సుదర్శ — హా! దైవమా !

[ప్ర॥ సేవకుడు మదనునితో.]

సేవక — దేవా! మంత్రిగారింటిలో నుండలేదు. మదనమంత్రిగారిని పిలుచుకొని వచ్చియున్నాను.

సుదర్శ — మదనా! చంద్రహాసుఁ డెందున్నాఁడు.

మదన — ఏదో పూజకుఁ బోవుటకని పూజాద్రవ్యములు సేకరించు కొనుచున్నాడు. ఇప్పుడేల?

సుదర్శ — నీ వీ క్షణమునఁబోయి వానిఁ గొనిరమ్ము. వైళము-శ్రీఘ్రము-తక్షణము-వానికేదేని పనియున్న నాపని నీ వొనరింతువని పంపుము. ఇప్పుడే వేగిరము తడవు సేయక.

మదన — (నిష్క్ర-9.)

సుదర్శ — అఘోరా! నీవు వచించిన చరిత్రము మాకు సంతోషావహమయ్యె. పోనిమ్ము. ఆ బాలునిఁ జంపుటకు నిన్ను నియమించినవాఁ డెవఁడు!

అఘోర — యెట్లా ముస్సంగినాయాలయ్యా అవు తేవాణి స్వాశిండ్లే బక్కో-రంగావొస్తె మొగంమీద ముస్కు అట్లాయే సూస్తాను ఎంత పెద్ద ముక్కయ్యా. యిప్పుడు సూపిస్తే పట్టుకొస్తాను. ఇయిగో వాడిచ్చిండ్లేర్యా పాలన్నితాగితాగి శెడదాగి పాడుశేస్తి. మాయబ్బతోడు నీవు తోకరాయఁ డున్నట్టు ఉండావు. యీకాట్కి యీ రెండు రూపాయలు నిల్సింది (అని 2 రూపాయ లిచ్చును.)

సుదర్శ — (చూచి) బ్రాహ్మణా! ఇవి మా రాజ్యములోని ద్రవ్యము. ఇదే నాముద్రయున్నది. ఆ దుర్బీజుఁ డీ రాజ్యముననే యుండవలయు. ఈ యఘోరు నందందుఁ గొనిపోయి గుఱుతించున ట్లొనర్తుము. మా మణిమంతునకు నెడమ భుజముపై గురుతు మచ్చయుండెనని చెప్పియుంటివి. ఇప్పుడు చంద్రహాసునిఁ జూచిన విశదము కాఁగలదు.

[ప్ర॥ చంద్రహాసుడు.]

సుదర్శ — (చంద్రహాసునిఁ గూరుచుండఁబెట్టి భుజము పరీక్షించును.)

అఘోర — తోరిపిల్ల సోకొండ్యా. యీడా గ్గొస్తివిరా?

సుదర్శ, బ్రాహ్మ — హా! మణిమంతా! మణిమంతా! (ఆ లింగనము).

చంద్ర — మణిమంత! నేమణిమంతుఁడనా? నాపాలక [illegible] — [illegible] యంటివేఁటి ఆ మణిమంతుఁడను వేరివాఁడ నేనా?

హాసం — (రభసముగఁ జనుదెంచి). హా! అన్నా! మణిమంతా! నాకు [illegible] దుఃఖించుచున్న సోదరా? (ఆ లింగనము చేసుకొనును.

(అనుబంధము 41.)

సుదర్శ—కుమారీ! ఇంకేల తడవు? నాకోరినభంగి మణిమంతుఁడును నీకోరిన చంద్రహాసుఁడుననగు నితఁడే నీకొదవె. ఇదియేసుముహూర్తము (చేయిపై చేయి పెట్టించును.)

చంద్ర—ఏమిటిదిది యేమిటిదిది? నాకింతయైన వచింపుఁడు.

అఘోర—ఓ యన్నల్లాలా! మణిమంతా - మమ్మంత-మణిమంతా-మమ్మంతా - (ఎగ్గ్రాడును.)

సుదర్శ—మణిమంతకుమారా! సావధానముగఁ గూరుచుండుము. నీ చరిత్రమంతయు వివరించెద.

మణి—ఈ యున్మత్తురాలని నే నెంచియున్న కాంతామణి యెవరు?

వాస్థ—అన్నా! అది మోహోన్మాదము.

చంద్ర.—అయిన నే నెవ్వఁడను.

సుదర్శ—అందు గూర్చుండి మాటలాడుదము రండు ఈ యఘోరునికిఁ జక్కని బహుమాన మిప్పింపవలయు.

(అనుబంధము 42.)

అఘోర.—యిట్లయ్యేటట్టయితే దినాము వొక్కొక్క పిల్లోన్ని కొండొచ్చె నే.

(నిష్క్ర.)

శ్రీ

అభిజ్ఞాన మణిమంత్ర నాటకము.

పంచమాంకము - ద్వితీయరంగము.

కుంతల కాళ్యాలయము

[ప్ర॥ కుంభినసుడు పాముల సంచులతో.]

కుంభీ — వేళయయినది. ఇక్కడి కార్యములన్నియు సిద్ధములైనవి. ఈగర్భ గుడివెను కటి గోడకును దుర్గావిగ్రహమునకును గొంచెమైన నెక్కువ యెడముచాలదు. ఈ గోడలోఁ దగినంత గండిపెట్టియున్నాను. ఆ దురాత్ముఁడు నేఁజెప్పిన ప్రదక్షిణ మొనర్చుటకై వచ్చి ప్రదక్షిణత్రితయముగావించుఁగదా? రెండవ ప్రదక్షిణ కాలము ననే యీ సంచిలోని పాముల నిట్లే లోపలికిఁ బంపెద. అప్పుడే ముగియఁగలదు. తప్పె నా మూఁడవసారికి మఱియొక సంచియున్నది కానీ! ఎట్లు తప్పించు కొనునో! అయ్యయ్యో! నాజామాతయే? వాని వధించుట కిట్లేటికి సమకట్టితి? దానివలన నాకుఁ గలుగఁగల ఫలమయిన నేమి? ఎట్లును వాఁడు నాతినయం జేపట్టి యున్నాడు. ఈ రాజుబిడ్డ చంపకమాలిని యింక నిశ్శంకముగా నాసుతుం జేపట్ట వచ్చును. అప్పుడు నాకు నిరాటంకముగ దా? ఇట్లేల యొనర్పవలయు? అక్కటా! నాకటుగాదు వీఁడు నాయాజన్మశత్రువుఁడు వీఁడుండిన నాకు క్షేమము కలుగ దని తోఁచుచున్నది. అదియుఁగాక నాకేగళహాతక బ్రాహ్మణుఁడు నాకంటె నసాధ్యుఁడు. వాఁడ ఘోరదురాత్మునిఁ బట్టియున్నాఁడఁట.

ఇంతలోన నేను వచ్చెదనని జాబువ్రాసి యున్నాఁడు. వాఁడు వచ్చిన నాకు క్షేమము నకు భంగము కలిగినను గలుగవచ్చును వాఁడునన్ను గుఱుతెఱుఁగడు-నిజమే అయి నను నే మార్గమున నెట్లు వచ్చునో? అదిగాక నే చందనావతిలో నాకూఁతురుకహత కుని రాజ్యహరునిఁగాఁ జేసిన కాలమున చంద్రహాసు డింపలోఁ దెచ్చియుండునని చెప్పితిని ఇది తెలిసిన నన్ను ఒనుదేము నొందుదు? నాకుపిఁయనా జాబుమార్చి యుండుట గుఱుతించి నిన్నునే నొక్కమారితో ప్రసాదవశము నని విషయముఁ బ్రశంసించి "అమ్మా! ఈ చంద్రహాసుఁడు నాకు శత్రువుఁడని చంపనెంచి మదనునకు వ్రాసియుండిన జాబు నా పుణ్యవశమున నెవ్వరో మార్చి నిలగ్న ప్రతికగా కొన

ర్చిరి. ఏమో యొకప్పుడు వానిపై నాకుద్భవించిన సంశయమునుబట్టి యట్లొనర్ప నెంచితి. ఇప్పుడు నీ మగని గుణయోగ్యతలఁ జూడఁగా నా భాగ్యమే భాగ్యమని పంచుచున్నది. నీకుఁదగిన మగఁడుగను నాకుఁదగిన యల్లుఁడుగను నున్నాఁడు. నా కెంత సంతోషమైనదని యంటిని. దానిపైనా దక్కఁ—ీతానే యాజాబును మార్చుట నొప్పుకొని నా చరణములపైఁబడి క్షమాపణము వేఁడె. నేను క్షమించితి నంటిని. ఇప్పుడా విషయ విషయమై నాకేమియు భయము కలుగదుకాని యిట్టి జాబు వ్రాసియుంటినే యని యది తనమగనితోఁ జెప్పదనుటకే ముత్తరవాదము? అప్పుడు నేనెట్టి వాఁడనగుదు? ఈ చంద్రహాసుఁడు నన్నెట్లు మామయని చూచును? కావున నదికానిపని. పోవలయునా చంద్రహాసుఁడుండ రాదు. ఉండరాదుఁ పాములను కొట్టును. (అవి బుస్సనును) హా! ఇట్లుండుఁడు.

(అనుబంధము 43)

మీరైనఁ దప్పనిభంగి మీపని యొనరింపుఁడు. అదిగో! దూరమున నెవ్వరో వచ్చుచున్నట్లున్నది. ఆహా! ఆ చంద్రహాసుఁడే మొక్కుబడి చెల్లించుటకు వచ్చుచున్నట్లున్నది. ఆహా! ఈ దురాత్ముఁడు తన మృత్యువు నించుకైన గుఱుతెఱుఁగఁడుగా? (పాములఁ గొట్టును)

[ప్ర॥ మదనుఁడు పూజాద్రవ్యములతో]

మదన—మాయయ్య నాతోనొక్కనాఁడైనను మనయింటనున్న నీ ప్రదక్షిణ సంప్రదాయము చెప్పఁడాయెఁగా! ఎవ్వరి పెండ్లియుఁ గాలేదు. ప్రస్తావమును గలుగలేదు. నాకు మిక్కిలి యాతురముగా నున్నది కుంతలేశుఁడంత శీఘ్రముగా జంద్రహాసుఁ బిలుచుకొని యేలరమ్మనెనో తెలియుటకుతూహలము మిక్కిలిగా నున్నది. శీఘ్రముగఁ బ్రదక్షిణ మొనరించి పోయెద

(గుడిలోకిఁ బ్రదక్షిణ మొనరింప వచ్చుచు)

(అనుబంధము 44)

కుంభీ—(రెండవ ప్రదక్షిణమునకు గోడగండినుండి పాములఁగొట్టి విడుచును పాములు గభిసముగ మదనునిఁ గఱచును)

మదను—హా! హా! దైవమా! (అని క్రందఁబడును)

కుంభీ—(మిగిలిన పాముల మఱల ఎకుచును. అవియుఁగఱమును)

మదన—హా! నారాయణ! నారాయణ! అయ్యోనా పాటునకే మందు? అక్కటా! ఈ వృత్తాంతము మాపెనవీ జనకులతో నెవ్వరు చెప్పువారు? అక్కటా పాములు వచ్చినట్లు భయము కలిగించుమనని చెప్పనమాట యథార్థముగ నే నడిచెఁగదా? దైవమా! ఈయరణ్యమున నియర్థ్యగ్నా ఘున నెవ్వరు రక్షింతురు? నను మాయింటి కెవ్వరు

గొనిపోవువారు ? అయ్యయో ! నాకిట్లవునని యొక్కనాడును దలంపఁగదా ? జననీ జనకులు సర్వ మహైశ్వర్యములు గలిగియుండి యునిట్లు దిక్కులేని చావు గలుగునే ? నేనేమి చేయఁగలను ? దైవమును భజించెదఁగాక ఒకటిమాత్రము నాకు గడు సంతోషము. దిగంత వ్యాప్త మహాయశుఁ డైకడుణా గుణభూషణుండై యున్న నామఱఁది యా చంద్రహాస జనవరుం డిచ్చటికివచ్చి యుండెనా యతనికీ గతి కలిగియుండుఁగదా ? అటుగాక నే నే దైవాయత్తతమై వచ్చియుండి నందున నా కింత యూఱట గలిగెడు అయ్యయో. ఆ చంద్రహాసున కిట్లైయుండిన నాకును నా ప్రియసోదరి విషయకును మాజననీ జనకులకును నెంత సంతాపము గలుగుచుండెను ? అయ్యయో ! ఇంతయూఱడు వాఁడనయ్యు నొక్కటికి మాత్రము పరితాప పడియెద. నా వాసంతిక కలదుగదా (హా! వాసంతికా

(అనుబంధము 45.)

ఆహా ! నాకు మదిదప్పుచువచ్చె దైవమా ! మావాసంతికను రక్షించి (మూర్ఛిల్లును).

కుంభీనస —(దేవాలయములోనికివచ్చి దీప మంటించి) ఆదురాత్మున్ డీవఱకే నీల్గియుండును. నా కన్నులారఁ బరీక్షించిచూచి సంతసించెదఁగాక.

పంచచామరం.

జయంబు తేజరిల్ల నిందు చంద్రహాస మారణ।
ప్రయోగమింత సంపతిల్లెఁ బట్టిమట్టి తీర్చితిన్ ।
భయప్రదోగ్రకల్పుఁ డన్న నాకు వీఁడు వైరియై
య యోనయోప యోగ హీన హానిఁజెంది ప్రమందఁ లేన్ ॥

అయ్యో ! నేనెట్లుచూడఁగలను ? చూచియెట్లు సహింపఁగలను ? ఇంతత్వర యేల ? ఇనకుఁడానె వెలికిఁ దెలియుఁగదా ? పోయెదను. వలదు వలదు. ఈదురాత్మునియెడల నాకన్నుల నాచేతుల నేనే నమ్మగూడని భంగికలిగియున్నది. పాములుకఱచిన ఎప్పుడువింటిని. ఆదుర్బుద్ధిఁడయ్యో యని యఱచినయార్తారావము నిజముకవింటిని, ఇంత వినినను వాఁడు చచ్చునను నమ్మకము కలుగని భంగిశెటస్థించినది. అఘోరుఁడు మోసపఱచి నట్లూపాములు మోసపఱచెనో అప్పుడిది యున్నదికదా (కరదీపాలము మాపి) మాచెదఁగాక (లోనికబోయి మూర్ఛిల్లియున్న మదనునిఁ బరీక్షించిచూచి, హా ! యని మూర్ఛిల్లును)-

[ప్ర॥ శ్రౌళి పూజారి.]

పూజారి —ఏ మాశ్చర్యమిది ? మా దేవాలయమునొద్ద కెవరో వచ్చిరని తెలిసె. నా కేమియన ఫలప్రాప్తి కలుగునేమోయని వచ్చితి లోపల “హా” యను నార్తార

వము వినిపించె. ఏమో చూచెద. (చూచి) అయ్యో! అయ్యో! ఇదేమి విపరీతము. ఈ కుంభీనస మంత్రియును మదనుఁడును చచ్చియున్నారే? అయ్యో! పోయి రాజున కెఱింగింతు. (నిష్క్రమి.)

కుంభీ—(లేచి) హా! దైవమా! తుదకు నాకీగతి దెచ్చితివా? అయ్యో! నేనింత దైవోపహతుఁడనగుట నెఱుఁగనైతి. ఈభంగి జరుగఁగలదని కలనైన నెన్ననైతి. ఈకాల సర్పములఁబట్టి ఈ ఘోరకార్య మొనర్చినది నాముద్దుకుమారుఁ జంపుటకా? అల్లుఁడైనను మానెననియు, కూతురు విధవయైనను మానెననియు నించుకైనఁ గరుణవహింపక తెగించి యిట్టికార్య మొనర్చినది యీమోహంపుఁ దనయుని మారణక్రియకా? దైవమా! నీవా చంద్రహాసునెట్లు కాపాడ నేర్చితివి? నన్నెట్లు పరిభవింప నేర్చితివి?

కుమారా! మదనా! నేనీపాలిపగదాయ యమకింకరుఁడసుమా! నీతండ్రిగాను. నీముద్దు మోమింతనాకుఁ జూపుము కన్నెత్తి నన్నింత తిలకింపుము. తనూభవా! నా చేతులార నే నినుఁజంపుదునని యెక్కనాఁడు యెఱుఁగసుమా! నీవెన్నఁడైన ననుకొంటివా? తనయా! నాపాలి మాలదైవమునన్ను నీహత్యాకారుగాఁ గావించెఁగదా? పట్టీ! నీతల్లికి నీకడమాట యేమి వచించెదవు? నేనెట్టి దురాత్ముఁడనైనను, నెట్టి హంతవ్యుఁడనైనను నీపై మోహము వాయని నీతల్లికిలదుకదా? ఆ యమకేమి మాట చెప్పెదవు? అన్నా! ఏల యిట్లు కన్నులుఁ దెఱకకున్నావు?

(అనుబంధము 46.)

నీ వాసంతికను నీవుచూడనైన చూడవైతివే? అయ్యో! దైవమా! నిను వధించిన కాలసర్పములు ననువధింపఁగూడదా? హా! వాసుదేవ (అని మూర్ఛ.)

ప్ర॥ శీఘ్రగమనమున పూజారివెంట సుదర్శనుఁడు చంద్రహాసుఁడు, అఘోరుడు, చెంచు, వాసంతిక, చంపకమాలిని విషయ. బిందోజి కేరళబ్రాహ్మణుఁడు.

అందఱు—హా! ఏమైనది? ఏమైనది?

చంద్ర—హా! మదనా! (అని మైఁబడి) అకటా! నేడేమి దుర్దినము? మిత్రమా! మదనా! ఏల నాతోఁ మాటలాడవు? నేనే మపరాధ మొనరించితి?

(అనుబంధము 47.)

విషయ—జనకా! అగ్రజా! ఒక్కసారియే నాకు మాయిరువురు లేకపోయితిరే? నే నెట్లు భరియింతును?

వాసం—నాథా! నాల్గుదినములలో మనకోర్కులు ఫలింపఁగలవని మొన్న నాకు పూర్ణాశ్లేషసుఖము గలిగించితివే? నన్నిట్లొనర్చుటకా? అయ్యో! నేనెట్లు భరియింతును?

బిందోజి.—తాళుడు. తాళుడు. నేచక్కఁగఁ జూచెదను. (చూచి) ఈ కుమారుఁడు సర్పదష్టుఁడై యున్నాఁడనుటకేమియు సందేహము లేదు. ఈమంత్రి సత్తముఁడూరక మూర్ఛిల్లియున్నాఁడని తోఁచెడు మరేమియు లేదు ఈకుమారునికన్నను యింకను ప్రాణవాయువులు వెంట్రుకల కంటియున్నవి. భయపడకుఁడు. నా మణిమంత్ర ములవలన సాధింపఁజూచెదను. (చికిత్సచేయును.)

మదన.—(కన్నులు తెఱచిలేచి) ఆహా! ఏమిది? వీరంగతిందు వచ్చియున్నారు

అందరు.—(మదను నాలింగనము చేయుదురు.)

మదన.—అయ్యో! ఇందెవ్వరు పడియుండునది? మాజనకుఁడే? దైవమా! జనకా! జనకా! (కొట్టును.)

కుంభీ.—హా! నిర్భరము నిర్భరము (అని లేచును.)

అఘోర.—సోమీ సోమీ! ఈఁడే ఈఁడే ఈముక్కే ఈకన్నే! శిక్కే! శిక్కే మొప్పె నాకుండే యింకాట్కే పొయ్యేవులే?

సుద.—ఏమి? ఏమి? ఎవడు? ఎవడు?

అఘోర.—యీడే-యీడే-యీడే-తప్పుడు నాకొండె. యీడే ఏమక్కో! అగ్గోరా అని పిల్సి రెయ్యిరూపాయ లిస్తివే? గుళ్ళోముంటిబుడుతోణ్ణి కుక్కే రమ్మంటివే?

చంద్ర.—అబద్ధము అబద్ధము అఘోరా! ఇం కూరకుండుము

అఘోర.—వారన్నా! కులికేవులే మా తోకరాయఁడు వచ్చి యడిగితే నే బొంకే నసుకొంటివా? యీడే యీడే?

చంద్ర.—ఇం కామాట యొక్క సారి యంటివేని గాఁడు నన్ను నీవు చంపవచ్చినదికల్ల నిన్ను నేను జంపువాఁడనౌదు. (అని ఖడ్గ మెత్తును)

అఘోర.—తీయక్కో! పిరికినారంఁడా! యీడంగే యీడే

కుంభీ.—అవును నేనే. అవును నేనే. రాజచంద్రమా! చంద్రహాసా! తనయా! వీరుఁ నాకడ్డ మాడకుడు. నేఁజెప్పుట ముగించువఱకు నొండాడకుఁడు. నేనొర్చిన ద్రోహచింతనలన్నియు దాపకవచింపెదను. ఈ కలసియున్న సభయెదుట నీ దైవము నెదుట నాయంతస్సాక్షి యెదుట ఇప్పుడు పొడవనున్న యీ జగత్సాక్షి యెదుట వచించెదను భూమ్యాకాశములందును సాక్షులగుచున్నాక నాదుశ్చరిత్ర మంతయు వచించుటచే నాకేమియు ఫలము గలుగదు నిక్కమే అయినను నీ జగమంతయు నీకు నిన్నవెంతయు నుపయోగకరము నా యట్టి దురాత్ము లెందఱో యుందురుగదా? వారికెల్ల నాయట్టి ఫలప్రాప్తియే కలుగఁగలదు ఇదే నా చరిత్రము

(దుష్టబుద్ధియుపదేశము)

ద్వి. జనులార నేను నా చరిత్రంబువిన్న
ఘనపీతి సందాయ కముగాదె తలఁప

ఎల్లభూములఁ బసి యించెడు ధరణీ
వల్లభుల్లనకుఁగప్పంబుల నొసఁగ
యవనతురుష్కులే యాదిగాఁగల్గు
నవనీశ్వరులు "పరా" కంచుఁ బెక్కండ్రు
సామంతులై కొల్వ సరిలేని కడిమి
శ్రీమీఱ వసుమతిఁ జెలువారనేలు

నీకుంత లేశున కిరవారుమంత్రి
నైకూర్మిసఖుఁడనై యకలంకగరిమ
సామంత ధారుణీశ్వరులు పూజింప
భూమిపై విఖ్యాతిఁ బొందినవాఁడ

"నాలోచనమున బృహస్పతి యితఁడు
పాలనంబున రమావల్లభుండితఁడు
ధైర్యంబునను మేరు ధరనాథుఁడితఁడు
కార్యభాగమున యుగంధరుఁడితఁడు

రక్షితేమునఁజూడ దిననాథుఁడితఁడు
వికజవరపంబునఁ బావకుండితఁడు
సాధింతుననియున్న సాధించువాఁడు
వేధింప యముసైన విడువనివాఁడు"

అని జనంబులు కొని యాడంగ జగతి
ననుపమ విఖ్యాతి నారంగఁగాంచి
"జగతీశుఁడేల యీ సచివుఁడే కాదు
జగదీశుఁడగు" న్న నగ సేఁబ్ర్వశిని
యవనరాజులు "హుజూ" రని పిల్చు పలుకు
లవనిశ వరుసఁగా దారయున్న
యిలజేని నిత్తైన నెఱుఁగి రుకనరు
చెలఁగి యల్లెడ "దివాన్జి" గారటన్న.

("భళిరా యటందురు ప్రజలెల్లనన్ను)
నింతటివిఖ్యాతి యింతటిగరిమ
యింతటిప్రాభవ మేరీతిఁగలిగె
సుగుణంబుగాదు సురుచినిగాదు
మగటిమిఁగాదు ధర్మంబునఁగాదు

భూతదయనుగాదు పుడుకునఁగాదు
వ్రతపంబునఁగాదు హితమునఁగాదు
దాపక నాచరిత్రము వెల్లడింతు
నీపట్టుననుదీని నేపారవినరె

బుద్ధివచ్చినదినం బులనుండినేను
శుద్ధవర్తమను జోలియెఱుంగ
నకలంకమానసం బదియెందు నెఱుఁగ
నొకరుని మేలునే నోర్చియెఱుంగ

నొరునింటఁబెండ్లిగా నున్నదటన్నఁ
దరముమీఱిన పరితాపంబుఁబూని
యాపెండ్లిశ్రాద్ధమా నంద్రాఁకవగచి
వాపోయిపలవించి నడిసోలుచుండు

ఒరునకొక్కఁడుఁ బుత్త్రిఁడుదయించెనన్న
గురుతాపమున నాదు కొమరుండునీల్గు
నదనున్న నొంతయు నారాటపడుచు
పదివాసరములైన వాపోవుచుండు

నెవఁడైన దనద్రవ్య మేపారవిచ్చి
భవనంబుమంచిది పడసెనటన్న
నాభవనముఁగూలి నాపైనఁబడిన
యాభంగిఁదపియించి యడలునమించి

యెడదదావానలం బేర్చినపగిదిఁ
గడమెఱుంగనిరీతిఁ గమపునమండి
దురపిల్లివడినిప్పుఁ ద్రొక్కినకోతి
కరణి నెయ్యెడనైనఁ గాలూనలేక

యాగ్రాయింటి నిలఁగూల్చు నంతటిదాఁకఁ
బాయని శోకాగ్ని పాలౌచునుందు
ఇతరు లెవ్వారైన నిద్దఱు మంచి
హితులన్నమాట నొక్కింతవిన్నంత

నెనలేని క్రోధంబు హృదయంబుగలఁప
మనసునిల్పఁగలేక మాటాడలేక
వారలవిహితంబు వారించుదాఁకఁ
గూరుకు నిదుర నేఁ గోరకయుందు

ఈయసూయగుణంబు నియార్వ్యనాకు
బాయనిదుష్టస్వ భావంబులయ్యె
మిత్రుఁడైనన్ను మిడుకంగఁగోయు
శత్రుఁడైనను నాకు సముఁడె యీవిధికి

సంతోషమెఱుఁగ నిచ్చను నెవ్వఁడైన
వింతశోకముజెందె వేళలఁగాని
యిట్టిగుణములుండి యింతటిఖ్యాతి
నెట్టుఁబడసితి నెఱుఁగరుగారె

మోసంబుపనుగాక ముదమూరనాదు
నాసిచేఁగాదు నా ప్రఖ్యాతియరయు
ఇ-పర-రాజ్యంబు నెనయుదురాశఁ
జనకమానిని సతి నాసుతునకుఁ

బరిణయం బొనరించు భంగికినడుకు
నరుదెంచు మణిమంతు నకటచంపంగ

మంగళపురికేగి మఱియఘోరునకు
వెంగలినై ద్రవ్య వితతినిచ్చితిని
చరణాంగుళముఁగోసి చలముపోఁద్రోసి
పరిసమాప్తియొనర్చి బరికించివీఁడు
దైవయత్నముగాని తలపోయమనదు
భావంబు నిష్ఫల ప్రాయంబుసుండీ

చందనావతికేగి చంద్రహాసాఖ్య
నందమొందుచునున్న యాలోకవీరుఁ
గ్రూరకర్మమునాక ఘోరబాణమున
వారింపఁజూచితి వానికంధరము

కుత్తుకకేసిన క్రూరనారాచ
మత్తఱిఁ జెవిఁదాఁకి యదివ్యర్థమయ్యె
దైవయత్నముగాని తలపోయుమనదు
భావంబు నిష్ఫల ప్రాయంబుసుండీ
పెంపరిసుతునకు విషమిచ్చివినిఁ
జంపంగనొకకమ్మ చయ్యనవ్రాసి
పంపితినాలేఖ వానిమోహించి
సొంపుగాంచిననాడు సుతుచేతఁజిక్కె

"విష" మనుమాట వేవేగంబ చెఱిచి
"విషయ" యంచనుగతి వెలఁదిదామార్చె
"ప్రాణపీడన" మన్న పదముపోనడిచి
"పాణిపీడన" ముగాభావింపఁజేసె

"నుద్వాస" మనుమాట నొయ్యనఁద్రిప్పి
"యుద్వాహ" మనుభంగి నొనరంగఁజేసె
నివింతయేమన నిటుమహాత్ముతనయ
చావుకమ్మనుపెండ్లి జాబొనరించె

దైవయత్నముగాక తలపోయమనదు
భావంబు నిష్ఫల ప్రాయంబునుండి
ఇప్పుడేమనవచ్చు నీవిధంబెఱిఁగి
తప్పునివైరంబు దాళఁగలేక 108

కులముద్ధరించెడు కొమరుఁడే జ్ఞాన
బలసమగ్రుండగు పాపఁడే యత్యు
దారగుణుండగు తనయుఁడే, తనయ
నారచేపట్టిన యల్లుఁడే యాంచు 112

నించుకంతయుఁజూడ కీ సుతత్రాడు
త్రెంచుటకైన నేర్తెఱనోర్చి యకట
కాలసర్పంబులఁ గడిమిఁ దెప్పించి
కాళికాలయమున గండివెట్టించి 116

మణిమంతుఁడంచు నెమ్మదిఁబొంగివిడిచి
గుణభూషణుని నాదు కొమరుఁజంపితిని
దైవయత్నముగాక తలపోయమనదు
భావంబు నిష్ఫల ప్రాయంబునుండి 120

నానోములఫలంబు నావిహారంబు
నానిండుభాగ్యంబు నావంశఫలము
నాపూర్ణచంద్రుండు నాజీవదాత
నాపెన్నిధానంబు నాముద్దుకుఱ్ఱ 124

నాకూర్మిచుట్టంబు నాచెలికాఁడు
నాకుమారుండిటు నన్నుఁబాసిపోవ
శోకాగ్ని దహియింప సుకుమారుఁజూడ
వేకారి దరిఁజేరు విధిఁగానలేక 128

వగజెందికుందె నెవ్వగలొందికంది
జగతి దుఃఖపుచావు చావఁబోయితి

నాకామితార్థంబు నకుఫలంబిదియె
నాకష్టకృత్యంబు నకు ఫలంబిదియె 132

నాయసూయగుణంబు నకు ఫలంబిదియె
నాయిార్వ్యజన్మంబు నకు ఫలంబిదియె
నాను క్రోధగుణంబు నకు ఫలంబిదియె
నాదుమాత్సర్యంబు నకు ఫలంబిదియె 136

ఈచేతఁ జేసిన దీచేతఁగుడుచు
వైచిత్రియయ్యె నెవ్వగలింక నేల
అలయనిం కేల మ హాజనులార!
కలుషమెన్నఁడుగాని కమలించుసుండి॥ 140

(దానినంతయుఁ జదివి కాకుతో పొడుచుకొనఁ బోవును.)

అందఱు —హా! హా! చేయిబిగఁ బట్టుదురు.

చంద్ర —మా మా యేమికార్యముచేయ నొగ్గితివి? నా కొఱకనిగదా నీవు వగఁ జెంద వలయు నేను దైవము నానవచించెదను. నీయెడఁ బూర్ణమగు పితృభావముగాక నా కితరముకాదు. నీపాదములాననితరమెఱుగను. నన్ను క్షమించి యుద్ధరింప వలయు. (నమస్కరించును)

సుదర్శ —మంత్రసత్తమా! నీపై మాత్సర్యము గలుగఁదగిన యీ చంద్రహాసుఁడే యుండనకున్న నీకేల యికశోకము? పోయెదము రమ్ము. మన యిక్కడి సంతోష మునకు వన్నె దెచ్చునట్టి యింత శుభకార్యములు జరుపఁదగి యున్నవి

పంచమాంకము - తృతీయ రంగము.

పరిణయ - ఆలయము.

[ప్ర॥ సుధర్మాదులు - చంద్రహాసుఁడు మొదలగువారు.]

చంపకమాలిని చంద్రహాసులయు. }
వాసంతికామదనులయు. } వివాహములు.

మంగళము.

అనుబంధము.

ఈ నాటకమున నక్కడనక్కడ ననుబంధమును సంఖ్యయును సూచింపఁ బడియున్నది, ఆ సంఖ్యలు వేసినచోటనుండిన పాటలీ క్రింద నుదహరింపఁ బడియెడు.

రాగము - పూర్వి - ఆదితాళం.

కుంభి ॥ అనుమానయే - చనదు - దీనికై
ఘనయో - చనయిం - కనిదేమిటికి ॥ పలవి॥

మనుజాధముఁడా - మణిమంతుఁడు
యనియుండిననా - కేనయుదుఃఖము ॥ ౧॥

కడుశాలుఁడని - కరుణజూపిన
బెడిపూ - యెడునీ - యెడనా - కార్యము ॥ ౨॥

(అనుబంధము 2.)

రాగము జంజూటి ఏకతాళము.

మణిమంతు ॥ అమ్మా - అమ్మా - ఆరాటమాయెనమ్మమ్మ
రమ్మన్నరావుగా - రావె రావెయమ్మమ్మ ॥ పల్లవి॥
దాదీ - దాదీ - దాబూచియాడిరానేమె.
మోదముచూపవే - ముద్దుగొనఁగ రావెమె ॥ ౧॥

(అనుబంధము 3.)

రాగం పీలు తాళము.

మణి ॥ ననుఁబాసిపోయితె - చనుబాలనీయక - దాదియెలా
బాసిపోయితే - చనుబాలనీయక ॥ పల్లవి॥

నేనేమిచేసితి - నీమోముఁజూపవు
కానరావుగా - బూచివచ్చెనె - మానవేల ॥ ౧॥

(అనుబంధము 4)

రాగము - జంఝూటి - రూపకతాళం.

కుళిందు ॥ పాపఁడెవ్వఁడో - శాపు బాపురె
రూపుమాడఁగా - భూపసుతుఁడుగా - బాపు బాపురె॥
పల్లవి॥

పాలపాపని - బాలిశాధముల్
కాలుగోసిరి - కానఁద్రోసిరి - బాలిశాధముల్ ॥ ౧॥

(అనుబంధము 5.)

రాగం - శంకరాభరణం - ఆటతాళం.

సుదర్శ ॥ పాపులెందు దీసిముద్దు - బాలునేమిచేసిరో
పాపఁడేమి పాటుగనెనో - తాపమాయెనయ్యాయో ॥
పల్లవి॥

పాలుగారు ముద్దుసుతుని - పైననెంత వైరమో
గోలకెట్టి ఘాత - కోరిచేసియుందురో ॥ ౧॥

(అనుబంధము 6.)

రాగం - కమాజ్ - ఆదితాళం.

కుంభీ ॥ రాజపుంగవా - రాజరాజనాకీ - యోజనగలిగెను
ఈ జగంబులోన నాకు - హితుఁడెవ్వఁ సఖుఁడవు హితుఁ
డవు తలఁపఁగ ॥పల్లవి॥

ధీరా - ననునేఁచకు - కుడు
పారమెందు లేనిశోక - భారముగలిగెడు॥ ౧॥

భూపా - కినుకం - గనక - నను
పాపజాతినాక చేయు - మాపనికరుణను॥ ౨॥

(అనుబంధము 7.)

రాగం - బిలహరి - ఆదితాళం.

కుంభీ॥ బాలచేకొనవే - నీలవేణిరో - వెలయఁగ రావె.
లీలాయతసు - శీలానానుడి - లాలింపలేదయ ॥ పల్లవి॥
కోమలాంగిరో నీమనోహరు - డేమిచేసియు - లేమిం
[గ్లైను
లెమాయావగ-నామానసము వేమాఱుగలఁచేను ॥౧॥

(అనుబంధము 8.)

రాగము - జంజూటి - ఆదితాళం.

విషయ॥ కరుణించి పాలింపుమా - ఆలింపుమా - జనకా ॥పల్లవి॥
వారకకోరని - వానికినన్నిటు ధారవోయనీకునింత
భారమా-వైరమా-నేరమా-గంభీరమా-జనకా ॥౧॥
ఈ పరిణయమున - కోప ౧పుత్రిని - రూపు మాపనీకు
[ధీర
రూపమా-తాపమా-కోపమా - నా - పాపమా ॥ ౨॥

(అనుబంధము. 9)

రాగము - వరాళి - త్రిపుట తాళము.

విషయ॥ కఠినకరమింతయైన - గాశించిఁపలేకనన్ను
జనకుఁడు విక్రమించ - మనసునానెంచెనయ్యో ॥ పల్లవి॥
మనఁజాల నింకభూమి - నరుఁబ్రోచువారె లేరె
వెను వెంటశాయుదాన - విడనొల్ల ప్రాణముల ॥౧॥

(అనుబంధము 10.)

రాగము - తోడి - ఆదితాళం.

మదన॥ నన్ను దూరకు నేరం బెంచకు - విన్నపమాలకించి
కన్నతండ్రి వికారుణ్యంబున - మన్నింపఁగ రాదె॥ పల్లవి॥
మోసమెంచకు మాతాదాడని - వీసుతుఁడనుగా నే
వాసి నిల్పుముదయ చెనాకా - వాసంతికఁగూర్చి ॥ ౧॥

(అనుబంధము 11.)

రాగం - నాదనామక్రియ - రూపకతాళం.

కుంభి॥ సంతాపమాయె - జాలఁగ నాకు
నెంతని నామది - జింతింతునో ॥ పల్లవి॥
కాంబురాశి - శోసాదిది మునిగిత - నీకబోవఁగఁ జేసివెం
[గిలినై - చీకాకు గలిగె
నాకులగతి మీాశె - వెకాదిదరిఁ జేరు విధిగానను॥ ౧॥

(అనుబంధము 12.)

రాగం - జంజూటి - ఆదితాళం.

చక్ర॥ ఇంకెల చింతసేయఁగా - నావంతయువలదు ॥ పల్లవి॥
రవతప్పి బాణము - శ్రవణంబుమాత్రమే
దవిలె నోకింతయు - తాపముగలుఁగదు ॥ ౧॥

(అనుబంధము 13.)

రాగం - వసంత - రూపక తాళం.

కుంభి॥ బాలపడగు - లీలలెల్లను - మేలమూలాయె.
మాలవిధని - స్నేంగుగాంత - గూలఁజేయునే॥ పల్లవి॥
వీసమంతగ - క్రిందుతగుల - మోసేముగాదే ।
గాసిపడి శ్రేవెను చంద్రహాస కుమారా ॥ ౧॥

(అనుబంధము 14).

రాగము - సురటి - ఆదితాళము.

చంద్ర॥ ఆహా యేమి యాశ్చర్యము. ఊహాతీతము ॥ పల్లవి ॥

ఆలఘువిచారుఁడు సచివేంద్రుఁడన - న్నంపెనుదన
[పురికిందు ।

తెలియఁజాలనేమికలదో - దివ్యసుఖకము॥ ౧॥

(అనుబంధము 15).

రాగము - తోడి - రూపకతాళం.

అందరు ॥ కనులార చూడరె - వనవైభంబు సొంపుచూపఁగా ॥
పల్లవి ॥

విషయ ॥ తరుజాలములున్నర సాలముల్-తమాలనారి కేళముల్ ।
హింతాల తాల సాలకోలముల్ ॥ ౧ ॥

చంపక ॥ అళిజాలముల్ బల్లుకోకికల్ కలగాన మొప్పజేయగా
విలసిల్లు కుంజవీధులెల్ల ॥ ౨ ॥

వాసంతి ॥ సరసీజములుల్కు-మ్ముదంబులుల్ -సరిమీరి కన్నుల ।
కింపుగా-నరుదైన నిరజాకరంబులర్ ॥ 3॥

విషయ ॥ సనమల్లికల్-ఘనవల్లికల్-అనువైన వాసనలీనఁ
గా-చనసొంపుసించు పూంపుకోటలర్ ॥ ౪ ॥

(అనుబంధము 16)

రాగం - జంజూటి - ఆదితాళం.

చంపక ॥ వలదమ్మా - ముదముమనఁగా ॥ పల్లవి ॥

ఈ జాబునసి - కీర్తి తెలియదె - యోజనవేలసుంద
[రాంగి ॥ ౧॥

(అనుబంధము 17).

రాగం - శ్రీరాగం - రూపకతాళం.

వాసం ॥ తాళఁగల నాబాళియింతైన - నింకెలచూడ
బాలయా విభు - జోలిమానిపి - చాలదయచేనెలవే ॥
పల్లవి ॥

ప్రాణనాధుఁడు నన్నుగన్నుల - నైనఁజూడకయుండగా
దీనినై నాప్రాణతతినే-నూనియుండెదుదాననె ॥ ౧॥

(అనుబంధము 18).

రాగము - పీలు - ఆదితాళం.

చంపక ॥ ఊరడు మా - యో - సారసాక్షి ॥ పల్లవి ॥
ఈ విధమునననె - లావగజెందెదు ॥
నీ విభుఁగానఁగ - లేవెబాలా ॥ ౧॥

(అనుబంధము 19).

రాగం - తోడి - రూపకతాళం.

మదన ॥ ఈరీతిగనన్ను - దూరవలదు - ఎలనాగా
నెరములవియేవి - నాయెడ ॥ పల్లవి ॥

కడుకొనినాపయి ఁగరుణవహింపవె ।
తడసిన - బడలెద - తాళఁజాల ॥ ౧॥

(అనుబంధము 20).

రాగం - నాటకురంజ - ఆటతాళం.

మదన ॥ ఇది నాపాపమె మందగామినీ - నీ
మదినింత దయజూడుకామినీ ॥ పల్లవి ॥

మన్ననసరిగాదు - నన్నిటులనరాదు
పన్నగవేణి నీదాసుఁడ ॥ ౧॥

(అనుబంధము 21).

రాగం - హిందుస్థానితోడి - ఆదితాళం.

మదన ॥ చెలి - నామాట మన్నింపవె ॥ నాకు
నామోద మున్నింపవె ॥ పల్లవి ॥
కాలానుసారముగా - నా - కీలాగుచేకూరెనె - యీ
జాలమేల తాళఁజాల - బాళిలీలబాలా ॥ ౧

(అనుబంధము 22.)

రాగం - నాదనామక్రియ - ఆదితాళం.

విషయ ॥ సుందఁడీ ధీరుఁడు - ఈడెందులేని.
అందము లోచనా - నందముగావించె ॥ పల్లవి॥
యెంతని యీసాగ - సెంతునోరజనీ
కాంతుఁడో జయంతుఁడో - వసంతుఁడోయా కం
[తుఁడో ॥౧॥

(అనుబంధము 23)

రాగం - బిలహరి - ఆదితాళం.

విషయ ॥ మనసారనీ మహాసీయునిన్గంటి ॥ పల్లవి॥
కనుగొనినంత - మనసుచల్లనయ్యె - జనపాలుడి సుంద
[రుఁడెవ్వాఁడో ॥౧॥
అరుదాయెఁజూడ - సరరుచిరరూప
స్ఫురణంబుసార - తర తెజమును.
నవరూప పంచ - శరుఁడౌనో లెక ।
ధరనున్నపురం - దరుఁడౌనో తెలియ ॥ ౨॥

(అనుబంధము 24.)

రాగం - ఖమాజ్ - ఆదితాళం.

చంద్ర ॥ బాల్గా - చాల - మేలాయ్గె నీలాగు
పోలఁ జూడనింకనన్ను - పొగడం - దగదె ॥ మఘవ ॥
[పల్లవి॥

విషయ॥ ధీరా - సారా - చారానీ - వీరీతి।
కోరియాడధన్యనైతి -కొదువల్-తుదగా-గదలె॥పల్లవి॥

చంద్ర॥ సిరమణీయశృం - గారవిలాసము।
నారినాకుజూడఁగలిగె - నళిన - నయన - భాగ్యమె॥౧॥

విషయ॥ మాన్యతనన్ను స - మ్మానము జేసితి.
ధన్యైతి నింక నేల - ధరణీరమణ - మెలాయె॥ ౨॥

(అనుబంధము 25.)

రాగము - పీలు - రూపకతాళం.

చంద్ర॥ నినుఁజూడకింత మీా - వనినుండఁ గాంత
గనుమాయీావింత - ప్రె - మను భాపుచింత॥ పల్లవి॥

విషయ॥ సదయధీమంత నీ - కిది యేమిాచింత
ముదమాయెనింత - నె - మ్మదిఁబ్రాణకాంత॥ పల్లవి॥

చంద్ర॥ బలుతమి మించుని - మ్ములనివు పోవ
కలవాణిని వెంట - గడఁగి వచ్చెదను॥ ౧॥

విషయ॥ ఇంతెలనాధ నె - నిదెపోయివత్తు।
ఇంతైనఁ దడయని - శ్చింత సెలవిమ్ము॥ ౨॥

(అనుబంధము 26.)

రాగం - పీలు (హారెసయ్య అను మెట్టునరిస) ఆదితాళం.

చంద్ర॥ నాకనుశి సారసపాణిబల్ - ధీరగాతరుణి।
చమత్కారము నరిలెనిదయ్యో - భళిరెకీరవాణి భళి॥
భళిరె కీరవాణి - భళిభళిరె- భళిభళిగా-భళిరెభళిభళి॥

విషయ॥ కాంతనన్ను - నింతెలకొండాడ - ఖింతయెనా చరిత।
నా సంతోషమిాను లైనిదయ్యో - నె- వెంతోధన్యనైతి,
[మనజవర. మనుజవర - మనుజవర] పల్లవి।

చంద్ర॥ సరసీజనేత్రి నన్ను - నరుదారఁ బ్రోచితివి.
కరుణించి మోహము - సమకూర్చితివే - తమిదీర్చితివే-
[తరుణీ - తరుణీ॥ ౧॥

విషయ॥ మను జేశవరనాపై - నైనలేని దయజూపి
మనసారనన్ను నేలితివి - మేలితివి-కౌనజాలితివి-రమణా
[రమణా - రమణానాదు॥ ౧॥

(అనుబంధము 27.)

రాగం - శంకరాభరణము రూపకతాళం.

చంద్ర॥ ఔరానాకీ - యరుదానో మ్యారీ॥ పల్లవి॥
పాకారిరాశియు - కోకారిదెవియు।
లోకవిమోహకా - లోకమోహిని యో॥ ౧॥

(అనుబంధము 28.)

రాగం - కానడ - ఆటతాళం.

చంద్ర॥ న్యాయము - న్యాయమా - కార్యము॥ పల్లవి॥
భారమానీ - వైరమా - గంభీరమా నానెరమా
పారక - నిట్టునను - నారసిచేయఁగ॥ ౧॥

(అనుబంధము 29.)

రాగం - ఖరహరప్రియ - రూపకతాళం.

చంపక॥ యెమరితి నయ్యోమింక నేమిసేయుదు
-నామదిని ఘనాయాస - మెట్లుతాళుదు॥ పల్లవి॥
పొంగి మోహమూయెనంత - భంగపాయె।
సింగిలము ... డెటె యె - గ్రుంగి రాదయె॥ ౧॥

(అనుబంధము 30)

రాగం - ధన్యాసి - రూపకతాళం

విషయ॥ మను జేశుఁడిట్టులైన - మనియుండజాననే॥ పల్లవి॥

చలమూని నెడునా - జనకుఁడె నావిభు
పొలియింటఁ గోరియా - బలుజాబులు వ్రాసెనే।
తలపఁగనిది విలయముఁగద ॥ ౧॥

(అనుబంధము 31.)

రాగం - సావేరి - రూపకతాళం.

విషయ ॥ భళిభళిరె - ఆహా - యీ।
బలుయోచన నాకుఁదోఁచెను ॥ పల్లవి॥
కనినంత నెయరుదానా - ఘనభాగ్యనే మందును.
ననుదైవము విభూగూర్చి - కనికరించి బ్రోచెనేఁడు ॥

(అనుబంధము 32.)

రాగం - నాదనామక్రియ - ఆదితాళం.

వాసం ॥ విభుఁ - డెందునను జూచునోయిఁ కహాహా ॥ పల్లవి॥
ప్రాణనాథు-గానకున్న-ప్రాణములేననుఁబాయునే ॥ ౧॥

(అనుబంధము 33.)

రాగం - బ్యాగు - ఆదితాళం

మదన॥ మానవతి మనకిది భాగ్యమాయె ॥ పల్లవి ॥
ఎంతని నాభాగ్య - మెంతు నీరజముఖ।
చింతలెల్ల - నంతమొంచె - సంతసము - నింతదోచె ॥౧॥

(అనుబంధము 34.)

రాగం - సురటి - ఛాపుతాళం.

కుంభి ॥ భీకరగతినె నిలోకముచూచి - నాకెవ్వరైననేఁడాి
నాకోపభరము - జీకాకు పడకున్న - శ్రీకాంతుఁడో।
వాణీకాంతుఁడో - గౌరీకాంతుఁడో - శ - చీకాంతుఁడ
[గునెమి ॥ పల్లవి ॥

భద్రము విడిచినా - రౌద్రముగోర - క్షుద్రులు చేడిపోరా.
సముద్రోషమునసంచ - లద్రూపులైని - క్షుద్రుండనే - వీర
భద్రుండనో - కాలరుద్రుండనో - భీసముద్రండనందరు

(అనుబంధము 35.)

రాగం - యదుకులకాంభోది - ఆదితాళము

కుంభీ ॥ తనయనాకరు దాయెగా - లింప - మాయె.
జనకుండన్న వాండె - నినువధింప నెంచె ॥ పల్లవి॥

ఎందైన నికరణి - విందుమె యేమనగ.
నందన సందెహా - మొందకు - దీనికి ॥ ౧॥

(అనుబంధము 36.)

రాగం - మోహన - ఏకతాళము.

కుంభి ॥ రమ్యాకారాముని చనువెలసిన తనయా ॥ పల్లవి॥

భూమీశునివర - నేమనమిదెకను।
తామస మికవిడు - తాలిమి ॥ ౧॥

(అనుబంధము 37.)

రాగం - సురటి - ఆదితాళం.

శార్ఙ్గ ॥ కనుఁగొన్నాఁడు జనకుఁగా గలిగించితివి నాకు.
గురుపాపుండని ఎన్నఁదలంచకు - తగము తెలిపి వదిగలిగ.
ఏతాకు ॥పల్లవి॥

సెలవా సాగుమింత - వెడలెద - చెలిగిన గిరిచెంత
యేలఘులీల జనకుని గనుగొంత - కలరుజ లనటుమాన
[దుచింత ॥౧॥

(అనుబంధము 38.)

రాగం - జంఝూటి - ఆదితాళం.

సుదర్శ॥ వర - మదేభగమానా - మానవతీ!
యుదంతమదేమి - విధంబో తెలుపవె॥ పల్లవి॥
తెరుశేనిజాడ - తాపమునించె!
యరాళ శిరోజ - బిరాన దెలుపవె॥ ౧॥

(అనుబంధము 39.)

రాగం - ముఖారి ఆదితాళం.

చంపక॥ పలుకకు యోజనకా - హాహా!
ఇలగదువాపిచి నేను॥ పల్లవి॥
బడలితినాకై - బహుదినములుగా
కడచి కునిడుములపాలై - విడున వెలింక - నాచింత॥౧॥

(అనుబంధము 40.)

రాగం - బలహరి - ఆదితాళం.

వాస॥ కాపాడితివి - కరుణ - తాపము బాపి
ఎబ్బుణమెన్నడు - దీరుపజాలగా!
పారిమొలుంగ - జనకా॥ ౧॥

(అనుబంధము 41.)

రాగం - కానడ - అటతాళ

వాసం॥ మూడినాయె - ము[illegible]డనాయె.
నేకునాడగు - భాగ్యమునిడె॥ పల్లవి
ఎన్న [illegible] - చున్న [illegible] దరువిను!
నన్నాయనకిటుల్చు - నన్ను [illegible]మో॥ ౧॥

(అనుబంధము 42.)

రాగం - శహాన - రూపకతాళం.

నార. ॥ మణిమంతుఁడంచునన్ను మీ - రనరాగినాను.
మణిమంతుఁడెవ్వఁడో మఱి - వినుపించికావరె ॥ పల్లవి॥

సుదర్శ ॥ శ్రీమీఱు కేరళాధిపు - ప్రేమంపుసుతుఁడవు.
నా చెనయల్లు వాఁడవె - దామోదర తనయా ॥ ౧॥

వాసం ॥ వాసంతికా యటంచుఁ - భాసిల్ల బిల్వుమామ ।
నాసోదరాకృపాకరా - నేసంతసించితి ॥ ౨॥

విషయ ॥ ఏనాఁడు నెబుట్టితి - నానాఁడే పేరిమి.
నినారినంచుఁ బల్కెది - ప్రాణేశ కావవే ॥ 3॥

(అనుబంధము 43.)

రాగం - జంజూటి - రూపకతాళం.

కుంభి॥ తాళరే - పాములార - తారసిల్లుఁగాలము ॥ పల్లవి॥

మీరలైన వంచనంబు - మీఱకాటుపెట్టరే
ఘోర విషమునించినాఁడు - వైరమింతదీర్పరె ॥ ౧॥

(అనుబంధము 44.)

రాగం - నాదనామక్రియ రూపకతాళం.

మదన॥ శ్రీవాసుదేవ మాధవా - కావవేదాసుని
పాపంబునంపినిన్ను నె - నేవేళఁబాయను ॥ పల్లవి॥

నీపాద పంకజాతముల్ - చూపవె కూరిమి।
కాపాడవేదయాంబుధీ భావన్నుతేతా ॥ ౧॥

అభిజ్ఞానమణిమంతి నాటకము

(అనుబంధము 45.)

రాగం - కాఫీ - ఆదితాళం

మదన ॥ భాసురరూపిణి - పావని -
వాసంతికనను - బాసితే ॥ పల్లవి॥

మిడికివియోగపు జడనిధినేగితి ।
గడచెదనోమణి - కామిని ॥ ౧॥

(అనుబంధము 46.)

రాగం - యదుకులకాంభోజి - రూపక తాళం.

కుంభి ॥ బాలమిందురారా - ఈలాగున వేలార్పంగ నెలాతినె యె
[లాయిక ॥ పల్లవి॥

నన్నుజూడరారా - అన్నా ఖటులున్నాడవె విన్నా
[ణముజెన్నారంగ ॥ ౧॥

(అనుబంధము 47.)

రాగం - తోడి - రూపక తాళం.

అందరు ॥ అక్కటా దైవంబమాకీ - దిక్కు బాయం జేసితే ॥ పల్లవి॥

విషయ ॥ నన్ను ప్రీతిచూపియెందు - మన్ననంబు సేయుదే ।
అన్న నోనే జెలమాట - లాడకున్న వాడవు ॥ ౧॥

వాస ॥ కేసరీతేని మనాసు - దేహమాడం గాలవే ।
మాంసపూనాబూనికరుణ - ప్రాణకాంతిపోవుతే॥ ౨॥

చంద్ర ॥ అయ్యయో నామిత్రపత్ని - యాంసుగుణధుర్య ।
నెయ్యముపో దొలితేలో - నెమ్మినన్నుజూడుమా ॥ 3॥

సుదర్శ ॥ ఎల్లవేళలందుమాటి - యుల్లసిల్లునాడుదె ।
చెల్లబోంయాల్లోననిట్లు - చేటుగిల్లజాలెనె ॥ ౪॥

చంపక ॥ ఎంత ప్రీతిచూపుచుంటి - వింత మోసమాయెనె।
వంత చెవాసంతియెలా - గింతపాటుతాళునో ॥ ౫

మంగళం.

ఇంగ్లీషు నోటు.

నీరజాతలోచనా - శ్రీరమేశ మంగళం।
ధీరాధారుణ - కారణా - మంగళం ॥ నీర

క్షీరవారిరాశిసుతా - ధారిమారసురుచిరా।
కావదేవదేవనుతా - సారభూరితరకృపా।
క్రూరదే - వారిసం - హారకా మాధవా।
వారణా - భీతినీ - వారనిత్య మంగళం ॥నీర॥ ౧॥

సామగానలోలహారి - కామవైరివరసఖా।
శ్యామలాంబ వాహవిభా రామకృష్ణకవినుతా
భూమిజా - తాధిపా - సోమసూ - ర్యాంబకా।
భీమదనుర్భంగశ్రీ - రామసత్యమంగళం ॥ నీర ॥ ౨॥

అభిజ్ఞాన మణిమంత నాటకము సమాప్తము.



PRINTED BY DAWSON & CO., AT THE "PEERLESS PRESS," MADRAS—1916.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు

192, ఎస్ప్లనేడ్, చెన్నపురి ఈ.

ఈ గ్రంథములు చక్కఁగా ముద్రింపఁబడి విక్రయమునకు సిద్ధముగానున్నవి.

ఆంధ్రభారతము (పద్యకావ్యము),			రామాభ్యుదయము	1	8
ఆదిసభాపర్వములుగల	రు	అ	లీలాసుందరీపరిణయము	0	4
1-వ సంపుటము	1	12	రసికజనమనోభిరామము	0	8
ఆరణ్యపర్వము 2-వ ,,	1	12	రుక్మిణీపరిణయము	0	6
విరాటోద్యోగపర్వములు 3-వ ,,	1		రాజశేఖరవిలాసము	0	8
శాంతిపర్వము ,, 6-వ ,,	1	12	నిరంకుశోపాఖ్యానము	0	6
ఆదిపంచకము, ఒకటే సంపుటము	5		బసవపురాణము	1	12
తక్కిన సంపుటములు అచ్చగుచున్నవి			చెన్నబసవపురాణము	0	12
ఆంధ్రభాగవతము, పోతనామాత్యప్రణీతము	3		పారిజాతాపహరణము	0	6
డిటో మేలుప్రతి, 2 సంపుటములు	5		హరిశ్చంద్రోపాఖ్యానము	0	8
మనుచరిత్ర, సటీక, చిన్నసైజు	1		అనిరుద్ధచరిత్ర	0	8
ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజకృతము	1		విక్రమార్కచరిత్ర	1	0
భాస్కరరామాయణము	2		వేంకటాచలమాహాత్మ్యము	0	14
నిర్వచనోత్తరరామాయణము	1		పంచతంత్రము, నారాయణకవి	0	12
గోపీనాథరామాయణము	4		జైమినిభారతము	0	12
రంగనాథరామాయణము, ద్విపద	2		ఉత్తరహరివంశము	1	4
మొల్లరామాయణము	0		రుక్మాంగదచరిత్ర	0	8
అచ్చతెనుఁగురామాయణము	1		అప్పకవీయము	1	10
వసుచరిత్ర, సటీక	2		ఆంధ్రశబ్దచింతామణి, సటీక	0	6
ఆముక్తమాల్యద, సటీక	3		ఆంధ్రభాషాభూషణము	0	2
కృష్ణరాయవిజయము	0		ఆంధ్రభాషార్ణవము	0	12
వీరభద్రవిజయము	0		ఆంధ్రచంద్రాలోకము, సటీక	0	4
ప్రభావతీప్రద్యుమ్నము	0		ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు- టీకానుక్రమణికాసహితము	0	12
కళాపూర్ణోదయము	1				
రాఘవపాండవీయము సటీక	1		సులక్షణసారము, సటీక	0	
శృంగారనైషధము	0		వేమనపద్యములు, 1200	0	
హంసవిలాసము	0		డిటో ఇంగ్లీషుతర్జుమా	1	
కాశీఖండము	1	4	[illegible]	0	
నరసభూపాలీయము	0	8	[illegible]	0	
విజయవిలాసము	0	4	డిటో సటీక	1	
సారంగధరచరిత్ర	0	8	[illegible]పాఖ్యానము, సటీక	0	
బిల్హణీయము	0		డిటో [illegible], సటీక	0	
వైజయంతీవిలాసము	0		భద్రాద్రిరామశతకము	0	
రంగరాయచరిత్ర	0		సుమతిశతకము, సటీక	0	

ఇంకను అనేక సంస్కృతాంధ్రగ్రంథములు మాయొద్ద దొరకును.

శ్రీ

ప్రమీలార్జునీయము.



ఇది

బళ్లారిలోనుండిన డిస్ట్రిక్టు కోర్టువకీలు

"ఆంధ్రనాటక పితామహ" యను బిరుదువహించిన

ధర్మవరము - రామకృష్ణమాచార్యులచేత

రచియింపఁబడి

డి కె. కృష్ణమాచార్లు, వారిసహోదరులవల్ల ప్రకటింపబడియె.

మొదటి కూర్పు

చెన్నపురి:

యస్. మూర్తి అన్డ్ కంపెనీవారి

కపాలి ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె

1914

[క్రయము రూ 1-0-0]

"ఆంధ్రనాటక పితామహః" యనుబిఱుదువహించిన
ధర్మవరము. రామకృష్ణమాచార్యులవారిచే రచియింపబడిన
ఆంధ్రనాటక గ్రంధరత్నమాల.

1. చిత్రనళీయనాటకము.
2 విషాద సారంగధరనాటకము.
3. పాదుకాపట్టాభిషేకము.
4 సావిత్రి చిత్రాస్వము.
5. ప్రహ్లాదనాటకము
6. ప్రమీలార్జునీయనాటకము
7. పాంచాలీ స్వయంవరనాటకము
8. మోహినీరుక్మాంగద.
9. బృహన్నళినాటకము
10 ముక్తావళినాటకము
11. కుంభీనస (లేక) చంద్రహాసనాటకము
12. స్వప్నానిరుద్ధనాటకము, లేక ఉషాపరిణయము
13. వరూధినినాటకము
14. చిరకారినాటకము.
15. సుశీల జయపాలీయనాటకము.
16 అజామిళ (వచననాటకము)
17 యుధిష్ఠిర యువరాజ్యనాటకము
18 జోషినార.
19. సీతాస్వయంవరనాటకము.
20. ఘోషయాత్ర.
21. మదన విలాసనాటకము-
22 ఉన్మాదరామ ప్రేక్షణీకనాటకము.
23 ఉదసా కల్యాణము
24 రాజ్యాభిషేకము
25 సుగ్రీవ పట్టాభిషేకము.
26 విభీషణ పట్టాభిషేకము లేక లంకాదహనము.
27. గిరిజ కల్యాణము
28 హరిశ్చంద్రనాటకము

కనడ నాటకః

29 స్వప్నానిరుద్ధము లేక ఉషాక
30. ఉపేంద్రవిజయము లేక వావ

Works of Late Mr D. Krishnamacharlu "Andhra Nataka Pithamaha" Bellary.

1 Chitranaliya Natakam
2 Vishadha Sarangadhara
3. Paduka Pattabhishekam
4. Savithri Chitraswam
5. Prahlada Natakam.
6. Prameelarjunam
7 Panchali Swayamvaram
8 Mohini Rukmangada
9 Bruhannala
10 Mukthavali
11. Kumbhinasa or Chandrahasa
12. Swapna-anirudham or Oosha Parinayam.
13. Varudhini
14 Chirakari.
15. Susila jayapaliyam
16 Ajamila (A prose drama)
17. Yudhistra-Yuvarajyam
18 Roshinara
19 Seetha Swayamvaram
20 Ghosha-Yatra
21 Madana Vilasam
22. Oonnmadarama-Prekshanikam
23 Oodasa Kalyanam
24 Coronation drama or Rajyabhishekam
25 Sugriva Pattabhishekam
26 Vibhishana Pattabhishekam (or Lenka Dahan.
27 Girija Kalyanam
28 Harischandra

Canarese Dramas

29. Swapnanirudham or Ooshakalyanam
30. Oopendra Vijayam or Vamana Charitram.



In Memory of Late D. Sanjeeva Rao Pleader, Presented by Nephews

శ్రీ

ప్రమీలార్జునీయ నాటకము

ఆంధ్రనాటక పితామహుండన నెన్నికఁగన్న రామకృష్ణకవి రచితనాటకంబుల నిదివఱకు నైదుముద్రితంబులయ్యె. ఆంధ్రభాషాభిమానులకు వానియెడఁగలవిశ్వాసము దినదినంబునకుఁ బ్రవృద్ధమానమగుటఁగని యాకవి బంధుమిత్రవర్గములెల్లఁ బ్రమోదంబొందవె. ప్రమీలార్జునీయమననాటకము నేఁడుముద్రాశాలనుండి వెలువడుచున్నయది. దీనియెడఁగూడఁదొంటి పగిదిగౌరవంబొందునని నమ్మియున్నారము. అక్కవిచేరచియింపఁబడిన యితరనాటకములు గ్రమక్రమముగ వెలువడఁగలవు.

చెన్నపురి.
26-12-14

బుధజనవిధేయుఁడు,
ధ. శేషాచార్యుఁడు.

శ్రీ

ప్రమీలార్జునీయము.

ప్రస్తావన

శా॥ శ్రీవిఖ్యాతుఁడుపాండవేయమహదాంబాపి యెవ్వాఁడుమో।
దావిర్భూతిబృహన్నలాదులకుఁ గష్టాజ్ఞాతసంవత్సరం।
బేవిభ్రాంతియులేకయుండఁ దగమాయించెఁగృపాపూర్ణుఁడా।
దేవుండీవుతభక్తసంతతులకున్ దీర్ఘాయురారోగ్యముల్॥

ప్రథమాంకము-ప్రథమరంగము.

హస్తిపురి-ధర్మజునియిల్లు.

[ప్రవేశము: మృత్యుంజయుఁడు, శతరూపుఁడు నను
నిరువురు బ్రాహ్మణులు.]

మృత్యుం—శతరూపా! నీవేటికి రాజు నిట్లాడెదవు?

శత—నీమాట లింకఁజాలింపుము. సార్వభౌమ పదవికి వచ్చియున్నవాని కిట్టిదారిద్ర్యమా? ఏమేమో యిచ్చుఁగదాయని పేరాసతోవచ్చి యిట్లైతిమి. ఇంకేమనవలయు?

మృత్యుం—సార్వభౌమ పదవికి వచ్చినమాత్రముననే ధనమెక్కడనుండివచ్చును? ఉన్నంతలోఁ దగినమట్టుకు దానముచేసిపోయియున్నాఁడు

శత—మృత్యుంజయా! నీవిట్లాడిన నాకుఁగోపమువచ్చును. ఇన్నిదినములనుండి నిరంకుశప్రభుత్వము గలిగియున్న దుర్యోధనుని యైశ్వర్యమంతయు నేమాయెను? అది లేకుండిన, నెవ్వరినడిగిన రొక్కమివ్వరు? కాకున్న నెంతదండిగా నేకరించరాదు?. ముఖ్యము ధర్మరాజుఁడు లుబ్ధుఁడు. కాకున్న వచ్చినవారినందఱిని వేర్వేరుగాఁగాల్పక నొక్కచితిని దినములకొలఁదిఁ గాల్పఁజేయునా?

ప్రమీలార్జునీయము

మృత్యు—శతరూపా! నీ వా మహీవరుని నిక్కోటికిఁ దూలనాడెదవు? మహారణమున మృతిఁజెందిన యక్షౌహిణులకొలఁది సంఖ్యగలరాజవర్యులనొక్కరినొక్కరి దహింపఁ జేయుట సాధ్యమా? ఇదియు నొకతప్పా? దండుగలువట్టుటయు నప్పుగొనుటయు క్షేమరాజ్యమున కర్తవ్యములా? దుర్యోధనుఁడన్న ధనమంతయు వ్యయముచేసి యుద్ధమునకుఁబెట్టలేదా? ఈధర్మరాజు ననవలెనా?

శత—కానిమ్ము, నీ వారాజు నింతగాఁ బ్రశంసించెదవు. ఒక్కమాట- దీని కేముత్తర మిచ్చెదవు? కృష్ణుఁడు బావమఱఁదిగాఁడా? వాని నడిగిన నెంతధనమివ్వఁడు?

మృత్యు—అప్పుగా నేకదా? అట్లుఋణముచేయుట ధర్మముగాదు. అదిగో,. నకులుఁడును భీముఁడును వచ్చుచున్నారు

[ప్రవేశము: నకులుఁడు- భీముఁడు]

నకులు—బ్రాహ్మణోత్తములారా! మీరిందేలయున్నారు? సదస్యులందఱుఁ జేరి ధర్మజు నాశీర్వదించుచున్నారు.

శత—ఆసదస్సునుండియే వచ్చితిమి వేదఘోషకును, నాశీర్వాదములకును, వినయములకును, విజ్ఞాపనములకును, విన్నాణములకును, వివేకములకును దక్కువ లేదు, గాని విశేషదక్షిణలకే యభావము అందుకే మేమిందువచ్చితిమి.

నకుల—విప్రవతంసములారా! యుధిష్ఠిరుఁ డింతవఱకు విన్నవించెనే? యిప్పుడు నిర్ధనుఁడనైయున్నాఁడ ననియుఁ నీఋణము నచిరకాలముననే పాపికొనుచున్నాఁడ ననియు విన్నవింపఁడా? మీరలిగిన మాకేదిగతి? ఎట్లైనమన్నింపుఁడు

శత—శుష్కోపచారములు, శూన్యహస్తములు—వి

మృత్యుం—శతరూపా! నీకెంతిటియవివేకము? ఎంతటిదురాశ? ప్రభువా! వీనికి దక్షిణయందభిలాషయున్నట్టు దాక్షిణ్యమున-నభిలాషలేదు వినిమాటల్లుఁ బాటింపకుము.

భీముడు—నకులా! ఈబ్రాహ్మణులకేమిచ్చినను వీరికిఁ దృప్తిగలుగదు అటుతృప్తులైన వీరికి దారిద్ర్యమేల కలుగు?

[ప్రవేశము: చారుఁడు.]

చారుఁడు—భీమరాజన్యా! దేవరతల్లియగు కుంతిమాత వృషకేతుమున్నిడికొని యేడ్చుచుండి పెనుమూర్ఛంజెందియున్నది ధర్మజునితోడను నర్జునునితోడను విన్నవింపవారుపోవుచు మీకుఁదెలుపుమనిరి

భీముఁడు—ఏమి? ఏమి? నకులా! మనముపోవుదము.

(నిష్క్ర)

శ్రీ

ప్రమీలార్జునీయము

ప్రథమాఙ్కము-ద్వితీయరంగము.

[ప్రవేశము: కుంతి (మూర్ఛిల్లి) ధర్మజ-భీమ-అర్జున-
నకుల-సహదేవులు.]

ధర్మ—అమ్మా! ఎన్నఁడులేని భంగినీకిదియేల గలిగె? అయ్యో నీమోమున నిట్టిదైన్యము నిట్టిసంతాపము నెన్నఁడు నెఱుంగముకదా? ఏలయిట్లు దురపిల్లెదవు? నీవించుక మారుమాట పల్కకున్న మా ప్రాణములు నిలువవుకదా?

భీముఁడు—మాతా! ఇన్ని దినములుండిన మనసంకటములఁ బాపికొంటిమి. అరణ్యవాస దైన్యము నజ్ఞాతవాసకష్టమును సంగ్రామజయశంకయు నిరాయాసముగఁ గడఁజేరె. ఇదెనా చేత ధార్తరాష్ట్రశతముఁ జక్కాడితి ఇవియన్నియుఁ బరమసంతోష కారకములుగా నీమోము వికాసభావముఁ జెందింప వలసినది మాని, విలాపభావము నెట్లు చెందింపఁజాలెను?

అర్జు—అమ్మా! ఎన్ని సంకటములకైన నోర్చికొంటివి. మమ్ముఁబాసి యేకతముననుండుటకుఁ దాళుకొంటివి. మేమరణ్యములనుండఁ జూచుటకోర్చుకొంటివి. బంధునాశమునకుఁ బ్రియపౌత్ర నష్టమునకైనఁ దాళుకొంటివి ఇపుడీభంగి శోకింపనేమి కతము?

(అనుబంధము 1.)

కుంతి—తనూజులారా! నాకుఁగలపరితాప మింతయని చెప్పఁజాలను. అక్కటా! నేనెలమనియున్నదానను? ఏలనాహృదయమ్ము వ్రయ్యలుగాకున్నది? కుమారులారా! నేనేమని వచింతును?

అర్జు—అమ్మా! నివిట్లాడిన నేమేమి మనగలము? అయ్యో! పరితాప మనియెదవుగాక, కారణముదెలుపవే? యుద్ధమునఁజచ్చిన మనవారికై దుఃఖించెదవన్న నదియుంతె, యేఁ దుదముట్టి యిన్ని దినములాయెనే ఇప్పుడేల యీశోకము?

కుంతి—హా! హా! కర్ణా!

అర్జు—ఆలోకకంటకుఁడగు కర్ణుపై జ్ఞాపకముకల్గిగి వాఁడొనర్చిన పరిభవములఁదలఁచి యిట్లు వందురుచున్నదికాఁబోలు. అమ్మా! ఆదురాత్ముఁడగు కర్ణుకొఱకు వగచెదవా? వాఁడొనర్చిన దుష్కృత్యములఫలము వాఁడనుభవింపఁడా? నాచేతులార నామనసార నాసోదరులు కన్నులారఁజూడ వానినుక్కడంచితినే యింకేల యీపరితాపము?

కుంతి—హా! దైవమా!—పాపాత్మా! నీవుగదా యాలోకైకవీరు నధర్మయుద్ధమున నేలకుఁదెచ్చితివి?

అర్జు—హా! హా! ఇదేమిమాట? అమ్మరో! ఆయాసురబీజుని నీవేటికిఁ గరుణింపనెంచెదు? దురాత్ముఁడై పాంచాలి నాసభలోనట్లాడి మాకెల్లఁజెప్పరానిసంకటములు కలిగించి యొక్కరు నభిమన్యుకుమారు నిరాయుధు దుష్టసంగ్రామమున నుక్కడంచిన యాక్రూరాత్మునిపైనీకేలయిట్టిప్రీతికలిగె? వానిఁబొలియించినందుకు నీకొడుకులమైనఁ గాదందువే? వాఁడు నీకేనాటిచుట్టము? నీకొడుకులకంటె వాఁడునీకెక్కుడయ్యె?

కుంతి—హా! కర్ణా! హా! కర్ణా! (మూర్ఛిల్లును.)

అందఱు—అయ్యో! ఇదేమి విపరీతము?

ధర్మ—అనుజులారా! మనకెట్టిప్రాప్తి? మాతా! నీవు మమ్మెల్లలదుఃఖము పాలుచేసెదవు? నీసంతాపమునకుఁగారణము చెప్పెదవేని నెట్టిదుస్సాధ్యకార్యమునైనను సాధించి నీకుఁగీర్తిఁదెచ్చెదము. ఒండేని యేమిదె యరణ్యములకు మరలనేగెదము.

కుంతి—కుమారులారా! మీదుఃఖములకెల్ల నేను గారణభూతను. హృదయమున హాలాహలముదాఁచి దావాగ్ని నభివర్ధిల్లఁజేసియు వెలికిరానీయక కుల్లికుల్లికమలికమలి తపియించి తపయించి యిట్లైతి. ఇంకేలదాఁపవలయు? కుమారులారా! మీయితరజ్ఞాతులకుఁబోలె నాకర్ణునకుఁ దిలోదకములనిండు (ఏడ్చును.)

ధర్మ—ఏమీ? ఏమీ? అమ్మా! ఇదెట్టిమాటలాడితివి?

భీమ—అమ్మా! ఇట్టిభ్రాంతి నీకుఁ దగునా?

అర్జు—తల్లీ! నీమాట యభేద్యార్థముగ నున్నదికదా! ఆయంత్యజాతునికి మేమెవ్వరము తిలోదకములివ్వ?

కుంతి—కట్టా! వాఁడంత్యజన్ముఁడుగాఁ డగ్రజన్మవిభాసితుఁడు

అర్జు—అగ్రజన్ముఁడైన మేమేల వానికుదకము లీవలయు?

కుంతి—ఆ కర్ణుఁడు సూతపుత్రుఁడుగాఁడు సూర్యపుత్రుఁడు రాధేయుఁడుగాఁడు కౌంతేయుఁడు నాకుఁ జిన్ననాఁడు భాస్కరు ననుగ్రహంబునఁ గలిగియుండినాఁడు

అందఱు—హా! శ్రీహరీ! కర్ణా! (అందఱు మూర్ఛిల్లుదురు)

ధర్మ—(లేచి) అయ్యో! తల్లీ! ఈ నిప్పునిచెఱఁగున నెట్లుమూటగట్టియుంటివే? అక్కటా! ఆ కర్ణుఁడు మాయన్నయని యించుక తెలిసియుండెనా మేమీరాజ్యమేల యాశింపుచుంటిమి? ఈబంధునాశనమునకేల యీకొనుచుంటిమి? కౌంతేయులకు మాకు రాజ్యముండవలయునని కదా పోరితిమి? కౌంతేయుఁడొక్కఁడు సర్వసంపదల నను

భవించుచుండిన పేఁ యూఱడకుంటివే? అమ్మా! నీ వెంతఘాతుకివే? ఎంతకార్యముఁ జేసితివే? ఎంతసాహస మొనరించితివే? స్త్రీలనోటనింతనుండి యొకమాట నిలువ కుండఁబోవుఁగాక.

అర్జు—అయ్యో! నిర్భరము. ఈభీమాదుల మమ్మెల్ల నని నోర్చి పెట్టనికోట బలెదురొడ్డి ధనుసఖుఁడై పేర్చిన యావీరవరుఁడు కౌంతేయుఁడుకాకుండునా? కౌంతేయుఁడు గాకున్న నింతకీర్తియు నింతదానశౌండత్వముంగాంచునా? అయ్యో! నే భ్రాతృ ఘాతుకుఁడనైతిని పుత్రఘాతుకీ! నీకు మేమేల జనించితిమి?

కుంతి—పుత్రులారా! మించినపనికివగచి యేమిప్రయోజనము? కాలకర్మములన్నియు వానికిఁబ్రతికూలములైనందున జననమాదిగ మరణమువఱకు నిట్టిభంగి వానికిఁగలిగె. వానికై నేఁబరితపింపవలసివచ్చె. ఇప్పుడేమనుకొని యేమిప్రయోజనము? ఇదెవాని మాఱుగ వానితనూజు నీవృషకేతు—(వెనుకనున్న వృషకేతుముందరికిందెచ్చి) ఈ వృషకేతుఁ బాలింపుఁడు.

వృషకేతు—జనకులారా! మీరేల వగచెదరు?

అర్జు—కుమారా! పగసాధించి నీతండ్రినిఁ జంపిన దురాత్ములమనియు భ్రాతృఘాతుకుల మనియు మమ్ముఁదెగడనాడక క్షమించెదవా?

వృష—తండ్రియేమి! సుతుఁడేమి! తమ్ముఁడేమి! అన్నయేమి! ఉత్తమక్షత్రధర్మవిరాజిత మగు సంగ్రామమున మీరెట్లునిందార్హులు?

అర్జు—వీరశేఖరుఁడని జగములఁబ్రసిద్ధిగన్న యాకర్ణునకుజనించిన నకాగుణ మలవడి యుండుటెచ్చా?

[ప్రవేశము: సేవకుఁడు]

సేవక—యుధిష్ఠిరరాజన్యా! శ్రీవేదవ్యాసమునీంద్రుఁడు నిన్న మీతోఁజెప్పినవేళ యయినందునవచ్చి భవనమునఁగాచియున్నాఁడు.

అందఱు—హా! కర్ణా! హా! కర్ణా! (మూర్ఛిల్లుదురు.) (యవనికపడును)

శ్రీ

ప్రమీలార్జునీయము

ప్రథమాంకము-తృతీయరంగము.

అర్జునుని యిల్లు.

[ప్రవేశము: అర్జునుఁడు.]

అర్జు—అక్కటా! ఈవేదనమున కేనెట్లు తాళుదును? మాతల్లియే తన తనయునిపాలిటి మృత్యుదేవతయాయెఁగా? ఆ కర్ణునకుఁ గుంతీదేవిపోలిక యుంచుక యలవడియుండు టప్పుడప్పుడు తోఁచుచువచ్చె. ఎంతవైరముండినను, నొక్కొకసారి యామహాత్ముని యెడ యుద్ధరంగమునసైతము నాకు నిండుప్రేమయు నధికభక్తియుఁ గలుగుచుండు. దానికిఁ గారణమరయఁజాలక యూరక పరితపించుచువచ్చితి. అయ్యో! ఆ కర్ణుఁడు మాయన్నయగుట వ్యాసమునీంద్రుఁడును భీష్ముఁడును గృష్ణుఁడును నెఱింగియుండి రఁట. వీరిలో నొక్కరైన మాయెడ నక్కటికము గలవారు కారైరే! ఒక్కరైన నాకుఁ జెప్పరైరే! ఆ కర్ణుఁడును నీ రహస్యము నెఱుఁగునఁట ఎఱిఁగియు వీరశేఖరుఁడై దానిఁ దెలుపఁడాయెనఁట అక్కటా! ఎంతటి ధీరోదారుఁడు! అయ్యయో! అట్టి మహోదారుని రణరంగమున బలిపెట్టువఱకు నేనిద్రింపనని క్రూరవైరము సాధించితినే? అప్పుడు గాదిప్పుడు చంపుదునని యుత్సహించితినే? నానావిధ హీనాలాపములను గష్టదుష్టకృత్యములను మమ్ముబాధించి యవమానించి రాజ్యముఁ దొలఁగించి యరణ్యములకంచి వెతలఁ బెట్టించిన దుర్యోధనుపైనను, నాకులభూషణు నా మోహంపుఁ దనయు నభిమన్యుఁ జంపఁ గారణభూతుఁడగు సైంధవుపైనను, నేకవస్త్రను రజస్వలను నా మోహంపుటిల్లాలిని సభకీడ్చి తెచ్చి కట్టినపుట్టములూడిచిన క్రూరాత్ముండగు దుశ్శాసనుపైనను లేనిపగ, నాయగ్రజాతుపై, లోకవిఖ్యాతుపై, నలఘుబలోద్దీర్ణుపై, నుదారగుణపరిపూర్ణుపైఁ గర్ణుపై సాధించితినే? అక్కటకటా! ఈ మహామహుని పాదసేవాతత్పరములై యుండఁదగిన యీ చేతుల- నిపాపపుఁజేతుల—నా మహానుభావుని కంఠచ్ఛేదన మొనరించు పాడుబాణము నెట్లు ధరించితి? పూజ్యుఁడా! అన్నా! యని యా యతిలోకవీరుని బిలుచునోటఁ, గ్రూరకర్మా! చండాలా! యనియెట్లు పిలువ నోర్చితి? అయశోవిశాలుని చరణములనొత్తుకొనఁగల నాకన్నుల రూక్షభంగి నాతని నెట్లు చూచితి? అయ్యో! నిర్దయాస్వాంతుఁడనై యాపూతచరిత్రుఁ బరిమార్చితి.

అక్కటా! నేనేడఁబరిమార్చితి? ధనువున బాణమెక్కు వెట్టినమాత్రమున ముజ్జగముల వారిఁ గలగుండుపెట్టఁజాలు నాయతిరథశ్రేష్ఠుని నొక్కరుఁడనే నెదిరింపఁజాలు వాఁడా? కూలుపఁజాలువాఁడా? ఇంద్రవంచనమునఁగవచకుండలములు గోలుపోయి జామదగ్ని శాపమున దివ్యబాణములపై మదిదప్పి బ్రాహ్మణశాపమున రథముభూమి దిగఁబడి విరథుఁడై తనకుఁదానె చచ్చెఁగాక, నేనతని నిర్జించువాఁడనా? ఎదుట నిలుచువాఁడనా? అయ్యో! ఆ కర్ణుఁడు మాయన్నయని యించుకంత తెలిసియుండెనా యాదుర్యోధనునకు మేమందఱముదాసులమైయాయన్న పాదములఁ గొల్చుచుంటిమే! రాజ్యమాశించి యుండమే! బంధుద్వేషమును గురుబాంధవ మిత్రవధయును గాక యుండునే! పాపులకు మాకట్టి ప్రాప్తియెట్లులభించు? ఇంక దురితమును దుఃఖమును నందునరకమును లభింపనుండ నట్లేలగు? కృష్ణా! నీకు నింతటి ద్రోహబుద్ధి కలిగెనా? మఱఁదియని సఖుఁడని నన్నాదరించుచు సారథివై దైవమవై ననుఁబోషించుచుంటివే! ఈమాట నాకుఁజెప్పకుండుటకు నేనేమి ద్రోహముఁజేసితిని? ఇంతనాతోడనైనం జెప్పకపగవట్టి నిర్జింపఁజేసితివే? ఎవరిని? నిమరియొక్క మఱఁదినేగదా? ఏమేనయత్త పెద్దకొడుకునఁగదా? అతఁడు నీకేమివిషముపోసెను? అయ్యో! నేనూరకయా మహాత్ముని నేల తెగడనాడెదను? నాప్రాప్తియిట్లుండ నెవ్వరు తప్పింపఁజాలువారు?

అయ్యో! ద్రౌపదికైకదా యే మింతపగఁబూనితిమి! ఆద్రౌపది లేకున్న నింకొక ద్రౌపది కలిగియుండును. రాజ్యము కావలెననికదా యింత సాహసమొనరించితిమి! ఆరాజ్యముకాకున్న నింకొకరాజ్యము కలిగియుండును. ఇప్పుడట్టియన్న మాకెట్లుకలుగును! అయ్యో! ఆ యన్న మాకు లేఁడయ్యెనే! ఇంకమాకుఁగలుగఁడుగా! హా! కుంతీ! నీ వెంతటిదుష్కృత్యమున కోర్చితివి? ఎంతకార్యముఁజేసితివి? అయ్యయ్యో! ఈపాపమునేనింకెట్లుఁ బాపికొందు? ఎందుఁ జొత్తును? ఏదిదెఱవు? అశ్వమేధముఖముఁ జేసిన నిట్టిపాపములు నివర్తించునని వ్యాసమునీంద్రులు బోధించి మాయన్నచే భీష్ముని వలన ధర్మములు విన్నపిదప నుత్తరాయణమున నామఖోద్యోగముఁదలపెట్టించియున్నారు. అయ్యో! మాయన్న యనుచున్నాను. కర్ణుఁడుమాయన్న. ధర్మాత్మజుఁడన్నయని పిలుచునప్పుడంతయు నాకుఁగర్ణుఁడు జ్ఞాపకమునకు వచ్చునే! దాని నేనెట్లుమఱతును? అయ్యో! శతసహస్రాశ్వమేధ మొనరించినను నెన్నిపాపములు పోయినను నా మహేంద్రపదవియే యిచ్చినను మాయన్న మాకుఁగలుగఁడే!

హా! కర్ణా! కర్ణా! అగ్రజా! యుధిష్ఠిరపూర్వా! నీరూపము నాకుఁజూపరాదా? ఒండేనిఇప్పుడే యవతరించి యీక్రూరకర్ముని పితృఘాతుకుని సంహరింపరాదా? అయ్యో! ఇంక నే నీ భూమినుండను ఉండను. నాకుయజ్ఞమువలదు. యాగమువలదు. ఊరునువలదు అరణ్యమునువలదు. అమ్మయువలదు అన్నయువలదు. ఇప్పుడే యీ కర్ణువధించిన చోటికేగి చితి యమర్చుకొని దగ్ధుఁడనయ్యెద. లేదేని చరుపాతమొనర్చెద విషముద్రింగెద శూలమునఁగుమ్ముకొని ప్రాణములఁబాసెద. ఎట్టిదుర్మరణమునకైన నియ్యకొందును. ఈవేదనమున కోర్వఁజాల. అయ్యో! ఇచ్ఛామరణము సామర్థ్యముగల వారెట్టిపుణ్యాత్ములు? అట్టిపుణ్యము నాకు లేకున్నదే! హా! కర్ణా! కర్ణా! (మూర్ఛ).

శ్రీ

ప్రమీలార్జునీయము



ప్రథమాఙ్కము—తురీయరంగము.

వీధి.

[ప్రవేశము: శతరూపుఁడు, మృత్యుంజయుఁడు.]

శత—మృత్యుంజయా! ఈ యజ్ఞమునకైనను మనకు దక్షిణబహుళముగాఁ గలుగునని నిశ్చయమా?

మృత్యుం—అందుకు సందేహములేదు. కావలసినంత చిక్కును.

శత—ఈకొన్ని మాసములలో నాడులేని ధనమెక్కడ నుండి వచ్చెను?

మృత్యు—శతరూపా! మరుత్తనురాజు పూర్వము యజ్ఞముచేసినకాలమున బ్రాహ్మణుల కలవికాని ధనము దానముచేసి యుండ వారి కాధనమత్యధికమైన కారణమున, దానియందుఁ గావలసినభాగము వారుతీసికొని మిగిలినదాని నొక్కయెడఁజేర్చి పెట్టి యేకవాక్యతతో నీధనమెవ్వరికిఁజిక్కిన వారిదేయగుఁ గాకయని చెప్పియుండిరని వ్యాసులు ధర్మరాజుతోఁ జెప్పి దానిఁజూపించి తీసికొనునట్లు చేసియున్నాఁడని మనము వినలేదా?

శత—అయ్యో! ఈయశ్వమేధమునకుఁజిక్కిన ద్రవ్యమునాఁడే జ్ఞాతిమేధమునకుఁజిక్కియుండరాదా? అట్లయిన మనకు రెట్టింపగుచుండెనే?

[ప్రవేశము: ద్రావిడబ్రాహ్మణుఁడు.]

ఇటఁడెవ్వఁడో బ్రాహ్మణుఁడు వచ్చుచున్నాఁడు. ద్రావిడప్రాణాయామము గారూ! నమస్కారము.

ద్రావిడ—ఏమిచేయుచున్నారయ్యా యిక్కడ? అయ్యో! ఆకలిచే సగమయితిని.

శత—సగమైయిట్లున్నావా? ఇంకఁ బూర్ణముగానుండిన నెట్లుంటివో?

మృత్యుం—అయ్యో! బ్రాహ్మణా! ఈరాజ్యమున నిది యేమాకలియనుచున్నావు? ఇప్పుడు జరుగుచున్న సందర్భమేమి? నీవాడులేమి;

ద్రావి—ఏమిసంరంభము? ఏమిసంరంభము?

శత—బ్రాహ్మణా! ఏమియజ్ఞము జరుగుచున్నది! ఎంతదక్షిణలిచ్చుచున్నారు! దక్షిణ వాసనగుఱుతింపనేరని బ్రాహ్మణుఁడ వెక్కడిబ్రాహ్మణుఁడవు?

మృత్యుం—దక్షిణవాసిన యేమితెలియును? పులిహోరవాసనయైనఁ బట్టఁగలఁడేమో.

ద్రావిడ—నన్నేలహాస్యముచేసెదరు? సంగతియేమి?

(లోపల భేరీధ్వానము.)

మృత్యుం—అదిగో భేరిమ్రోయుచున్నది వినుము ధర్మజుఁ డశ్వమేధ కంకణబద్ధుఁడై యున్నాఁడు. ఇప్పుడు హయపూజ జరుగుచున్నది పోదమురండు

(నిష్క్ర)

శ్రీ

ప్రమీలార్జునీయము



ప్రథమాఙ్కము-పంచమరంగము.

యజ్ఞవాటము.

[ప్రవేశము-ధర్మజ భీమార్జున నకుల సహదేవులు-(హయముఁ బూజింపుచు) వ్యాసుఁడు-బ్రాహ్మణులు.]

వ్యాసుఁడు—(హయపూజనిలిపి) యుధిష్ఠిరా! ఈ హయము ఫాలపట్టిక సిద్ధమయి యున్నదా?

ధర్మ—అర్జునా! అది యెందున్నది?

అర్జు—అదిగో సిద్ధమైనది

వ్యాస—అందేమి వ్రాయఁబడి యున్నది?

అర్జు—(చదువును.)

శా॥ శాంతిశ్రీనిధివాజిమేధ హయము త్సాహంబున న్వీరసూ।
కుంతీ సంభవుఁడంపె, వెంట నిటలాక్షుం గెల్చి శ్రీమించు దు।
ర్దాంతుండర్జునుఁ డేగుదెంచె వడిశూర ప్రక్రమ ధ్ధీరతా।
స్వాంతుల్ధారుణినుందు రేసిముద మొప్పన్వాహముక్ బట్టుఁడీ

వ్యాస—మిక్కిలి చక్కఁగానున్నది. అర్జునుఁడంగరక్షుగాఁ బోవుట మిక్కిలి మేలు. అర్జునునకు సహాయు లెవరు?

అర్జు—ప్రద్యుమ్నుఁడు-మేఘనాదుఁడు-వృషకేతుఁడు-సాంబుఁడు-సారణుఁడు సహాయులుగా నా నుద్దేశింపఁబడినది.

వ్యాస—మిక్కిలి మేలు ఇంక హోమమునకుఁ బ్రారంభము చేయుంతము

(నిష్క్రమింతురు.)

శ్రీ

ప్రమీలార్జునీయము.



ద్వితీయాఙ్కము-ప్రథమరంగము.

స్త్రీమండలరాణియగు ప్రమీలాపురి సుందరితోఁట.

[ప్రవేశము-కాదంబిని, చారుమతి, కనకలత, మంజువాణి, మాలతి, మలయవతి, మంజరి.]

అందఱు—— (అనుబంధము 2.)

మాలతి——చెలులారా! చూచితిరా! యీ వనమెంత రమణీయముగా నున్నది!

మంజరి——ఈ చీఁకటి మ్రాఁకులఁగంటివే? దీనినీడనున్న జగమే చీఁకటిగాఁ దోఁచును.

కనక——ఆహా! ఈ సరోవరమెంత మనోహరముగానున్నది చూఁడుఁడు!

కాదంబి——ఈ సరసినున్న కమలముల గంటిరే? ఎట్టివికాసభావము గాంచియున్నవి!

మలయ——ఉన్నవికాని నీవుమాత్రము వీనిఁగన్నెత్తి చూచిన నవి ముకుళభావముఁ జెందఁ గలవు

మంజు——మలయవతీ! ఇట్లేలంటివి? మనకాదంబిని కన్నులంత దృష్టి దోషము గలవియా?

మలయ——దానికన్నులకు దృష్టిదోషములేదుగాని నీకుమాత్రము బుద్ధిదోషము.

మంజు——అదేమి, యిట్లాడెదవు? నాకు బుద్ధిదోషమా లేక నీకు వాక్యదోషమా?

కనక——ఇట్లేల మాటలాడెదవే? మంజువాణీ! మన కాదంబిని వీక్షించిన నిందలి కమలములు ముకుళిత భావముఁ జెందునని మలయవతియన్న మాటకు భావమెఱయ లేవైతివా?

మంజు——మలయవతీ! నను క్షమింపుము ఇపుడర్థము తెలిసె.

మలయ——తెలిసెనా? మంచి మేధావినివి

మంజరి——అది యట్లుండనీ. ఈగండు మీలఁగంటివే? ఎట్లులికి యులికి యెగిరి యెగిరి పడుచున్నవి!

మలయ——ఈ. కమలములు త్రొక్కఁబడునో మేము త్రొక్కఁబడుదుమో యని పేరాసఁ బోరాడుచున్నవి.

మంజువా——నీమాట లించుకైన నాకుఁ దెలియవు. కమలములకు మీలకు నేమిస్పర్ధ ?

మలయ——కొంచెము కన్నులు తెఱచి చూడుము, తెలియును.

చారు——చెలియలారా! చల్లగనున్నది. ఇందింత కూరుచుందము.

(అనుబంధము 3.)

సఖీమణులారా! ఇపుడే మన మంబు ఖేలన మొనర్తమా ?

మలయ——మీకుఁ బ్రొద్దుపోవదో ? ఆ పూఁబొదరిండ్ల నింత క్రీడించి పిదప స్నానము సేయుదము. పోదము.

(ప్రక్కకుఁబోవ.)

[ప్రవేశము-హయముతో హయపాలకులు.]

(అనుబంధము 4.)

స్త్రీలు——

(అనుబంధము 5.)

కనక——మిత్రులారా! ఇది యజ్ఞాశ్వమైన మంచి సొగసాయె. మనము దీనింబట్టి మన ప్రమీలా రాణికిఁ గానుకగా నిత్తము

అందఱు——(అశ్వమును బట్టుదురు.)

మేఘు——(స్వ) ఔరా! ఈ స్త్రీలెంత సుందరులుగానున్నారు ? వీరితో మాటలాడ వలెనన్న బెగడు కలుగుచున్నది అయినను దగినభంగి సుద్బోధించెదను. (ప్ర) నారీమతల్లులారా! మీరేడ యీ యజ్ఞాశ్వమేధ ? పట్టినంతనె యూరక పోదు సుఁడీ.

కనక——పట్టినపిదపఁ బోవనెల్లు పోవును ? సఖులారా! దీని లలాటమున నేమో పట్టిక యున్నది దానిఁ గైకొని చదువుదము

మలయ——(పద్యము చదువును)

కనక——ఔరా ? "వీరమాకుంతీ" యఁట లోకమునఁ గుంతియొక్కరితయే వీరమాత యని యీ ధర్మజుఁడెంచెఁగాఁబోలు! చూచెము

మేఘు——వనితామణులారా! ఇదేమి పిన్నాటలని యెంచితిరా ? యజ్ఞముచేయనున్న ధర్మజుఁడును వెంటవచ్చియున్న యర్జునుఁడును నెవరని యెంచితిరి ?

కనక——ఓహో! "ధర్మజుఁడెవ్వరా" ? తనయాలిని పగతురుపట్టి సభలోఁ బట్టము లొలుపఁ జూడఁజాలక తలవంచుకొనియుండి యదేపట్టుగా నెత్తిపై బట్టవేసికొని పండ్రెండేండ్లరణ్యమునఁ బడియుండిన ధర్మజు నీవెయెఱుఁగుదువో ?

మలయ——అర్జునుని మేమెఱుఁగుదుము

కాదంబి——మలయవతీ! ఎవ్వఁడే యాయర్జునుఁడు ?

మలయ—ఉండలేదేమే, యదియుఁగాక యిదియుఁగాక విరాటపురిలో గాజులుఁ గంచుక ముందొడిగించుకొని యాడువాండ్రకు విద్యచెప్పుచుండిన పేడి? అతఁడే కదే మయ్యా మీయర్జునుఁడు?

మేఘ—సతులారా! మీరు సతులవుట నే మన్నను జెల్లెఁగాక, రెుుండైన—

మలయ—ఏమిచేయుచుంటివి?

కనక—మలయవతీ! అది యడుగవలెనా? సతులవుటచే నింత ధైర్యముగ నిలిచినాఁడు కాకున్న—

మేఘ—ఇంకూరకుండుఁడు మీకు బుద్ధి చెప్పెద

మలయ—నీ కాలికిఁ జెప్పుకొనుము.

హాయ— (అనుబంధము 6.)

మేఘ—భటులారా! యీకలహము మనకువలదు ఈయబలలతో యుద్ధమాడితిమని చెప్పుకొన్న సిగ్గుకాదా? తొలుత మనమాయర్జునునితో నివృత్తాంతము వివరించి యతఁడు బోధించిన భంగి జరుపుదము. వనితలారా! అయిన మీరీ యశ్వమును విడువరు?

కనక—మాయిష్టము.

మేఘ—మీకిట్టిసరసము తగదనియు మీకీహయముఁబట్టఁదగదనియుఁ జెప్పుచున్నాను.

కనక—కావున నవశ్యముపట్టెదము.

మేఘ—అయినఁబట్టుకొనిపొండు

మలయ—మేము పట్టుకొనిపోవము

మేఘ—(స్వ) వీరురాక్షసులుగా నున్నారు.

మలయ—నీవు రాక్షసుని కొడుకవుగావా?

మేఘ—మీతో నేటి సంభాషణము?

మలయ—వలదు. హయపాలకుల నిష్క్రమము.)

చారు—సఖులారా! ఇది కడురుదుకుఁదినము. మీకుఁ దెలివిచాలదు ఊరకీహయమును విడిచి మనదారిఁబోవుదము

కనక—చారుమతీ! నీకేమితెగులు కలిగెను? ఇట్టిచేతఁగాని మగమాటలాడెదవు?

చారు—కనకలతా! నీకు వివేకముచాలదు కాలుదువ్వి మనమీకలహమునకేల పోవలయు?

మలయ—చారుమతీ! నీగుణమే యిట్లా? లేక, యారాక్షసునిఁ జూచి యేమైన మోహించితివా?

అందఱు—(నవ్వెదురు)

మలయ—కాదంబినీ! మనమెల్లర మీచారుమతిని నీ యశ్వముపై నెక్కించుకొని పోవుదమా వాళ్యాళికి

చారు—ఇంకఁజాలు మీసరసములు (నిష్క్ర.)

అందఱు—(నవ్వి నిష్క్రమింతురు.)

శ్రీ

ప్రమీలార్జునీయము

ద్వితీయాంకము-ద్వితీయరంగము.

వీధి

[ప్రవేశము: సుయోగుఁడను రాయబారి.]

సుయో.—అహా! ఏమియీయాశ్చర్యము! ఈరాష్ట్రమున మగరూపుగల పురుషుఁడైనఁగాన రాదు. స్త్రీలన్ననో యొక్కరిఁజూచినకంట మఱొక్కరిఁ జూడఁగూడకుండ నున్నారు. ఆవిలాసము లేమి! ఆకులుకు లేమి! ఆబెళుకు లేమి! వర్ణింపశక్యముగాదు.

(అనుబంధము. 7)

మగవాఁడన్న నించుకైన భేదములేక చూచెదరు. చూచితిరా! మొట్టమొదటిది నవ్వు, రెండవది కనుసైగ, మూఁడువది యొయ్యారము, నాలవదియేమో. వీరి యెదుట మగవాఁడే సతిఁబోలె సిగ్గరియైనటింపవలయుఁగాక వీరికించుకైన సిగ్గుగదురదు. ఇట్టి విపరీతములుండునా! నే నీ వీధినివచ్చుచుండ నొక్కవనితయింటివెలితిన్నెపైఁగూర్చుండియుండఁజూచి యచ్చెరువందితి. సర్వాభరణభూషితయై పుడమికి దిగిన యప్సరోయువతి వోలెనలరారె. కొంచెము నిలిచిచూతుఁగదా దానియజమానురాలి యాజ్ఞచే నది కసవూడ్చుటఁగాంచి కసవుదానిగ నని యెఱిగితి. మాయురే! ఏమివైభవ మీపురివారిది! ప్రమీలా రాణియొద్దకు రాయబారమునకై పార్థుఁడు నన్నంపియున్నాఁడు. ఆరాణి యెట్లున్నదో! అదెంత సుందరముగానున్నదో! నాపుణ్యమే పుణ్యము. ఇట్టియప్సరసల దాసీజనములుగా నొసర్పఁగలిగిన యీపురివారికెల్ల నేలికయగు నాజగన్మోహినిఁ జూచుపుణ్యమెన్నఁడెట్టివారికి లభింపఁగలదు? అదియంతయునుండనీ. నన్నాయర్జునుఁడు పంపినపని నేనొర్పఁగలనా! ఊరుచూచినంతనే భ్రాంతిగలిగె ఊరి కాంతామణులఁజూచినంతనే తిచ్చపాటుగలిగె. వారి నవ్వుల్జూచినంతనే మతి విభ్రమముగలిగె. ఏమేమో తోఁచుచున్నది ఇట్టివాఁడ నేనీసందేశకృత్యము నెఱవేర్పఁగలనా? ఇజిగ్గో! ఎవ్వతెయో యొక నారీమణి యెడకే వచ్చుచున్నట్లున్నది. ఇది సమీపమునకువచ్చి నన్నుమాటలాడించెనా దానిదాసుఁడనై దానివెంటనే పోయెదఁగాక, నాకార్యము ముగింపఁజాలను. కావునఁ బరుగెత్తిపోయెదను

(నిష్క్ర.)

శ్రీ

ప్రమీలార్జునీయము.

ద్వితీయాంకము-తృతీయరంగము.

ప్రమీలయొక్క సభ.

[ప్రవేశము: ప్రమీల (సింహాసనమున) కాదంబిని, కనకలత, చారుమతి, మలయవతి, మాలతి, మంజువాణి.]

అందఱు— (అనుబంధము 8.)

ప్రమీల—సంగతులన్నియుఁ దెలిసెఁగదా? తెలిసియో తెలియకయో మనవారశ్వబంధన మొనర్చిరి. ఇప్పుడొనరింపవలసిన కార్యమునకై మనమాలోచింపవలసియున్నది. మీరెల్లరు ధీమతులు. ఈవిషయమున యుక్తాయుక్తములు తారతమ్యములు పరిశీలించి మీమీ యభిప్రాయముల నెఱింగింపవలయు. కాదంబిని! నీ యభిప్రాయమేమి?

కాదం—మహారాణీ! నాయభిప్రాయమేమని యడుగవలెనా? సర్వవిషయములు కరతలామలకముభంగి నెఱింగి యెట్టి దురూహవిషయములనయినను మంత్రాలోచన మొనరించి కార్యసాధకముఁ బడయఁగల నీకుఁ దెలియనివిషయమేమున్నది? అయినను మా యభిప్రాయము నడుగుట మాపై నీకుఁగల ప్రేమను దెలియఁజేయుఁగావున మహాభాగ్యమని విన్నవించుచున్నాను. ఇప్పుడు మనమింత యాలోచన చేయవలసినకార్యమేమే నాకుఁదోఁచదు. మందబుద్ధులగుపురుషులు మనల నబలాజనమనియెదరు మనబుద్ధి ప్రళయాంతికమనియుఁ గల్పించుకొనియున్నారు. అవి యెట్టివో గల్లఁజేయను నేడు తఱి యొదవినది. అబలాజనమవుట పురుషుల ననవలయునో లేక తరుణుల ననవలయునో. లోకము వారందఱు నేడే యెఱిఁగెదరుగాక. ధర్మజుఁడు వీరసూకుంతీ సంభవుఁడఁట. అర్జునుఁడు నిటలాక్షునిఁ గెల్చిన శూరుఁడఁట. వీరిసామర్థ్యములు పరీక్షించుటకుఁ దఱియొదవినది. ఆకుంతి యెంతచల్లని కడుపుగలదియో నేడే పరీక్షించెదము. మరి యెవ్వరెట్లాడినను నాకు మాత్రము సెలవిచ్చిన నేనొకరె సహాయ మపే

క్షింపక యాపార్థు ననికిని నంతటయు నణుమాడి వాని నేలకుఁదెచ్చి నీకు దాసునిఁగాఁ జేసెద నాయట్టి సుభటశ్రేష్ఠులు వేనవేలు నీకలవడియుండ యోచింప నేలవలయు? యుద్ధమే కర్తవ్యము. ఇదియే నాయభిప్రాయము.

ప్రమీల—కాదంబినీ! నీమాట లుత్సాహ జనకములై, యభిప్రాయము ధీరమై యొప్పారెడు. కనకలతా! నీతాత్పర్యమేమి?

కనక—దేవీ! విజ్ఞాపనము. దిగంతములనెల్ల నీధురీణత వలని కీర్తి నిండియుండ నారుద్రుఁడైన నీయెదుట నిలిచి పోరాడఁగలఁడా? తరుణులకట్టి స్వాతంత్ర్యము నీవ్వఁజనదు, వారికట్టి విద్యలను నేర్పఁ జనదు, వారినెల్లపుడు నేలఁబెట్టి కాలరాఁచవలయును, వారట్టిశక్తి కలిగియుండినను బురుషులకంటె మిక్కిలి హీనసత్వులను నట్టి యభిప్రాయములుగల మగపందులకు సిగ్గొదవునట్లు సమధికశక్తి సముపేతవై జగత్త్రయ విఖ్యాతవై రాజ్యమేలుచున్న నారాయణివి కావా నీవు? అట్టి నీవు మమ్మెల్ల నభిప్రాయములేల యడుగవలయు? అయినను నడిగిన ప్రశ్నకు నుత్తర మివ్వకుండుట సేవక ధర్మమునకు విరుద్ధము కావున వచించెదను. నీదాసి సేనొక్కతెయే చాలుదు నా యర్జును నోటుపఱుప. ఈ కాదంబినియు నట్టిదయగు. మాకంటె బలిష్ఠు లగువా రసంఖ్యేయభటవరిష్ఠులు నీకుఁగలరు. అట్లుండ నాపార్థునికై యేల చింతింపవలయు? తురంగమును బట్టితిమి. దురమునకుఁ దొడఁదట్టితిమి. ఇంక వెనుకదీయఁ బోలునా? పార్థుఁడుకా దానారాయణుఁడు వచ్చినను భీతిల్లువారెవరు? ఆ పార్థుఁడు మాపై ననికి వెడల వలయునన్న వానిసతి మంగళసూత్రము మిక్కిలి గట్టిగ నుండవలయుఁగదా? మహారాష్ట్ర సింధుమాళవాది దేశములనేలు దొరలందఱు ఘనతో నెన్నిమాఱులు సంగ్రామము చేయరైరి? వారలొకప్పుడైనఁ దలలెత్తుకొని వెనుకకుఁ బోవఁజాలిరే? ఈ నరుఁడు గిరుఁడు వారికంటె నెందున నెక్కుఁడగువాఁడు?

మ॥ జ్వలనాకుంఠిత లోకభీకర విధాజద్భూరిదావానలుఁ ।
శలభాళుల్బి జపక్షమారుతములన్ జల్లార్ప నేతెంచు ॥౦ ।
గిలసద్విక్రమరేఖమించిన మము న్గెల్వంగ, నీయర్జునా ।
దులు పైవచ్చిరి, తామెకాల్వఁబడరో, దుర్వారయుద్ధంబునన్॥

కావున నే నీకాఁగంబిన యభిప్రాయమును నేకీభవించెది.

ప్రమీల—కనకలతా! నియుక్తులు సారగర్భదాయకములు, మిక్కిలియొప్పినను చారుమతీ! నీయభిప్రాయమేమి?

చారు—మహారాణీ! ధీరలభంగి వీరువాక్రుచ్చిన పలుకులు మిక్కిలి యొప్పునని యిందున్న యిందఱు శిరఃకంపమొనర్చి ప్రశంసించుచుండఁగా నాయభిప్రాయము చెప్పుటకు నాకే శంకకు కలుగుచున్నది. అయినను మనఃపూర్వకముగ నొక్క

రొక్కరి యాశయము నాసతో క్షినఁగోరి దేవి ప్రశ్న మొనర్చినందున మనోగతాభిప్రాయమును నిశ్శంకముగా నొక్కరిట్లందురని భీతిల్లక చెప్పుటయే ధర్మమగు. కావున కొంకుమాని పచించెద. నే నీవిషయమున నింతకు మును పే దీర్ఘాలోచన మొనరించి యున్నాను. నాకుఁజూడ నీ యుద్ధము సమంజస మని తోఁచు చున్నది. తత్కాలమునఁ బ్రభవించిన ధీరగుణోత్సాహమున పలసినంత మాటలాడ వచ్చుఁగాక, తారతమ్యముల గుఱుతించి యుక్తాయుక్తములఁ బరిశీలించి జయాపజయముల నూహించి పచింపవలెనన్న నించుకయోచనవలయు. ఆయోచనమాని యూరక నోటికి వచ్చినట్టు మాటలాడుట మొఱకుఁదనమగు. తొలుతఁదారతమ్యముల యోచింతము. యజ్ఞమొనర్చువాఁడు దేశదేశరాజ కోటీర మణివిభోద్దీపిత చరణయుగళుండగు ధర్మాత్మజుండు. అతనిప్రాభవము మనము వినమా? ఆ దుర్యోధనుఁడు నూదిమొన యంతేని రాజ్యభాగ మాతనికియ్యనని యేకాదశాక్షౌహిణీసేనాసమే పేతుఁడై యాత్రనితో సమరమున కుద్యమించె. పదునెనిమిది దినములలో వాఁడును వానిసేనయు వానిబంధువులు మిత్రులు నెందుఁగానఁబడిరి? మన మెఱుఁగమా? అట్టివానితో మనము కారణములేని వైరము పూనుట లగ్గగునా? అదియుండనీ. వచ్చిన వానినింత విచారింతము వాఁడన్ననో రుద్రుతో నెక్కటి పోరునవారితీతి పాశుపత లాభముఁబొందినాఁడు. అమరేంద్రుఁ నర్ధాసనమున కర్హుఁ డనిపించుకొని కాలకేయనివాతకవచుల నొక్కరుఁడ పరిమార్చి దివ్యకిరీటమును దివ్యశంఖమునుఁబడసినాఁడు. ఒకయుత్తరుఁడు తనకు సారథిగాఁ గౌరవబలము నంతయు నొక్కనాఁడ నేలకుఁ దెచ్చినాఁడు. మనుజులకే కా దాయనిమిషులకైనఁ బోర జయింపఁజాలనివాఁడు అట్టివానితోఁడ మనము సంగ్రామమొనరింపమనకు జయముసిద్ధించునా? కావునఁదారతమ్యభంగియిట్టిది. యుక్తాయుక్తముల నెన్ని చూడనిప్పుడు మనము పట్టినహయము నట్టేవిడిచి దానితోఁడఁ గూడఁ గానుకలుసమర్పించి యాయర్జునుతో సంధియొనర్చుట పరమభావ్యము. ఇదియే నా యభిప్రాయము.

కం॥ నయరీతి నర్జునున కా।
హయరాజము కానుకలును నర్పించుచు సం।
ధి యొనర్చుటయే తగు ని।
ర్భయమ్ముగ ననిసేయుటది యపాయము దేవీ॥

ప్రమీల—చారుమతీ! నీ యభిప్రాయము నిరపాయము. మిగిలినవారేమి చెప్పెదరో విచారించిచూచెద. మలయవతీ! నీయభిప్రాయ మేమి?

మలయ—దేవీ! నాకుఁజూడ నీచారుమతి మాటలజాడ యుక్తమనిదోఁచదు. ఇవి రణభీరువుల వచనములు. ధర్మజుని నాయర్జునుని నీ చారుమతిపందివోలెఁ బ్రశంసించి వారికి భీతిల్లినమాటలాడె. అనికి నిలిచిన నాయర్జునుఁడుకాఁ డా భిదురపాణియేవచ్చి నిలిచినను సుర్కాసురదురాసద భగాధర శిరాసనుఁడే యాముఠాంతకపరాంబకుఁడే

వచ్చి నిలిచినను మనము వెనుదీయుదుమా? అంతభీరువులగుటకు మనమేమి మగవాండ్రమా? ఏమి యీమాటలవలనఁ బ్రయోజనము? సంగ్రామభీమత్వంబునఁ బరిపంథిస్తోమ గ్రామంబుల నిర్ధూమధామంబులఁ జేయఁజాలమా? నాకొక్కతెకాజ్ఞయిడుము. ఆ యర్జునుఁడొక్కటి పోరున రుద్రుఁగోల్పడఁజేసెననెఁగదా! నేనెక్కటిపోరున వీనినెట్లుచేసెదనో నీవచూచెదవుగాక. కాలకేయ నివాతకవచులనొక్కరుఁడె సమయించెనన్న ఖ్యాతి యీయర్జునునకుఁ గలదు కౌరవసేననంతయు నొక్కరుఁడెనుఱుమాడెనన్న విఖ్యాతియుఁ గలదు ఏరుద్రుజయించినను, నేకేయునేకవచుఁ జక్కాడినను నేనేనఁగోల్పుచ్చినను మలయవతిని జయించుట యసాధ్య మనిపించెదను.

శా॥ ఆకామారినిఁబోరఁ గెల్చినను దేవారాతులన్ గూల్చినన్।
ఆకౌరవ్యులనెల్లఁ జీల్చినను నాకాధీశు మెప్పించినన్ ।
ఈకాంతామణులన్ జయింపనగునే యెందేనియున్ ఖ్యాతి నేఁ।
జేకూరంగ రచించెదన్ గలనిలోఁజీకాకు గావించెదన్ ॥

నాఖ్యాతి జగముల నించెదను. ఇంకే మభిప్రాయమియ్యఁ గలను ?

ప్రమీలా—మాలతీ! నీవేమందువు?

మాలతి—రాణీ! ఈకాదంబినీ కనకలతామలయవతుల మాటలను నీ చారుమతిమాటయును నాకు రుచికరముగాఁ గనుపట్టదు. యుద్ధమున వాఁడెక్కువ నేనెక్కువయని విరుమాటలాడెదరు గాక ముఖ్యాంశముల వీరుగుర్తింపరైరి. ఈయర్జునునితోనైనను మఱియెవ్వరితోనైనను మనకు యుద్ధమేల కావలయు? సానవెట్టి చికిలిఁదేల్చిన కుసుమశరాసనుని నారాచ సముదయమో యను భంగిరాజిల్లు మా యెదుట యుద్ధమున కని నిలిచినవారికి ధనువుపైఁ జేయిపోవునా? బాణములపై దృష్టిగలుగునా? యుద్ధమునకు మదిపుట్టునా? మము వీక్షించిన మాత్రమున "దాసోహ"మ్మని కాళ్ళఁబడరా? ఇంక యుదమేటికి సంధియేటికి?

చ॥ ప్రకటకటాక్షమాత్రమున బల్విడిలోకములెల్ల గెల్చు బ।
ల్చికిలియొసంగనూఱి మొనఁజేసిన సానమెఱుంగుపంచసా।
యకుని శరంబులోయన నయారె వెలుంగ మెమ్మకు యుద్ధమే।
టికి మఱిసంధియేటికిఁ దటిత్కనదంగములన్జయింపమే॥

ప్రమీలా—(నవ్వి) మాలతీ! నీయుక్తి కడుమనోహరము నవింతకుఁ బాల్గొనవు మంజరీ నీతాత్పర్యమేమి ?

మంజరి—దేవీ! మన హా యశ్వమేధ హయమునుబట్టిన దెందుకు? వినోదమునకా? విరసమునకా? ఎట్లు పట్టినను మనమేమియు నౌనత్పకయే యా కౌంతేయులకుఁ గార్య

వైఫల్యముగలిగించి పరిహసింపవచ్చును. ఈయర్జునుఁడు గాడు. ఆవిశ్వేశ్వరుఁడు వచ్చి నను బంద్రెండేండ్లు ముట్టడివేసినను సాధింపఁగూడని కోట సంపద మనకుఁగలదు. మనమూరక యీహయమునెక్కి విధిఁదిరుగాడు మందము. అర్జునాదులందఱు వెలుపల నఱచియఱచి వారేకాల ధర్మము నొందుదురు. ధర్మజుని యశ్వమేధమును నిరంతరాయముగా ససాఫల్యముగా నెఱవేఱఁగలదుగాక, మనకేమి యుద్ధమువలదు. మనము వెలికైనఁ బోవలదు.

ప్రమీల——మంజువాణీ! యింక నీయుదంతమేమి!

మంజు——నాయుదంతమేమున్నది? ఇందతికంటె నే నెక్కువ చెప్పఁగలదాననా? ఈచారుమతి మాటకొంచెమైనను రుచికరముగా లేదని తోఁచుచున్నదిగాని దానియందును గొంచెము సొగసుకలదు. సంధిచేయుమనుచున్నది సంధివలనఁ గొంచెము మేలును గొంచెముకీడును గలదు. మిగిలిన వారన్నను యుద్ధమే ప్రశస్తమనిరి. అదియు మంచిదేకాని దాని యందును గీడులేకపోలేదు సంధియును యుద్ధమును రెండు నొనర్చినమేలని నాకుఁ దోఁచుచున్నది అయిననొక్కటి మాత్రము సంశయము. మొదట యుద్ధము కావలెనా సంధికావలెనా యనునది. యుద్ధము పిదపజరుగఁదగిన సంధి మేలు సంధి పిదప జరుగఁదగిన యుద్ధము మేలు అదికొన్ని విషయములమేలు. ఇది కొన్ని విషయములమేలు మీకేది యొనర్చినమేలని తోఁచిన దాని నొనర్చుదును. ఇది నా

తే॥ గీ॥ చాలమేలును గీడునుసంధి దెచ్చు।
మేలుకీడును గలిగెడు నాలమునను।
సంధియైనను బరికింప సమరమైన।
మీకునెయ్యది యిష్టమో నాకునదియె॥

ప్రమీల——(నవ్వి) మంజువాణీ! మంచిమాటలాడితివి. ఇట్టియభిప్రాయముల నాలకొల్పి యేదేని కార్యమొనర్పఁ బ్రయత్నింపవలయు.

మంజు——అటుగాదు - మీరు దీర్ఘాలోచనచేసితిరేని నాయభిప్రాయమే సత్యమనియు క్షేమమనియుఁ దోఁపఁగలదు

ప్రమీల——సత్యమనుటకు సందేహమేమి? "కుక్క తోకునకాలు కుండలే ఘొండములు" గదా? దీనికి దీర్ఘాలోచనయేల? ఆయాలోచన మాకుఁ దప్పించి యుండిన మేలుగా నుండెను. ఉండనిమ్ము

మిత్రులారా! కనకలతాదులారా! మీయభిప్రాయముల నన్నిఁటిని వింటిని. ఒకరొకరును విశేషధీశాలురై యుక్తవిషయమున వేఱొకరొకడ మియ్యని వారైయుండుటఁజేసి ప్రతిభావిశేషమున వాదము లాడితిరి. మనమా చిరకాలమునుండి శక్తిశాలినులై

మనియు నజేయులమనియుఁ బ్రసిద్ధిఁగంటిమి. ఎందు నీడు లేని-ధీరవర్తనమున మంటిమి. వనితాజనము లబలాజనమనియు నపగతవివేకినులనియు నింతవఱకెదురులే కాడు చున్న మగ వందలకు సిగ్గువచ్చు భంగిఁగంటిమి రాజకార్యకరణమునను బరిపాలన-విశేషమునను నరి నిబర్హణమునను గొఱంతలేకయుండ నిన్ని దినములు కాలముగడిపిన మన మిప్పుడు వెనుకదిరుగుట యధీరగుణము సంధికి మనమై పోవుట యశూర గుణము. సంధియొనర్చిన నిన్ని దినములనుండి సాధించిన మనకీర్తి విలుచుట యనుట యవిచారగుణము. కావున మనమవశ్యము యుద్ధమాడ నేవలయు. ఈ మాటలనుట వలననే నీచారుమతి మతివిశేషమును నుచ్చరింపరాదన ననఁకుఁడు. అదియొనర్చిన వాదము క్షేమకరమే. అయినఁ గీర్తినిఁగాలఁదన్ని క్షేమమునుమాత్రము దెచ్చికొనుట ధీరత్వ మనిపించును ప్రాణలోభ మనిపించును. కావున నది సరిపడదు. యుద్ధ జయమా? దైవాధీనత గలుగఁగలదు. దానికెవ్వరు పూటగాఁ గలవారు? మిాఱిచచ్చి నను నింద్రభోగముఁ బడయఁగలవారము. ఇందు జగన్నుత యశమయినను నందుఁ జిరంతనభోగమైనను సమకూరు ఇట్టిసమయ మెన్ని దినములకు లభింపవలయు?

అదిగా కిప్పటి యుద్ధమున మనయెడ నొకవిశేషముగలదు. ఇంద్రునోర్చి ఖాండవముదహించినట్టియు, రుద్రునోర్చి పాశుపతము గ్రహించినట్టియుఁ, గౌరవానీకము నుఱుమాడి రాజ్యము వహించినట్టియుఁ, గనకెవ్వరీడులేరని గర్వించి దిగంతముల ఘోటకము విడిచి దాని రక్షగానేనుండ నెవరు పట్టువారని వీరగర్వ కంకణమును చేఁబూని యీాఘనకార్యము నిర్వహించినట్టియు నాక్రీడిని మనము జయించితిమా మనకెవ్వ రీడుగాఁగలరు?

మనకంటె నెవ్వరు విఖ్యాతులు గాఁగలరు? ఆ యింద్రుఁ డారుద్రుఁ డాకౌరవు లెల్లరు మనచే నిర్జితులని యెంచఁబడర్గా? ఇంకఁబరాపజయముకలిగెనా మనకేమియు లోపములేదు లోకమువారందఱు నిట్టిక్రీడితో ననిసేయ నుద్యమించిన మనధీర గుణముఁ బ్రశంసింతురుగాక మనపరాజయమును లెక్కింపరు. పరాజితులమైనను రుద్రుతోడ నింద్రుతోడఁదులఁ దూఁగువారమగుదుము ఎట్లును మనకుఁ గీర్తికాస్పద ము తటస్థించెను ఈ మాలతిపచించిన తీరున మన మోహావాగురుల. నర్జునాదులు పడిరా యింకను విశేషమే అప్పు డీమంజువాణి వచించిన భంగియుద్ధమును సంధియు సంధియియుద్ధమును గలిగినట్లును

చ॥ జగముననీడుగల్గని భుజాబలసార మహాస్త్ర సంపదన్ ।
బగతురనెల్ల గెల్చి జనవందితకీర్తి నెసంగియున్నమా ।
కగుసమరంబు దాన జయమైనఁ బరాజయమైనఁ గల్గుఁగా ।
కగణితకీర్తియిట్టి సమయంబు ఘటించునె ధీరకోటికిన్॥

ప్ర॥ సుయోధుఁడు.

సుయో— (అనుబంధము -18.)

(నలుదిక్కులఁజూచి) (భీతియు నాశ్చర్యము నభినయించి)
మహారాణీ! మనత్కారము!

ప్రమీల—మహారాణ్ణీ యెవరు? మనత్కారమేమి? నీ వెవ్వరవు?

సుయో—నేను—నేను—నేను—నేను—అర్జునుఁడు—అర్జునుఁడు.

ప్రమీల—నీయట్టివాఁడా అర్జునుఁడు?

సుయో—కా-కా-కాదు. రాయ-రాయ-థూ-సుయో సు-కాదు యోగు-దీని తల గాల-ఊ సుయోగుఁడు.

ప్రమీల—సుయోగుఁడవుకాని దుర్యోగుఁడవుగాని యేలవచ్చితివి? నిన్నెవ్వరిందు రానిచ్చినది?

సుయో—ఆయమ్మ ఆపె. అదిగో.

ప్రమీల—ఏల వచ్చితివి?

సుయో—దేవీ! నన్ను రాయభారి అర్జునుఁడుగా-కాదు రాయబారికి అర్జునుఁడమ్మా-అయ్యో! ఇక్కడ గల్కుచున్నాను? థూ-థూ-కాదు. చేతఁగాదు

ప్రమీల—(కోపమున) దురాత్మా! ఈ యొడ్డోలగమున మము నవ్వులాడవచ్చియున్నావా? నీకుఁ దగినశిక్ష విధింతును

సుయో—కాదమ్మా, అవునమ్మా, లేదమ్మా.

ప్రమీల—పలుగాకీ-నీవిందు హాస్యమాడవచ్చి యున్నావా?

సుయో—అవునవును, కాదుకాదమ్మా.

ప్రమీల—కనకలతా! వీనికిఁ దగిన బుద్ధి చెప్పుము.

కనక—(లేచి సుయోగునిఁ గొట్టును, త్రోయును)

సుయో—(త్రోపువడి) అయ్యో-అయ్యో-ఈ జాబు-ఈ జాబు.

కనక—ఏమిజాబు? అవివేకీ!

సుయో—(తనయంగీలోపలనున్న జాబుఁగొని) అమ్మా-అమ్మా-ఈ జాబు చూడు

ప్రమీల—జాబునుంటుకొనివచ్చినతిప్పలా? కనకలతా! యేమున్నదో యా జాబునుదీసికొని చూడుము

కనక— (చదువును)

„శ్రీమదంగనా మండల రాజ్ఞియగు ప్రమీలాదేవికి - రాజశేఖరుఁడును రాజశేఖరు సఖుఁడును నగు నర్జునుఁడొనరించు విజ్ఞప్తులు.

పాండుభూప ప్రజాగ్రజుం డగు ధర్మాత్మజుం డొనరించు హయ మేధసవనమునకై తిరుగవిడచిన మా యాజానేయము మీసీమను మీవారిచేఁ గట్టఁబడియుండుట నీ వింతవఱకు నెఱుఁగకున్న నిప్పు డైన నెఱుఁగఁగలవు. నీకుఁదెలిసి మీ వారివలన నీ కార్యమొన రింపఁబడినదని నేనమ్మఁజాలను. కావున నిందుకుఁ బ్రతిక్రియగా నా యుత్తమాశ్వమును గొనివచ్చి మాకర్పింపవలయు. నీకుఁ దెలి సియే యీ కార్య మొనరింపఁబడియున్న నిది దుష్కృతమని వచించుచున్నాను. అబలలకు మీకు మాయట్టివారితోడి వైర మనుచితము. ఫలప్రాప్తి లేకుండుట యిట్లుండ ననర్థములు ప్రాప్తింపఁగలవు. శివునితో నింద్రునితో భీష్మాది కౌరవులతోఁ గాలకేయాది రాక్షసులతోఁ బోరాడినది నేన చెప్పికొన్న నాత్మ స్తుతికాఁగలదు. నీవు నారీజన మతల్లివనియు యుక్తాయుక్త పరిగ్రహణ శీలవనియు జనులందఱందురు. కావున మా ఘోట్టా ణము మాకర్పించి స్తుతిపాత్రవయ్యెదవో లేదేని బాణానల మునకు నింధనమవై మృతిపాత్రవయ్యెదవో నీవే ధృఢీకరింప వలయు. విశేషములు వ్రాయఁజాలను.

ఇట్లు,

వైరి రాజేంధన ధనంజయుఁడు,

ధనంజయుఁడు.

ప్రమీల—(జాబు చేతఁదీసికొని) అవురా! ఏమి యీపాండిత్యము మే మబలలమయినఁ దానెంత సబలుఁడో పరీక్షించెదముగాక ఆత్మస్తుతి కూడదఁట శివుని జయించి నాఁడఁట ఒక భిక్షువును జయించిన మాత్రమున నింతప్రతాపమా! ఉత్తమాశ్వ మును దనకర్పింప వలయునఁట. వలయునన్న వానినే యశ్వముగా నొనరించి యెక్కి తిరుగాడఁజాలనా? ఓసి! రాయబారీ! యిట్టి తుచ్ఛపత్రికలు వ్రాయ కుండ వానిధనంజయతికు నే నింతలోననే నాసద్వ్రతోముఖ పాండిత్యము ప్రస రింపఁజేసి యార్చెదననుము? పొమ్ము.

సుర్మా—పోప. పోన-పోవలేనా?

ప్రమీల—మలయవతీ! వీడు పోవలేఁడఁట కొంచెము చూడుము

మలయ—(సుయోగుని మెడఁబట్టి త్రోయును.)

సుయో—అమ్మో! అమ్మో! ఓసి-ఓసి-యేమి-యేమి?

(నిష్క్ర.)

ప్రమీల—చూచితిరే సఖులారా! ఈ యర్జునుని యహంకృతి! దీనికిఁ దగినశాస్తి మన మొనర్పకున్న మనయంగనాత్వమునఁ బ్రయోజనములేదు. మనమందఱము కృతసిద్ధులమైయుండవలయు.

మలయ—దేవీ? నీవఱకుఁ బనిలేదు. మేమే యిందుకుఁ జాలెదము. మాకు మీఱి వచ్చినఁగదా నీవు వెడలవలయు? కాదంబినీ—మంజరీ—మాలతీ—కనకలతా మనము కృతసన్నాహుల మగుదము. పోదమురండు

(నిష్క్రా.)

In Memory of ... ...njeeva Rao Pleader, Presented by Nephews

శ్రీ

ప్రమీలార్జునీయము

తృతీయాఙ్కము-ప్రథమరంగము.

యుద్ధభూమి.

[ప్ర: సాత్యకి-ప్రద్యుమ్నుఁడు-సాంబుఁడు-సారణుఁడు-నీలధ్వజుఁడు-సుయోగుఁడు-వృషకేతుఁడు-అర్జునుఁడు-మేఘవర్ణుఁడు.]

అర్జున——సుయోగా! రాయభారమున నీకుఁ గలిగిన యున్మాద మిప్పుడైనను దీరెనా? చక్కగ యుద్ధమునకు నిల్చెదవా లేక యింకను నా ప్రమీలను నర్జునరాణియని పిలుతువా?

సుయో——దేవా! నా కున్మాదమని యేల పలికెదవు? ఆకామినుల నెట్టి పురుషులను నవలీలగఁ గటాక్షమాత్రమున నిర్జించువారు తుదకు నీవైననేమి? ఆ దేవినిఁ జూచితివా గుఱ్ఱమును గోదావరిపైచి యజ్ఞమును గంగకుఁదోలి యీ మరణము నిందే యుండు చుంటివి.

అర్జు——సుయోగా! నీమాటలింకఁ జాలింపుము నీప్రజ్ఞవిశేషమయ్యె. యుద్ధముచేయ నుత్సాహము గల్గిన నిందుండుము ఆ కామినుల సౌందర్యమును వర్ణనచేయుతలంపు గల్గిన శిబిరమునకుఁబోయి యందుండి నీ మనసార స్తోత్రముచేసి కొనుము.

ఉ॥. మంచివినోదమాయెఁ బలుమాఱును నిక్కడి నారులం ప్రశం।
సించుటమానవైతివిటు చెల్లునె వీఱిడిబుద్ధి పుట్టఁగా।
నించుక నీమతంబు గణియింపఁగ వైరులయుద్ధభూమి ని।
ర్జించెదొ కాక వారిపదసేవయొనర్పఁగఁ బాఱిపోయెదో॥

ప్రద్యుమ్నా! నీలధ్వజా! సాంబా! సారణా! సాత్యకీ! మేఘనాథా! మీరెల్ల నే మాట పాటింపుఁడు ఈ రాజ్యమున స్త్రీలు కిమసత్త్వము కలవారని మనము వింటిమిగదా? బాహుసత్త్వమునకంటెను గలాకిసత్త్వమె వారికెక్కుడుగాఁ గలదు ఆ సోగకన్నుల సొయగపుఁజూపులకు మరులుగొనకెనా మరుఁడు టరిది అయిన వారిఁగలసిన మానవులు నెలనాళ్లలో సత్త్వహీనులై మృతిఁజెందుదు రని మనము వినియుండలేదా? ఈ విషయము మనకు వారి మోహారిజ్ఞప్తిఁ దగులుకొనక యేమఱ కుండవలయుఁజుండు యుద్ధమునకు మనమిందొక మార్గము వెదకవలయు మనమెల్ల నూరకొక్కయెడ నుండక వేఱువేఱు మార్గముల జని యీ సాలభేదనం బొనర్పవలయు ఇంతలో నాతరుణులే యుద్ధమున కేతెంచురా మఱియు మేలాయె

ప్రద్యు—మామా! అంతయు నెఱిఁగితిని నీ విందేల యుండవలయు. ఉండినను నీవు యుద్ధమాడువాఁడవు కాదుకదా?

అర్జు—ప్రద్యుమ్నా నిక్కమాడితివి అంగన పేరుగల పురుషులతోడ నేనే-అర్జునుఁడు-యుద్ధమాడనని ప్రతిజ్ఞ చేసుకొనియుండ నంగనలతో యుద్ధమాడుదునా? అయినను మీకలను చందము పరికించుచు నే నిందే యుందును.

మేఘ—ఈ తుచ్ఛాంగనల నిర్జింపుట కతఁడు కావలయునా? నేనొక్కఁడ నాపనికిఁ జాలుదు నీవిందేల యుండవలయు? ప్రద్యుమ్నాదులతోఁ బురవరము ముట్టడించి కోట పటాపంచలుగఁజేసి జయము సాధించుకొని వచ్చెదము

అర్జు—ఘటోత్కచ కుమారా! ఎయ్యటము నీ చెతఁగాని పనియుండునా? నే శిబిరమున నే యుండెదను మీ జయోదంతము నాకు వచ్చి యెఱింగింపుఁడు.

(నిర్గ)

మేఘు—ప్రద్యుమ్నా! మనమందఱము వేఱువేఱుగాఁ బోవుదము హంసధ్వజుఁడు తన సేనతో వృషకేతునితోడ నుత్తరపువాకట నుండువాఁడు ఈ సాంబసారణులు పూర్వపు గవినియెడ నుండఁగలవారు సుయోగునితో సాత్యకి పడమట గావని యుండఁగలఁడు నే నిందే యుండెదను

(నిష్క్రమింతురు)

మేఘు—ఇదియేమి మాపాప్త ... తోడ ... తిమి ... జయించితిమి ... నే ... వాటిల్లనేఁ అయిన ... సాంబ ... డికిని సాధ్యముకాకున్న నుండనేయున్నది. అందమో ... పోయి చూచెదన.

(ప్రకృతము నిష్క్రమిః)

[ప్ర: కాదంబిని-కనకలత-మాలతి-మంజరి-మలయవతి-
చారుమతి-మంజువాణి.]

మలయ—మ॥ ఇదె నేడున్నది మాంయదృష్టసమయం బిందీవరాలోకలా।
ర దిగంతంబులఁ గీర్తినిండ నరిఁబోరన్వీడ కుత్సాహమూ।
ని దరంబించుక లేక పోఁడు హిమానీరాత్రులన్ నాథులన్।
వదలన్ లేక సతుల్వెనంగువగనిండన్ జూపి సాధింపుఁడీ॥

సోదరులారా! నేఁడున్నది మనయదృష్ట పరీక్ష. మీరందఱు దిట్టలై యని నేయ వలయు. ఇంతకుముం దారథికులందఱు నిక్కడఁ జేరియుండిరని వింటిమే వారెందుఁ బోయియుందురు? ఆహా! తెలిసెను అదే యావైపున ధూళి యెగయుచున్నది. మఱి యీవైపున రథనేమినిస్వనములు వినిపించుచున్నవి ఆ యెడ భటుల కోలాహలము శ్రవణగోచర మగుచున్నది ఈ రథికులందఱు నొక్కరొకరు నొక్కొక యెడకుఁ బోయినట్లు గోచరించుచున్నది మనము నల్లెపాయలు గావలయు వారిలో నారాక్షసుఁ డుండెఁగదా వాఁ డెందైన నగుపడిన నాకెఱిఁగింపుఁడు వాఁడు కడుమాయావియని తోఁచుచున్నది నాకుఁగల మాయోపహార విద్యకుఁ జిక్కనాని జయించుట దుర్లభము పొండావైపున కలకలము వినిపించె

(మలయవతి తప్ప అందఱు నిష్క్రమింతురు.)

ఎవ్వఁడు వాఁడియ్యెడకు వచ్చుచున్నవాఁడు ఆహా! యల్లివెనుకఁ బోయిన యెలుక దానినోటఁబడినట్లాయెను ఁగే యారాక్షసుఁడె నిఁజముచి చెండాడెద.

[పునః ప్ర మేఘవర్ణుఁడు]

మేఘ—శా॥ ఆహాహా! యిటులొక్క చాగిము పూర్ణాశ్లేషమురోపోరఁగా।
బాహాభ్యంతరసీమ నిల్పుమదన ప్రఖ్యాత సంగ్రామస।
మ్మోహాయత్తఁ జేయఁగన్ దగునె యప్పూమానినీనాళ్ళకున్।
బాహాబాహి శచాకచిం బెనఁగు దినత్వంబు చేకూరునే॥

(అనుబంధము 9)

(స్వ) ఆహా! ఈ యబల ఘనుర్బాణ తూణీరపాణియై కదనమునకు వెడలిన దాన్గివలెనున్నది దినిం దొలిముద్దుగాఁ గైకొందుఁగాక (సమీపించి) ఆహా! ఏమి యీ కామిని సౌందర్యము! సాక్షాత్కరించిన రతీసతివలెనున్నదిగదా! రాక్షి

ప్రకరణము ౫

సుందమైన నాకే భ్రమపుట్టించుచున్నది అహ్యో! హాయసాధక ఘనకార్యమును బూనిన నేనిట్లాడవచ్చునా? (ప్ర) అబలా!

మలయ—ఆ మాటనకుము మెడతునియవైపకుము.

మేఘ—ఓహో! అబలాయన్న ఎకుం గోపమా? అట్లయిన మా నెదను ప్రజలా ఇదే మిట్లాయిత్తమై వచ్చితివి?

మలయ—సంగరమున నిను జయించి చెండాడుటకు

మేఘ—అనంగ సంగరముమాని యీ సంగరము నీకేల?

మలయ—ఇదె నీకా దేవలోకమునయున్న యప్సరసలతో నాసంగరమే కలిగించెద. చక్కంగ నిలువుము.

మేఘ—అబలా—కాదు, ప్రబలా! ఎమోనుమాచిన నింతముద్దు కాఱుచున్నదే? అది యీబాణక్షతముల కెట్లోర్చుడు? చంద్ర సుందరమైన యీమోము దమ్మి నే బాణము నెట్లునైన గలను?

మలయ—"ఎట్లు వేయగలవా?" ఇ

మేఘ—(స్వ) ఈ కోమలాంగ వా స్తనులు కుసు మములంబోలెం గన్పట్టినను బాణములు మాత్రము నిశితములయ్యె ఇంకందడసినం బ్రమాదము

(అనుబంధము 10)

మేఘ—కామినీ! ఎవంగన వగుటంజేసె సుమకోమలమగు నీమేను కనిగందునని శంకించి క్రీడాయతి నాబాణములం బాణించన నాసత్త్వమింతే యనుకొంటివి కాంబోలు ఇదె నాగిదచే ఏతెలం బగల్చెద

(అని కొట్టంబోవును.)

మలయ—నాబాణమున గెవి యేమారయేఁజాడుము

మేఘ— (అనుబంధము 11-12)

మేఘ—(మాయమగును.)

మలయ—ఈమాయావి రక్కసుండు మాయయుద్ధము చేయుచున్నాండు కాంబోలు ఆహా! ఈబాణములంతె త్రిశముగా నను నాటెను? ఇంక నా మాయోపహారవిద్యను బ్రయోగించెద (కత్తి త్రిప్పను)

మేఘ—(క్రిందంబడును)

మలయ—(త్రాళ్ళచే వ్రాని గట్టును,)

మేఘ—తరుణీ నాయాన నెతో యుద్ధమాడు నభిలాషము నాకు లేదు నీకు మాయోపాపార్థవిద్య వచ్చుట నే నెఱుంగనైతి ఈ బంధనములు నాకొక యామ మాత్రమే కదా యుండఁగల వు? నీవు ననుఁ గౌఁగిలింతువని నమ్మికపుట్ట నొక్కింత మాటయిచ్చితి వా చచ్చుటవఱకు నిట్టె బంధనమున నే యుండఁగలను. అనుగ్రహించి వాగ్దాన మిమ్మా

మలయ—శాక్షసా! ఈ సంగ్రామము నాకెందు కంటివే

మేఘ—ఇప్పుడుమాత్ర మీసంగ్రామము నేఁ గోరనే?

మలయ—ఊరకన్నను పడియుండుము శ్రేలకుము

మేఘ—అయిన నా ప్రార్థన మిచ్చిన ట్లేగదా?

మలయ—ప్రార్థన మేమి? ఊరకుండుము నీ కోటనిన్నుంతును పోదము రమ్మా

మేఘ—ఏ కోటను నెపడక టింటనా?

మలయ—అవును నెపడకటింట నే పగులనక రాత్రియనక యుందుఁ బడుకొని యుండ నమ్మను వెలికిరాకుండ సీగముమాత్రము వేసెయుంగుము (అని యీడ్చుకొని పోవును)

మేఘ—(పోవుచు) ఆహా! ఈ యంగనసాంగత్యమే నన్ను నేమఱ మెనట్లు చేయుచున్నది (ని. ౧౨)

[ప్ర సాత్యకి మాలతి యుద్ధమాడుచు]

సాత్యకి—కనిపి! నేను గౌరవయుద్ధమున ప్రద్యుమ్నుడై గెడుచిపినవాఁడ వారిన్నులు తెలియుమా నీ బురాలవు గాజులు శిరసున ఉన్నవి నాతో పెన్నాళ్లు ... నా ... యుద్ధమునాఁ ... దురుకు

మాలతి— ... సమత్సమున నే. తెలియునుగదా?

సాత్యకి— ... చున నాకిప్పుడు గిరిమూపుండము జరిగిచున్నది అనర ... సత్యభామవల నున్నావు సుందరిమగు నిట్టే నేను ... పరంపరల కేళపాలుచేసెదవు చెడక యూరకపొమ్మ

మాలతి—(అనుబంధము 13)

సాత్యకి—(స్వ) ఆహా! ఆకౌరవులయుద్ధమున ననునాటిన పెండఱువీరులయొట్టిబాణము లయినను నింతవాడిగలవికాకుండె ఇంచుకనయసు చెల్లినందున సాకీబాధకలిగెనా? లేక యీాతన్విరేయంత బలశాలినియా!

(అనుబంధము 14.)

తరుణీ! నీధనుర్విద్యా కౌశల్యమునకు మెచ్చితి నీవేమడిగిన నడుగుము. లేదన కిచ్చెదను.

మాలతి—నాకుఁగలె భాగ్యభోగములు నాకుఁజాలి నీయట్టివారిఁ బదివేవురఁ దనియఁజేయు నంతకలవు అయినను నీవైయిచ్చెదనన్న వలదనను, నాకు రణదాన మిమ్ము

సాత్యకి—(స్వ) ఔరా! ఎంతధీరగుణము (ప్ర) రమణీ! నీపేరు మాలతియంటివిగా? ఎంతితగనిపేరు! ఆమాలతీలతకున్న మార్దవమునకును నీకుఁగల రణధీరత్వమునకును నేమిసంబంధము? అసిధారయని నీకుఁబేరుండిన బాగుగనుండును

మాలతి—(స్వ) ఎంతమనఃపూర్వకముగ నుతియించుచున్నాఁడీరతికుఁడు! నిక్కంపు శూరుఁడు గనుక నేనన్నిట్లు ప్రశంసింపుచున్నాఁడు (ప్ర) వీరపుంగవా నేను స్త్రీమునకు జయింపఁబడుదానగాను, సత్వముండిన సమరముచేయుము కాకున్నఁ జితుఁడ నైతినను ము నినుమాని శూరుఁడున్న యొండెడకుఁబోయెద.

సాత్యకి—(కోపమున) తెఱవా! నీక్షేమముఁగోరి నే నాడినమాటలు నీ కంత శ్రుతి కటువులాయెనా? నిన్నోటుపఱచుట వింతయా?

[అనుబంధము 14.]

మాలతి—(క్రిందఁబడి) ఆహా! ఈ శూరాగ్రేసరునితోఁ గదనము పండుగుఁబోలె నన్నలరుపఁజేసె

సాత్యకి—తరుణీమణీ! నేవలదన్నను మానక నాతోఁ గదనమున కుద్యమించితివే ఇప్పుడు నీదేహంబెల్లి యెంతనొచ్చుచున్నదో. (శరీరముఁ నూరును) :

మాలతి—(లేచి) ఇంతటితోఁ దీఱెననుకొంటివా? ఇదె నాబాణము వేడి నింతపరీక్షింపుము (వేయును)

సాత్యకి—ఆహా! (అని క్రిందఁబడి) అన్నుబోదరీ! ఇట్టియధర్మయుద్ధము నీకుఁజెల్లునా? విరథుఁడనై విగతశరాసనుఁడనై యున్నవేళ నలుగు నేసితివి

మాలతి—చాలును లెమ్ము నీధర్మము, నిన్నుఁగ్రిందగెడపి కరవాలమునఁ గంఠమునఱకనున్న భూరిశ్రవసునిఁ గృష్ణునామంత్రణమున నర్జునుఁడు కేలుద్రెంపి క్రిందఁబడవేయ నర్జుఁడా భూరిశ్రవుని నీవుచంపితివే యప్పుడు నీధర్మగుణ మెందుండెను? (త్రాళ్లఁగట్టును.)

సాత్యకి—(కట్టుటకుఁజేతులిచ్చి) ఆహా! నీయట్టికోమలాంగిచేఁ జేతఁబంధింపఁగను పుణ్యము కొంచెమా? కోమలాంగియనుటమాత్రముగాదు సాక్షాత్కరించిన వీరలక్ష్మివి నీమనఃపొరఁగట్టుము. ఒక్కింత మోహము మోహమునమాత్రమే నేర్పుము.

మాలతి—ఊరకుండుము చాలు నీముదుసలి మోహములు.

సాత్యకి—తప్పుఁబలికితివి శరీరమునకే మైన వార్ధక్యము రానున్న రావచ్చుఁగాక నా మోహముమాత్రము కడుంగడు తరుణముసుమా

మాలతి—(సాత్యకి నీడ్చుకొని.) (నిష్క్ర)

[ప్ర వృషకేతుఁడు మంజువాణి ఆర్భటించుచు,]

వృష. కే— (అనుబంధము 15)

వృష—తా ా! ఈకర్ణసూతి వృషకేతు నెవ్వనిఁగాఁ దలంచితివి?

మంజు—ఓహో! నీవు సూతసూతి సూతివా? నికేటి కీక్షాత్రగుణము?

వృష—మాయయ్యను సూతసుతుఁ డన్న వానినాలుక తుండ్లుసేయ నేఁ బ్రతిజ్ఞపట్టితి అతఁడు పాండురాజాదిమకుమారుఁడని యెఱుఁగవో? ఏదీతాళుముచూత మీతీవ్ర బాణము (ఎక్కుపెట్టును)

చారు—(వృ. కేతుని వెనుకనుండివచ్చి గిలిగింతపెట్టును.)

వృష—(ఉలికిపడి ధనువు బాణమువిడిచి వెనుకకుఁదిరిగిచూచును.)

మంజు—(పరుగెత్తివచ్చి వృ. కేతునెత్తికొనిపోవును)

[ప్ర. సుయోగుఁడు అనుబంధము 16.]

సుయో—ధూర్తా! ఏమియుఁదెలియనిబాలు నిట్లుచేసితివా? ఏదీ! యిటునాచ్చినిలువుము

చారు—నీవెవరవు? లాణీయని మాదేవినిఁ బిలిచిన లాయబాలివా? ఆలాజా నేమి చేసితివి?

సుయో—నీపుణ్యమగు నూరకుండుము

చారు—నేనెట్లూరకుందును? నన్నెఱుఁగవా? మనత్కారము మఱచితివా?

సుయో—(యోచించి) నన్ను మీదేవియొద్దకుఁ బిలుచుకొనిపోయిన చెలువవునీవేకదా?

చారు—(స్వ) వీఁడు మిక్కిలి భ్రాంతుఁడుగానున్నాఁడు ఏయుద్ధములేక విని జయింపవచ్చునని తోఁచుచున్నది. (ప్ర) అవును నేనే, యింతలోమఱచితివా?

ప్రమీలార్జునీయము.

సుయో—నీ పేరేమి?

చారు—పేరేమఱచితివా? నేనేమని చెప్పితిని?

సుయో—ధీరగుణయని యేమో చెప్పితివిగదా?

చారు—కొంచెమే వ్యత్యాసము ధీరగుణ గాదు, చారుమతి

సుయో—చారుమతి యన్నట్టులేదు ఏమో యెవ్వఁడెఱుఁగు? అప్పుడు నేనుండినస్థితిలో రాముఁడని చెప్పిన రావణుఁడనుచుంటిని చారుమతీ! చూచితివా నీవెంత మోసకారివి? నీరాణియొద్దకుఁ బోయివచ్చిన వెంటనే నాకాశ్లేషసౌఖ్యమిచ్చెదనంటివే? తప్పితివే?

చారు—అయ్యో! భ్రాంతుఁడా! నిన్నుఁ బిలుచుకొనుచు నీవెంటఁ బరుగెత్తివచ్చినను మాటలాడక పాఱిపోయితివే?

సుయో—(తలను మెల్లగాఁ గొట్టుకొని) పాపిష్టిజ్ఞాపకము, పాడుబుద్ధి, ధీరగుణా! నేనప్పుడు నిక్కువముగాఁ బాఱిపోయితినా?

చారు—అదిగో, యప్పుడే చారుమతి యనుమాటమాని "ధీరగుణా" యనసాగితివి పేరు మఱచువాఁడవు ప్రేమమఱువకుందువా?

సుయో—అయ్యో! అయ్యో! ఈమాటననదగునా? నీముద్దుగారు మోముచూచిన నెక్కడలేని ప్రేమయుఁ ద్రవ్వికొనివచ్చుచుండ, నున్న ప్రేమపోవునా? ఇప్పుడైన నియ్యాశ్లేషసుఖమిచ్చెదవా? (తిరిగిచూచును.)

చారు—నామాట యొనరించిన నీకాశ్లేషసుఖము, ముఖాసుఖము, పుష్పాసుఖము అన్నియు నిచ్చెదను

సుయో—దేవి! నీ వింతకు యాజ్ఞయిచ్చినఁజాలు నే [illegible]లసినపని యొనరింతును ఏమి చేయుమంటివి?

చారు—ఇందుఁ బండుకొనుము.

సుయో—ఇక్కడనా? ఇచ్చోటనా?

చారు—ఎక్కడనైన నేమి? ఎచ్చోటనైన నేమి

సుయో—(సంతోషమున) ఆహా! ఆశ్చర్యము పండుకొందును (పండుకొని) ఏమి చేసెదవు?

చారు—బోరగిలఁ గమ్ము.

సుయో—అదేల?

చారు—ఇన్నిప్రశ్నము లడుగువాఁడవు నీవుచెప్పినపని చేయుదువా? ఊరకపొమ్ము

సుయో—లేదులేదు వలదువలదు. పండుకొందును. (బోరగిలఁబడును.)

చారు—నీచేతులిమ్ము

సుయో—(వెనుక చేతులిచ్చును.)

చారు—(చేతులఁబట్టి త్రాళ్ళఁగట్టును)

సుయో—అయ్యో! ధీరగుణా! చారుమతీ! యిదియేమి? యిదియేమి?

చారు—ఇది యాశ్లేషసుఖము (తలపొడిచి) ఇదిమఖసుఖము. (వీపునఁగొట్టి) ఇది కడు పుబ్బసుఖము (తలయెత్తి ముఖముచూచి) ఇది యుత్తరసుఖము (చేతులల్లాడించి) ఇదిహస్తసుఖము. ఇవన్నియుఁ గలసినఁ జిత్తసుఖము స్వాతిసుఖమందున్నది. పోదమురమ్ము. (ఈడ్చుకొనిపోవును.)

[ప్ర: ప్రద్యుమ్న.]

ప్రద్యుమ్న—గీ॥ వేఁడిగలభుజమేపారు వీరులెల్ల।
చేడియలమోహాశరముఁజిక్కి నేఁడు।
బేలలగుచును బాలావిలోలురైరి।
కామినులను గెల్చుఘనుఁడీకాముఁడొకఁడె॥

ఆవైపునఁ గోటవాకిటఁ గాచికాచి వేసరితిని మనసైన్యమేమాయెనో భటులేమైరో రథికులేమైరో యెందెందు వెదకినను గనుపడకున్నారు మేఘనాథుఁడుండిన యెడకు వచ్చినసైన నేమైనఁ దెలియునేమోయని వచ్చితి ఇందు మేఘనాథుఁడును లేదు, మాఘనాథుఁడునులేదు వీరందఱు నీపుర నారీమణులవలలలోఁబడిరనుట నిర్ధారణము అయ్యో! ఇంతటి యవివేకులెందైనఁగలరా? కానలయు నన్న వీరలకు నారులెందఱురాసైర వైరినారులఁ గోరవలయునా? అదియు నిట్టిసమయమునన్నా? అర్జునుఁడన్న స్త్రీలపై బాణముఁబూనననని ప్రతిజ్ఞపట్టినాఁడు కార్యసాధకము కాదలెనన్న వీరిపలనఁగాఁదగియుండెను వీరే యిట్లు బేలలై బాలాలోలురైరి నడిచిన నింకేమనవలయు? అంతమనసు బిగఁబట్టుకున్నవెట్లు? తిరుణులమోహములఁజిక్కుడని బ్రహ్మచారులా? సన్యాసులా? ఇంక నేనొక్కఁడ నిలిచితిని ఇప్పుడె సాహసించి పురిఁబ్రవేశించి కార్యముసాధించెద

[ప్ర కనకలత]

ఇందెవ్వతెయో ధీరగుణమున భూరిరత్నమున కేతెంచుదానివలెనున్నది దీని నిప్పుడ చిక్కఁబట్టెద

కనక— (అనుబంధము 17.)

ఓరీ! వీరసూ కుంతీపుత్రుఁడనియు, శివునిజయించినవాఁడనియు, లోకమున లేనట్టివాఁడనియు నింత ప్రశంసచేసుకొని యింతిదూరమువచ్చితివి. మే మనిసేయ వలయునన్న నిల్చువీరుఁడే లేఁడాయెఁగా? వచ్చినవారందఱు పరాజితులైచిక్కిరి. నీవెవఁడవో నిలిచినట్లున్నది నాచేతులతీఁటదీఱ రణమియ్యనోపుదువా?

ప్రద్యు—(చూచి యాశ్చర్యపడి) ఔరా! కామిని నీవీభూమినున్న మానవవనితవు గావు. వీరలక్ష్మీ మోహనాకారమున నవతరించిన వీరమోహినివే, నినుఁజూచిన నాశస్త్రాస్త్రములన్నియునుడిగె. కరుణించి నీయధరామృతపానమున కాజ్ఞయియ్య కున్న నేఁబ్రదుకను. రక్షింపుము, రక్షింపుము. (నమస్కరించును)

కనక—వైరినిఁ జూచినంతనే ప్రణామ మాచరించు నీవేనాటిశూరుండవు?

ప్రద్యు—నేవీరుఁడఁగాను శూరుఁడఁగాను విరుఁడవేయని నీవన్ననిదే జితోస్మియనువాఁ డను నాసతిజగన్నుతరూప విఖ్యాతయని తరుణుల వర్ణించునపుడు రతీసతీ సౌంద ర్యముగలదంచుఁ బ్రశంసించెదరు. ఎంతటియజ్ఞానులు! నీ సౌందర్యమున నావంతయ యిన నారతికిఁగలదా? ఉండిన నేను నిన్ను విడిపించుచుంటినా? ఇపుడు జితోస్మి యనువాఁడను నీవంగీకరింపకున్న హతోస్మియనువాఁడను.

కనక—(స్వ) ఆహా! ఈ పురుషుఁడు నా సౌందర్యము నెంతవర్ణించుచున్నాఁడు! నా కెంతప్రీతిజనియించె! (ప్ర) కృష్ణకుమారా! నీకేలకలిగె నిట్టియశోహాని? లెమ్ము. ధను వుచేకొమ్ము. బాణములసంధింపుము కాకున్న నిను రణభీరుఁడందురు.

ప్రద్యు—కలికీ! నాకిది యశోహానియగునా? దివ్యాంగనలకైన లేని భవ్యసుందరతగల నీయట్టిసతి చేపట్టుట యావింతయశమునకు మూలముగదా? ధనువేల చేపట్టవలయు? బాణములేలకావలయు? మదనుఁడు కుసుమశరుఁడనియు, పంచబాణుఁడనియు, కాని శరీరము జగమునంతయు గెలుచుననియుఁ జెప్పుట యెంతయుఁగల్ల. నీశృంగార రూపముగల మోహిని కనుబొమలను రెండుధనువుల నొక్కసారియే యెక్కువెట్టి ని కటాక్షములను బాణద్వయమునుమాత్ర మనుసంధించి నా హృదయపదమునంతు నగలఁజేయుచున్నదిగదా? కామిని! నీవనుగ్రహింపకున్న నేఁబ్రదుకను నిక్కువ ముగా నే బ్రదుకను.

కనక— (అనుబంధము 18.)

ప్రద్యుమ్నా నీవా రణవిశారదుఁడవు? నీయట్టికాతరులతో నా కేమిపని? నేనే యెడకుఁబోయెద. (పోవ)

ప్రద్యు— (అనుబంధము 19)

వధూమణీ! నీయట్టి వీరమోహిని శరణాగతా భయప్రదానవ్రతము పూనకున్నఁ బ్రయోజనమేమి? ఏదీనుఁడ. నిను శరణొందినవాఁడ. పోషింపుమా. (నమస్కరించును.)

కనక—అట్లయిన నినుఁగట్టివేసెద.

ప్రద్యు—నీబాహువల్లరులతోడనా?

కనక—కాదీరజ్జువులచేత

ప్రద్యు—అవియే నీబాహుమృణాళములని భావించి తృప్తిఁజెందెద,

కనక—నిను నిర్బంధముననుంచెద

ప్రద్యు—నీయంతఃపురమునఁనా?

కనక—కాదు, కారాగృహమున

ప్రద్యు—అందు నీవు నాదండ నుందువుకదా!

కనక—ఉండను.

ప్రద్యు—దర్శనమైననియ్యవో? గంటకొకసారి లేక దినమునకు-వారమునకొకసారి?

కనక—ఏమో, అదేలయడిగెదవు?

ప్రద్యు—నీయిష్టము వచ్చినట్లొనర్పుము

కనక—అయినఁగానిమ్ము (బంధింపఁబడును)

(ప్ర: మంజువాణి.)

కనక—మంజువాణీ! నీవేమొనర్చితివి?

మంజు—కాదంబిని మొదలగు వారొక్కరొక్కరు, నొకని, నిరువురవీరుల మనదేవి కప్పనముగాఁ బట్టితెచ్చియున్నారు. నీకొఱకై నిరీక్షించుచున్నారు. నేనావృషకేతుఁడను బాలుని పొంబుఁడనవానిఁ, గాదంబిని యానీలధ్వజునిఁ బట్టితిమి. పోదమురమ్ము.

కనక—ఈ మృగమును గొనిపోవుదము (నిష్క్రా.)

(ప్ర: నీలధ్వజుఁడు.)

నీల—కం॥ సందేహమయ్యె. మనవా
రెందుంగనరారు, కదనమేగతిఁగనెనో
యందఱును గెలిచిరో గా,
కిందలిసుందరులవలల నింపుగఁబడిరో॥

(అనుబంధము 20.)

ఆహా! వారిగతియేమి? ఇంక సవనతురంగము గతియేమి? ఆహైవ జరుగుచున్న యుద్ధమంతయు నశ్లేనిలిచెను ఏలదుకో? ఎంధుఁజూచినను ధనుష్టంకారమే విన

రాదు. ఇంకెక్కడిటంకారము? అహంకారము? తీతినది. అర్జునుఁడింక నేగతి యశ్వముఁ బడయువాఁడు? ఊరక యోచనలఁ బ్రయోజనము లేదు. సేనైనను జక్కఁగ యుద్ధమాడి వీరల జయింపవలయు. మహామహులని రణభయంకరులని యున్నవారి గతియంతయు నిట్లయ్యె వారి నేలనవలయు? శృంగారరసము మూర్తి భవింపఁజేసినట్లు లీయంగనామణుల సృజించిన బ్రహ్మననవలె నేనుమాత్రమో బీరములు వల్కుచున్నాను. కాని యీనారీజనము దృగ్గోచరమైన నేమయ్యెదనో? అదిగో! డాపున నెవ్వతెయో ధనుర్బాణములఁ బూనివచ్చు చున్నది అది రతీసతియగు.

ప్ర—మంజువాణి.

రమణీ! ఈ జగన్మోహనరూప మూని యేయభిప్రాయమున నిచ్చోటకు వచ్చితివి? నీకేల రావలయు? నీపేరేమి?

మంజు—నేమంజువాణి యనుదాన నాకుఁ గావలసినది ధీరయుద్ధము.

నీల—"ధీరయుద్ధము"? తప్పఁబలికితివి. తొలియక్షరము కడుకఠోరము.

మంజు—ఛీ! ఎవ్వఁడును యుద్ధమిచ్చువాఁడే లేఁడు.

(నిష్క్ర.)

నీల—అయ్యో! ఈ కామినిపోయె. ఇంక నేనెట్లు నిర్వహింతును? అస్త్రసన్యాసమవలంబించి దాని వెనువెంటఁబోయెద.

ఈచాన కాన కటుపోయె. ఇంతైనఁగరుణలేదాయె. తుదలేని, నిందువెతలాయె.
ఇంతైనఁ గరుణలేదాయె ఓ మనోజ్ఞకలవాణి. ననుఁ గనంగద వెరాణీ, మంజువాణీ రా వెనాపొంత.

(నిష్క్రా)

In Memory of Bate ? Sanjeeva Rao Pleader, Presented by Nephew

శ్రీ

ప్రమీలార్జునీయము.

తృతీయాంకము-ద్వితీయరంగము.

ప్రమీలసభ.

[ప్ర: ప్రమీల-కాదంబిని-కనకలత-చారుమతి-మాలతి-మంజువాణి-మలయవతి-మంజరి.]

ప్రమీల—సఖీమణులారా! ఏమి పిలిపించితిరి? మీరేలయిట్లు దీనభావమొంది యున్నారు? మీమోములు తప్తములయ్యె మందస్మితము మానకున్నవే ఇదేమి?

కనక—దేవీ! వచ్చినకార్యము నివేదింపక తీఱదు నేటికి జగద్విదితమగు మాయశమంతయుఁ గోల్పోయెను.

ప్రమీ—హా! హా! ఏమి! ఏమి!

మలయ— (అనుబంధము 21)

దేవీ! అర్జునుని భటులచే మేము మొత్తబడి-ఱేలుపడి-బెండుపడి-యోటుపడితిమి.

ప్రమీ—హా! ప్రియాళీ! వీర మతల్లులారా! నేఁడేల యిట్లయితిరి? యిది నావిధిబలము గాక మీ శక్తిహీనతవలన నయినదికాదు. అయ్యో! ఎందఱెందఱు రాజన్యులు మీయెదుట నిలువఁజాలక శృంగభంగము నొందరైరి? అట్టి మిమ్ము నేఁడర్జునుఁడొక్కఁడు గెలువఁగలెఁగా!

(అనుబంధము 22.)

అయినను మీకొక చిన్నగాయమైనను గాంచక ఎట్లు పరాజితులైతిరి? ఆ యుద్ధక్రమమంతయు నాకెఱింగింపుఁడు. విందుఁగాక

మలయ—దేవి! అర్జునభటులతోఁ బ్రద్యుమ్న, మేఘనాద, సాత్యకీ, నీలధ్వజ, సాంబా

హానిభరియించిరయో, వెనిట్టిధీరులో మాకించుకైన నొప్పిగాకుండ పరాజయము కలిగించిరి. మేము విధిలేక కర్తవ్యములేక వెనుకవచ్చితిమి

ప్రమీల—హా! హా! ఇంతటి భీరుత్వము నింత యశక్తపురుషగుణము మీకుండునని యొకనాఁడును నెఱుఁగనే? నాకుఁజెప్పిపంపక పోయితిరా? లేక చావనైనఁ జావరైతిరా? మిమ్ము స్త్రీలగుదురంచు నమ్మితిఁగాక, పురుషులఁబోలె నిట్లవుదురని తలంపనైతి. చారుమతీ! నియాశయమే ఫలించె కానిమ్ము. ఉండనిమ్ము. మంజరీ తెమ్ము నాధనుశ్ఖండములు. చేకొమ్ము నాబాణతురీణములు చేయింపుము రథమాయితము. కమ్మనీవు నాకుసారథివి

(అనుబంధము 23.)

చారు—దేవీ! ఇవన్నియును నాయితముచేసి యెక్కడికిఁ బోవనెంచుట నే విన్నవింపవచ్చునా?

ప్రమీల—ఇప్పుడ పోయియా క్రూరాత్ములఁ జక్కాడి నుఱుమాడి పీచమడఁచి నేలకుఁ బెట్టి పీనుఁగుపెంటలఁగావించివచ్చెద నాపగఁదీర్చెద.

చారు—వారికై అక్కడికేలపోవలయు? వారే యిక్కడికి వచ్చియున్నారు.

ప్రమీల—ఎందున్నారు? ఏలవచ్చియున్నారు?

చారు—అయ్యో! వారిసామర్థ్యమింతయంతని చెప్పవచ్చునా? అక్కడ మమ్మెల్లర జయించినది చాలక మముఁ దఱిమికొని యిక్కడికే వచ్చియున్నారు. సెలవయినఁ దోడ్తెచ్చెదము మలయవతీ! నీవు పోయి వారిఁదోడికొనిరమ్ము.

మలయ—(పోయి భుజబద్ధులైయున్న ప్రద్యుమ్నాదులనెల్లఁ బిల్చుకొనివచ్చును).

అంతఱు—(గొల్లున నవ్వుదురు)

ప్రమీల—సఖులారా! నన్నిట్లు హాస్యము చేసెదరా?

చారు—అయ్యో! హాస్యమేటికి

ప్రమీల—వీరిజయించి భుజబంధనములఁ గావించితెచ్చి యిట్లాడుట ననుగేలిసేయుట కాదా

చారు—అయ్యో! నీకేమిభ్రాంతి? యేమిచ్చిన బంధనములు కావలిసి వారైకట్టుకొన్నవి.

ప్రమీల—వారేలకట్టుకొనిరి

రు—స్త్రీలతో యుద్ధముచేయఁజలయు నన్న సమసంగ్రామము ధర్మముకాదని వీర్లు చేతులకట్టుకొనియే చేయుస్వభావము ధీరగుణము

అందఱు—(నవ్వుదురు).

ప్రమీల—వీరిలో నర్జునుఁ డెవఁడు ?

చారు—ఆయర్జునుఁడు యుద్ధమునకు రాలేదు తనప్రాణముపై వచ్చునంతపనియగు వనితలపై విల్లెక్కు పెట్టఁడఁట ఇది యాతనివ్రతమఁట.

ప్రమీ—ఎంతసేపు హాస్యమా డెదవే ?

చారు—నీయాన యీమాటమాత్రము నిక్కము.

మంజు—దేవీ ! యిది నిక్కము.

ప్రమీల—ఈ బాలుఁ డెవఁడు ?

మంజు—కర్ణకుమారుఁడగు వృషకేతుఁడఁట.

ప్రమీల—(బంధనములు విచ్చి) వీనినిట్లేలగట్టితిరే ? పాపఁడా ! రమ్మిందు కూర్చుండుము.

వృష—(సిగ్గుతో నూరకుండును)

మలయ—దేవీ ! వీరినందఱి నిప్పుడు కారాగృహమున నుంచెదను. పిదప వీరియుదంతము వినిపించెదను.

(అని అందఱితో నిష్క్రమి.)

ప్రమీల—ఇంక మనము పోవుదము.

అందఱు—(పోవఁబోవ)

ప్రమీల—చారుమతీ ! యిటురమ్ము. మీరుపొండు (చారుమతి ప్రమీలదప్ప నందఱు

(నిష్క్రమి.)

ప్రమీల—చారుమతీ ! నీవర్జునుగూర్చి యన్నమాట నిక్కమా ?

చారు—నీయానయని పల్కితిఁగదమ్మా ?

ప్రమీల—వాఁడెట్టి వీరశేఖరుఁడో కదవే ? వానిఁజూచు కుతూహలమును వానితో సమరము సేయు కుతూహలమును నాకు మెండుగనుండె ఇప్పుడది యెట్లు సిద్ధించు?

చారు—రాణీ ! ఇప్పుడు మనమిందఱి నిర్బంధమున నుంచియున్నారము కదా ? ముందతఁడే వచ్చునని తోఁచుచున్నది.

ప్రమీల—నాకట్లుతోఁచదు ఊరినుండిభీమాదులగు తనవారినైన రక్షించుకొనుఁగాక తానుయుద్ధమునకు రాఁడనితోఁచుచున్నది.

చారు—ఉండవచ్చును. ఇప్పుడు మన కా యోచనయేల ?

ప్రమీల—అటుగాదు, నేను వానిఁ జూడ నభిలషించియున్నదాన.

చారు – అయినమనమే యక్కడికిఁ బోవుదము.

ప్రమీల—ఎక్కడ ? ఎప్పుడు ? ఎట్లు ?

చారు—నాకొకటి తోఁచుచున్నది. ఇపుడుకారాగృహముననున్న వారిలో మన యెడకునిన్న ర్రాయబారిగావచ్చియుండిన సుయోగుఁడనువాఁడు మిగులనున్మత్తుఁడు వాన్నివలన నన్ని కార్యములు సాధింపవచ్చును.

ప్రమీల—ఏదైన నుపాయము చేయుము.

చారు—మంజువాణీ !

[ప్ర: మంజువాణి.]

ఇపుడుకారాగృహమునకుఁ బోవనున్న వారిలోసుయోగుఁ డనువాఁ డొకఁ డున్నాఁడు, రాయ్యమీసములవాఁడు, చూడుము, వానిఁదోడ్తెమ్ము.

(మంజువాణి నిష్క్ర)

ప్రమీల—వాని నియ్యెడకే పిలిపించెదవా ?

చారు—అదే వచ్చు మన్న ట్లున్నది

ప్రమీల—అయిన నేఁబోయెదను: (నిష్క్ర).

(ప్ర: సుయోగుఁడు.]

చారు—సుయోగా ! యిందురమ్ము

సుయో—ఏలరావలయు ? అయ్యో ధీరగుణా—

చారు—మరల మఱచెదవా నా పేరు ?

సుయో—ధీరమతియే యుండని. ధీరమతీ నన్నెంతచెఱచితివి ? ఎంత అవమానమాయెను !

చారు—"చారుమతీ" యనుమఱ నిన్నే మిచేసితిని ? అంత నీకు బంధనములు లేక నాయట్టియువతి యాశ్లేషసుఖము లభించునా ?

సుయో—బంధనములుగాని యేమైనఁగాని, ఆశ్లేష మిప్పుడుమాత్రము లభించెనా ?

చారు—ఏల లభింపదు? నేను నీదానను గదా ?

సుయో—నీవు నాదానవే యయినఁ జరణములంటి వేఁడెదను ఈవిన్నపము మాత్ర మొనరింపుమా. నేనర్జునుని యెదుట నేమేమో చెప్పకొంటిని. నేనుజిక్కుటవలన నామాటలుకల్లలాయె. కావున నను నను గ్రహించి నను విడిపింపుమా. నే నేసుఖమును గోరను నీ వేకార్యముఁజేయుమన్నను జేయుదును.

చారు—సుయోగా! నాప్రియసుయోగా! నేను నీదాన నైయుండనన్నింతడుగవలెనా? అవశ్యమొనరించెదను నీవు మాత్రమర్జునునియొద్దనే యుండి వాఁడేమనునదియు నేమిచేయనెంచునదియు వీరహస్యవృత్తాంతములు నాకుఁ దెలుపుచుండవలయు. ఇంతమాత్రము చేయుదువా?

(అనుబంధము 24.)

సుయో—మంచిమాటాయె నన్ను గురుద్రోహివి కమ్మని చెప్పచున్నావా? ఏమైన నొనరింతుఁగాక యిట్టికార్యముఁ జేయుదునా?

చారు—ఇదెట్లు గురుద్రోహము?

సుయో—అందఱిరహస్యములన్నియు మీకుఁజెప్పి, యేమఱుపాటొనరించుట గురుద్రోహముగాకింకేమి?

(అనుబంధము 25.)

చారు—(మెల్లఁగసుయోగుని చంపఁగొట్టి) భ్రాంతా! అట్టిపనియయిన నిను నియమింతునా? ఎన్నఁటికిని గలుగదు నీతలముట్టిబాసచేసెదను. ఈహయమును మరల నర్జునున కొప్పగింపవలయుననియె మారాణి యభిప్రాయము ఆయమ యర్జునునిఁ జూడఁగోరియున్నది చూచినపిదప వారిరువురు నేమగుటయు నీవయెఱుఁగుదువు అందలిరహస్యము లెఱుఁగఁగోరుట వేడుకకుఁగాని యితరముకాదు.

సుయో—అటులనా? అట్లైన నవశ్యము చెప్పెదను. ఇంకొక్కమాట నే నెప్ప డెట్లెవ్వరికిఁ జెప్పవలయు?

చారు—నీచెంత నుండునది యేమి?

సుయో—చారుమతీ! ఇది మాతాతలకాలమునాఁడు మాయింటనుండివరకు దీనిచేత ధరించి దైవభజనముఁజేసిన సర్వాభీష్టములు సమకూరు చూచితివా! యిప్పుడు నను నిర్బంధితుఁజేసినతోడనే ధ్యానధ్యానముచేయసాగితి. వెంటనే నీకేట్యనుగ్రహము గలిగి విడిపింపయత్నించితివి

చారు—దీనియందిట్టిమహిమగలదా! ఏదీ? (తీసికొని) ఈ యుంగరము నీయొద్దనుండనిమ్ము. దీనిఁజూపిన నిను నెవ్వరు నడ్డముచేయరు. నీవు నిర్భయముగ నీయొదను

వచ్చియుండంతములన్నియు నెఱింగింపుచుండుము. నీ వీమాటజరుపుటకు త్తరవాదివి. వీరత్ష నాయొద్దనుంచుకొనియుండెద భయపడకుము నేనేమియు దీని మ్రింగను. ఎ పీపని నెఱవేర్చుటలో నించుకైని మోసముచేసితివా యీరత్ష నీకురాదు. రోూచింపకుము

సుయో — నే నంతయుఁజేసెదఁగాక రత్షమాత్రమిమ్మా.

చారు — రత్షయేమి పాదరత్ష. మనసొత్తు నియొద్దనున్ననేమి నాయొద్దనున్ననేమి ? ఇంకేఁబొమ్ము ఏమియోచించెదవు ?

సుయో — ఏమియు లేదు. నాస్వాతంత్ర్యమునుగోరి నాప్రభువును మోసముచేయు నటుల నారత్ష రాఁదిసితివి. నీవలను ననుఁ దగులచేసితివి ఇంతచేసియు మీదుపెట్టి యున్నావుగాని యొకకౌఁగిలియైన నొకముద్దైన నియ్యవైతివి

చారు — ముద్దునకేమివచ్చెను. వలసినన్ని కొనుము.

సుయో — (ఎగురులాడుచు) ఇప్పుడు ధన్యుఁడనైతి.

(పో కొనఁ

(అనుబంధము 25.)

చారు — (చంపఁగొట్టి) ఇంతాతురమా ? పోదమురమ్ము. మాదేవి మీశిబిరమునకువచ్చి మీయర్జునునకుఁదెలియకుండ వానిఁజూడఁగోరియున్నది అందుకుఁ దగిన ప్రయత్న ములు చేయవలయు. (నిష్క్ర)

శ్రీ

ప్రమీలార్జునీయము

తృతీయాఙ్కము - తృతీయరంగము

అర్జునుని శిబిరము

[ప్ర అర్జునుడు-సుయోగుడు.]

అర్జు—సుయోగా! మనవా రొక్కరును లేరు

సుయో—ఇంకెక్కడ రాఁగలరు? అందఱును హైమవనితల వలలఁబడి వారియూర నిర్బంధమున నున్నారు

సుయో—వైరికాంతా మారుతములు మేఘములనయినఁ గొనిపోవ వీరెక్కడ నుండఁగలరు?

అర్జు—నీలధ్వజుఁడు?

సుయో—మతిగర్వముని బారిఁజిక్కె

అర్జు—ప్రద్యుమ్నుఁడు?

సుయో—నాఁడే మకరధ్వజుఁడు వానియిల్లు వాఁడుచూచుకొనియె.

అర్జు—సాత్యకి

సుయో—అను ఎలినా కొక్కినయనుపమచిక్కె ఇంకనేమి కాఁగలదో

అర్జు—సాంబుఁడు

సుయో—వానికొక సురాంగన గల్గె

అర్జు—కృష్ణకేతుఁడేమాయె

సుయో—వాఁడు కెగిరకన్య దొరకెనో నేఁడూడ సైతి

అర్జు—ఇందఱట్లయిన నీ వెట్లువచ్చితివి?

సుయో — వారందఱు, సాగసుకాండ్రైన విటపురుషులు చూచినమాత్రమున, జగులమునఁ బడిపోయిరి నన్నెవతె మోహించును? నేనట్టివారి మోసములకుఁ జిక్కుదునా?

అర్జు — సుయోగా! నీవు వెలుపలనుండుము పిదప మాటలాడుదము (సుయోగుఁడు నిష్క్ర.)

సీ॥ ఘనరీతి వహ్నికై ఖాండవం బర్పింప
నెంచినవేళ జింతించి యెఱుఁగ।
హరునితో వనవరాహమునకై మార్కొనఁ
గాంచినవేళఁ జింతించి యెఱుఁగ।
కాలకేయనివాత కవచాది దనుజుల
నొంచినవేళఁ జింతించి యెఱుఁగ।
గోగ్రహణమునాఁడు కురుసేన దలకొని
మించినవేళఁ జింతించి యెఱుఁగ।

తే॥ గీ॥ చండతరబాణవహ్ని సంశప్తకాళిఁ
జించిచెండాడువేళ జింతించి యెఱుఁగ।
నిప్పు డబలాసమూహంబు నెనసిపోరఁ।
జింతకలిగెడున కటా సిగ్గుచేటు॥

తిల్లఁచుకొన్న నవ్వువచ్చుచున్నది చెప్పుకొన్న సిగ్గగుచున్నది ప్రతిజ్ఞఁబాయుదునా? లేక పరాజయమున కొప్పికొందునా? పరాజయమున కొప్పికొన్న నెన్నియనర్థములగలుగు? మొట్టమొదట యజ్ఞము నిలుచుఁగదా? దానికె ట్లోర్చుకొందును? ఏమిచేయుదును? హాస్తిపురికి వ్రాసి భీమార్జునుల బిపించుకొందునా? ఎంతాలస్యమగును? ఆహా! ఇప్పు డొకటి తోఁచుచున్నది ... చేసిన నెట్లు? ధీరకృత్యము గాదు మాయావులు ... అయిన నిట్టి స్త్రీల మాయయే ... ఎట్లయిన ... ప్రవేశించి, ... నాయము నిర్మించి, మావారునన్ను ... జూచివచ్చి, సులభముగ నాగును ... మున్ను ... జూచిన ... మోసమైన ... సితినా యన్ని కార్యములు సాధ్యములగును ... నా ... కొనిడుమ్ము ప్రమీలాగులు యుద్ధమునకు వచ్చిరా ... వారితో యుద్ధ మాడించెద. మెప్పివచ్చిన నేనే సమరము జేసెద సుయోగా!

సుయో—(ఇంతవఱకుఁ బక్కనసుండి ప్రమీలయుఁ జారుమతికి నర్జునుఁజూపుచుండును.)

(ప్ర-సుయోధుఁడు)

సుయో—దేవా! ఏమి సెలవు?

అర్జు—సుయోధా! నీవు రాయబారిగ నీపురిఁజొచ్చియుంటివికదా? పురివైపులనంతయుఁజక్కఁగాఁ జూచియున్నావా?

సుయో—అందందుఁ జూచియున్నాను, గాని యిప్పుడెందుకు?

అర్జు—సుయోధా! నే నూరఁ ప్రవేశింపవలసియున్నది

సుయో—అయ్యో! ఇక్కట్లల? వారు గుఱుతించిన?

అర్జు—కాదు. గూఢవృత్తి వేషాంతరమునఁ బోయెద.

సుయో—పోయి—

అర్జు—పోయి వాయమున్న సెలవును మనవారున్నచోటును జూచివచ్చి పిదప నొక కార్యముఁ జేయ నెంచియున్నాను.

సుయో—ఏమి కార్యము?

అర్జు—అదంతయు నీకెందుకు? నీ వాచోట్లఁజూచి వచ్చియున్నావా? లేదా?

సుయో—కొంతకుఁ గొంతచూచియున్నాను.

అర్జు—అయిన నీ వేదేని వేషాంతరముఁ బరిగ్రహింపుము

సుయో—నీ వేమివేషము గైకొనెదవు?

అర్జు—అన్నియుఁ జెప్పెద నిటురమ్ము

(ప్రమీల చారుమతి ముందఱికిరాఁగా),

చారు—రాణీ! చూచితివా, యీవీరుని?

ప్రమీల— [అనుబంధము 26.]

ఆహా! చారుమతి యీవిధుఁ డతిలోకసుందరుఁడే వినిర్మితికి కొంతుఁడగు నెవ్వొఁడు కుఁడు సారంగభూషణుఁడగు మీనాంకుఁడు ఈపురుని ననంగ క్రీడలఁ గలియఁ లేని తరుణి యేమానవ భాగ్య మెందుకు

చారు—అమ్మా! మనమింటికిఁబోయి మాటలాడుకొందము ఇంగుండిన నపాయము.

ప్రమీల—చారుమతి! యిందుండుట యుపాయము ఆ మోహనాంగుఁడు మరల నిందువచ్చెనేని వానిచరణములపైఁబడి వేడికొని నాప్రాణము లతనిశృంగారమున కుపాయనముగా నర్పించెద.

చారు—దేవీ! అదిలగ్గగాదు. అది యుత్తమమునుగాదు దీనికి నేనేని యుపాయముఁ జూపెద

[పునః ప్ర: సుయోగుఁడు-ప్రక్కన.]

సుయో—(చారుమతిని సైగఁజేసి పిలుచును.)

చారు—ఆభ్రాంతుఁడేమో పిలుచుచున్నాఁడు. నేఁబోయి యిప్పుడేవచ్చెద (పోయి సుయోగునిఁజూచును.)

సుయో—(చారుమతితో రహస్యము మాటలాడును)

చారు—(ప్రమీలయొద్దకువచ్చి) దేవీ! నే నొక్కవినోదము వింటిని అర్జునుఁడు నీకుఁ జిక్కుటకు నుపాయమొదవె. పోదమురమ్ము. (నిష్క్ర.)

శ్రీ

ప్రమీలార్జునీయము.

చతుర్థాంకము-ప్రథమరంగము.

కారాగృహము.

[ప్ర: మేఘనాథుఁడు-సాత్యకి-సాంబుఁడు-నీలధ్వజుఁడు-ప్రద్యుమ్నుఁడు-సారణుఁడు-వృషకేతుఁడు.]

అందఱు — (అనుబంధము 27-28)

మేఘ — అయ్యో! ఇట్టి పలుగాకిచేడియలచేతఁ జిక్కి యింత వంచిరు చున్నామే! యిట్టిదుస్థితికలదా? యిక్కడనుండి వెలిఁజేరుమార్గము కలదా? మలయవతీ! నీవెట్టి ప్రళయవతివి! నీ విప్పుడు నాకండ్లఁ బడితివేని నినుఁజించి చెండాడి నీ మాంసము కాకములకు విందొనర్పనా?

సాత్యకి — హా! నా దౌర్భాగ్యమే మునవలయా! ఎంత జితేంద్రియుఁడనిపించు కొంటిని! ఎట్టిశుద్ధుఁడనై యుంటిని! అయ్యో! మాలతియను గలిగిన పేరున [illegible] భముగలదియోయని కానేరక యిట్టి చేటైతి అక్కటా! ఆమాలతి మాలిని యాయెనే! ఇట్టిచండాలినికై నే నేల గోలుపడితి?

ప్రద్యు — అయ్యో! వనకేలతా! [illegible] నమ్మినవారిం గొంతుకోయు [illegible] అట్టిని నమ్మి [illegible] యుండక నిన్నుని [illegible] నీ విప్పుడు మాత్రము నచ్చితివా నాకసట [illegible] నినునింతింతగా [illegible] కండలు సేయుదునే!

నీలధ్వ — మంజువాణియను పేరు పెట్టుకొని నన్నగతికిఁ దెచ్చెఁగా! అది మంజువాణి యయిన నగుఁగాని హాలాహలవ్యాపదయగుట యెఱుఁగనైతి. అదిమాత్రము నాకుఁ గన్పట్టినా యదిమంజువాణి యగుటయు నిర్వాణియగుటయుఁ జ్ఞాపించెద.

వృష:—అయ్యలారా! మీరందఱును మంజువాణి గార్దభవాణి యని భ్రమఁజెంది యిట్లయితిరి నేనే పాపము నెఱుఁగనే? నాకేల యీగతికలిగె?

మేఘ:—శూరులారా! మనమూరక యిట్లు నిర్వాణదీపమునకు తైలముపోసినట్లు మాట్లాడు చుండిన నేమిప్రయోజనము? ముందుచేయఁదగినకార్యమును యోచింపుఁడు

సీ॥ దుర్వారలయకాల శర్వాధికాభీల
గర్వాతిరేకంబు గాంచవలదె!

ఠంకారపాతిధిహుంకారబహుళతా
హంకారపటిమ యిం తడరవలదె

నిర్నిద్రకల్పాంతఘూర్ణమానకృతాంత
పూర్ణరోషం బింత పూనవలదె।

శక్రారివిలయకృచ్చక్రాయుధామంద
విక్రమక్రమ మింత వెలయవలదె।

తే॥ గీ॥ తడయ కీపెఱఁగూలంగ దన్నవలదె।
యీనిరోధంబు నెట్లైన మానవలదె।
కవిసి యీపురి నీరుగాఁ గాల్పవలదె।
చేడియలనెల్లఁ జంచి వైచం డాడవలదె।

ప్రద్యు—మనమందఱ మెట్లయిన నీనిర్బంధమునుండి వదలించుకొని మమ్మీగతికిఁ దెచ్చిన-యీవిధవలగలరే-వారిఁదుంట్లాతుంట్లుగా నఱుకాడువఱకు నాకూఱట గలిగదు

సాత్యకి—అదినిశ్చయమే అయిన మనము తప్పించుకొనుట కొకమార్గము వెదకుదము.

మేఘ—ఈ వాకిలి నిట్టి లేకాలఁదన్ని పగులఁగొట్టుదము ఈయింటి నిట్లే కూలఁదన్ను.

సాంబు—అట్లయిన యింటితోఁగూడ మనమును నుగ్నాపృష్ఠమయ్యెదము.

సాత్య—ఏమయిననుగాని

[దూరమున ప్ర కనకలత-మొదలగుస్త్రీలు]

మేఘ—అదిగో! స్త్రీలు నడచినచప్పుడు వినిపించుచున్నది. ఇక్కడికి వారువత్తు రేమో.

ప్రద్యు—వారుమాత్రమువచ్చిరా యీకాడలుపీకి వైచి పోయి వలుకాడెదను

కనక—ఎవరినినలుకాడెదవు? శూరవర్యా!

ప్రద్యు—అలివేణీ! నీవె వచ్చితివా? నాపాలిభాగ్యదేవతివు

కనక—నలుకాడునది యెవరిని?

మేఘు—నిన్ను నీయక్కను దానియక్కను రంపెతలారా! మమ్మెల్లర మోసపుచ్చి హాస్యమాడుటకు వచ్చితిరా?

ప్రద్యు—మేఘనాథా! నాప్రియ సతీమణి నట్లాడిన నీనాలుకనిప్పుడ గోయుదును

మేఘు—నీప్రియసతీమణి తలగొట్టిగిరి, ఈముండ లెల్లరు మమ్ము ననాయ్యయముగఁ బరిభవించి నందుకు విధ్వంసముచేయవలయు.

మలయ—(ముందరికి వచ్చి) ఎవరిని ధ్వంసముచేయుదువు?

మేఘు—దేవి! నీవె వచ్చితివా? నమస్కరించెదను.

మలయ—అదియుండినీ! నీవు ధ్వంస మెవ్వరికిఁజేసెదవు?

మేఘు—నీవు నా దండలేనప్పుడు నన్నింత బాధచేసెదు కరుణాగుణదూరుని, క్రూరుని, మారుని

ప్రద్యు—నన్నేల యిట్లనెదవు? నీకర్మగతికి మారుఁడేమిచేసెను? కనకలతా దానుఁడ వై దానిచింత దప్ప నన్యమెఱుఁగకున్న, మారుఁడు నీకేమొనర్చెను?

సాత్యకి—చాలును లెమ్ము. మీరందఱు నిట్లు భ్రాంతులై మీమీ తరుణుల ప్రశంసించు చువారి యడుగులకు మడుగులొత్తుచు- నిట్లుండ మాగతి యేమికావలయు?- మిమ్ము నుండియేకదా నాకీతగులాదవినది?

మాలతి—సాత్యకీ! ఎవరినుండి?

సాత్య—నీవా! మాడుము. నీపాదనఖరములనయిన విలువఁజాలని యీయాంగనల నీ భ్రాంతులెట్లు ప్రశంసెంచుచున్నారు కనకలతియఁట. మలయవతియఁట. నీ యింటఁ గసవూడ్చుచుండనైనఁ దగుదురా?

మంజు—ఎవరు తగరు?

నీల—ఊరకుండుఁడు. మీమాటలు మీవిస్తాని నాముద్దులమంజువాణి మాటలవినరే?

ప్రమీలార్జునీయము.

మేఘనాథేత్యాదులు—అయ్యో! మమ్ము నేమిచేసి పోయెదరు?

తరుణీమలయవతీ-కలికీకనకలతా-పొలఁతీమాలతీ.

మలయ—ఏలయిట్లు తీవ్రపడెదరు.

అందఱు—అయ్యో! తీవరమా! అయ్యో! సౌఖ్యమా!

మలయ—దుఃఖముపిదపఁ గలిగిన సౌఖ్యము గదా రుచించును? మీరుయోచింపకుఁడు.

(స్త్రీలు నిష్క్రి.)

మేఘ—మలయవతీ! (అని ప్రద్యుమ్నునిఁ గౌఁగిలించును.)

సాత్య—మాలతి! (అని మేఘనాథుపైఁబడును.)

నీలధ్వ—మంజువాణీ! (అని సాత్యకి నీడ్చును)

ప్రద్యు—ఇందఱు కనకలతలా నాకు? (అని క్రిందఁబడును)

(యవనికపడును.)

శ్రీ

ప్రమీలార్జునీయము.

——o——

చతుర్థాంకము-ద్వితీయరంగము.

వీధి.

[ప్ర: అర్జునుఁడు(సన్యాసియై)-సుయోగుఁడు-(ఫకీరువేషమున)]

(అనుబంధము 29.)

అర్జు—సుయోగా! నేనెట్లున్నాఁడను?

సుయో—నేనా?

అర్జు—నీ వెట్లుండిన నేమి?

సుయో—నే నెట్లుండిన నేమి? నేనుగదా ముఖ్యము.

అర్జు—అదియెట్లు?

సుయో—ఈపురిలోని సొమ్మొక్కరును [illegible] చినవారు లేరు రాయ[illegible] రిశైన [illegible]చ్చియుండి నందునను నన్నుండలు [illegible]అలతింతును కావున నేను[illegible]తిం[illegible] [illegible]కుండుటయే ముఖ్యము

అర్జు—సుయోగా! ఎ[illegible]న్న [illegible]పుర[illegible]భ[illegible]ము! ఈసుధా[illegible]సౌధములు [illegible]నుల నేడెలనశ్లె నున్నవి ఈవీధులెల్లరత్నరంగావళులుగనున్నవి! ఈకాంతలందఱు [illegible]ంతరమ[illegible] యముగ నున్నారు! ఎ[illegible]వ్వరు జూచినను నమూల్యభూ[illegible] ముల[illegible] రంచియున్నారు [illegible]వారు దారిద్ర్యము నెఱుఁగరు కాఁబోలు [illegible]పలుకలు [illegible]కాఁబోలు నా[illegible]గారము నంతయు విధాతృఁడు[illegible]గహించి యెందునుడిపోవ[illegible] తెలి[illegible]కలిమి[illegible] ప[illegible] [illegible] సురిడరుల సృష్టినెసెఁగాఁబోలు.

సుయో—(మెల్లఁగా) ఇప్పుడే యిట్లనుచున్నాఁడు. ఇంకముందేమి కాఁగలదో?

అర్జు—సుయోగా యేమంటివి?

[illegible] గారితపి[illegible]తిమంటిని.

అర్జు—దారి యెట్లు తప్పితిమి?

సుయో—ఈపాశుపట్టణమున వీధులన్నియు వీధులలోని యిండ్లన్నియు నొక్కతీరుగనే యున్నవి. ఇదికాదుమార్గము

అర్జు—మనవారున్న నిర్బంధగృహమునకు నిదిదారిగాదా?

సుయో—అగృహమును నేఁ జూడలేదు ఏమోపోవుచుండిన నిశ్చయిక్కనని వచ్చితిమి-దారి తప్పితిమి-ఇంకేమిగతి?

(అనుబంధము 29.)

అర్జు—ఓరీ! యవివేకీ! నిన్ను నమ్మి వచ్చుట గున్నపోతుతోఁక పట్టి యేఱుదాఁట నుద్యమించినట్టు లాయెఁగదా?

సుయో—నను దూఱకుము. ఎవ్వఁడెఱుగు ఏపాశుదారు లన్నియు? నేనావైపునఁ బోయివిచారించి వత్తును. నివింద్రైననుండుము. లేకున్న నెవ్వరినైన నడుగుము. (నిష్క్ర-౧)

అర్జు—ఈమూఢుఁడిట్లాయెను. విని నమ్మి నే వచ్చినందుకు నాకు బాగాయెను. ఎవ్వరినైన నేనేమియడుగుదును? అడిగిన నన్ను సంశయింపరా?

(ప్ర మలయవతి.)

మలయ—(స్వ) ఓహో! ఇతఁడే యున్నట్లున్నది (ప్ర) మునీంద్రానమస్కృతులు (అని నమస్కరించిలేచి) పావనులగు మీ రిపురికి విచ్చేయుట నీ పురివారి భాగ్యముఫలించెను మీ శుభసందర్శనము వాక్పుటచే నాజన్మము పవిత్రమాయెను ఎందును రాకవచ్చి యున్నవారే నేనొసంగు నాతిథ్యము స్వీకరించి నాయిలు పవిత్రముచేసివిచ్చేయువలెనని విన్నవించు దాన[illegible] నాభవనము వేంచేయుఁడు.

అర్జు—రమణి! నయాదరణమగణ్యము విచ్చినాతిథ్యమంతయు నాకిమ్ముష్టి ఒక్కసీమ నిలువక నెల్ల సీమల[illegible] యము పోయినను పోవుచు నిపుడు సర్వాంగములుమాని యున్నమే ముక్క యెడ నిలువమిష్ట[illegible] [illegible] [illegible] పోవుదము

మలయ—మునిపుంగవా! నాయాదర [illegible] [illegible] [illegible] మొనరింపుటు. పాడవు [illegible] [illegible] నాకు [illegible] [illegible] కింపట [illegible] [illegible] చ్చియుండి [illegible] [illegible] దినము [illegible] [illegible] [illegible] సందర్శనమిచ్చు అతని [illegible] మకొని [illegible] [illegible] [illegible] చిత్తే నేని [illegible] నిరామయ[illegible] గలుగు నని యానతిచ్చె[illegible] [illegible] [illegible] [illegible] నొపుగువు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మిముదర్శించిన [illegible] నేనిలుమనా[illegible] [illegible] మీ [illegible] [illegible] మలయు.

అర్జు—రమణీ! నీయుపచార వాక్యములకుఁ గడుమెచ్చితి. నాపాదతీర్థము నిన్నరో గినిఁ గాఁ జేయఁజాలిన దాని నీనందునా? అవశ్యము కానిమ్ము.

మలయ—ఇదె నాభవనమునకే వచ్చితిమి. ఇందుఁ గూర్చుండుఁడు. (పీఠము వేసి కూర్చుండఁబెట్టును) మునివర్యా! ఇదె పూజాద్రవ్యములఁ దెచ్చెద.

(నిష్క్రాంత)

(అనుబంధము 30.)

అర్జు—(స్వ) దైవానుగ్రహము నాపైఁ గలుగుచున్నట్లున్నది, యిది నాయెడ భక్తిగలది గానున్నది. అనుయోగ గర్దభుఁడు పోయినను నిదినాకు లభించె. దీనివలన మనవారిఁ జూచుభంగి గలిగించుకొందును.

[పునః ప్రవః మలయవతి పూజాద్రవ్యములతో.]

మలయ—(స్వ) మారాణికై నేను మన్మథపూజ సేయుచందమున నీమార సుందరుని, నీమన్మథ మన్మథునిఁ బూజ నేనిప్పుడ చేసెదను. (అర్జుననిఁ బూజించి) మునీంద్రా! యింకఁ దీర్థమీవలయు.

అర్జు—(ఇచ్చును.)

మలయ—(తీసికొని) మునివతంసమా!

ఉ॥ దిక్కులదిక్కులన్ బహుళతేజము నించుచు నాశ్రితాళిపై।
నక్కటికంబు వెంచుచు దయాగుణ భాసురతం జెలంగు నీ।
వెక్కడివాఁడ వేమికత మిక్కడ రా నభిదానమేమి నేఁ।
డెక్కడనుండి యెక్కడికి నేగెదవో మునివంశచంద్రమా॥

అర్జు—తరుణీ! నాదేశము కడుదూరము నే నిప్పటి యతినిగాను, గార్హస్థ్యము లేక యీనష్టినమాచరించితిని మావారందఱున్నను నాకు లేనైర ... గతివలన నాకును నిర్బంధము గలిగె, వాంకిని గలిగె ఊరకి యుద్దేశము లేక యటుతిరుగాడు మన్నాఁడను ఇంద్రలోకమునను నాప్రవేశమునకు నిరాటంకము ఆయింద్రుఁడు ననుఁ గడుగారవమునఁ జూచును అట్టివాఁడ నిట్లైతిని

తే॥ గీ॥ తరుణి యీపురి వెలుపల నరసి చూడఁ।
గదనరంగ విధానంబు గానఁబడియెఁ।
బట్టణంబున నొకసంభ్రమంబు లేదు।
వెరఁగుజనియించె నిందెట్టి వింతకలదొ॥

మలయ—(స్వ) మంచిమోసగాఁడు. ఇల్లి లేకున్న సట్టిరూపమున సుభద్రను బడయుచుండెనా? (ప్ర) స్వామీ!

సీ॥ కరిపురిధర్మజుం డంబదారహయమేధ
యాగంబొనర్పంగ హయమువిడిచె।
వెనువెంటనాతనియనుజన్ముఁ డర్జునుం
డటమహాహంకారపటిమవెలయ।
నడిదెంచెమావీటఁ దురగంబుతిరుగ మా
వారలచే నది పట్టువడియె।
ణ హామయమేమ
ప్రద్యుమ్నసాత్యకిప్రముఖయోధు॥

తే॥ గీ॥ లడరియదికారణంబుగా ననికినిలిచి।
భుజబలములేక మాచేత విజితులైరి।
వారిమావారుచెఱనుంచి నారు నేఁడు।
ఇదియెమాచరితంబుయతీంద్రవింటె॥

అర్జు—అర్జునుఁడును బరాజితుఁడాయెనా?

మలయ—అతఁడు యుద్ధమాడఁడఁట అడిన నేమగు చుండునో.

అర్జు—అయిన వాఁడెందున్నాఁడు?

మలయ—ఈస్థలమున నేయున్నాఁడు

అర్జు—(భయమున) ఎక్కడ?

మలయ—అందున్న యీశిబిరమునందు

అర్జు—అయిన నింగున్నవారు బహుసరాక్రమాంచితులనుటకు సందేహమేమి? కావున నేనే యీపురం చెవచ్చితి ఈవిషయమునంతయు వచెప్పితివిగావున నిన్నడిగెదను. మాటలపై నాకు రెండుకోరికలు కలిగినవి ఆధర్మజుఁ డశ్వరమునకై విడిచిన ప్పశవి యొక్కటియే యుంచునవియఁట అది భద్రావతీపురిమున యౌవనాశ్వరక్షితమై యుండు దాని నిప్పుడుఁ సాధించెనఁటి దానిఁజూడఁ పలయునని నాకభిలాషము అదిగాక, ప్రద్యుమ్న కేతునితోఁ ప్రక్కన్న డించఁగదా నానిక నాకు యాపజ్జిన వైరముగాక నుండ్లిన ప్రద్యుమ్న కేతుని మీర్లు చెఱలో నిలిచియున్నారు సుసంతసమైన కార్యము ఆ చెఱలోనున్నవానిని నే నట్లచూడఁ లయునని గోరుచున్నాను ఈరెండును ఎటున్నాయైనా ఒనసంచెదను నాకున్న నాదారిఁజూపియెదను అంతమును నికుదేవమున స్వాస్థ్యము కలిగినచో పదవేలు

మలయ—(స్వ) ఔరా! మంచిమోసగాఁడు, ఎట్లీమాటలాడుచున్నాఁడు. (ప్ర) స్వామీ! నీయభీష్టములు రెండును నెఱవేర్చు స్వాతంత్ర్యము నాకుఁగలదు. నీ హయమును జూపఁగలను. మీవృషకేతునిఁ జూపఁగలను.

అర్జు—సాహాయ్య మేమిటిది ?

మలయ—మీహయమంటి నేమోగదా? క్షమింపుఁడు. మీరు చూడఁగోరిన హయము, ఆమార్గమున నటుపోదమురండు (నిష్క్ర.)

శ్రీ

ప్రమీలార్జునీయము.

చతుర్థాంకము-తృతీయరంగము.

ప్రమీలనగరు.

[ప్ర: ప్రమీల (మంచముపైఁబవ్వళింప] ప్రక్కనఁగనకలతా కాదంబినీ మంజువాణీమాలతులు-ఉపచారములుసేయుదురు.]

ప్రమీల—సఖులారా! ఈతాపమునే సహింపను. అయ్యో! నేభరింపఁజాల. ఆరూప

అనుబంధము 31.)

జితమారు, బలజితసమీరు, నాచారుమోహనాకారుఁ గూడని నాజన్మమేటికి? తరుణీ! కనకలతా! ఆయర్జునుఁజూడ నాకభిలాష యేలకలిగె? కలిగెఁబో యీచారుమతి నన్నేలవలదనక గొనిపోయె? పోయి వానినేలచూచితి? చూచియిట్లేల మరుబారిఁబడితి? అకటా! నే జీవింపఁజాల

[అనుబంధము 32.]

కనక—దేవి! ప్రమీలా! నిమ్మళింపుము ఈకార్యసాధనము సమకూర్పనేఁగలను చింతింపకుము ఆయర్జునుఁడుమాత్రము నినుఁజూచెనా వరింపకుండఁడు శీఘ్రకాలముననే నీయభీష్టములన్నియు నెఱవేఱఁగలవు.

ప్రమీల—కనకలతా! నాయభీష్టమెట్లు నెఱవేఱును? ఆయనంగసుందరుఁడు నన్నిచ్ఛయించునా? ఇచ్ఛయింపనినాఁడు నేజీవింపఁగలనా?

మాలతి—

[అనుబంధము 33.]

దేవీ! ఇవ్విధమునేల యమ్మళించెదవు? అవశ్యము నీనాథునిఁ దనంగక్రీడలఁదేలింపఁగలఁడు.

ప్రమీల—మాలతీ! అయ్యో! ప్రియసఖి వైనందునన్నీ వీయూరడింపుమాటలఁ జెప్పఁదగినదే, కాని నాకింపు కంతయినను నెమ్మదిగలుగదు సఖులారా! నాకిదియే యంతమని యెఱుఁగుఁడు. ఇంక నాఋణము మీకులేదు.

మంజు— (అనుబంధము 34)

దేవీ! నీవేల యిట్లులఁతఁ జెందెదవు? మలయవతిపోయి వేళయయినది. అది సాధించుకొనకరాదు ఆనితప్పక నరుని నిందుఁ బిలుచుకొనిరాఁగలదు.

ప్రమీల—సఖీమతల్లులారా! ఆయర్జునుఁదోడ్తెచ్చినఁ దేవచ్చుఁగాక, వాఁడు నామనవిఁ గైకొను ననుబెట్టిమాట?

కనక—అమ్మా! ఏల నీసౌందర్యమును నీవకొఱవెత్కెదవు? ఆనరుఁడుగాఁడు, నరుని యబ్బ దేవేంద్రుఁడేయైన నేమి? నిన్నుంచుక తిలకించెనా యచ్చెరువంది కనులఁగప్పికొని ప్రార్థించి కాళ్ళఁబడి దీనుఁడై నీకుదాసుఁడై లోఁబడకుండునా? ఎందఱు రాజాధిరాజులు నీకామెతలిచ్చి నిన్నాశింపరైరి? ఏయట్టి కాంతానతంసము లభింప వలెనన్న నాయర్జునుతల్లి వానిమంచివేళఁగని యుండవలయుఁగదా?

(అనుబంధము: 35)

ప్ర మలయవతి.

మలయ—దేవీ! ఆ యర్జునుఁ దోడ్తెచ్చియున్నాను ఇందే వెలుపట నిలిపియున్నాను

కనక }
మాల } —పిలుచుకొనివచ్చి దేవికి సందర్శింపుము. మేము పోయెదము
మంజు }

ప్రమీల—మీరేలపోయెదరే? ఇందే యుండుఁడు.

కనక }
మాల } —మంచికార్యము. మేము పోవము లెమ్ము. ఆయర్జును నింత చూచి మీరలే వత్తుము.
మంజు }

(నిష్క్ర—)

[మలయవతిపోయి యర్జునునిఁ బిలుచుకొనివచ్చి]

మలయ—ఆ కారాగారము తాళము చేతులఁ దెచ్చెదను నే నచ్చుటకు, మీరింద్రా! యిందేయుండుఁడు (నిష్క్ర—)

అర్జు—ఈపురమునందలి హర్మ్యములఁజూడ నే మానందము జనించుచున్నది? నన్ను మలయవతి యిట్టి నెలరామేడ కేల కొనివచ్చె? చెలిసాలయమ్ నీయూరనిట్టిదియె కాఁబోలు? దీని నెంత వర్ణించినను తక్కువయగు.

ఏమిది! ఇంతసేపయ్యు మలయావతి యింకనురాలేదు! హాని కం క్షేమంతరాయ ముగలిగెనో. నీవెంత యపాయకృత్య మొనరింప నుద్యమించితివి? నన్నెవ్వరైన గుఱుతించి రా తలవంపు లౌఁగదా? ఎట్లు గుఱుతింపఁగలరు! నాయాకారమే వీ రెవ్వరనుజూడలేదే? ఆహా! మోసకృత్య మదెంత నిరుపాధికమైనదైనము, జేయ వలయునన్న భయము గలుగుఁగదా! అప్పుడే యఱిగడియమీఱె. ఇందొంటిగానుండు కొలఁదివేసటగలుగుచున్నది ఈహర్మ్య మెట్లున్నదోదీనినైన, బరీక్షించి చూచెదఁ గాక. (తిరిగి వెదకి పండుకొని యున్న ప్రమీల నుజూచి భీతినభినయించి వెనుకకు జరిగి) ఇందెవ్వర్తీవనిత యిట్లుపండుకొని యున్నది? ఆహా! ప్రణయవశమునఁ బతి నిఁబాసిజగమునకుందిగి కోపమువగలునఁబండియుండు మృగాంకభామినియో, నలకూ బరు వెదకికొని వచ్చి కానకవిసుకు జనింప నూరక శయనించియున్న విభూషావిశే షాలంకృత గం ధాప్సరసయో, కాదేని తనపతి నంగ భూషితుఁజేయు తలంపున శయనతపంబునహఠయోగ మవలంబించియున్న రతీసతియో యగుఁగదా!

(అనుబంధము 37.)

ఆహా! ఈసతియేయుండు నా ప్రమీల! అమలయవతినిఁ జూచినప్పుడే భ్రమసి యుంటి ఇదియన్న దిగ్భ్రమముగలిగించుచున్నది. ఈయూర నిట్టితరుణులుం డుట నే గదా ప్రద్యుమ్నాదులు నిర్విణ్ణులై వారిచేఁ జిక్కిరి. ఆహా! ధర్మజుఁడు బద్ధాధ్వరకంకణుఁడై నియతుఁడైయుండ, నట్టినియమము నుపాసించి హయసంగతి వచ్చియున్న నేనిట్టి నియమభంగమునకుఁ బాల్పడుదునా? యీ బెడదనాకేటికి? (ఊర కుండి) ఆహా! శుద్ధమానసమునందెంత యుపేక్షకలిగినను మది యించుక యీడ్చుచు న్నది. తుదకు నీతరుణీమణి వచోవైఖరినైనను వినఁగోరుచున్నాఁడ. దీనినుద్బోధించి సంభాషించి నంతనే యేమితప్పు? పలుకరించెదఁగాక! (సమీపించి వెనుకకు వచ్చి) ఇది దురాగతమగు. ఇట్లొనరించుటొప్పదు. అయ్యో! అమలయవతి యెం తాల స్యముఁజేసె?

ప్రమీ—(నిదురనుండి లేచినట్లులేచి). మహాత్మా!. నాపాలిదైవమువలె నన్నను గ్రహింపనేతెంచిన నీవెవ్వరవు?

అర్జున—రమణీ! అడుగడుగునకు సర్వసంగపరిత్యాగము చేయుచు మనసువచ్చినరీతిఁ దిరు గాడుచున్న వ్యర్థకర్మందిని.

ప్రమీ—యతీంద్రా! తమ్ముఁదాము తుచ్ఛముచేసుకొని మాటలాడుట పూజనీయులగు యార్యులకు నైజగుణము. ఇందులకేలవచ్చితిరి? నను ధన్యఁజేయఁగదా యిందు విచ్చే యుట?

ఆ॥ వె॥ పరులమేలుచూపి పలుమారు పొగడుట
చెలఁగితమ్ము నింతచేసికొనుట
కరుణనాశ్రితాళి నరసిరక్షించుట
జగతిని జగుణము సజ్జనులకు ॥

ఈపీఠము నలంకరింపుఁడు.

అర్జున—(కూర్చుండి) జగన్మోహన శృంగారమలరార మాయట్టి సన్యాసుల కర్ణముల కైనను విందుగలుగఁ దేనెలొలుకు ముద్దుపలుకులుపలుకుచు మదనసామ్రాజ్యమునకుఁ బట్టముగట్టిన వైభవదేవతవోలె సొంపుగులుకుచున్న నీవెవరవు? ఈస్త్రీమండలము నేలుభాగ్యముగన్న యాప్రమీలవానీవు?

ప్రమీ—దేవా! యేనెవ్వరగుటయు వెనుకనుండివిన్నవింతు. నేనొసంగుపూజఁగాంచి నాకు ధన్యత నొదవించవలయు. పిదప నేఁజేయుప్రార్థన మన్నింపవలయు.

అర్జు—కామినీ! నీమాటలెట్టి తేనెలతేఁటలు! నీవెవ్వ రింత చెప్పరాదా?

ప్రమీ—(స్వ) నాయునికి నిజస్థితిఁదెలియఁజేసిన నెట్లుండునో? అయినను నొకభంగిఁ జూచెదఁగాక. (ప్ర) దేవా! ఏ నా ప్రమీలాసతినేలు సుభద్రయనుదాసిని. ఆమె నన్ననవరతము తనయట్టిదానిఁగాఁ గూరిమిచూపుచు నేలుకొనుచుండును.

అర్జు—ఆహా! నీ వా ప్రమీలదాసివా? ఏమివైభవమా మెది! అతివా! నీవామలయవతియను కాంతనెఱుఁగుదువా?

ప్రమీ—అది నాకూర్చుసఖి.

అర్జు—ఆబిడ యెందున్నది?

ప్రమీ—నే నెఱుఁగుదును?

అర్జు—ఇదేమివచ్చెనునాకు? ఇంతసే పిట్లుండుదు?

ప్రమీ—దేవా? పూజనీయులగు భవాదృశులు నమ్మినవారిఁ గరుణించు సువ్రతముగల వారుకదా? మీ రనుగ్రహించిన నాయభీష్టము విన్నవించెద

అర్జు—రమణీ! నీయభీష్ట మదియేమి?

ప్రమీ—మునివతంసమా! ఈయూర నారులు స్వైరిణులగుట విదితవిషయముగదా? కావున నేనెవ్వరికి భీతిల్లవలయు? నినుఁజూచినప్పటినుండియు నామది వినుఁబాయ దయ్యె మారుఁడు క్రూరుఁడై లతాంత నారాచముల నూటిసాన పెట్టసాగె. నీయనంగ సుఖము నభిలషించిన నాపై దయారసము ప్రసరింపఁజేసి నాయభీష్టము చెల్లించవల యు నని ప్రార్థించుచున్నాను:

(అనుబంధము 38.)

అర్జు—రమణీ! ఇదియేమి నీకోరిక! యతులము మమ్ముఁ గాంక్షింపఁదగునా?

(అనుబంధము 38.)

మేము సర్వసంగములమాని మనఃపీరిని నిట్టివిషయములఁ జొరనీకుండ విసర్జించి యున్నారము. అట్టి మమ్ము నీవపేక్షించుట కోఁడితినము. ఈయభిలాషము మానుము.

ప్రమీ—కరుణాకరా! సర్వసంగపరిత్యాగులమని చెప్పికొనుచు నిట్టినిష్కారుణ్యము మదిబూనఁబాడియా? ఒక నిమేషమాత్రము నమ్మి తత్పరయైయున్నదాసి కాంక్షించిన యభిలాషము నెఱవేర్చినంతనే నీ నియమములన్నియు వ్యర్థములగునా?

అర్జు—తెలవా! నీకు వివేకముచాలదు. నియమములొనరించి సిద్ధిఁబడయవలయునన్నఁ జిరకాలము పట్టుఁగాని, యాసిద్ధినీకగుటకు నిమేషమేల క్షణమైనను బట్టదు. ఊరక తీఱనికోరికలఁగోరకుము.

ప్రమీ—యతీంద్రా! మహామహుఁడగు నర్జునుఁడు సన్యాసియైసుభద్రను బరిగ్రహింపఁడా? నీవేల నన్నిట్లలఁతిఁజేసెదు?

అర్జు—కైతవ సన్యాసుల విషయమేల చెప్పెదవు? నే నట్టివాఁడనని యెంచితివా?

ప్రమీ—ఎట్టివాఁడవోకాని యా సుభద్రయింటనున్న యర్జునుఁడు యింతమరిపెములు గాతిముగ్గులు మీఱియుండె నని వచింపఁజాల.

అర్జు—(స్వ) ఇదియేమి సమీపమునకేవచ్చుచున్నది! (ప్ర) తరుణీ! యిట్లాడుట నీకు మేలుగాదు. వాఁడట్లేలచేసెనో యా యర్జునునడుగు పొమ్ము.

ప్రమీల—కైతవ సన్యాసియగు నర్జును సుభద్రవేఁడిన చందమున నేనిను వేఁడుచున్న దానఁగదా? వానికిఁ గలిగిన కరుణ నీకేల గలుగదు? నేను ప్రమీలదాసినంటినే. నా పేరును సుభద్రయే. ఈసుభద్రకై నీవేల యర్జునసన్యాసి కారాదు?

అర్జు—గ్రహచారమా?

ప్రమీల—గ్రహచారమనుటకు నీకేమియక్కఱ? రాజాధిరాజులు వరించినను వారివీటిఁ బుచ్చికన్నెటికొమ్ముఁబాయకున్న ధరాప్సరసతానేపైఁబడి వరింపవచ్చి విలువలేని యనంగసుఖమియ్యఁదలపడినది నీకు గ్రహచారముగదా? పురుషపుంగవా! నీవు నాచేఁ జిక్కిన వాఁడవు. ననుపంపఁ బోలెఁ నాయెడకే వచ్చియున్నవాఁడవు. ఇద్దరి

తరుణులసౌందర్యమునుం బో లేఁబరాక్రమమునీ నీవెఱుఁగఁగలవు. ఎట్లును దప్పిపోఁ జాలవు. నీదేశపురుషులు చెలులఁజూచిన చందమున నిక్కడి చెలులు పురుషులఁ జూతురు. సమ్మతిగాకున్నను సమ్మతియైన నే నినుమానఁగలజాననుగాను. స్వరసముల నా విలాసాంబుధి నోలలాడక విరసపుఁ బనికి నన్నేల ప్రేరేపించెదవు?

అర్జు—కామినీ! నీసరసమునకు నానమస్కృతులు, నీవిరసములకు నాతిరస్కృతులు. నీతో వాదులాడకున్న నాకుఁ బ్రొద్దుపోదని యెంచితివా? ఇంక నేఁ బోయివత్తును.

ప్రమీ—నాకుసుఖమియ్యకయా? ఎన్నఁటికిని నినువిడువను. నాకును నీకు నిందొక్కరు లేరు ర మ్మేలసంశయించెదవు?

(అనుబంధము 38.)

ధరణీశా!—అయ్యో! ధరణీశాయని వచ్చుచున్నది—యతీంద్రా! నిను నే మానను. ఒక నాఁడింత నాయభీష్టము నెఱవేర్చిన నీశృంగారమంతయుఁ గొల్లవోవునా? విడువను. నిను విడువను. (అలింగనము సేయఁబోవ).

అర్జు—రక్కసీ! నీ వింతటి ఱాఁగవా? (త్రోయును.)

ప్రమీల—(క్రిందఁబడి కొంతసేపటికి లేచును.)

[ప్ర. రూపాంతరముననున్న చారుమతి సుయోగుని నీడ్చుకొనుచు నార్భటించుచు, మలయవతిం దిట్టుచు.]

చారు—నేవినను. నేవినను. ఊరకవిడువను. మా రాణితోఁ జెప్పెదను. మలయవతీ! యిట్టిద్రోహము చేసెదవా? వీఁ డెంతవేషము వేసికొన్న నేమి? రాయభారమునకు వచ్చిన సుయోగుఁడుగాక వీఁ డెవ్వఁడు? మిగిలిన యందఱునుజెఱసాలలోఁ బడెఁగి సుయోగుఁడును నర్జునుఁడును మాయావేషముల వేసికొని పురిఁజేరియుండవలెయు.

ఈదురాత్ముఁడు సుయోగుఁడు గదా?

సుయో—కాను కాను.

చారు—నీకాయ్యభ్యాసములు చూచిన బదివేవురిలో నిను గుఱుతింపవచ్చు నే (కొట్టును) మలయవతీ! నీవు పూజించిన సన్యాసి యనువాఁడేల యర్జునుఁడై యుండ రాదు? వానికి సన్యాసివేష మలవాటుగలదికదా? ఎప్పటికి వానికదియభ్యాసము.

మలయ—వాఁ డుండఁడు.

చారు—ఉండని యొండకుండని యొండున్నాఁడో తో డైమ్ము. అర్జునున కుండిన వీపు ... వానికిఁగలగేమో పరీక్షింతము.

అర్జు—(స్వ) ఇదెట్టువచ్చెను ? విషమపరీక్షయ్యెనే ?

చారు—మలయవతీ ! చూపు మా సన్యాసిని. ఏలతడ సెదవు ? ఎందుంచి యున్నావు? రాణి యొద్దకుఁ బిలుచుకొనిపోయి వాని వస్త్రము లన్నిఁటిఁదీయించి పరీక్షించెదను. మచ్చ లేకుండె నా నమస్కారింతము. ఉండెనా వాని చర్మము నొలిపించెదను. ఏడి యేడి యెందున్నాఁడు ?

మలయ—నేఁబిలుచుకొని వచ్చెదను.

అర్జు—(పరుగెత్తిపోవును.)

ప్రమీల—హా ! (అని మూర్ఛిల్లును.)

మలయ—పట్టుకొనుము. పట్టుకొనుము. (అని వెంబడించును.)

సుయో—(పక పక నవ్వును.)

చారు—(సుయోగుని చెంపఁగొట్టును.)

(నిష్క్ర.)

శ్రీ

ప్రమీలార్జునీయము.



పంచమాంకము–ప్రథమరంగము.

ప్రమీలయంతఃపురము.

[ప్ర: ప్రమీల–కనకలత–మలయవతి–చారుమతి–మాలతి–మంజువాణి–కాదంబిని–మొదలగువారు.]

ప్రమీల—చారుమతీ ! నీవెంతటి పగదాయవే ? ఆమోహనాంగుని సరసనైన నను వసింపనీకయట్లొనర్చితివి.

చారు—దేవీ ! ఆ క్రూరాత్ముఁడు నిన్నెంతగా ద్రోచెను ! అట్టివాని సరస నీవుండి యేమిసుఖ మనుభవించుచుంటివి ?

ప్రమీల—వాఁడు ననుఁజంపి యుండినను సంతోషమునఁ జచ్చుచుంటినే ? త్రోసి నందుకు నీకేమి వైరము ?

చారు—అమ్మా ! నీవు మోహమున నిట్టిమాటలాడెదవుగాక యవమతి నించుకైనను యోచింపవు. నీయట్టితరలాక్షిపైఁ బడినను వలదని పాఱఁదోలిన నపుంసకుఁడేటి సరసుఁడు ? అట్టివానిఁబొందుటకంటెఁ బ్రాణమైన విడుచుటమేలు. అట్టివాఁడు గాననే పేడియై–

ప్రమీల—చారుమతీ ! నీ పూరక వాయున్నదని యాడెదుగాక, నాయట్టి మోహామును దాపమును నీకున్న నీవేమను చుంటివో ?

(అనుబంధము ౬౨.)

కనక—దేవీ ! నావిన్నప మంగీకరింపవలయును. నీవుతొలుతనే కొంత యలౌకికముఁ జేసితివి. దానివలన నింతయయ్యె. నీవేల నీపేరుఁజెప్పుకొనక ప్రమీలదాసి నంటివి ?

ప్రమీల:—కనకలతా! ఒకవేళ నేఁ బ్రమీలయని చెప్పుకొన్న నా పురుషవరుఁ డంగీక రింపకున్న లోకమున నున్నవారికంటెకి నేఁబలుచనౌచుంటిఁగదా? కావున నట్లొనర్చితి.

కనక:—కావున నే యది యలౌకిక మనుచున్నాను. నీవు ప్రమీల వని యతనికిఁదెలిసి యుండెనా యప్పుడె నీయభీష్టము నెఱవేఱుచుండె

ప్రమీల—సఖియా! ఏమిమాటయే యిది? అయర్జునుఁడు నారూపమునా లేకనా పేరునా వరింపుచుండినది? నీవారయక పలికెదవు.

కనక—అమ్మా! అటుగాదు. మొదట నీవెవ్వరని యాయర్జునుఁ డడిగినప్పుడు మోహముమాటల నెన్నియా డెఁజూడుము. పిదప నీవు ప్రమీలదాసివని తెలిసిన మన సుఁద్రిప్పె. రాజాధిరాజు దాసిని వరించునా?

ప్రమీల—ఇప్పు డేమనుకొని యేమిప్రయోజనము? నామోహంపుఁ జిలుక నన్నాదరిం పక నాశోకముద్దయిన నౌసఁగకే చేఁ దప్పిపోయె. ఇంక నే జీవింపఁజాలను. సఖు లారా! ఇంకనాయాశమానుఁడు. ఈప్రమీల మీకింక గలుగదు. దుఃఖైకభాగిని యగు నీహతభాగ్యురాలు పుట్టనే లేదనుకొనుఁడు. సతీమణులారా! మీరింక మా యనసూయకుఁ బట్టముగట్టుఁడు. అది వయసుగలది యగుటవలనకు దానిమా టుగ మీరెల్లరు రాచకార్యముల నిర్వర్తింపుచుండుఁడు. నేను లేనంతమాత్రమున నే యీరాజ్యము నొరుల కీకుఁడు. కనకలతా! నీవు నాసొమ్ములనెల్లఁ గైకొనుము. మంజువాణీ! నాశయ్యాగృహము నీవు చేకొమ్ము. మలయవతీ! నాపెంపుడు పక్షుల నీవంగీకరింపుము. మాలతీ! నాచిత్రపటముల నీకొసంగితి. కాదంబినీ! నావస్త్రముల నీవు తీసికొనుము. ఇంక మీరు నన్నుమఱచిపొండు ఇట్టి నిర్భా గ్యురాలు మాకుఁజెలికత్తె యొక్కటిరియుండెఁగా యనుటమాత్రము మఱవకుఁడు. నే నేదేని విషముననో జలముననో యగ్నినోత్రాటనో యంతముచేసికొనెద

(అనుబంధము 40)

ఇంక నాకు సెలవిండు. (అని పోఁబోవ.)

అందఱు—హా! (అని పట్టినిలుపుదురు)

(అనుబంధము 41.)

మలయ—దేవీ! ఇట్లాడుట నీకుఁ బాడియా? అట్లు నీయంతము నీ వొనరించుకొనుననంతే యేమిఁబచ్చినది? అట్టు కావలసియే వచ్చిననేమును నీతోడఁగూడఁ బోవువారము, గాక యీతుచ్ఛరాజ్యమున నీచసుఖములనాశించి నిన్నుమాని యిం దుందుమా?

ప్రమీల—అయ్యో! నాకెట్టిపగదాయలే మీరు? ఇట్టిమిత్రశత్రుత్వము సాధించెదరు. నానాథుని నాదండ నుండనీకుండఁ బాపితిరి. నేను నతఁడు నుండియున్న నింకెంత

నేఁపునకైన ననుకూల ముహూర్తముండెనేమో ? అదోలేకుండఁజేసితిరి. చంపితిరి. ఆచావున కియ్యకొన్న నన్ను విడువకున్నారు. చంపియుఁజావనీకున్నారు. ఇంతచూడలేరేని మీచేతులార నను సంహరింపుఁడు, దానికైన సమ్మతింతును.

(అనుబంధము 42.)

మలయ—అమ్మా ! ఇట్లేలమాటలాడెదవు ? నీవు ఫల్గునుఁజూడఁగోరి, చారుమతితో నతఁడున్న యెడకేగిచూచియుఁ దనివిదీఱ వీక్షింపలేదనియూరక చూడవలయునని కాదే వానిఁబిలుచుకరాను నన్నంపితివి ? చూచితివి. చూచినప్పుడె కూడవలెనా ? నీవెంత ప్రార్థించినను నిప్పు డతఁడు నినుఁ గలసి యుండునా ? ఇంతకే యింతేల యుమ్మలించెదు ? ఇప్పుడు మించిపోయినదేమి ?

కనక—దేవీ ! ఈమలయవతి మాట సత్యము. ఆయర్జునుఁడు సన్న్యాసి వేషమునఁగదా యిందువచ్చుట ? నీవతనిగుఱుతించినట్లును నతనికిఁదెలుపక పోయితివి. నీవెవ్వరగుటయుఁదెలుపక పోయితివి. ఇట్టిచోరరూపాంతరముననున్న వాఁడిప్పుడే నిన్నెట్లైనఁబరిగ్రహించి యుండునా? ఇంతయోచింపరాదా ? మరల వానినీవు గంటివేని వాఁడవశ్యము నీకుఁజిక్కఁగలఁడు. నేనూరక నిన్నూఱడిలఁ బలుకుటకై చెప్పుమాటలుకావు. ఇందేదావున నుండి మేమందఱముఁదిలకించు చుంటిమిగదా? వాఁడునినుఁ జూచినప్పుడె భ్రమఁజెంది వితాకుపడెను. అప్పుడు ముఖలక్షణము నాయద్దము నీడ గుఱుతించితిమి. నీవుప్రమీలదాసివని యతనితోఁజెప్పుకొనువఱకు మోహాంధవుఁ జూపును మాటలును వానిఁబాయవయ్యె. సమయము స్థలమును నునికినిఁజూచి యిప్పుడొప్పక పోయెఁగాక వేఱొకటికాదు. నీవుకొంచెము మించిపోవనిచ్చితివి. త్రోపువడితివి. దానింజూచి వొడమిన యించుక కనలువలన మేమే యాచారుమతింబంపి సుయోగుని నెపమున నంతరాయముగలిగించితిమి. మఱియొకసారి నీవు వానింజూచి మాటలాడితివేని నీకార్యము సఫలమగును.

ప్రమీల—అయ్యో! మఱియొకపారి వాని నెందుఁజూతును. ఆ రమణుని పునర్దర్శనమగు భాగ్యమును నాకుఁగలదా ?

(అనుబంధము 43.)

చారు—ఏలవగఁజెందెదవు? మున్నెట్టులా యర్జునుఁడు జరుప నుద్దేశించుటయు స్వామి యోగుఁడు నాకుఁజెప్పఁగలవాఁడు. ఱేపేమి వేషము స్వీకరించునో యేమిచేయునో యెఱిఁగి యోచింతము.

ప్రమీల—చెలియా ! నీ వా ఱేఁపనుమాట యెంత సులభముగ నెంతయవలీలగఁ జెప్పుదువే. ఈరాత్రియే నే జీవింపఁగదా? ఱేపు నేనెవ్వతెను?

మలయ—

(అనుబంధము 44.)

కనక—అయిన నింతాతురముగానున్న నాకొకటితోఁచుచున్నది. ఈరాత్రి నీవే యాతని శిబిరమునకుఁబోయిన నన్నియు ననుకూలమగు.

ప్రమీల—నేనెట్లుపోఁగలను? పోయిన నెట్లుసిద్ధించు?

కనక—అట్లుగాకున్న నేనేయెట్లైనఁబోయి యామనోహరు నిందుఁదోడ్తెత్తును.

మలయ—వలసియున్న నేఁబోయెద. నాపై నర్జునునకు విశ్వాసముపొందు వాని యెదుట నీహారమతి నన్నుఁబెట్టినది యావిశ్వాసము నిగుడించియుందును. పోయి వత్తునా?

ప్రమీల—సఖులారా! మిమ్ము నే నమ్మఁజాలను నాకిప్పుడుతోఁచుచున్నది మీరే యాపురుషపుంగవుఁగోరి నాకుఁగాకుండఁజేసెదరని, యట్టిమిమ్ము నమ్మి యర్జును నొద్దకుఁ బంపఁగలనా? నేనే యెటులైనను బోయెద

మలయ
కనక } —అట్లేకానిమ్ము

ప్రమీల—నేఁబోయిన నతఁ డాదరించునా? ఆదరింపకున్న నేనెట్లుభరింతును?

మలయ—అవశ్యమాదరించును సంశయింపకుము

ప్రమీల—అయ్యో! నేనెట్టిభ్రాంతనే? మీ యట్టిమాటల విశ్వసించుచున్నాను నన్నా మహామహుఁడంగీకరించునా? అట్లంగీకరింపఁ గలవాఁడేని యప్పుడె సమ్మతింపక పోయియుండునా? ఎంతవెఱ్ఱిదాననైతి? ఎంత యవమానితనైతి? ఇట్లయ్యు జీవింప వలయునా?

(అనుబంధము 45.)

సీ॥ హయమేధతురగంబు నట్టిపోనియ్యక
దిట్టనై నేనేఁ గట్టినిడితిఁ
గట్టితిఁగాక యక్కిరీటియారకటనఁబడఁ
గూడ కన్గను నేఁ జూడఁబోతిఁ।
జూడ మాపురుషుఁ జూచినంతనె పట్టఁ
జాలనిమగలు నా కేలకలిగె।
గలిగెఁబో సమయంబుగాదన కీచతకా
తోసి నేఁ బల్కింప నసనుకలిగె॥

తే॥ గీ॥ బాళినణఁపక యెంతటి బేలనైతి।
పేరుమఱఁగించి యెంతటి వెకలినైతి।
కోరికవచించి యెంతటి గోలనైతి।
జనవిభునిఁ బొందకెంతటి యనదనైతి॥

ఇప్పుడె యీకరవాలమున (ఎత్తును.)

అందఱు—(హా! హా! అనినిలిపి.)

(అనుబంధము 46.)

చారు—అమ్మా! యించుకతాళుము. నాకొకటి తోఁచుచున్నదిప్పుడు. మా పల లకుఁ జిక్కియిపుడు చెఱసాలనున్నవారున్నారుగదా? వారివలన నీకార్య మవ శ్యము సాధింపనగు. వారందఱు మేమెట్లెగరులాడించిన నట్లెగరులాడుచునారు. వారికిఁ జెప్పఁదగినరీతిఁ జెప్పిన నీకార్యము చేకూడును.

(కనకలతా మలయవతుల చెవులలోఁజెప్పును.)

కనక }
మలయ } ఇది మంచిమాట. తప్పక సిద్ధించును.

చారు—దేవీ! నే నింకనుఁ దీనికిఁగారణములు చెప్పుచున్నాను. ఇప్పుడ మేమందఱ ము గారాగృహమునొద్దకుఁ బోయెదము. (నిష్క్రమి.)

శ్రీ

ప్రమీలార్జునీయము



పంచమాఙ్కము-ద్వితీయరంగము.

అర్జున శిబిరము.

[ప్ర: అర్జునుఁడు-సుయోగుఁడు.]

అర్జు—వింటివిగదా నాచరితము ?

సుయో—వింటినిగాని నీవాసతీమణినిఁ జేపట్టకున్నది తప్పని నాకుఁదోఁచుచున్నది.

అర్జు—నాకుఁదొలుత నట్లేతోఁచెను. చూచిన వెంటనే ఆచ్చపడి నారూపమును సయితము మఱచి మోహంపు మాటలాడ సాగితి.

సుయో—అట్లయ్యున నేల యప్పుడె దానిం బరిగ్రహింపవైతివి ?

అర్జు—సుయోగా ! తెలిసి యిట్లేలడిగెదవు ? ధర్మజుఁ డధ్వరకంకణముఁబూని నను హయరక్షకుఁగాఁబంపియుండ నియమములు మాని, మనవారందఱుఁజెఱనుండిన చింతయున్ని దాని నేనెట్లుపరిగ్రహింతును ?

సుయో—మీమాటయే మేలు. ఊరకడిగితిఁగాక మీ రిట్లొనర్చినదియే శ్లాఘ్యమగు కార్యము. రాజేంద్రా ! చూచితివా ! మనవారిలో నీపోసకారి తరుణుల చేతఁబడని వారు నేనొక్కఁడ, నీవొక్కఁడవు. మిగిలిన యందఱు నెట్లయిరి ? ఇట్టి తుచ్ఛెందు పదనలక్కుఁజిక్కిన మనపౌరుషమునఁ బ్రయోజనమేమి ?

అర్జు—అదియుండనిమ్ము. నీవీనాఁడు నినుగుఱితించిన వారివలనఁజెఱసాల నునుపఁబడక బ్రదికివచ్చినదేమిక్కిలి యెక్కువే.

సుయో—ననుఁబట్టిన గయ్యాళి నన్నే మాయని యెంచియుండెను నేను బడుగు వాఁడనగుట దుర్బలుఁడనని యెంచెను. మిగిలిన యందఱు జరిగిన వెంటనే దాని-చీరపయ్యా

[illegible]

అర్జు—సెబాసు! సుయోగా! నీవు మలయవతి యనుదానిఁజూచితివా?

సుయో—దాని నే నే మెఱుఁగుదును ?

అర్జు—చారుమతి కాదు మలయవతి.

సుయో—అదియెవ్వతయో

అర్జు—అది కడు నెఱజాణ నాయెడ దానికిభ[illegible]

సుయో—ఎంతభక్తియున్నను మనము నమ్మరాదు సుమా.

అర్జు—సుయోగా! నవు ప్రమీలను జక్కఁగఁజూచినావా?

సుయో—ఎక్కడిది? రాయబారమునకు నేఁబోయియుండినపుడయిన దానిఁజూడనైతి.

అర్జు—దానిదాసియే యట్లుండ నింకది యెట్లుండునో?

సుయో—మంచిమాటాయె నికేమో యింమికి మనసుకలిగినట్లున్నది. ఈమాటలనేమి ప్రయోజనము? ముందు జరుగఁదగుసంగతుల విచారింతిము. ఇపు మనమేమిచేయవలయు ?

(వెలుపలధ్వని.)

అర్జు—సుయోగా! వెలుపలఁజప్పుడు వినిపించె. పోయివిచారించిరమ్ము

[ప్ర. చారుమతి ప్రక్కన.]

సుయో—(వెలుపలకువచ్చును.)

చారు—(సుయోగునితో రహస్యమాడును)

సుయో—(అర్జునునొద్దకు వచ్చి) దేవా! గానవిద్యానిపుణయఁట! సంగీతాంగనయొకర్తు వచ్చి యోలగము నపేక్షించుచున్నది.

అర్జు—సంగీతాంగనయా! గానవిశారదయా? మేలాయ. ఇపుడు ప్రా[illegible]

సుయో—(చాటుమాటుగా) నాముందట యిపుడు వచ్చెఁగదా!

అర్జు—[illegible] వినఁబడెను గాన [illegible]

[ప్ర. ప్రమీల వేషాంతరమున.]

[illegible] (స్వ) [illegible]

[illegible] ఎంత [illegible] పోలిక సెందో చూచిన [illegible] మున్నది.

(అనుబంధము 47.)

అంగనామణీ! నీపాట యపూర్వముగానున్నది. దీనియర్థమును గడు స్వారస్యము

కం॥ ప్రవిమలమైసురుచిరమై
నవమోహనమైసుధాభినవమైసరస।
ప్రవణంబైనీగానము
శ్రవణానందంబునించె జలజదళాక్షీ॥

నీయభీష్టమేమి ? కో మ్మౌహారము.

ప్రమీ—ధరణీశా ! గంధర్వులకు మా కీభూషణము లేటికి ? ఇట్టివాని మాదాసీ జనములకు దినమొకపదిగా నిచ్చువారము.

అర్జు—అయిన క్షమింపుము. నీయభీష్టమైన నేమి ?

ప్రమీ—నాయభీష్టమడిగి ప్రయోజనమేమి ? నీవేమైనఁ దీర్పనున్నఁగదా ?

అర్జు—(స్వ) ఎందో యీధ్వనియు వినియున్నాను. తరుణీ ఇట్లేలడిగెదవు ? నేఁ దీర్పఁజాలని దెట్టిది ? నిర్భయముగా నడుగుము. ఎట్టిదానినయిన యుక్తముకానిది గాకుండిన నిచ్చెదను.

ప్రమీ—మహాత్మా ! మాలోకమునందంతయు నీరూపవిఖ్యాతి నిండియున్నది ఎన్ని యజ్ఞము లెన్నితపములు చేసియుఁబడయఁజాలని యా యూర్వశితానె మోహించి వచ్చినను వలదనిన ధీరత్వ విఖ్యాతియు నిండియున్నది నాటనుండి నినుఁజూడ వలయునని నాయభిలాషము ఇంత కాలకది సిద్ధింపదయ్యె నేఁడు నెఱవేరియుందు వచ్చుట నసమకూరె మనోహర పురుషులయెడ స్వచ్ఛందవర్తనలగు మంగళాంగులు దేని నభిలషింతురో దానివేఁడుదాన

(అనుబంధము 48.)

అర్జు—రమణీ! నియట్టగాన విద్యానిపుణయు సరసాగ్రేసరయు నగు యువతి యిటు ప్రార్థించుట భాగ్యముగదా ? అయిన నామనవి నంత వినుము నేను ధర్మజుండనేనరంచు మఖమునశ్వము వెంటఁబడి వచ్చియున్నవాఁడ యాగదీక్షనాతండ్లో యేన్నన్ని సహించి నియమ్ముగాలము సలుపుచున్నవాఁడ కావున నిపుడు క్షమింపుము

ప్రమీ—పురుషపుంగవా ! ఇదేమిమాట ? వాయురక్షగావచ్చిన నను నియమములేల కాలయుక్త కాముఁడు నను సుమశరముల పాలు సేయుచున్నాఁడు. ఇంచుక తడసిన నాప్రాణములు నిలుచునట్లు లేదు

(అనుబంధము 49.)

ప్రమీల—పురుష పుంగవా! నేవినఁజాలను. నీవీకార్యమొనరింపక తప్పదు. ఇంత దూరమునుండి నిను వెదకికొని వచ్చిన యతివ కాశాభంగ మిట్లొనర్చుట పాడియా?

అర్జు:—కామినీ! నను వెతలఁబెట్టకుము. అన్నినియమము లట్లుండ నావెనువెంట సహాయభూతులుగా వచ్చిన మేఘవర్ణ సాత్యకీ వృషకేత ప్రద్యుమ్నాదులు, నీపుర భామినులకుఁజిక్కి నిర్బంధమునసుందు వారు. వాజిమేధహయమును వీరిఁచేఁజిక్కి నాకింకను నబ్బకున్నది. ఇట్లుండ నేమిసంతోషమని నేను నీయభీష్టము నెఱవేర్తును? ఊరకనను బాధింపకుము.

ప్రమీల—ధరణీశా! ఈకార్యమున కింత కావలెనా? నీ వీపనికించుక సమ్మతించిన నీహయము నీకిప్పింపఁగలను. ప్రద్యుమ్నాదుల నెల్లఁజెఱవిడిపించి నీకుముదముజనించు నట్లు చేయఁగలను. తుదకు ప్రమీల నే నీదాసిగాఁజేయఁజాలుదు. యోచింపకుము.

అర్జు—(స్వ) ఇదేమీకాంత యిట్లనుచున్నది? ఇది యెవ్వతెగా నుండనోపు? (పరికించి) ఈ కామిని, యిపుడు తెలిసెను. ఆభవనమున నేఁజూచియుండిన ప్రమీల దాసికా దాయిది? నావలె నిది యిప్పుడీ వేషముఁబూనివచ్చినది. (ప్ర) కామినీ! నిన్నెఱుఁ గుదులెమ్ము. ఈయూరికి నవీనాగతుఁడైయున్న యొకయతి నిన్ను నీయింటఁజూచి నట్టును వానినీవు రతిఁగోరినిర్బంధపఱచి నట్టును నాయతియింతసఱకు నాతోఁజెప్పె ను. అతఁడుచెప్పిన యంగమచ్చముల గుఱుతులన్నియు నీయందుఁగను పట్టుచున్నవి.

సుగంధివృత్తము॥ నీసుధవిలాస మింక నీకెయుండ నిమ్ముసక్

మోసగింప నెంచితే వినోదమే ప్రమోదమే

వేసరంగఁబోకు నీకువిన్నవించువాఁడ నో

భాసురాంగి యిట్టిభంగి పాడిగాదుమానినీ॥

కన్నవారిఁగలయఁగోరు కాంతలనెల్ల నీకవ్విడికాంక్షించుమనని యెంచితివా? ఏ వా ప్రమీలదాసివగు సుభద్రవుకావా?

ప్రమీల—నరపాలకచంద్రా! ఇంతకువచ్చిన నేనేలదాఁచవలయు? నీవేల యీయుక్తు లాడెదవు? నే నేయాయతీంద్రుతో మాటలాడినదానను. నేఁ బ్రమీలదాసినిగాను, సుభద్రనుగాను ఆయర్జునుఁడు యతివేషముధరించి పురిఁబ్రవేశించినాఁడని యోఁతేఁగి యతని యభిప్రాయముఁదెలిసికొనక నన్ను నే నెఱింగించుకొనుట యనుచితమనితలంచి ప్రమీలదాసినని చెప్పికొన్న యాప్రమీలనే నేను. ఇంకైన సంశయము గుఱుతించితివా? ఇప్పుడైన నాశుద్ధమానసము నెఱిఁగితివా? ధీరమణా! నిన్నే నమ్మినదానను. దైవమ వంచుఁ బ్రియుఁడవంచు, నాథుఁడవంచు, సఖుఁడవంచు భావించుచున్నదానను.

విడనాడకుము. త్రోయకుము. నీపాదములయాన. నినుగా కోరునే వేఁ గోరినదానఁ గాను.

అర్జు—(స్వ) ఆహా! ఈ తన్వియా ప్రమీల? నామది నిదియాకర్షించుచున్నది. అయ్యో! నేనేల చేలనగుచున్నానుః ఇట్లానర్పుటతగునా? (ప్ర) తరుణీ! నీకేటి కీభ్రాంతిగలిగె? ఇదివలవని దురాశ. దీనిమానుము.

ప్రమీల—ప్రాణేశా! నన్నిటు నిరాదరణమొనర్ప నాయపరాధమైననేమి? ఆసుభద్రయు నాయులూచియు నాచిత్రాంగదయుఁజేసినపుణ్యము నేఁజేయనైతినే? నాథా! నినుమానను. నీవేమన్ననుమానను.

(నమస్కరించును.)

(అనుబంధము 50.)

అర్జు—వనితా! ఇదియా నీధీరతనము? ఇంకూరకుండుము, నాకుఁగోపముగలుగు.

ప్రమీ—నీకుఁగోపముగలిగిన ననుసంహరింపుము, కాదనను, స్వవనితను సంహారించుటకు నాథుఁడు స్వతంత్రుఁ డని యందురుగదా?

అర్జు—ఇంకఁ జాలు నీ సరసము. వ్యభిచారమున శత్రులఁ గెలువ నుద్దేశించుట వ్యర్థమని యెంచుము.

ప్రమీల—(కోపమున) ఓరీ! మహాద్భుతంగుందుచున్న మగువ నెట్లాడిన వాడవచ్చునను కొంటివా? నీవాయి నిన్నాడ నిచ్చినంతయు నాడెదవా! నన్ను వ్యభిచారిణియని యాడెదవా? ఏల పలుకవు? ధయ్యముపోలె మగఁడుండ వానియెదుట యక్షులతో సంపర్కమొనరించి మిమ్మెల్లరఁగనిన కుంతియెట్టిది? మీకన్నులయెదుట నైదుగురితో నేకరీతిఁగలయుచున్న నీసతిపాంచాలి యెట్టిది? అట్టిదాని కొడుకవు, నట్టిదాని పతివినీవు. నీకిట్టిమాటలుగా కింకెట్టిమాటలు వచ్చును? ఆరయనేరక నన్నిట్లాడెదవా? కావలసియున్న నావాక్యము నీతల్లిపై నీ సతిపై ప్రయోగింపుము. అప్పుడది సమంజసమును సార్థకము నగు.

అర్జు—పవిత్రచరిత్రల నిట్లాడిన నాలుక గోయింతును.

ప్రమీల—నా నాలుక నీవు కోయింతువో నీనాలుక నేఁ గోయుదునో యెఱుఁగగలము; నిలువుము.

(అనుబంధము. 51.)

అర్జు—తరుణీ! నాప్రాణములపై వచ్చువఱకు నేనంగీనలపైబాణమెత్తను. నీయిచ్చ చొప్పన యుద్ధమాడుము మాచెదఁగాక.

ప్రమీల—ప్రాణకాంతా! (ఖడ్గముఁబాఱవైచి) నేనెంతటి పలుగాకిని! ఎంతదుష్కృత్య మొనరించితి? ఇది ప్రణయముగాని నిక్కంపుగనలుగా భావింపకుము. నన్నాదరింపుము. వరింపుము. రక్షింపుము.

అర్జు—ప్రమీలా! నీవేల యిట్టిమోసములు చేసెదు. త్రికరణ శుద్ధిగానిను నెనరి

[ప్ర. రభసముగాభుజబద్ధులై ప్రద్యుమ్నాదులు.]

ప్రద్యు—తాళు, తాళుము. నిలుము నిలుము. నీవుకరింపనేరలయు తప్పగు

సాత్యకి—ఔను, ఔను. వరింపఁజలయు, వరియింపవలయు.

అందఱు—(గట్టిగా) వరింపవలయు వరింపవలయు.

అర్జు—ప్రద్యుమ్నాదులారా! ఇదియే మాగడ మిట్టాడెదరు?

ప్రద్యు—ఏయాగడమునుగాదు. నీవు వరింపకున్న నీయిచ్చచొప్పనఁబొమ్ము. మేమింటే యుండెదము

సాత్య—మేము హయము నెత్తుకొని యెక్కడికైనఁబోటిపోయెదము ఇంక ధర్మజుఁడు మఖము నిర్వహించనీ.

మేఘు—ఆహాయమును నేఁగత్తిరించి వైచెదను

నీల—నేనిక్కడ విడిచి మఁరొక్కడు గురాను.

సాంబ—నెత్తిన గుడ్డవేసికొని నీవేపొమ్ము మేమురాము

అర్జు—మీరేలయిట్లు విజృంభించితిరి? చెప్పినదియైన నేమి?

అందఱు—విజృంభణము మఱివిజృంభణము ఇంకను విజృంభణము. నీ సతిని వరియింతువా లేదా?

అర్జు—లేదన్న?

అందఱు—మేమందఱము నిన్నెత్తికొని పోయి రాణివాసాలలో నునిచి మానానీమణులతో మేము భోగభాగ్యముల ననుభవించెదము

అర్జు—సుమోగా! ఈమూఢులేలయిట్లైరి?

సుమో—మీరవశ్యమీ నారినివరింపవలయు. కాకున్న నేనింగుంతును. వీరివెంటఁ

అర్జు—నేనేమొనర్తునింక?

(అనుబంధము 52.)

ప్రమీల—దేవా! ఇందఱు నాకొఱకు నినువేఁడుచున్నవారే వీకేలకరుణరాదు?

అందఱు—(అర్జునుచేపట్టి ప్రమీలచెతిఁ గలియఁజేయుదురు)

అర్జు—ప్రమీలా! మనవారికిందఱికిష్టమైనపని నేఁగాదందునా? అవశ్యముకానిమ్ము. అయిన సవనము కడచనువఱకుమాత్రము ననుక్షమింపుము.

ప్రమీల—ప్రాణేశా! ఎప్పుడెప్పుడు నీవిలాసాంబుధి నోలలాడుదునని వేకరుచున్న నాకు నిమేషమొకయేడై తోఁపఁగిలదు. అయినను నీవంగీకరింతునని చెప్పినదే పదివేలు. సోమపానమైనపిదపనే నాయధరపానముఁగానిమ్ము. అయిన నీహయము వెనువెంట నీతోడఁగూడి యేతెంచుటకును యజ్ఞమునకు మీయూరికివచ్చుటకును నను గ్రహింపవలయు.

అర్జు—తరుణీ! అట్టులేకానిమ్ము.

[ప్ర: కాదంబిని, కనకలత, చారుమతి, మాలతి,
మంజువాణి, మలయవతి, మంజరి.]

స్త్రీలు—(వారివారిపురుషుల బంధనములు వారువిచ్చుచుండఁగా.)

స్త్రీ పురుషులకు వివాహములు.

(అనుబంధము 53.)

మంగళము.

వెలువట్టించి తెప్పించె. తానెంత వేడినను ఆయమ యొప్పక సమయము నిరీక్షించి స్నానార్థముగాఁ గావలివారి వెంటఁ బోయియున్నప్పుడు గంగలోఁబడి మృతిఁజెందె. ఎనిమిది మాసములు యీఁడుగల యహల్యా గాగాభట్టను బ్రాహ్మణుని యొద్దనిలిచె. ఔరంగజేబు జానకిపైఁగల మోహమును బట్టఁజాలక తుదకు అహల్యను నెత్తించుకొనిపోయి తన కూఁతురికంటె నెక్కువగా రోషనారాయను పేరునఁ బెంచసాగె. ఈ రహస్య మెవరికో కొందఱికిఁ దెలియుఁగాని యందఱును ఔరంగజేబునకు గలిగినబిడ్డయనియే రోషనారాను భావించుచుండిరి. ఇది యీనాటకమునకుఁబూర్వకథ. ఈరోషనార పదునెనిమిది వర్షములు వయస్సు కలిగి యున్నపుడు నాటకముకథ ప్రారంభమవుచున్నది".

ఈ విషయముల నొక్కింత సూక్ష్మ దృష్టిచే దిలకించితి మేని పెక్కు చిక్కులు విడిపోవునట్లు స్పష్టము కాఁగలదు. ఇది నిరుపాధికమై యుండుటయే కాక చరిత్రఘాటి కడ్డముగ నిలువక హిందూ మహమ్మదీయుల వైమనస్యము నడఁచి మైత్రికి నమోఘపథక మేర్పఱచుచున్నట్లు పొడకట్టక పోదు. కావున నీరోషనార తను సృజించిన యతనికి శాశ్వతయశమును దేశమునకు బహుళోపకారమును సమకూర్చి చిరస్మరణీయమై వెలయు నని నానమ్మకము.

పురాణమునో-చరిత్రమునో నాటకరూపమున రంగస్థలమునకెక్కింప నభిలషించు కవికి వానిలోని యంశముల నించుక మార్చుకొను స్వాతంత్ర్య మనాదికాలము నుండి యొసంగఁబడు చుండుట సర్వజనవిదితము. ఈ స్వాతంత్ర్యమే యాచార్యులవారి కిట్టిరోషనారను సృజింప క్షమమొసంగినది. ఈనాటకమునందే కాక యితర నాటకములందును నీస్వాతంత్ర్యమును వారు విచ్చల విడిగ నుపయోగించుకొని యుండుట వారినాటకములఁ జదువువారి కందఱకును దెల్లము. తారాణాసు నుడువ వలయు నన్న వారిచిరకారి, ద్రౌపదీస్వయంవరము,

ప్రమీళార్జునీయము, మొదలగు పురాణకథలు సుప్రసిద్ధ సాంఘిక నాటకములుగఁ బరిణమించి, ప్రస్తుత కాలమున కెంతయుఁ దగి, యమిత దేశోపకారము నొనర్చుచున్నవి. విషాదసారంగధరమును బౌరాణిక మనవలయునో, చారిత్రక మనవలయునో, సాంఘిక మనవలయునో, లేక యామూఁటి సమ్మేళన మనవలయునో, పాఠకులే యూహించి నిర్ధరించుకొందురు గాక. అట్లే వారి యజామిళ చరిత్రమును పేరు విన్నతోడనే పౌరాణిక మనిపించుఁ గాని యంతటి సాంఘిక మిం కొకటి యుండఁ బోదు.

అజామిళచరిత్ర మన్న నాంధ్రలోకమునకు ముఖ్యముగఁ దెలుపవలసిన యొక విషయము జ్ఞప్తికి వచ్చుచున్నది. అది యిం దెత్తిఁగించుట యించుక యప్రస్తుత మైనను పాఠకోత్తము లోర్చి మన్నింపఁ బ్రార్థితులు. ఈ యజామిళ చరిత్ర మొక గద్యనాటకము. దీన నొక్క పద్యముగాని పాటగాని చొప్పింపఁబడి యుండ లేదు. నాటకరంగముల గానసభలుగా మార్చుట శోచనీయమను తప్పనియభిప్రాయ మీకవి తల్లజున కుండె ననుట కిది యొకయుదాహరణము. అనర్గళ మగునాటక ధోరణికిని, రసప్రవాహ ఘాటికిని సంగీత మించుక భంగ మొదవించు ననుట యనృతము గాదు. ఆచార్యులవారి ప్రథమనాటక మగు చిత్రనళీయపు మొదటి కూర్పు పీఠికను జదివితిమేని యిట్టి యభిప్రాయము వారి కప్పటి నుండియు నుండె ననుటకు సూచనలు గనుపట్టుచున్నవి. అయిన దేశకాలపాత్రముల కొకింత లొంగి తమ నాటకములలోఁ బద్యములును బాటలును వారు చేర్పవలసివచ్చెఁ గాని వచననాటకము నందలి యభిలాషయుఁ బక్షపాతమును మాత్రము వానిని బాసినవి కావు. ఆకాలమున కట్టి నాటకములను బదర్శింప ధైర్యము చాలమి నూరకయుండిరి కాని తమ యిటీవలి నాటకములలోఁ జాలమట్టునకుఁ బద్యములయొక్కయు బాటలయొక్కయు సంఖ్య తగ్గించి, వచనభాగమే యెక్కు-

శ్రీ

ప్రమీలార్జునీయము.



యుత్తరరంగము - The Epilogue.

సీ. సతులకించుకయైన స్వాతంత్ర్యమిచ్చుట
తరముగాదనుపుణ్య పురుషులార
స్త్రీలకు విద్యనేర్పించిన లోకముల్
మునుఁగుననంచనుధీర మనుజులార
పాటింపఁగూడ దెచ్చోటఁ గాంతలబుద్ధి
ప్రళయాంతకం బను భవ్యులార
సుతులగాంచుటకంటె సతులకు నింకొక్క
పనిలేదనెడు మహా ప్రభువులార

తే-గీ. ఆలకించితిరే ప్రమీలార్జునంబు
నరసితిరె వీరపురుషుల నాడుభంగి
యెంచిచూడంగ నాశ్చర్యమేమికలదు
బలముగలవారె యెయ్యెడఁ బ్రభులుగాన

ఉ. మానవతీలలామ మగ
మానిసితోడు వహింపకుజ్వలం
బైన మహావనిన్ జతురు
పాయ ధురీణతనేలి సర్వవి
జ్ఞానిత వైభవంబునను
మానబలంబునుఁ గన్న యీప్రమీ
ళా నలినాయతాక్షికిని
లన్ సమయెవ్వరు కీర్తిసంపదన్,

సీ. అనిలోన నరకాసు రుని డీలుపడఁజేయఁ
బరఁగిన యొక సత్యభామగలదె
పతికి సారథ్యంబు వఱపి యాదవసేన
బడలించు నొక్కసు భద్రగలదె
అరిసతుల్వైధవలానం దాఁక ముడిఁగట్టఁ
జాలని యొక్క పాం చాలిగలదె
రాజ్యధోరణియెల్ల రాజులు భళియన
నేలెడు నొక్క ప్రమీలగలదె.

ఆ-వె. కలుగ రైరె భరత ఖండంబునను మున్ను
ధీరసతులు విమల భూరియశలు
ఇప్పుడట్టివార లెందైననున్నారె
లేరు లేరు లేరు లేరు లేరు.

సీ. మున్నటివారేల కన్నారఁగనమె నేఁ
డున్ననారుల వారి నెన్న వలదె
చక్రవర్తినినా వి శాల ధారుణినేలి
క్రాలు విక్టోరియా రాణిలేదె
పాండిత్య పరిణతో పన్యాసములనించి
జగమెన్ను నానిబె సాంటులేదె
విమలకావ్యంబుల నమృతంబు గురియించు
జేనాష్టినను మంద యానలేదె

తే-గీ. ఊయుడాదులదెందఱో యుండలేదె
పశ్చిమపృథ్వీతలంబున భరతఖండ
మున నొక గృక యట్టి బల్వనితకలదె
కటకటాయిట్టి దెశకేమి కారణంబు

సీ. తనకన్నబిడ్డల-కనువార్య విమల వి
ద్యావినీతుల నేర్పు తల్లియేది

ప్రమీలార్జునీయము.

పితరులు గౌరవ స్థితిఁ గాంచఁగలిగిన
విజ్ఞానధన్యయౌ బిడ్డయేది
గోడువెట్టక తన కోడలికిని ధీర
చిత్తంబు గలిగించు నత్తయేది
పారకచేటలఁ గాక పారినత్తమామల
గురుబుద్ధిఁ దనియించు కోడలేది

తే-గీ. వరసుధీగరిమంబున వన్నెకెక్కి
తనమగనిఁ దప్పుత్రోవలఁ దగులకుండ
సంకుశంబుగ గృహకార్య యాత్రలెల్ల
భారమువహించి వెలయించు భార్యయేది.

క. ఏరాజ్యంబునఁ దరుణులు
దారకళాకుశల సుస్వతంత్రలుగలరో
యారాజ్యంబునఁ బురుషులు
ధీరుల్గునధికారు లమల ధీసువిచారుల్.

క. ఏరాజ్యంబునఁ జెలులవి
చారలు పరతంత్రలస్త సత్వలుగలరో
యారాజ్యము పురుషులనా
ధారులునవిచారుల స్వతంత్రవిహారుల్.

సీ. అన్వర్థముగఁ గాంత యబల కాపునదయో
జ్వాలసమత్వమునింప వలయునుండి
పుత్రులకిలమాత్ర బుద్ధిపాల్పడుఁగాన
లల్గిన విద్యలనేర్ప వలయునుండి
నీరజాక్షికి విద్యనేర్పినంతనె మగం
డలసియూడుడికింప వలదునుండి
స్వాతంత్ర్యమగునంత వనిత పతివ్రతా
భావంబు తక్కువ పడదునుండి

ఆ-వె. విద్య నేర్చినంతవిరిబోణి స్వాతంత్ర్య
మడరభక్తివాయు ననుట తగునె
విద్యలేనివారు వెలయాంధ్రుకాలేదె
కొందఱవనికల్ల నిందసుండి.

సీ. స్వాతంత్ర్యమీకున్న వలదుపోవఁగనిందు
పారతంత్ర్యము మాత్ర వలదుసుండి
పూజసేయకయున్నఁ బోయె నేలనుబెట్టి
కాలరాచుటక్రూర లీలనుండి
ఎల్లవిద్యలనేర్ప నొల్లరో వలవద
జ్ఞానవారిధి ముంచఁ జనదుసుండి
రాజ్యతంత్రముల నేర్పకయున్నఁ బోనిందు
ప్రకృతితంత్రము ద్రుంప వలదుసుండి

తే-గీ. అపుడు మానస సుఖములిం పారుసుండి
యపుడు మీపారతంత్ర్యంబు లడఁగుసుండి
యపుడు దేశంబు వృద్ధిమై నలరుసుండి
యపుడు మానవత్వము నిశ్చ యంబుసుండి.

అనుబంధము. (Appendix)

అనుబంధములు.

రాగం-కాంభోజి తాళము-ఆది.

కమలావరనీదాసుని-కాపాడఁగరా రాదే
రమణీయము నీపదసేవనె
సమంచితము మానను దేవా॥

సాంగవేద పదసంగతకరుణా-పాంగదానవ విభంగచలితసా
రంగపోష సువిహంగమహహా-రమాకరా-సమానరా-రఘు
వీర॥ ॥౧॥

2. రాగము-శహాన తాళము-రూపకము.

సాటిలేనియీవన-వాటిఁజేరనెందు-పరము సుఖము
తోటలెల్లనిండి-సుమములచే-నీటుచేయ-నిరతసువాసన
వెలయు ॥

మంజారీలిబికములు-శింజితములఁజేసెముద మలరఁగ.
వంజుళములనీడ-కడుచిరము-కుంజపాళి-గనుఁగొనఁగా
మనమలరె ॥౨॥

భృంగతతులు ఝుమ్మని-ఝాంగిపాటపాడ-వినమధురము
అంగజాతుధాటిఁ బరికొలిపెడు-లంగనలకు నొక్కని మదియు
ల్లనఁగా ॥3॥

చూరపూజసేయఁగా-కోరఫలము లిందుకొఱపడవె
కీరతతులిమేళములు గలిగెను-చారకుసలపా రసములుపూర
సములు ॥

అనుబంధములు.

సామగాన పరితోష భక్తజన-కామితదాయక తాపహరా
రామకృష్ణ కవిపూజితనామ-రమణీయమణీభ్రమణీయఘృణీ॥

3-4. రాగం-కమాజు. తాళం-రూపకం

తురగాధిపాలులార-మీర-లందఱెందరును
హరి-మేధవాజిపోవుదారి-మీరిపోకుడీ.
ఏ-సీమసెట్టిరాజుదీని-జేరిపట్టునో
కడు-భీమభంగిఁద్రుంపవలయు-భీతిగానక. ॥౨॥

ఇదె-యిందుహయము బెదరినిలిచె-నేమిచోద్యమోముదమందె
నట్టిపట్టిచుట్టి-ముట్టనిలువుఁడీ. ॥3॥

4-5. రాగం-దర్బారు. తాళం-ఆది.

స్త్రీలు——భళిరే యెక్కడిదీ హయము-తిలకింపఁగనగునబ్బురము కలి
గిన మనభాగ్యఫలము-బలువిడిదీనిని బట్టుదము.(పట్టుదురు.)

హయ——నేమపుయజ్ఞ తురంగమము-నేమనిపట్టితిరీహయము భామ
లారపలదీ విధము-కామింతురె చేయఁగదురము.

స్త్రీలు——పవనతురంగమ మిదియ్యున-జనగతి బట్టెదమిది మానమ్మష్ట
[illegible]

హయ——తరముగాదు కాదిదిసయము-ధర్మజుఁడంపిన దీహయము
మరణం బగునగు నేజయము-పరికింపఁగ లేదెభయము

రాగము-కమాజు తాళము-ఆట

హయ——వాజిమేధ హయముధర్మ-రాజుపంపెను-రాజీవవదనలార మీకు
నోజగాదు దీనిబట్ట-రాకుఁడీ-హయముముట్ట-బోకుఁడీ-తే
జిబట్ట ॥౧॥

అనుబంధములు.

స్త్రీలు— ఎట్టిహయము కాని-మేముపట్టువారము-ఎట్టిరాజు వచ్చెనేనిఁ గొట్టువార మింకమిమ్ము-గొట్టమే-సవనహయము-బట్టమే-వైరులఁబడ-గొట్టమే ॥౧॥

హయ— క్రీడిపచ్చెహయము వెంటవీడెచూడుఁడీ-ఈడుగాదు పాడిగాదు-చూడరేల చేడెలార -రాకుడీ.

స్త్రీలు— నీడఁబోక వాడియంప వేడిచూపఁగాఁగ్రీడివచ్చెనేని రుద్రుఁడీడవచ్చెనేనిమేము-పట్టమే.

రాగం-కమాజు తాళము-ఆది.

మాకునలక్షియె-వీరిగోనియాడఁగా
లోకమున నెందులేని-వీఁకజూచితిమి
యీకరణిసతులమే-మెందునై నగంటిమే.
ఈయొయ్యారము-నీశృంగారము
నేయెడనై నను-నెఱుఁగము ధరలో ॥౧॥

8. రాగం-అసావేరి. తాళం-రూపకం.

అందరు— మనసిజాతలాలనా రమా-రమా-
ధనవిశాల-గుణసుశీల-ప్రణతపాల-నా-
జననీ-శ్రీ-మా-దే-వీ-
వనజాతవాసినీ

9 రాగం-జంఝూటి. తాళం-ఆది.

అబ్బా యబ్బా-యదేమి రూపమబ్బబ్బా-
తబ్బిబ్బులాయెను-మెనుఘుబ్బుమానెను
నేనుబ్బిపోవఁజాలను. ॥పల్ల

అనుబంధములు.

అయ్యోఅయ్యో-వెయ్యేలచేరఁజాలను
రావయ్యోమాటలు-లేవ య్యోఁగన్నులు
ఆ-దయ్యోమెఱుఁగును మాయబ్బా.

10. రాగం-కాంభోజి. తాళం-రూపకం.

ఔ రాయింతటిపాటువచ్చునె-శూరకోటికిముదమొదవేడు
సారసాక్షులు-చేరవచ్చిన-క్రూరంబగువైరంబున నేరీతిగ-
బోరాడుదు ॥మూర॥

ఇలలోగలశూరాళికి- బహుసాహసమగు నేయిటు - కలఁల
నవ్వారెజనములు - బలుదుర్యశమలరార దెలలనాజన-మిక
జంపఁగ.

11. రాగం-కమాజు తాళం-అది

పోరాడ మాకుఁదగునే నారుల్తోడ
పోరగసిగ్గగు-నారులతోడను-వైరమిదేలాగలిగె.
చాలఁగబాణము నేలీలబూనుదు-పోలవలసె యూరకె.

రాగం-జంజూటి తాళం-రూపకం

మేఘు——నారీమణితాళెదవే-దారుణమీ-నారసము.
దారుణము-ఎంతయును-మిక్కిలియు-చూడఁజూడ

మలయ——పోరఁగలవెయసురా-పారకరా-రారయిఁక,
ఊరికిని-పారక-వెనుబడి-నాకు మ్రొక్కి-

-మేఘు——చేజెవిను నాకనిలో-నోడిలినను-మానెదనీ వాడిగల బాణ
మెద-గాడిననే-మాడెదవో (కశరము-బాణమెదనీయెదను.)

మలయ——కానికానిహీననిను-న్మానెదనే నేననిలో
నానిశిత శౌణములఁ-బోనగునే ప్రాణముత్తో (నీకుమతి ఎం
దునైన వలదని)

అనుబంధములు.

13. రాగం-బ్యాగు. తాళం-ఆది.

మేఘ—సరోజలోచన-విరోధమిది యేటికినాతో రణభూమి. ||౩||

మలయ—సురారినీచుఁడ-కరాసి నిను నేఁడునుమాడనే పొగరేల. ||౩||

మేఘ—ధరాధరారాతియా - సురేంద్రుఁడేవచ్చిన-దురంబు నాతోడఁ |౪||
జేయఁగలఁడేయో-యరాళసి రోజయాహవమున నిన్నార్చెదఁ ౪||
గనుమా.

మలయ—అదేల సురేంద్రుఁడా-వా-మదేవుఁడే వచ్చిన-విదారణం ·ద
జేనుజేయ నేరనెయో-మదాంధనీకేమి మానమువలెనా-ప్రాణ
మువలెనా.

14 రాగం-కమాజు తాళం-ఆది

మాలతి—ధీరా-మేరా-యిదిశూరతనమా
పారిపోకనిల్వుమింక బలుమాటల నాడలేల.

సాత్యకి—బాలా-చాలా-మేలాయె నీలాగు
పోలదీలాగాజినీకు-మాలతీ-నలఁతీచాలాయె.

మాల—ఊరకె మాటల-ధీరత్నముగాదు
భూరిధనుఃప్రౌఢి నిలిచి-పోగడం జగడంబీరాదే.

సాత్యకి—ఈ పరితాళఁగ-నోపుదెయబలా
మాపాలను నిల్చుటిది-మగువాపొగడందగదే.

15. రాగం-కమాజు రూపకంతాళం

సాత్యకి—పోరాడఁజాలవయో
పోఁతీ యాలమున్నబోరా--

మాలతి— నీకేలయీకరణ
నిక్రమ్మగా

అనుబంధములు.

సాత్య—తరుణీనిన్నుఁగన-గరుణయుప్పతిలె
యీదుర మెట్లాడఁగల.

మాల—కరుణాలోకమున-ఁబోరలక నిక్కముగా
నా-శరముల్దీవ్రముకా ||పల్ల||

16. రాగం-ఝంఝాటి. తాళం-ఆది.

వృష—ఆలమునను నాకెదు రెవరు-శూలియు నింద్రుఁడు నిలుతురొకో
బాలుడు మిక్కిలియుబలవుగా-సోలితినని వడిఁబరుగిడుమా.

మంజు—బాలుఁడ వెంతటి మూర్ఖుఁడవు-ప్రేలకు నీవొక శూరుఁడవే
శూలములగు నా బాణములక-దాళగల వెమటిబ్రదికెద వే.

వృష—అట్లయినఁగాను మీశరముల-నెట్టినఁదాళుకుచూచెదన
గట్టిగనిల్చిన ప్రాణములక-బట్టుగదీసెదుఁగనుమబలా

మంజు—ఏమిరయంతటి శూరుఁడవే-నామహితాంబక మిదెవిడుతుక
సామర్థ్యంబున నీదుశరం-బేమాయెనుగంటి వెబాలా

17 రాగంబ్యాగు. తాళం-రూపకం

సుయో—తీరగాదు మెరగాదు-పోరఁగల వెచూడుడీ
ఘోరయుద్ధమాడ నేల-నారిలార వీడుఁడీ ||పల్ల||

మంగళాలింగనంబు. నంగజాతుసంగము
రంగుమిఅగోరవల దె పొంగెనంత రంగము.

ఘూర—సాటిగాదు పాటగాదు మాటలేలమానుమా -
సూటిమీర బాణసమితి-నాటనెందుపోయెదో.

ఏలయీవిచారమిందు-పోరనిల్చి చూడుమా
లీలతోడనింతలో-కూలచేతుచాలు నే.

అనుబంధములు.

18. రాగం-జంఝాటి. తాళం-ఆది.

కనక—ఒక్కరును-పోరాడువారే-లేరుగదా
ఎవ్వరును-పో-కొంతయును పోయిందుమరి. ||పల్ల||

పోరఁగజాలు వీరులెలేరు-పారాడియారసి వేసారితినిమఱి. ||పో||
కుంతీకుమారు-ఁడెంతటిభటుఁడో-వింతాయెనీ యాజినింతైనఁ
గానమఱి.

19. రాగం-బ్యాగు తాళం-ఆట

ప్రద్యు—భాసురాంగిమణీ చూడరాదా-నను-దాసుఁగాఁగై
కొనియేలరాదా-మీసరమాయెను దాళఁజాల. ||౧||

కనక—పోలదీమ్మాటలనాడనేలా-యాలీలసంగ్రామము
మానవేల-దూలిపోవ-నరిసోలిపోవ-వడివోర.

ప్రద్యు—మంగళాంగీయిటు పోవకుమా-నాకు-కౌంగిలీకత్రోయకుమా
కౌంగిలీకత్రోయకుమా యిటుభంగమొందఁజేయకుమా.

కనక—ధీరవిలాసయీతీరుమేలా-యని-పోరకీవిచారములా
పోరకీవిచారములా కదు గీగురీతివాదములా. ||పల్ల||

20. రాగం-జంజూటి తాళం-ఆది.

నీల—ఎంతనిపొగడుదునింత-యీ-కాంతలచెలువమువింత ॥ మావార
లువెలిరాకైరే-యీ-సారులపలఁబడిపోరే, ఏదారినిఁజూచిన
లేరే-యీనారులపలఁబడిపోరే, ఇది-దుర్భాగతముగాదా-దుః
ర్యాశంబలసిరాదా-భీతిలేదా-చూడబలువింత.

ఈచానకావకటుటోరు-ఇం-తైన కరుణలేదాయె ॥ తుదిలేనినిం
డువెతలాయె-ఇంతైనకరుణలేదాయె-ఓ-ఘనోజ్జకలవాణీ-నను
గనంగనవెరాణీ-మంజువాణీ-రావె-నాపాంతా.

అనుబంధములు.

21. రాగం-పీలు. తాళం-ఆది.

మలయ——కడు-పరాకు మానియాలింపుమా-మా-భంగము దేవీ.
పార్థునిభటులు-పారఁగదోలఁగ-వ్యర్థులమగు
గతిగలిగె-యనర్థములాయె. ॥౧॥
పోడిమివారితో-బోరఁగఁజాలక - రోడితి మమ్మేమనఁగా
మేము-నేఁడబలలము. ॥౨॥

22. కాంభోజిరాగం. ఆదితాళం.

ప్రమీల——ఏమిది చిత్రమొయేమియుఁ దెలియదు
నామది నేమియు-నమ్మిక పోడమదు.
ఇలలోన నెందును-దులగానతున్నమి
మ్మలక్రీడి నేఁడుతా-గెలువంగఁ జాలెనే. ॥౧॥

23. మోహానరాగం ఆదితాళం.

ప్రమీల——కొనిరమ్మా-మంజరీ
ధనువు నిషంగము తడయకనసియు ॥పల్ల॥
నారథ మిప్పుడె-చేరికఁ బూన్పుము
సారథి వగుము నీపూరక తరుణీ.

24. నాదనామక్రియ-రాగం ఆదితాళం

సుమో——అగునే యిది బల్లుద్రోహమౌ ॥నా॥
తగని విరోధము-ఘగుల్కఁగనగునా
నిరతమునమ్మిన-గురువునకీగతి
దురితము పెంచుట-పాడియే. ॥౧॥

25. రాగం-కమాజు ఆదితాళం.

ఈడులేని భాగ్యమలరె-నేమి తెలుపనే
నాడనింకమాకనకనిక గూడియుండుదు.
కూడియుండుదు.

అనుబంధములు.

వింతమీతె. నింకనాదు సంతసంబునీ
చెంతఁ జేర్పుముదము వెలయ-నింత వేడెదే. ||౧||

26 రాగం-కాంభోజి తాళం-రూపకం.

ప్రమీల—చాలదే-భూపాలుఁజూచిన-ఁజాలదే
బాలసోముని లీల గేరెడు ఫాలమునుగనఁజాలదే-హాళిమీరగ-

మేలియురమున-సోలినిరతము బాళిమదనుని-కేళినెనయఁగ వెలసినఁ
జాలదే||

27. రాగం-జంజూటి తాళం-ఆట.

అందరు—పగమీఱనారీవారముంజంపక
తగనివగలఁ-బడితిమే ||పల్ల||

మేఘ—మలయ-వ్రతినా-కెంతటి-కార్యము
సలిపెనా-వెలఁదిరా-దెదుటికి || ||౧||

సాత్య—మాలతీ-యీవిధి-దీనత-నించితే
యేలనా-యెడకురా-వళికులా ||౨||

ప్రద్యు—వినుతమా-నాయశం-బంతయుం-బోవఁగా
కనకల-తనుగని-బడలితి ||పల్ల||

28 రాగం-హిందూస్తాని తోడి. తాళం ఆది

అందరు—ఘనవేణీననుఁజేరవే-కనికరించి యేతేరవే-యనవరతము||

మేఘ—నీవాఁడనేనిక్క-మునన్నుఁబ్రోవఁగ పూబోణిరో రా వేలవెలిదీర్ప
రా వేల కరుణ || ||౧

ప్రద్యు—ననువెలార్పఁగ నేటికే-కనకలతాంగనారాగదే.
నినునింకఁ గనకున్న మనఁజాల కనకాంగి ||౨

అనుబంధములు.

పాత్య — తాళఁజాలమరుబారికి-జాలమేలనను గావవే మాలతి నీకేటి కీలాగువగ.

29. రాగం-బ్యాగు. తాళం-రూపకం.

సుయో — దారి-తెలియ-దయో-దూరమెంతచూచిన

అర్జు — ఓరీ-మూఢమతీ-ఏలయిట్టులాడెదవు.

సుయో — పాడుపురిని-వీధులెల్లఁ-జూడనొక్క-తీరుగా.

అర్జు — ఇట్టివాడవిందునన్ను-నేలతెచ్చినాడవు.

రాగం-చక్రవాకం. అటతాళం.

మలయ — చాలఁగ శ్రీదము-లీలమైమీపాదము.
చాలఁగాఁగాలుగా-వెయ్యేలకావంజాలుగా. ॥పల్ల॥

పావనముగా-జేసెనాదగు భవనమంతయు నీక్షణములో
దేవధరణీదేవకుంజర దీనజనములఁగాచుఁగోద. ॥౧॥

భూనుతంబగు భాగ్యమలరెను-బుణ్యమయ్యెఁజరిత్రము
జ్ఞానమహిమాతీతమయ్యెడ-నేనుధన్యతఁజెందితిని. ॥౨॥

31 రాగం-కల్యాణి తాళం-ఆది

ప్రమీల — సుందరనిగనకయికనే మనఁగఁదరమా.
భూపమౌళివచ్చినాడు-ప్రాపుచూపకున్ననీ
తాపమునిండఁగనేగతి-నెపుడునెచ్చెలి

ప్రమిల — ధారిఁబారిమ్మేరమీఱి చిరికేరిత్రూ ॥పర॥
మారుశరంబులబారికి సారెకుబడలెదనింక

32 రాగం-కేదారగౌళ తాళం-రూపకం

కనక — తాపమేటికమ్మనీకు-భూపమౌళినిన్నుఁజెందు
నైపవలదేపై దలియీపాటునకోపవిఁక,

అనుబంధములు.

ఖేదముమ్మానుమిక-గాదిది వేళ చెలి
నీదాసిని-నే దెచ్చెద-భూదారుని మోదమున. ||౧||

33. రాగం-నాదనామక్రియ తాళం-అట

మాలతి—దేవిఘేటికింత నీకు-దీనవాక్యము
కర్జమెల్ల దీరెనే-యర్జునుండుపాతెనే
నిర్జరేశుడైననేమి నిన్నుమీతెనే.

34. రాగం-నాదనామక్రియ తాళం-ఆది.

మంజు—ఈవిధినాడెద-వేటికి దేవీ.
కావవె కరుణను-గైకొను మనవిని.
సారసుచరితమె-ధీరవిచారమె-కారణమేమీకలఁక గలుగగా-
ఘోరలీల-విచారమేల-చేకూరదేల యాధారుణివరుకూరిమి.

35. రాగం-కమాజు తాళం-ఆది

కనక—పలవదీరీతి యోచన-చెలువా తలఁపకు కలగకుమింక. ||పల్ల||
నరుడెయుదేటికా - సురనాథుఁడు నీచరణదాసుఁడయి సర్వగు
ననీసరసను బడియుడలఁడె ||పల్ల||

36 రాగం-బ్యాగు తాళం-ఆది.

అంగజుని బంగారు మంగళాంగియీనారి సింగారమంగళాకృతి
-గనువలె- రంగారు చున్నదిగా-యీభృంగవేణి ||పల్ల||
లేదేనిరుద్రాణియో-యో-భూదారపుభోణియో
కాదేనివిరించికాంతామణియొ - యీవేదండగామిని-వాదమేల
కాదుకాదు.

37 రాగం-కమ్మాజు తాళం-రూపకం.

అర్జు—పరితాపమగుజూడుమా
గుగుతాప-మీపాప-మేన్నోప. ||పల్ల||

అనుబంధములు.

మునులెంచఁగఁ గోరు-వనజాక్షులుందురె
కొనసాగ-దను రాగ-మిది బాగా. ||౧||

38. రాగం-బిలహరి తాళం-రూపకం

ప్రమీల—తాళఁజాలను నే-బాళిమీఱనీ-పదములయాన-యీలాగుఁజన-
మేలావల్లభ-వేళాకోళముగద.

అర్జు—బాలాయీవిధము-పోలదెందును - గలిగెడుదురితము-శీలాయీ
వగ-మేలానీమది-కేలాగు తెలియదు. ||పల్లవి||

ప్రమీల—తాపమోర్వక-ప్రాపుఁజేర్వక-కోపగించిన నేపుమీరునె యేపా
రగను-గాపాడవా కో-నాపాపమేమియొ ||౧||

అర్జు—నీకుఁజెల్లునె యీకళంకము నాకువింతగు జోకదోచెను
యీకోరికలకీకొన్ననను-జీకాకుపరపదె ||౧||

రాగం-ధన్యాసి తాళం-రూపకం

ప్రమీల—నన్నుఁగనలకే సఖి నిన్నువేడెద.
తరళాక్షీ నేబడియెడు-పరితాపమునీవెఱుఁగవ
గురుదాహము జనియించెను-ధరణిమనఁగజాలనింక.

40. రాగం-ముఖారి తాళం-రూపకం.

ప్రమీల—చాలను నే-మనియుండఁగ-నకటా-భామ కాలగతి యే-మీ
భాగము-జాలియేల-బాల రా తెఱఁగుల నే మీకెయ్యెడ-నెఱిఁగిం
చితినటు చేయుఁడు వెఱచకుఁడీ యీగతినను-నాగ విపొందు
మరచిపొందు.

41. రాగం-పూర్వికల్యాణి తాళం-ఆది

మలయ—ఈవిచారమేటికిల తాంగి-మదిలోన
భామరో యయూర్థక-ప్రాణము వాయుట
కీమాటలాడుట-క్షేమమౌనధమ్మా. ||౧||

Presented by ... Sanjeeva ... Pleader, Presented by Nizhows

ములు.

రాగం-జంజూటి   తాళం-ఆట.

ప్రమీల—తెరలించెననుమారు-శరములు వేడెద
    ధరణీపాలకనన్నుఁ గరుణింపవే ||పల్ల||

అర్జు—అతివాతగునె నేను-వ్రతముఁసల్పెడువాడ
    మతముగాదిటులైన-ననతిపాపము ||

ప్రమీల—కాయరక్షకై యింత-నియమమువలయునె
    ప్రియమారఁగౌఁగిలి-దయసేయవే

రాగం-కమాజు   తాళం-ఆది.

ప్రమీల—నిన్ను వేడుకొందు నే-వన్నె కాడ. ||పల్ల||

—విన్నాణమున-నన్ను కరుణ-మన్నించగ. ||అను||
    సమ్మోదమునఁగౌఁగి-లిమ్మని వేడెద
    నా-కొమ్మాయనుచు నెమ్మదినికానిమ్మనవె.

5. రాగం-కమాజు   తాళం-ఆట

ప్రమీల—కొంచెదిగనక మాటలాడఁగా
    ఁగలవా-తులువా-సలువా

44.

—వెగటుపలుకు లూర కాడఁగా
మఱి. ఁదగవా-మగువా-నగవా

ప్రమీల—తులువతనముదీఱఁగనీ
    తలనుగోయఁజాలనెవో
    నిలుముకొనెదునాద్భుకటారి.

అర్జు—పొగర మాటలేటికి నే
    మగువల యెడ బాణముల
    మిగులదొడుగఁజాల నిక్కము. ||మగు||

అనుబంధములు.

45 రాగం-నాదనామక్రియ. తాళం-రూ॥

ప్రమీ——భూమీశుఁడు-నన్ను-గామించునే యాహాహా
ఈసరసోక్తులు-ల్లాసమునించునె
వాసిగనుప్రమీ-మోసఁపుమాటలు

46. రాగం-మాండ్ తాళం-ఆది

అందరు——ఏటికింత-తాపమో-చూడనే
మాటికీశో-కమేల-వీడవే.

కనక——చూడఁజాల-నీకునింత-తాపము
వేడిచూప-ఁగాదొకో-పాపము.

మలయ—వానిఁజూడ-నిప్పుడే-పోయెద
మానుమింక-శోకమో-కోమలీ.

మంజు——ఏలరాఁడో-చూడుమా-నీపతి
బాలచాలు-చింతల-పాపవే.

మాల——చింతసేయ-కమ్మరో-వేఁడెద
వంతబోల-దెంచఁగా-దీనికి

47 రాగం-పూర్వి తాళం-రూపకం

ప్రమీల——గంభీరమై-రాజిలె.

వీడగమేఘా-వ్రటు

వాడగ చందురుడు

ఆడగకలగిరు-ఆకాశ

యె అల్ల-అడగ-ధారణి సోలగ తారలురాలగా

48 రాగం-పీలు. తాళం-ఆది

ప్రమీల——భూరమణా లతిగోరుదాన
వాడెశరంబుల వంచనసేయుచు-
న్నాఁడుబ్రదుకఁగా-నీఁడుమారుఁడు.

అనుబంధములు.

ప్రమీ—బాలా-తాళ-జాల-వేలార్పకము. ||౩||

మల—అమ్మా-యమ్మా-కొమ్మా-సమ్మోదమగు. ||౩||

ప్రమీ—మసలక-వెసనా-యసువ్రల్-వసివాఱుఁగద. ||౪||

మల—లలనా-వలదీ-లలిబల్వలుకాడఁగను ||౪||

ప్రమీ—కననిక్క-ముగా-మనఁజాలను నె - వినవేటికినా-మనవికరుణఁద
నర-నళిన-నయన.

మల—ఇదేనీవెతలం-దుదగాంచెదునె-మ్మదిఁజెందుమునీ-కొదవ్రముద
ము-మదన-హరుని-కరుణ.

ప్రమీల—కలవాణీ - భరియింపం - బలుతాపం - బరుదయ్యెం-దళితాం
గంబై-యసమానంబై-జ్వాలనాభంబై - విషమంబై-తలఁచిన-
బలువెత-గలఁపఁగ-దలికెద-నులికెదనిదె ||౬||

మలయ—వినుదేవీ - మదిఁగుందం - జనునేవీ-ఆడిభంగిక-మనసారం
గక-ఘనమోదంబుక-గొనసాగింతుక-దనరింతుక-నినునిదె-
జనవిభు-నెనయఁగ-మనవిని-వినుగనఁలకు. ||౬||

44. రాగం-జంఝాటి. తాళం-ఆది.

మలయ—ఇదేలా-యింతవంత-సుందరాంగి-నీ
ముదంబొదవక-నేఁడెవచ్చుక-నీవిభుండునీ.

ప్రియానందం-బొందుదాన-వింతలోవనే
అయోనీ - తాపమింక - అయ్యయోనీ - తాపమింక-మానుమ
మ్మానీ

కరాళంబై-తోఁచెమాకుక-నీవిధానము
దురాపంబై నభంగిక-హా-దురాపంబై నభంగిక-జెందనానెనీ.

అనుబంధములు.

వింతవిధంబగు-నింతేటికికనీ
చెంతకుఁదెత్తునీ-చేతోవిభుని ||అ||

42. రాగం-ఖమాజు తాళం-ఆట.

మలయ } భామాచనదీమానసము
కనక } ప్రేమాయతి నీమాటలనేమాడెద వోమావివి

మలయ — ఇటుతారుమారుగ సారెసారెకు సడలియొడలను బడలిక
డునడలెడు
ధీరామతివై రాజిల-కీరితిగనారీమణి.

కనక — బాలామణియీలోగనె-దాలాభము-వాలాయము
చాలస్వేతదూఱంగని కేలామణియీలాగున. ||అ||

43 రాగం-ఖమాజు. తాళం-ఆది.

ప్రమీల — తాపమొందఁగజాలనే-సఖియా-శాళిఁగలనె పాపమలయిం
కే-రూపమేమృగాక్షీ. ||పల్ల||

మలయ — ఏలాయీగతింబల్కఁగా దేవీ-ఈలాగగునె యాలోచింప
కింతబేలవైతివయ్యో ||పల్ల||

ప్రమీ — భూపమాళిమోము-జూపువారెలేరె-ప్రాపుజూపినన్ను-కాపా
డునగగలుగదె.

మలయ — లోలనేత్రభూను-పాలమాళివచ్చి-మేలునింపఁజాలునీలోనఁ
గడుబడలకు.

ప్రమీల — ఘోరకాశఁజూప-మేచగాదునీకు-నేరంబె-వైరంబెనీరేజ-నయ
నాతగదు.

మల — పోలదింతపంత-మేలకగ్గెనికు-లోలాక్షి-చాలాయెమేలౌనె-విప
రీతగతి. ||అ||

అనుబంధములు.

52. రాగం-కమాజు. తాళం-ఆది.

ప్రమీలి—ధరణీ-పాలనన్ను-కరుణఁజూడవే.

నెమ్మదిని న్నే-నమ్మినదాన

53. రాగం-ఇంగ్లషునోట. తాళం

అందరు—ఆనందంబై చెలంగె మహనీయానందంబయ్యెన్. ॥ పల్లవి ॥

ప్రమీల—ఇలనే-ఁగడుధ-న్యనురమణా.

అర్జు—బలుధన్యుఁడనే-ఁగదరమణీ.

ప్రమీ—విలసిల్లఁగనా-కెనయెవరు.

అర్జు—బలుసంతసమా-యెనుతరుణీ. ॥ ఆనం ॥ (1)

మేఘు—మలయా-పతినా-రతనమరా.

మల—కలయం-గనుమా-మేఘువర్ణా.

మేఘు—చెలువా-రదెసం-తసమతివా.

మల—పొలుపారదెస-మ్మదమనఘా. ॥ ఆనం ॥ (2)

సుయో—ఘనచారుమతీ-ననుఁగనవే

చారు—చనుదెంచెదధీ-రసుయోగా

సుయో—మనసంతసమే-రికిఁగల్గదు.

చారు—చనదేజనమో-హనగతిగా ॥ ఆనం ॥ (3)

ప్రద్యు—వడిరాఁగదవే-కనకలతా.

కనక—బడినే-నిదెవ-చ్చితిమద్గనా.

ప్రద్యు—కడుసంతసమిం-పగుఁదరుణీ.

కనక—నుడువంద్దరమే-మనముదము ॥ ఆనం ॥ (4)

పాత్య—సతిమాలతినన్-దయఁగనవే

మాల—వెతదీరెనెసా-త్యకిమదిలో

పాత్య—అతిశాకడు సమ్మతిఁగలిగెన్

మాల—అతిహర్షము పొంగ చెరమణా ॥ ఆనం ॥ (5)

అనుబంధములు.

నీల——మదిరా-జిలెనే-మంజువాణీ.

మంజు——ఎదనీ-లధ్వాజ-కడుముదమే.

నీల——సుదతీ-కడుస-మ్మొదయొదవె.

మంజు——మదిరాగము నాకిదెయొదవె. ॥ జనం ॥

54 రాగం-మోహన తాళం-ఆది

అంతరు——జగదా-ధారా-సకలకళా.

నిగమా-లోకా-నిపుణమహా.

సుగుణా-కాంతా-శుభఫలదా.

విగతా-శీక-విపులవిభా.

మునిజనతా-వరకమలా-సనహారిలో.

చనవినుతా-ఘనసుర.

పాల-పూజ-నీయ-శీల.

ధీవిశాల-మావిలోల.

పావనాల-పావినీల-సేవితేలా.

భూవిభు ధావన-కేవల-పావన-శ్రీవరదా.

రామకృష్ణ-పూజిత॥ జగ॥.

ప్రమీలార్జుననాటకము

సంపూర్ణము



ERRATA.

పుట.	పంక్తి.	తప్పు	ఒప్పు.
4	16.	యేమిద	మేమిద
10	7.	శా॥ శాంతిశ్రీ	శా॥ శాంతీశ్రీ
11	13	ముకుళిన	ముకుళిత.
12	8.	స్మానము	స్నానము.
,,	14.	మిత్రులారా	మిత్రులారా
15	20	అబలాజనమవుట	అబలాజనమనుట.
17	4	యుద్ధముసమంజస	యుద్ధమసమంజస.
,,	9	మణివిభోద్దితమై	మణీ..... ......
,,	15.	పోరునసారితీతి	పోరుననారితేతీ.
18	22.	ఇంక యుదమేటికి	ఇంకయుద్ధ........
19	15	మేలు	వేరు.
,,	,,	వేలు	వేరు
,,	16	తోచిన	తోచునో
20	4	నం	అరి
,,	6	విలుచుట	నిలుచుట
,,	8	మచ్చరింపరాదక ననకుడు.	నుచ్చరింపదాదనకుడు.
21	11.	ఇట్లేలగిల్కుచున్నాను	ఇశేలబల్కుచున్నాను.
,,	12	ఈ జాబు	ఈ బాజు
,,	19	ఈ జాబు	ఈ బాజు
,,	21	ఏమిజాబు ?	ఏమిబాజు ?
22	9	యిట్లుండె	యట్లుండె
,,	14	లేదేని బాణానల	లేదేని మిద్బాణానల.
25	9	యుదమున	యుద్ధమున
28	7	గా సా! సంగ్రామము	రాజసా! ఈ సంగ్రామ
,,	20	(న...ఖున్నవి)	ననకొడలుమన్నవి
29	12.	రతికుడు	రక్షితుడు
30	3.	సేర్పును	జేర్పుము.
,,	20.	అలాజా	అబాజా

పుట.	పంక్తి.		ఒప్పు.
33	24-25.	నాహృదయపదము	నాహృదయపదమునం
,,	,,	నంతునగల...	తయునగల
34	29	యుదమంతయు	యుద్ధమంతయు.
35	,,	(తుదిమూడుపంక్తులు)	(పాటగా భావింపవలయును.)
37	7.	బాణతురీణముల	బాణతూణీరముల.
,,	25.	రేయిచ్చిన	మేమిచ్చిన
40	13.	అందలిరహాశ్యము	అందలి రహాశ్యము
,,	28.	(తోసికొని)	(తీసికొని)
41	3.	నించుకైని	నించుకైన
42	4	మేఘువీర్లు	మేఘువర్ణుఁడు.
,,	14.	యర్ధాంగిని	యర్ధాంగిణి
43	13	తే॥గీ॥ సంశప్తకాళిఁ	తే॥గీ॥ సంసప్తకాళి.
44	23	సారంగభూషణుడు	సా సాంగ భూషణుఁడు
47	7.	శంకారపాత ధీహుంకార	శంకారహితధీర హుంకార
48	7.	ఈమండల్లెర	ఈముండలెల్లరు
,,	9	నందుకురిధ్వంసము	నందుకుపీరి ధ్వంసము
,,	17.	భ్రాంతు మీమీతిరుణలు	భ్రాంతులై మీమీ . ...
,,	19.	నాకీతగులూదవినది ?	నాకీతిగులమొదవినది
50	7.	ఎచియుండినందునను నన్నందరు	వచ్చియుండినందున నన్నందరు
53	23	అధర్మజుఁడు ధర్వమునకై విడిచిన పృథివియొక్కటిరియె	అధర్మజుఁడు ధర్మమునకై విడిచిన యశ్వము పృథివి.
56	12	నీకామెతలిచ్చి	కానుకలిచి
57	2.	నీనెంత	నేనెం .
55	2	నింతె	నింది.
,,	21	ఇంతసె పిట్టుండుడు	ఇంతసేపెట్లుండుమ
58	17	గారముగ్గలు	గారిముద్దులు
60	3	సమ్మతి గాకున్నను సమ్మ	సమ్మతిగాకున్నను సమ్మతిం
62	8	నెయుట్టిరిలాకుపై	[illegible]
63	27	అట్టుకావలసెయెవచ్చిన నేమిసి	అట్టుకావలసియున విన్నమేమిస
65	20.	సీ॥ వాయుమే.. నట్టిపోనియ్యక	సీ॥ వాయుమే.. నట్టిపోని...
67	16.	దానిచీరపయ్యంట	దానిచీరపైయ్యంట.
,,	17	కన్నులలుముడుకొనది	కన్నులకుఁగట్టినది
69	15.	ధీరత్వవిఖ్యాతి.	ధీరవిఖ్యాతి.

పుట	పంక్తి	తప్పు.	ఒప్పు.
69	21.	అయినసామనవి నంతవినుము	అయినసామనపి నింతవినుము
70	14	ఎయింటేఁజూచి	యింటఁజూచి.
,,	21	కాంతలనె్ల నకవ్వడ	కాంతలనెల్ల నేకవ్వడి.
,,	30	ననన్యథా	అనన్యథా.
71	7	నాయలూచి	నాయులూచి
71	17	నావాయి నిన్నాడనిచ్చినందియు.	నావాయి నిన్నాడనిచ్చినదం తియు
,,	21	నట్టిదాని	అట్టిదాని.
72	6	త్రికరణశుద్ధిగా నినునె నర	త్రికరణశుద్ధిగా నినునే వరింపను.

N. B. రెండుమూడు చోట్ల అనుబంధములనెంబర్లు మారియున్నవి. దయచేసి సవరించుకొనవలయును